GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0616
4	Work Number	D 2685-C-VOL-III
5	Page No (From... To)	1 to 149
6	Name of the Work	PANCA TANTRAMU WIT H COMMENTARY
7	Subject	LITERATURE

Vol. III

12-5-14

Pañcatantramu

౧॥ క॥ శ్రీగౌరివక్షస్తను। భాగాభిజ్ఞానవిక్షిప్తపలచపలాసం
భాగభ్రరవ్యపత్యస। మాగము సురసింధురూపహారిహరనాధా॥

టీక. శ్రీగౌరివక్షస్తనుభాగాభిజ్ఞానవిక్షిప్తపలచపలాసంభాగభ్రరవ్యపత్యసమాగమసురసింధురూప. శ్రీ. లక్ష్మీదేవియ్ని. గౌరి. పార్వతియ్ని. ఈయిద్దరు. వక్షః. రొమ్మునయందున్ను. తనుభాగ. శరీరవామపార్శ్వమందున్ను. అభిజ్ఞాన. చిహ్నాలుగానుండుటచేతను. విక్షిప్తపలచపలాసంభాగభ్ర. విక్షిప్తపల. స్థిరమైనపలువంటి. చపలా. మెరుపున్ను. సంభాక్. పొందినప్పువంటి. అభ్ర. మేఘముచెయుక్తాననున్ను. రవ్యపత్య. రవి. సూర్యునియొక్క. అపత్య. సంతానమైనకాళిందితొగూడను. సమాగమ. సమాయోగముగలిగినప్పువంటి. సురసింధు. ఆకాశగంగయొక్తాసున్ను. రూప. ఆకృతివంటిఆకృతిగలిగిన. హారిహరనాధ. హరిహరాద్వయస్వరూపుడైనభగవంతుడా అనిసంబుద్ధి. విష్ణువు నీలవర్ణమున్ను. లక్ష్మియెరుపున్నుగనుక. వక్షస్సునందు లక్ష్మినిధరించినవిష్ణువు. మెరుపుతొగూడినమేఘముయొక్కరూపమువంటి. రూపముగలవాడనిన్ని. ఈశ్వరుడుతెలుపు. గౌరి నల్పు. ఆకాశగంగతెలుపు. కాళిందినలుపున్ను. గనుక. శరీరవామభాగమందుపార్వతినిధరించినయీశ్వరుడు. కాళిందినదినిగూడినఆకాశగంగయొక్కరూపమువంటిరూపముగలవాడనిన్ని. ఈయిద్దరిరూపముగలభగవంతుడనిభావము

ఇక్కడనుపమాలంకారము.

౨. వ. దేవా సుహృల్లాభాభిధానద్వితీయతంత్రము నాకర్ణింపు మని యధీతనీతి
శాస్త్రమర్ముండగు విష్ణుశర్ముండు సుదర్శనకుమారుల కిట్లనియె..

టీక. దేవా. ఓయి మహారాజా యని సంబుద్ధి. అధీతనీతిశాస్త్రమర్ముండు. అధీత. అభ్యసింపఁబడ్డట్టువంటి. నీతిశాస్త్రమర్ముండు. న్యాయశాస్త్రరహస్యము గలిగిన. విష్ణుశర్ముండు. విష్ణుశర్ముఁడనే బ్రాహ్మణుఁడు. సుహృల్లాభాభిధానద్వితీయతంత్రము. సుహృల్లాభమనే పేరు గలిగిన రెండవ తంత్రము. ఆకర్ణింపుము అని. వినుమని. సుదర్శనకుమారులకు. సుదర్శనరాజపుత్రులకు. ఇట్లనియె. ప్రథమతంత్రమైన మిత్రభేదము జెప్పి పిమ్మట మిత్రత్వముచేత బుద్ధిబలముచేత సాధించఁగల కార్యములు చెప్పనుద్యుక్తుఁడై యీ వక్ష్యమాణప్రకారముగా పలికెను..

౩. క. సాధించెఁ గార్యములు ధనసాధనములు లేక సారసౌహార్దసమా
రాధనమున మున్నూర్జితమేధాభృతి కాకకూర్మమృగమూషకముల్..

టీక. కాకకూర్మమృగమూషకములు. కాక. వాయసమున్ను. కూర్మ. తాఁబేలున్ను. మృగ. జింకయున్ను. మూషక. ఎలుకయున్ను. ఈనాలుగు. మున్ను. పూర్వకాలమందు. ఊర్జితమేధాభృతి. ఊర్జిత. అభివృద్ధమైన. మేధా. బుద్ధియొక్క. భృతి. భరణముచేత. సారసౌహార్దసమారాధనమున. సార. బలవత్తరమైన. సౌహార్ద. చెలిమియొక్క. సమారాధనమున. పొందుటచేతను. ధనసాధనములు లేక. ధన. విశేషద్రవ్యమున్ను. సాధనములు. సాధనములు. రథగజతురంగభటులున్ను. అస్త్రశస్త్రశరశరాసనములున్ను లేకనే కార్యములు సాధించె పనులు. లోఁగడ. కాకకూర్మమృగమూషకములు మిత్రత్వముచేత సాధనములు లేక బుద్ధిబలముచేత కార్యములు చేసినవి. అటువలెనే మంచిమిత్రుఁడు గలిగి బుద్ధిమంతుఁడైన పురుషుఁడు సాధనము లేక కార్యములు చక్కఁజేసుకొనఁగలఁడని భావము.

౪. క. నా విని రాజకుమారకు లావిప్రుని జూచి పలికి రదియెట్లనఁ నయ
శ్రీవిభవ తెలుపుమన విద్యావారిధి వారి కద్ధరామరుఁ డనియెన్..

టీక. నావిని. ఆ విష్ణుశర్మ చెప్పఁగా నాకర్ణించి. రాజకుమారకులు. సుదర్శననృపపుత్రులు. నయశ్రీవిభవ. నయశ్రీ. నీతిశాస్త్రసంపత్తుయొక్క. విభవ. ఐశ్వర్యము గల విష్ణుశర్ముఁడా. ఆ విప్రుని జూచి పలికిరదియెట్లన తెలుపుమన. ఆ విప్రుని బ్రాహ్మణుని వీక్షించి. ఆకథ యేప్రకారము తెలియఁజెప్పుమని పలుకఁగా. విద్యావారిధి. సమస్తవిద్యలకు సముద్రుఁడైన. అద్ధరామరుఁడు. ఆ బ్రాహ్మణుఁడగు విష్ణుశర్మ. అనియెన్. ఆరాజకుమారులకు జెప్పెను.

౫. క. శతమఖవనసఖ్యవిటపిస్థితిమహిళారోప్యనగరచేరువ గలద
ప్రతిమంబొక బూరుగు లఘుపతనకుఁడను కాకి దానిపై వర్తిలున్.

టీక. శతమఖవనసఖ్యవిటపిస్థితి. శతమఖ. ఇంద్రునియొక్క. వన. నందనవనానకు. లక్ష్యణాయరాత్క్షవృక్షములకనుట. సఖ్య. చెలికాండ్రైన. విటపి. వృక్షములకు. స్థితి. స్థానమైన. అనగా కల్పవృక్షసమానములైన వృక్షములు గలదని భావము. అటువంటి మహిళారోప్యనగరి. మహిళారోప్యమనే పేరుగలిగిన పట్టణముయొక్క. చేరువ. సమీపమందు. అప్రతిమంబు. సమానరహితమైన. ఒక బూరుగుచెట్టు గలదు. ఒక శాల్మలివృక్షము కద్దు. దానిపై. ఆచెట్టుమీద. లఘుపతనకుఁడను కాకి. లఘుపతనకుఁడనే వాయసము. వర్తిలున్. నివాసము జేయుచుండును.

౬. సీ. వసుధనెవ్వని సదన్వయకర్త జేజేలారెనికి కుల ముద్ధరించుకొనుటకు
పితృకార్యముల సమర్పింతు రెవ్వనికి నాదిత్యరుద్రవస్వగ్రజుక్తి

పొదలునెవ్వని గేహంబున మనోహారభారతీభారవహాముఖ్యద్విజకులంబు

పధికసంతతికెరుపరచునెవ్వని కంఠవిశ్రుతారావంబు మేలుగీడ్ల

౭॥ తే॥ ప్రజ్ఞపెంపున నెవ్వాని బలమునకును । బ్రహ్మకెండుమైన లెక్కజెప్పంగజాల

డతఁడు నగరోపకంఠచైత్యాగ్రవర్తి । పక్షిమాత్రుండె వాయసపరివృఢుండు.

టీక. వసుధకు. భూమియందు. ఎవ్వని. ఏకాకముయొక్క. సదన్వయకర్త. సత్. శ్రేష్ఠమైనట్టువంటి. అన్వయకర్త. వంశకర్త. జేజేలరేనికి. ఇంద్రునికి. కులముద్ధరించుపెడుకు. వంశోద్ధారకుడైనసుపుత్రుడౌ అనగా. పూర్వకాలమందు. శ్రీరాములు సీతాసమేతుడై వనవాసముచేయి యొకశయ్యయందు రాముడుండి సీత పవ్వళించియున్నసమయమందు దేవేంద్రునికొడుకైన జయంతుడు కాకాసురరూపముధరియించి మోహబుద్ధిచేత సీతాదేవికుచాగ్రము ముక్కున బొడిచినాడని రామాయణమందు ప్రసిద్ధము. అటువంటి కాకాసురుని వంశమందు బుట్టినది యీకాకమని భావము. ఎవ్వానికి. ఏకాకికి. పితృకార్యములందు. శ్రాద్ధప్రయోజనములయందు. ఆదిత్యరుద్రవస్వగ్రభుక్తి. ఆదిత్యరుద్రవసురూపకులయిన పితరులకంటె ముందరగా పిండప్రదానము. సమర్పింతురు. ఇత్తురు. అనగా శ్రాద్ధములందు ముందుగా కాకికి పిండముబెట్టి అనంతరము పితరులకు పిండప్రదానముచేయుటము ప్రసిద్ధము. శాస్త్రసిద్ధమే కాకుండా కాకిముట్టనిది గతులులేవని లోకరూఢము. మనోహారభారతీభారవహాముఖ్యద్విజకులంబు. మనోహర. మనోజ్ఞమైనట్టువంటి. భారతీ. వాక్కులయొక్క. భార. విస్తారమును. వహా. ధరించినట్టువంటి. ముఖ్య. మేళ్లుగలిగినట్టువంటి. ద్విజ. కోకిలపక్షులయొక్క. కులంబు. సమూహము. ఎవ్వని గేహంబున. ఏకాకియింటెల్లా. పొదలు. వృద్ధిపొందును. అనగా మనోహరవాక్కులను ధరించినది కోకిల అనిన్ని. ఆకోకిలలు కాకిచే

తనెకున్నదినములు పెంచబడడము స్పష్టము గనుక. కోయిలలన్నియు కాకిగూండెల్లా వృద్ధిపొందుతూవుండునని భావము. ఎవ్వని. ఏకాకముయొక్క. కంఠవిశ్రుతారావంబు. కంఠ. గళమందు. విశ్రుత. కూడుకున్నట్టువంటి. ఆరావంబు. ధ్వని. పధికసంతతికి. మార్గమందుపోవుచున్నండే జనులకు. మేలుకీడ్లను. శుభాశుభములను. ఎరుపరుచు. తేటపరుచును. అనగా దారివెంబోయ్యేవారికి ముందర జరిగేమేలును కీడును తనపలుకువల్ల తెలియజేయునని భావము. కాకిశకునము. జ్యోతిశ్శాస్త్రమందు ప్రసిద్ధము. ఎవ్వని బలమునకు. ఏకాకిబలమునకు. బ్రహ్మకెండుమైన. బ్రహ్మకెండుమైనాగాని అనియర్థము. బ్రహ్మపుత్రుడనికాదు. ప్రజ్ఞపెంపున. బుద్ధిబలముచేతను. లెక్కజెప్పుడానకుచాలడో గణించశక్తుడుగాడో. అనగా కాకిబలము బహువిస్తారమని లోకమందు ప్రసిద్ధము. బ్రహ్మకెండుమైనాగాని అనిలోకములోసామెతమాటగాని బ్రహ్మపుత్రుడనికాదు. వీటినిసృష్టిచేసినవానికెండుమైనాగాని చెప్పవేడనుట. అతడు. ఈప్రకారావ్యక్తగుణయుక్తుడైనట్టువంటిన్ని. నగరోపకంఠచైత్యాగ్రవర్తి. నగర. మహిళారూప్యపట్టణముయొక్క. ఉపకంఠ. సమీపమందలి చైత్య. రచ్చచెట్టుయొక్క. అగ్రవర్తి. కొనయందుప్రవర్తిస్తూవుండే. వాయసపరివృఢుండు. కాకరాజు. పక్షిమాత్రుండె. శకుంతసామాన్యుడా. అనగా. కేవలపక్షిమాత్రుడు కాడని భావము॥

౮॥ క॥ ఆకాకినాకపథమున । నేకాకిత మేంతలాడ నీరముగములం

గేకావండలముసుకర । యూకాననమునకుబోవుచున్నెడనటుకర్॥

టీక. ఆకాకి. ఆటువంటి ప్రసిద్ధమైనవాయసము. నాకపథమునన్. ఆకాశమార్గముచేత. ఏకాకిత. తానువక్కటె. మేంతలాడ. ఆహారార్థమై. ఈరముగములన్. ఈరము. పొదలయొక్క. గ

ములన్. గుంపులచేతను. కేశామండలమగు. ఎడసందులేనిమహారణ్యము నుటు. పరంయూశాసనవమునకు. పరయూ అనెనదిసమీపమందలియరణ్యమునకు. పోవుచున్నాడ. చనుటకునుద్యోగించినవాడయ్యెం దు. ఆటకున్. ఆస్థలానికి.

౯. చ. వెడవెడచంకచిక్కమునన్వెడుచద్దియుసందిలోహప్యం
గడియముగ్రూరదృష్టిగలకన్నులునల్లనిమేనుమహాప్రవం
బడిశముజుంజురుందలతపాశముజేగురుబొట్టుమిట్టులం
గొడవలిగల్గివచ్చెనొకక్రూరకిరాతుడమందరత్వరన్.

టీక. వెడవెడ. మాటిమాటికిన్ని. చంకచిక్కమునన్వెడి చద్దియు. కట్టులంబితమగు శిక్యమునందు. బుభుక్షితాన్నమున్ను. సంది. సందిటియందు. లోహప్యంగడియము. ఇనుములోజేసినకటకమున్ను. క్రూరదృష్టిగలకన్నులు. క్రూరతీక్ష్ణమైన. దృష్టిగల. చూపుగలిగిన. కన్నులు. నేత్రములున్ను. జుంజురుందలతపాశము. చిక్కువెంట్రుకలుగలశిరస్సుండుకుళ్లాయున్ను. నల్లనిమేను. కృష్ణశరీరమున్ను. మహాప్రవంబడిశము. వీప్రనగాలమున్ను. జేగురుబొట్టు. ఎఱ్ఱనితిలకమున్ను. మిట్టులన్. మొలతాటియందు. గొడవలి. లవిత్రమున్ను. కలిగిన. ఉన్న. ఒకక్రూరకిరాతుడు. నిర్దయుడైనయొకబోయవాడు అమందరత్వరన్. అధికమైనవేగముచేతను. అటకువచ్చెన్. ఆకాకియున్నచోటికేతెంచెను. అటకు అభిప్రాయమందున్నశబ్దమునుయుక్తడనన్వయించుకొనవలెను.

౧౦. క. వచ్చినవానియసవతిదసుయిచ్చన్వెరచెఱుప్పవంటియితడెందులకై
యిచ్చోటికేతెంచెనొకోయంచచ్చెరువనుచుండనద్దురాత్ముండచటన్.

టీక. వచ్చిన. ఈప్రకారము ఆకిరాతుడురాగాను. వాయసపతి. కాకరాజు. తనయిచ్చన్. తనమనస్సులో. వెరచువ్వవంటియితడు. చుదురుపుట్టినమృత్యువంటియైనబోయవాడు. ఎందులకై. ఏమికార్యముకొరకై. ఇచ్చోటికేతెంచెనుకో. ఇక్కడికివచ్చినాడో. అచ్చెరువనుచుండన్. ఆశ్చర్యమునియనుచుండగా. అద్దురాత్ముండు. దుష్టుడైనయాకిరాతుడు. అచటన్. ఆస్థలమందు. అనియర్థము.

౧౧. క. పూలుగుడెసబన్నివలశాడ్వలధరణింబాదుపరచిప్రుస్సినకన్నుల్
గలపూలుగుదీమమిడియుగ్గలపొందమిగాచియుండగాదైవగతిన్.

టీక. పూలుగుడెశబన్ని. పూలు. కసవుచేతను. గుడెశబన్ని. ఇల్లుగట్టి. వల. జాలమును. శాడ్వలధరణిన్. పచ్చికగలభూమియందు. పాదుపరచి. పాదుకొల్పి. అనగావలపరచి. ప్రుస్సినకన్నుల్గలపూలుగుదీమముఇడి. నేత్రములుపోయినగుడ్డిపిట్టనువలవేసినస్థలమందుంచి. కన్నులుపొడిచిస్వజాతిపక్షులనుపిలిచేకొరకుగుడ్డిపక్షినిదీమముందుపెట్టెదిలోకమందుకలదు. దీమమనగా పక్షులకొరకుపెట్టిచెట్టినపంజరము. అగ్గలమైనతమిన్. అతిశయమైనయాశచేతను. కాచియుండగా. నిరీక్షించుచుండగా. దైవగతిన్. విధివశముచేతననియర్థము.

౧౨. శా. చిత్రగ్రీవుడనంగనొక్కవిహగశ్రేష్ఠుండుసత్యోక్తి
శ్రుతిప్రాతముపెంటగుంపులువిరాపైబోవుచున్శాడ్వల
క్షేత్రస్థమునుదీమముంగనినభక్ష్యక్రీడాపరిత్యాగతై
ధాత్రిన్వ్రాలెననాయమధ్యమునపత్రధ్వానముల్మ్రోయగన్.

టీ. చిత్రగ్రీవుడనంగనొక్కవిహగశ్రేష్ఠుడు. చిత్రగ్రీవుడనెపేరుగలిగినదియొకపక్షిరాజు. సత్యోక్త్యాత్తత్రిప్రాతము. సత్. శ్రేష్ఠమైనషువంటి. ప్రొత్త్యె. ఉపచారికమును. శ్రీతే. చేస్తున్నవెండి. పత్రి. పక్షులయొక్క.

వ్రాతము. సమూహము. పావురాపెంటగుంపైటుబరా. తనవెంబడిసంఘములు గూడిరాగా సుస్థైబెరావ్రేచుర్
ఆకాశమార్గమందు చనుదెంచుచున్న. శాడ్వలక్షేత్రస్థమము. శాడ్వలక్షేత్ర. పచ్చికగలభూమియందుస్థ
మము. ఉండినట్టువంటి. దీవమును. ఆగుడ్డిపిట్టయున్నస్థలమును. ఆనగాగూడును. కని. చూచి. నభః క్రీడాప
రిత్యాక్తిరాః. నభః క్రీడా. ఆకాశసంచారకేళిని. పరిత్యాక్తిరాః. విడచిపెట్టినవారై. పత్రద్వావనముల్. పత్రా. రెక్క
లంబెయుక్క. ధ్వావనముల్. ధ్వనులు. ఆభారణర్. అభారణాప్రాయముగా. ఆనాయమధ్యమున. ఆనాయ. వలయొక్క.
మధ్యమున. నడుమను. ఆనాయమునిన్ని. ఆనాయమునిన్ని. పాతముకద్దు. ధాత్రీర్వారా. భూమియందువాలిరి
ను. ని. ఆనాయః పుంసి జాలం స్యాదిత్యమరః.

౧౩. క.. వేలుగుల బిలుగు కిరాతుడు వలదవ్వేలం దివిచి తగ్గి వగ్గిరి పర్ణం
బలఘుతరకీలమున సం వలనముగా విమ్మ్రుచుండె వలసిన భంగిన్..

టీక.. బిలుగుకిరాతుడు. చెడుగుబోయవాడు. వేలుగులన్. పక్షులను. వలదవ్వేలం దివిచి. జాలము
లోపట్టుబడేటట్టుదీసి. తగ్గి. అణగి. వగ్గిరి. నుసుపయున. పర్ణంబు. వలకుగట్టినతాటిని. అలఘుతరకీ
లమున. అలఘుతర. మిక్కిలిగొప్పదైనట్టువంటి. కీలమున. గసికను. అనగా మేకు. వలసినభంగిని. తన
కిష్టమైనట్టు అని అర్థము. అనగాయద్ధృషగా. సంవలనముగా విమ్మ్రుచుండె. చుట్టుచూవుండెను.

౧౪. వ.. అంత పతత్రిసుత్రాముండను జీవ్వేలగి వలయుర్త్తంబునం బిలిచి దుష్కర్మానుకూలంబున నిజ్జా
లంబున జిక్కితిమి వాయుపాయంబున నెకంయుపాయంబు భావించితి రాగపద్వ్యాభియానంబునన
౧౫ నమిందరము జ్జాలంబుప తత్రజాలంబునం బెట్టుకుని దూరంబరుగుదము ప్పుటికి నెుక్కగతలేకపోయెయ
డునేయు తునిర్భిలంబంబున నెండనిజెప్పిన నెుప్పును ఇనిరుప్పులు గులాన్యయాముపదిప్పరంబుగా
సుప్పరంబె గసింయుస్మలతకీలంబైజాలంబుపెంటరా ని యాయుర్బలంబున గగనమార్గంబునంబ

రచుచుండ..

టీక. అంత. అంతటను. పతత్రిసుత్రాముండు. పతత్రి. పక్షులకు. సుత్రాముండు. ఇంద్రుడైన ఆపక్షి
రాజు. అనుజీవులన్. తన్ననుసరించిజీవిసుత్తువున్న పక్షులను. కేవలయుత్తంబునం బిలిచి మిక్కిలి ప్రియయుక్తమూచే
తనా హ్వానముజేసి. దుష్కర్మానుకూలంబున. దుష్కర్మ. మనచే తపూర్వమునుచేయబడిన దుష్టమగు చెయువ్వ
యొక్క. అనుకూలంబునన్. అనుకూల్యముచేత. సహాయముచేతననుట. ఇజ్జాలంబున జిక్కితిమి. ఈ
వలయందుతగులుకొంటిమి. ఈయుపాయంబునకు. ఈనాశనమునకు. ఒకయుపాయంబు. ఒకయుక్తి
ని. భావించితి. తలచితిని. యాగపద్వ్యాభియానంబున. రాగపద్వ్య. ఏకకాలమందలి. అభియానంబున. గమ
నించుటచేతను. వెళ్లడముచేతననుట. మనమిందరము. మనమందరమున్ను. ఇజ్జాలంబు. ఈవలను. పత
త్రజాలంబునం బెట్టుకొని. పతత్ర. రెక్కలయొక్క. జాలంబునన్. సమూహమందు. పెట్టుకొని. ఇడుకొని. దూ
రంబరుగుదము. దవ్వుగాపోదాము. అప్పటికి నెుక్కగతలేకపోయెడునే. ఆకాలమునకు యెదియొ
కపేరవు గలుగకపోవునే. ఆటుదిర్బలంబంబున. అట్లు ఆలస్యముచేయక. తెండనిచెప్పిన. లేచిపదండని
పక్షిరాజుపక్షులతోపలుకగా. అప్పులుగులు. ఆపక్షులు. ఒప్పుకుని. ఆమాటను సమ్మతించి. ఒ
క్కయుపాకువ. ఒక్కసారిగా. ఏకక్రియంబుగాననుట. దప్పరంబుగా నుప్పరంబెగసి. శీఘ్రముగాపై
కిలేచి. ఉన్మీలితకీలంబై. ఉన్మీలిత. పెరకబడ్డట్టువంటి. కీలంబై. గసికకలిగినదై. జాలంబు. వల. వెంటరా
గెుని. తమతోకూడారాగా గ్రహించి. ఆయుర్బలంబున. జీవితకాలబలంబు మూలముగా
నుండుటచేతను. గగనమార్గంబున బరచుచుండ. ఆకాశగమనంబున పోచూనుండగానని యర్థము.

౧౬. శ.. ఆ విధి విధి వులాడకవడితో బోరా వగనిధియునను భూతపూర్వంబనుచున్
ధావనమున వనమున బడుగుబోవి హాసములను చూచి బోయుచు బోయుంచిరుదర్.

టీక. ఆవిధి. ఆరీతిని. విధివశమువాడక వ్యర్థవ్యసనవిరాపించక యని యర్థము. వడబోవనగా. శీఘ్రముగాబోగాను. ఇదియననుభూతపూర్వంబనుచున్. ఈక్రియ ముందెన్నడున్ను అనుభవించినదికాదనుచు. అనగా. యెన్నడున్ను పక్షులు యిలాగున వలయెత్తుకొనిపోవుట విన్నదికన్నదికాదబ్బావము. విహంగములు. ఈపక్షులు. భావనమునన్. పరుగెత్తిపోవుటచేతను. వనమున బడుబోయనునుచు. అరణ్యమందుపడనము యిన్యనియని. బోయ. కిరాతుడు. పోయెడివెంటనే చనియెనని యర్థము.

౧౭. ఉ॥ ఎప్పుడు నేలవ్రాలు ఖగమెప్పుడ రెక్కలుసచ్చిపోవుగా
నప్పుడ చిక్కు నిప్పులుగులన్నియు నాకని నిశ్చయించి వా
డెప్పటి భంగి పెన్గిరియెగుచునుండె విహంగమంబులా
చెప్పున జాలమెత్తుకొని చూడగ జూడ నదృశ్యమాయయున్.

టీక. పెచ్చుగా. అతిశయముగాను. శ్రమమెప్పడ. ప్రయాసగలుగగా. రెక్కలుసచ్చి. పక్షములను ప్రిజేసి. ఎప్పుడు నేలవ్రాలును. ఎప్పుడు భూమియందు పడునో. నాకు. ఇప్పులుగులన్నియు. ఈపక్షులన్నిన్ని. అప్పుడ చిక్కునని. అప్పుడే నాచేతికి తగులునని. నిశ్చయించి. నిర్ణయించి. వాడెప్పటిభంగి. ఆబోయవాడెప్పటివలెనే. పెన్గిరియెగుచునుండె. వెంటతగిలిపోవుచునుండెను. విహంగమంబులు పక్షులు. ఆచెప్పున జాలమెత్తుకొని. ఆప్రకారము వలయెత్తుకొనిపోయి. చూడగజూడ నదృశ్యతాపయున్. చూస్తూచూస్తూనుండగా కనబడకపోయెను.

౧౮. క॥ అతిలాఘవమున నలలఘుపతనకుడు దత్పాతపతితెంబడిన
భూతలంబున బరచెం బక్షతిఝాంకృతులఖిలదిశల గ్రందుకొనంగన్.

టీక. అతిలాఘవమునన్. అతిశీఘ్రముగాను. అలలఘుపతనకుడున్. లఘుపతనకుడనే ఆకాకరాజున్ను

తత్పాతపతితెంబడి. ఆజాలముతో బోవుచున్నపారావతపక్షిరాజుతెంబడి. అభూతలంబున బరచెన్. ఆకాశమార్గమందుపోయెను. పక్షతిఝాంకృతులు. పక్షతి. పక్షమూలముల వల్లనైన. ఝాంకృతులు. ఝుంకారధ్వనులు. అఖిలదిశల. అఖిలసమస్తమైన. దిశల. దిక్కులయందు. గ్రందుకొనంగన్. పర్వగాను అనియర్థము.

౧౯. క॥ జాలస్థవిహంగము జాలము బరికింపలేక జారనిజాలిం
దూలుచు గ్రూరకిరాతుడు వ్రీలినచరణములతో నివృత్తుండయ్యెన్.

టీక. జాలస్థవిహంగముజాలము. జాల. వలను. స్థ. గ్రహించినట్టివంటి. విహంగము. పక్షులయొక్క. జాలము. సమూహమును. పరికింపలేక. చూడసమర్థుడుగాక. అనగా. అగుపడకపోవుటవలనను జారనిజాలిందూలుచు. విడువనివ్యథచేతను కొట్టుపడుచు. క్రూరకిరాతుడు. దుష్టుడైనబోయవాడు వ్రీలినచరణములతో. అరణ్యమందు వేగముగాపోవుటచేత పగిలిబద్దలైనకాళ్ళతో. నివృత్తుండయ్యెన్. పక్షులతోకూడాబోక మళ్ళినవాడాయెను.

౨౦. క॥ ఆపడువున నలచిత్రగ్రీవుడు దూరంబుగానరిగి భృత్యులసం
భావించిపలికె నోహో ధావనముడిగి యిచటవ్రాలుదమిందరమున్.

టీక. ఆపడువున. ఆప్రకారముగాను. అలచిత్రగ్రీవుడు. చిత్రగ్రీవుడనే ఆపక్షిరాజు. దూరంబుగానరిగి. బహుదవ్వేగాబోయి. భృత్యులసంభావించిపలికెను. తనభృత్యులైనపక్షులను మన్నించిపలికెను. ఓహో. భృత్యులారా. ధావనముడిగి. పోవడముచాలించి. ఇచటవ్రాలుదమిందరమున్. ఇందరమున్న యిక్కడ దిగుదమనియనిపలికెను.

౨౧. చ॥ సకలపదీనమానసుడు శాంతిసముద్రుడజాతశత్రుడం

తకనిభసత్యుఁ డిష్టజనతాఘనతాపవిఘాతి సర్వమూ
షకకులసార్వభౌముఁడు రసజ్ఞుఁడు ప్రాణము ప్రాణమా హిర
ణ్యకుఁ డిటనుండు నాఁడు సదయామతి నిప్పులవంత బాపఁడుర్.

టీక. సకలపథీనమానసుఁడు. సకలపథీన. సమస్తమార్గములయందుఁ బ్రవర్తిస్తుండెడి. మానసుఁడు. చిత్తము గలవాఁడు. అనఁగా సకలనీతిశాస్త్ర ధర్మశాస్త్రాది మార్గములయందుఁ బ్రవేశించిన మనస్సు గలవాఁడని భావము. శాంతిసముద్రుఁడు. సంపూర్ణశాంతగుణము గలవాఁడున్ను. అజాతశత్రుఁడు. అజాత. పుట్టనట్టువంటి. శత్రుఁడు. దస్యువర్గములు గలవాఁడు. అనఁగా. ప్రపంచమందు తనకు శత్రువులు లేశమాత్రమైనను లేనివాఁడని భావము. అంతకనిభసత్యుఁడు. అంతక. యముని తెల్పాడను. నిభ. సమానమైన. సత్యుఁడు. తత్త్వము గలవాఁడు. అనఁగా యమునియంత సత్యవంతుఁడని ప్రసిద్ధము. ఇష్టజనతాఘనతాపవిఘాతి. ఇష్టజనతా. ఆప్తవర్గము యొక్క. హితజనసమూహము యొక్క అనుట. ఘన. అధికమైనట్టువంటి. తాప. మనస్సంతాపమును విఘాతి. నాశనము చేసేవాఁడున్ను. సర్వమూషకకులసార్వభౌముఁడు. సమస్తమైనట్టి ఎలుకలజాతికి ప్రభువైనవాఁడున్ను. రసజ్ఞుఁడు. రసికుఁడైనవాఁడున్ను. ప్రాణము ప్రాణము. నా జీవమునకు జీవము. నా రంభ ప్రాణములకు ప్రాణము. అనఁగా ప్రాణసముఁడని భావము. ఆ హిరణ్యకుఁ డిటనుండుఁడు. ఆ ప్రాణాప్తగుణము గలిగిన హిరణ్యకుఁడనే మూషకరాజు యీస్థలమందు నివసించును. ఆయన ఆ హిరణ్యకుఁడు. దయామతిన్. కృపాబుద్ధిచేతను. ఇప్పుల వంత చాపెడుర్. ఈ యాపద నివారణచేయును.

—౮. చ. నిలువ్వఁడునా విహంగములు లున్నవి బిలస్థలభూమినంతన
క్కలకలమాలకించి పొడకట్టియు నాయగుణవ్రతాంగుకే
వలసఖుఁ జీవితప్రతిమ వారితమత్సరు వీతరాగుని

—ర్మలు పతగాగ్రణిం గని హిరణ్యకుఁ డశ్రువిమిశ్రితాక్షుఁడై.

టీక.. నిలువ్వఁడునా. నిలువండి అనియనఁగా. విహంగములు లున్నవి. పక్షులున్నవియును. అంతన్. అంతట హిరణ్యకుఁడు. బిలస్థలభూమిన్. తానున్న బిలప్రదేశమందు. అక్కలకలమాలకించి. ఆ పక్షులయొక్క కలకలధ్వనిని విని. పొడకట్టి. ఆ పక్షులకు తాను అగపడి. ఆ నాయగుణవ్రతాంగు. అ నాయ. పలరొయొక్క. గుణా. తంతువులతెల్పాడను. వ్రత. చుట్టబడ్డట్టువంటి. అంగు. అవయవములు గలిగినట్టువంటిన్ని. కేవలసఖు. మిత్రుని అద్వితీయమైనట్టువంటిన్ని. జీవితప్రతిమ. జీవితప్రాణము తెల్పాడను. ప్రతిమ. సమానమైనట్టువంటిన్ని. వారితమత్సరు. వారిత. నివారించబడ్డట్టువంటి. మత్సరు. చలము గలవాఁడున్ను. వీతరాగు. వీత. పోఁగొట్టబడ్డట్టువంటి. రాగు. అనురక్తి గలవాఁడున్ను. నిర్మలు. పరిశుద్ధాంతరంగుఁడైన. పతగాగ్రణిన్. పతగ. పక్షులలో. అగ్రణిన్. శ్రేష్ఠుఁడైన పక్షిరాజును. కని. చూచి. హిరణ్యకుఁడు. ఆ మూషకరాజు. అశ్రువిమిశ్రితాక్షుఁడై. అశ్రు. కన్నీళ్లతెల్పాడను. విమిశ్రిత. కూడుకొన్నట్టువంటి. అక్షుఁడై. నేత్రములు గలవాఁడై. పైనజెప్ప పద్యములోపలి కెనని అర్థసంబంధము.

—౯. చ. పలికె సఖా యఖండనయపారగతుండవు దీర్ఘదర్శివే
వలన విపత్తిఁ జెందఁ దనివాఁడవు నిత్యసుఖానుయాయివి
య్యలమిట నీకు నేటఁ గదవె సంయ్యవిధాతకు పాతకోవిదుగా
వలయుఁ గదయ్య కర్మపటువంటిది చూడఁగ దయ్యయుక్తమా.

టీక. సఖా. ఓ చెలికాఁడా. అఖండనయపారగతుండవు. అఖండ. సంపూర్ణమైన. నయ. నీతిశాస్త్రము యొక్క. పార. అంత్యమును. గతుండవు. పొందినవాఁడవున్ను. దీర్ఘదర్శివి. దేశకాలలక్షణజ్ఞుఁడైనవాఁడవున్ను. అనఁగా. దూరపు ఆలోచన గలవాఁడవనుట. ఏవలన విపత్తిఁ జెందుఁడనివాఁడు. ఏవిధమున నున్ను ఆపదచేత చిక్కుబడనివాఁడవున్ను. నిత్యసుఖానుయాయివి. నిత్య. ఎల్లప్పుడున్ను. సుఖ. శర్మగతిని.

అనుయాయివి. అనుసరించేవాడవైన. ఇటువంటిదీకు. ఇయ్యెలముపరెంటెప్పిడవైనయ్యో. ఈ పాసోదుఃఖ
ము ఏరీతిగా సంభవించెనయ్యో. విధాతకు. బ్రహ్మదేవునకు. పాటిలేదుగావలయును గదయ్యో. న్యాయము
లేదుకాబోలునయ్యో. కర్మమెటువంటిది చూడగదయ్యో. ప్రమాణము లేదనుట. పూర్వార్జితమునయిలా
గంటిది వీక్షింపవయ్యో. అక్కటా. కటకటా యని వ్యసనాక్రాంతుడై హిరణ్యకుడు పల్కెను.

—౪౪. క॥ అనిపలుకుచు హిరణ్యకు గనుగొని చిత్రగ్రీవుడనియె కర్మాధిసఖా నా
యనుజీవులలసిరే మఱి వనటం జెల్లితి నరకు వలలె వేవలవుర్.

టీక॥ అనిపలుకుచు హిరణ్యకు గనుగొని చిత్రగ్రీవుడనియెం. అని. ఈప్రకారము వ్యసనబడుచుండ్వాడయి
లుకరాజును జూచి చిత్రగ్రీవుడను పక్షిరాజు పలికె. కర్మాధిసఖా. ప్రియమైన చెలికాడా. నాయనుజీవు
లలసిరి. నాయందు చేరుమైన పక్షులు మిక్కిలి దారాశము వచ్చి బడలినవి. ఏమఱి వనటం జెల్లితివి. నీవున్నవనో
దుఃఖముచేత వ్యాకులుడవైతివి గనుక. కేవలము. మిక్కిలి. వల. ఈజాలములను. నరకు. ఛేదింపుమా. అని
పల్కెను.

—౪౫. క॥ ఏవాసరమున నెద్దెస నేవయసున నెట్టికర్మమెవ్వడొనరించుర్.
నావాసరమున నద్దెస నావయసున నట్టికర్మమతడు భుజించుర్.

టీక॥ ఏవాసరమున నేదెస నేవయసున నెట్టికర్మమెవ్వడొనరించుర్. ఏదినమందుగాని యేదిక్కునగాని
బాల్యకౌమారాదికమైనయేయీడునగాని యెట్టువంటిచెయువ్వను యేపురుషుడు చేసునో. ఆవా
సరమున నద్దెస నావయసున నట్టికర్మమతడు భుజించుర్. ఆదివసమందునా దిక్కున నాయీడున నట్టు
వంటిచెయువ్వను ఆపురుషుడనుభవించునని యర్థము.

—౪౬. క॥ కలకాలము వేదలమట కలకాలము లేదు సుఖము కాలము పెరావం
గలిగినట్టు గొన్నాళ్లి ఖిలనిటు గొన్నాళ్లు దీనికేలా వగవర్.

టీక॥ కాంతువము పెరావం గలిగినను. శరీరధారిత్వై యుండుటను. కలకాలము వేదలమట. పల్లకాలము దుః

ఖము లేదు. కలకాలము లేదు సుఖము. పల్లకాలము శర్మమున్నలేదు. ఈయిల్కే. ఈభ్రాంతిలో. అటుగొన్నా
ళ్లిటుగొన్నాళ్లు. అనగా కొన్నిరోజులు సుఖము. కొన్నిరోజులు దుఃఖమని అర్థము. దీనికేలా వగవర్. ఇటువంటి
దానికి యెందుకు వ్యసనపడవలయును.

—౪౭. క॥ దైవికమ్మైన పనులకు వావిడువడ వార్యధైర్యవంతుడనంతర
ఖావిభవయెప్పుడెటువలె గావలెనటుగాకపోదుగాయను తెలివిర్.

టీక. నయశాస్త్రవిభవ. నీతిశాస్త్రసంపన్నుడైన హిరణ్యకుడా. ఎప్పుడెటువలె గావలెనటుగాకపోదుగాయను
తెలివిర్. ఏకాలమందు యేప్రకారముగా జరగవలెనో ఆప్రకారము జరగకపోదు అట్లనే అయ్యేనని తెలివి
వేకముచేతను. ఆవార్యధైర్యవంతుడు. నివారింపగూడని ధీరత్వముగల పురుషుడు. దైవికమ్మైన. దైవవశ
ముచేతనైనట్టువంటి. పనులకు. కార్యములకు. వావిడువడు. సూరువదలడని యర్థము. అనగా భ్రమపడచె
ప్పుకోడని భావము.

—౪౮. క॥ వేసటనొందక లఘువిన్యాసంబున నూరుయోజనములరిగి సుఖ
గ్రాసమున బొదలివత్తువు యాసయు నీకెట్లు మోసమొదవెం జెప్పుమా॥

టీక॥ వేసటనొందక. అలసటపడక. లఘువిన్యాసంబున. లఘుచుల్లనయినట్టువంటి. విన్యాసంబున. గమ
నముచేతను. నూరుయోజనములరిగి. నూరామడలు పోయి. సుఖగ్రాసమునన్. ఇష్టమైనయాహార
ముచేతను. పొదలివత్తువు. సంతుష్టుడవైయుంటివి. అయ్యో అనగా. అయ్యో. అనిర్వ్యసనోక్తి. సఖు
డా చెలికాడా. నీకెట్లు మోసమొదవెం జెప్పుమా. నీకేప్రకారము ప్రమాదము ప్రాప్తించెను పలుకుమా.
అని హిరణ్యకుడడిగెను.

—౪౯. క॥ అక్కటయరాపల్లతలం జిక్కక నయసరణి ద్రొక్కు చిత్రగ్రీవుం
డెక్కడయిరాదిక్కుంభన పెక్కడకాలము తరింపనేర్పరు వలతుల్.

టీక. అక్కట. కటకటా యని వ్యసనోక్తి. ఆపల్లతలన్. ఆపత్. విపత్తులనే. లతలన్. తీగెలయందు. చిక్కక. తగు లుకొనక. నయసరణిన్ ద్రొక్క. నయ. నీతియొక్క. సరణి. మార్గమును. త్రొక్కమిట్లు చూచుచుండ. చిత్రగ్రీవుండె క్కడ. చిత్రగ్రీవుడనెడి యాపక్షిరాజెక్కడ. అనగా. న్యాయమార్గసంచారియగు యీచిత్రగ్రీవునికి యీదుర్బో ధనమెట్లుగా సంభవించెననుట. ఈ నిర్బంధనమెక్కడ. ఇటువంటి యీ వలలో జిక్కి కట్టుపడడమెక్కడ. అని ఆశ్చ ర్యోక్తి. కాలము తరింప. కాలమును దాటుటకు. ఎవ్వరు వలతురే. ఎవరు నేర్పరులు ఎవరికిన్ని అశక్యము బాధా వకు.

౩౦. క॥ ఆపత్సంపదలలతుల। బ్రాపింపవె ఘనులగాని యుస్రుగ్ బుడపై

జూపట్టు చంద్రుడారగ। నోపతగా వృద్ధిక్షయకలవె యుడుసంహతికిన్॥

టీక. ఆపత్సంపదలు. ఆపదయున్ను. సంపదయున్ను. ఆనేయాకండున్ను. ఘనులగాని. గొప్పవారికేగాని అలతులకు. కొంచపువారికి. ప్రాపింపవే. పొందవే. అదియెట్లనెడి దృష్టాంతము. చంద్రుడు. ఉస్రుగ్. కళాహా నిచేత తగ్గను. తిరిగి. పొడపై జూపట్టి. కళావృద్ధిచేత పరిపూర్ణుడున్ను అగును. ఓపతగా. ఓయి పక్షిరాజా. తారకడు. అభివృద్ధిక్షయములున్ను. ఉడుసంహతికిన్. ఉడు. నక్షత్రములయొక్క సంహ తికిన్. సమూహమునకు. కలవే. కలుగునే. అనికాకువు. కల్గవనియర్థము.

౩౧. చ॥ ఉరి విహగవ్రజంబునకు నోదము దంతికి మందు చిల్లికుం

బరుషతపోగ్రహగ్రహణబాధ సుధాంశునకంశుమాలికిం

బరమదరిద్రతాప్తి మతిమంతునకుం గలుగంగ జేసెనె

వ్వరు సవతిందునందు బలవంతుడుబో విధినాకు జూడగన్.

టీక. విహగవ్రజంబునకు. విహగ. పక్షులయొక్క. వ్రజంబునకు. సమూహమునకు. ఉరి. ఉచ్చు వు. దంతికి. ఏనుగకు. ఓదము. అనగా. ఏనుగులను పట్టెటందుకు త్రవ్వినగుంట. చిల్లికుమందు. సర్ప మునకు. బాష్టద్వమున్ను. సుధాంశునకు. చంద్రునకున్ను. అంశుమాలికిన్. సూర్యునకున్ను. ఈయిద్దరికిన్ని

పరుషతపోగ్రహగ్రహణబాధ. పరుష. క్రూరమైనట్టువంటి. తపోగ్రహ. రాహుగ్రహముచేత. గ్రహ ణబాధ. గ్రసనరూపపీడయున్ను. మతిమంతునకున్. బుద్ధిమంతుడైనపురుషునికి. అనగా పండితునికియనుట పరమదరిద్రతాప్తి. పరమ. అత్యంతమైనట్టువంటి. దరిద్రతాప్తి. నిస్వత్వప్రాప్తిన్ని. కలుగంగజేసె. ఈప్రకారము మున్నుద్యమమైన జంతువులకు నిర్బంధకములు సంభవింపజేసెను. ఇందునందు. ఈభూలోకమందున్ను ఊర్ధ్వ లోకమందున్ను. ఎవ్వరు సవతు. ఆదైవమునకు యెవరు సమానము. బలవంతుడుబో విధినాకు జూడగన్. నేనాలోచించగా దైవము గొప్ప. అనగా. సమర్థుడు గదా అని అర్థము.

౩౨. చ॥ గగనమునం జరించు పతగంబు లగాధసముద్రవారిలో

దగ విహరించు మీలు వలతండములం బడి చచ్చు నివ్విధిం

దెగిచన స్థానశక్తి గలదే వలదేర్పడ చింతదీన్నై

దెగునెడకెంత దవ్వయిన తెచ్చుగదా విధి దేహధారులన్॥

టీక. గగనమునం జరించుపతగంబులు. గగనమునన్. ఆకాశమందు. చరించు. సంచరిస్తూవుండే. పతగం బులు. పక్షులున్ను. అగాధసముద్రవారిలో. అగాధ. లోతైనట్టువంటి. సముద్ర. సాగరముయొక్క వారిలో. జలమందు. తగవిహరించు. ఒప్పినట్టు సంచరిస్తూవుండె. మీలు. చాపలున్ను. వలతండము లన్. వలజాలములయొక్క. తండములన్. సమూహములయందు. పడి. చిక్కి. చచ్చున్. మృతిబొందును. ఇట్టిదిన్. ఈప్రకారముగాను. తెగిచన. ప్రాణపై పోవచూచుండగా. స్థానశక్తి గలదే. అనికిపట్టునే బల ము యెవరికైనా గలిగెనే. వలదేర్పడచింతదీన్నై. ఇందుకై విచారపడవలదు. తెగునెడకు. ప్రారబ్దస్థ లానకు. దేహధారులన్. జంతువులను. విధి. దైవము. ఎంతదవ్వయిన. ఎంతదూరమైనా. తెచ్చుగదా తీసుకొనివచ్చును గదాయనియర్థము.

౩౩. క॥ అనియాయెరుకపతిసాంత్వనమున నాసుహృత్సకశోకమగ్నుండైనె.

చ్చ్రీనసుచ్చైరితానిదగుశోకునినంతునాయాంశమ్మెఱ్ఱికుఱుకుచునుండెన్.

టీక. అని. ఈలాగునపలికి. ఆఖువేఖుపతి. ఆఖు. ఎలుకలకు. వేఖుపతి. ఇంద్రుఁడైనహిరణ్యకుఁడు. అనఁగామూషకరాజు. నెమ్మనమునన్. చిత్తమందు. ఆసన్నాతశోకమగ్నుఁడై. ఆసన్నాత. అధికమైనటువంటి. శోక. దుఃఖమందు. మగ్నుఁడై. మునిఁగినవాఁడై. సుచ్చ్రీనసుచ్చైరితానిదగుల్నానిన. నిర్బంధముచేతపీడితుఁడగుస్నేహితుణ్ణి పొందియున్నటువంటి. అనాయాంశ. అనాయ. వలయొక్క. అంశ. ఒకభాగమును. ఫర్కి. ఫర్కరచి. కురుకుచునుండెన్. కత్తిరిస్తూనుండెను.

వ. అప్పుడవార్యధైర్యతుపానస్రాఘ్యుండగుచిత్రగ్రీవుండుసుహృల్లోక
శరణ్యుండగుహిరణ్యకునకిట్లనియె.

టీక. అప్పుడు. ఆసమయమునందు. అవార్యధైర్యతుపానస్రాఘ్యుండగుచిత్రగ్రీవుండు. అవార్య. వారించశక్యముగానటువంటి. ధైర్య. ధీరత్వమందు. తుపానస్రాఘ్యుండగు. బాహువనుస్రోతమైనటువంటి. అనఁగా. బాహువంతునితోడసమానమైనధైర్యముగలవాఁడనిభావము. అటువంటిచిత్రగ్రీవుఁడనేపక్షిరాజు. సుహృల్లోకశరణ్యుండగు. సుహృల్లోక. ఆప్తజనులకు. శరణ్యుండగు. రక్షకుఁడైనటువంటి. హిరణ్యకునకిట్లనియె. మూషకరాజునుగూర్చిపలికెను.

34. క. పరహితచరితాయుష్మత్పరివృతబంధములబోనీపరిచరబంధా
త్కరమేలనరకవిప్పుండు। పరివారమువేనిభూమిపతిపూజ్యుండా.

టీక. పరహితచరితా. పర. అన్యులకు. హిత. ఇష్టమైన. చరితా. నడవడిగలవాఁడా. చరిత్రముగలిగిన యోహిరణ్యకుఁడా. ఆయుష్మత్పరివృతబంధములబోనీ. ఆయుష్మత్పరివృత. నన్నుచుట్టుకొన్నటువంటి. బంధములబోనీ. కట్లనువలెనే. అనఁగా. నన్నుచుట్టుకున్నబంధమునుభేదించినట్టుగానే. పరిచరబంధోత్కరము పరిచర. నాభృత్యులయొక్క. బంధోత్కరము. అతిశయమైనకట్లను. ఏలనరకవిప్పుఁడు. యిప్పుడుమాయెం

బుకుభేదించవే. మంచిది. నామట్టుకేనేనుబైలువెళ్లివచ్చితినట్టైతినా అనిఅధ్యాహారము. పరివారమువేని పరిజనమువేనటువంటి. భూమిపతి. రాజు. పూజ్యుండే. రాజ్యార్హుఁడే. తాడనిరాళంవే.

35. క. సిరిగూడదుగూడినపదు। గురుగలవాఁడచెప్పఁజెప్పఁగానుపరవీరుల్
సరకుగొనరుర్విదక్కదు। పరివారములేనిరాజుబ్రతుకునెబొడపై.

టీక. అట్లాపరివారములేనిరాజుకు. అనిఅన్వయక్రమము. అధ్యాహారము. సిరిగూడదు. లక్ష్మిపొందదు. కూడిన. లక్ష్మిపొందినప్పటికిన్ని. పదుగురుగలవాఁడచెప్పఁజెప్పనేను. పదిమందిపరిజనులుగలరాజనిచెప్పఁడైతే సుకెనునును. పరవీరుల్. పరాక్రమవంతులైనశత్రువులు. సరకుగొనరు. లక్ష్యమువేయరు. ఉర్విదక్కదు. భూమినిల్వదు. గనుక. పరివారములేనిరాజు. పరిజనశూన్యుఁడైనభూపతి. బ్రతుకునెపొడపై. గొప్పగాజీవించునే అనఁగాజీవించఁడనుట.

వ. అనునప్పలుకులకలరిహిరణ్యకుండు. యిదిసులభము.

36. క. హితభృత్యులచేనిభూ। పతికలఘుస్నేహసంవిభాగములమరున్
ప్రతివాసరమతఁడుబలెనా। ధృతుఁడైపాలించుజగావెత్త్రైలోక్యంబున్.

టీక. హితభృత్యులచే. నిభూ. ఇష్టమైనభటులచేతను. ఏభూపతికి. ఏరాజునకు. అలఘుస్నేహసంవిభాగములమరున్. అలఘు. విస్తారమైనటువంటి. స్నేహసంవిభాగములు. చెలిమిలు. అమరున్. ఒప్పియుండునో. అతఁడు. ఆరాజు. ప్రతివాసరము. నిత్యమున్ను. బలోద్ధతుఁడై. సత్త్వాతిశయుఁడై. త్రైలోక్యంబున్. ముజ్జగమును. పాలించున్. రక్షించును. చూడవే. సుమ్ము.

37. క. పరివారముపట్లుననా। దరలేశములేనిభూమిధవ్విడజీవద్ధిం
జెంరంయుఁడుసంతతికెడసిన। పురుషునివంశంబునట్లుబొందనమంగన్.

టీక. పరివారముపట్లున. పరిజనవిషయమై. ఆదరలేశములేని. అణుమాత్రమైనా ఆదరణములేక పోవుటచేతను. భూమిధవ్విడు. రాజు. అభివృద్ధింబొరయఁడు. వృద్ధిబొందఁడు. ఎట్లాగంటే. సంతతికెడసిన

సంతానమువలె నష్టువంటి. పురుషుని వంశంబు. మానవుని కులము. నష్టిచెందిన భంగిన్. నాశమైన విధమునే అని అర్థము.

౩౮. చ. అదనికి జీవనంబిడమి యారజమాడుట వేవినేరములే
వెదకుట నబ్బ్రలుం బరిభవించుట కింకర సంకులంబునై
మ్మదికిన సహ్యమాట దయమానుట పిమ్మట నాడి తొల్లవా
పదవికి బాసి తెయింటి పడిపాటుల నొందు నృపాల చిహ్నముల్.

టీక. అదనికి జీవితంబిడమి. భృత్యజనులకు సమయానకు వేతనమివ్వక పోవుచుండుటయున్ను. ఆరజమాడుట. పరుసపు మాటలు పలుకుచుండుటయున్ను. లేనినేరములే వెదకుట. వట్టి అపరాధములు గలుగజేసుచుండుటయున్ను. పరిభవించుట. తిరస్కరించుచుండుటయున్ను. కింకరసంకులంబు. కింకర. భృత్యులయొక్క. సంకులంబు. సందడి. నెమ్మదికి నసహ్య మాట. మనస్సుకు సరిపడక పోవుచుండుటయున్ను. దయమానుట. కరుణలేక పోవుటయున్ను. పిమ్మట నాడి తొల్లి మంచివాడని చెప్పుడు దుర్గుణాలయిన్న టుండుటయున్ను. ఇటువంటి గుణములచేతను. నృపాల చిహ్నముల్. రాజుల గుణములు. మరి పదవికి బాసి. రాజ్యమును కోల్పోయి. ఓంటిపడి పాటుల నొందు. అసహాయములైన సకష్టములపాలౌను. కనుక రాజులయందు యిటువంటి దుర్గుణములుండకూడదు.

౩౯. ఆ. సైన్యధాన్యబంధు సమ్మర్ధములచే నెవ్వడేవార్పు గలిగి పేడమి నుల్లసిల్లు
నతడు సమాపనీడజాధీశ వసుమతీ బామమయూఖవదనకింటె మగడు.

టీక. ఎవ్వడు. ఏ రాజైనాను. సైన్యధాన్యబంధు సమ్మర్ధముల. సైన్య. రథగజహయాదిచతురంగసైన్యమయు నేసెనలయొక్కానున్ను. ధాన్య. వ్రీహ్యాదులయొక్కానున్ను. బంధు. బాంధవులయొక్కానున్ను. సమ్మర్దముల. గుంపులచేతను. ఓర్పు గలిగి పేడమి నుల్లసిల్లున్. సహానముగల్గి భూమియందు ప్రకాశిస్తున్నాడో. నీడజాధీశ. నీడజ. పక్షులకు. అధీశ. రాజైన చిత్రగ్రీవుడా. అతడు. ఆ రాజు వసుమతీ బామమయూఖవదనకు. భూమియనే చంద్రవదనకాంతకు. ఇంటిమగడు. నిజమైన పెనిమిటి. సుమా

సుమ్మ. బామమయూఖవదన అన్నప్పుడు వ్యుత్పత్తి. బామమయూఖ. చంద్రుని వంటి. వదన. ముఖముగలిగినది యెవతె స్త్రీ అని అర్థము. చంద్రవదన. అన్నట్లువలెనే.

౪౦. క. అని పక్షిజాలగుణముల్ ఘనియలుగాజేసి ఖగపతులవె డలించెన్.
జనితాదృతి మూషకపతి ఘనులాప్తులసేగి కోర్వగావేరు గదా.

టీక. అనిపల్కి. ఈ ప్రకారముగ వంచించి. మూషకపతి. ఎలుకలరేడు. జనితాదృతి. జనిత. పుట్టింపబడ్డ. ఆదృతి. ఆదరణచేతను. జాలగుణముల్. జాల. వలయొక్క. గుణముల్ తంతువులను. ఘనియలుగాజేసి. తునకలుగా ఛేదించి. ఖగపతుల. పక్షిశ్రేష్ఠములను. వెడలించె. బయలువెళ్లజేసెను. ఈ యర్థమును. అర్థాంతరముచేత సమర్థిస్తున్నాడు. ఘనులు. మహాత్ములు. ఆప్తుల. మిత్రులయొక్క. సేగికోర్వగావేరు గదా. కీడును సహింపజాలరు గదా అని అర్థము.

౪౧. శా. చిత్రగ్రీవుని గారవించుకొని తత్సేనం దురంతాదృతి
చ్ఛత్రచ్ఛాయ బ్రహృష్టజేసి యభిలాషంబిందు గావించి యో
పత్రిగ్రామణి పోయిరమ్మనిన బాష్పచ్ఛన్నవక్త్రంబుతో
నత్రా తండనుదాత వీడుకొని పోయెం బక్షిరాట్ లోపలన్.

టీక. ఆనంతరము. హిరణ్యకుడు. చిత్రగ్రీవుని గారవించుకొని. చిత్రగ్రీవుడనే పక్షిరాజును ఆలింగనము చేసి తత్సేనన్. ఆ చిత్రగ్రీవుని సైన్యమును. దురంతాదృతిచ్ఛత్రచ్ఛాయ. దురంత. తుదలేనట్టువంటి. ఆదృతి. ఆదరణమనే. ఛత్ర. గొడుగుయొక్క. ఛాయన్. నీడచేతను. ప్రహృష్టజేసి. సంతుష్టిచెందజేసి. అభిలాషంబిందు గావించి. తర్పణముచేతను భోజనము చెట్టించి. ఓ పత్రిగ్రామణి. ఓ పక్షిశ్రేష్ఠమా. పోయి రమ్మనిన. పోయిరమ్మన గా. ఆ చిత్రగ్రీవుడు. బాష్పచ్ఛన్నవక్త్రంబుతో. బాష్ప. కన్నీళ్లచేతను. ఛన్న. కప్పబడ్డట్టువంటి. వక్త్రంబుతో. ముఖముతోడను. తనుదాత. శరీరమును యిచ్చినట్టువంటి. ఆత్రాంతరన్. ఆ రక్షకుడైన హిరణ్యకుని. వీడుకొని. విడిచిపెట్టి. పోయెం బక్షిరాజు అరిగెను. ఆలోపలన్. ఆసమయములోననని యర్థము.

౪౨. క. జాలమునకరికి విహంగము. జాలము బ్రతికించె కెలమున సాముల హేలా

శీలంగల ప్రుటగసెగెని. అరా లఘుపతనకుడు మూషకాగ్రణి కనియెన్॥

టీక. హిరణ్యకుడు. జాలమునకరికి. వలకత్తిరించి. విహంగము జాలము. విహంగము. పక్షులయొక్క. జాల ము. సమూహము. బ్రతికించి. జీవింపజేసె. కెలమున సాముల. కులస్వామునైన పక్షులను. హేలాశీలన్. వి లాసక్రియచేతను. కలప్పుటన్. కలియచేసుంటను. ఆలఘుపతనకుడు. ఆకాకరాజు. కనుగొని. చూచి. మూ షకాగ్రణికనియెన్. హిరణ్యకునిగూర్చిపలికెను.

౪౩. సీ. పరధరాధిపభేదకరము నీ బలమున। వివరంబు బహుమార్గ విశ్రుతంబు.

రాజశేఖరకుమారక మనోహరము నీచర్య నీ సన్మానంబు దాత్త

మవిరళసుగతిహేతువ్వ నీ వినీతత్వము లరుసీ గుణము ధర్మానుకూల

మతివృద్ధిమబావుజెన్నారు నీయాకారమిష్టకార్యములనీయాఆజెరుగు.

౪౪. తే. నీకరుణాలక్ష్మి వాటిల్లు నీరసజ్ఞ। సత్యభారతి నిలుచు నీసన్నిధాన

మభిమతార్థంబులొసగు నిన్నభినుతింప। శక్యమే నాకు మూషకశ్రాకశత్రు॥

టీక. ఓహిరణ్యకుడా. బలము. నీభుజసత్త్వ. పరధరాధిపభేదకరము. పర. శత్రువైనట్టువంటి. ధరా ధిప. రాజులకు. భేదకరము. విరోధము గలుగజేసెది. అనగా శత్రురాజుల భేదించెది. నీవివరంబు. నీ యంతరంగము. బహుమార్గవిశ్రుతంబు. బహుమార్గ. అనేకనీతిశాస్త్రధర్మశాస్త్రసరణులయందు ప్రవర్తించుటచేతను. విశ్రుతంబు. విస్తరింపబడ్డట్టువంటిది. నీచర్య. నీనడత. రాజశేఖరకుమారకమనో హారము. రాజశేఖరనృపశ్రేష్ఠులయొక్క. కుమారక. పుత్రులకు. మనోహార. చిత్తరంజకమైనట్టువం టిది. అనగారాచెమెవాళ్లకు యిచ్ఛయించతగినది. నీసన్మానసంబు. సత్‌శ్రేష్ఠమైనట్టువంటి. మా నసంబు. నీచిత్తము. ఉదాత్తము. మహాత్తరమైనట్టువంటిది. నీవినీతత్వము. నీవినయన్నిశ్చలత్వము. అవిర

ళసుగతిహేతువ్వ. అవిరళ. నిరంతరమైనట్టువంటి. సుగతి. సద్గతికి. హేతువ్వ. కారణమైనట్టువంటిది. నీగుణము ధర్మాను కూలము. నీగుణము. నీస్వభావము. ధర్మ. పుణ్యకార్యమునకు. అనుకూలము. సహాయమైనట్టువంటిది. నీయా కారము. నీయాకృతి. అనగా రూపము. అతివృద్ధిమబావు. మిక్కిలి పెరిగెప్రకారముచేత. చెన్నారు. ఒప్పుచూ వుండెది. నీయాశ్రి. నీదాపత్యము. ఇష్టకార్యముల. ఆప్తజనులయొక్క పనులయందు. పెరుగు. అతిశయించును. నీక రుణానీకృపను. లక్ష్మివాటిల్లు. సంపదకలుగును. నీరసజ్ఞ. నీనాలుకను. సత్యభారతి నిలుచు. సత్యవాక్కు నిలిచియుం డును. నీసన్నిధానము. నీసమీపము. అభిమతార్థంబులొసగు. ఇష్టార్థములనిచ్చును. హేమూషకశ్రాకశ త్రు. ఓయి మూషకరాజా. ఇటువంటినిన్ను. అభినుతింప. స్తోత్రముచేయుటకు. నాకు శక్యమే. నాకుశక్తి గ లదాయని అర్థము. ఇది రాజపర్యాయమైన అర్థము. ఇంకను మూషకపర్యాయమైన అర్థమును వ్రాస్తు న్నాము. ఓమూషకమా. నీబలము. నీభుజాసత్త్వ. పరధరాధిపభేదకరము. పర. ఉత్కృష్టమైనట్టువం టి. ధరాధిప. పర్వతశ్రేష్ఠములయొక్క. భేదకరము. బద్దలుజేసెది. అనగా కొండలను బొక్కలు చేసుకునియుండెది అనిభావము. నీవివరంబు. నీస్థానబిలము. బహుమార్గవిశ్రుతంబు. అనేకత్రోవల చేతవిస్తృతమైనది. ఎలుకబొక్క అనేకమైనదోవలుగలదనిభావము. నీచర్య. నీనడత. రాజశేఖరకుమార కమనోహారము. రాజశేఖర. సాంబశివునియొక్క. కుమారక. కొడుకైన వినాయకునికి. మనోహారము. మనోజ్ఞమైనది. వినాయకుడు మూషకవాహనుడవ్వటను. నీసన్మానంబు. నీశ్రేష్ఠమైనచిత్తము. ఉదా త్తము. ఉద్ధతమైనది. అనగా రంగరచ్ఛేయించినది. నీవినీతత్వము. నీనమ్రభావము. అనగా శరీరము మును వంచి ప్రవేశించుట. అవిరళసుగతిహేతువ్వ. అవిరళ. ఎడములేనట్టి కన్ని. సుగతి. సుఖంగాగ మనించడానకు. హేతువ్వ. కారణమైనది. అనగా అండములేని కెంచప్పబొక్కలైనా యెలుకబోగ లదనిభావము. నీగుణము ధర్మానుకూలము. నీగుణము

నీయాకారము. నీయాకృతి. అతివృద్ధిమబావుజెన్నారు. అతి. అతిక్రమించినట్టువంటి. వృ

ధ్ధిమహిమాజెన్నారు. వర్ధనప్రభావముచేత నొప్పినది. అనగా ఆకారము విశ్రుళికుఁడైనదని భావము. నీయా
ర. నీదాతృత్వము. ఇష్టకార్యములన్. వాతుఁలైనవారిపనులయందుఁ పెరుగు. వృద్ధిబొందును.
నీకరుణా. నీదయగలుగుటచేతను. లక్ష్మీవాటిల్లు. సంపదబొందును. ఏలుకకుఁ యెవనియందు కరుణగలిగెనో వానికి
ధనికులయిండ్లలోనుంచి ధనము బెక్కులగుండా తెచ్చిపోసునని భావము. నీరసజ్ఞ. నీనాలుకయందు. సత్యభా
రతినిలుచు. యథార్థముగా నలికిరి నిలుచును. అనగా నలికిరి నిత్యత్వంచునని భావము. నీసన్నిధానము. నీస
మీపము. అభిమతార్థము లొసగు. ఇష్టార్థములనిచ్చును. అనగా వారణ్యకునిసమీపమందు ధనము వ్రేస్త
దని. పైకథలో చెప్పుచున్నాడు. ఇటువంటినిన్ను నుతింపనాకు శక్యమా అని అర్థము.

౪౫. క. ప్రతిలేనికరుణానీడజ. పతిమృతికింబాపి సంగతి బడసితినీసం
గతిగతిగాదేయాపల్లతలంటిన మమ్ముబోటులకేశ్రేయస్కృత్యా.

టీక. ప్రతిలేనికరుణా. సమానములేని దయచేతను. నీడజపతి. పక్షిరాజును. మృతికింబాపి. చావకుండతప్పిం
చి. సుగతిబడసితి. సద్గతినిబొందితిని. హా కృతకృత్యా. కృతార్థుడవైనయో వారణ్యకుడా. ఆపల్లతలంటిన
ఆపత్. విపత్తులనే. లతలతీగెలను. అంటినతగులుకున్న. మమ్ముబోటులకు. మావంటివారలకు. నీసంగ
తి. నీచెలిమి. గతిగాదె. ఆధారముగాదా అని వాంయసము పలికెను.

౪౬. క. భవదీయస్నేహమునా. కవిరళతేజోవిధాయియగు నెయ్యుడవై
తవతవలేకమనీషి. ప్రవరా వర్తింపవలెన వారణ్యకుడనిరెన్.

టీక. భవదీయస్నేహము. భవదీయ. నీసంబంధమైన. స్నేహము. సఖ్యము. నాకు. అవిరళతేజోవిధాయి
యగు. అవిరళ. ఎడతెగనట్టివంటి. తేజః. ప్రకాశమును. విధాయియగు. చేసెడిదియగును. కాబట్టి. నెయ్యు
డవై. సఖ్యుడవై. మనీషిప్రవరా. బుద్ధిమంతులలో శ్రేష్ఠుడైన వారణ్యకుడా. తవతవలేక. అడ్డంకులేక.
వర్తింపవలెన. ప్రవర్తింపవలెనని పల్లగాతిరికాకముతో వారణ్యకుడు పలికెను.

౪౭. క. కయ్యమునకునెయ్యమునకు. వియ్యమునకుసమతవలయు వేరుకలైనన్

కయ్యము గెలువదు నిలువదు. నెయ్యము వియ్యంబు పొసగనేరదు మొదలన్.

టీక. కయ్యమునకు నెయ్యమునకు వియ్యమునకు. కయ్యమునకు. యుద్ధమునకున్ను. నెయ్యమునకు. మైత్రికిన్ని. వి
య్యమునకు. బంధుత్వమునకున్ను. ఈమూటికిన్ని. సమతవలయు. సామ్యముండవలెను. వేరుకలైనన్. అట్లానము
యము గాకుండా పోయెనా. కయ్యము గెలువదు. యుద్ధము జయింపదు. నిలువదు నెయ్యము. స్నేహము స్థిర
ముగా నుండనేరదు. వియ్యంబు పొసగనేరదు మొదలన్. బంధుత్వము మొదటనే యొప్పదు. కాబట్టి యీమూటి
కి సమముగనుండవలెనని భావము.

౪౮. క. బలహీనుఁడనేనుమహా. బలుఁడవునీవధముడెట్లు బలవంతునితో
జెలిమియొనరించుచెప్పుమా. తలద్రిప్పకముంగజూచెదవుపిలువఁడనన్.

టీక. బలహీనుఁడనేను. నేను సత్తువలేనివాడ్ని. మహాబలుడవునీవు. నీవు మిక్కిలి సత్వవంతుడవు. అధముడెట్లు
బలవంతునితో చెలిమియొనరించుచెప్పుమా. బలము తక్కువైనవాడు బలాధికునితో సఖ్యమేలాగున చేసిని
చెప్పుమా. పిలువడనన్. నేను చిలవములోనుంచి బయలువెళ్లినపాటునని. తలద్రిప్పకముంగజూచెదవు. శిరస్సు
దియ్యకనేక బళించుటకు తలంపుచున్నావు. అనగా తలతో కూడా మ్రింగుదువని తాత్పర్యము. కాబట్టి
మనకిద్దరికిన్నీలాగున చెలిమి యెట్లానని పలికెను.

౪౯. క. అమరదునీపొత్తు వృధా. భ్రమబెట్టకు భోక్తవునీవు భక్ష్యమనేనం
చూమొగంబోడక పలికిన. తమకింపక మరియు లఘుపతనకుండిట్లనెన్.

టీక. అమరదునీపొత్తు. నీతో స్నేహము పొసగదు. వృధాభ్రమబెట్టకు. వ్యర్థముగా తొందరపరచకు. భోక్త
వునీవు. నీవు భక్షించేవాడవు. భక్ష్యమనేనన్. నేను భుజింపదగినవస్తువును. అంచు మొగంబోడక పలికిన
అని మొగమాటపడక చెప్పగానే. మరియు. అనంతరమందు. తమకింపక. వెనుకదీయక. లఘుపతన
కుండు. కాకరాజు. ఇట్లనెన్. పలికెను.

౫౦. క. బలవంతమునాకమునె. బలహీనుఁడనను చువిడిచి పలుకకు ప్రజ్ఞా

బలమున నధికుఁడ వదియెట్లా. బలము శరీరస్థమైన బలముగ బలమే.

టీక. బలవంతము కాకమునె బలహీనుఁడ వను చుపలుకకుము. కాకము శత్రువుగలదా నేను శత్రువునైన వాణ్ణి అని నన్ను పోనాడి వంచింపకుము. ప్రజ్ఞాబలమున నధికుండవు. బుద్ధ్యతిశయము చేత నాకంటె గొప్పవాడవు. అదియెట్లా బలము. ఆప్రజ్ఞాబలమే బలము. శరీరస్థమైన బలము గబలమే. దేహమందున్న సత్తువ సత్తువేనా. అనగా. దేహబలము బలముగాదని భావము.

౧౧౧. క. తలఁద్రుప్పక ప్రాఁగదవని। పలికెద వేనట్టి దుస్స్వభావుఁడ నేని కలిమి పరాపత్తి దవ। జ్వలనఘనాఘనముగాద సాధుచరిత్రా

టీక. తలఁద్రుప్పక ప్రాఁగదవని పలికెదవు. శిరస్సు దించుకొని తప్పించుకుపోవనీ నుడివెదవు. ఏనట్టి దుస్స్వభావుఁడనే. నేనెట్టువంటి దుష్టస్వభావము గలఁడనా. ఓ సాధుచరిత్రా. సామ్యమైన నడవడిగలిగిన యోవాయసకుఁడా. నీకలిమి. నీవుకలిగియుండడము. నీయొక్కస్థితియని భావము. పరాపత్తి దవజ్వలనఘనాఘనముగాదె. పర. అన్యులయొక్క. ఆపత్తి. ఆపదయనే. దవజ్వలన. దావాగ్నికి. ఘనాఘనముగాదె. వర్షాకాలమేఘముగాదా అనఁగా మేఘజలముచేత దావాగ్నియెట్లా ప్రకారము చల్లారునో ఆట్లానే నీవుండుటవల్ల పరులయొక్క ఆపదలు నివారణమౌనని భావము.

౧౧౨. క. నీవంటియుత్తముఁడు సుఖ। జీవితమైయున్న నేను చిరజీవినిగా నీవిందు గలుగ చిత్రగ్రీవుఁడు విపదంబునిధి తరించెనె లేదో.

టీక. నీవంటి యుత్తముఁడు సుఖజీవితమైయున్న. నీయొక్క శ్రేష్ఠుఁడు సౌఖ్యముగా జీవించియుంటె. నేను చిరజీవినిగా. నేనున్ను బహుకాలము జీవించగలవాణ్ణి అవ్వుదును గదా. చిరజీవియనగా కాకికిన్ని అర్థము. నీవిందుగలుగ. నీవిక్కడవుండఁగా. చిత్రగ్రీవుఁడు పక్షిరాజు. విపదంబునిధి తరించెనె లేదో. విపత్. ఆపదయనే. అంబునిధి సముద్రమును. తరించెనె లేదో. దాటెనా లేదా అని పలికెను.

౧౧౩. చ. పరుషవిశృంఖలాలపన పంక్తుల సాధుమనంబు వీఁకయుం

చిరతయగ జెందరాదు వైరికిఁ బోలదు పాపా ఖచరాపగాపయో
ధరపరిరంభసంభ్రమ కాతర్పర తుంగతరంగ హాస్త దు
స్తర శరధిం ద్విజాగ్రశిఖి తప్తము గానుపరింప వచ్చునే.

టీక. పరుషవిశృంఖలాలపన పఙ్క్తుల. పరుష. నిష్ఠురములైనట్టువంటిన్ని. విశృంఖల. అడ్డములేనట్టువంటిన్ని. ఆలపన. వరాటలయొక్క. పఙ్క్తుల. సమూహములచేతను. సాధుమనంబు. మహాత్ముని చిత్తమును. వీఁకయుంబురయ గజేయరే. వికారమైనదాన్నిగా సల్పుటకు. వైరికి బోలదు. వైరికిన్ని శక్యముగాదు. ఎట్లనంటె. ఖచరాపగాపయోధరపరిరంభసంభ్రమ కాతర్పర తుంగతరంగ హాస్త దుస్తర శరధిన్. ఖచరాపగా. ఆకాశగంగయొక్క. పయోధర. స్తనములయొక్క. పరిరంభ. ఆలింగనమునయొక్క. సంభ్రమ. త్వరయందు. అనగా. తుందర. తర్పర. ఆసక్తములైనట్టువంటిన్ని. తుంగ. ఉన్నతములైనట్టువంటి. తరంగ. కరళ్లనేటువంటి. హాస్త. చేతులు గలిగినట్టువంటిన్ని. దుస్తర. దాటగూడనట్టువంటి. శరధిన్. సముద్రమును. ద్విజాగ్రశిఖి తప్తముగా. ద్విజాగ్ర. గడ్డమందున్నట్టువంటి. శిఖి. అగ్నిచేతను. తప్తముగా. కాకిముక్కుబడ్డదాన్నిగా. ఉపరింపవచ్చునే. చేయగూడునా. ఆకాశగంగ మట్టుకు వ్యాపించిన కరళ్లుగలిగిన సముద్రమును గడ్డమందుండే అగ్నిచేతవేడిమివచ్చేటట్లు చేసేటందుకు యెట్లా శక్యముగాదో ఆట్లానే నిష్ఠురవాక్యములచేత. సాధువ్రేలమనస్సును వికారము పొందింపనెవ్వరికిని శక్యముగాదని భావము.

౧౧౪. క. అనులఘుంపఁ తనకుఁబలుకులు। వినిమూషకరాజు పలికె విత్తియిట్లా
ననుబోటియిలు తనెయ్యం। బొనరించినదగునె వేరెయెట్లా బలవంతుల్.

టీక. అనులఘుంపఁ తనకుఁబలుకులు వినిమూషకరాజు పలికెను. ఇట్లా అంచూ వ్రేండేకాకరాజుమాటలు హిరణ్యకుఁడాలించి తిరిగ చెప్పెను. విత్తియెట్లా ననుబోటియిలు తనెయ్యంబొనరించినదగునె. పిచ్చివాడా నీకెట్లా నావంటి బలహీనుడుస్నేహముచేస్తె అర్హమైయుండునా. లేకెట్లా బలవంతుల్. నీవుస్నేహ

మెచెంరు దానకు లోకములోకములో శక్తిమంతులకొరా అనిపలికెను.

౫౫. క. తనగుణము బాసియున్నా। డనిపగతుని నమ్మబోలదనిశము మదిలో
ననలశిఖాతప్తోదక। మనలునార్పై జిందిచల్లనార్పునె వేఁడో.

టీ. తనగుణము బాసియున్నా డనిపగతుని నమ్మబోలదనిశము మదిలో. తనస్వభావము న్వదరించియు న్నాడని శత్రుని తనమనస్సులో నెల్లప్పుడున్ను విశ్వసింపగాడదు. ఎట్లనంటె. అనలశిఖాతప్తోదకము అగ్నిజ్వాలచేత కాచబడినయుదకము. అనగా వేడినీళ్లు. అనలునార్పై జింది. అగ్నిమీదబడి చల్లార్పునువే డో. అగ్నిని శాంతిబొందించునా పొందించదా. వేడినీళ్లైనప్పటికిన్ని అగ్నిమీదబడి చల్లార్పునని భావము.

౫౬. క. పోలినదిబోలు నెచ్చో। బోలనియదిబోలదంబుపూరంబునబో
జాలునె శకటము నేలన్। నేలంబోతములు నేర్పునే యేగంగన్॥

టీక. పోలినదిబోలు నెచ్చో బోలనియది బోలదు. సరిపడ్డది యెక్కడనైనా సరిపడును. సరిపడనిది యెక్కడనైనా సరిపడదు. ఎట్లనంటె. శకటము. బండి. అంబుపూరంబునన్. జలప్రవాహమందు. పోజాలునె. పోనేర్చునా. పోతములు. ఓడలు. నేలన్. భూమియందు. నేర్పునే యేగంగన్. పోజాలునా. భూమియం దు వాడయు పోలేవు. నీళ్లమీదబండ్లున్ను పోలేవని తాత్పర్యము.

౫౭. క. దోసంబూరక తలచుంజేసిన మేల్మరచు విశ్వసించినజెరుచున్
నాసత్యము దుష్పురుషుం డాసుగుణోవినము జూడ ముత్తము నేకదిన్॥

టీక. దుష్పురుడు. దుర్జనుడు. దోసంబూరకతలచున్. నిర్నిమిత్తముగా నేకనిరుందు దోషగుణా ములనెంచును. చేసిన మేల్మరచు. ఏదుటచేసిన యుపకారమును విస్మృతిజెందును. విశ్వసించిన జెరుచున్. నమ్మితే చెడిపోజేసును. నాసత్యము. నాతోడేనన్ని వొట్టుబెట్టుకొనా వడము. ఓసుగు ణో. సద్గుణములుగలిగినయో కాకరాజా. వినుము జూడ ముత్తము నేకదిన్. శ్రేష్ఠుడైనవాన్ని

యొకన్ని అయినా చెప్పలనా కన్నింపు వము. కన్నులగానము ని అర్థము. ప్రపంచమందు విశేషముగా దుష్పురుషులె కా నిసత్పురుషులెక్కడలేరని భావము.

౫౮. ఉ. సుజనశబ్దంబు ప్రాణమాత్రంబుగా విచారించెదనిష్టుండయ్యెను బహుసు
కృతులాపలాలితుండయ్యెను దుర్జనుండంకగత క్రూరోరగంబు చందంబున భయం
బుసంపాదింప్పుచుండు మెండియు.

టీక. సుజనశబ్దంబు ప్రాణమాత్రంబుగా విచారించెదన్. మంచిమనుజుడన్న పలుకు సుజనుడన్న శబ్దము. గ్రం థములయందె చెప్పబడ్డదిగాని లోకమందు ప్రత్యక్షముగా లేదని విచారించెదను. దుర్జనుండు. దుష్పురుషుడు. ఇ ష్టుండయ్యెను. తనకువిాత్తుడై యున్ని. బహుసుకృతాపలాలితుండయ్యెను. అనేకమైనట్టి యుపకారము లచేత మన్నింపబడిన్ని. అంకగత క్రూరోరగంబు చందంబున. అంకగత. తనతొడయందున్నట్టువంటి. క్రూరో రగంబు చందంబున. దుష్టసర్పము వలెనె. భయంబుసంపాదింప్పుచుండుమెండియు. మరియు భీతిపుట్టింప్పు చుండునని యర్థము.

౫౯. క. పరపూరుషచింతయుంతః। కరణంబునగలిగి మగని గరగించుతలో
దరికరణి హృదయకలుషము। మరుగిడి ఖలుడాడు మధురమధురతరోక్తుల్.

టీ. పరపూరుషచింత. అన్యమనుజుని బొందవలెననే తలంపు. అంతఃకరణంబునగలిగి. మనస్సునగలిగి. మగ ని గరగించు. భర్తను మంచిమాటలచేత తనయందు అనుమానములు గలుగకుండా భ్రమింపచేస్తున్నుండె. త లోదరికరణి. జారస్త్రీవలెనె. ఖలుడు. దుర్జనుడు. హృదయకలుషము. మనస్సునవున్న కపటమును. మరుగి డి. దాచి. మధురమధురతరోక్తుల్. మధురమనోహారమునైనట్టువంటిన్ని. మధురతర. మిక్కిలితీయనైన ట్టువంటి. ఉక్తుల్. వాక్యములను. ఆడు. పలుకును.

౬౦. క. నేరంబు నరించిన నుపకారమె జేయుదు మనుచు నెవ్వగా బల్కినన్
వారము మరువము మేమనుచు। వారలకుం ఖలులకాండ్ర వైరులుగారె.

టీక. నేరంబెంచరించిన నుపకారము జేయుదుము. పరులు అపకారము జేసినప్పటికిన్ని తిరిగి యుపకృతినే జేతుము సెప్పిగా బలికినట్టివారము మరువముపేము. దూషణావాక్యములచేత మమ్మును నిచ్చినట్లు వంచించినప్పటికిన్ని మైత్రి మయుచేయుడమును విస్మృతిజెందిజోవము. అనువారలకు. అనిపల్కుచూనుండెను సజ్జనులకు. ఖలులు. దుర్జనులు అకాండవైరులుగారె. నిర్నిమిత్తముగా శత్రువులుగారా. అని అర్థము.

౬౧. ఉ. కావ్రేన నిన్నువంటి బలగర్వసమగ్రులతోటి మైత్రిదుః
ఖావహమేగుమన్న కరటాగ్రణి వహ్నిశిఖానురూపకో
పావిలచిత్తుడై పలికె నద్దిరమాటలజాలిపన్నెనే
లావినులక్ష్యమైనవలదన్నినుమూషకలోకవల్లభా.

టీక. కావ్రేన నిన్నువంటి. కాబట్టినీవంటి. బలగర్వసమగ్రులతోటి. భుజశక్తి దర్పాతిశయము గలవారలతోడను. మైత్రి. సఖ్యము. దుఃఖావహము. వ్యసనప్రదము. ఏగుమన్న. పొమ్మనగానె. కరటాగ్రణి. కరట. కాకులలో. అగ్రణి. శ్రేష్ఠుడైన ఆ కాకము. వహ్నిశిఖానురూపకోపావిలచిత్తుడై. వహ్నిశిఖ. అగ్నిజ్వాలతోడను. అనురూప. సమానమైన. కోప. కోపముచేతను. ఆవిల. కలకపడిన. చిత్తుడై హృదయము గలవాడై. పలికె. మూషకముతో నుగూర్చి వంచించెను. అద్దిర. ఆశ్చర్యము. మాటలజాలిపన్నెనేలా. జాలిబుట్టే వాక్యములనుయేల పల్కెదవను. హే మూషకలోకవల్లభా. ఓయి యెలుకరాజా. విను. ఆకర్ణింపుము. లక్ష్యమైనవలదన్నిను. నూరుపేలపరిహారప్పమాటలుచెప్పినాగాని నిన్నువిడువను. నీతోను సాంగత్యము చేసెనని తాత్పర్యము

౬౨. క. చెలిబుకిదూరస్థుడపై తెలిసిచనస్మదిదలంచదోయుచినాతో
గెలుపదుత్రప్పెదధరణీ తలవివరముద్రుప్పినల్లద్రావెదపిదపన్.

టీక. చెలిబుకిదూరస్థుడవై తెలసిచనస్మదిదలంచెదో. నాతో సఖ్యము చేయకుండానకు అసమీపస్థుడవై స్వస్థానమును విడచిపోయెదవంటకు మనస్సునయెంచినావా. అది నాతో గెలుపదు. అట్లాచెలిమి చేయక పోవడము నాతో సరిపడదు. త్రప్పెదధరణీతలవివరము. ధరణీతల. భూప్రదేశముయొక్క. వివరము నీస్థానమైన బిలమును. త్రప్పెదను తొలచెదను. త్రవ్వి. బిలమును ఖననము జేసి. పిదపన్. అనంతరమందు. నల్ల

ద్రావెద. విరక్తపానము చేయుదును. ఇంతకార్యము చేతును గాని నీతో చెలిమిసేయక ఊరక విడువనని తాత్పర్యము.

౬౩. క. అనలముననగాచి లోహము ఘనముంచినకరణి పేడ్కనెనయు ప్రజ్ఞా
ధనులదను గూర్చి కొమ్మను మనువచనము విడవియదియు మతమెవ్వరికిన్.

టీక. అనలముననగాచి. అగ్నిచే తగ్రాగజేసి. లోహముఘనముంచినకరణి. ఇనుము యినుము మొదలైన వాటిని చేర్చినరీతిననే. పేడ్కనెనయు. ఇష్టమెుచేతనైనా. అనగా సంప్రదముచేతనైనాననిభావము. ప్రజ్ఞాధనుల. ప్రజ్ఞా. బుద్ధియెయ్యేవి. ధనము. అర్థముగా గలవారిని. అనగా బుద్ధిమంతులను. తను గూర్చుకొమ్మను. తన్ను గూడచేసుకొమ్మనే. మనువచనము విడవి. మనువు చెప్పిన నీతివాక్యము నాకర్ణింపవా. అదియు మతమెవ్వరికిన్. ఎవరికైనా అదేసమ్మతము నిర్యర్థము. ఎట్లాగైనా బుద్ధిమంతులతో సఖ్యము చేయవలెనని తాత్పర్యము.

౬౪. క. ఖలుడుసుఖభేద్యుడతిమృత్కలశగతిం సజ్జనుండుగాఢాగ్నిశిఖా
కులతప్తకనకఘటముం బలె దుర్భేద్యుండు చక్కబడడు మృదూక్తిన్.

టీక. ఖలుడు. దుర్జనుడు. అతిమృత్కలశగతిన్. అతి. అత్యంతమున్ను. మృత్కలశగతిన్. మంటికుండవలెనే. సుఖభేద్యుడు. సులభముగా భేదింపశక్యమైనవాడు. సజ్జనుడు. సత్పురుషుడు. గాఢాగ్నిశిఖాకులతప్తకనకఘటముంబలె. గాఢ. దట్టమైనట్టి వంటి. అగ్నిశిఖా. వహ్నిజ్వాలచేతను. ఆకుల. కలుషమైనట్టుగాను. తప్త తాపము చేయబడ్డట్టి వంటి. కనకఘటముంబలె. బంగారుకలశము వలెనే. దుర్భేద్యుండు. భేదింపశక్యముగానివాడు. గనుకనే. చక్కబడడు మృదూక్తిన్. మృదూక్తిన్. మెత్తనిమాటలచేతను. చక్కబడడు. వశుడుగాడు. దుర్జనుడు సులభముగా వశుడౌను. సజ్జనుడు సులభముగా వశుడుగాడనిభావము.

౬౫. తే. అట్లుగావున నినువంటియనఘచరితు నా పెరప్పపనిసైనసఖ్యునిగా వించుకొనక
వలయు మేమెల్లరును నా వంటివానికనిన సమ్మదంబంది మూషకస్వామి బలికె.

టీక. అట్లుగావున నినువంటియనఘచరితు. అటుగనుక నీవంటి మహాత్ముణ్ని. పెరప్పపనిసైన. భంగపెట్టినైన. మేమెల్లరును నా వంటివానికి. శ్రేయస్సునపేక్షించిన నావంటివానికి. సఖ్యునిగా వించుకొనవలయును.

మిత్రత్వముగా చేసుకొనవలెను. అదినసమ్మతంబండి. ఈరీతి కాకము బల్మిగా నేసంతోషపడి. మూషకస్వామి బలికె

కాకమును గూర్చి. యాఖుపతి బల్కెను.

౬౬. క. అరివైనుండుట శ్రియలం। బరవృత్తిస్ఫూర్తిదెటుపరచుటయదిచో

యురయసువృల్లక్ష్మణామా। కరటా నీయందు దొరచెగదయాసరణుల్.

టీక. అరివైనుండుట. చూడడమునకు శత్రునివలనుండడమున్ను. శ్రియలన్. కార్యములయందు. పరవృత్తిస్ఫూర్తిన్. మిక్కిలిస్నేహశీలత్వమునన్. తెలుపరచుట. ప్రకటనచేసుటయును యనెడిది. ఏదికలదో. అదిచో సువృల్లక్ష్మణాము. అదిగదా మిత్రచిహ్నము. ఓకరటా. ఓకాకమా. నీయందు దొరచెగదయాసరణుల్.

ఈసరణుల్. ఈమార్గములు. నీయందు దొరచె. నీయందుకనుపడెనుగదా. శత్రునివలనుండి కార్యముల యందు మిత్రభావము దెటుపరపడము సువృల్లక్ష్మణాము నిభావము. యీయర్థము నీయందు కలిగియున్నదని భావము.. వ. అనిపలికి.

౬౭. క. మతిశంకలేక మూషకపతి వివరము వెడలి కరటపరివృఢుతోన

ప్రతిమగుణరత్నఖనితో। గతకల్మషుతోడ జెలిమి కావించియుండెన్.

టీక. మూషకపతి. ఎలుకరేడు. మతిశంకలేక. మనమునననుమానంబులేక. వివరము వెడలి. స్వస్థలమైన బిలములోనుంచి బయిలువెళ్లి. అప్రతిమగుణరత్నఖనితో. అప్రతిమ. సమానములేనట్టివంటి. గుణములనేటి. రత్న. మణులకు. ఖనితో. స్థానమైనవానితో. గతకల్మషుతోడన్. పాపరహితుడైన. కరటపరివృఢుతోన్. కరట. కాకులకు. పరివృఢుతోన్. ప్రభువైనవాయసముతోడను. చెలిమి కావించియుండెన్. హిరణ్యకుడు మిత్రుడైయుండెను.. ని. ప్రభుః పరివృఢో ధిప ఇత్యమరః..

౬౮. వ. అట్లుకృతసఖ్యులగు నయ్యుందురుముఖ్యుండు బిందుబెట్టి విడుకొల్పిన

దరిద్రునకు నిధానంబు నుంచెరాయెను సువర్ణలాభంబగుట కలరుచు సింహవ్యా

ఘ్రగజగండభేరుండప్రముఖజంతువహనంబులగు గహనంబుల విశ్రమించి సారంబులగు

వన్యాహారంబులు దెచ్చియిచ్చుచు నచ్చికబుచ్చికలడరఁ గొంతకాలంబు గడపిరంత నొక్కనాడా వా

యసపరివృఢుండు హిరణ్యకుడాయంబెరాయియిట్లనియె.

టీ. అట్లు. ఆప్రకారము. కృతసఖ్యులగు. కృత. చేయబడ్డట్టువంటి. సఖ్యులగు. చెలిమిగల. ఉందురుముఖ్యుం డు. ఉందురు. మూషకములలో. ముఖ్యుండు. శ్రేష్ఠుడైన హిరణ్యకుడు. బిందుబెట్టి విడుకొల్పిన. ఆకాకరాజు నకు భోజనముబెట్టి పంపించిన. దరిద్రునకు నిధానంబు నుంచెరాయె. పేదవానికి ధనముదొరికినటువలెనే. సువర్ణలా భంబగుటకలరుచు. మిత్రప్రాప్తి గలుగుటకు సంతోషింపుచు. కాకరాజు. సింహవ్యాఘ్రగజగండభేరుండప్రము ఖజంతువహనంబులగు. సింహ. హర్యక్షములున్ను. వ్యాఘ్ర. పులులున్ను. గజ. యేనుగులున్ను. గండభేరుండ. రెం డుశిరస్సులుగలిగి యేనుగులను భక్షించే పక్షులున్ను. ప్రముఖ. మొదలైన. జంతు. మృగములను. వహనంబు లగు. వహించినట్టువంటి. గహనంబుల. అరణ్యములయందు. విశ్రమించి. నివసించి. సారంబులగు. శ్రేష్ఠము లైన. వన్యాహారంబులు దెచ్చియిచ్చుచు. వనమందు బుట్టిన ఫలములు మొదలైన భోజనములు హిరణ్యకు నకు తీసుకునివచ్చి యిస్తున్ని. అచ్చికబుచ్చికలడర. అల్లికబల్లికలు మీర. అనగా. అన్యోన్యప్రేమయు నియర్థము. కొంతకాలంబు గడపి. కొన్నాళ్లుయీప్రకారము జరిపి. ఒక్కనాడావాయసపరివృఢుండు. ఒక నాటిసమయమందా కాకరాజు. హిరణ్యకుడాయంబెరాయియిట్లనియె. మూషకపతిదగ్గరికి పోయి యీ వక్ష్యమాణప్రకారము పలికెను.

౭౦. ఉ. పోరెందనిప్పుడన్యవనభూమికి ప్రాణసఖా ప్రమోదసం

ధాయకనన్నుబంపుమనిదనిదైర్యము ప్రస్థిపెల్పలం

బోయెనిపామమొదబలిభుక్ప్రవరంబు రుషార్ద్రసంగ్రహా

హాయసువర్ణదీప్తియుగనిష్ఠహిరణ్యకుడార్ద్రచిత్తుడై.

టీక. ప్రవాదసంభ్రాంయుక. సంతాపాగ్నవంతోసుచేసేటప్పువంటి. ప్రాణసఖు. జీవితసముడపైనచెలికాడా. పిశునదని పుడన్నివనభూమికి. కాసమంతువుందుకురంటుకంయరణ్యప్రదేశమునకు ఆహారార్థమైచనుదెంచెదను. పంపుమ నిర్గవిని. నన్నుప్రస్థానముచేయించుమనగా విని. ధైర్యముప్పిపి. హిరణ్యకుండు దివసమునుగాశిలుబోయి. అన గా ప్రొద్దునడానకుధైర్యముజాలకను. పెన్నెలంబరాయిసహా ముతోడ. విషణ్ణముగు మొగముతోడను. పౌరు షార్థసంగ్రహాపాయు. పౌరుషార్థ. పౌరుషమును. సంగ్రహ. సంపాదించెప్పువంటి. ఉపాయుం. నేర్పుగలిగిన పువంటిన్నిసువాృద్విధేయు. స్నేహితులచేతమెరరదగినప్పువంటి. బలిభుక్ప్రవరుగ. వాంతశ్రేష్ఠమును. కని. చూచి. హి రణ్యకుడు. మూషకపతి. ఆర్తచిత్తుడై. వ్యసనయుక్తమానసుడై. యేమోనైపద్యములోశెచెప్పవాశెచున్నాడు.

౨౧. చ. ఇటువనుడించిరేంబిగతమేగదు చెప్పఁగదన్న యిట్టులై
కృతిజరియించు నన్నత్యపికాలము నిన్నెడబాసియున్నదు
ర్ఘటమగదన్న నాకడను గల్గినరాధృతియెందుబోయెని
న్పటికిదిచిత్రవన్నిధిఛద్రబిరాధికదన్నయెన్నఁగన్.

టీక. ఇటువనుడించిరేంబిగతమేగదుచెప్పుచదన్న. ఇక్కడనన్నువిడిచిపెట్టిరేంబికార్యముకెంరకుపోతావ్ పల్లవన్న. అన్న. అనిపహారాదరన్యాయముగా బల్కుటపైనజెప్పపదములకు యిట్లనె ఆదరువ్యక్తిగాపలుకు ట. ఏట్లువెక్రతిజరియించునన్న. ఒంటరిగానినువిడిచియెట్లాతిరుగుదునన్న. ఏక్రటి. అనగావంటరిగానని యర్థము. తృటికాలమునిన్నెడబాసియున్నిదుర్ఘటముగదన్న. నిమిషమాత్రమైనా నిన్నువదలియుండడము మహాకష్టముగదాయన్న. నాకడనుగల్గినయాధృతియెందుబోయెనిప్పటికిదిచిత్రమన్న. నాయందునీకు గల్గినయాదరణయెక్కడబోయెనో యీపోవడమునీయాకాలమునకాశ్చర్యముగదన్న. ఎన్నగన్. విచారిం పగా. విధిద్దైవము. ఛద్రబిరాధికదన్న. శుభకార్యమునకువైరముచేసెదిగదాయన్నయనియీప్రకారముహి రణ్యకుడువ్యసనాత్ములుబలికినవాడాయెను.

౨౨. చ. అనిశసదాయచెప్పఁగిలనాశ్రుతిలిప్తలిసెందమూర్ఛచే

యినబలిభుక్ప్రభుండుచలియించిగరుద్వ్యజనానిలంబునం
దనువడదేర్చియాపరమధార్మికనిన్నెడబాసిపోవనే
రత్నెనెసకలార్థసిద్ధిఫలదుండనిచూతుగదయ్యనిన్నిటన్.

టీక. అనిశసదాయచెప్పఁగిల. అనియీప్రకారముగా బల్కికసుదాయచెప్పఁగిల. నయనములనీళ్లుగా ఆశ్రుతిలిప్తలిసెందమూర్ఛచేయాయిన. దేహమునుమరచిపరవశుడైహిరణ్యకుడుమోహమునుబొందగాను. బలిభుక్ప్రభుండుచలియించి. వాయసరాజుకంపించినవాడై. గరుద్వ్యజనానిలంబునన్. గరుత్. రెక్కలనెడి. వ్యజన. వి సకర్రయొక్క. అనిలంబునన్. గాలిచేతను. తనువడదేర్చి. దేహమువేడదేర్చి. శ్రమనుపోగొట్టి. పరమధార్మిక. మిక్కిలి ధర్మాత్ముడవైనయో హిరణ్యకుడా. నిన్నెడబాసిపోవనేర్తునె. నిన్నువిడిచిపోగలనా. సకలార్థసిద్ధిఫలదుండనిచూ తుగదయ్య. సకలార్థ. సర్వప్రయోజనములయొక్క. సిద్ధిఫలదుండని. సిద్ధిలాభమునుయిచ్చేవాడవని. నిన్నిటన్. చూతుగదయ్య. ఇక్కడనునిన్నుతీర్చుంతుగదవయ్యయని లఘుపతనకుడుపల్కెను.

౨౩. ఉ. నాపయనంబు విన్ముకరుణావరుణాలయ వృత్రశాత్రవా
శాపరకాసనార్పిసుకసారసరోవరమొప్పునందువి
ద్యాపరమేష్ఠి మందరకుఁడన్ కమఠాగ్రణి మత్సఖుండు దుః
ఖాపహుఁడుండు నప్పరివితార్థి గనుంగొని సాదరంబునన్.

టీక. నాపయనంబు విన్ముకరుణావరుణాలయ. కరుణా. దయకు. వరుణాలయ. సముద్రుడవైనయో హిరణ్యకుడా. నాపయనంబు. నాప్రయాణముచెప్పెదనువినుమా. వృత్రశాత్రవాశాపరకాసనార్పి. వృత్రశాత్రవ. దే వేంద్రునియొక్క. ఆశా. దిక్కుయందు. అనగా. తూర్పుదిక్కుయందనియర్థము. పుర. ఒకపట్టణముకలదు. ఆ పట్టణసమీపమందుండె. కాననార్పి. అరణ్యభూమియందు. ఒకసారసరోవరమొప్పున్. శ్రేష్ఠమై నదొకకొలనుకలదు. అందు. ఆకొలనియందు. విద్యాపరమేష్ఠి. విద్యా. నీతిశాస్త్రాదికళలకు. పరమే ష్ఠి. బ్రహ్మదేవుడైనప్పువంటి. మందరకుఁడన్ కమఠాగ్రణి. మందరకుడనేపేరుగలిగినతాబేటిరాజు. మత్సఖుం

దుదుఃఖాపహుండుండుఁ. దుఃఖ. మనోవ్యథలను. అపహుండు. పోగొట్టెడువంటి. మత్సఖుండు. నాస్నేహితుడు. ఉండుఁ. నివసించును. ఇప్పురవాటాద్ధి. పరులకును. ఇష్టమునే కోరుచుండే అతడు. కనుంగొని సాదరంబున. ఆదరణముతో. ఆకడుకున్నట్లుగాను నన్నుజూచి. ఇందుజేసునని పైపద్యము తెలియజేయుచు శకముగా చెప్పుచున్నాడు.

౨౭. ఉ. ఆతడు నాకుఁ బ్రీతివశుఁడై యొనరించు సనూనబాణసమాం
సాతిభుజక్రియంబలసమగ్రుడనైచనుదెంతు నప్పరన్.
నీతిధురీణ నన్ బనుపు దీవన గన్నుల శోకబాష్పధా
రాతతులుప్పతిల్లఁగ హిరణ్యకుఁడాతని జూచి యిట్లనున్.

టీక. ఆతడునాకు ప్రీతివశుడై. ఆకపుత్రాగ్రణియైన మందరకుడు నాయందానందాధీనుడై. అనూనబాణసమాంసాతిభుజక్రియన్. అనూన. తక్కువకానటువంటి. బాణసమాంస. చాపలతరసముచేతను. భుజక్రియన్. భోజనమును. ఒనరించుఁజేసును. అనగా చాపలను తనకు విందుజేసునట్టి తాత్పర్యము. బలసమగ్రుడనైచనుదెంతుటప్పరన్. ఆభోజనముచేసి సంపూర్ణశక్తి గలవాడనై తిరిగి వత్తును. నీతిధురీణ. న్యాయమందు చతురుడవైనట్టి హిరణ్యకుడా. నన్ను పంపు దీవనన్. నీవు నన్ను పంపుటయందు ఆశీర్వచనముని అనగా. కన్నుల శోకబాష్పధారాతతులుప్పతిల్లన్. నేత్రములందుండు దుఃఖముచేత నీళ్లు విస్తారముగారగా. హిరణ్యకుడాతనిజూచి యిట్లనున్. మరాప్తపతి ఆవాయసపతిని వీక్షించి యీలాగని పలికెను.

౨౮. చ. ఉడుగనివంతనింత దడవ్వారటవేక పరాకుజేకవే
నడచిపడంగనున్ని గహనాంతరచింత జనించె నంఘ్రులి
ప్పుడకు ననాదస్సైపవక్షి కృపానిధి మందరకాంకుడుండు
క్కడకరుదెంతు నింపలరగా నను దోకొనిపొమ్ము నాప్రోడున్.

టీక. ఉడుగనివంతన్. మొడతెగని వ్యథచేతను. ఇంతదడవ్వారటవేక. ఇంతదీర్ఘకాలము అనునయించుట

వేక. పరాకుజేకవే. అతిశయమైనయువరికచేతను. అనగా. అతిశయమైన పరవశత్వమని యర్థము. నే నడచిపడంగనున్న. దేహము తెలియకనుండుటచేతను. గహనాంతరచింత జనించె. మరియొక యరణ్యమునకు పోవదామనే విచారము బుట్టెను. కాబట్టి. అంఘ్రులిప్పుడకు ననాదస్సైపవక్షి. అంఘ్రులు. పాదములను. ఇప్పుడకు ననాదస్సైపవక్షి. ఈస్థలమందు నుంచడానెపుప్పన్. అనగా నిక్కడ కాలు నిలవనియ్యదని యర్థము. పడకు. అనగా కెంచపాటియొక ప్రదేశమని యర్థము. కృపానిధి మందరకాంకుడుండు నక్కడకరుదెంతు నింపలరగా నను దోకొనిపొమ్ము నాప్రోడున్. దంగరూపసముద్రుడైన మందరకుడనే తాబేలుండే చోటికి వత్తును. యిష్టముప్పునట్టున న్నుపిలుచుకపొమ్మని హిరణ్యకుడు పల్లగాలఘుపతనకుడు పలుకుచున్నాడు.

వ. లఘుపతనకుం డిట్లనియె.

౨౯. ఉ. కాదననేల వచ్చెదవు గాక సఖా పెరగాపవిల్లని
ర్వేదము నీకునెట్లు లొదవెన్ వివరింపుము నాప్రదాత్తసం
పాదిహిరణ్యకుండనియె పల్లులకిందెడ లేదు నెప్పుడిం
బోదముపోయియుంచు బ్రిపిన భూమిని సమస్తముదెల్పిచెప్పెదన్.

టీక. కాదననేల వచ్చెదవు గాక. ఎందుకు వద్దనవలెను తప్పక వచ్చెదవు గాని. సఖా. హిరణ్యకుడా. పెరగాపవిల్లన్. ఆశ్చర్యమాయెను. నిర్వేదము నీకునెట్లు లొదవె వివరింపుము. ఈస్థలమందు నిరాశకెందుప్రకారముగల్లెను తెలియజెప్పుమా. నిర్వేదమనగా నిరాశచేసుకొనుట. నాప్రోడు. అని ఆవాయసముపల్కగా. ఆత్మసంపాదిహిరణ్యకుండనియెం. మనస్సంపాదకుడైన ఆహిరణ్యకుడు పల్కెను. పల్లులకిందెడలేదు. మాకిక్కడనవకాశము లేదు. నెప్పుడింబోదము. శీఘ్రముగాపోదాము. పోయియుంచు బ్రిపిన భూమిసమస్తముదెల్పిచెప్పెదన్. చనుదెంచియాయరణ్యభూమియందు నాసంగతియావత్తున్న తెలియచెప్పెదునని హిరణ్యకుడు పలికెను.

౨౨. క. నావుడు దత్తప్రతిభాషావర్గుం డగుచు వాయసస్వామి వినయ

శ్రీవిభవప్రముఖాష్టకాగ్రణిఁ బేర్చె నాతం గరచుంచుకొని దివిజమార్గమునన్.

టీక. నావుడు. అని హిరణ్యకుడు పల్కగా. దత్తప్రతిభాషావర్గుం డగుచు. దత్త. ఇవ్వఁబడ్డ యనుటి. ప్రతిభాషావర్గుండగుచు. ప్రత్యుత్తరములు గలవాఁడై. అనఁగా అట్లనే చెప్పుదు ప్రాఁగా నని ప్రత్యుత్తరమును బల్కి. వాయసస్వామి. కాకరాజు. వినయశ్రీవిభవప్రముఖాష్టకాగ్రణిన్. నీతిసంపద గలిగిన హిరణ్యకుని. పేర్చె నాతం గరచుంచుకొని. శీఘ్రముగాఁ కఱచియుపట్టుకొని. దివిజమార్గమునన్. ఆకాశపథమునయందు పోయెననిపైపద్యములో అర్థము.

౨౩. వ. పరచి యగాధశరంబగు దత్సరోవరంబునకరిగి తీరంబున హిరణ్యకునునిచి లఘుపత

౨౪ నకుండు ద్వారస్థలంబునం బిలుచుటయు సందర్శనకుతూహలంబున మందరకుండు

చెంగలువ తెలనపెలువ వడి ప్రత్యుత్థానం బాచరించి వారిచరతరసాహారంబున విముక్తమా

ర్గశ్రములం గావించి స్వాగతాదికార్యంబులు వేర్వేర నడిగిన లఘుపతనకుం డక్కమఠపరివృ

ఢు నాలోకించి.

టీక. పరచి. పోయి అనిపూర్వపద్యార్థసంబంధము. అగాధశరంబగు. అగాధలోతైనట్టి వంటి. శరంబగు. ఉదకము గలిగినట్టి వంటి. తత్సరోవరంబునకరిగి. తాఁబేలున్న కొలనికి పోయి. తీరంబున హిరణ్యకునునిచి. ఆ సరస్తీరంబున మూషకమునుంచి. లఘుపతనకుండు. వాయసరాజు. ద్వారస్థలంబునం బిలుచుటయు గొప్పగా కూతవేసి యావ్వనవము సేయఁగానే. మందరకుండు. ఆతాబేలు. సందర్శనకుతూహలంబున చూడవలెననే వేడుకచేతను. చెంగలువ తెలనపెలువడి. ఎర్రతామరలుగలిగిన యాసరస్సువెడలి. ప్రత్యుత్థానం బాచరించి. ఎదురుగా వచ్చి వారిచరతరసాహారంబున. వారిచర. చేపలయొక్క. తరస. మాంసముయొక్క. ఆహారంబున. భోజనముచేతను. విముక్తమార్గశ్రములంగావించి. విముక్త. పోఁగొట్టఁబడ్డట్టి వంటి. మార్గశ్రములంగావించి. అధ్వాయాసము గలవారిని జేసి. స్వాగతాదికార్యంబులు. కుశ

లాదివర్తమానములను. వేరువేరనడిగిన. ప్రత్యేకప్రత్యేకముగాఁ బ్రశ్నసేయఁగా. అనఁగా వేర్వేఱేయుద్దరిని అడుగఁగా ననుట. లఘుపతనకుండు. కాకరాజు. అక్కమఠపరివృఢునాలోకించి. కమఠ. తాఁబేళ్లకు. పరివృఢు. రాజైన ఆమందరకుని. ఆలోకించి. చూచి. యిట్లని చెప్పఁబోవుచున్నది

౨౫. చ. అనుదినదూరితాఖిలశఠాకమఠా యితఁ డాఖుశేఖరా

జనుఁగుసఖుండుపాంసుసఖుఁ డార్తశరణ్యుఁడు పుణ్యుఁ డిట్టియి

మ్మనుపథవర్తి వంతనడుమంబుడ మఱ్ఱఁబడె వేదియుల్లమౌ

ట్లనియుటకేఁ గుదెంచె నినుఁ గూడి సుఖస్థితి నుండు నాతఁడై.

టీక. అనుదినదూరితాఖిలశఠా. అనుదిన. ప్రతిదివసమందున్ను. దూరిత. పోఁగొట్టఁబడ్డ యనుటి. అఖిల. సమస్తమైన. శఠా. ధూర్తులు గలిగిన. కమఠా. ఒక్కచ్ఛపమా. ఇతఁడు. యీమ్రోలవర్తియైనవాఁడు. ఆఖుశేఖరాజు. ఆఖు. ఎలుకలకు. శేఖరాజు. ఇంద్రుఁడైనవాఁడు. అనుగుసఖుండు. నాకుఁ బ్రియస్నేహితుఁడైనవాఁడున్ను. ఉపాంసుసఖుఁడు. ఉపాంసు. సాహాద్యుపాంసుములకున్ను. సఖుఁడు. మిత్రుఁడైనవాఁడు. ఆర్తశరణ్యుఁడు. ఆర్త. దీనులైనవారికి. శరణ్యుఁడు. రక్షకుఁడైనవాఁడున్ను. పుణ్యుఁడు. సుకృతి. ఇట్టి. ఇమ్మనుపథవర్తి. ఇమ్మనుపథ. ఈనీతిమార్గమందు. వర్తి. ప్రవర్తి సుత్తానుండె యీమామూషకరాజు వంతనడుమంబుడమర్ఱ. నడుమనుక విచారము సంభవింపఁగా. వేదియే. పోడిమి చెడ్డవాఁడై. యుల్లమౌట్ల నియుటకేఁగుదెంచె నినుఁగూడి సుఖస్థితినుండు నాతఁడై. నీతో సఖ్యము జేసి శర్మను బొందియుండఁగల వాఁడై గృహము విడిచి యిక్కడికి వచ్చెను.

౨౬. క. క్షణభంగురములు కపట। ప్రణయంబులు ప్రాణపతనపర్యంతంబుల్.

గుణవికలత శశశృంగము। ప్రణుతమతీ యిట్టిసాధుపథగాములకున్.

టీక. ప్రణుతమతీ. ప్రణుత. స్తోత్రముచేయఁబడ్డ యనుటి. మతీ. బుద్ధి గలిగిన ఓ కమఠమా. కపట ప్రణయంబులు. కపట. కపటచిత్తముగలవారితోఁ జేయఁబడిన యనుటి. ప్రణయంబులు. స్నేహములు క్ష

భ్రూణభంగురములు. భ్రూణమాత్రములో నశించెడి. అనగా నస్థిరము అనుట. సాధుపథగాములకున్. సాధు మార్గసంచారులకు ప్రాణపతనపర్యంతంబున్. ప్రాణము పోవుపర్యంతమును. గుణవికలత. గుణవైకల్యము. శ శశృంగము. కుందేటికొమ్ము. అనగా గుణవైకల్యము సాధులకు లేదని తాత్పర్యము. కుందేటికొమ్ము న్నలేద నిప్రసిద్ధవాడుకచేతను. అనగా కపటచిత్తులతో చేయబడిన స్నేహము భ్రూణభంగమనిన్ని. సాధుస్నేహము శాశ్వతమైనదనిన్ని భావము.

౨౨. క. చావునకు బాపె చిత్రగ్రీవుని నిటువంటి పుణ్యకృత్యములాహా
యేవేళ నెన్ని చేసెనొ కో వేడుక నీహిరణ్యకుండు మంథరకా.

టీక. ఓ మంథరకా. ఓ మంథరకనామకకమఠమా. ఈ హిరణ్యకుడు. ఈ హిరణ్యనామముగల మూషక రాజు. చావునకుబాపె చిత్రగ్రీవుని. చిత్రగ్రీవుడనే పక్షిరాజు మరణమునకు దప్పించెను. వేడుకన్. వాత్సల్యముచేతను. ఇటువంటి పుణ్యకృత్యములాహా యేవేళ యెన్ని చేసెనొకో. యింతాయింతా అనుటకు వీలులేని సుకృత కార్యములు యెప్పుడెప్పుడు యెన్ని చేసినాడో. ఆహా. ఆశ్చర్యము. ని. పుణ్యాశ్రేయసీ సుకృతం వృష ఇత్యమరః.

వ. అనిలఘుపతనకుం డుత్కర్షించిన నాశ్చర్యధుర్యుండై కమఠవర్యుండా హిర
ణ్యకున కిట్లనియె.

టీక. అనిలఘుపతనకుండుత్కర్షించిన. అనియీప్రకారము లఘుపతనకుడను కాకము హిరణ్యకునిగు ణాతిశయము చెప్పిన. కమఠవర్యుండు. ఆతాబేలు. ఆశ్చర్యధుర్యుండై. అద్భుతమును వహించినవా డై. అనగా ఆశ్చర్యపడ్డవాడై. ఆహిరణ్యకునకిట్లనియె. ఆమూషకపతితోడ నీవక్ష్యమాణప్రకార ము పలికెను.

౨౩. ఉ. వీనుల నీచరిత్రములు వింటి గృతార్థుడనైతి సత్యభా
షానిధి యోగిమానసము చాడ్పున నిర్మలమైన నీమహో

మానసమెట్లు దుఃఖగరిమం భజియించె విచిత్ర మిద్ధృఢం.
చే నిటువిందు జెప్పగదవే యని నాయన కాతడిట్లనున్.

టీక. వీనుల నీచరిత్రములవింటి. ఓ మూషకరాజా నీవుంచిన వీనులచె వీలనాలించితిని. కృతార్థుడనైతి. కృతకృత్యుణ్ణైతిని. సత్యభాషానిధి. సత్యభాషా సత్యవాక్యములకు. నిధినిధిరూపమైనవాడా. యోగిమానసముచాడ్పున. యోగీశ్వరుని చిత్తమువలెనె. నిర్మలమైన. పరిశుద్ధమైన. నీమహామానసము. నీశ్రేష్ఠమైన చిత్తము. ఎట్లు దుఃఖగరిమంభజియించె. ఏవిధముగా దుఃఖాతిశయమును బొందెను. చిత్రము. ఆశ్చర్యము. ఇద్ధృఢం చేనిటువిందుజెప్పగదవేయనిన. ఈక్రమమంతయును నేను స్నిగ్ధనై నీవు పల్కవలయునని పల్కగా. ఆయన కాతడి ట్లనున్. ఆతాబేలుతో ఆమూషకము యీతీరున పలికెను.

౨౪. ఆ. అనఘ సఖ్యసఖ్యుండవగు నీకు మామకవ్యథనకథన మభినయంబునట్టి.
సరసతావకాశ్లిష్టసుభాషితంబుల, గాఢసమ్మదంబు గాంతునేను.

టీక. అనఘ. పాపరహితుడవైనయో కమఠమా. సఖ్యసఖ్యుండవగునీకు. నాస్నేహితునకు స్నేహితుడ వైననీకు. మామకవ్యథనకథనము. మామక. నాసంబంధమైన. వ్యథన. దుఃఖముయొక్క. కథనము. చెప్పు టకు. అనగా నాకష్టవృత్తాంతమును వినుటకు. అభినయంబునట్టి. తెలియజేసి. సరసతావకా శ్లిష్టసుభాషితంబుల. సరస. రసయుక్తములైనట్టివంటి. తావక. నీసంబంధములైన. ఆశ్లిష్టసుభాషితం బుల. ఊరటపుమాటలచేతను. గాఢసమ్మదంబుగాంతునేను. అధికమైన సంతోషమును బొంద దనుతాను.

౨౫. సీ. వినుము హిమాలయావృతమను పట్టణము సర్వసౌభాగ్యవిలసనాస్పదము గలదు.
దానిచెంగట వసుంధరరుక్మయొనరించగాకెనియెను గౌరవంబున సుఖింతు.
నటకు చూడాకర్ణుడను తుచ్ఛసన్యాసిచనుదెంచియెనుండు మునికిలోను
గాగట్టె మఠము భిక్షువును దినము ధరాత్రి దనులక్ష్యటచెట్టు దుఃఖగాన

౫౬. తే. నెట్టుకొని పెద్దకాలంబు నిలువవలసి స్నానమొనరింపఁ డోంకారజపము సలుపఁ

డంతమునఁ జూడఁ డంతె వేదాంతవిద్య కడుపుకైలాస మరయ నక్కష్టయతికి.

టీ. వినుము. ఆకర్ణింపుము. సర్వసౌభాగ్యవిలసనాస్పదము. సర్వసౌభాగ్య. సకలసంపదలయొక్క. విలసన. ప్రకాశమునకు. ఆస్పదము. ఆధారమైనట్టువంటి. మహిళారోప్యమను పట్టణము. మహిళారోప్యమనే పేరుగలిగిన పురము. కలదు. కద్దు. దానిచెంగట. ఆపట్టణసమీపమందు. వసుంధరప్రఖ్యాతమొనరించుకొని భూమియందు బిలము చేసుకొని. ఏనుగారవంబున సుఖింతును. నేను బాగుగా సుఖిస్తూ యుంటిని. అటకు చూడాకర్ణుడను తుచ్ఛసన్యాసి చనుదెంచి. అక్కడికి చూడాకర్ణుడనే పేరుగలిగిన నీచుడగు యతీశ్వరుడు వచ్చి. ఏనుండు మునికిలోనుగా గట్టె మఠము. నేనుండే బొక్కలోపలికి జేసుకొనియొక గృహనిర్మాణము జేసెను. మఠమనగా సన్యాసులు మొదలగువారి నివాసస్థానము. భిక్షమును దిన ముధరాత్రిదశులకై పెట్టుదురుగాన. ధరాత్రిదశులు. బ్రాహ్మణులు. అనుదినము. ప్రతిదివసమున్ను. అర్థ్యాట. ఆపట్టణమందు. భిక్షము. బిచ్చెము. అనగా. భిక్షాన్నమును. పెట్టుదురుగాన. ఒసగుదురు గనుక. నెట్టుకొని పెద్దగాలంబు నిలువవలసి. స్థిరముగా బహుదినములు అక్కడనే నివసింపగలవాడై. మఠము గట్టెననియుక్కడికి అన్వయించుకొనవలెను. స్నానమొనరింపడు ప్రతిదినము నీళ్లమునుగడు. ఓంకారజపము సలుపడు ఓంకారావృత్తి చేయుడు. అంతమునఁ జూడఁడంతె వేదాంతవిద్య. వేదాంతవిద్య. తత్వవిద్యను. అంతమునఁ జూడడు. కడపెళ్ళ వీక్షింపడు. కడుపుకైలాసమరయ నక్కష్టయతికి. ఆప్రయాసగలసన్యాసికి. ఆదరమే శివలోకముగా నియ్యతకచింతెవదని తాత్పర్యము. లోకములో యిల్లాకైకుంఠము. కడుపే కైలాసమని చెప్పేవాడుకే వలనప్రయోగించినాడని తెలియవలెను.

౫౭. క. కుక్షింభరుడగు నటకా । భిక్షుడు వేసరక తిరిగి భిక్షించినయా

భైక్ష్యము భక్షింపుదు రక్తాత్ముండై కేలఁ గోలఁ దరలింపంగన్॥

టీక. కుక్షింభరుడగు నా భిక్షుండు. పొట్టబోసుకొనేటి సన్యాసి. అటకు వేసరక తిరిగి. ఆపట్టణములో మనస్సునశ్రాంతుడుగాక ప్రతిగృహమున్ను సంచరించి. భిక్షించినయా భైక్ష్యము. బిచ్చెమెత్తి తెచ్చిన యాభిక్షాన్నమును. రక్తాత్ముండై. కన్నులెఱ్ఱజేసినవాడై. కేలఁ గోలఁ దరలింపంగన్. తనచేతనుండేకఱ్ఱచేత నివారింపగా నున్న. భక్షింపుదు. ఆభిక్షాన్నమును భుజింతును.

క॥ ఆయతికారిబిసయ్యుడు కథాయుతశతపారగుడు బృహత్స్ఫిక్కనువా

డాయెడకేతెంచె మతా । మ్నాయుండొకనాటి మట్టమధ్యాహ్నమునన్.

టీక. ఆయతికారిబిసయ్యుడు. ఆసన్యాసికి ప్రియసుహృత్తైనట్టువంటెన్ని. కథాయుతశతపారగుడు. కథాయుతశత. పదిలక్షలగాథలయొక్క. పారగుడు. తుదముట్టిందినవాడు. అనగా అనేకకథలు తెల్సగా వచ్చినవాడని తాత్పర్యము. బృహత్స్ఫిక్కనువాడు. బృహత్స్ఫిక్కి అనేపేరుగలవాడు. మతామ్నాయుడు. మత. సూత్రము చేయబడ్డట్టువంటి. ఆమ్నాయా. కులము గలిగినట్టివంటి రెండోకమఠమా. ఆమ్నాయమనగా కులము. మట్టమధ్యాహ్నమునన్. మంచిరెండుజాములసమయమందు. ఆయెడకేతెంచెను. ఆసన్యాసియున్నమఠానకువచ్చెను.

౫౮. క. వచ్చి పురాణోక్తకథల్ నెచ్చెలి వినుమనుచు నాతనికి రసద్ధారల్

పిచ్చిల వినుపింపఁగ విని । నెచ్చెనటి పరాకుఁబొరలె నటుమొగమయ్యెన్.

టీక. వచ్చి పురాణోక్తకథల్. ఏతెంచినవాడై స్కాందాదులయందు జెప్పబడ్డగాథలను. నెచ్చెలి వినుమనుచున్. ఓప్రియనేస్తుడా తాను ఆలింపుమని. ఆతనికి. ఆచూడాకర్ణుడనే సన్యాసికి. రసద్ధారల్ పిచ్చిల వినుపింపగ. అమృతరసధారలవలె కేటట్టుగా శ్రుతపరచగాను. అచ్చెనటి. ఆదుష్టసన్యాసి. పరాకుఁబొరలె నటుమొగమయ్యెన్. విస్మృతిని జెందినవానివలెనే. అటుమొగమయ్యెను. ఆవతలదిక్కుగా ముఖము బెట్టుకున్నవాడాయెను.

౯౦. క. అగుటయు కథికుండా రుతిగా ముగ వారసి బలికె మారుమొగమై తిపంతా
తగునే నీతో రసప్రసక్తిగనే రుష్యమెరసి కథలు చెప్పుచునుండన్.

టీక. అగుటయు. అట్లావారముగముకాగా. కథికుండా రుతిగా ముగ వారసి బలికె. పురాణగాథలు చెప్పుచున్న బృహత్స్ఫిక్కి ఆ చూడాకర్ణుని ముఖము జూచి చెప్పెను. మారుమొగమై తిపంటా తగునే నీతో రసప్రసక్తిగనే రుష్యమెరసి కథలు చెప్పుచునుండన్. రసము లాల్పునట్లుగా నీతో ప్రజ్ఞాతిశయముచేత నుపక్రాంశించి పురాణగాథలు పలుకుచూ నుంటె పెడముఖము జేసుకుంటివి. అవెన్వైనకు యోగ్యమా అనిప్ప సమాక్షేపములైన వాడాయెను.

౯౧. శా. నాకీ చందము దెల్పి చెప్పుమని విన్నంబోయిన బృహత్స్ఫిక్ చూ
డాకర్ణుండు సఖా సుఖంబెరుగ కిండ్లం భిక్షుబిక్షించియుం
బాకుంబెత్తిక బెట్టి తెచ్చిన మరమద్యంజెట్టి తింజూడునే
డీకుండాటపుటెల్క యెన్నెరుగక తల్లోపార భక్షించెడున్.

టీక. నాకీ చందము దెల్పి చెప్పుమని విన్నంబోయినన్. నాకు నీవిధమంతయు విశదముగా తెలియబలుకుమని యడిగినవాడుగాను. బృహత్స్ఫిక్. చూడాకర్ణుండు. చూడాకర్ణుడు బృహత్స్ఫిక్కి తో చెప్పెను. సఖా. ఓచెలికాడా. సుఖంబెరుగక. సుఖమును తెలియక కష్టపడి. ఇండ్లం భిక్షబిక్షించి. ప్రతిగృహము తిరిగి యాచించి తెచ్చుకొని. అంటాకుంబెత్తిక బెట్టి తెచ్చి. విడిరాకులు కూర్చిన విస్తరిలోకు దురుగా నుంచి తీసుకొని వచ్చి. మరమద్యంజెట్టి తింజూడు. నివాసస్థానములో నుంచినాను భక్షింప వాన్. నేడీ కొండాటపు టెల్క. ఈదినబాపోరాటకపు మూషకము. అన్నైరుంగక తల్లోపార భక్షించెడున్. భయము లేక గర్వించి భుజించినని అనిపెను.

౯౨. క. నాకెక్కడిది పరాకాస్తోకంబగు నలుకనేలుక జూచెదననిచూ
డాకర్ణుడు బలుకబృహ। త్స్ఫికాకర్ణించి యుల్లసిల్లుచు బలికెన్.

టీక. నాకెక్కడిది పరాకు. విస్మృతి నాకు లేదనుట. అస్తోకంబగు నలుకన్. విస్తారమైన కోపముచేతను. ఏలుక జూచెదనని. ఈ మూషకమును శిక్షింపుచున్నానని. చూడాకర్ణుడు బలుక. చూడాకర్ణుడనే సన్యాసి చెప్పగా. బృహత్స్ఫిక్కాకర్ణించి యుల్లసిల్లుచు బలికెన్. బృహత్స్ఫిక్కి అనే సన్యాసి ఆ మాటవిని యుల్లాసపడుచు తిరిగివంచించెను.

౯౩. క. ఇక్కలుగున నిమ్మూషకమెక్కటి మెలగుటకు బలంబు హేతువు గలుగున్
బొక్కలగమున్నైయుండుట। నిక్కమ విట్లింటి నుండునే యుందురువైన్.

టీక. ఇక్కలుగున నిమ్మూషకమెక్కటి మెలగుటకు బలంబు హేతువు గలుగున్. ఈ బొక్కలోనుయీయెలుకయుం టిరిగానుండడానకు యేదియొక కారణము సంభవించియుండవలెను. బొక్కలగమునైయుండుట నిక్కము. కలుగలయందు మూషకములు గుంపులైయుండడము నిజము. ఇట్లింటి నుండునేయుందురువైన్. ఎలుకలు యీప్రకారమెంటరిగా నివసించునా. అనగానుండవనితాత్పర్యము.

౯౪. క. ఒలువని తిలలకు నెలిచిన తిలలీనట్లాడు వసుమతీసురభార్యా
తిలకము సందుకకార్యము। తిలఘాతినియూపాసె యదే పూర్వమునన్.

టీక. ఒలువని తిలలకు సెలిచిన తిలలీన ఉట్లాడు. దంచిపైబొట్టు తీయని ముడినువ్వులకు దంచిపైబొట్టు దీసి పరిశుద్ధముచేసిన నువ్వులు తానిచ్చెదనని సమ్మతించినట్టు వంటి. వసుమతీసురభార్యాతిలకము నందు. బ్రాహ్మణుని కళత్రశ్రేష్ఠమందు. ఒకకార్యము తిలఘాతినియూపాసె యదే పూర్వమునన్. తిలఘాతిని. గాండ్లది. పూర్వమునన్. లోగడ. ఒకకార్యము ఉపాసె యదే. ఒకప్రయోజనమును తర్కించలేదా. అనుట.

౯౫. క. ఆకరణి జాంగలంబున నేకాకి తదిరుగునెలుక యెడనూహింతున్
గాకయొకకార్యమునచూ। డాకర్ణుండనియెనాద్యడుప్రజ్ఞునకున్.

టీ. ఆకరణి. ఆ గాండ్లదియుబోలించినట్లుగాని. జాంగలంబునన్. ఈ నిర్జలప్రదేశమందు. ఏకాకితది రుగు. ఒంటరిగా మెలగుచూవుండే. ఎలుకయెడను. మూషకమందున్న. ఊహింతుంగాకయొకకార్యమునన్. ఒకప్రయోజనము తర్కింతునగాకయని బృహస్ఫిక్కి పల్కగా. చూడాకర్ణుండనియెనాద్యడుప్రజ్ఞునకున్

రమతియైన ఆబ్రాహ్మణికిట్లా చూడాకర్ణుడు పల్కెను.

౯౬. క. తిలలవని తిలలకొసంగిచిన తిలలీన యయ్యాడు వసుమతీసురభార్యా
తిలకము సందేకార్యము । తిలపూర్తి నివిస్త్రింపంచె తెలుప వెంతనుడున్.

టీక. ఈపద్యార్థము లోకగడవారిపనాముకనుక యిప్పుడు స్పష్టముగా వ్రాస్తున్నాము. పొట్టుతీయని నువ్వులకు. పొట్టుతీసిన నువ్వులు యిచ్చేదానకు సమ్మతించిన బ్రాహ్మణభార్యయందు గాండ్లదియెట్ల కారణమును విచారించెను ఆకార్యము నాకు తెలియజెప్పుమని చూడాకర్ణుడడుగగా బృహస్ఫికి చెప్పుచున్నాడు.

౯౭. క. తొలుత నొకానొక భూసురునిలయమున కడువసతియును గుట నివసించితిని
ఇలయుపతి ప్రద్ధుడు పురుషుడు । కులభామ స్త్రీ మబలు చూకెని యుల్లనియెన్.

టీక. తొలుతన్. మునుందుగాను. ఒకానొక భూసురనిలయమున కడు వసతియును గుట నివసించితిని. ఒకానొక బ్రాహ్మణుని యింట్లో నిలువడానకు యోగ్యమైయుండగా నుంటిని. ఆ యిలయుపతి. ఆ గ్రహనాధుడైన బ్రాహ్మణుడు. ప్రద్ధుడు పురుషుడు. సూర్యోదయకాలమందు. కులభామ స్త్రీ మబలు చూకెని యుల్లనియెన్. పతివ్రతయైన తనభార్యను ప్రీతిచేత నాహ్వానము చేసికొని యావర్తుమూ నాప్రకారము పలికెను.

౯౮. క. బాలా బుధసంతర్పణ । కాలంబిది యదనుగూడ గాబింప్ర శుచి.
త్వాలంకృతవై చరువ నఖిలావతిపతికిటులు చూపేదనిచెప్పెన్.

టీక. బాలా. ఓచిన్నదానా. బుధసంతర్పణకాలంబిది. బుధః. పెద్దలైనవారికి. సంతర్పణ. తృప్తిచేయుదానకు. కాలంబిది. ఇదిసమయము. కాబట్టి. అదనుగూడ గాబింప్ర శుచిత్వాలంకృతవై చరువవన. శుచిత్వాలంకృతవై. పరిశుద్ధతచేత మండనముచేయబడ్డదానవై. అనగా శుద్ధవస్త్రాదులు గట్టుకొన్నదానవై. చరువ. హోమయోగ్యాన్నమును. అదనుగూడ. సమయము యుక్తమానట్లు. కాబింప్ర

ము. చేయుమనగా. శిలావతి. ఆబ్రాహ్మణస్త్రీ. పతికి. పెనిమిటికి. కెటులు చూపేదనిచెప్పెన్. ఇంట్లోధాన్యవము బ్రాహ్మణిపల్కెను.

౯౯. క. చెప్పినయంత జపమానుడుపతి । దప్పక వీక్షించిపలికె తన్వీగ్రాహమం
దెప్పుడు దరగదు కెలుచి । ఇట్లాప్పునె వేదని వలాని యుక్తులు సెరపన్.

టీక. చెప్పినయంత జపమానుడుపతి దప్పకవీక్షించిపలికె. ఈప్రకారము ఆయమవచింపగా నా బ్రాహ్మణుడు భార్యను తెప్పగా జూచి వచించెను. తన్వీ. ఓసుకుమారాంగి. గ్రహమందెప్పుడు తరగదు కెలుచు. మనయింట్లో ధాన్యమే సమయమందున్న తక్కువపడదు. ఇట్లాప్పునె వేదని వలాని యుక్తులు బలుకకే. నాప్రియ నియిటువంటియొప్పని మాటలు చెప్పను నీకు తగునా

౧౦౦. క. సంచయము చితంబగునతి । సంచయమును చితముసర్వజనులకునెందున్
సంచయలోభంబున నెంక । వంచకమరారూఢచాపవశమున నడిగెడి.

టీక. సర్వజనులకునెందున్. సమస్తమానవులకు న్యాయెక్కడనైనాసరే. సంచయము చితంబగు. సంపాదించియుంచుకోవడము తగును. బహుసంచయమును చితము. అతిశయముగా సంపాదించియుంచుట తగదు. ఎట్లనంటె. సంచయలోభంబున సంపాదించుకున్న ద్రవ్యమందు కార్పణ్యముచేత. ఒక పంచకము. ఒక నక్క. ఆరూఢచాపవశమున నడిగెడి. ఆరూఢ. ఎక్కుపెట్టబడ్డ వంటి. చాప. ధనుస్సుయొక్క. వశమున. నిమిత్తముచేత. తగడి. చావవేదా. కాబట్టి. బహుసంచయము కూడదని తాత్పర్యము.

౧౦౧. క. నావిని వాతెరపైనెరపై విన్నాణం ప్రినగప్రినత్తమిలక్తల
జ్ఞా పతిపతి గనుగొని తనకా విధమెరుగింపుమనిన నతడిట్లనియెన్.

టీక. నావిని. పెనిమిటి చెప్పగా నాలకించి. వాతెరపైనెరపై. అధరోష్ఠమందుకలుసుకొని. విన్నా

ణంపై నగవై. యోగ్యమైన హాసము. నత్తమిలన్. విశ్రమింపగా. అనగా. అధరోష్ఠమందు చిరునగవు గలు గగా నదియర్థము. లజ్జావతి పతిగను గొని. ఆస్త్రీ పెనిమిటిని చూచి. తనకావిధపు రుగింపు మనినదత డిట్లని యెన్. లజ్జావతియైన తనకాంక్షితరగు తెలియజెప్పుమనగా ఆబ్రాహ్మణుడు యీలాగున చెప్పెను

౧౨. చ. అవదాత బుద్ధి విన్ము మధురాధర యామిష గంధ చిక్కణాం
బవ్వె సుకపత్రణంబున వ్యాఘ్రగా వ్యాప్తి తిలిప్పుడు మూరప్లవ
ప్రవరుడు గ్రాలనాతడు ప్రభాతమునన్ వ్యాఘ్ర ఘోరాష్టభీషణా
టవిజొరబారి చేరియం చటన్ గిరివేషము నేసనెక్కటిన్

టీక. ఓ మధురాధర. ఓచెలి. అవదాత బుద్ధి విన్ము. అవదాత. ఏకాగ్రమైనదన్నమాట. బుద్ధి మనస్సుచేతను విన్ము. ఆలకించుము. ఆమిష గంధ చిక్కణాంబవ్వె. ఆమిష. మాంసము యొక్క. గంధ. పరిమళము చేతను చిక్కణాంబవ్వె. చిక్కనైనదన్నమాట. శుకపత్రణంబున. ఒకానొకచో యున్నట్టియందు. వ్యాఘ్రగా వ్యాప్తి తిలిప్పుడు వ్యాఘ్ర. హరిణాదుల యొక్క. ఆవ్యాప్తి. తచ్చు పయియందు. లిప్పుడు. మోరికగలిగినదన్నమాట. కూరప్లవ ప్రవరుడు. కూర. భయంకరుడైనదన్నమాట. ప్లవప్రవరుడు. ఎరుకులశ్రేష్ఠుడు. గ్రాలుచున్. ప్రకాశించుచు. ఆతడు. ఆచండాలుడు. ప్రభాతమునన్. ప్రత్యూషకాలమందు. వ్యాఘ్ర ఘోరాష్ట భీషణాటవిన్. వ్యాఘ్ర. వ్యాఘ్రాదులయొక్క. ఘోరాష్ట. ధ్వనిచేతను. భీషణభయంకరమైనదన్నమాట. ఆటవిన్. అరణ్యమందు. చొరబారి. ప్రవేశించి. అచటన్. ఆయరణ్యమందు. గిరివేషము నేసనెక్కటిన్. ఒకకొండగొరియ నేర్చినవాడాయెను

౧౩. క. వాలికెతూపు సనేలం। గూలినయలకొండగొరియ గొనితనియకనా
శాలంపటుడొక్కడయా। భిల్లాటవిలోననిల్చి పిఱుదై తిరుగన్॥

టీక. వాలికెతూపున. పాడనైన బాణము చేతను. నేలం గూలిన. చచ్చినదన్నమాట. ఆలకొండగొరి

యగొనిని–గిరివేషము నుతీసుకొని–తనియకన్–తృప్తిబొందక–ఆశాలంపటుడు–ఆశ–శ్రేష్ఠుండైనదే–లంపటుడు–ఆసక్తుడైన యటువంటివాడు–ఒక్కడ–ఏకాకియై–ఆభిల్లాటవిలోన–ఆభిల–భయంకరమైనదన్నమాట–ఆటవిలోన–అరణ్యమందు। నిల్చి పిఱుదై తిరుగన్–మాంసాదకసంచరిష్ణువుండగాను–

౧౪. ఉ. క్రుమ్మి చతుష్టురింజమురు కాలువవై ప్రవహింపరోమహర్షం
గుమ్మెలపార్శ్వభూజములు కూకటవ్రత్తులుగా ముఖంబునం
దుమ్ములురేగమైమరచి దున్నుచు ముస్తలదవ్వి కుంజముల
కెంప్పలజిమ్ముదానిసొకఘోరవరాహముగాంచి యాత్మలోన్.

టీక. చతుష్టురిన్–నాలుగుకాళ్లయందున్న–క్రుమ్మి–అతిశయించి–చమురు కాలువవై ప్రవహింప–చమురనగా నెత్తురైయు ఇలైనది అద్దిరుల్వెలిపారగా–రోమహర్షం గుమ్మెల–వెంట్రుకలయొక్క పోటులచేతను–పార్శ్వభూజములు–ఇరుపక్కలనున్న చెట్లు–కూకటవ్రత్తులుగా–అడుగువేళ్లమట్టుకు విరిగిపడగాను–ముఖంబున–మొగముచేతను–దుమ్ములురేగ–ధూళి పైకెగరగా–మైమరచి దున్నుచు–శరీరవిస్మృతి జెందిపోరాడుచున్న–ముస్తలదవ్వి–తుంగలపెళ్లగించి–కుంజములన్–పొద రిండ్లను–కెంప్పలజిమ్ముదాని–విష్ఠాణములచే తమిటుచూనుండె–ఒకఘోరవరాహముగాంచి–భయంకరమైన యొకపందినిజూచి–ఆత్మలోన్–మనస్సులో–తలచెననితాత్పర్యము–

౧౫. క. కలము౦బెరావినయిగాంచె। కలముమదా పౌరవమునకుగాదైవంబి
చ్చెలముతలజూపెప్పెన్నని। యులరుచువాడప్పుడమ్ము పోకటినేసెన్.

టీక. కలము౦బెరావినయిగాంచె కలము–పలుకుమంతి వంటియా పంది. మదాపౌరవమునకుగా–నాభక్ష్యణము మెరకుగా–దైవంబిచ్చెలముతలజూపెప్పెన్ని–యతియీష్ఠలమందు దేవానగు పరచబోలె–అనియులరు చు–అనిసంతోషిస్తున్న–వాడప్పుడమ్ముపోకటినేసెన్–ఆకిరాతుడా సమయమందునా పందివ్రేసెను।

౧౬. ఉ. ఏసిన బద్ధరోషమున నేకలమెడ్వెరదూరిప్లక్షా
గ్రేసరు పోరకనెత్తితలక్రిందుగడొళ్లగపైచి వజ్రధా
రాసునిశాతదంష్ట్రి కలవ్రచ్చియుచేతను జేసినెప్పిచే

గాసిలి ప్రాణములు విడిచె గన్నరము వాసి ధరిత్రి నత్తరిన్.

టీక. పసిన. ఆప్రకారము రెరుకువాడు ప్రియుగాసె - బద్ధరోషమున - నిరాఘాటమైన కోపము చేతను - సకల ఒక్కెయుయాకున పేడ్డైరదురు వారి - ఆపంది ముఖక్రిలిపైకి చొచ్చి వచ్చినదై - ఫల్గుసారెగసరు - పరుకువాండ్లలో శ్రేష్ఠుణ్ణి - మోరసత్తి - తనముఖముచేత వాణ్ణిపైకెత్తి - తలక్రిందుగ దుళ్లిగపైచి - అదోముఖముగా బడవేసి - వజ్రధారాసునిశాత దంష్ట్రికల - వజ్రధారా - కులిశాయుధముపాయి వలెనె - సునిశాత - వాడియైనట్టువంటి - దంష్ట్రికల - కోరలచేత ను - త్రుచ్చి - భేదించి - చించియనుట - అట్లుచేతను జేసి - వ్యాళి తొండదజేసి - మొప్పిచేగాసిలి - వానున్న బాణఘాత ముచేతనైనతీవ్రచేత సంకటపడ్డదై - ప్రాణములు విడిచె కన్నరము వాసి ధరిత్రి నత్తరిన్ - నేత్రములను అర్ధినిమీలన చేసి భూమిం దొరుందు పడి జీవితత్యాగము జేసెను -

౧౩౪. వ. ఇట్లన్నరమృగశవంబులగాలివారికాలప్రేరితంబైదవ్యాకనామధేయంబైనజంబు
కంబువచ్చికెంజఘోరంబరెండు దినంబులకునేకలంబుపదినాళ్లకు నరుండునాలుగువా
సరంబులకుంజాలు ప్రత్యక్షతసుకృతవిశేషంబున గాకయీ బహుసంచయంబెవ్వరికినా

౧౩౫. ననితలంచి సోలాహాలాభంబుసు. లోభంబునగాంచపడుననిందుండెంటిబిగండిపెట్టుం
జాలకపండ్లయూటలుద్రావ్రుచు మెండుకదడవ్రేండినుండుచండిరాకటిచిచ్చువనకుం
గాకయుబ్బిక్కనకెంతుక్కిడినశరాసనంబుగదిసినెడిధను:ప్రతిబంధనంబునబ్బొద్దుచో
యెడుంగాకయనిచ్చియుంచె.

టీక. ఇట్లు - ఈప్రకారము - అన్నరమృగశవంబులగాలివారి - వ్యాపించిన దవ్యాకనామధేయముయొక్కతెమ్మెరసోకి - ఆగాలివాసనను - కాలప్రేరితంబై - విధిచోదితంబై - కాలగతిచేతప్రేరేపింపబడ్డదై యనుట - దవ్యాకనామధేయంబైనజంబుకంబువచ్చి - దవ్యాకమనేపేరుగలిగినయొక్కనక్కయేతెంచి - కెంజఘోరి రెండుదినంబులకున్ - గిరమేషము దినద్వయమునకున్ను - ఏకలంబుపదినాళ్లకు - అడవిపందిపదిరోజుల

కున్ను - నరుండునాలుగువాసరంబులకుంజాలు - మనుష్యుడు దినచతుష్టయమునకున్ను సంపూర్ణమని భూచారియందు
ప్రత్యక్షము - ముహూర్తములు వచ్చుకూడా - ఆనాళ్లకు తనకు భక్ష్యాలుకుజాలునని - ప్రత్యక్షతసుకృతవిశేషంబు
నంగాక - పూర్వజన్మముందు చేయబడ్డట్టువంటి పుణ్యాతిశయముచేతగాక - ఈబహుసంచయంబెవ్వరికినానని తలంచి - ఈ
విస్తారసంపాదనమెటువంటివారికిగలుగునని యెంచి - సోలాహాలాభంబుసు - సోలాహాల - విషమైతూడను -
అధంబుసు - సమానమైనట్టువంటి - లోభంబున - లుబ్ధత్వముచేతను - కాంచపడునని - అసంచయముతోంబరతపడునని - అం
దేబిటిబిగండిపెట్టుంజాలక - ఆశవంబులమూటిలోదేన్నిన్ని యొకటిపట్టి తినలేక. పండ్లయూటలుద్రావ్రుచు. దంతముల
నూరుచున్న జలములు భుజియించుచు - మెండుకదడవ్రేండి - మెండుతసేపుయూరకయుండై - మండుచండియరాకటిచిచ్చు
వకుంగాక - జ్వలింపుచున్నాడు అధికమైనక్షుత్తునేయగ్నికి నిలుపలేక - అబ్బిక్కనక్కు - ఆక్రోశజంబుకము - ఎక్కిడినశరాస
నంబుగదిసి - అప్పల్లుదుండంతకులో గాసన్ల తగిలించియున్నధనుస్సుందగ్గరికిచేరాయి - నెడిధను:ప్రతిబంధనంబునప్రో
ద్దుబోయెడుంగాక - ఈదినము యీశరాసనమునగట్టినచర్మరజ్జువుచేత కాలము బుచ్చెదమని తలచెను -

౧౩౬. క. అబిగిసిడినక్క చాపము కోపంగిట నిరికినరము గొరికినరభసం
బేపారబిడిసిమర్మని రూపణమొందరింపనక్క రొజుంచుగూలెన్.

టీక. అబిగిసిడినక్క - ఆలోభిజంబుకము - చాపముకోపు - ధనుస్సుకొన - అంగిటనిరికి - నోరులోచిక్కించుకొని -
నరముగొరికిన - ఆధనుస్సునకు కట్టినచర్మరజ్జువును దంశముజేయగానే - రభసంబేపారబిడిసి - వేగిబుద్దెట్టు
గా ధనుస్సువిరిగి - మర్మనిరూపణమొందరింప - అంగములు పట్టునెడగలచోటి - నక్క రొజుంచుగూలెన్. ఆజంబు
కమిం గిరిసూత్రపడిచచ్చెను - అనగా నెడతెగని పెద్దబ్రాహ్మిరివిడుసూత్రపడి ప్రాణములను విడిచెననిఫలితార్థము -

౧౩౭. క. అతిసంచయపులబుద్ధిగా రతిచేరాడీ వలదు దాప్పరంబననగుచున్
పతికిసతిబలికెదాపం గతమే మీధాన్యముందు గుగాపెదింపన్.

టీక. రతిచేరాడీ - ఓచెలి - అతిసంచయపులబుద్ధిగా - అధికసంపాదనలాభబుద్ధి - బట్టి - వలదుదాప్పరం
బన - దాచుకోవడము కూడదని బ్రాహ్మణుడు జెప్పగా - నగుచున్ బతికిసతి బలికె - స్మితముచేస్తున్నాపని

మిటితో భార్యవచించెను। దాపంగతమేమిరా। దాచుటకు కారణమేమి। ధాన్యము మొదుగుగా వెదింపక। గృహమం
దుద్విపోష్యదులు విస్తారముగాలేదని చెప్పెను।

౧౧౧. ఆ॥ కాలదిలలు గృహస్థతైలంబు దివిసి ఘూతాఘవిసరక్షపరమాచరింతు
ప్రొడమి పేలుపులకు విడుమున్న సవిప్రు। సింహాడబలనట్లజేయుమనిరి॥

టీక. కాలదిలలు గృహస్థతైలంబు దివిసి-కాల-ఆలాయలములో-అనగా కాటిలో నువ్వులు చూసి దంచినా నెదీప-దీప-ఘూతాఘవిసర-ఘూత-పోగొట్టబడ్డ పువంటి-అఘ-పాపములయొక్క-విసర-సమూహముగల వాడా-అనగా సోయి ప్రణ్కుత్వా అని అర్థము-క్షపరమాచరింతు-ప్రలపము చేతును-ప్రొడమి పేలుపులకు నిడుమన్న-బ్రాహ్మణులకు పెట్టుమని అయసపెచెప్పగా-ఆవిప్రు సింహాడబలనట్లజేయువనిరి-ఆ బ్రాహ్మణోత్తముడు భార్యతో నాప్రకారమే సల్పుమని జెప్పెను॥

౧౧౨. క. నూనియుడివియుతైలతిల। లానీరజనయన దెచ్చినప్పుడొకకాల
జ్ఞానివహిమకాలయాగ్రస్థానంబుననుండిచేటజడిరెవతారాకే॥

టీక. నూనియుడివియుతైలకు-తైలము దీసెకొరకు-తిలలు-నువ్వులు-ఆనీరజనయన దెచ్చినప్పుడు-ఆబ్రాహ్మణస్త్రీ తెమిదవచ్చిసమయములో-ఒకకాలజ్ఞాని-ఒకకోడి-హమికాలయాగ్రస్థానంబుననుండి-హమిక-శూద్రునింటియొక్క-ఆలయాగ్రస్థానంబుననుండి-క్రింటిమీదనుంచి-చేటజడిరెవతారకే-శూర్పము మిడిసిపడదగొట్టెను--ని-కాలజ్ఞా జ్ఞానికుక్కుటా విత్యమరః॥

౧౧౩. క॥ వారినచెల్లాచెదరై నేలందిలలారికె నంతనివ్వెరగున నన
స్త్రీలాలకజూచునెడ। వాలింపకపతికి ప్రాణవల్లభుడనియెన్॥

టీక. వారినచెల్లాచెదరై నేలందిలలెరికే-ఆకుక్కుటము చేటమీదనుండగా నేనువ్వులు నానావిధములుగా చెదరి క్రిందపడెను-అంతనివ్వెరగునన్-అంతట విచారముచేతను-ఆస్త్రీలాలకజూచునెడ-ఆబ్రాహ్మణస్త్రీ వీక్షింపుచున్నసమయమందు-వాలింపక పతికి ప్రాణవల్లభుడనియెన్-పనిమిటి భార్యతో

కోపగించక పలికెను-

౧౧౪. క॥ కలికియట్లైయాక్రియయాసెలికిన తిలపెత్తి దంపిపోర్పుననవన
క్రలకంతియుట్లసేసెక్। లలిజైతిత్రీతులగ్గలముగ్గైబెరుగన్॥

టీక. కలికి. ఓచెలి. అట్లైయాక్రియయాసెలికిన తిలపెత్తి దంపిపోర్పుననవన్। ఆప్రకారమైనేలరాలిపడిననువ్వులెత్తుకొని సమానముచేతనవహానముచేయుమనిపల్కగా। అక్రలకంతియుట్లసేసెక్ లలిజైతిత్రీతులగ్గలమగ్గైబెరుగన్। ఆబ్రాహ్మణస్త్రీ ఛంయుసంతోషములదికముగలుగునట్లుగా నాప్రకారమేను విప్రతెత్తి దంచినదాయెను॥

౧౧౫. క. ఆమహీసురశరణమునకు గామందకియనగనొక్కగాసులదిసుమన్
నేమించిబంపగంపం। గామలగతి నువ్వులమ్మకొనసేతెంచెన్॥

టీక. ఆమహీసురశరణమునకు-ఆమహీసుర-ఆబ్రాహ్మణునియొక్క-శరణమునకు-ఇంటికి-కామందకియనగనొక్కగాసులది-కామందకియనే పేరుగలిగినయొక తిలఘాతిని-సుమన్నేమించిబంప-దానినెవహాక్షుల అమ్మకొనరమ్మని నిరతాగమునజేసిప్రేషణము చేయగా-కామలగతి-మృదుగమనముచేతను-గంపంనువ్వులమ్మకొనసేతెంచెన్-కంబాళలములలో తిలలుదీసుకొని విక్రయించుటకువచ్చెను॥

౧౧౬. క. ఏతెంచినపలుకులసరినాతిముడి నువ్వులిత్తునా కనివిప్రు
స్త్రీతిలకముమొదలించిన। నాతిలలదిరయంతుబడియెననియరావించెన్॥

టీక. ఏతెంచిన-గాండ్లదిరాగా-పలుకులసరినాతిముడినువ్వులిత్తునాకని-ఓగాండ్లదానా దంచిచక్కజేసిననువ్వులకు సరిగా దంచని తిలలు నాకెసంగుదువా యని-విప్రస్త్రీతిలకము మొదలించినన్-బ్రాహ్మణస్త్రీలలో అలంకారముపైనున్న బ్రాహ్మణభార్యపలకగా। ఆతిలలదియంటుబడినయనియరావించెన్-ఆగాండ్లది ఆనువ్వులశుచిత్వముపోకినవని వితర్కించెను-అనగా దంచిసిద్ధముచేసిసపలుకునువ్వులకంటెముందినువ్వులిమ్మనెను-యీనువ్వులకేదోహానిలెనిలేకయుండవలెనేకుంటేముడినువ్వులకుసరిగా యిస్తానని చెప్పునాంరుని బుద్ధికౌశలముచేతదలచెననితాత్పర్యము॥

౧౧౨. వ. అట్లు బుద్ధికౌశలంబున నేను నియ్యెలుకదలెలుకచోట నిక్షేపంబు గలదని
నిశ్చయించితినని చెప్పి పాలకుద్దాలంబుల నాపెలగుకలు గుద్దిపి నాచేత చిరస్థా
పితంబగు ధనంబు పుచ్చుకొనిరి. నాటిమొదలు నేను బలుటలేక నాపరోపపాదనం
బుగాక వితాకుండనై మందునాకటికి యిటికి నడకియు నికిం జొచ్చి సగకపురియు
మరియు భిక్షాపాత్రంబు వలగొనుచుండితి నట్టి నన్నుం గనుంగొని చూడాకర్ణుం
డుపాలంభగంభీరభాషణంబుల నిట్లనియె॥

టీక. అట్లు బుద్ధికౌశలంబున - ఆగాండ్లు దానివలె నేర్పు జ్ఞానచాతుర్యము చేత - నేను నియ్యెలుకదలెలు
లుకచోటు. ఒంటరిగా నేనున్నయీ చొక్కల నున్నము చిక్కదగ్గర - అనగా చంటరయెలుకదగ్గర అనిచెప్పి
తేయుపత్రమని తోచినది - నిక్షేపంబుగలదని నిశ్చయించితిని - ధనమున్నదని నిర్ణయముచేసితిని - అనిచెప్పి. ఆ
తీరునపల్లి - పాలకుద్దాలంబుల - పాలనాగేటికట్లచేతను - కుద్దాలంబుల - గుద్దండ్లచేతనున్న - నాపెలగు
కలుగుత్రవ్వి - నేను సంచరించు చొప్పులు నసమజేసి - నాచేత చిరస్థాపితంబగు - నాచేత బహుదినము
లనుంచి సంపాదించి యుంచబడిన - ధనంబు పుచ్చుకొనిరి - ద్రవ్యమును గ్రహించెను - అదిమొద
లుంచుదలుటలేక - ఆధనాపహరణ ప్రభృతి సంచరించుటలేక - ఆపరోపపాదనంబుగాక - ఆ
హారభక్షణాయోగ్యమై - ఆపపాదనంబు లేగాక - సంపాదించుటలేక - అనగా - ఐశ్వర్యము తొలగి
వితాకుండనై - విశ్లేషితుండనై - మందునాకటికి యిడికి యిడికి - జ్వలింపుచున్న క్షుత్తుకు మిక్కిలి పరితా
పపడి - నడకి - భయపడి - ప్రతికిం జొచ్చకను - ప్రచండబుద్ధి పుట్టక - మరియు మరియు - మాటిమాటికి
ని - భిక్షాపాత్రంబు వలగొనుచుండితి - తిరపమెత్తి ప్రోవుచుట్టూ తిరుగుచూనుంటిని - అ
ట్టి నన్నుం గనుంగొని - అట్లాతిరుగుచున్న నన్ను జూచి - చూడాకర్ణుండు - ఆమఠాధిపతియై
నసన్న్యాసి - ఉపాలంభగంభీరసంభాషణంబుల నిట్లనియె - ఉపాలంభ - తిరస్కారరూపము

ైనపలుకంటితిన్ని - గంభీర - లోతైన - సంభాషణంబులు - మాటలచేత - ఇట్లనియె - ఈతీరునపలికెను॥

౧౧౩. క. అతిశక్తిసాధ్యమంతయు । నితరులపాలయ్యెఁ జెడుగుటెలుకా నీయు
ద్ధతిమానవికదేమి । గతవిభవులు సాధుతరులుగారా పృథివిన్॥

టీక. చెడుగుటెలుకా - ఓకుత్సితప్రమూషకా - అతిశక్తిసాధ్యమంతయు - మిక్కిలికాపాడబడ్డప్పుడంటిధన
ముయరాపస్తన్ను - ఇతరులపాలయ్యె - అన్యులవశమైపోయెను - నీయుద్ధతిమానవికదేమి - అట్లాగో
యినప్పటికిన్ని నీగర్వము నింకావదలకనున్నావేమి - పృథివిన్ - లోకమందు - గతవిభవులు - గతపోయినప్పుడం
టివిభవులు - భాగ్యైశ్వర్యముగలవారు - అనగా ఐశ్వర్యహీనులు - సాధుతరులుగారా - మిక్కిలిసాధు
లుగారా - అనిశాంతులవ్వదురని యర్థాంతరముచే తసమర్థించెను॥

౧౧౪. క. ధనము డిగినను డుగదు నీ । తనుజనితంబైన దుర్మదము నేడనుచున్
గనలునికి గనికరంబరి । తనపగిలిన కోలచే నతడు తనున్వేసన్॥

టీక. ధనము డిగినన్ - నీకుగలద్రవ్యముపోయినప్పటికిన్ని - నీతనుజనితంబైన - నీదేహమువల్లబుట్టినట్టి
వంటి - దుర్మదము - దుష్టగర్వము - నేడును డుగదు - నేటికిన్నిపోకపోయెను - అనుచు - ఇట్లాపలుకుచు
న్న - కనలునికి - కోపముండుటచేతను - కనికరంబరి - కరుణలేక - తనపగిలిన కోలచేనతడు తనున్వేసన్ - చిన్న
మైనతనచేతికర్రచేత నాసన్యాసి విసిరివేసెను॥

౧౧౫. క. వేసినవ్రేటు దురంత । త్రాసంబున నోసరించి తప్పించుకొనన్
రోసంబున సన్న్యాసి నిరీక్షించి మరియు నప్పుడిట్లనియెన్॥

టీక. వేసినవ్రేటు - రువ్విన దెబ్బను - దురంతత్రాసంబునన్ - అత్యంతభయముచేతను - ఓసరించి తప్పించు
కొనన్ - ఓరకుదొలగి యుత్తరించుకొనగా - రోసంబునన్ - రోషముచేతను - సన్న్యాసి నిరీక్షించి -
సన్న్యాసిచూడాకర్ణుడు చూచి మరియు నప్పుడిట్లనియెన్ - ఆసమయమందు తిరిగి పల్కెను॥

౧౧. క. అర్థమున బండితుండగు । నర్థమునం బలసమగ్రుడగు నర్థమునన్
బార్థివుడగు బ్రాజ్ఞుండగు । నర్థమునం భువనపూజ్యుడగు నరుడెందున్.

టీక. నరుడెందున్. మానవుడెక్కడనైనప్పటికిన్ని. అర్థమున బండితుండగు. ధనముచేతనే విద్వాంసుడౌను. అర్థమునం బలసమగ్రుడగు. ధనముచేతనే యనేకసేనలు గలవాడౌను. అర్థమునన్ పార్థివుడగు. ధనముచేతనే రాజౌను. ప్రాజ్ఞుండగున్. దక్షుడున్ను అవును. అర్థమునం భువనపూజ్యుడగు. ధనముచేతనే లోకపూజితుడవును. ఇట్టి విధముల ధనవంతుడే సమర్థుండని తాత్పర్యము.

౧౨. ఆ. అన్వవాయవృద్ధు లాచారవృద్ధులు । శౌర్యవృద్ధు లిద్ధసత్వవృద్ధు
లాగమార్థవృద్ధు లభిమానవృద్ధులు । గొలుతు రర్థవృద్ధు గోరి పేద.

టీక. అన్వవాయవృద్ధులు. కులాతిశయులున్ను. ఆచారవృద్ధులు. సద్వృత్తాతిశయులున్ను. శౌర్యవృద్ధులు పరాక్రమాతిశయులున్ను. ఇద్ధసత్వవృద్ధులు. ప్రకాశించుచున్న. అనగా ప్రసిద్ధతద్వాక్యాతిశయులున్ను. ఆగమార్థవృద్ధులు. ఆగమార్థవేదార్థజ్ఞానమందు. వృద్ధులు. అతిశయమైనవారున్ను. అభిమానవృద్ధులు. గర్వాతిశయులున్ను. కిందచెప్పినయీయందరున్ను. గొలుతురర్థవృద్ధుగోరి పేద. ధనాతిశయుడైన పురుషున్ని ప్రార్థించి కాంక్షగలిగి. కొలుతురు. సేవింతురు.

౧౩. చ. వినడనిరా యరంధ్రుడని వీగరు తుందిలుడంచు గేలిగా
గొనరు వికర్ణుడంచు కడగారురు వామనుడంచు బోరుదు
ర్జనుడని పాయరజ్ఞుడని మానరు నిష్ఠురరాగపీడితుం
డనరు కునిష్ఠుడంచు జెడనాడరు పూరుషు నర్థవంతునిన్.

టీక. పూరుషులు. సత్పురుషులు. అర్థవంతునిన్ ధనముగలపురుషున్ని. వినడనిరాయరు. తమమాటలంగీకరించియాలించడని విడువరు. అంధుడని వీగరు. గుడ్డివాడని విడువరు. తుందిలుడంచు గేలిగా

గొనరు. పెద్దపొట్టగలవాడని పరిహాస్యము జేయరు. వికర్ణుడంచు కడగారురు. చెవిటివాడని దగ్గరచేరకపోరు. వామనుడంచు బోరు. పొట్టివాడని విడిచిపోరు. దుర్జనుడని పాయరు. దుష్టమనస్సుగలవాడని విడువరు. అజ్ఞుడని మానరు. తెలియనివాడని విడువజాలరు. నిష్ఠురరాగపీడితుండనరు. నిష్ఠుర. అతినికృష్టమైన స్వవంటి(?) రోగ. వ్యాధులచేతను పీడితుండనరు. అతిచెట్టబడ్డవాడనిచెప్పరు. కునిష్ఠుడంచు చెడనాడరు. కుంటివాడని దూషించరు. అర్థవంతునియందు యెన్నిదోషములున్నప్పటికిన్ని సత్పురుషులాశ్రయింతురుగాని విడువరు. కాబట్టి. అర్థవంతుడే శ్రేష్ఠుడు. వికర్ణుడంచు కడదూరరనపాఠమున్ను కలదు.

౧౪. "కనకము గూర్చియున్న బడుగాడె సమస్తగుణాంబులక్షమై
ప్పినికి వసుంధరం గలదువాడు కులీనుడువాడె పండితుం
డనఘుడువాడువాడ సకలార్థవిధిజ్ఞుడువాడె వక్తవా
డనయుపరుండువాడు ప్రకటప్రియభాషణుడుం బ్రసిద్ధుడున్."

టీక. కనకముగూర్చియున్న బడుగాడె సమస్తగుణాంబులు. సకలశ్రేష్ఠగుణములున్ను ధనమును గురించి వర్ణింపబడును గదా. పట్లనంటె(?). అర్థము పృథివికి వసుంధరం గలదు. భూమియందు ఏ పురుషునకు ధనముగలిగి యుండునో. వాడె కులీనుడు. ఆధనముగలనరుడే కులశ్రేష్ఠుడున్ను. వాడె పండితుండు. విద్వాంసుడున్నవాడె. అనఘుండువాడ. వాడె పుణ్యాత్ముడు. వాడ సకలార్థవిధిజ్ఞుడు. సకలవేదశాస్త్రవిధానములు తెలిసినవాడున్నవాడే. వాడె వక్త. మాటనేర్చినవాడున్నవాడె. వాడనయుపరుండు. వాడే నీతివంతుడున్ను. ప్రకటప్రియభాషణుడున్. ప్రకట. ప్రసిద్ధమానట్టుగాను. ప్రియ. సకలజనహితమైనట్టువంటి. భాషణుడు. మాటలుగలవాడున్ను. ప్రసిద్ధుడున్. జగత్ప్రఖ్యాతుడున్ను వాడే. గనుక. ధనవంతుడే సర్వగుణములు గలవాడని తాత్పర్యము.

౧౫. క. కలవానికి చుట్టంబులు । కలరు విభావు గలరు భటులు గలరయ్యలంబున్.
గలదు మరి పెనిదెటిది । కలవానికి నీడు జోడు గలదా పృథివిన్."

టీక. కలవానికి చుట్టంబులు గలరు. ధనవంతుడగు పురుషునికి బంధువులున్నారు. కలరు భటులు. భృత్యులున్నారు. అఖిలంబుఁగలదు. సమస్తమున్ను గద్దు. మరి లేనిదేది. ఆధనవంతునికి లేకపోయినదియేది. కలవానికి పిడుగు కాడు గలదా పృథుల. ధనవంతునికి భూమియందు సమానుఁడు రెండవవాడున్నాడా. అనగా. లేడ నిభావము.

౮౬. క. చిట్టడుగు లేనియిల్లును। చుట్టంబులు లేనిచోటు శూన్యము శూన్యం
బెట్టును దుర్జనహృదయము। కట్టా మరి సర్వశూన్యకము లేమి జూడా.

టీక. చిట్టడుగు లేనియిల్లును. చిన్నపాదములు లేనివుండిరవము. అనగా. బిడ్డలు లేని స్త్రీపాపమున్ను. చుట్టంబులు లేనిచోటు. బంధుశూన్యమైన స్థలమున్ను. శూన్యము. వట్టిది. శూన్యంబెట్టును దుర్జనహృదయము. చెడుగు మనుజుని చిత్తమున్ను ఇక్కలి అభావమైనది. వినయవితరణకరుణా. వాత్సల్యాదిగుణములచేత శూన్యమైనదని తాత్పర్యము. కట్టా. కటకటా. లేమి. దరిద్రము. సర్వశూన్యకము. వట్టిపాడు. అనగా దరిద్రముకంటె శూన్యమేమియిన్ని లేదనుట.

౮౭. క. ధనహీనుఁ డధముఁ డల్పుడు। ధనహీనుఁడు మూఢుఁ డప్రధానుఁడు ధరన
ద్ధనహీనుఁడు దలపెట్టిన। పని గ్రీష్మసరిజ్జలంబుపగిదిన నణంగుఁన్.

టీక. ధనహీనుడు. పేదవాడు. అధముడు. నీచుడున్ను. అల్పుడు. కొంచపువాడున్ను. మూఢుడు. అవివేకిన్ని. అప్రధానుడు. అశ్రేష్ఠుడున్ను. ధరన్. భూమియందు. అద్ధనహీనుడు. అద్రవ్యుడైన పురుషుడు. తలపెట్టినపని. ప్రయత్నము చేసిన కార్యము. గ్రీష్మసరిజ్జలంబుపగిది. తపర్తువందలి. సరిత్. నదులయందు. జలంబుపగిది. ఉదకము వలెనె. అణంగు. అణగిపోవును. గ్రీష్మఋతువందు నదులలోని ఉదకము తగ్గిపోయిన అట్లనే దరిద్రుడు ప్రారంభించిన పనిన్ని తగ్గిపోవును. దరిద్రుడు సర్వవిధముల తగ్గువాడని తాత్పర్యము.

వ. అని బిక్షుకుండు నన్ను ద్వేషించిన రోసి నివాసత్యాగంబు జేసి వచ్చి యిన్నడాసితి.

టీక. అని బిక్షుకుండు నన్ను ద్వేషించిన. ఈప్రకారము అవమానపడి నన్ను తిరస్కరించినందున. రోసి. అసహ్యపడి నివాసత్యాగంబు జేసి వచ్చి యిన్నడాసితి. నేనున్న స్థలము విడిచి వచ్చి నిన్ను చేరితినని హిరణ్యకుడు పల్కెను.

౮౮. క. త్రిదశవిమానారోహణమొందిన నవమానధరణి నుండుట కష్టం
బదియెఱిఁగి నీతివిద్యా। విదుఁ డభిమానస్థలంబు వెదకుం బుద్ధిన్.

టీక. త్రిదశవిమానారోహణము ఒందినను. త్రిదశవిమాన. దేవతావిమానము యొక్క. ఆరోహణము ఒందినను. ఎక్కెడి సంపద కలిగినప్పటికిన్ని. అవమానధరణి నుండుట కష్టంబు. తిరస్కారస్థలమునందుండుట ప్రాణాపాయము కాబట్టి. అదియెఱిఁగి. అట్లాంటి అవమానస్థలమునందుండరాదని తెలిసి. నీతివిద్యావిదుడు. నయశాస్త్రము తెలిసిన పురుషుడు. అభిమానస్థలంబు వెదకుం బుద్ధిన్. విశ్వాసము గలస్థలము నెమ్మతింతుండునన్వేషింపు-చూచుండును.

౮౯. క. యమయాతనయు నవమానశ్రమబాధయు నెక్కుడిదానిఁ గడమఁ విద్యా
గమసౌఖ్యాగమ విత్తాగమశూన్యంబైన చోటుగాదు వసింపన్.

టీక. అవమానశ్రమము. తిరస్కారము కలిగే భూమి. యమయాతన. శమనబాధైనప్పటికిని. బాధయు నెక్కుడిదానిగడమఁ. ఆయవమానముకంటె యమయాతన మేలేమేది. అదియు బాధ యనియర్థము. విద్యాగమ. చదువు యొక్క లాభమున్ను. సౌఖ్యాగమ. ఆనందలాభమున్ను. విత్తాగమ. ధనలాభమున్ను. శూన్యంబైన చోటుగాదు వసింపన్. ఈమూడున్ను లేనిదాపులోనుండగూడదు.

౯౦. క. పరదేశంబెరుగక తగు। గరగరికెఁ విడువమదు వగలిగినడుమేప
దరికమువాటిలితిరియం। దిరిగినను చోటికమరునే యత్తైన్.

టీక. పరదేశంబెరుగక. ఎన్నడును స్వరాజ్యమెరుగక. తగు గరగరికెఁ. అతిహాసమైనసేర్పు చేతను. విడువము డువగలిగి. ఒకరికిబెట్టను తానుతినను స్రీండి. అనగా భాగ్యాతిశయము నిభావము. నడుమేప దరికము వాటిలి. మధ్యే దరిద్రము వచ్చి. తిరియం దిరిగినను చోటికి. యాచింపసంచరించుచున్నా

వంటివానికి. అమరునేయుత్తైనన్. కాంచనమైనాసుయుమము గల్గినా అని అర్థము.

౧౩౧. ఆ॥ వెల్లివిరిసె పంటివిద్యలు ముగవిద్య । లడుగుబట్టె క్రిందుపడిరి బుధులు
హీనజాతి పురుషు లెచ్చిరి యాచింపబోవ పెట్లు నేటి భూమిపతుల.

టీక. వెల్లివిరిసె పంటివిద్యలు. ఆడుచదువులు ప్రకాశించెను. మగవిద్యల డుగుబట్టె. మగచదువులు తగ్గ బడెను. క్రిందుబడిరి బుధులు. పెద్దలైనవారడుగునబడిరి. హీనజాతిపురుషులెచ్చిరి. కుంచపువర్ణమువాం డ్లు అతిశయించిరి. యాచింపబోవ పెట్లు నేటిభూమిపతుల. ఇప్పటి రాజులను అడిగిగాను టకుచ నుటెట్లు ప్రకారము.

౧౩౨. శా॥ ఏలలే తందనతాన వేమయి నేలే వేయంచు బాధించునే
నూలల్ బెట్టగజాలవు రాధనృపుఁడా హా హా మహాపాపావ్రతీ
శూలంబుల్ చెవినాటు సువ్వి సిలు నెంచ్చుం జచ్చు దత్తల్లిపం
చేలాయం జలిజే శిరిమ్మెద్దపదార్థేచ్ఛా నిశాచారికిన్.

టీక. మూఢనృపుఁడు. అవివేకియైనరాజు. ఏలలే తందనతాన వేమయి నేలే వేయంచు బాధించును. ఏలలు తందనాల పదాలపైనక విత్వమునచెప్పలేదాయని నిష్టుపేడబెట్టును. నేనూలల్ బెట్టగజాలు. నేనూల లుబెట్టలేను. అనగా. నట్లాతందనాలపదాలుబాడలేనని తాత్పర్యము. ఓహో. ఆశ్చర్యార్థకి. నా మహాపాపావ్రతీశూలంబుల్. శ్రేష్ఠమైనప్పు వంటి నాపాండిత్యమనే ఆయుధవిశేషములు చెవినాట. ఆ మూఢనృపతి కర్ణములయందు చెరగానె. సువ్వి సిలు. మూర్ఛబోవును. నెంచ్చున్. నొప్పినలుగు ను. చచ్చున్. మృతిబొందును. తత్తల్లిపం చేలా. అట్లా మృతిబొందినందువల్లనైనపాపము నాకెటికి. కాబట్టి. పదార్థేచ్ఛానిశాచారికిన్. ధనవాంఛయనే పిశాచికి. అంజలిచేసి మ్రొక్కెద. చేతులు జోడిం చి నమస్కారము చేతును.

౧౩౩. కం॥ అనుచితభాషాముఖరాననులెవలె విటగాయకులెవలెనటులెవలెగాఢ

స్తనసంభరనమ్రవధూ । జనులెవలె మిన్నలరాజు సంభావింపన్॥

టీక. అనుచితభాషాముఖరాననులెవలె. అనుచిత. అయోగ్యమైనట్టి వంటి. భాషా. వాక్యాలచేత. ముఖర. వాగ్దురుసుమైన. ఆననులెవలె. ముఖములు గలవారెవరో. అనగా ప్రకృతోపయోగములు గాని అయోగ్య ములైన మాటలాడేవారమునకా మనిభావము. విటగాయకులెవలె. విట. స్త్రీసంధానపురుషులెవరో. ఏ కవిదుర్భావి టస్సతి తలక్షణోక్తే. గాయకులెవలె. సంగీతముబాడేవారెవరో. నటులెవలె. ఆడేవారెవరో. గాఢస్తనసంభరనమ్రవధూజనులెవలె. గాఢ. దృఢమైనట్టి వంటి. స్తన. కుచములయొక్క. సంభర. అతిశయ భారముచేత. నమ్ర. వంగినట్టి వంటి. వధూజనులెవలె. స్త్రీలెవరో. అనగా. దృఢకుచములు గల్గినస్త్రీలమనికా మని తాత్పర్యము. మిన్నలరాజు సంభావింపన్. ప్రభువు మ్ముల నేటికి గౌరవించును. అనగా అయోగ్యపు మాటలాడేవారినిన్ని స్త్రీలసంధానము చేసేవారినిన్ని. సంగీతముబాడేవారినిన్ని. ఆడేవారినిన్ని. స్త్రీలనున్ను రాజులు మన్నించి బహుమానము చేతురుగాని మము యోగ్యులైనవారిని రాజులు విచారించరబ్భావ ము. మేము యోగ్యులైనచెప్పినవారిలా సనవరముకా ముగనుక మమ్మునయిప్పటి రాజులు బహూకరించర నితాత్పర్యము.

౧౩౪. ఆ॥ కెరారినగద్యపద్యములు గూర్చి యిచ్చెదనంటినేని
స్సారములంచు విత్తమిడజాలకకేరడమాడు లోభియా
నేరుపునేర్పుగాదు తనునిందలబెట్టురసజ్ఞుడైనంతు
ర్వీరమణాండు గల్గినకవిత్వము సర్వఫలంబులిదకెరా॥

టీక. లోభి. ధనలుబ్ధుడు. కెరారినగద్యపద్యములు గూర్చి యిచ్చెదనంటినేని. వ్రాసించినటువంటి చూర్ణికలు శ్లోకములు కవనము చెప్పి యిచ్చుచుందునని పల్కితినా. నిస్సారములంచు. నిరసములైనవి కావని. విత్తమిడజాలకకేరడమాడు. ధనమివ్వలేక పరిహాసించును. ఆనేరుపునేర్పుగాదు. అట్లా లోభివానికి కవిత్వము యిచ్చె చాతుర్యము చాతుర్యముగాదు. తనునిందలబెట్టు. తన్నుపాలంభించు

ను. రసజ్ఞులైన. రసికులైనట్టువంటి. ఆశ్రితరమణులుండుగల్గిన. రాజున్నట్లైతే. కవిత్వము సఫలంబులౌదురా కవనము సకలమైన కోరికలను సంగడా. అనగా నిచ్చేదని తాత్పర్యము.

౧౩౫. చ. పలుకుల శబ్దసర్గ శతపత్రభవంబుల జాతవర్ణముల్
బలుగడుపుల్ నిరుక్తికలు ప్రజ్ఞలనర్థకముల్ విచారముల్
వలవనిరీతి నవ్వి పరవారసెరుంగక దిట్టకూళులే
పాలుపడ్డ నదప్పులొప్పులన బోదురొకో సుకవిప్రబంధముల్.

టీక. దిట్టకూళులు. కుత్సితపురుషులు. పలుకులు. వాక్యములు. అశబ్దసర్గశతపత్రభవంబులు. అశబ్ద. అపశబ్దములయొక్క. సర్గ. సృజనమందు. శతపత్రభవంబులు. బ్రహ్మలైనట్టువంటి. సృజనకర్త బ్రహ్మగనుక నపశబ్దసృజనమందు బ్రహ్మలని ప్రయోగము. అనగా దిట్టకూళులపలుకుల పశబ్దమువేగాని సుశబ్దములుగావని తాత్పర్యము. బలుగడుపుల్. గొప్పలైన కుక్షులు. అజాతవర్ణముల్. అజాత. పుట్టినట్టువంటి. వర్ణముల్. అక్షరములు గలిగినవి. అనగా నిరక్షరకుక్షులని తాత్పర్యము. ప్రజ్ఞలు. బుద్ధులు. నిరుక్తికలు. వ్యాఖ్యానసమర్థమైనట్టువంటివి. విచారములు. ఆలోచనలు. అనర్థకములు. అప్రయోజకములైనట్టువంటివి. నవ్వు. హాసము. వలవనిరీతి. వలదికవాలినది. నిమిత్తంలేని జాప్పుతనమనుట. ఇటువంటివారైన దిట్టకూళులౌ. పరవారసెరుంగక. పరులదెలియక. సుకవిప్రబంధముల్. మంచికవిత్వముం జెప్పెడువారియొక్క కృతులను. ఏపాలుపడ్డ నదప్పులొప్పులన బోదురొకో. ఏప్రకారము యిదిమంచిది యిదిచెడుది అని యనబోదురా.

౧౩౬. చ. మెరసి బహుప్రబంధితను మెచ్చుట మెచ్చుట యొచ్చెమంట్రివా
డరిమురియెన్నటెన్నట నిరక్షరకుక్షులధీరశిక్షితుల్
కరటులు ఘోరుహాశ్మపశుకల్పులు మత్కృతి ప్రస్తుతించినం
గరకరబోవనాడినను గల్లయినా ముదమోదవైదముల్.

టీక. మెరసి బహుప్రబంధితను మెచ్చుట మెచ్చుట. ప్రకాశించి. అనేకప్రబంధములు శోధించి ప్రబంధికుండైనవాడు తనను శ్లాఘన చేసిన దేశ్లాఘన. ఒచ్చెమంట్రివాడరిమురియెన్నటెన్నట. అరిమురి. మాటిమాటికిన్ని. ఒచ్చెము. తప్పు. అంట్రివాడు. అల్పాప్రబంధికుడైనవాడు. ఎన్నటెన్నట. ఎంచుటయెంచుట. నిరక్షరకుక్షులు. కడుపులయందు వర్ణములేనివారున్ను. అధీరశిక్షితుల్. పండితులుగానివారిచేతశాసింపబడ్డవారున్ను. ఘోరుహాశ్మపశుకల్పులు. ఘోరుహ. వృక్షములతోడనున్ను. అశ్మ. పాషాణములతోడనున్ను. పశు. చతుష్పాజ్జంతువులతోడనున్ను. కల్పులు. సమానమైనట్టువంటివారు. కరటులు. దుర్జనమైనట్టువంటివారు. కాకులనిన్ని చెప్పవచ్చును. మత్కృతి. నాప్రబంధమును ప్రస్తుతించినన్. బాగాయున్నదని స్తోత్రము చేసినానున్ను. కరకరబోవనాడినను. చెడుగాయున్నదని తిరస్కరించినను న్ను. కల్లయైనాముదమోదవైదముల్. స్తుతించిరని సంతోషమున్ను. దూషించిరని దుఃఖమున్నూ నా మనస్సునందు పుట్టవు.

౧౩౭. క. పరిహాసకులకు నటులకు తరుణులకుం లంజవారి తమ్ములకుంగా
పురుషులకు గాయకులకుం గొబురియుంతురు రాజులీరు బోసరసులకున్.

టీక. పరిహాసకులకు. హాస్యము చేసేవారికిన్ని. నటులకు. ఆడేవారికిన్ని. తరుణులకున్. స్త్రీలకున్ను. లంజవారితమ్ములకున్. భోగముపాండ్లయన్నదమ్ములకున్ను. కాపురుషులకు. దుర్జనులకున్ను. గాయకులకు. సంగీతకాండ్లకున్ను. పొరింయుంతురు రాజులు. ఇటువంటివారికె సంపుఖలు ధనము యిత్తురుగాని. ఈరుబోసరసులకున్. రసికులైనవారికి రాజులు ధనము యియ్యరు. సుకవులకు నన్నపాతమునందు. మంచికవిత్వము జెప్పెడువారికనింతర్థము.

౧౩౮. ఆ. ఏపూనసంచితార్థముపారంగితభావముగింగియారసెం
నైపొసగెడుందరిచ్చినరయన్ నమరచన్నెరదాతయుట్టిచో

దాపయితృప్రబోధవశతం జెరయుంచిరు నంతరంబుసం
తాపమునొందువాడధముదాతప్రియాలపితంబులేటికిన్.

టీక. నెరదాత. శ్రేష్ఠుడైనత్యాగి. ఏపగ్ర నసంచితార్థము. ఏపున. ఆధిక్యముగా. ఉద్రేకముచేత. సంచిత. తనచేతనార్జింపబడ్డపువంటి. అర్థము. ధనమును. పరింగితభావమెరింగి. పర. అన్యులయొక్క. ఇంగితభావమెరింగి. హృద్గతాభిప్రాయముదెలసి. అనగా యెదటివాని మనస్సులోనున్న కోరిక నెరిగినవాడై. ఈగియెవ్వైపొగడుందనిచ్చి తనదాతృత్వము పంచిదైనెపాత్రము గనెటట్టుగానెపుంగి. నెరయుమ్మరచున్. ఇచ్చినయీవి విస్మరించెం దిపోవ్వను. దాతయిచ్చి మరచిపోవలెగాని యీవి నిందెన్నెనోరాదని ధర్మశాస్త్రమందు కలదు. అట్టిదో అటువంటివారాటను. దాపయితృప్రబోధవశతన్. దాపయితృ. ఇప్పించేవానియొక్క. ప్రబోధవశతన్. తెలియజేసుటవల్లను. అనగా. దానముచెయ్యవలెనని చెప్పేవాని బోధవల్లననియర్థము. బారయుంచి ఇచ్చినవాడై. అనంతరంబు. ఇచ్చినతరువాత. సంతాపమునొందువాడు. అయ్యో యిచ్చెనే ధనము వ్యయమైపోయెనే యని పరితాపపడేవాడు. అధముదాత. నీచత్యాగి. ప్రియాలపితంబులేటికిన్. వనికిమాలినమాటలతోనేమిప్రయోజనము.

౧౩౯.. ఉ. దాతలుదాతలందు దియతథ్యములోకములందు చెప్పగా
దాతయుతండకల్గినను దాతృతదాసకలార్థులందునే
లాతుల దూరగకుండునచలస్థితి నింతయెరింగియేనెపా
దాతరుణానుబంధముకదాయని చిత్తమునందలంప్రదున్.

టీక. దాతలుదాతలందుదియతథ్యము. త్యాగులు త్యాగులని ప్రపంచమందువాడుకనేమాట యుసత్యము. లోకములందు చెప్పగా. అయితే. ఆదాతయైనవాడు జగములలోనెవడు. దాతయుతండకల్గినను. ఆత్యాగియైనపురుషుడు లోకమందు ప్రత్యక్షముగానున్నట్టయితే. దాతృత

త్యాగము. దాసకలార్థులందునే లాతుల దూరగకుండునచలస్థితిన్. సర్వయాచకులందు నాదాతృత్వముస్థిరమై నయుండ్రిచేతను పరిపూర్ణముగానెలయుండదు. యింతయెరింగియేను. నెనిదిసర్వము తెలిసినవాడనై. దాతరుణానుబంధముకదాయని. త్యాగియనగా పర్వుదంచనసంబంధమేకానివేరేదాతలేడని. చిత్తమునం దలంప్రదున్. మనస్సునయెంతును. అహోరాత్రము.

౧౪౦.. క. తలయెత్తి చూడపెరతురు నెలవెల్లనైపూరుబలుకపెరతురునెరయం
జలియించిపరతురిష్టిగొలపగతులుగాదాయాచకులులోభులకున్.

టీక. తలయెత్తిచూడపెరతురు. యాచకులురాగానే లోభులైనవారు. ఉన్నదితనశిరస్సుపైకెత్తింపభయపడుదురు నెలవెల్లనై మారుబలుకపెరతురు. మొగముతెలతెలబారి యుప్రత్యుత్తరముబల్కభయపడుదురు. నెరయంజలియించిపరతురు. మిక్కిలికంపమెత్తుకొని పారిపోదురు. ఇట్టి. చిచ్చేయనియర్థము. గొలపగతులుగాదాయాచకులులోభులకున్. లుబ్ధజనులకు నర్థులు కులశత్రువులుగారా.

౧౪౧.. క. చరణములువణకుచ్ఛేతింబరవశమానెడలురాలుపుడునెలుగాపో
మరణముననెట్టిచిహ్నములరయాచకుడుదాల్చునచ్చిహ్నంబుల్.

టీక. యాచకుడుయాచింపబొయ్యేసమయములో. చరణములువణకుం. కాళ్లుకంపించును. చేతింబరవశపానెడలు. భయముచేతశరీరము మూర్ఛపోవును. రాలుపడునెలుగు. హీనస్వరమవును. మరణముననెట్టిచిహ్నములు. అంతకాలమందునయేయే లక్షణములగుపడునో. అరరే. చాపురే. యాచకుడుదాల్చునచ్చిహ్నంబుల్. యాచించేవాడుఆమరణలాంఛనములు వహించును. అహో. ఆశ్చర్యము. మరణకాలమందు మానవునికి కాళ్లువణకుట్ను దేహపరవశము హీనస్వరము గల్గును. అనగా యాచించుట మరణము యీరెండుసమమని తాత్పర్యము.

౧౪౨.. వ. అట్లగుటజింతించి యాచకత్వంబునకు చిత్తంబెడబాటుగాదుదా

రిద్ర్యంబున బ్రజ్ఞాహ్రాస్యంబు వాటిల్లు బ్రజ్ఞాహ్రాసత్వంబునను సత్త్వక్షీణంబగు సత్త్వభ్రంశంబు

౧౮౩. నం దిరస్కృతి యొదవు దిరస్కరణంబునను ఖర్వనిర్వేదం బావహిల్లు నిర్వేదంబు శోకంబు దెచ్చు

శోకంబు బుద్ధిబాధకంబు బుద్ధిభ్రంశంబు నాశకరి గావున నిర్ధనత్వం బఖిలవిపదాస్పదం

బని పలికి మఱియు నను.

టీక. అప్లగు పటుంజుంతించి. అట్లు గనుక విచారించి చూడఁగా. యాచకత్వంబునకుఁ జిత్తంబు దబాటుగాదు. యాచిం చుటకు మనసు ప్పదు. దారిద్ర్యంబునఁ బ్రజ్ఞాహ్రాస్యంబు వాటిల్లు. పేదరికము చేత బుద్ధిహీనత్వము నొందును. ప్ర జ్ఞాహ్రాసత్వంబునఁ సత్త్వక్షీణంబగు. బుద్ధిహీనత్వముచేత శరీరబలక్షయము నగును. సత్త్వభ్రంశంబునం దిరస్కృతి యొదవు. శరీరబలము పోవుటవల్ల పరిభవము నగును. తిరస్కరణంబునను ఖర్వనిర్వేదంబావహిల్లు. తిరస్కారముచే తనతిశయమైన వ్యసనము గల్గును. నిర్వేదంబు శోకంబు దెచ్చు. ఆ వ్యసనము దుఃఖము సంపాదించు ను. శోకంబు బుద్ధిబాధకంబు. దుఃఖము ప్రజ్ఞను పీడబెట్టును. బుద్ధిభ్రంశంబు నాశకరిగావున. ప్రజ్ఞా నశనముచేత ఘనాపిల్లుట జేశకంబగును గనుక. నిర్ధనత్వంబు. దారిద్ర్యము. అఖిలవిపదాస్పదంబని. అఖిల. సమస్తమైన. విపత్. ఆపదలకు. ఆస్పదంబని ఆధారమని పలికి. మఱియు ను. తిరుగాను.

౧౮౪. చ. సముచితభాషణంబులకుఁ జాతురిజాలకయున్న మానము

త్రము మఱి పరాంగనాగమన తత్పరుఁ డయ్యెడు దానికంటె షం

డమి తమమేలు చాడికొను డంబడియుండెడు వృత్తికన్న చా

వ్రీబిగులతెస్సు యన్యవసు వృత్తిగా నుకొంటెను బిర్ణ్నాయుప్పుగున్.

టీక. సముచితభాషణంబులకు. సముచిత. ప్రశస్త యోగ్యమైనట్టి వంటి. భాషణంబులకు. మా టలకు. చాతురిజాలకయున్న. నేర్పు గలుగక పోయినట్లయితే. మానమున్ముత్తమము. మాటలాడక యూరకయుండుట శ్రేష్ఠము. పరాంగనాగమన తత్పరుఁడయ్యెడు దానికంటె. పరాంగనాగమన. ప రస్త్రీ సంభోగమందు. తత్పరుఁడయ్యెడు దానికంటె. ఆసక్తుడౌటకన్నా. షండమతము మేలు. నపుంస

కుడైయుండుట యోగ్యము. చాడికొనుడంబడియుండెడు వృత్తికన్న. తంపచేయుటకు యొప్పిదమైన వ్యాపా రముకంటె. చావ్రీబిగులతెస్సు. చచ్చుట మిక్కిలిశ్రేష్ఠము. అన్యవసు వృత్తిగానుకొంటెను. పరధనములపహరించు టకన్నా. బిర్ణాయుప్పుగున్. బిచ్చమెత్తుకొనుట యోగ్యము.

౧౮౫. క. దీపమున తమము మెరోగవ్యాపృతి చెలువంబు హరిహరాఖ్యానముననే

బాపము వేయాచ్ఞావిధి పైపాయు గురుత్వము తులవిఖ్యాతినిధీ.

టీ. అతులవిఖ్యాతినిధీ. అతులసమానములేనట్టి వంటి. విఖ్యాతి. కీర్తికి. నిధి. నిక్షేపమైనయో లోకము తమా. దీపమున తమము. దీపము చేత చీకటిన్ని. రోగవ్యాపృతి చెలువంబు. వ్యాధివ్యాపరించుట చేతదేహసౌందర్య మున్ను. హరిహరాఖ్యానమునఁ బాపము వేయి. విష్ణువియొక్కయున్ను సాంబమూర్తి యొక్కయున్ను. స్మరణచేత కలుషమెలాగు నాశనమౌనో అట్టివలె. యాచ్ఞావిధి. యాచించుటచేతను. పైపాయు గురుత్వము. పెద్దతన ము శీఘ్రముగా నాశనమై పోవును.

౧౮౬. చ. అలఘులఘుత్వమూలమగు నర్థితకంజలిఁ జేసి మ్రొక్కి వీ

డ్కొలిపి నృపాలురం గొలిచి గూర్చొదభూరితరార్థమంచు నే

దలచితినేని విపత్తియులతంబడుటా కృతిబిర్దయుం తెలియుతె

తలుదలు హీనమర్త్యపులదుతేసర వల్లభుతెరు బిత్తమునే.

టీక. అలఘులఘుత్వమూలమగు. అలఘు లఘుత్వ. విస్తారమైన లాఘవమునకు. మూలమగు. కారణ మైనట్టి వంటి. అనగా లోకములోయెందికొంచపు తనమో దానికంటె కొంచపు తనమైనట్టి వంటిదానికి హే తువైనది. యాచించుట యని తాత్పర్యము. ఇక్కడ సమాసము. నవిద్యతే లఘుర్యస్మాత్. తస్మాల్లఘుత్వం. త స్యమూలమితి సమాసః. అర్థితకు. అటువంటి యాచకభావమునకు. అంజలి జేసి మ్రొక్కి. చేతులు జోడిం చి నమస్కరించి. వీడ్కొలిపి. పశ్లనంపించి. నృపాలురం గొలిచి. రాజులననుసరించి. గూర్చొదభూరితరార్థమంచు నే దలచితినేని. అతిశయమైనధనమును నే సంపాదింతునని స్మరించితినైతినా. విపత్తియులతంబడుటొక్కటి. వ్యర్థ

ళ్ళీ అయినా సపడుటయెంత్రైతేకాని. విద్యయున్. కరుణయెవివారున్ను. కులున్. మిత్రులున్ను. పలువలు. కొంటెలున్ను. హీనమర్త్యపులదున్. నీచజనులకిచ్చేపువంటివారునయిన. నరవల్లభులు. రాజులు. ఈశ్వరునితృమున్. ధనము వియ్యరు. కాబట్టి రాజులయాచించుటకుతనకిచ్చేవేదనితాత్పర్యము.

౧౪౭. క. తానీగౌరవహానివహా హీనవరాధిపుడుభాగ్యహీనులనుంప
స్వానార్హులసుభటులవిద్యానిధులన్ హాలహాలాభముగులోభమునన్.

టీక. మహాహీనవరాధిపుడు. అతినీచుడైనరాజు. హాలహాలాభముగు. కాలకూటవిషమువలెనసమానమైన. లోభమునన్. లుబ్ధత్వముచేత. తానీగురవానీ. తానిచ్చుటకుపాత్రులుకాని. సన్మానార్హుల. బహుమానమునకుయోగ్యులైన పరసులనున్ను. సుభటుల. మంచిపరిజనులనున్ను. విద్యానిధులన్. చదువులకునిధ్యవ్యలయిన విద్వాంసులనున్ను. భాగ్యహీనులనున్. వీరు నిర్భాగ్యులనిపలుకును. తానియ్యకతాకవారలను నిర్భాగ్యులనిదూషించును.

౧౪౮. వ. అట్లగుటరాజసంశ్రయంబునుగూడదు. సేవ్యభావంబు మృత్యుద్వారంబు రోగి
యు చిరప్రవాసియు పరాన్నభోక్తయు పరగృహశాయియు జీవన్మృతులని చెప్పి
బారణ్యకుండపెండియు.

టీక. అట్లగుట. అటుగనుక. రాజసంశ్రయంబునుగూడదు. నరాధిపులనాశ్రయించుటయున్ను కారాదు. సేవ్యభావంబు. సేవకత్వము. మృత్యుద్వారంబు. మరణమునకుపాయము. మృత్యువుప్రవేశించుటకుద్వారమైనదనుట అనగా మృత్యువైనభావము. రోగియు. వ్యాధిగలవాడున్ను. చిరప్రవాసియు. బహుకాలముపరదేశమందుసంచరించేవాడున్ను. పరాన్నభోక్తయు. అన్యునివద్దకమెల్లప్పుడున్నభుజించేవాడున్ను. పరగృహశాయియు. అన్యగేహమందుసర్వదానివసించేవాడున్ను. అనగా. యీనలుగురున్ను. జీవన్మృతులనిచెప్పి. బ్రతికియుండిన్ని చచ్చినవారేననిపలికి. బారణ్యకుడుపెండియు. మూషకరాజుతిరిగియిట్లాచెప్పబోచున్నాడు.

౧౪౯. క. సంతుష్టివర్ణసంతుప్తాంతఃకరణునకుపెరచునతిశయతృష్ణా
కుంతములుభీతిచింతాసంతాపక్లేశరుజలసంపాదింపన్.

టీక. సంతుష్టివర్ణసంతుప్తాంతఃకరణునకు. సంతుష్టి. సంతృప్తియనేటి. వర్మ. కవచముచేత. సంగుప్త. మిక్కిలిరక్షింపబడ్డట్టువంటి. అంతఃకరణునకు. మనస్సుగలవానికి. అనగా మనస్సంతుష్టిగలవాన్ని. అతిశయతృష్ణాకుంతములు. అతిశయ. అధికమైనట్టువంటి. తృష్ణా. ఆశయనేటి. కుంతములు. ఈటెలు. భీతిచింతాసంతాపక్లేశరుజలసంపాదింపన్. భీతి. భయమున్ను. చింతా. మనోవిచారమున్ను. సంతాప. దేహతాపమున్ను. క్లేశ. దుఃఖమున్ను. ఇవి అనేటువంటిరుజలరోగములను. సంపాదింపన్. ఆర్జించుటకు. వెరచుభయపడును. సంతుష్టిగలవానిని. ఆశ. అత్యజన్యముకైనవిరోధములను జేయనేరదనితాత్పర్యము.

౧౫౦. ఆ. వితతఖిలీనమైయంతులవేగమునప్పునగాలద్రొక్కుతృ
ష్ణాతురంగంబునెక్కిరయులసక్తితిజేడ్వడకుండువానికిన్
జేతడునేలమేరుగిరిసింధువువత్సపదంబుదారతృ
ష్ణాతురుడైనవానికినిజాంకగతార్థముదవ్వెపెద్దయున్.

టీక. వితతఖిలీనమై. వితత. విడువబడ్డట్టువంటి. ఖిలీనమై. కళ్లెముగలదై. అతులవేగమునన్. అతుల. సమానములేనట్టువంటి వేగమునన్. త్వరచేతను. మునగాలద్రొక్కు. ముంగాళ్లనడచేట్టువంటి. పాదాగ్రములచేతననుట. తృష్ణాతురంగంబునెక్కి. ఆశయనేటి గుఱ్ఱమునారోహించి. అలసక్తితిజేడ్వడకుండువానికి. బడలికచేతచెడిపోనివానికి. అనగా. ఆశకు లోనుగానివానికనితాత్పర్యము. అటువంటివానికి. చేతడునేలమేరుగిరి. బంగారుపర్వతమునగారెండుమూరలభూమి. సింధువువత్సపదంబు. సముద్రముచిన్నవానిపాదమంతౌను. అంత. దూరతృష్ణాతురుడైనవానికి. దప్పైనఆశగఆశగలవానికి. నిజాంకగతార్థము. నిజస్వకీయమైనట్టువంటి. అంకే. తొడయందు. గత. పొందినట్టువంటి. అర్థము. ధనము. దవ్వెపెద్దయున్. మిక్కిలిదూరమైనది. అనగా. ఆశలేనివానికి తనతొడమీదనున్నధనమున్ను దూరమనిభావము.

౧౫౧. క. ఆశాశృంఖలబడినానాశాభూములజరించునదివాయసుమ్ము
శ్రీశోభితుడైనిలుచుసుధీశరభిమనుజుడుకృదెపనరుదారన్.

టీక. మనుజుడు. మానవుడు. ఆశాశృంఖలబడి. తృష్ణయనెడి సంకెలచిక్కుబడి. నానాశాభూముల జరించు. నానా. సమస్తములైన. ఆశ. దిక్కులయందున్న. భూముల. అనేకస్థలములయందున్న. చరించు. తిరుగును. అదివా డు. ఆయాశయనే సంకెలలూడిపోగానె. సుఖశ్రీశోభితుడై. సుఖశ్రీ. ఆనందసంపదచేతను. శోభితుడై. ప్రకాశమానుడై. సుధీశరధి. సు. శ్రేష్ఠమైనట్టువంటి. ధీ. బుద్ధికి. శరధి. సముద్రమైనయాతడు మరమా. అనగా. అతిగం భీరబుద్ధిగలవాడని తాత్పర్యము. ఒక్కదెసనరుదార్ల. ఒప్పిదముగా నొక్కదిక్కునను. నిలుచు. ఉండును. ఆశదీర నివాడు దేశమంతటను తిరుగుచున్న సుఖము నొకయుండును. ఆశదీరినవాడు యొక్కడ తిరుగక నొక్కదిక్కుననే సుఖముగలిగియుండునని తాత్పర్యము.

౧౪౨. క. పొట్టకుగా బట్టకుగా। జిట్టాడుండెదవివెని జీవిని జంబా

నెట్టవ్వే శపథంబగు దను। బుట్టించిన దేవుడిచ్చు బొకర్మగతిన్.

టీక. పొట్టకుగా బట్టకుగా జిట్టాడుండెదవివెనిజీవి. తలివివేనిజీవి. వివేకములేనిపూరుషుడు. పొట్టకుగా. కడుపుకొరకు ను. బట్టకుగా. వస్త్రము కొరకున్ను. జిట్టాడుదుర్. తిరుగును. నిజంబా. సత్యమున్ను. చెట్టాను. ఆనబెట్టుకొని చెప్పుద మాను. శపథంబవ్వే. ప్రతిజ్ఞగా చెప్పుదమాను. తనుబుట్టించిన దేవుడిచ్చు బొకర్మగతిన్. తనప్రారబ్ధకర్మము చొ ప్పున నున్న తృప్తిజేసి నద్దేవుడు సంగును. సత్యముగా నన్నవస్త్రములు దేవుడిచ్చుటకు సిద్ధమైయుండగా తాను వేరేప్రయత్నము జేసుటయజ్ఞానమేనని తాత్పర్యము.

౧౪౩. క. కూరలు నారలు జాలదప్ప గారింపక వృష్టమేల పొట్టకు మరియే

నీరైనం జాలదె పుష్పరేటికి దింగి గెల్లాడినచిచ్చార్పన్.

టీక. కూరలు నారలు వేవే ప్రారింపక. కడుపునిండించుటకు శాకములు నారలు లేవా. నారలన్నప్పుడు. కూరనార అని జంటమాటగా మాట్లాడడము లోకమందు వాడికె. వృష్టమేల పొట్టకు. కుక్షికి సర్వవస్తుసంపూర్ణమ గు పరిశుద్ధమైనయన్నమేటికి. మృష్టశబ్దమాత్రముచేతనే మృష్టాన్నమని యర్థము. ఇందుకు దృష్టాంత ము. శ్రీమద్రామాయణే. శ్లోకపాదము. స్వైకో మృష్టమశ్నాతు.

దింగి గెల్లాడినచిచ్చార్పన్. ఆకాశముముట్టిన అగ్నిని చల్లార్చుటకు. మరియు నీరైన జాలదె పుష్పరేటికి. వానవాంబు మందు కే నీళ్లతోనైనా చల్లార్పకూడదా. ఏనీళ్లతోనైనా అర్పవచ్చునుగనుక అవెనే యుపస్తుతోనైనా కడుపునిండించుకోవ చ్చునని తాత్పర్యము.

౧౪౪. ఉ. ఊయలమంచముల్ పసిడియుప్పరిగల్ కప్పురంపువీడెముల్

మాయనిపట్టముల్ రుచిరమండనముల్ కడువిన్నెకాండ్రురుల్

గాయనగాయనీమధురగానసుఖంబులుగన్నగానవీ

పాయదెయన్నమాత్రమునవప్పనుజీవికి చక్రవర్తికిన్.

టీ. ఊయలమంచముల్. డోలాయుక్తములు. పసిడియుప్పరిగల్. బంగారుమేడలున్ను. కప్పురంపువీడెముల్. కర్పూ రతాంబూలములున్ను. మాయనిపట్టముల్. పరిశుద్ధములైనదుకూలవస్త్రములున్ను. రుచిరమండనముల్. రు చిర. ప్రకాశిస్తూనుండే. మండనముల్. భూషణములున్ను. అలంకారములనిన్ని చెప్పవచ్చును. కడువిన్నెకాండ్రురుల్. వాడనిపువ్వులున్ను. గాయనగాయనీమధురగానసుఖంబులు. గాయన. సంగీతముచేసే పురుషులయొక్కానున్ను. గాయనీ. గానముచేసేస్త్రీలయొక్కానున్ను. మధుర. మనోహరమైనట్టువంటి. గానసుఖంబులు. సంగీతము చేతనైనయానందములనున్ను. కన్నగానవీ. రాజైనవాడు చూస్తేచూడని. పప్పు. ఉపవాసము. అనుజీవికి. నా జసేవకపురుషునికిన్ని. చక్రవర్తికిన్. సార్వభౌముడైనవానికిన్ని. పాయదెయన్నమాత్రమున. వంటకముచేతతీర పోలేదా. అనగా. అన్నమాత్రముచేత. రాజునకు రాజునను సరించినవానికి సమముగానే తీరునని భావము.

౧౪౫. చ. ఒకరునికిచ్చినిచ్చితిరియొయ్యనరొక్కరు నిచ్చిపోవుచున్

నొకరుని జంపి జంపిపోరియుంమరియొక్కనిచే బలాఢ్యుడై

నొకరుని దోలియుమోచి మరియొక్కనిచే బడునే లునేడ్లనుం

డొకరుని గెల్చి మానవుడహా సుఖవృత్తి విపత్తి వృత్తులన్.

టీక. మానవుడు. మనుష్యుడు. ఒకరునికిచ్చి సుఖవృత్తి. సాఖ్యజీవనముచేత పరునికి పదార్థములనొసంగును

ఇచ్చిరి కియున్నరియొక్కరుని కి విపత్తి సంప్రాప్తి. ఒకరికి నెసంగినవాఁడయిన్నిందరాపద్దశచేత మరలనొక నియాచించును. ఇ ట్లనెసంయిన్ప్రాప్తి విపత్తిప్రాప్తులనెశబ్దములు రెండు న్నావచకజెప్పు పదాలక న్నిటికి న్నధ్యాహరించుకొనవలెను. మహా ప్రాజ్ఞుడైయొకరుని జంప్రే. మహాభయంకరుడైయొకనివధించును. చంపబోయినయుకమరియొక్కనిచే. వధించి తర్వాత తాను న్నొకనిచేత జచ్చును. బలాఢ్యుడైయొకరుని దురాలంరు. సత్వాధికుడైయొకనిక్రిందపడదారసును. తారేచి మరియొకని చేబడు. క్రిందబడద్రొబ్బినవాడై మరలనొకనిచే తతానుపాతితుడగును. ఏలానెంట్లనే. పరులను పోషించును. ఒం డొకరుని సెబ్బు. తానొకని సేవించును. కాబట్టి మానవుడు సంప్రాప్తిచేతతానధికుడైయుండును. విపత్తిచేతతా నులాంగిరుయుండును. అహా. ఆశ్చర్యము.

౧౦౮. వ. అల్లఁగుఁబేలు గీళ్లు దేహధారులకు శుభాభాగ్యంబులుంగదా యని తెలిసి మది బెదిలంబు

చేసుకొని యుచ్చిటికిఁ జిత్రీతిని హిరణ్యకుండు జెప్పిన మందరకుండదని నాలోకించి.

టీక. అల్లఁగుట. ఆ తీరునయినందుచేతను. మేలు గీళ్లు. శుభాశుభములు. దేహధారులకు. ప్రాణులకు. భాగ్యం బులుగదా యని. అనుభవింపతగినవే కాదాయని తెలిసి. మదిబెదిలంబుజేసుకొని. మనస్సు నిర్భరముజేసు కొని. ఇచ్చిటికిఁ వచ్చితిననిహిరణ్యకుఁడుజెప్పిన మందరకుండదని నాలోకించి. అక్కడికి వచ్చిన నిమూషకము ప క్షి తాబేలు మూషకమును జూచియేమోజెప్పుచున్నది.

౧౦౯. క. నెలవైన భూజ్యంబులు నఖములు దంతంబులు శిరోజములు కాలగతిం

నెలవెడలియు భూజ్యంబులు పృథ్విజారులు దంతి దంతములు చామరములున్.

టీక. నఖములు. గోళ్లున్ను. దంతములు. పండ్లున్ను. శిరోజములు. వెండ్రుకలున్ను. ఈ మూడున్ను. నెలవైన భూజ్యంబులు. తామున్నస్థలమునందెయోగ్యములుగా నిస్థానము తప్పితే అయోగ్యములు. పృథ్విజారులు వ్యాఘ్రనఖములున్ను. దంతి దంతములు. ఏనుగుదంతములున్ను. చామరములు. చమరీమృగముల వెంట్రుక లున్ను. ఈ మూడున్ను. కాలగతిన్. వేళవశముచేత. నెలవెడలియు. తామున్నస్థానములు వదిలిన్ని. పూజ్యము

లు. యోగ్యములైనవి. అట్లనేసామాన్యజనులు స్వస్థలమందె పూజ్యులు. యోగ్య పురుషులు స్వస్థలమందు పరస్థలమందు కూడా పూజ్యులని తాత్పర్యము.

౧౧౦. క. హరిపంపు వడయు కరిపద్ధరికము గను సజ్జనుండు తగ పూజ్యుండౌ

నిరవెడలియు నిరవెడలిన కరటము దిగుకుజనుఁడిల్లు కడచను మృగములే.

టీక. నిరవెడలియున్. తామున్నస్థలము విడిచిన్ని. హరిపంపు వడయు. సింహము గుంపునె పొందును. కరిపద్ధరికము గను ఏనుగు గుంపుతనము నె పొందును. సజ్జనుఁడు తగపూజ్యుండౌ. సజ్జనుఁడు అర్చ్యుఁడవును. ఈ మూడున్ను. స్వస్థలము విడిచినప్పటికిన్ని గొప్పతనము నె పొందును. నిరవెడలిన. స్వస్థలము విడిచినట్లైతే. కరటము దిగు. కాకి జచ్చును. కుజనుఁడిల్లు. దుర్జనుఁడు జచ్చును. కడచను మృగములే. జింకలు నానావిధములైపోవును. కాబట్టి ఈ మూడున్ను. స్వస్థల మందె పూజ్యములుగాని. అన్యస్థలమందు పూజ్యములుగావని తాత్పర్యము.

౧౧౧. క. అరివిదళనపరుషుండగు పురుషుండె చెప్పఁబడునన్న పూజ్యుఁడుగాడే.

ఖరనఖరవిజితకరి హరి కిరమున గన్నెగ రాజ్యమే లదె పెరయుడవిన్.

టీక. అరివిదళనపరుషుండగు. అరి. శత్రువులయొక్క. విదళన. సంహరించుటయందు. పరుషుండగు. కఠినుఁడైనట్టి వంటి. పురుషుండు. మానవుఁడు. ఏచెప్పఁబడున్నపూజ్యుఁడుగాడె. ఒక్కఁడున్నప్పటికిన్ని యోగ్యుఁడుగాడా పూజ్యుండెను. ఎట్లంటె. ఖరనఖరవిజితకరి. ఖర. తీక్ష్ణములైనట్టి వంటి. నఖర. గోళ్లచేతను. విజిత. జయింప బడ్డట్టి వంటి. కరి. ఏనుగులుకలిగినట్టి వంటి. హరి. ఒకసింహము. పెరయుడవిన్. మరియొకయరణ్యమందు కిరమున గన్నెగ రాజ్యమేలదె. స్థిరముగా మెకములరాజ్యమును ప్రాప్తింపలేదా.

౧౧౨. క. కదలని నీటికి బిరాన మునౌ దూరెకృసైయురి దిబారు నీటికి బోలెం

బదవి నిరుదొన్నెగులబొందదు సెరాదొన్నెగులనకాని తాత్వికముల్.

టీక. హాతాత్వికములు. తత్వజ్ఞులలో పలశ్రేష్ఠుడైనయో హిరణ్యకుఁడా. ఉరిదిబారు నీటికి బో లెన్. శీఘ్రముగా ప్రవహించుచుండెడి కిరాదూరెకృసట్లుపలెనె. కదలని నీటికి. చలనము లేకయుండెడి నీళ్లకు.

దీనమున వెదురెక్కలను. మత్స్యములబడియుష్ణోదకపానముజేసునా. అట్లనే. పదవి. ఐశ్వర్యము. సౌభాగ్యము లనునవి. ప్రయత్నముతోగూడుకున్నవారికే గాని. నిరుద్యోగులకబ్బవు. ప్రయత్నములేకనారకయుండెడి పురుషున్ని జెందదు.

౧౬౧. క. తనపుణ్యపాపవశమున । తనివిసనక వచ్చు సంపదలునాపదలుం ।
ఘనతకునుబ్బక హీనత । కనుతాపం బందకుండునది సుజనునకున్.

టీక. తనపుణ్యపాపవశమున. తాను పూర్వజన్మమందు చేసిన సుకృతదుష్కృతములచేత. సంపదలునాపదలున్. ఐశ్వర్యములున్ను విపత్తులున్ను. తనివిసనక వచ్చున్. తాను సంతుష్టుడౌనట్లుగా ప్రాప్తించును. పుణ్యవశమున సంపత్తిన్ని. పాపవశమున నాపదయున్ననితాత్పర్యము. ఘనతకునుబ్బక. సంపత్తివల్లనైన గొప్పకునుప్పొంగక. హీనతకనుతాపంబందకుండుట. ఆపదవల్లనైన నీచత్వమునకు సంతాపబడకనుండుట. ఆదిసుజనునకున్. అది సజ్జనునకు లక్షణము.

౧౬౨. క. శకటగతచక్రభంగిన్ । సుకరమ్మై తిరుగుచుండు సుఖదుఃఖములిం ।
తకు ఖేదమందనేటికి । యకటా సంతోషయుక్తుడగుటొప్పదె యా.

టీక. సుఖదుఃఖములు. సంతోషమున్ను. వ్యసనమున్ను యీరెండున్ను. శకటగతచక్రభంగిన్. శకట. బండియందు. గత. పొందినట్టువంటి. చక్రభంగిన్. గాండ్లవలెనె. బండిగాండ్లు రెండున్ను సమముగా యెట్లు తిరుగునో అట్లనే సుఖదుఃఖములు సమముగా తిరుగుననితాత్పర్యము. సుకరమ్మై తిరుగుచుండు. సులభముగానే మెలగుచూనుండును. ఇంతకు ఖేదమందనేటికి. ఇంతమాత్రమునకు దుఃఖపడవలసినపనియేమి. అకటా. కటకటా. సంతోషయుక్తుడగుటొప్పదె యా. హర్షముగల్గియుండుట సమ్మతము గాదా.

౧౬౩. మ. సతతోత్సాహపరుం గ్రియానిపుణు భాస్వద్దీర్ఘసూత్రుం గృత ।
జ్ఞతముం సత్యధురంధరున్ వ్యసనదూరున్ భాషావేదిసౌహార్దభా ।
సితు నారంభవిజృంభమాణు కరుణాసింధున్ శుచిన్ శాంతుని ।
ర్జితకాము మ్ముదనుదావరించు సిరి నిర్విరాత్రానురాగంబునన్.

టీక. సతతోత్సాహపరున్. సతత. ఎల్లప్పుడున్ను. ఉత్సాహపరున్. ఉద్రేకమందాసక్తిగలవాన్నిన్ని. క్రియానిపుణు. క్రియా. కార్యములయందు. నిపుణు. చతురుడైనవాన్నిన్ని. భాస్వద్దీర్ఘసూత్రున్. భాస్వత్. ప్రకాశిస్తూవుండే. దీర్ఘ. దూరకర్మనష్టువంటి. సూత్రున్. యోచనగలవాన్ని. కృతజ్ఞతమున్. చేసినమేలునెరిగినవాన్నిన్ని. సత్యధురంధరున్. వ్యసనమును వదలించినవాన్నిన్ని. మధురభాషావేది. మధురమనేరూపమైనట్టువంటి. భాషావాక్యములను. వేది. తెలిసినవాన్నిన్ని. సౌహార్దభాసితున్. సౌహార్దము. మైత్రిచేత. భాసితున్. ప్రకాశింపబడ్డవాన్నిన్ని. మంచిమనోభావముకలవాడనుట. ఆరంభవిజృంభమాణు. ఆరంభ. కార్యోపక్రమమందు. విజృంభమాణు. సామర్థ్యము ప్రకటనజేసేవాన్నిన్ని. కరుణాసింధున్. దయాసముద్రుడైనవాన్నిన్ని. శుచిన్. పవిత్రుడైనవాన్నిన్ని. శాంతు. సావధానుడైనవాన్నిన్ని. నిర్జిత కామున్. నిర్జిత. జయింపబడ్డట్టువంటి. కామున్. మదనశత్రువుగలవాన్నిన్ని. ఇటువంటివాన్ని. సిరి. లక్ష్మీదేవి. నిర్విరాత్రానురాగంబునన్. నిర్విరామ. జాగరరూపమైన. అనురాగంబునన్. అనురక్తిచేతను. తనుదావరించు. వసంతసేతాను వచ్చిపొందును.

౧౬౪. క. అవివేకినలసు విగత । వ్యవసాయున్ హీను గుటిలవర్తను నధమున్ ।
గువిచారు చేరదిందిర । యువతీమణి వృద్ధగవయసెల్లనిభంగిన్.

టీక. అవివేకి. యుక్తాయుక్తములతెలియనివాన్నిన్ని. అలసు. మందున్నిన్ని. విగతవ్యవసాయున్. విగత. పోయినట్టువంటి. వ్యవసాయున్. వ్యాపారముగలవాన్ని. అనగా నిరుద్యోగిని. హీను నీచున్నిన్ని. కుటిలవర్తను. తప్పునడతలునడచేవాన్నిన్ని. అధమున్. తక్కువవాన్నిన్ని. కువిచారు. కుత్సితపుయోచనచేసేవాన్నిన్ని. ఇటువంటివారలను. చేరదిందిర. లక్ష్మి పొందదు. ఎట్లనంటె. యువతీమణి. యౌవనస్త్రీ. వృద్ధున్. ముసలివాన్ని. తనయమనెల్లనిభంగిన్. పొందనిచ్ఛయించనటువలెనె.

౧౬౫. క. సరసప్రాజ్ఞోత్సాహ । స్ఫురితుడవైవెచటనున్న పూజ్యుడవగుచో ।
కరముభాషకకులశేఖర । యరుగగేందుడగాదు నిన్నుసంతర్పింపన్.

టీక. సరసప్రాజ్ఞోత్సాహస్ఫురితుడవై. సరస. రసికులంటెయుక్తానున్ను. ప్రాజ్ఞ. పండితులంటెయుక్తానున్ను. ఉత్సా

హా. వ్యాపారముచంటి వ్యాపారముచేత. స్ఫురితుడవై. ప్రకాశింపుచుండె. ఈవే. నీవే. ఏచటను స్వప్రాభవుడవై. పక్షులను స్వప్పుటికిన్ని అర్హ్యుడవేను. అనగా సొంపుచేయుతగుదువనుట. గుణాకర. గుణ. సద్గుణములకు. ఆకరస్థానమైన. మూషకకులశేఖర. ఓయి ఎలుకలవంశశ్రేష్ఠుడా. నిన్ను నుత్పర్షింపగ. నిన్ను వర్ణించుటకు. ఉరగేంద్రుడగాను. శేషుండైనగాను. అనగా నిన్ను నుతించుటకు వేయినోళ్లు గలిగిన శేషుడుగావలెను గాని మాబోటివారమాన్యులకు శమ కృతచాలదని తాత్పర్యము.

౧౬౬. చ. అడగనివేవి మెచ్చు బెరలంచ్చ్యును ధీరుడు కానెకప్పుడున్
విడిచరియింపడుగ్రపదవిం గృపణుండసమాన సంపదం
బొడమయి యుండియున్న దవబోడటమొ ప్పరికెక్కిదిమార్గమా
నడపడివారలెంత విడనాడకగా గడతేరునంతకున్.

టీక. అడగనివేవిమెన్. ఏల్లప్పటికి తగ్గిపోవనప్పువంటి పేదరికముచేతను. పొట్టుపొరలంచ్యునేను. తనుసుతరామై యున్ని. ఎక్కిరి శ్రమపడియుండుట. ధీరుడు. సత్పురుషుడు. అనగా ప్రాజ్ఞుడైనవాడనుట. ఒకానొకప్పుడున్. ఒకానొకవేళనైన. విడిచరియింపడుగ్రపదవిన్. ప్రార్థ్య సంపన్నతను సన్మార్గమును వదలి వర్తింపడు. కృపణుడు. దుర్జనుడు. అసమానసంపదన్. అసమాన. సరిలేనప్పువంటి. సంపదన్. ఐశ్వర్యముచేతను. పొడమయి యుండియున్. అతిశయమైయున్నవాడైయున్ని. నడవబోడటి. ఆభాగ్యలక్షణమును అనుసరింపడు కాబట్టి. ఎప్పరికెక్కిది మార్గమా నడపడివారలెంత విడనాడకగా గడతేరునంతకున్. ఏపురుషులకు చెందినడవడియో. ఆపురుషులా ప్రవర్తనమును తుదవెళ్లెదాక అనగా చచ్చుపర్యంతంవారు విడవరు. అనగా ప్రకృతము మూషకము దరిద్రత సంభవించినను తనకుభాగ్యముగలనాటి మార్గమును విడువదని తాత్పర్యము చెప్పుట.

౧౬౭. క. ధనవంతుడనని ముదముం ధనహీనుడనని విషాదతం బొందవు హా
స్త నిహతహేలాకందుకః పునపాతోత్పాతములు జనావలికగుటన్.

టీక. ధనవంతుడనని ముదమున్. ద్రవ్యముగలవాడనని యెడిసంతోషమునున్ను. ధనహీనుడనని విషాదతం బొందవు ద్రవ్యములేనివాడనని దుఃఖమునున్ను బొందవు. రెండు నీకు సమమేను. ఎట్లంటె. హస్తనిహతహేలాకందుక వంద. హస్త. కరము చేతను. నిహత. కొట్టబడ్డప్పువంటి. హేల. విలాసార్థమైన. కందుకమున. పుట్టుచెండువాయన గా. పాతోత్పాతములు. పాత. పడుటయున్ను. ఉత్పాతము. ఎగురుటయున్ను ఈరెండున్ను. జనావలికగుటన్. జన. జనులయొక్క. ఆవలికి. సమూహమునకు. అగుటన్. అయినందుచేతను. ఈచెండు పడినదియెగిరి పడినయని రెండున్ను చూచె జనులకైనదిగాని పడిన విషాదమున్ను. యెగిరితినని సంతోషమున్ను. పుట్టుచెండు కెట్లా కలగదో అట్లువలెనె ధనము కలిగినది ధనహీనమయ్యెనని నిన్నుజూచె జనులకైనదిగాని నీకా సంతోషదుఃఖములు రెండున్ను లేవు. ధనముగలప్పుడున్ను ధనములేనప్పుడున్ను సమముగానే యుందువు. కాబట్టి సత్పురుషలక్షణము గలదని తాత్పర్యము.

౧౬౮. సీ. జలధరచ్ఛాయయు ఖలమైత్రియును నవసస్యంబు యువతియు జవ్వనంబు.
సంచితార్థంబు నీషత్కాలభోగ్యములేగా పూనవలవంతగాదు కింత.
తెలుపంచగ బోకినెమ్మలకు చిత్రతరీయములకు బచ్చీ ధనంబు గలిగె మొదల.
నేవేళ్ల వలనసద్దేవదే ప్పేడు బోషకుడుసూచెవమదినేలకు తిలపడగ.

౧౬౯. ఆ. జనుడు బ్రతుకనూరు సంవత్సరములంతగాలమెప్పుడుండు మేలుతోడ
కాతుకము నీకెంతకాలంబు చను మవారికష్టబిష్ట కెంతకాల మరుగు..

టీక. జలధరచ్ఛాయయున్. జలధర. మేఘముయొక్క. ఛాయయు. నీడయున్ను. ఖలమైత్రియున్. ఖల. దుర్జనునియొక్క. మైత్రియున్. స్నేహమున్ను. నవసస్యంబు. నవ. నూతనమైనప్పువంటి. సస్యంబు. పైరున్ను. యువతియున్. స్త్రీయున్ను. జవ్వనంబు. యౌవనమున్ను. సంచితార్థంబును. సంచిత. సంపాదింపబడ్డప్పువంటి. అర్థంబును. ధనమున్ను. ఇవి. ఈషత్కాలభోగ్యములే. కొంతసేపే యనుభవింపతగని

గాని. యెల్లప్పటికి ననుభవింప తగ్గదికాదు. కావున నలవంత గాదు కింత. కాబట్టి యిందుకై వ్యసనపడవలసినప నిలేదు. అంచగరికి. అంచ. హంసలయొక్క. గరికిసవరూపమునకలె. తెలుపు. శ్వేతత్వమున్ను. నెమ్మిలకు. నెమళ్లకు. చిత్రత. శబలవర్ణత్వమున్ను. కీరములకు. చిలుకలకు. పచ్చదనంబు. పాలాశత్వమున్ను. గలిగెముదలనెవ్వ వలన. ప్రథమమందునే దేవ్వనివల్ల సంభవించెనో. ఆ దైవ దేవ్వడు పోషకుడు సుమీ. వేల్పువేల్పైనందువలన పంచుదె యఖిలమునకు రక్షణకర్తసుమా. కాబట్టి. మరినేలకు తిలపడనె. మనస్సునచాధపడవలసినదియేమి. జనుడుబ్రతుకునూరు సంవత్సరములు. మానవుడు శతవర్షంబులు జీవించును. అంతగాలమెవ్వడుండుమేలుతోడ. ఆబ్రతికేటినూరేండ్లున్నయే జనుడు శుభముగలిగియుండును. అనగా నెవ్వడికి కలగదు. కొంతకాలమునకెంత కాలంబుచను. సంతోషముచేత కొన్ని దినములుజరుగును. మహాకష్టబిష్టికెంతకాలమరుగు. అత్యంత. శ్రమంబునె నరకబాధజరుగును. గనుక వ్యసనపడవలసినపనిలేదని తా జెలజెప్పెను.

౧౭౦॥వ॥ దానతుల్యమగు విధియును సంతోషసమంబగు సుఖంబును శీలసదృశం
బగు భూషణంబులును నారోగ్యసదృశంబగు లాభంబును లేదు గదా
యవ్వాటలటుండె మదీయస్నేహంబున గాలంబపనయింతు గాకయ
నిమందరకుండు హిరణ్యకునాశ్వాసింపుచుండె నప్పుడు లఘుపతనకుండు.

టీక. దానతుల్యమగు విధియును. త్యాగమునకు సమానమైన విధానమున్ను. నిక్షేపమునికెందరందురు. సంతోషసమంబగు సుఖంబును. హర్షమునకు సమానమైన సౌఖ్యమున్ను. శీలసదృశంబగు భూషణంబును. స్వభావమునకు సమానమైన యాభరణములున్ను. ఆరోగ్యసదృశంబగు లాభంబును. దేహనీరోగత్వమునకు సమానమైన ఆదాయమున్ను. లేదుగదా. ఇదిగలుగబోవుగదా. ఆవ్వాటలటుండె. ఆపలుకులాతీరుండని. మదీయస్నేహంబున. మదీయనా సంబంధమైన. స్నేహంబున. సఖ్యముచేతను. కాలంబపనయింతుగాక. వేళను జరుపుదుమీ గాకయని. మందరకుండు హిరణ్యకునాశ్వాసింప

చుండెను. తాబేలుమూషకమును యూరడిస్తునుండగా. అప్పుడు లఘుపతనకుండు. ఆసమయమందా కాకమిట్లాచెప్పబోవుచున్నది.

౧౭౧॥క॥ శమితశతాకమతాబ్రిగ్గమనప్రుజడంబు హృదయగతచింతాశ
ల్యముబెరికైపైవనిప్పై మిత్రమనోజ్ఞవిశల్యకరణి ధృతిసూపాంపవే.

టీక. శమితశతా. శమిత. శాంతిబొందచేయబడ్డవంటి. శతా. మూర్తులుగలిగిన. కమతా. ఓమందరకుడా. నిర్గమనప్రుజడంబు. నిర్గమన. స్వస్థానమువదలి బయలువెళ్లడమునకు. ప్రుజడంబు. మిక్కిలిన్ని మందమైనటువంటి. హృదయగతచింతాశల్యము బెరికైపై. హృదయ. చిత్తమును. గత. పొందినట్టువంటి. చింతా విచారమనేటి. శల్యము. ఆయుధపుఅలుగును. పరికైపై. తీశివేయుటకు. మిత్ర. నీస్నేహము. ధృతిసూపాంపవే. ధైర్యముచేత దలచగా. మనోజ్ఞవిశల్యకరణి. మనోజ్ఞ. మనోహరమైనట్టువంటి. విశల్యకరణి నాటినబాణముల అలుగులుతీసె ఔషధివిశేషము చింతాక్రాంతమైన మనస్సుగలవారియొక్క చింతానివారకమైనదనితాత్పర్యము.

౧౭౨॥క॥ ధరలో సత్పురుషులు సత్పురుషాపద్ధరణహేతుభూతులుగారే
కరులుబ్బురిలో జిక్కిన కరులెత్తగజాలియుండుగాదే పృడమిన్.

టీక. ధరలో. భూమియందు. సత్పురుషులు. సజ్జనులు. సత్పురుషాపద్ధరణహేతుభూతులుగారే. సత్పురుష. సజ్జనులయొక్క. ఆపత్. విపత్తును. హరణ. పోగొట్టుటయందు. హేతుభూతులుగారే. కారణమైనవారుగారా. అనగా సత్పురుషులే సత్పురుషులయాపన్నివారణచేయగలవారనితాత్పర్యము. ఎట్లనంటె. కరులు. ఏనుగులు. ఊబ్బురిలో జిక్కిన. బురదలో దిగబడినట్టైతే. కరులెత్తగజాలియుండుగాదే పృడమిన్. ఏనుగులే పైనెత్తగలిగియుండుగదా భూమియందనితాత్పర్యము.

౧౭౩॥క॥ నిధిసాధకుడు ధనాంజన। విదినిక్షేపంబు జూపవిధమున సుజనుం
డధికాపదార్తులకు బొంతు। పదురెరాక్రీనఖండసౌఖ్యము హాముపుటించున్.

టీక. విధిసాధకుండు. విధి. ధరాంతర్గతధనమును. సాధకుండు. సాధించువాడు. ధనాంజనవిధి. అప్రత్యర్థుద్రవ్యము నంజనాదికాటుకరెుుక్క విధానమువలనను. నిక్షేపంబుజూపువిధమువలన. భూమిలోనిస్థాపించిన ధనమును అగు పరచునట్టివాఁడు. సుజనుండు. సజ్జనుఁడున్ను. అధికాపదార్తులకు. అధిక. అతిశయమైన. ఆపత్. విపత్తులచేతను. ఆర్తులకు. కష్టపడువారికి. హితమధురోక్తిన్. హిత. ఇష్టమైనట్టి వంటిన్ని. మధుర. తియ్యనైన. ఉక్తిన్. మాట చేతను. అఖండసౌఖ్యము హితము పుట్టించుఁగాక. అఖండ. సమగ్రమైన. సౌఖ్యము హితము. ఆనందాతిశయము ను. పుట్టించుఁగాక. పొందజేయును.

౧౬౪. "కరవీరరుహా మక్షిసాపప్రతిపక్షత్రస్తుఁడై వచ్చినా
తరబుద్ధిన్ మనుజుండు మాటు సొరఁ దూరాత్తం నిస్తులార్ద్రభయా
చరణాక్రాంతులం గ్రుపామతి తదాశాభంగవైముఖ్యముం
చెరయంగోరనివాఁడు బోపురుషుఁడు ప్పుల్కీవానికి రింపఁగన్.

టీక. అర్థి. యాచకుడు. కరవీరరుహామం. హస్తకమలముచాపదాచగాను. ప్రతిపక్షత్రస్తుఁడై వచ్చి. ప్రతిప క్ష. శత్రువులచేతను. త్రస్తుఁడై. భయపెట్టబడ్డవాఁడైయేతెంచి. శాంతరబుద్ధిన్. భయమతిచేతను. మనుజుడు మానవుఁడు. మాటుసొర. తనచాటుకువచ్చిన. తూరాత్తన్. వెంటనే. నిస్తులార్ద్రభయాచరణాక్రాంతులన్. ని స్తుల. సమానములేనట్టి. ఆర్ద్ర. ధనముచేతనర్థికిన్ని. అభయాచరణాక్రియ. భీతినివారణముచేసేట్టి వంటివ్యాపారముచేత. శత్రువులచేత. పారివచ్చినమనుజున్కిన్ని. కృపామతి. దయాబుద్ధిచేతను. తదాశా భంగ. తత్. ఆయిద్దరియొక్కయున్ను. ఆశాభంగ. తృష్ణనుపోగొట్టుటకు. అనగా ఆశతీర్పుటకు. వైముఖ్య ము. విముఖత్వమును. పొరయంగోరనివాఁడు బోపురుషుఁడు. పొందనుపేక్షించనివాఁడెమగవాఁడు. ఒప్పుల్కీవానికిరింపఁగన్. ఆపురుషుని సోత్రముచేతరువచ్చును. అనగా తన్నుయాచించినయాచకునికి ని శత్రువునిచేతకొట్టబడి తన్నుశరణుజొచ్చిన భీరునికిన్ని విముఖుండుగాక వారికోరికసఫలముజేసెవా డేపురుషుఁడని తాత్పర్యము.

౧౬౫. చ. విటపసమృద్ధభూరాజములవీరుధులున్ విరులన్ మరందవి
స్ఫుటలివియత్ప్రదేశమును బక్షులువారిమరాళమండలం
బెటుపటెనాశ్రయించి బలసెన్ విధిదైకాననేము నిట్టిచో
నటుపటె నిస్సజెరిముదమందెదమోహకమతాన్వయాగ్రణీ.

టీక. విటపసమృద్ధభూరాజముల. విటపకొమ్మలచేతను. సమృద్ధ. సంపూర్ణమైన. భూరాజముల. వృక్షములను. వీరుధు లున్. తీగెలున్ను. విరులన్. పుష్పలను. మరందవిస్ఫుటలి. మరందలిట్. తుమ్మెదలయొక్క. పటలిసమూహామున్ను. వి యత్ప్రదేశమును. వియత్. ఆకాశమునయొక్క. ప్రదేశమును. స్థలమునను. పక్షులు. పిట్టలున్ను. వారి. ఉదకమును మరాళమండలంబు. మరాళ. హంసలయొక్క. మండలంబు. సమూహమున్ను. ఏటుపటెనాశ్రయించిబలసెన్ విధి దైకాను. ఏప్రకారముగా ఆశ్రయింపకబజేసుకుని ఈవిధముగా సత్త్వవంతములైయున్నవో. ఏమునిట్టిచోనటు పటె. మేమున్ను నీదగ్గిరనటుపటెనే. హేకమతాన్వయాగ్రణీ. ఓయి మందరకుండా. నిస్సజెరిముదమందెదము. ని స్సజెంది సంతోషమును బొందెదము.

వ. అనిలఘుపతనకుండనేకప్రకారంబుల మందరకునుత్కర్షింపుచుండె నాసమయంబున.

ఈ వచనము సులభము.

౧౬౬. "చకితస్వాంతముతోమహామహితరజఃక్షేత్రప్రతీకంబుతో
వికసద్నేత్రముతోబృహద్గతిజనిర్వేదైకనిశ్వాసవీ
చికతోబామ్మెరపోకతోనటకుచ్చీల్లుబ్ధకాల్పాత్రభయుం
డొకకాంతారమృగంబు చిన్నఖురటంకోద్గ్రమువెతెంచినన్.

టీక. చకితస్వాంతముతో. చకిత. భయపడ్డట్టువంటి. స్వాంతముతో. చిత్తముతోడనున్ను. మహామహితరజ క్షేత్రప్రతీకంబుతో. మహాత్. విస్తారమైన. మహితరజః. ధరాధరాళిచేతను. చన్నపట్టబడ్డట్టువంటి. ప్రతీకంబు తో. అవయవములతోడనున్ను. బృహద్గతిజనిర్వేదైకనిశ్వాసవీచికతో. బృహాత్. విస్తారమైన. గతి. గమనము

చేతను. జ. పుట్టినటువంటి. నిశ్చిద. వ్యసనము చేత. ఏక. ముఖ్యమైన. నిశ్వాసవీచికతో. తరంగపాత్రమైన నిట్టూర్పు వాయువుతోఁ గూడుకున్న. అత్యంత నిశ్వాసపరంపర చేతననుట. భ్రమరపాళికతో. సుందరపాటుతోడనున్న. అటకు అమందరకాదులున్న స్థలమునకు. కష్టిల్లుబ్ధక ద్రష్టాభము. కష్టిల్లుబ్ధక. కిరాతునిచేతనైనటువంటి. ద్రష్టాభము: ము: యుము గలిగినట్టువంటి. ఒండొక కాంతారమృగంబు. అవ్వనమందలియుండె జింక. భిన్నఖురటంకారాధ్రము. భిన్న. పగిలినట్టువంటి. ఖురటంక. కాళ్లనుమలిచెందు రువంటి గిట్టలయొక్క. ఉదగ్రము. అతిశయముగలదై. ఏతెంచినన్. రాఁగానే.

౧౭౭. క. పాత్రనికి మెరియుకుసలిల। స్థానమునకుంకాక వివరసజ్జలచరముల్
లోనెరపిన భీతిపసం। బానిగనుంగొనియదభ్రాయదభముగా బరచెన్..

టీక. పాత్రనికి. చెట్టువద్దికి. కాక. వాయసమున్న. మెరియుకను. చెక్కలోనికి. వివరసత్. పలుకయున్న. సలిలస్థానమునకును. కొలనుతోనికి. జలచరముల్. తాబేలున్న. లోనెరపిన భీతిపసన్. మనస్సునందుఁ గలిగినభయము చేత. దానిఁగనుంగొని. ఆజింకను జూచి. యదభ్రాయదభముగా బరచెన్. దీనిదారావనదిపారి పోయెను.. వివరే పీడలతి వివరసత్ అనిసమాసము. చెక్కలో నివసించెదిఁగనకను.. ని.. సుషిరం వివరంబిలమిత్యమరః

౧౭౮. క. క్షితిజాతాగ్రస్థితలఘు। పతనకుండద్దిక్కులెల్లఁ బరికించియుపా
స్థితమైనదికించిద్భయ। మతిభయము చెప్పఁబట గలుగదని తెలుపఁబెయుర్.

టీక. క్షితిజాతాగ్రస్థితలఘుం. క్షితిజాత. వృక్షముయొక్క. అగ్ర. కొనయందు. స్థిత. ఉన్నట్టువంటి. లఘుపతనకుడు. కాకము. అద్దిక్కులెల్లపరికించి. నాలుగు దెసలను తెస్సగా చూచి. ఉపస్థితమైనది. మనకిప్పుడు ప్రాప్తమైనది. కించిద్భయము. కొంచెపు భీతియేగాని. అతిభయము చెప్పఁబట గలుగదని తెలుపఁబెయుర్. అధికభీతియుక్త్యడసంభ్రమింప నేరదని తెలియఁ జేసెను.

౧౭౯. వ. వారణ్యకమందరకులు బహిర్నిర్గమంబొనరించి వగడుపడియున్న మృగము
నారడించి. యాతిథ్యంబొనరించి చిత్రాంగుండనునామంబిడి ముఖ్యసఖ్యం

బున.. నలరించి యాభీతికి హేతువెద్దిచెప్పుమనియడిగిన నదియు మృగయుత్రస్తంబని చె
ప్పిన నమ్మువ్వురునతండొక్కరుండును గూడ నలువ్రైయన్యోన్యస్నేహావ్యామోహం
బులఁ గొంతకాలంబు గడపిరటయొక్కనాఁడు.

టీక. వారణ్యకమందరకులు. ఆయెలుకయుఁ దాబేలున్ను. బహిర్నిర్గమంబొనరించి. బయలువెళ్లివచ్చి. వగడుపడియున్న మృగము నారడించి. భయముచేత నిశ్చేష్టితమైయున్న జింకనోదార్చి. ఆతిథ్యంబొనరించి. అతిథిపూజఁ గావించి. చిత్రాంగుండనునామంబిడి. చిత్రాంగుడని పేరుపెట్టి. ముఖ్యసఖ్యంబున నలరించి. శ్రేష్ఠమైన స్నేహముచేత సంతోషపెట్టి. ఆభీతికి హేతువెద్దిచెప్పుమనియడిగిన. నీకుంగాభయముగలుగుటకునిమిత్తమేమి చెప్పుమనిప్రశ్నసేయఁగా. అదియు మృగయుత్రస్తంబని చెప్పిన. ఇది కిరాతునివల్లనైనదనిజింకపలుకఁగా. అమువ్వురు. లఘుపతనక వారణ్యక మందరకత్రయము ఉన్ను. అతండొక్కరుండును. ఆచిత్రాంగుడొకడున్ను. కూడ నలువురై. చేరఁగా నాలుగు మందిమై. అన్యోన్యస్నేహావ్యామోహంబుల. ఒకరియందొకరికైన మైత్రిచేతనున్ను. అనురాగము చేతనున్ను. కొంతకాలంబు గడపిరటయొక్కనాడు. కొన్ని దినములు జరపిరటతర్వాత నొకానొకసమయమందు. మనము నలువురమున్ను కూడానుంట.

౧౮౦. సీ. ఆవేళవాంఛ చిత్రాంగుండడవికిఁ బరిచయముండెలికకుంటబడియె చూట
నలఘుధీవరపొందయుంత్రవాగురదగుల్ల్వడిచేతినంగము తెపడకఁ జిక్కెడు.
గుడుచుచు మెదల నేర్వకనుచు శంఖ్యద్రిపోష్మ వచ్చుచుండ ప్రత్యాగ్రవరి.
యుగుచుదూరమున వాయసనాధుఁ డెట్టుగనిసుప్రక్రియెటువంటి కష్టమొదవె.

౧౮౧. తే. నేవిజేయుదుననుచు నపాసవేగ। కలవరిక్కల పటుపటత్కారమెసఁగ
నరిగి బాహ్యదిరుద్దావిగ్రుడగుచుఁ బయ్యునిఁ। గదిసిరిపుట్లనుకంఠగాద్గద్యమెడర.

టీక. చిత్రాంగదుండు. ఆజింక. ఆవేళవాంఛ. వేటలాడెడు యిచ్ఛచేతను. అడవికిఁ బరచి. అరణ్యానికిపో

యి. ఒండొకకుంటపడియుంచెనాటకే. ఒకానొక కాంచపాటిదీళ్ల గుంటలోనను. అలఘుధీవరపాదంయుగ్రావా గుర. కాళ్లకు తగులుకొనెవలచేతను. తగుల్బడి. చిక్కుబడి. భీతిసంగమునొందక. భయముచేతనవయవములు కంపింపగా. గోడుగు డుచుచు. దుఃఖపడుచున్న. శోకీడ్చుకొనుచు. కాళ్లకుతగులుకొన్నవలబోవలాగుకొనుచున్న. శుష్యద్గళప్రాణః శు ష్యత్. ఎండినట్టువంటి. గళ. కంఠముగలిగినదై. అసగాగొంతెండినదై. వచ్చుచుండ. ఆచిత్రాంగదుడేతెంచుచున్న డగా. పృష్ఠాగ్రవర్తియగుచు. పృష్ఠ. ఒకచెట్టుయొక్క. అగ్ర. కొనయందు. వర్తియగుచు. ఉంటున్నదై. దూరమున. దప్పిగాను. వాయసనాథుడు. కాకరాజు. అచ్చెట్టుగని. అయ్యాపదజూచి. ప్రక్షి. వ్యసనముచేతబలహీనుడై నవాడై. ఏటువంటి కష్టము దపెను. ఈచిత్రాంగదునికేయిలాగంటిత్రమువచ్చెను. ఏమిజేయుదునను చు. నేనే మిత్రు తిక్రియసల్పుదునను చున్న. అధీనవేగకలన. అధీన. విస్తారమైన. వేగకలన. త్వరగల్గునట్లుగా. రెక్కలపటపటల్కా రమెసగ. పక్షములనుపటపటయనేధ్వనిబుట్టగా. అరిగి. పోయి. బాష్పనిరుద్ధాక్షుండగుచు. బాష్ప. కన్నీళ్ల చేతను. నిరుద్ధ. అడ్డకట్టబడ్డట్టువంటి. అక్షుడగుచు. నేత్రములుగలవాడై. అనగా కండ్లనిండా నీళ్లుదెచ్చుకొన్న వాడై. సమ్మునిగడిసి. చెలికాడైనచిత్రాంగదునిసమీపమునకుబోయి. ఇట్లనుకంఠగాద్గద్యముడర. కంఠ. గ ళమందు. గాద్గద్యముడర. గద్గదికగలుగునట్లుగా. నీలాగునపలికెను.

౧౭౩. మ. చెలికాడాపదబంధమెవ్వలనవచ్చెం జెప్పుమా నిష్ఠురం
గలగేహవానసమున్ననాతడనుపల్యందాక్షిణ్యోదంతయుం
దెలియంజెప్పదపిమ్మటన్ బ్రతుకుకంటెన్ శ్రమ్మరంబోయిని
ర్మలహృద్ధామువారణ్యకుంబిలిచితెవర్ష్యబంధచ్ఛిత్తికిన్.

టీక. చెలికాడా. ఓయిచిత్రాంగదుడా. పదబంధమెవ్వలనవచ్చెంజెప్పుమా. కాళ్లకుయీకట్లెట్లాగునసం భవించెనుపల్కుమా. నిష్ఠురంగలగేహవానసమున్నన్. ఆశ్చర్యముచేతమనస్సుకలతబడినదియనివాయస ముబల్కగా. ఆతడను. ఆచిత్రాంగదుడుచెప్పుచున్నాడు. పల్యందాక్షిణ్యోదు. ఇప్పుడుచెప్పదైర్యముచాల దు. అంతయుందెలియంజెప్పదపిమ్మటంబ్రతుకుకంటె. జీవించినట్లైతె తరువాత యీవర్తమానముస్న

విశదముగా పలుకుచున్నాను. శ్రమ్మరంబోయి. నీవుతిరిగిచని. నిర్మలహృద్ధాము. నిర్మల. స్వచ్ఛమైన. హృత్. మనస్సుగలవారలకు. ధామము. స్థానము. అయినట్టువంటి. అనగా. నిర్మలహృదయులలోశ్రేష్ఠుడైన. వా రణ్యకుని. మూషకరాజును. పిలిచితెవర్ష్యబంధచ్ఛిత్తికిన్. కట్లుచ్ఛేదించుటకునా మంత్రించుకొని రమ్మనియని వాయసముతోజింకపలికెను.

౧౭౪. చ. మనుపక్రియంబరేయనిచను మాయసనాయనిర్భరత్వరం
జనినిరవద్యహృద్యగుణసారు వారణ్యకుజేరి చూచితే
చెనటివిధాతసేతమున చిత్రమృగాగ్రణి కృత్రిమాగురా
భీనిబాతపాదుడయ్యెనిను చిల్వగవచ్చితి తత్ప్రశాంతికిన్.

టీక. మనుపక్రియంబరేయని. నన్నుబ్రతికించుటకు నీకిష్టముగలిగినట్లైతె. చనుమాయన. వారణ్యకుజిలుచుట కువెళ్లుమనగానె. ఆయసనిర్భరత్వరంజని. ఆకాకము నిబ్బరమైనవేగముచేతబోయి. నిరవద్యహృద్యగుణసా రు. నిరవద్య. యోగ్యములైనట్టువంటి నిగనుకనె. హృద్య. మనోహరములైన. గుణసారు. గుణోత్కర్షములుగలిగి నట్టువంటి. వారణ్యకుజేరి. మూషకముసమీపమునకుబోయి. చూచితే. కనుగొంటివా. చెనటివిధాతసేత. కుత్సితబ్రహ్మయొక్కచేష్టచేతను. చిత్రమృగాగ్రణి. మృగములలో శ్రేష్ఠుడయ్యేనచిత్రాంగదుడు. కృత్రిమాగురా భీనిబాతపాదుడయ్యె. కృత్రిమాగురా. తాలుపలచేతను. అభీనిబాత. తగులుకొనబడ్డట్టువంటి. పాదుడ య్యె. చరణములుగలవాడాయెను. నిను చిల్వగవచ్చితి తత్ప్రశాంతికిన్. ఆబంధనివారణము చేయుటకైనిన్ను నాహ్వానముసేయవచ్చితినని వాయసము వారణ్యకునితోచెప్పెను

౧౭౫. క. నావిని మూషకపతి దుఃఖావేశితహృదయుడై సఖాపాశవలయున్
బోవలయు జాగుసేయక. వేవేగన్నన్నుజేర్పవే వివచటన్.

టీక. నావిని మూషకపతి. ఆవాయసము పల్కగానె యాలించి వారణ్యకుండు. దుఃఖావేశితయహృ దయుడై. దుఃఖ. వ్యథచేతను. ఆవేశిత. ప్రవేశింపబడ్డట్టువంటి. హృదయుడై. చిత్తముగలవాడై. అ

నగాము నన్ను నిదుఃఖపడ్డవాఁడై. సఖా. ఓచెలికాఁడా. పోవలయుఁ బోవలయుఁ జాగుసేయక. ఆలస్యముకాలం పకచనవాని చనవలె. ఆదరాక్షమైనందున నద్విరుక్తి చెప్పినాఁడు. నేనే గన్నన్న జీర్ణవీడిపచటకే. అతిత్వరగా నన్ను చిత్రాంగదుని దగ్గరికి పొందింపుమని హిరణ్యకుఁడు పలికెను.

౧౫౬. వ. అని పలికిన నతని వ్యాకులతకుఁ గరఁచూచెని వాయసకులవల్లభుండు నికటంబున నిట్టి
నరుగుఁ ఘనకాష్ఠంబును తృషితునకు నుదకంబును క్షుధార్తునకు మృష్టాన్నంబు

౧౫౭. సీ. నగాధజలపతితునకు నోడయును దరిద్రునకు నిధానంబును నొంటుచోవెనుప
క్షితుండైన హిరణ్యకుం జూచి చిత్రాంగదుం డిట్లనియె.

టీక. అనిపలికిన. ఈప్రకారము హిరణ్యకుఁడు చెప్పఁగానే. అతని వ్యాకులతకుఁ గరఁచుచుని వాయసకులవల్లభుండు. కాకరాజా హిరణ్యకుని తిన్నగా ముక్కున నంటించుకొని. వికటంబుననిట్టి. చిత్రాంగదుని సమీపంబున నుయుండగాను. రుగ్ణునకౌషధంబునను. రోగికైనమృష్యంబును. తృషితునకును దకంబును. దప్పిగొన్నవానికి నీళ్లును. క్షుధార్తునకు మృష్టాన్నంబునుకే. ఆకలిగొన్నవానికి మంచిపక్వమైన వంటకమున్ను. అగాధజలపతితునకు నోడయును. లోతైన నీళ్లలోపడ్డవానికి తరిఁయున్ను. దరిద్రునకు నిధానంబును. పేదవానికి ధనపుకుప్పయున్ను. చూచితే. ఎట్లా సంతోషకరమౌనో అటువలెనే సంతోషకరుఁడై. ఆపక్షితుండైన. సమీపమునకు వచ్చినపువంటి. హిరణ్యకుం జూచి. మూషకరాజు గనుగొని. చిత్రాంగదుం డిట్లనియె. ఆ జింక యేమా పల్కుచున్నది.

౧౫౮. క. మృగయుభయంబునఁ జీకాకు గుచున్నది మది భుజంగమాకృతి కాలం
దగిలినయురులంగికినయా। మృగచిత్రగ్రీవ బోరావతగుననుబొత్తవకే.

టీక. మృగయుభయంబున. కిరాతుఁడు వచ్చునో యనుభీతిచేతను. చీకాకగుచున్నది మది. మనస్సుకలకబడుచున్నయది. భుజంగమాకృతి. సర్పాకారముగా. కాలం దగిలిన యురులంగికి. పాదములచిక్కుకొన్న యురుచ్ఛేదించి. నయరాధ్యక్ష. నయ. నీతియొక్క. ఆధ్యక్షమార్గమును. గ. పొందినవంటి. ఓహిరణ్యకుడా. చిత్రగ్రీవుం బ్రోచినట్టు నన్ను బ్రోవవే. చిత్రగ్రీవుడనే పక్షిరాజును రక్షించినట్లుగానే నన్ను రక్షింపవ

క్షేమగుదును.

౧౫౯. క. మందరకుండును కరటపురందరుఁడును నేను నీపరామర్శకే మే
లందెద మనితలపోయుదు। మందకృతిశంక నీదయకు పాత్రుంబుకే.

టీక. మందరకుండును. తాబేలున్ను. కరటపురందరుఁడును. వాయసరాజైన లఘుపతనకుఁడున్ను. నేనున్ను. మేము ముగ్గురమున్ను. నీపరామర్శకే మేలందెద మనితలపోయుదుము. నీవిచారణచేత శుభమును బొందగలమని తలంతుము. మందకృతిశంక. ఈయర్థమందే విసంశయము. నీదయకు పాత్రుంబుకే. నీకృపకు స్థానము. అనగా నీవు రక్షించితే గాని యితరరక్షకులు తమకు లేరని తాత్పర్యము.

౧౬౦. క. విచ్చలవిడి వాగురికుఁడు। వచ్చిన ప్రాణముల మీద వచ్చుం గృపనే
డిచ్చెట్టు మాన్పుము నన్నను। డచ్చికితుని జూచి మూషకాగ్రణి పలికెన్.

టీక. విచ్చలవిడి. అడ్డములేక. వాగురికుఁడు వచ్చిన. కిరాతుడే తెంచినట్లైతే. ప్రాణముల మీద వచ్చున్. జీవము వెళ్లిపోయేంత కార్యమగును. ప్రాణాంతమాననిభావము. కాబట్టి. కృపనే డిచ్చెట్టు మాన్పుము న. దయచేతనే డీయాపద నివారణచేయుమని చిత్రాంగదుఁడు బల్కఁగా. అచ్చికితుని జూచి మూషకాగ్రణి బలికెన్. భీతుడైన యా చిత్రాంగదుని కనుగాని యాఖుమాత్రుఁడు వచించెను.

౧౬౧. క. వెరవకు వాగురతు నిరయం। గొరకుటయనసెంత నీతికోవిదనీకే
తెరగున నీదుర్దశ దప్పురమ్మై చను దెంచుటెటువడ జెప్పుమనా.

టీక. వెరవకు. భయపడకు. వాగురతునిరయంగొరకుటయనసెంత. వలతెగనరకడమనగా యెంతపని. నీతికోవిద. నయమందు పండితుఁడైన చిత్రాంగదుఁడా. నీకే తెరగున నీదుర్దశ దప్పురమ్మై చనుదెంచుటెటువడ జెప్పుమనా. నీకే విధముగా నీదురవస్థ వచ్చెను విశదముగా తెలియబల్కుమనా. అనా. అన్నయ్య హిరణ్యకుఁడు పలికెను.

౧౬౨. క. అనిన విని నేడకాదిపుడును గలదనినతని జూచి మూషకరాజే.

యనఁబ్రాణితులంత టికథ। వినవిష్టం బయ్యెడిఁదెలుపవే నాకనుడున్.

టీక. అనినవిని నీకథాదిటకములనుగలధన. అని హిరణ్యకుఁడు బల్కిన చిత్రాంగుఁడు డుంయాలించియాదురవస్థనేటిదినమం దేశాదుమునుపు కృష్ణకర్ణనిపల్లెగాను. అతనిజూచి. మూషకరాజు హిరణ్యకుఁడా చిత్రాంగుఁడు క్షిప్తీక్షించి. ఓయన ఘా. ప్రియమిత్రుఁడవైనయో చిత్రాంగుఁడా. నీతులున్నటికథవిననిష్టంబయ్యెడిదెలుపవే నాకనుడున్. నీపూర్వవృత్తాంతమునాకర్ణింపవలెనని నాకిచ్ఛగలదు తెలియఁజెప్పుమా యని హిరణ్యకుఁడు పల్కిన చిత్రాంగుఁడు చెప్పుచున్నాడు.

గ౯౩. ఉ. రంగదుపాయపారగు హిరణ్యకుఁగన్గొని యొప్పుబల్కె చి
త్రాంగుఁడు చిత్తరంగు తెలియన్విను మారవమాసమేగుచుం
డంగ సుగంధసైజననిదాఘ్రపు నబర్వియ ఖర్వపర్వత
ప్రాంగణశాద్వలస్థలుల బచ్చికమచ్చిక మేయనామెదన్.

టీక. రంగదుపాయపారగు. రంగత్. ప్రకాశింపుచుండె. ఉపాయ. యోచనలయొక్క. పారగు. అంతమును బొందినట్టువంటి. అనగా సర్వోపాయములు తెలిసినట్టువంటి. హిరణ్యకుఁగన్గొని. మూషకరాజును జూచి. ఒప్పుబల్కె చిత్రాంగుఁడు. అజంకవిశదముగా చెప్పెను. చిత్తరంగు తెలియన్వినుము. ఈవృత్తాంతము తేటపడ యాలింపుము. మారవమాసమేగుచుండంగ సుగంధసైనే నుప్పట్టినాకు ఆరునెలలు వెళ్లెడిసమయములో పసిపిల్లనైయుండి. జననిదాఘ్రపు నబర్వి. నాతల్లిసమీపమందు తిరుగుచున్న. అఖర్వపర్వతప్రాంగణశాద్వలస్థలులన్. అఖర్వగుప్తమైనట్టువంటి. పర్వత. కొండలయొక్క. ప్రాంగణ. ముంగిటిభూములైన. శాద్వలస్థలులన్. పచ్చికగలప్రదేశములయందు. పచ్చికమచ్చికమేయనామెదన్. ఆసక్తిగా లేతకసవుమేసవచ్చు నసమయమందు. సైపద్యముచేత నర్థసముగ్రమవచ్చున్నది.

గ౯౪. చ. సరసుతకీర్తి యాత్మలమునాకటకంబున బుష్కరుండు భా
స్కరకులుఁడొక్కనాఁడు తెలిగన్నులు యన్నులాయారమొప్పఁగా
మరకములిడంగ దివ్యమణిమంటపమధ్యమృగేంద్రపీఠిన
బురుహవిరోధిపూర్వగిరిచొరశాచఁగాంగ లుప్పొండెనుండగన్.

టీక. సరసుతకీర్తి. సరజనులచేతను. సుతి. స్తోత్రముచేయబడ్డట్టువంటి. కీర్తి. యశస్సుగలిగినట్టువంటి చిన్ని. భాస్కరకులుఁడు. సూర్యవంశజుఁడైనట్టువంటి. పుష్కరుఁడు. పుష్కరుఁడనే రాజు. ఆత్మలమునాకటకంబునన్. ఓఘ్రకటకమనే పేరుగలిగినపట్టణమందు. ఒక్కనాఁడు. ఒకదినము. తెలిగన్నులయన్నులు. తెల్లనికంటిగలస్త్రీలు. అనగా ధవళాక్షులైనస్త్రీలనుట. ఒయారమొప్పఁగామరకములిడంగా. సుగసుచామరప్రకీర్ణకములువేయుచుండగా. వింజామరలువేయగానసుట. దివ్యమణిమంటపమధ్యమృగేంద్రపీఠిని. దివ్యప్రకాశమానమైనట్టువంటి. మణి మంటప. రత్నస్థగితమైనకేళీగృహముయొక్క. మధ్య. నడిమిప్రదేశమందు. మృగేంద్రపీఠిని. సింహాసనమందు. అంబురుహవిరోధి. అంబురుహ. పద్మములకు. విరోధి. శత్రువైనచంద్రుఁడు. పూర్వగిరిచొరశాచ. ఉదయపర్వతమందువలెనే. కొలువుండెనుండగన్. ఆరాజుకచేరిచేసియుండెను. ఇట్లానుండగాను.

గ౯౫. మ. తుటుమైయొక్కట మాడెగూడెప్రకిరాతుల్ నేను వీక్షింపఁగా
నటకాలోసవహటాహాటెంబరచి పచ్చాకుం ద్రోపత్యానమున్
కిటిదంష్ట్రల్ కరిదంతములేసవరములాడే గోశివాశృంగముల్
చిటికల్వైచిన పొత్తుగుపారువములం జెకానుకల్ జేయుచున్.

టీక. మాడెగూడెప్రకిరాతుల్. గూడెపు. గ్రామసమీపమందు చిన్నపల్లెయందున్నకిరాతుల్. చెంచువాండ్లు. అనగా. నెమలిపింఛము ధరించినయెరుకువాండ్లు. తుటుమ్మై. గుంపుగూడుకొని. ఒక్కట. ఒక్కసారిగాను. నేను వీక్షింపఁగా. నేను చూచుచుండగా. అటకాలోనహటాహాటెంబరచి. ఆరాజుసమీపమునకతిశీఘ్రముగాపోయి. పచ్చాకున్. పచ్చాకనే పరిమళద్రవ్యమున్న. ద్రోపత్యానమున్. రాతిపువ్వున్ను. కిటిదంష్ట్రల్. పందికోరలున్న. కరిదంతముల్. ఏనుగుదంతములున్న. సవరముల్. జల్లిమృగముల వాలములున్న. తేనెల్. తేనెలున్న. శివాశృంగముల్. నక్కకొమ్ములున్న. చిటికల్వైచిన పొత్తుగుపారువములున్. అంగుళిధ్వనులుచేసితే కూకలువేసే పారావతములున్న. ఈవ

స్తువలన్నిన్ని. చేకానుకలే జేయుచుండి. సూసుత్తుపహారములుగా బెట్టుచున్న.

౧౯౬. తే. మ్రొక్కి చేమోడ్చి దూయున్న చక్కి జెప్పి
యెన్ని హారులెన్ని యెనుంగులెన్ని పందు
లెన్ని పులులెన్ని మనుబిల్లులెన్ని లేళ్లు
జెప్పు చిత్రంబు వేట వచ్చేయుమటకు.

టీక. మ్రొక్కి చేమోడ్చి. నమస్కారము చేసి చేతులు రెండు జోడించుకొని. దూయున్న చక్కి జెప్పి. మేమున్న స్థలమును దూహరించి. ఎన్ని హారులు. ఎన్ని సింహములు. ఎన్ని యేనుంగులు. ఎన్ని గజములు. ఎన్ని పందులు. ఎన్ని వరాహములు. ఎన్ని మనుబిల్లులు. ఎన్ని తేళ్లు. ఎన్ని లేళ్లు. ఎన్ని జింకలు. చెప్పు చిత్రంబు. ఆయరణ్యమందుండే మృగముల వచింప నాశ్చర్యము. అనేకములున్నవి కాబట్టి. వేట వచ్చేయుమటకు. ఆయరణ్యమునకు మృగయకు రండియని రాజుతోడ చెంచులు చెప్పిరి. అనగా మృగయావిహారమునకు రమ్మని పిలిచిరని భావము.

౧౯౭. సీ. కేసరి పిల్లకలు బట్టి కలాపట్టి సింగంబు బట్టితే కున్నదే బంటుగాను.
సెలపైవారసిలసుమ్ము సిలపైచి శరభంబు బరిమార్పకున్న నే బంటుగాను.
గండగుడ్డటెన వగ్రహము చెంచి గజంబు బడదోవకున్న నే బంటుగాను.
గండభేరుండ పక్షులనెత్తుటచ్ఛూర బలిజల్లకున్న నే బంటుగాను

౧౯౮. తే. గబ్బి బెబ్బులి దాకాల డెబ్బి విరియ బొవిరూపార్పకున్న నే బంటుగాను
లాచి గవిజొచ్చి యెచ్చు భల్లములగములు బడలు బాపకయున్న నే బంటుగాను.

టీక. కుసరి పిల్లకలు బట్టి కలాపట్టి సింగంబు. బట్టితే కున్నదే బంటుగాను. మెడ విరాదికే శవములుగ్ర బెంచుకొని. కూతలు వేయుచుగా సింహములను చేకొని నేనత్తైతే నే భటుడను గాను. సెలపైవారసిలసుమ్ము సిలపై చి శరభంబు. బరిమార్పకున్న నే బంటుగాను. నేనా జయముపార్శ్వపుములు తెగ మూర్ఛబోవునట్లు గా త్రేపి యెందు దిక్కాళ్ల మృగములను చంపకపోయినట్టైతినా నే భటుడను గాను. గండగుడ్డటెన వగ్రహము చెంచి గజంబు బడదోవకున్న నే బంటు

గాను. పరశుచేత నూసులంపకలు కొట్టి యేనుగు నుపతి తమకు నట్టుపడుయుక పోయినట్టైతినా నే భటుడను గాను. అవగ్రహమునగా యేనుగు నుసులు. వి. అవగ్రహో లలాటం స్యాదిత్యమరః. గండభేరుండ పక్షుల నెత్తుటచ్ఛూరబలిజల్లకున్న నే బంటుగాను. రెండుతలలు గలిగి యేనుగులదినే పక్షులను జంపి వాటి రొమ్ములయందలి రక్తము చేత నూదేవయోనివిశేషముల నుపహారముగా విక్రమముజేయక పోయినట్టైతినా నే భటుడను గాను. గబ్బి బెబ్బులి దాకాలదుబ్బి విరియ. మదించిన పెద్దవ్యాఘ్రము నాయెడమకాలిచేత నూదాని జబ్బలు విరిగేటట్లుగా. బొవిరూపార్పకున్న నే బంటుగాను. తన్ని జంపక పోయినట్టైతినా నే భటుడను గాను. లాచి. తొంగ్రించి. గవిజొచ్చి. కొండగుహలలోకి పోయి. అచ్చుపముల గములు. ఎలుగుబంట్లయొక్క గుంపులను. బడలు బాపకయున్న నే బంటుగాను. నేలపడవేయక పోయినట్టైతినా నే భటుడను గాను.

౧౯౯. వ. అని మృగారాతులక్రారాతులు పల్కింబులు బలికి మృగయావినోదం
బునకుం ప్రోత్సాహంబాపాదించిన సంబుష్టరుండలరి సన్నాహంబు వేటం జాటించినా.

టీక. అని. ఈప్రకారమనేక విధములుగాను. మృగారాతులు. మృగ. వన్యజంతువులకు. అరాతులు. శత్రువలైన షులువంటి. అక్రారాతులు. ఆచెంచులు. పల్కింబులు బలికి. ప్రతిజ్ఞలు బలికి. మృగయావినోదంబునకు మోదం బాపాదించిన. వేటవచ్చుటకు రాజునకు సంతోషము బుట్టచేసిన. పుష్టరుండలరి. ఆపుష్టరభూపతి సంతోషించి. సన్నాహంబు వేటం జాటించిన. వేటకొరకు ప్రయత్నము సకలమైనవారికి తెలియునట్లు పట్టణమందు ఘోషణము జేయించెను.

౨౦౦. సీ. అడగించు బోయిమ్ము హోసారపేయంబు జముడెక్కు కాసరస్వామి నైన
కూల్చబోయిమ్ము హరికుర్కరంబిల్లి కుముద్దులాయప్రకారువేసలినైన
కరచుబోయిమ్ము హరిక్రూరవేయకము విష్ణుశ్రీ ప్రేపెరగిరింత గిత్తనైన
పట్టుబోయిమ్ము హరిభక్షకంబు తెలుసంజాగన్నవానిసి వామ్యేకంబునైన

౨౦౧. తే. వనగప్రేరికాడుచిలుకుటమ్మచ్చిపచ్చి బురియము రదారడు కాలెడు మెరుపదిగ.

పిడుగుకలగూరగంపనెపెళ్లనలరు। నిడుదకుక్కలపట్టుపట్టెడలబట్టి

టీక. ఇష్ఠ్వపాసారమేయుంబు. ఈగొప్పకుక్క. జముడక్కరాపరస్వామియైన. యమధర్మరాజానాంబ్రోచూ సుండెయెనుబోతునైనప్పటికిన్ని. అదరించుబోబో. తగ్గుబడజేసును. ఇష్టావాకుర్కరంబు. ఈగొప్పకుక్క అజ్ఞీశు. వరుణునియొక్క. ముద్దలాయప్రకారుమెుసలినైన. ముకిపెప్పైనవాహనమైనప్పువంటికతినముగునర ముచైనప్పటికిన్ని. కూల్చుబోా. నేలపడకొట్టును. వరుణునివాహనము మెుసలియావటను. ఇష్టావాకాలి యుకవము. ఈగొప్పకుక్క. విష్ణ్రక్తి. శివునియొక్క. పేరు. గొప్పదైనప్పువంటి. పగిరింతగిత్తనైన. ప్రేతగతికలిగి నయెద్దునైనప్పటికిన్ని. కరుచుబో. పండ్లబట్టికొరుకును. శివుడువృషభవాహనుడాటను. ఇష్టావాభక్షకంబు ఈగొప్పకుక్క. తెంలుసంజగన్న. నైఋతియొక్క. మానిసివాత్మకంబనైన. మనుష్యరూపమైనపెద్దమృగమునై నప్పటికిన్ని. పట్టిబోగ్రబాంచుకొనును. నైఋతినరవాహనుడాటను. అనగ. ఈప్రకారముం జనులుపల్క గను. పులికాడు. చిలుకుటుమ్ము. అచ్చిపచ్చివిరిరంయుము. ఆరిద్రాడు. కాత్రేడు. మెరుప్పేదిగె. పిడుగున కగారగంప. అనుపేళ్లనలరు. అనేనామములచేతయొప్పియున్నట్టువంటి. నిడుదకుక్కల. గొప్పశునకములను. పట్టుపట్టెడలపట్టి. ఉర్లాంతంతురజ్జువులచేతచేకొని. త్రాళ్లపెండలకు గట్టిచేత బట్టుకొని యనుట. పైపద్యముతోా అర్థసమాప్తము.

—౨౦౨. తే. పరుసుకరసానదీసినపందిపోట్లు। భూరిభుజపీఠములయందుపొందుపరచి

పరికరంబులుబిగియించుచుభూపాలునగరియేలుబడివేటకాండ్రుమున్నెచినడవ॥

టీక. పరుసుకరసానదీసిన. ప్రతితీక్ష్ణోత్తేజితములైన. అనగాబిక్కిలికరుకుగారసానబట్టినట్టువంటి వనుట. పందిపోట్లు. బల్లెములను. భూరిభుజపీఠములయందు. భూరి. గొప్పలైనట్టువంటి. భుజపీఠములయందు. పీటలవంటిబాహువులయందు. అనగాభుజశిరస్సులయందనుట. పొందుపరచి. కుదురుగానుంచి. పరికరంబులుబిగియించుచు. వేటకుకావలసినసామగ్రితీసుకొని. భూపాలునగరియేలుబడివేటకాండ్రు. రాజప్రేరములలోసాకబడుచున్నవేగయిలు. అనగాపోషింపబడుచు

న్నవేటగాండ్రు. మున్నెచినడవ. ముందరచనుచుండగాను.

—౨౦౩. క. ఏలలుబాడుచుతగుబిలు। గోలలతోనునిసల్లప్రజలుగుములైనడవన్

నీలాంబరుడైవిభుడుద్వేలాశంకళావిరాజితేజినెక్కెన్॥

టీక. ఏలలబాడుచు. ఏలపదాలుబాడుచున్న. తగుబిలుగోలలలుగొనిన. వారివారికియుక్తమయినధనుస్సులున్నబాణములుతీసుకున్న. అల్లప్రజలుప్రసిద్ధమయినకాళ్లలవుం. గుములైనడవన్. గుంపులుగూడుకొని ముందరపోగాను. విభుడు. రాజున్ను. నీలాంబరుడై. నల్లనివస్త్రముధరించినవాడై. ఉద్వేలాశంకళావిరాజి. ఉద్వేల. హద్దుమీరినట్టువంటి. ఆశంకళా. శీఘ్రగతిచేతను. విరాజి. ప్రకాశిస్తున్నటి తేజిన్. గుఱ్ఱమును. ఎక్కెన్. ఆరోహించెను. నల్లప్రజలన్నపాఠమునందు. నలుపైనజనులనియర్థము.

—౨౦౪. క. ఎక్కినతుక్కనిచోటులదుక్కుచుగుఱ్ఱంబునడవదూరములగుమా

యిక్కలకువచ్చెనరపతి। పక్కణవాస్తవ్యసమితిపథమెఱుగింపన్॥

టీక. ఎక్కిన. అశ్వారోహణముచేసినతరువాత. తుక్కనిచోటదుక్కుచు. అడుగువేసినచోట తిరిగిఅడుగువేయక. అనగాపరుగుచేత. గుఱ్ఱంబునడవ. అశ్వముచనుచుండగా. దూరములగుమాయిక్కలకు. దవ్వైనమాయున్నచోటులకు. పక్కణవాస్తవ్యసమితి. పక్కణా. బోయపల్లెయందు. వాస్తవ్య. ఉంచున్నకిరాతులయొక్క. సమితి. సముదాయము. పథమెఱుగింపన్. దోవజూపగా. వచ్చెనరపతి. రాజేతెంచెను.

—౨౦౫. తే. వచ్చిమాయున్నపొలమెల్లవల్లెపైచు। చందమునజుట్టుకొనినబోసంధులేక

చలితచరణాంబులునుబరాసన్నదృష్టి। గలిగియుండితిమచటకాకవ్వలకరణి॥

టీక. వచ్చిమాయున్నపొలమెల్లవల్లెపైచుచందమునజుట్టుకొనిన. ఈప్రకారమెత్తుచుమున్నయరణ్యమంతటయున్నప్పుడుతాడువేసినట్టువలెనేకమ్ముకొనిన. పోసంధులేక. చననేడములేక. చలితచరణాంబులును. చలిత. కంపింపబడ్డట్టువంటి. చరణాంబులును. పాదములున్ను. పరాసన్నదృష్టి. పర. అ

న్నట్లుండు. ఆసన్న. పొందినట్టువంటి. దృష్టి. చూపున్నుగలిగి. శాకవ్రీలకరణి. కుకవ్రీలవలెనే. ఆచటయుండితిమి. అక్కడనిపపిసిస్త్రిమి. కుకవ్రీలున్న. చలితచరణంబులును. చలిత. తొట్రుపడ్డట్టువంటి. చరణవుల్లు. పద్యపాదములు న్న. అనగా తమకవిత్వమందునెచ్చుతప్పు చరణములున్న. పరాసన్నదృష్టి. పర. అన్యకవిత్వమందు. ఆసన్న. పొం దినట్టువంటి. దృష్టి. చూపున్నుగలిగియుండేవారుగనుక యిక్కడ ఆశాకవ్రీలవలెనని శబ్దమాత్రసాధర్మ్యముచేతను పవమానము గ్రహింపవలెను. వల్లెత్తాడనగా పాండిత్యయుద్ధముదలయినవాటికెల్లమ్ములకు తగిలించి పట్టుకొనేర జ్ఞుప్పేరు. అంతా

—౧౦౭. క. పవికల్పప్రదరంబున। నవనీపతి దుష్టిదుష్పురనబడసేసెన్

నవలాఘువమేర్పడకా। రవబాధకమొదలుగారె రాజులు తలపన్.

టీక. అవనీపతి. రాజు. పవికల్పప్రదరంబునన్. పవి. వజ్రాయుధముతొడను. కల్ప. సమానమైనట్టువంటి. ప్ర దరంబునన్. బాణముచేతను. దుష్టి. రురుమృగమును. నవలాఘువమేర్పడ. నవ. నూతనమైనట్టువంటి. లా ఘువ. లఘుత్వము. ఏర్పడన్. ప్రకటనగాగా. అనగా. యుక్తిలేమిగాననియర్థము. దుష్పురనబడసేసెన్. దుష్పు రని ధ్వనిగలిగిపతితముగునట్లుగా చేసెను. అదియెట్లనంటె. రాజులు. నరపతులు. తలపన్. విచారింపగా. శారవ బాధకుమొదలుగారె. శారవ. దుష్టిగములయొక్క. బాధకం. హింసజేయుటకు. మొదలుగారె. అగ్రగణ్యులు గారా. రండవపర్యాయము. శారవ. శారవమునెనరకమందలి. బాధకు. హింసపడుటకు మొదటివారనితా త్పర్యము. రాజాంతెనరకంధ్రువమనెన్యాయముచేతననియర్థాంతరము.

—౧౦౮. క. శిఖిధూమశ్యామలములు। ప్రఖరగరుద్దీపరభాసురములు దివ్యజ్వా

ముఖరితములు రాజశిలి। ముఖములు బహుపుండరీకముఖములవ్రాలెన్.

టీక. ఈపద్యమునం దున్న శ్లేషార్థము. తుమ్మెదలపర్యాయములున్ను బాణపర్యాయములున్ను కూడా. శిఖి- ధూమశ్యామలములు. శిఖిధూమ. అగ్నియొక్క పొగవలెనే. శ్యామలములు. నల్లనైనట్టువంటివిన్ని. ప్ర ఖరగరుద్దీపరభాసురములు. ప్రఖర. తీక్ష్ణమైనట్టువంటి. గరుత్. పింఛయీకెలయొక్కానున్న

రెక్కలయొక్కానున్న. దీపర. సమూహముచేతను. భాసురములు. ప్రకాశమానమైనట్టువంటివిన్ని. దివ్యజ్వా ముఖరితములు. దివ్యత్. ప్రకాశిస్తూనుండే. జ్వా. అల్లెత్రాటిచేతను. ముఖరితములు. మ్రోయింపబడ్డట్టువంటివిన్ని భ్రమరపర్యాయము దివ్యత్. ప్రకాశిస్తూనుండే. జ్యా. అల్లెత్రాటియొక్క. ముఖరిత. మోతవంటి ఝంకార ముగలిగినట్టువంటివి. రాజశిలీముఖములు. నరపతిబాణములున్ను. భ్రమరశ్రేష్ఠములున్ను. శిలీముఖశ బ్దము తుమ్మెదలయందున్ను బాణములయందుకూడా ప్రవర్తించును. బహుపుండరీకముఖములవ్రాలెన్. బ హు. అనేకములైనట్టువంటి. పుండరీక. పెద్దపులులయొక్కానున్న. తెల్లదామరలయొక్కానున్న. ముఖ ముల. మొగములయందున్న. ఉపరిభాగములయందున్న. వ్రాలెన్. ప్రవేశించెను. పుండరీకశబ్దము పె ద్దపులియందున్న పద్మమందుకూడా ప్రవర్తించును. అనగా. రాజబాణములు పెద్దపులులయొక్క ముఖముల యందునాటెననితాత్పర్యము. ఇక్కడ శిలీముఖపుండరీకశబ్దములరెంటియందున్న శ్లేషగలుగుటచేతను ప్రకృతమైన రాజబాణవ్యాప్తిసంబంధమైనయర్థముచెప్పుచూనుండగా. అప్రకృతమైన భ్రమరక. మలములని అర్థదివ్యతకము.

—౧౦౯. క. తారలుజెడనుడ్డీనా। దారగతులనెరపి గగనతలమున జవన

భేరుండములాస్యములని। పారముగా గెనియె రాజబాణపలంబుల్.

టీక. జవనభేరుండములు. వేగముగలిగినద్విశిరస్కగణభేరుండపక్షులు. గగనతలమున. ఆకాశస్థలమందు. ఉడ్డీనోదారగతులనెరపి. దిగువనుంచి పైకెగరడమనే. ఉదార. అతిశయమైన. గతుల్. నెరపి. గమనము లుచేసి. ఉడ్డీనమనగా పక్షులుక్రిందనుంచి పైకియెగిరె గతివిశేషము. రాజబాణపలంబుల్. నృపశిలీము- ఖాగ్రములనెపండ్లను. ఫలమనగా బాణాగ్రమున్ను పండున్ను. ఆస్యములన్. నోళ్లచేతను. తారలు జెడ. నల్లగుడ్లుపెలికురకగా. అపారముగా గెనియె. అంతములేనట్లుగా గ్రహించెను. భేరుండపక్షు లు రాజబాణములనెపండ్లనుకడుపునిండ గుటుకన్ మ్రింగెననితాత్పర్యము. అనగా రాజబాణ

ములుభేరుండపక్షులయొక్క ముఖములయందునాటినవని ప్రకృతార్థము. ప్రకృతమునన్నుపలశబ్దమందుశ్లేషచేత
నుశ్లిష్టరూపకము.

—౧౦౯. క. తులలేనిశైత్యములుచిరుబిలములబురడించుమొనలదెరిగినశరములే
పెల్లలములులాయంబులుగళములుపెనావండుండషండములబారించెన్.

టీక. తులలేని. సమానములేనట్టువంటి. శైత్యములు. వాడిగలిగినవిన్ని చల్లదనముగలిగినవిన్ని. చిరుబిలముల
బురడించు. సన్నటిరంధ్రములచేతనొప్పుచునుండె. మొనలన్. అంబులప్రేదలయందున్ని. నీళ్లపడియుల—
యందున్ని. పెరిగిన. వృద్ధిబొందినట్టువంటి. శరములే. బాణములనున్ని. ఉదకములనున్ని. పెల్లలములులా
యంబులు. అడవిదున్నపోతులు. గళములుపెనావన్. కుత్తుకలపట్టుకు. తుండషండములన్. తుండ. ము
ఖములయొక్క. షండములన్. సమూహములచేతను. బారించెన్. ఖండించుకొనెను. ప్రకృతము. రాజబా
ణములు అడవిదున్నలముఖములయందునాటెననిచెప్పుచున్నది. విశేష్యవిశేషణములయందున్ శ్లే
షగలుగుటచేతను. ఆనుబోతులుచల్లనినీళ్లు కుత్తుకలకానెటట్లుగాత్రావెననికవిప్రౌఢోక్తి.

—౧౧౦. క. నిరవధికదానవిద్యాపరఘనుడాఘనుడుదాతప్రస్థానవనే
చరమృగసముజాంగకములశరధిపృషత్కములసరభసంబునగప్పెన్.

టీక. నిరవధికదానవిద్యాపరఘనుడు. నిరవధిక. అంతములేనట్టువంటి. దానవిద్యా. త్యాగమనేచదువు
యందున్ని. ఇండ్లనేచెప్పెడుచదువులయందున్ని. అపరఘనుడు. రంజిల్లుమేఘుడైనట్టువంటిన్ని. పరఘనుడు.
శ్రేష్ఠుడైనట్టువంటిన్ని. దాత. త్యాగశీలుడైనట్టువంటి. ఆఘనుడు. ఆరాజున్నిమేఘుడున్ని. ప్రస్థానవనే
చరమృగసముజాంగకముల. ప్రస్థాన. బిక్కిలివాడినట్టువంటి. వనేచర. అరణ్యమందుసంచరించేటువం
టి. మృగ. వ్యాఘ్రాదిజంతువులయొక్క. సముజ. సమూహములయొక్క. అంగకముల. అవయ
వములను. శరధిపృషత్కముల. శరధి. అంబులపొదియందున్ని. సముద్రమందున్ని. పృషత్కముల.
బాణములచేతనున్ని. ఉదకబిందువులచేతనున్ని. సరభసంబునగప్పెన్. వేగముతోడకూడుకున్న

టట్లుగానాచ్ఛాదించెను. ప్రకృతము రాజబాణములు వనమృగములనుగప్పెననిచెప్పుచున్నది. విశేష్యవిశేషణము
లయందున్ శ్లేషగలుగుటచేతను. మేఘము ఉదకబిందువులచేత వనమృగములగప్పెనని అప్రకృతార్థముకవిప్రౌ
ఢోక్తివల్లగలిగినది.

—౧౧౧. క. సమయించెఖడ్గములఖడ్గములం గఠోరాచ్ఛభల్లగణములజగతీ
రమణుడుదుర్గాహావనద్రుమకఠోరతరాచ్ఛభల్లగణములగప్పెన్.

టీక. జగతీరమణుడు. రాజు. దుర్గాహావనద్రుమ. దుర్గాహ. పొందకూడనట్టువంటి. వనద్రుమ. అరణ్యభూ
మియందు. ఖడ్గముల. కత్తులచేతను. ఖడ్గములన్. మృగవిశేషములను. సమయించె. సంహరించెను. కఠో
రాచ్ఛభల్లగణముల. కఠోర. కఠినమైనట్టువంటి. అచ్ఛ. స్వచ్ఛమైన. భల్ల. బాణములయొక్క. గణముల. స
మూహములచేతను. కఠోరతరాచ్ఛభల్లగణములన్. కఠోరతర. మిక్కిలిభయంకరమైన. అచ్ఛభల్ల. ఎలుగు
బంట్లయొక్క. గణముల. గుంపులను. గప్పెన్. ఆచ్ఛాదించెన్.

—౧౧౨. వ. అయ్యాఖేటంబుశాధితపశుప్రసరంబుగావునయజనవాటంబును ద్వైవిప్రధా
నంబుగావునసుకవిప్రబంధంబును భంగదుర్నిరీక్ష్యంబుగావునపయోనిధానం
—౧౧౩ బునునఖండధర్మంబుగావునకృతయుగంబును విరూఢబుశ్వశృంగంబుగావు
నవిభండకాశ్రమంబును శిథిలీకృతాచ్ఛభల్లంబుగావునప్రభగ్నసంగ్రామంబును
—౧౧౪ కుంతీష్ఠవిహారయోగ్యంబుగావునపాండురాజార్జవంబును నష్టసింహాబలం
బుగావునభీమసేనోత్సాహంబును నపాస్తసింధురాజంబుగావునఫల్గు
—౧౧౫ ణసప్రతిజ్ఞయునికుంచితపంచకంబుగావునరాజనగరంబును నిశ్శబ్దితగవయం
బుగావునకుంభకర్ణసంరంభంబును నప్రకాశితపుండరీకంబుగావునశిశిర
కాలంబుననుకరించెనప్పుడు.

టీక. అయ్యాఖేటంబు. ఆవేట. శాధితపశుప్రసరంబుగావున. శాధిత. హింసింపబడ్డట్టువంటి. పశు. మృ

గములయొక్క. ప్రసరంబు గాఁబోలె. సమూహము కలిగినదిగనుక. యజనవాటంబును. యజ్ఞప్రదేశమునను కరిం
చెననిసర్వత్ర అర్థము. యజ్ఞవాటమున్ను హింసింపబడ్డప్పువంటి ఛాగపశుసమూహము గలదాటను.
ధ్వనిప్రధానంబు గాఁబోలె. ధ్వని. కిరాతులయొక్క ధ్వానమనే. ప్రధానంబు గాఁబోలె. ముఖ్యమైనదిగనుక. సుకవిప్రబం
ధంబును. వస్తువర్ణించేవాడియొక్క కృతినిన్ని. సుకవిప్రబంధమున్ను శబ్దార్థగతమైన ధ్వనిప్రధానముగాఁగల
దాటను కవయతివర్ణయతీతికవి అని. భంగదుర్లక్ష్యంబు గాఁబోలె. భంగ. వృకములాయనము చేతను. దుర్లక్ష్యం
బు గాఁబోలె. చూడఁగూడనిదిగనుక. పయోనిధానంబును. సముద్రమున్ను. సముద్రము. భంగ. కరల్లోలచేత
ను చూడశక్యముగానిదాటను. అఖండధర్మసంపన్నంబు గాఁబోలె. అఖండ. సమగ్రమైనప్పువంటి. ధర్మ
ధనుస్సులయొక్క. సంపన్నంబు గాఁబోలె. సమృద్ధమైనదిగనుక. క్షేత్రయుగంబును. ప్రథమయుగమున్ను
కృతయుగము సమగ్రమైన ధర్మముచేతను సమృద్ధమైనదాటను. నిరూఢఋశ్యశృంగంబు గాఁబోలె.
నిరూఢ. ప్రసిద్ధములైన. ఋశ్య. అశ్వాకారములయిన త్రివిషాణములు గలమృగములయొక్క. శృంగం
బు గాఁబోలె. కొమ్ములు గలిగినదిగనుక. విభండకాశ్రమంబును. విభండకమునితపోనివాసస్థానమునున్ను.
విభండకాశ్రమము ప్రసిద్ధమైన ఋశ్యశృంగమహాముని గలదాటను. ఋశ్యమనఁగా అశ్వాకారమై—
మూఁడుకొమ్ములు గలమృగము. శిథిలీకృతాచ్ఛభల్లంబు గాఁబోలె. శిథిలీకృత. నశింపచేయబడ్డప్పువం
టి. అచ్ఛభల్లంబు గాఁబోలె. ఎలుగుబంట్లు గలదిగనుక. ప్రభగ్నసంగ్రామంబును. పరాభవము
నొందినయుద్ధమున్ను. ప్రభగ్నసంగ్రామము. శిథిలీకృత. ఖండింపబడ్డప్పువంటి. అచ్ఛ. నిర్మలమై
న. భల్లంబులు. బాణములు గలదాటను. కుంతీప్రవిహారయోగ్యంబు గాఁబోలె. కుంతి. ఈటెలు గలిగి
నవారులయొక్క. ఇచ్ఛ. యథేష్టమానట్లుగాను. విహారయోగ్యంబు గాఁబోలె. సంచరింపనర్హ—
మైనదిగనుక. పాండురాజార్జవంబును. ధర్మరాజుతండ్రియొక్క రుజుగలిగినిన్ని. పాండురాజార్జవ
ము కుంతీదేవికిం బ్రవిహారయోగ్యమైనదాటను నష్టసింహబలంబు గాఁబోలె. నష్టనాశ
నముచేయబడ్డ. సింహ. కంఠీరవములయొక్క. బలంబు గాఁబోలె. సత్వము గలిగినదిగనుక. భీమసే

నోత్సాహంబును. వడముడియొక్క యుద్యోగమున్ను. భీమసేనోత్సాహము. నష్టనాశనముచేయబడ్డ. సింహబ
లుడనేకీచకుడు గలదాటను. అప్రాప్తసింధురాజంబు గాఁబోలె. అప్రాప్త. పొగొట్టబడ్డప్పువంటి. సింధుర. ఏనుగులు
న్ను. అజ. మేండమేకలున్ను గలదిగనుక. ఫలితార్జునప్రతిజ్ఞయు. ఫలిత. పండినప్పువంటి. అర్జున. కవ్విడి
యొక్క. ప్రతిజ్ఞయు. శపథమున్ను. అర్జునుని ప్రతిజ్ఞయు. అప్రాప్త. పొగొట్టబడ్డప్పువంటి. సింధురాజంబు. సైం
ధవుఁడు గలదాటను. నికుంచితవంచకంబు గాఁబోలె. నికుంచిత. వంచింపబడ్డప్పువంటి. వంచకంబు గాఁబోలె. నక్క
లు గలిగినదిగనుక. రాజనగరంబును. నరపతియొక్క పట్టణమున్ను. రాజనగరము వంచింపబడ్డప్పువంటి—
ధూర్తజను గలదాటను. నిశ్శేషితగవయంబు గాఁబోలె. నిశ్శేషిత. చలింపబడనప్పువంటి. గవయంబు గాఁబో
లె. గోసదృశమృగములు గలిగినదిగనుక. కుంభకర్ణసంరంభంబును. ఘటశ్రుతివిజృంభణమున్ను. కుంభక
ర్ణసంరంభము చలింపచేయబడనప్పువంటి గవయుఁడనేవానరుఁడు గలదాటను. అప్రకాశితపుండరీకంబు
గాఁబోలె. అప్రకాశిత. ద్యోతింపబడనప్పువంటి. పుండరీకంబు గాఁబోలె. పెద్దపులులు గలిగినదిగనుక. శిశిరకా
లంబును. హేమంతసమయమున్ను. శిశిరకాలము ప్రకాశింపబడనప్పువంటి. పుండరీక. తెల్లదామర
లు గలదాటను. కుంభావివకర్ణౌయస్య సః అని. ఈవేటయిన్నాపైన చెప్పినవాటిని అనుకరించెనని సర్వత్ర
శ్లేషమాత్రసాధర్మ్యము.

—౧౮౫॥ క॥ ఓలములువెదకి పక్కణపాలురు దరువుంటయు తల్లిప్రజలుద్ధురజం
ఘాలురుగాఁ బరచిరి పారోకందగులుబడితి బోవారలకున్॥

టీక. పక్కణపాలురు. కిరాతులు. ఓలములువెదకి. మరుఁగుచోట్లనన్వేషించి. తరువుంటయు. తొలఁగాను
తల్లిప్రజలు. తమపెద్దవాండ్లైనమృగములు. ఉద్ధురజంఘాలురుగాఁబోలె. ఉద్ధుర. అతిశయమైన.
జంఘాలురుగాఁబోలె. పిక్కసత్తువ గలవారుగనుక. పరచిరి. వెళ్లిరి. పారోకందగులుబడితిబోవా
రలకున్. నేను పరుగెత్తలేక నా కిరాతులకు చిక్కితిని.

—౧౮౬॥ క॥ ననునంతచిత్రవర్ణుఁడు గనచంపక తెచ్చి పతికిఁ గైకానుకగా।

సెవరించిరి శబరసుతుల్ । విను రాజద్విట్ప్రమోదకరి గెం దిరిగెన్॥

టీక. నను నంత చిత్రవర్ణుడగన. అంత టను శబలమైన వన్నెగలవాడగునుకనుక నన్ను. చంపక తెచ్చి. వధింపక తీసుకొని వచ్చి. పతికి. రాజునకు. కైకానుకగా సెవరించిరి శబరసుతుల్. శబరసుతుల్. కిరాతులు. కైకానుకగా సెవరించిరి. పాసుస్తాపహారముగా నిచ్చిరి. విను. ఆకర్ణింపుమీ ఓయి బిడారణ్యకుడా. రాజద్విట్ప్రమోదకరి గెందిరిగెన్. ఆ వృకంరు బిడా చనరపతి బుద్ధి ప్రవర్తింపక నిలిచెను. తనపట్టణమునకు మల్లి నవాడాయెను.

—౧౯. వ. తిరిగి మృగము బిలాళా కటకంబగు కటకంబునకు వచ్చి రాజు యువరాజు

నకు నన్నిచ్చె నిచ్చిన నచ్చెలువ్రేండు నన్ను గన్న నందనుకంటె నగణ్యకారుణ్యం

—౧౯౧. బున రక్షించెనట్లు కుక్షిద్రక్షితుండనై యుండి యంతఃపురంబున వాసగృ

హంబునందు యువరాజోక్తరుండును పవ్వళించియుండె నేనునందు తల్పమిపం

బున నుండితి నర్ధరాత్రంబున.

టీక. తిరిగి. ఆప్రకారము వేటసాలించి మరలి. మృగము బిడాళాకటకంబగు. మృగముబిడాళా. భూకాంతకు. కటకంబగు. కంకణమైనట్టు వంటి. కటకంబునకు వచ్చి. పట్టణమునకేతెంచి. రాజు యువరాజునకు నన్నిచ్చెన్. ఆ నరపతి తన తర్వాతివాడైన తమ్మునికి నన్నొసంగెను. ఇచ్చినన్. ఇయ్యగానె. అచ్చెలువ్రేండు. ఆ యువరాజు. నన్ను. మృగము గుట్టన్ను. కన్న నందనుకంటెన్. తన యౌరసుడగు కొడుకు కంటెను. అగణ్యకారుణ్యంబున రక్షించెన్. అతిశయమైన దయచేత పోషించెను. అట్లు కుక్షిద్రక్షితుండనై యుండి. ఆప్రకారము రాజుచేత పోషింపబడ్డవాడనై యుండ్డైజేసి. కుక్షిత్. ఆనగారాజు. అంతఃపురంబున. లోపలిమేడలో. వాసగృహంబున. పడకటింటిలోను. యువరాజోక్తరుండును పవ్వళించియుండ. రాజు తర్వాతివాడు కూడే శయనించియుండగా. నేనునుం దల్పమిపంబున నుండితిన్. నేనున్ను ఆయువరాజుదగ్గెర నుంటిని. అర్ధరాత్రంబున. ఆనిశీథసమయమందునను.

—౨౦. క. ప్రతిగర్జిత సరభస్మ। యతికంపజ్జంతు హృదయమై నిర్భిన్న

శ్రుతి హర్ష్యపుటమై విద్యు। ద్ద్యుతిశాంత ధ్వాంతమగుచు మొకయురుము రమెన్॥

టీక. ప్రతిగర్జిత సరభస్మ. ప్రతిగర్జిత. ఖరులు ధ్వనిచె సుప్తాసుండె. శరభమ్మ. సింహాముగలిగిన దేమై. అతికంపజ్జంతుహృదయమ్మ. అతికంపత్. మిక్కిలి చలిసుస్తాప్రండెపువంటి. జంతు. ప్రాణులయొక్క. హృదయమ్మ. చిత్తముగలిగినదై. నిర్భిన్నశ్రుతిహర్మ్యపుటమ్మ. నిర్భిన్న. పగిలిపోబడ్డట్టువంటి. శ్రుతి. కర్ణములయొక్కయున్న. హర్మ్యత్. రుమ్ములయొక్కయున్న. పుటమ్మ. ధ్వనియము గలిగినదై. విద్యుద్ద్యుతిశాంతధ్వాంతమగుచు. విద్యుత్. మెరుపులయొక్క ద్యుతి. కాంతిచేతను. శాంత. అణగినట్టువంటి. ధ్వాంతమగుచు. చీకటిగలిగినదై. ఒకయురుము రమెన్. ఒకమేఘగర్జనమాయెను.

—౨౧. మ. తనకర్ణంబులకెంతెంరరాఘున నినాదంబూర్జితామోదనం

బొనరింపన్ ముఖమైత్రి వానకురియ నార్యాపర్వతాధిత్యకా

వనులన్ సద్వనులం గులప్రభులతో వర్తింతుగాయంచుబా

ష్పనిరుద్ధాక్షుఁడనై సఖా మను జబాష్పంబర్తింబర్తిన్॥

టీక. ఆఘున నినాదంబు. ఆమేఘగర్జనము. తనకర్ణంబులకెంతె. తనచెవులకెపుడూ. ఊర్జితామోదనంబు నరింపన్. ఊర్జిత. వృద్ధిబొందబడ్డట్టువంటి. ఆమోదనంబు. సంతోషమునను. ఒనరింపన్. చేయగాను. ముఖమైత్రి. వదనసౌన్దమునముజేసి. వానకురియ. వర్షము వర్షింపగా. ఆరామ్య. కటకటా. పర్వతాధిత్యకావనులన్. పర్వత. కొండలయొక్క. అధిత్యకావనులన్. ఊర్ధ్వప్రదేశములందుండున్న. సద్వనులన్. సత్. శ్రేష్ఠములైన. వనులన్. అరణ్యములయందున్న. కులప్రభులతో. అన్వయస్వాములతోకూడా. వర్తింతుగాయంచు. సంచరింతునుగదాయని. బాష్పనిరుద్ధాక్షుడనై. బాష్ప. కన్నీళ్లచేతను. నిరుద్ధ. అడ్డగింపబడ్డట్టువంటి. అక్షుడనై. నేత్రములుగలవాడనై. సఖా. ఓయిబిడారణ్యకుడా. మనుజబాష్పంబర్తిన్. మనుష్యవాక్యతో మాట్లాడితిని. పర్తిన్. అట్లామాట్లాడగానే.

—౨౨. చ. వినియువరాజు తత్సరసవిహ్వలుడై సదనంబునన్ వెసన్

గనుగొని రెంసు నీ మృగము తావినెయురువి విహారింప రిందవాజ

ప్పను విన గూడునే మనుజభాషల నిప్పుడు నద్భుత ధ్వనిన్
బనివడి పేర్చి పేర్చి గతెలు పందగు నీ యరుదెల్ల వారికిన్॥

టీక. విని యువరాజు. ఆనరపతి తమ్ముడు నా పల్కు నాలించి. త్రాసరస విహ్వలుడై. త్రాసరస. భయరసము చేతను విహ్వలుడై. విహ్వలుడై. అనగా యేమి తోచకయున్నవాడై. సదనంబునకేగ నుంగొని. యింటివైపు దిక్కులం జూచి. ఏను నీ మృగము కాదని యురులు విహారింపరిందు. నేనున్న యీ పొలమున దరిమి కానియున్న ... సంచరింపరు. మనుజభాషల నిప్పుడు నద్భుత ధ్వనిన్. ఈ మృగము మనుష్యవాక్కుల చేతనా ... శ్చర్యమైన స్వనముననె. పనివడి పేర్చి పేర్చి. గొప్పగా నరచెను. చెప్పను విన గూడునే. మాటపలుక శక్యమగునా. చెవుల నాలింప శక్యమగునా. ఎన్నడైనా యిట్లా మృగము మనుష్యభాషతో పల్కుటము గలదా యిది ఆశ్చర్యము. పేగతెలు పందగు యీ యరుదెల్ల వారికిన్. తెల్లవారికి నప్పుడు యీ యాశ్చర్యము సకలమైన వాండ్లకున్ను తెలుపవలెనని తలంచి పవాడాయెను.

— ౧౩. క. ఆనితడు వ్వేగ వేగిన దనుకా పుష్కరసరేశు తమ్ముడు నెమ్మిన్
గనుగూర్క వేరచి యొకలా గున నంతయు దైవచింతకుల కెరుగించెన్॥

టీక. ఆనితడు వ్వేగ. ఈ ప్రకారము తలంచి దేహము పరితాపమందగా. వేగిన దనుకా. తెల్లవారినదాకా. పుష్కరసరేశు తమ్ముడు. పుష్కరరాజు కనుజుడైన యువరాజు. నెమ్మిం గనుకూర్క వేరచి. నిశ్చలముగా నేత్రము మూయుటకు భయపడి. ఒకలాగునన్. ఒకవిధముగాను. అంతయు దైవచింతకుల కెరుగించెన్. ఆ వృత్తాంతమంతయు మంత్రులు జ్యోతిష్కులైనవారికి తెలియజేసెను.

— ౧౪. క. ఎరుగించి మృగమెక్కడ తరనే తన్మనుజభాషిత మది యెక్కడయే
తెరగో యే యుత్పాతము పెరగయ్యెడునని నవ్వి విద్విష్టింపవే॥

టీక. ఎరుగించి. తెలియజేసి. మృగమెక్కడ. జింక యే ప్రదేశమందు. తరనే తన్మనుజభాషితమెక్కడ. ఇట్లువంటి సమయమందు యీ మనుష్యవచనము పలుకుటెట్లు. ఏతెరగో. ఏవిధమో. ఏ యుత్పాతము. ఏకీడో. పెరగయ్యెడునని. ఆశ్చర్యము పొందుచున్నదని యువరాజు పలుకగా. నవ్వి విద్వ

ప్రతిజ్ఞించి పలికి. విద్వచ్ఛ్రేష్ఠులైన జ్యోతిష్కులు హాసించి యేమో చెప్పుచున్నారు.

— ౧౫. క. యువరాజుం జూచి ధరణీ ధవనందన యేల వెరచెదవు మృగజాతుల్
పవ లూరకుండు నిశ నవ నవభంగిన్ మనుజభాషణంబులు పలుకున్॥

టీక. యువరాజుం జూచి. జ్యోతిష్కులా పుష్కరుని తమ్ముని గనుంగొని. ధరణీధవనందన. రాజకుమారుడా. ఏల వెరచెదవు. ఏమి నిమిత్తము భయపడెదవు. మృగజాతుల్. కురంగసంతతులు. పవ లూరకుండు. దివాకాలమందు తూష్ణీంభావముగా నుండును. నిశ. రాత్రులయందు. నవనవభంగిన్. క్రొత్త క్రొత్తలుగా. మనుజభాషణంబులు పలుకున్. మనుష్యలపితములు వచించును. నరసంచారవిహీనోర్వరన్. మనుష్యులు విహారము చేయని భూమియందు యిట్లా పల్కనసాధ్యమందు అర్థసమాప్తి చేసినాడు.

— ౧౬. క. నరసంచారవిహీనోర్వర నని చెప్పుటయు భయము వదలి నృపాలా
వరజుడు నను విడిపించెన్ కరుణాపరుడై దురంతకాంతారములన్॥

టీక. నరసంచారవిహీనోర్వర నని చెప్పుటయు. మనుష్యులు మెలగని స్థలమందు పల్కునని విద్వాంసులు పల్కగాను. భయము వదలి నృపాలావరజుడు. రాజు తమ్ముడైన యువరాజు భీతి విడిచి. దురంతకాంతారములన్. తుదముట్టని మహారణ్యములయందు. కరుణాపరుడై. దయగలవాడై. నన్ను విడిపించెన్. నన్ను వదలిపెట్టించెను.

— ౧౭. క. ఇది నాకు నేడు కాదమ్మ దలంగలదనుచు తెల్లముగ మృగము జగ
ద్విదితుండగు నెయ్యునకా ర్తదశం దడవి వినిపించెన కథ జెప్పెన్॥

టీక. ఇది నాకు నేడు కాదమ్మ దలంగలదనుచు. కాబట్టి యీ యవస్థ నాకు నేటిదినమందే కాదు. అమ్మదలం గలదనుచు. మునుపున్నదని. తెల్లముగ. విశదముగాను. మృగము. జింక. జగద్విదితుండగు. జగత్. లోకముచేత. విదితుండగు. తెలియబడ్డట్టువంటి. అనగా జగత్ప్రసిద్ధుడైన. నెయ్యునకు. చెలికానికి. ఆర్తదశన్. కష్టమైన యవస్థచేతను. తడవి వినిపించెన కథ జెప్పెన్. ... దనముచేత తన వృత్తాంతము తెలియజేసెను. తడవి వినిపించి చెలినకుతు

—౭౭. క. అతివేలచింతనంతఃపేతమతి లోనెరసి సరసి వెలువడి మంద
స్థితి చాయఁ జూచుచు నెయ్యుని ప్రతిమదయాశరధి మందరకుఁడేతెంచెన్.

టీక॥ అంతట. అటుమీఁదటను. అతివేలచింతన్. అతివేల. మేరదాఁటినట్టి. చింతన్. విచారముచే తను. పేతమతి లోనెరసి. మనస్సునవ్యథకలిగి. సరసి వెలువడి. తానున్నకొలను బయలువెళ్లి. మందస్థితి. తిన్నఁగాను. చాయఁ జూచుచు. తానున్నచోటికి అన్నిబాటలున్నచోటికి సరిగాదృష్టించుకొని. అప్రతిమదయాశరధి. అప్రతిమ. సాటిలేనట్టి. దయా. కరుణకు. శరధి. సముద్రుఁడైనట్టి. మందరకుఁడు. తాఁబేలు. ఏతెంచెన్. హిరణ్యకలఘుపతనకచిత్రాంగదుల దగ్గిరికి వచ్చెను

—౭౮. క. ఏతెంచిన భీతివినిర్ఘాతహతిం ధృతినగంబు వ్రయ్యలుగాఁ జిం
తాతంతుబద్ధమానసుఁడై తత్తరపెసఁగ మూషకాగ్రణి పలికెన్.

టీక. ఏతెంచిన. ఆ మందరకుఁడు రాఁగానే. భీతివినిర్ఘాతహతిన్. భీతి. భయమనుట. వినిర్ఘాతహతిన్. పిడుగు దెబ్బచేతను. ధృతినగంబు. ధృతి. ధైర్యమనుట. నగంబు. పర్వతము. వ్రయ్యలుగా. బద్దలుగా పగిలిపోఁగా. అనఁగా భయముచేత ధైర్యముపడి. చింతాతంతుబద్ధమానసుఁడై. చింతా. విచారమనుట. తంతు. త్రాటిచేత. బద్ధ. కట్టఁబడ్డట్టి. మానసుఁడై. చిత్తముగలవాఁడై. అనఁగా చింతాక్రాంతుఁడై. తత్తర పెసఁగ. తొందరగా. మూషకాగ్రణి పలికెన్. ఎలుకలరాజైన హిరణ్యకుఁడు మందరకునిఁ జూచి భాషించెను. వి. ఉందురుర్మూషకోప్యాఖు రిత్యమరః॥

—౭౯. చ. అరయ నుపాయపారగుఁడవయ్యు నయోదధివయ్యు సంతత
స్థిరమతివయ్యుఁ గానిపని చేసితి నర్మసఖా మృగంబు నీ
కరటము నేను నెప్పటికిఁ గాల్లలవారము చిక్కమీరిఁక
ట్టురుగతి నీకు లేదిచటి కుద్ధతుఁడా మృగయుండు వచ్చినన్.

టీక. అరయ నుపాయపారగుఁడవయ్యు. ఉపాయంపుటోనెర్పులయందు సముద్రుఁడవయ్యున్.

నయోదధివయ్యు. నీతిసముద్రుఁడవయ్యున్. సంతతస్థిరమతివయ్యు. సంతత. ఎల్లప్పుడున్ను. స్థిరమతివయ్యు. నిశ్చలచిత్తుఁడవయ్యున్. కానిపనిచేసితి నర్మసఖా. ఓయిప్రియుఁడవైనచెలికాఁడా చేయరానికార్యము సల్పితివి. మృగంబు. ఈజింకయున్ను. ఈకరటము. ఈకాకమున్ను. నేనును. మూషకమైన నేనున్ను. మేము ముగ్గురమున్ను. ఎప్పటికాల్లలవారము. ఏతరియందున్న పరుగెత్తగలవారము. చిక్కమీరిక. ఏటువంటివారికి దొరకము. ఇట్లురుగతి నీకులేదు. ఈప్రకారము మావలె పరువెత్తుటకు శీఘ్రగమనము నీకులేదు. ఇచటి కుద్ధతుఁడా మృగయుండు వచ్చినన్. ఇప్పుడికాచెడువాఁడైన కిరాతుఁడేతెంచినట్లయితే. మేముపెళ్లగలము. నీవేపెళ్లలేవనితాత్పర్యము.

—౮౦. చ. అతివిమలాత్ముఁడైన సఖునందును బెంపొనరించు ధారుణీ
పతివరునందు భూరిగుణబంధురమైన కళత్రమందును
న్నతనయతత్వశాలియగు నందనునందు మనంబు జొన్పియా
గతబహుదుఃఖముల్ దొరుఁగఁగాదె విచారధురీణుఁ డుర్వరన్.

టీక॥ అతివిమలాత్ముఁడైన. అతివిమల. మిక్కిలి స్వచ్ఛమైన. ఆత్ముఁడైన. మనస్సుగలిగినట్టి. సఖునందును. చెలికానియందున్ను. పెంపొనరించు. వృద్ధిబొందఁజేసేటి. ధారుణీపతివరునందు. రాజశ్రేష్ఠునియందున్ను. భూరిగుణబంధురమైన. భూరి. అధికమైన. గుణ. శ్రేష్ఠగుణములచేతను. బంధురమైన. ఒప్పుచున్నట్టి. కళత్రమందు. భార్యయందున్ను. ఉన్నతనయతత్వశాలియగు. ఉన్నత. అధికమైన. నయతత్వ. నీతిశాస్త్రముచేత. శాలియగు. ఒప్పుచున్నట్టి. నందనునందు. కొమారునియందున్ను. మనంబుజొన్పి. మానసంబును జెందించి. ఆగతబహుదుఃఖముల్. ఆగత. వారికి ప్రాప్తమైన. బహు. విస్తారమైన. దుఃఖములచే. వ్యసనముచేతను. విచారధురీణుఁడు. యోచనపరుఁడైనవాఁడు. ఉర్వరన్. భూమియందు. దొరుఁగఁగాదె. మునుఁగఁడా. అనఁగా పుత్రమిత్రకళత్రాదులకు ప్రాప్తమైన దుఃఖములలో తాను మునుఁగునని భావము.

—౮౧. చ. అనునెడ వేటకాఁడదయుఁడప్పు డుపస్థితుఁడైన నెవ్విమా
ననమున నేపొసమెత్త మృగనాథుఁడు బెగ్గిలినన్ హిరణ్యకుం

అనునంతవాక్యములె మెరయ నచ్చటనంఘ్రిపరీతవాగురం

బునియంతలూపెసి మందరకుఁ డారియుద్ధాంయ దలంట్యైనయ్యెడన్.

టీక. అనునెడ. ఇట్లాహిరణ్యకుఁడు మందరకునితొ చెప్పెసమయమునందు. వేటకాఁడదయుఁ డప్పుడుపట్టినవాఁ

డైన. అదయుఁడు. నిర్దయుఁడైన. వేటకాఁడు. లుబ్ధకుఁడు అరుష్టితుఁడైన. సమీపమునకురాఁగానె. దైన్యమానవము

నను మానసమెత్త. దైన్యము. దీనత్వము ఆననము న. ముఖమందు. మోసుమెత్త. మొలకలు బుట్టఁగా. మృగనాథు

డుచెల్లిరనే. చిత్రాంగదుఁడు భయపడఁగను. హిరణ్యకుఁ డుమమాష్టకము. అనునంతవాక్యము లెమెరయ. ఊరెఁడ

ప్రేమాటలు బలుకుచున్న. అచ్చట నము. అకిరాతుఁడు వచ్చెంతలోనె. అంఘ్రిపరీతవాగురన్. అంఘ్రి. చిత్రాంగ

దునిపాదములకు. పరీత. చుట్టుకున్నట్టువంటి. వాగురన్. వలను. తునియలుజేసి. తునకలుగాచేదించి. మంద

రకుఁడారి. మందరకుఁడ్ని విడిచి. యుద్ధాయ దలంట్యైనయ్యెడన్. ఆసమయమందుమెవరిదారి వనువారుపోయి 8.

—౩౩. క. జలచరుఁడు గనవరత్వరనిలచెరావంజీవనేకనెప్పటిచెంగాని

ర్గళితగమనేచ్ఛ కచ్ఛపకులనాథుఁడు శరమున ముడుచుకొనియుండుటయున్.

టీక. జలచరుఁడు గన. తాబేలు అందుకయందు తిరుగులాడెదిగనుక. వరత్వరన్. మిక్కిలివేగముచేతను. ఇలచెరావం

జీవనేక. భూమియందు జనుటకు సామర్థ్యము లేక. ఎప్పటిచొ. తానున్నస్థలమందే. నిర్గళితగమనేచ్ఛ. నిర్గళి

త. జారిపోబడ్డట్టువంటి. గమనేచ్ఛ. పోవుటవనెకాంక్షచేతను. అనగాపోవనిచ్ఛలేక. కచ్ఛపకులనాథుఁడు. కమ

ఠకులశ్రేష్ఠుఁడైన మందరకుఁడు. శరము ముడుచుకొనియుండుటయున్. తనశిరము లోపలికి యాకుంచనముజేసి

కొనియుండెను.

—౩౪. క. పరిసరకిరాతహస్తపరిరక్షితమృగము జూచిదారుణచింతా

పరితప్తుండగు మృగయుఁడు మరుగుచునెచ్చోటమువారార్తమాత్రముననె.

టీక. పరిసరకిరాతహస్త. ఆప్రకారముపల విడిపించుకున్నది. గాఢత్వరబరచిన. అతివేగముచేతపారిపోయి

నట్టువంటి. మృగమును జూచి. జింకనుకనుగొని. దారుణచింతాపరితప్తుండగు. దారుణచింత. అతిశయ

మైనమనసారా విచారముచేత. పరితప్తుండగు. మిక్కిలితపింపబడ్డట్టువంటి. మృగయుఁడు. వేటకాఁడు. మరు

గుచు. దారియుంచున్న. ఆచోటమువారార్తమాత్రముననె. అక్కడరెండుఘడియలున్నవాఁడాయెను.

—౩౫. చ. అట్లుండి మందరమందరకుంగాంచిపట్టుకొని తాటంగట్టుకొనివింటి

కొప్పునంబట్టుకొని విన్ననైనమొగంబునతిరిగియరుగుచుండెనప్పుడుహి

రణ్యకలఘుపతనకచిత్రాంగదులంతంతననుసరించిచనుచుండిరందుండు

రుపురందరుండుతనలోన.

టీక. అట్లుండి. అప్రకారమున్నవాఁడై. మందరమందరకుంగాంచి. తనప్రాణభాగమందున్నతాబేలును

జూచి. పట్టుకొని. గ్రహించి. త్రాటంగట్టుకొని. రజ్జువుతో మందరకుని బంధించి. వింటికొప్పునంబట్టుకొని

ధనుస్సుకొననుతగిలించుకొని. విన్ననైనమొగంబున. చిన్నబోయినముఖముతోడను. తిరిగియరుగుచుండె.

మరలితనవివాసమునకు పోవుచుండెను. అప్పుడు. ఆసమయమందు. హిరణ్యకలఘుపతనకచిత్రాం

గదులు. ఎలుకయు. కాకము. జింకయు. ముగ్గురున్ను. అంతంతననుసరించిచనుచుండిరి. అంతటంతటను

వెంబడించుకొని పోవుచున్నవారైరి. అందుండురుపురందరుండుతనలోన. ఆముగ్గురిలో మహాషకం

శ్రేష్ఠుడైన హిరణ్యకుండు తనమనస్సులోనేమనిచింతిస్తున్నాడు

—౩౬. ఆ. అంబురాశిపారమైననుగనవచ్చు నిశ్చయింపవచ్చు నింగిపొడవు

బ్రహ్మమిట్టిదనుచుపలుకంగనగుసుహృ ద్విరహమింతయనుచు తెలియరాదు.

టీక. అంబురాశిపారమైననుగనవచ్చు. సముద్రముయొక్క తుదసైనాచూడవచ్చును. నిశ్చయింపవచ్చు

నింగిపొడవు. ఆకాశముయొక్కయున్నతమింతనినిర్ణయింపనైనావచ్చును. బ్రహ్మమిట్టిదనుచుపలుకంగనగు

రూపగుణములులేనట్టి కేవలపరమాత్మయిట్టువంటిదనిపలుకనైనావచ్చునుగాని. సుహృద్విరహమిం

తయనుచుతెలియరాదు. చెలికానివియోగమువలనదుఃఖమింతదని తెలియగూడదు.

—౩౭. తే. ఆదియుసంతృప్తియదినిజప్రాణతుల్యయదియనిర్వ్యాజ్యమట్లుగాదయ్యెనని

జననిపైభార్యపైతనజన్ములపయి కలిమిపైమైత్రిపైబోలెగలదెమమత.

టీక. అది. ఆప్తుఁడైనవాని యందలి మైత్రి. అసంత్యాజ్యే. విడువఁగూడనిది. అది. ఆమైత్రి. నిజప్రాణతుల్యే. తన జీవముతో సమానమైనది. అది. ఆమైత్రి. అనిర్వాచ్యా. నోటనుచ్చరింపఁగూడనట్టువంటిది. అట్లు గాదయ్యెనేని. ఈపైన జెప్పినటువంటి దా మైత్రిగానట్లైతే. జననిపై. కన్నతల్లిమీఁదనున్న. భార్యపై. పెండ్లాముమీఁదనున్న తనూజన్ములపై. కొమాళ్లమీఁదనున్న. కలిమిపై. భాగ్యముమీఁదనున్న. మైత్రిపై బోలెఁగలదె మమత. మిత్రుని మీఁదనున్నట్లుగా జనన్యాదులమీఁద మోహముగలదా. లేదుగనుక. జనన్యాదులకంటె మైత్రియొక్క పవిత్రాత్పూర్వము.

౧౩౮. సీ. కర్మచేష్టితములఁగాలాంతరావర్తితములగు మేలుకీళ్లమరసేన.
కనుఁగొంటి మఱి సమాగమవియోగములేల చెనటివిధాత సృజించె మొదల
ప్రోధుల శోకారాతి భీతి త్రాతి ప్రమోదసంపాది ప్రీతి విస్రంభభాజ
నము మఱి రెండక్షరముల బూర్ణమైన మిత్రశబ్దము పేరఁ దమరసి విడిచి.

౧౩౯. తే. యెట్లు నిలువఁగూడు నెట్లు గిరుచియుండు।గూడు కంటికెట్లు కూర్కు వచ్చు
ననహిరణ్యకుండు తనలోన దుఃఖించి।యప్పుడబ్బ్వాయసాధిపతికి॥

టీక. కర్మచేష్టితముల. కర్మ. పూర్వార్జితమైనచెయిదముయొక్క. చేష్టితములు. నడవడిచేతను. కాలాంతరావర్తితములగు. కాలాంతర. సమయభేదములయందు. ఆవర్తితములగు. ప్రవర్తింపఁబడ్డట్టువంటి. మేలుకీళ్ల. శుభాశుభములను. అరసి. ఒప్పునట్లుగాను. కనుఁగొంటి. నేనె చూచితిని. సమాగమవియోగముల. సమాగమము. కూడుటయున్ను. వియోగములు. ఎడబాయుటయున్ను. ఈరెంటిని. చెనటివిధాత. కుత్సితబ్రహ్మ. మొదల. సృష్ట్యాదియందు. ఏలసృజించె. ఏటికి సృష్టించెను. మిత్రత్వమెట్టువంటిదంటె. ప్రోధుల - శోకారాతి. ప్రోధుల. విస్తారమైనట్టువంటి. శోక. దుఃఖమునకు. అరాతి. శత్రువైనట్టువంటిదిన్ని - భీతిత్రాతి. భీతి. భయమునకు. త్రాతి. కాపాడునట్టువంటిదిన్ని. అనఁగా భయనివారకమైనది. ప్రమోదసం - పాది. ప్రమోద. ఆనందమును. సంపాది. ఆర్జించేటువంటిదిన్ని. ప్రీతివిస్రంభభాజనము. ప్రీతి. సంతోషమునకున్ను. విస్రంభ. విశ్వాసమునకున్ను. భాజనము. పాందమైనట్టి స్థానమైనదిన్ని అ

నగా ప్రీతివిశ్వాసములు గలదని తాత్పర్యము. మఱి రెండక్షరముల పూర్ణమైన మిత్రశబ్దము పేరఁ దమరసి విడిచి. ఇంక మిత్రుండని వర్ణద్వయముచేత నిండిన మిత్రశబ్దముయొక్క స్థలమును వదలి. ఎట్లు నిలువఁగూడును. ఏప్రకారముగా నుండవచ్చును. ఎట్లు గిరుచియుండఁగూడును. అన్నమెట్లాగున దిన్నవాను. కంటికెట్లు కూర్కు వచ్చును. నిద్రముసికి విధమున నిదురబట్టును. అనిహిరణ్యకుడు తనలోన దుఃఖించి. ఈప్రకారము మూషకము తన మనస్సులోన సంతాపముచెంది. అప్పుడువాయసాధిపతికి. కాకరాజుతో నాసమయమందుకమాట చెప్పెను.

౧౪౦. క. ఈయరుదము డెంతదూరము। పోయెడు మాయంత దవ్వు పోదము సర్వో
పాయములఁ గానలోపల। నేఁడెడవిడిపించు కెంత విప్పుందరకున్.

టీక. ఈయరుదము డెంతదూరముపోయెడునో. వీడుయైనయాకిరాతుడెంతదవ్వుచనునో. అంతదవ్వుపోదము అంతదూరమును మనము స్వీకరింతుముగదవు. సర్వోపాయముల. సకలమైన యత్నములచేతనున్ను. కానలోపల. అడవియందు. ఈయెడవిడిపించుకెంత విప్పుందరకున్. ఈస్థలమందు నీకు మంథరాఖ్యముమందరకు నిపదలించు కెందము నిహిరణ్యకుడు కాకముతో బల్కెను.

౧౪౧. క. నా విని లఘుపతనకుఁడను। లావ్యపసంబారనలఘులవుమంథరకుం
డేవిధమున విడివడునో। పేవినికి దిక్కు జెప్పవే వరవనుడున్.

టీక. నావిని లఘుపతనకుఁడను. అనిహిరణ్యకుఁడు పల్కగా నాకర్ణించి కాకరాజు బల్కుచున్నాడు. లావ్యపసంబారనలఘులవు. భుజాబలముచేత కిరాతునితో జగడమునకు శక్తులము. మంథరకుండే విధమున విడివడు. మంథరకుండేయుపాయముచేత కిరాతునిచే తపదలబడును. దీవేవినికి దిక్కు జెప్పవే వరవనుడున్ ఈమంథరకునికి రక్షకుడవై నీవే యుండుకావున చెప్పుము హిరణ్యకుడని హిరణ్యకుడు చెప్పడాలో
చిచూచున్నాడు

౧౪౨. సీ. అనుచు మిత్రకనేత్రుఁడైన హిరణ్యకుండనియె విప్రోపాత్తుఁడరుగుత్రోవ.
గలదు చెందామరకొలనుతత్తటమున। మృగముయ్యి జచ్చినపగిదినుండ.
నేవెంచి యాదలని చిలాశిచెవ్వలును ముకుగొట్టుచునట్లాకటఁగన్న

గుడ్లాడ్చి మెసవ్రేలాగున నుండుముం డిన। నాప్రాణకచ్ఛపనాథుఁ బిలువ।

—౪౪౩. తే. వేగకేడించి యున్నచో వెనకఁ జేసి। యరుగు మచ్చిక్కి కని కిరాతుండనుచు నుండుం దరి।

ఖగమృగాభ్యర్థులకిరాతుననుపజ్జి। నంతచింత పడానునుననరుగుచుండె.

టీక. అశ్రుతమిశ్రితనేత్రుఁడైన. అశ్రు. కన్నీళ్లతోడను. మిశ్రిత. కూడుకొన్నట్టువంటి. నేత్రుఁడైన. కన్నులుగలిగినట్టు వంటి. హిరణ్యకుండు. మూషకము. అదియె. చెప్పెను. ఇప్పుడు ప్రాణ్యుఁడరుగుతెంతవ. కల్మషచిత్తుఁడైన యాకిరాతుఁడు పోయ్యెమార్గమందు. కలువచెందామరకొలను. పల్లకసరస్సు గద్దు. తత్తటమున. ఆకొలనిదరియందు. మృగముఖ్యే. చిత్రాంగదున్ని. వచ్చినపగిదినుండనేర్పించి. మృతిఁజెందినవానివలెపడియుండుమని నియోగించి. కొదల నిలిచి. నీవాచిత్రాంగదునితలమీఁదనిలువబడి. లోచనములను. కళ్లములలోగానున్న. ముక్కులు. నాసారంధ్రములనున్న. పొడుచునట్లు. గుచ్చుచున్నట్టున్న. ఒకటిగన్నుగ్రుడ్లాడ్చి మెసవ్రేలాగుననుండుము. ఒకదిక్కున నేత్రగోళములు బెరికి తించునట్టుగా ప్రవర్తింపుము. ఉండిన. అట్లానిర్వర్తించెదయితే. నాప్రాణకచ్ఛపనాథుఁబిలువ. మందరకున్ని రక్షించడము నావంతు. అనగా నాభారమని తాత్పర్యము. వేగకేడించి. శీఘ్రముగా ముందుమించి. అన్నిచో వెనకజేసి. ఆకిరాతున్ని పజ్జగావించి. అరుగుమచ్చిక్కికని. అక్షలమునకు పోవుని. కూర్చుండనుచుపెంచునను. కాకమును జింకను చెర్చి పంపించగా. ఖగమృగాభ్యర్థులకిరి. చిత్రాంగదలఘుపతనకు దిద్దరుపోయిరి. ఆఘునులపజ్జ. ఆయిద్దరికింబడిన్ని. అంతచింతపడానును నరుగుచుండె. కొంచకొంచముసమీపముగా నాహిరణ్యకుండున్నపొట్టచూనుండెను.

—౪౪౪. సీ. చిత్రాంగదుండుం వచ్చినవానిగతి ప్రీతస్సరణి సరస్తీరధరణి నుండ।

వానిమస్తకమున వ్రాలివాయసకులాగ్రణికనుగుడ్లుంగరచాపరికి।

కొనితినువానిలాగున కాపైకాపైననరచుచు మురియుచున్నంతలోన।

నరుగుచున్న కిరాతుఁడగ్రభాగమున చిత్రాంగదుంగని పేరుపొంగనురక।

—౪౪౫. తే. గళితగతకేతిరనే తన్మార్గంబటుంచు। మందరకుడించి కాకిబల్లరునదచ్చి।

కొనుచుచనుచోట మూషకకులవిభుండు। కర్హార్శవల్లభుబంధము లొగొరికోపై.

టీక. చిత్రాంగదుండు. జింక. ప్రీతస్సరణి. దోవమందరను. సరస్తీరధరణికి. ఆకొలనియొడ్డున. వచ్చినవానిగతినుండె. మృతిఁజెందినట్లుగా పడియుండెను. వానిమస్తకమునవ్రాలి. ఆచిత్రాంగదునితలమీఁదనిల్చి. వాయసకులాగ్రణి. కాకరాజు. గ్రుడ్లుగరచాపరికికొని తినువానిలాగున. నేత్రగోళములు పొడిచియూడబెకలించ వెసవ్రే వానివలెనె. కావుకావునరచుచు. కావుకావనికూతలువేయుచున్నట్లు. మురియుచు. సంతోషిల్లుచున్న. అంతలోనన నరుగుచున్న. అంతలోనేవచ్చుచున్నండగా. ఆకిరాతుడు. అగ్రభాగమున చిత్రాంగదునిగని. ముందరచిత్రాంగదున్ని జూచి. పేనుపొంగ. సంతోషముచేత శరీరము వృద్ధిబొందగా. ఆరకగళితగతకేతిరనే తన్మార్గం బటుంచు. ఈజింకమున్నకప్రంగుత్రములేకనె లచ్చ్యపడాడెనని మందరకుడించి. తాబేలును చిక్కములోనుండి తానక్రిందబెట్టి కాకిబల్లరునదచ్చికొనుచు చనుచోట. ఈవాయసముసు పాటిమాటికి. తూలుచున్న పోవుచున్నసమయమువలె. మూషకకులవిభుండు. హిరణ్యకుండు. కర్హార్శవల్లభుబంధములొగొరికోపై. తాబేలుయొక్కకట్లను కత్తిరించివేసెను.

—౪౪౬. క. కొరికినమందరకుడుదెప్పురప్పవడింబరచిసరసిబడె మూషకరా।

జురికెమృగవాయసంబులుతిరగాప్పగెచేరెండుదిక్కులకరగెన్॥

టీక. కొరికినమందరకుడు దెప్పురప్పవడింబరచిసరసిబడె. ఆహిరణ్యకుడుబంధములుచేదించివేయగానె తాబేలతిత్వరగా మాయికొలనజొచ్చెను. మూషకరాజురికె. హిరణ్యకుడుపారిపోయెను. మృగవాయసంబులు. జింకయున్నుకాకయున్ను. తిరగుప్పగలెచేరెండుదిక్కులకరగెన్. శీఘ్రముగానుదర్శనముజేసి రెండువైపులకున్ను భయముగున్నుపోయెను.

—౪౪౭. తే. అట్లువిఫలప్రయత్నుఁడై యడవిబాసి। విన్నదనమున జనియెనప్పేటకాడు

కమఠమూషకమృగవాయసకరటవిభులు। గాఢతరమైత్రిబొదవిరుత్సంతసందు॥

టీక. అట్లువిఫలప్రయత్నుఁడై. ఆప్రకారముచెడిపోయినయుద్యమముగలవాడై. అడవిబాసి. అరణ్యమునువిడిచి. విన్నదనమునజనియెనప్పేటకాడు. ఆకిరాతుడుసిగ్గుచేత చిన్నబోయినవాడై యింటికితిరిగిపోయెను. కమఠమూషకమృగవాయసకరటవిభులు. తాబేలున్నెలుకయున్నజింకయు

స్నానాచేలున్ననలు గురున్న. గాఢతరమైత్రీబంధలరుత్త్వంతనందు. అక్కడనతిశయమైనస్నేహముచేతనేడుకగా నుండిరి.

వ. సుహృల్లాభంబునసాధింపరాని కార్యంబులుగలవేయని సుదర్శనకుమారులకు విష్ణు శర్మండెరుగించె నెరుగించిన. అర్థముసులభము.

౨౪౭. క. విభురాజకుమారకులన్ ప్పునదరాంశవిలాసదివిజగురుగురునిగనుం గొనిమాడవతంత్రముపా। యనిధిమాతెరాడజెప్పుమనియడుగుటయున్.

టీక. విభురాజకుమారకులు. ఈవృత్తాంతమునుస్నేపనందనులాకర్ణించి. అనప్పు. పుణ్యైత్వధైనప్పువంటిన్ని. నయరాంశవిలాసదివిజగురు. నయ. నీతియొక్క. అంశ. భాగముయొక్క. విలాస. లీలచేతను. దివిజగురు. బృహస్పతిరమైనప్పువంటి. గురునిన్. జ్ఞానబోధకుడైన విష్ణుశర్మను. కనుంగొని. చూచి. ఉపాయనిధీ. నేర్పులకునిక్షేపమైనవాడా. మాడవతంత్రము. త్రీతీయయుక్తమైనసంధివిగ్రహములను. మాతెరాడజెప్పుము నియడుగుటయున్. వారొపల్కుమని ప్రశ్నజేసిరి.

౨౪౮. మ. అతికారుణ్యైకటాక్షసర్వభువనైకాధ్యక్షరాధాసుత।
ప్రతిపక్షప్రియచర్యకల్పకనిశారాడ్ధుర్యచక్రత్రిశూ।
లతిరోభూతరవిప్రభాతశుభలీలాపూతరూఢాంధకా।
రాతతేజోవిభవప్రచారణదయాహృష్టస్ఫురద్వారణా॥

టీక. అతికారుణ్యైకటాక్ష. అతికారుణ్య. మిక్కిలిదయారసము గలిగినప్పువంటి. కటాక్ష. కడకంటిచూపుగలవాడా. హరిహరులకునుభయత్రా నిదెఅర్థము. సర్వభువనైకాధ్యక్ష. సర్వ. సమస్తమైన. భువన. లోకములకు ఏకాధ్యక్ష. ఏకాధిపత్యముగలవాడా. ఉభయత్రానిదేఅర్థము. ఇక్కడరాధాసుతప్రతిపక్షచర్యయనే వాక్యమునకు అర్థములేదు. కల్పకనిశారాడ్ధుర్య. కల్పక. సంతానకుసుమములున్ను. నిశారాట్. చంద్రునిన్ని. ధుర్య. భూషణప్రాయముగా ధరించినవాడా. ని. సంతానః కల్పవృక్షశ్చైత్యమరః. హరిపక్షము కల్పకుసుమములున్న. హరపక్షమున చంద్రుడున్ను. అనిక్రమాలంకారముగానన్వయించుకొనవలెను. చ

క్రత్రిశూల తిరోభూతరవిప్రభాత. హరిపక్షము. చక్ర. సుదర్శనచక్రముచేతను. తిరోభూత. తిరస్కరింపబడ్డప్పువంటి. రవి. సూర్యునియొక్క. ప్రభాత. ప్రభాతిశయముగలవాడా. అర్జునసారథ్యమందు సైంధవయుద్ధమందు కృష్ణుడుసుదర్శనచక్రముచేతసూర్యుని అచ్ఛాదించినాడనిభారతప్రసిద్ధము. ఇంకహరపక్షము. త్రిశూల. మూడుమొనలవాలుచేతను. తిరోభూత. తిరస్కరింపబడ్డప్పువంటి. రవిప్రభాత. యము డుగలవాడా. మార్కండేయరక్షణమందనితాత్పర్యము. శుభలీలాపూత. శుభలీలా. మంగళహేలచేత. పూత. పవిత్రుడైనవాడా. ఉభయత్రానిదేఅర్థము. రూఢాంధకారాతతేజోవిభవప్రచారణ. హరిపక్షము. రూఢ. గాఢమైన. అంధక. చీకటికి. అరాత. శత్రువైనసూర్యునియొక్క. తేజోవిభవ. దీప్తివైభవముచేత. ప్రచారణ. సంచరణముగలవాడా. నారాయణుడుసూర్యమండలమధ్యవర్తియనిప్రసిద్ధమాట చేతను. ఇంకహరపక్షము. రూఢ. ప్రసిద్ధుడైన. అంధక. అంధకాసురునికి. అరాత. విరోధమైనప్పువంటి. తేజః. ప్రకాశముయొక్క. విభవ. వైభవముయొక్క. ప్రచారణ. సంచరణముగలవాడా. దయాహృష్టస్ఫురద్వారణ. దయా. కరుణచేతను. హృష్ట. సంతుష్టమైనప్పువంటి. స్ఫురత్. ప్రకాశిస్తున్నప్పువంటి. వారణ. గజేంద్రుడుగలవాడా. ఇదిహరిపక్షము. ఇంకహరపక్షము. దయా. కరుణచేత. అహృష్ట. సంతుష్టిబొందబడనప్పువంటి. స్ఫురత్. ప్రకాశిస్తున్నప్పువంటి. వారణ. గజాసురుడుగలిగినవాడు. అనగా. శత్రుత్వముచేతద్వేషింపబడ్డవాడేకానిదయచేతసంతుష్టిబొందినవాడుకాడనితాత్పర్యము.

౨౫౦. క. మాంసాతీతమహాసితకాయభటీకృతమరున్నికాయతపస్వి।
ధ్యేయనిజభక్తరక్షా। పాయవిభూతిప్రదానపాండిత్యనిధీ॥

టీక. మాంసాతీతమహాసితకాయ. మాంసాతీత. అతిశయించినప్పువంటి. మహాత్. విస్తారమైనప్పువంటి. అసిత. నల్లనైనప్పువంటి. కాయ. శరీరముగలవాడా. ఇదిహరిపక్షము. ఇంకహరపక్షము. సిత. తెల్లనైనప్పువంటి. కాయ. శరీరముగలవాడా. అనిఅన్వయించుకొనవలెను. భటీకృతమరున్నికాయ. భటీకృత. భృత్యులుగాజేయబడ్డప్పువంటి. మరుత్. దేవతలయొక్క. నికాయ. సమూహముగల

వాడా. ఇభయత్రాతానిది అర్థము. తపస్విధ్యేయ. తపస్వి. మునీశ్వరులచేతను. ధ్యేయ. ధ్యానము చేయదగినట్టివంటివాడా. ఇభయత్రాతానేకార్థమేమను. నిజభక్తశత్రుపాయ. నిజస్వకీయులైన. భక్త. సేవకులను రక్షింపాలించుటయెుక్క. ఉపాయ. నేర్పుగలవాడా. ఇభయత్రాతానేకార్థమేమను. విభూతిప్రదానపాండిత్యనిధే. విభూతి. ఐశ్వర్యమును. ప్రదాన. ఇచ్చెడునట్టివంటి. పాండిత్య. విద్యాసంపన్నత్వమందు. నిధినిక్షేపమైనవాడా. ఇభయత్రాతానేకార్థమేమను.

౧౫౧. మాలిని. నిరనుమితమహాత్మా నిశ్చలానందతత్త్వా
నిరతసుఖితలోకా నిత్యపుణ్యావలోకా
గరుడవృషపతాకా ఖండితానన్యశోకా
మరణజననదూరా మానిచేతోవిహారా.

టీక. నిరనుమితమహాత్మా. నిరనుమిత. ఊహింపబడనట్టివంటి. మహాత్మా. ప్రాభవముగలవాడా. ఇభయత్రాతానేకార్థమేమను. నిశ్చలానందతత్త్వా. నిశ్చల. స్థిరమైనట్టివంటి. ఆనందతత్త్వా. పరమసుఖమే స్వరూపముగలవాడా. ఇభయత్రాతానేకార్థమేమను. నిరతసుఖితలోకా. నిరత. ఎల్లప్పుడున్ను. సుఖిత. ఆనందింపబడ్డట్టివంటి. లోకా. సర్వజనములుగలవాడా. ఇభయత్రాతానేకార్థమేమను. నిత్యపుణ్యావలోకా. నిత్య. ఎల్లప్పుడున్ను. పుణ్య. శుభమునను. అవలోకా. చూచేవాడా. ఇభయత్రాతానేకార్థమేమను. గరుడవృషపతాకా. గరుడ. గరుత్మంతుడున్ను. వృష. నందీశ్వరుడున్ను. పతాకా. ధ్వజమందుగలవాడా. అనగా. హరిపక్షమున గరుడుడున్ను హరపక్షము. వృషభమున్ను అన్వయింపవలెను. ఖండితానన్యశోకా. ఖండిత. కొట్టబడ్డట్టివంటి. అనన్య. స్వభక్తులయెుక్క. శోకా. దుఃఖముగలవాడా. ఇభయత్రాతానేకార్థమేమను. మరణజననదూరా.- మరణ. చావున్ను. జనన. పుట్టుటయున్ను. దూరా. దవ్వైనవాడా. మానిచేతోవిహారా. మాని. మునులయెుక్క. చేతః. చిత్తమందు. విహారా. సంచరించేవాడా. ఇభయత్రాతానేకార్థమేమను.

౧౫౨. గద్య. ఇది శ్రీవేంకటనాథకరుణాలబ్ధసరససాహిత్యనిత్యైకవిద్యావిలాససకల
సుకవిప్రశంసాభాషణోల్లాసరాజకులపారావారపర్వశర్వరీరమణాని

తిశాస్త్రమార్గపరిశ్రమణాద్యైశ్వర్యపర్యాయదిక్ప్రతినీహారపర్వతపర్వతరాజకు
మారనిస్తులతాయప్రబంధనిర్మాణభైరాజభూదారసుధామధురభారతీస
నాథవేంకటనాథప్రణీతంబైన పంచతంత్రంబునందు సుహృల్లాభంబన్నది

 సంపూర్ణము. 

౧. క. శ్రీమద్వృషాకపాయీ. రామాసాపత్న్యరోషరసక్తస్ఫురతా
భూమకుటీవ్యాప్తమధునీ. వ్యామిశ్రకటాక్షవీక్షహరిహరనాథా.

టీక. శ్రీమద్వృషాకపాయీరామాసాపత్న్యరోషరసక్తస్ఫురతాభూమకుటీవ్యాప్తమధునీవ్యామిశ్రకటాక్షవీక్ష. శ్రీమత్. కాంతియుక్తమైనటువంటి. వృషాకపాయీ. లక్ష్మిగారి అనేపేళ్లుగలిగినటువంటి. రామా. స్త్రీలయందు. రోషక్షస్ఫురతాభూ. కోపమునప్రకాశకరణస్వభావముగలిగినటువంటిభూదేవితోడను. మకుటీ. జూడాకలాపముండేటటువంటి. వ్యాప్తమధునీ. ఆకాశగంగతోడనున్న. వ్యామిశ్ర. కూడుకున్నటువంటి. కటాక్షవీక్ష. క్రీకంటిచూపులుకలిగినటువంటి. హరిహరనాథా. హరిహరమనేపేరుగలిగినటువంటిక్షేత్రమందు నివసించినటువంటివిష్ణుశివాభయాత్మకమైనటువంటి ఓస్వామీ అనికవిసూత్రమునుచేయుట. ఈపద్యభావమేమంటె. హరిహరమనేక్షేత్రమందు విష్ణుస్వరూపముసగమున్నుకుడిభాగమందున్ను. శివస్వరూపముసగమున్ను. యెడమభాగమందున్ను కూడయేకస్వరూపముగానుండే. స్వామినికవినుతించుట. హరిఅంశమునందు లక్ష్మిదేవిన్ని. హరాంశమందుపార్వతీదేవిన్ని. ఆశ్రయించియున్నారనిహరిద్వితీయభార్యయైనభూమిన్ని శివునిజటాజూటమందుండే గంగానున్నుసవతిమచ్చరముచేతకోపముచేయుచుండగనిరం

తరమున్నవారియుద్ధరించుచున్నతనకటాక్షప్రసరణముచేతకనిపెట్టియుండెనటాత్పర్యము. ఈయర్ధముపల్లదక్షిణాయకత్వముస్పష్టమగుచున్నది.

౨. క. ఆకంఠవైరుడగునాసన్నాకప్రతిపక్షిపెనిచికుదిరాజాజెడుగ్|
కాకంబుజెచ్చెడునినుత| లోకబలోద్రేకమొకంటులూకముదెగదే.

టీక. ఆకంఠవైరుడగు. గళవ్యాప్తవిరోధముగలిగినటువంటి. ఆసన్నాకప్రతిపక్షి. ఆసన్నాక. బలవంతుడైన. ప్రతిపక్షి. శత్రువ్రేణి. పంచి. వృద్ధిబొందించి. కుదికడకు. రాజు. వృద్ధిబొందించినవరపతి. చెడుగ్. కార్యవైకల్యముజెందిపోవును. కాకంబుజెచ్చెడుని. కాకంబుగ్. చిరజీవియనేవాయసమును. చెచ్చెడిని. దగ్గరదెచ్చెడిని. నుతలోకబలోద్రేకము. నుత. స్తుతిచేయబడిన. లోక. భువనమందు. బలోద్రేకము. సత్వగర్వముగలిగినటువంటి. ఉక-యులూకము. ఒకఘూకము. తెగదె. చావదా. అనగాశంకవుందువైరముబెట్టుకునిముఖ్యమునమభూరాకొట్లాడుతూ శత్రుపక్షమునుంచివచ్చినబలవద్విరోధినిచేర్చుకొనిరాజుఅవిరోధిచేతనేకడకుచెడిపోవును. యేలాగంటె. లోగడఅరిమర్దనుడనేఘూకరాజుచిరజీవియనేకాకమునుచేర్చుకొనిచెడిపోలేదా అలాగచెడిపోవునని భావము

౩. క. నాలినిరాజకుమారకులా విప్రునిజూచిచిత్రమదెజెప్పమాభూ|
దేవకులోత్తమమాకుముదావహముగననివారికతడిట్లనియెన్|

టీక. నాలిని. అనగానాకర్ణించి. రాజకుమారకులు. సుదర్శననరపాలపుత్రులు. ఆవిప్రునిజూచి. ఆవిష్ణుశర్మనుగనుగొని. భూదేవకులోత్తమ. ఓయిబ్రాహ్మణవంశశ్రేష్ఠుడా. చిత్రమది. అది. ఆశ్చర్యము. చిత్రము. అద్భుతము. మాకుముదావహముగ. మాకు. రాజకుమారులమైనమాకు. ముదావహముగ. సంతోషకరముగా. చెప్పుమా. వరుసింపుమా. అనిన. అనగా. వారికి. ఆరాజపుత్రులకు అతడు. ఆవిష్ణుశర్మడు. ఇట్లనియెన్. ఈపద్యప్రమాణప్రకారముపలికెను.

౪. చ. మదురసభామణిద్యుతిసమంచితరత్నవిరాజమానధా
మధురవిలాసినీశ్రవణమంగళవాగవధీరితేడ్బ్రహ్మ్య

మధురం బనంతసంపదభిరామనతీకృతరాజరాజది
గ్మధురజెలంగు పాండ్యమహిమండలి తన్నికటాయతాటవిన్.

టీక. నభిరామమణి. సూర్యునియొక్క. ద్యుతి. కాంతితో. వాడను. సమంచిత. కూడుకొన్నటువంటి. రత్న. మణులచేతను. ఓరాజమాన. ప్రకాశింపజేయబడ్డ. ధామ. గృహములయొక్క. ధుర. ధారణము గలిగినటువంటిన్ని. విలాసిని. శృంగారవతులయొక్క. శ్రవణమంగళ. శ్రోత్రానందకరములైన. వాక్. భాషితములచేతను. అపదీరిత. తిరస్కరింపబడినటువంటి. ఇక్షు. చెరుకులయొక్క. వ్రాత. మధ్యభాగమందలి. మధుర. మాధుర్యము గలిగినటువంటిన్ని. అనంతసంపదభిరామనతీకృతరాజరాజదిఙ్మధుర. అనంత. అమితమైన. సంపత్. సమృద్ధియొక్క. అభిరామ. అతిశయముచేతను. నతీకృత. గర్వహీనకగా చేయబడ్డటువంటి. తిరస్కరింపబడ్డయనుట. రాజరాజదిఙ్మధుర. ఉత్తరదిక్కు మధుర గలిగినటువంటి. మధుర. మధురాపురి. పాండ్యమహీమండలి. పాండ్యదేశమందు. చెలంగు. ఒప్పును. తన్నికటాయతాటవిన్. తత్. ఆమధురాపురిపట్టణముయొక్క. నికట. సమీపమందుండే. ఆయత. విస్తారమైన. అటవిన్. అరణ్యమందు

౪. చ॥ పలరుచివిద్యుదర్చిఁ దెలుపన్ బలిభుగ్రుతులుగ్రగర్జలై
చెలఁగఁగ పెల్లుగా దిగినయూడలు పుష్కరవర్షధారలై
నిలువఁగ వార్షికాభ్రసరణిన్ గగనస్థలముంటియొప్పె చల
ద్దళములకన్ని కార్మొగులు దభ్రవటంబొకటొప్పుచున్నదిన్.

టీక. పలరుచివిద్యుదర్చిఁ దెలుపన్. పల. పండ్లయొక్క. రుచి. కాంతి. విద్యుదర్చి. విద్యుత్. మెరుపుయొక్క. అర్చి. తేజమును. తెలుపన్. ప్రకటము చేయుగాను. బలిభుగ్రుతులు. బలిభుక్. వాయసములయొక్క. రుతులు. పలుకులు. ఉగ్రగర్జలై. ఉగ్ర. భయంకరములైన. గర్జలై. ఉరుములై. చెలఁగఁగ. ఒప్పగా. పెల్లుగా దిగినయూడలు. పెల్లుగా. పొడవుగా. దిగిన. డిగిన. ఊడలు. ప్రరోహములు. పుష్కరవర్షధారలై. సమృద్ధమైన వాననీళ్లధారలై. నిలువఁగ. ఉండఁగా. వార్షికాభ్రసరణిన్. ప్రావృట్కాలమేఘముపోలె. గగనస్థలముంటియొప్పె. ఆకాశమునంటుచున్న. చలద్దళములకన్ని. చలద్దళములు. చలత్. కదులుచున్నటువంటి. దళముల

కన్ని. ఆకులు గలిగినందున. కార్మొగులు. నల్లనైన. అదభ్ర. విశాలమైన. వటంబు. న్యగ్రోధవృక్షము. ఒప్పారిన్. పొడగుటచేతను. ఒప్పున్. అమరియుండును.

౫. చ॥ వటమునఁ దనేకకాకకృతవర్తనప్రతివాసరమున్ భజింపన
ప్పటమునఁ దమేఘవర్ణుఁడను వాయసవల్లభుఁ డుండు వానికు
త్కటభయకంపనంబులెసగన్ నికటప్రకటాటవీకుటీ
వటవిటపాఘుఁడాకసెనగొల్వఁ బెనుగూబయొకండునెప్పుడున్

టీక. వటమునఁ. వడవ్రేచేతను. అనేకకాకకృతవర్తన. అనేక. అసంఖ్యములైన. కాక. ధ్వాంక్షములయొక్క. కృతవర్తన. స్వస్థ వములు. ప్రతివాసరమున్. ప్రతిదివసమున్ను. భజింపన్. సేవింపఁగా. అప్పటమున. ఆమఱ్ఱిచెట్టుమీఁద. మేఘవర్ణుఁడను. మేఘవర్ణుఁడనెడి. వాయసవల్లభుఁడు. కాకరాజు. ఉండును. నివసించును. వానికి. ఆవాయసరాజునకు. ఉత్కటభయకంపనంబులెసగన్. ఉత్కట. అతిశయమైనట్టుగాను. భయకంపనంబులు. భయము. భీతిన్ని. కంపనంబులు. వణఁకులు. ఎసగన్. అయ్యేటట్టుగా. నికటప్రకటాటవీకుటీవటవిటపముల. నికట. సమీపమందుండేటి. ప్రకట. ప్రసిద్ధమైన. అటవి. అరణ్యమందలి. కుటీ. పొదలలోని. విటపముల. మఱ్ఱివృక్షములమీఁద. ఘూకసేన గొలువన్. గూబగుంపుసేవింపఁగాను. పెనుగూబయొకండు. ఘూకరాజున్ను. ఎప్పుడున్. ఎల్లప్పుడును. ఉండును. నివాసము చేయును.

౬. ఉ॥ ఆయరిమర్దనుండు మదినచ్చెలమెచ్చకృతాంతవాలశా
లాయుధకంఠఘోరతిమిరాకులపాళి నొకనాఁటిరాతిరిన్
వాయని ఘూకసేన బనుపన్ బనుపొందినవచ్చి నయ్యెడన్
బోయియుజాగరూకబలిభుక్కుటిలీపరిమార్చిపోయెనన్.

టీక. ఆయరిమర్దనుండు. ఆయరిమర్దనుఁడనెడు ఘూకరాజు. మదిన్. మనస్సునందు. అచ్చెలమయి. ఆ-పూర్వవైరవశ. వచ్చె. అతిశయింపఁగా. కృతాంతవాల. కృతాంత. యమునియొక్క. వాల. ఖడ్గమువలెనున్ని. శాలాయుధ. శాలమనే ఆయుధము గలసదాశివస్వామియొక్క. కంఠ. గళమువలెనే. ఘోర. గాఢమైన. తిమిరాకులపాళి. తిమిర. అంధకారముచేతను. ఆకులపాళి. సంకులమైన. ఒకనాటిరాతిరిన్. ఒకనాటి

రజనియందు. హాయని ఘూకసేన. హాయని. ఎడతెగని. ఘూకసేన. గూబసైన్యమును. పనుపక్. ప్రేషణముచేయ
గాను. పనుపొందిన. వృద్ధిఁజెందిన. ముత్త్రిని. వటవృక్షమునుగూర్చి. పత్త్రి. ఎడతెగకుండ. అజాగరూకబలిభు
క్కులక్. అజాగరూక. జాగ్రతదప్పిన. బలిభుక్కులక్. వాయసపుమూకను. పరిమార్చిపోయినక్. చంపిచని
గాను.

౮. క. ఆవెంకికరటవిభుండుకెం|కోటరగర్భమునదనాగికొనియుండుటనా
చేటుదవదయ్యెవానికి|నాటికినదిమోసమనుచు నరుసనా డుదయమునన్

టీక. ఆవెంకి. ఆవృక్షముమీఁదను. కరటవిభుఁడు. కాకరాజు. ఒకకోటరగర్భమునన్. ఒకతొఱ్ఱలో. అణఁగికొ
నియుండుట. దాఁగియున్నందున. వానికి. ఆమేఘవర్ణునికి. చేటొదవదయ్యెన్. ఆపదతగలకపోయెను. నాఁటికి. అది
నానికి. అదిమోసము. ఆపదఁగడచెను. మరుసనాఁడు. రెండవరోజు. ఉదయమునన్. ప్రాతఃకాలమునను.

౯. వ. హతశేషానుజీవికోటింగూడుకొని యరుతనిమంత్రులు. ఉద్దీపియు. సందీపి
యు. ఆదీపియు. ప్రదీపియు. చిరజీవియునను వారేవురుంగలసి రంతనంద
రంగనుంగొని మేఘవర్ణుం డిట్లనియె.

టీక. హతశేషానుజీవికోటింగూడుకొని. హతశేష. చావగామిగిలిన. అనుజీవికోటిక్. భృత్యసమూహ
మును. కూడుకొని. కలుసుకొని. ఆతనిమంత్రులు. ఆమేఘవర్ణునియమాత్యులు. ఉద్దీపియు. ఉద్దీపిన్ని. సం
దీపియు. సందీపిన్ని. ఆదీపియు. ఆదీపిన్ని. ప్రదీపియు. ప్రదీపిన్ని. చిరజీవియు. చిరజీవిన్ని. అనువారు. అనేవా
రు. ఏవురుంగలసిరి. అయిదుగురుగూడిరి. అంత. అనంతరమందు. అందరన్. అమంత్రులనంతా. కలయం
గనుంగొని వ్యాపింపజూచి. మేఘవర్ణుండు. మేఘవర్ణుఁడనే వాయసరాజు. ఇట్లనియె. ఈమాటచెప్పెను.

౧౦. ఆ. పొత్తుకునిద్రబోవనరిమర్దనుపంపునవచ్చి ఘూకముల్
కాకములవ్వధించె నది కక్కసపుంపని నిర్వహించుటె
ట్లోకడ నీతికార్యపరులిందరు పోలిన భంగిఁ జెప్పుఁడా
నాకిపుడంచు రాజడిగినన్ వినియుచ్ఛితిషంగచిత్తుఁడై.

టీక. పొత్తుకున. ప్రొద్దుమందు. నిద్రబోవను. సుప్తిఁజెందగాను. అరిమర్దనుపంపునవచ్చి. అరిమర్దను. అరి

మర్దనుడనే ఘూకరాజుయొక్క. పంపునన్. సెలవునన్. వచ్చి. ఏతెంచి. ఘూకముల్. గూబలు. కాకములన్. వాయసము
లను. వధించె. చంపెను. అది. ఆచంపడము. కక్కసపుంపని. కఠినకార్యము. నిర్వహించుటెట్లా. ముందరకడతేర
డియేప్రకారము. ఒకడ. ఈస్థానమందు. ఇందరు. మీరంతా. నీతికార్యపరులు. నయకార్యాసక్తులు. పోలి
నభంగి. మీరాకుమీరాకు తోచినట్లుగా. నాకుచెప్పుఁడా. నాకెరుగఁబల్కండి. అంచు. అని. రాజడిగినన్. కా
కాధిపుఁడు ప్రశ్నసేయఁగా. విని. ఆలించి. ఉచ్ఛితిషంగచిత్తుఁడై. సముస్థిరబుద్ధిగలవాడై. ఉద్దీపియిట్లనియె.
ఉద్దీపియనే మంత్రి యీపద్యప్రమాణప్రకారము చెప్పెను.

౧౧. క. ఈద్వేశబలవంతులతో|వాదులకుద్దించి బ్రతుకవచ్చునె యుండే
పోదము శక్తులకిది మ|ర్యాద వృద్ధాపాలసిపోవనగు ఫలమేమిరా.

టీక. ఈద్వేశబలవంతులతోన్. ఇటువంటిసామర్థ్యముగలవారితోను. వాదులకుద్దించి. కార్యములకెదు
రించి. బ్రతుకవచ్చునె. జీవించవచ్చునా. ఎందేపోదము. ఎక్కడికైనాచనుదెంతుము. అశక్తులకిదిమర్యాద. అ
శక్తులకు. ఓపికలేనివాండ్లకు. ఇది. నేచెప్పినది. మర్యాద. అవధి. అనగా. నడవడి. వృద్ధాపాలసిపోవన్.
వ్యర్థముగా చచ్చిపోయినందున. అగు. అయిన. ఫలమేమి. సార్థకమేమి. అప్రయోజనమనుట..

౧౨. క. అనువచనంబులు వాయస|జనపతివిని యానతిచ్చె సందీపికి నీ
వినుమొకకార్యము చెప్పుమ|యనన నాతఁడువిభాతహృదయుఁడై పతిమొగమై.

టీక. అనువచనంబులు. అనిచెప్పినయుద్దీపిమాటలు. వాయసజనపతి. కాకరాజు. విని. ఆలించి. సందీపి
కి. సందీపికి. ఆనతిచ్చె. ఆజ్ఞాపించెను. నీవిను. నీవున్ను. ఒకకార్యము. ఒకకృత్యము. చెప్పుమా. ఎరుగిం
పుమా. అనన్. అనగా. అతడు. ఆసందీపి. విభాతహృదయుఁడై. యుక్తమగుమనస్సుగలవాఁడై. పతిమొ
గ[illegible]రాజునకభిముఖుఁడైనవాఁడయి.

౧౩. క. ఇదియునొకపక్షమునకు|చిదియగునగుగాకనేమి చిరవిక్రమసం
పదగలరాజునకు చితమె|సదసత్త్యాగంబుమానుష్యచ్యుతికాదే.

టీక. ఇదియును. ఉద్దీపిమాటయున్ను. ఒకపక్షమునన్. ఒకవిధమందు. మంచిది. యోగ్యము. అగున్. అ

ర్మను. అగుగాక. అయితేయేమి. చిరవిక్రమసంపదగల. శాస్త్రీతపరాక్రమవైభవముగలిగిన. రాజున-
కు ప్రభువైనను. పదనత్యాగంబు. స్థానమువదలడము. మానుషచ్యుతిగాదె. పౌరుషత్యాగముగాదా
ఉచితమె. ఇది యుక్తముగా. స్థానము త్యజించి పోవడము యోగ్యముగాదనుట.

౧౪. క. స్థానంబు సర్వఫలసంధానంబొనరించు పతికి తగ నజకంఠ
స్థానస్తనమిడునెయద్దా స్థానస్తనభంగి మధురతర దుగ్ధంబుల్.

టీక. స్థానంబు. ఆశ్రితస్థలము. పతికి. రాజునకు. సకలఫలసంధానంబొనరించు. సకల. సమస్తమైన. ఫల
సంధానంబు. ప్రయోజనప్రాప్తిని. ఒనరించు. చేయును. తగన్. యుక్తముగునట్లుగా. అజకంఠస్థానస్తన
ము. మేకమెడచన్ను. యద్ధాస్థానస్తనభంగి. ఆస్తనము చోటనున్నకుచమువలె. మధురతరదుగ్ధంబుల్. తియ్యని
పాలును. ఇడునె. ఇచ్చునా. అనగా రాజునకు తానున్నచోటతనకు యిష్టార్థములిచ్చినట్లు పరస్థ
లమివ్వజాలదు. ఏలాగంటె. మేకమెడయందున్న చన్నులు ఆమేకగలవానికి పొదుగునయున్న చన్నులు
పాలిచ్చినట్టు పాలిచ్చునాయివ్వవనిభావము.

౧౫. క. చేవగలభూమిపతులటు గావున కోరరు విదేశగమనము దేవా
నీవెరుగని కార్యంబుల తోవలు మరియెవ్వరెరుగుదురు లోకములోన్.

టీక. అటుగావున. మానుషచ్యుతిగనకనే. చేవగలభూమిపతులు. శౌర్యబలముగలభూమిపతులు. వి
దేశగమనము. దేశాంతరమునకు పోవడమును. కోరరు. ఇచ్ఛయింపరు. దేవా. ఓదేవరా. లోకములో
నీవెరుగని కార్యంబుల తోవలు. జగత్తులో నీకు తెలియని రాచకార్యసరణులు. ఎవ్వరెరుగుదురు. అ
న్యులెవరు తెలియుదురు.

వ. అనుమాటలు విని రాజు ప్రదీపినాలోకించి నీతో చిన కార్యంబు చెప్పుమని
యడిగిన నతండు. ఇదిసులభము.

౧౬. చ. తడయక బాలవృద్ధవనితాజనతాదుల వైరికోటికిన్
కడువడి జంప్రమంచు నిడుకంటె నయంబున సంధిజేయుటే

గ్రాడనుచితంబు వైరులనపాయబలాఢ్యులు రాత్రిచారులే
డెడదెగదీరసంబు బలహీనులకున్ మనబోటివారికిన్

టీక. తడయక. ఆలస్యము చేయక. బాలవృద్ధవనితాజనతాదులు. బాల. చిన్నవాండ్లును. వృద్ధ. ము
సలివాండ్లును. వనితాజనతాదుల. ఆడువాండ్లు మొదలైనవారలను. వైరికోటికిన్. శత్రుసమూహ
మునకు నప్పగించి. కడుంవడి. బహుశీఘ్రముగా. చంప్రమంచు. వధింప్రమని. ఇడుకంటె. ఒప్పగించుటకన్నా. నయం
బున. మంచితనముచేత. సంధిజేయుటె ప్పడనుచితంబు. సంధిజేయుట. సలహా. ఏర్పరచుట. యోచింపగా. ఉచి
తంబు. యుక్తము. వైరులనపాయబలాఢ్యులు. వైరులు. శత్రువులు. అనపాయబలాఢ్యులు. నాశములేని
శక్తిమంతులు. రాత్రిచారులు. రేయితిరిగేటివారలు. అటువంటివారలతో. ఏయెడ. యేవిషయమందు
న్ను. బలహీనులకున్. దుర్బలులైనట్టి. మనబోటివారికిన్. మనవంటివాండ్లకు. ఈరసంబు. వైరము. తగదు
కూడదు. అనగా బాలవృద్ధస్త్రీజనములు మొదలుకొని శత్రువులకు నప్పగించి. చంపింపడముకంటె బ
లవంతులైన శత్రువులతో బలహీనులైన మనబోటివారు సంధిజేసుక బ్రతికెదిమేలనిభావము.

౧౭. క. ఈవాలు వచ్చి తేవక్ చావంగానున్నవారి జంపెదర బాతువ
దేవా సంధియనూనశుభావహమొనరింపు మస్మదాదేశమునన్.

టీక. ఈవాలువచ్చి. ఈతేపవెతెంచి. తేవక్. వినాశముగానం. చావంగానున్నవారిన్. మృతిజెందగాబ్రతికి
యుండేవాండ్లను. అబాతుల్. శత్రువులు. చంపెదరు. వధించెదరు. దేవా. రాజా. అస్మదాదేశమునన్. నా
మాటచేతను. అనూనశుభావహము. అనూన. తక్కువగాని. శుభ. మంగళములను. ఆవహము
యిచ్చేటి. సంధి. సంధానమును. ఒనరింప్రము. చేయుము.

వ. అనుమాటలాలించి యధిపతియాదీపినడిగిన నతండతనిదిక్కుమొగంబై.

టీ. అను. అనేటి. మాటలు. ప్రదీపిపలుకులు. ఆలించి. ఆకర్ణించి. అధిపతి. వాయసరాజు. ఆ
దీపిన్. ఆదీపియనేమంత్రిని. అడిగిన. నీవుచెప్పుమని ప్రశ్నసేయగా. అతండు. ఆయాదీపి. అత
నిదిక్కుమొగంబై. రాజుకెదురుగా నుండి చెప్పుతాడు.

౧౮. క. సంధికిఁజనుటెట్లరులుదివాంధులు బలదుర్నిరీక్ష్యులయ్యెను దుస్సం
బంధమిదిగాదె మనము నిశాంధులపై నెట్లు మరుదూతకరుగన్ దిరుగన్.

టీక. సంధికి. సంధానముజేయుటకు. చనుటెట్లు. చనుట. పోవుట. ఎట్లు. ఏలాగు. అరులు. శత్రువులు బలదుర్నిరీక్ష్యులయ్యెను. బల. పరాక్రమములచేత. దుర్నిరీక్ష్యులయ్యెను. ఎదిరించి చూడగూడనివారయిరి. దివాంధులు. పగలు కనుపించనివాండ్లు. దుస్సంబంధము. చేయరానిచెలిమి. ఇదియుకాదె. ఇదికాదా మనము నిశాంధులము. మనము రాత్రి కనుపించనివాండ్లము. దూతకరుగన్ దిరుగన్. సందేశహారునకు రాను పోను. ఎట్లుమరు. ఏలాగుపైన గూడును.

౧౯. క. అటుగాన సంధికార్యంబెటువలెనైనఁగూడదురాతులెదిరికి నెళవై
ప్రతికి మనకదనుపగలు త్రిటగతి జని సంహరింపదము పగవారిన్.

టీక. అటుగనక. ఆప్రకారముకాగా. సంధికార్యంబు. సంధానముజేసుకొనవలెనన్నను. ఎటువలెనైనఁగూడదు. ఏరీతినప్పుటికిపడదు. ఎదిరికి. పగవారికి. రాత్రులు. నిశలు. నెళవై. సంచారయోగ్యములు. ప్రతికి సర్వకాలమునకు. మనకు. మనజాతమునకు. పగలు. దివాకాలము. మధ్యాహ్నకాలమనుట. అదను. సంచారసమయము. త్రిటగతి జని. నిర్భయవృత్తినిబోయి. పగవారిన్. శత్రువులను. సంహరింపదము. చంపుదాము. అనగా శత్రువులు రాత్రిచారులైనందున మనము పగలుపోయిపగలు కనుపించనిగూబలను. ఆరిరాత్రి మనవులకెట్టినట్లు మనముకెట్టుదాము.

వ. అనియుద్దీపిప్రదీపి. యాదీపిసందీపులు తమకుతోచినట్లుచెప్పిన
విని మేఘవర్ణుండు చిరజీవినాలోకించి. ఇదిసులభము.

౨౦. క. ఈతఁడితఁడీతఁడీతఁడుచేతోగతి దోచినట్లు చెప్పిరి పద్య
మైతోచదెంచుకంతన్ తాతా నీవిమ్మెప్పుడవ్వనాతోఁడన్

టీక. ఈతడు. ఈయుద్దీపిన్ని. ఇతడు. యీప్రదీపిన్ని. ఈతడు. యీయాదీపిన్ని. ఈతడు. మీరాసం

దీపిన్ని. చేతోగతి తోచినట్లు చెప్పిరి. తమతమబుద్ధికి గోచరించినరీతిగా యెరుకపరచిరి. ఇంచుకంతన్. కొంచమైనా. పథ్యంబైతోచదు. యుక్తముగాగా చరింపదు. తాతా. వృద్ధుడైనచిరజీవి. నాతోడను. రాజునైననాతోను. నీవే విజెప్పుదవు. నీవునాతోనె ద్దిపలుకుతావో చెప్పుము. అనగాయీనలుగురిమాటలునాలుగుదెరావలె సందునవాపనసుకుయుక్తముగాతోచలేదు. తాతా యీకాలానకర్తవ్యంగా నీవేమి చెప్పుతావో చెప్పుమని చిరజీవినడిగెనని భావము.

౨౧. క. నీసద్బుద్ధిబలంబున జేసెదరాజ్యంబు నేఁడజేయదివాంధ
త్రాసముదయించె నీకిది బోసమయము ప్రాప్తకాలము పదేశింపన్.

టీక. నీసద్బుద్ధిబలంబున. శ్రేష్ఠమయిననీప్రజ్ఞాసామర్థ్యముచేతనే. రాజ్యంబు. వాయసాధిపత్యమును. చేసెద. చేయుచున్నాను. నేడు. యీపొద్దు. అజేయదివాంధత్రాసము. అజేయ. గెలవకూడని. దివాంధ. ఘూకములవల్లను. త్రాసము. భయము. ఉదయించె. పుట్టెను. నీకు. ఉపదేశింపన్. కార్యాకార్యములెరుగజెప్పను. సమయము. కాలము. ఇది పో. యిదేజూడు

౨౨. క. హరిపరిణేతమునకును నిర్భరనీతిపరుండు గురుడు బలెనాభద్రం
బరయుటకు నీపెకాకెవ్వరూ చిరజీవి మేఘవర్ణునకనియెన్.

టీక. హరిపరిణేతమునకు. హరి. దేవేంద్రునియొక్క. పరిణేతమునకు. సామ్రాజ్యప్రాప్తికి. నిర్భరనీతిపరుండు నిశ్చితధర్మన్యాయముగలిగిన. గురుండుబలె. బృహస్పతివలె. నాభద్రంబరయుటకు. నాశుభమునుచూచుటకు. నీపెకాక. నీవుదప్ప. ఎవ్వరు. మరియెవ్వరు. అన. పలకగా. చిరజీవి. చిరజీవియనేమంత్రి. మేఘవర్ణునకనియెన్. మేఘవర్ణుడనేకాకరాజుతో చెప్పుతాడు.

౨౩. క. అలఘునయవినయవిధులెనలువురువిన్నపము జేసినారిమతిమం
తులకంటెకార్యనిశ్చయులు మునధికుడనేయంతపొండితిగలదె

టీక. అలఘునయవినయవిధులెనలువురు. ఈనలువురు. యీనాలుగుమందిమంత్రులు అలఘు నయవినయవిధులు. అలఘు. అతిశయమైన. నయవినయ. నయ. నీతిశాస్త్రమునకున్ను. వినయ. వి

నీతికిన్ని. నిధులు. స్థానభూతులు. విన్నపము జేసినారు. కార్యసంగతులు మనవి చేసినారు. ఈ మంత్రులకంటె యీ బుద్ధిశాలులకన్నా. కార్యనిశ్చయంబులమునను. పనులు నిర్ణయించే బుద్ధిసామర్థ్యముచేత. అధికుడనే. యెక్కువవాడనా. అంత. వీరికంటె అతిశయమైన. పాండితి గలదా. శాస్త్రజ్ఞానము కద్దా.

—౨౪. ఆ. వీరు నీకు పరమ విశ్వాసఘటకులు। వీరి నీతిరీతి వినుటయొప్పు
నైన నాకు తోచినంతయు వినుపింతు। నేకతంబ వలయు నింత తడవు

టీక. వీరు. యీ ప్రధానులు వీరు. నీకు పరమ విశ్వాసఘటకులు. పరమ. అతిశయమైన. విశ్వాస. నమ్మిన పనులను. ఘటకులు. చక్కబడ జేసేవారు. నీకు. వీరి నీతిరీతి. వీరి. ఈ మంత్రులయొక్క. నీతిరీతి. ఉపదేశించిన న్యాయప్రకారము. వినుట యొప్పు. ఆకర్ణింపదగును. ఐన. అయినప్పటికిన్ని. నాకు తోచినంతయు. నా బుద్ధికి గోచరించినంతాను. వినుపింతు. శ్రుతపరుస్తాను. ఇంత తడవు. కొంచము సేపు. ఏకతంబ వలయున్. రహస్యము కావలెను. అనగా నీ మంత్రులు వీరు నీకు నమ్మిన కార్యములు చేసేవారు కనుక వీరు చెప్పిన ప్రకారము వినిపదిచెయవచ్చును. అయినప్పటికైనా నీవు నన్ను అడిగినందున నాకు తోచినంతా మనవి చేసేను. అంతేరహస్యం తేసేది రహస్యముగా నీవే నేను యిద్దరమే వుండవలెను. అది యేలనంటె చెప్పుతాడు.

—౨౫. క. హితుడని యొకనికి జెప్పిన। నతడును తనుగూర్చు సఖునకది దెలుప్పిన
ర్థితమైన నృపమంత్రంబే। గతి పలువురు వినుటచే విఘాతము నొందున్.

టీక. హితుడని. ఆప్తుడని. ఒకనికి జెప్పిన. ఒకనితో పల్కినట్టైతే. అతడును. ఆ విన్నవాడున్ను. తనుగూర్చు సఖునకు. తనకనుకూలుడైన మిత్రునికి. అది దెలుప్పిన్. ఆ రాజమంత్రము నెరుకపరచును. అరక్షితమై. రహస్యము చేయబడనిదియై. నృపమంత్రంబు. రాజ యోచన. ఈ గతి. యీ ప్రకారము. పలువురు వినుటచే. పదిమంది యాకర్ణించినందుచేత. విఘాతము నొందున్. చెడిపోవును. అనగా రాజుతో మాట్లాడివచ్చిన యోచన ఆ మాట్లాడిన మంత్రి తన ఆప్తుడని యొకనితో చెప్పితే వాడు తన ఆప్తునికి చెప్పితే యీ ప్రకారము పరంపరా విన్నందున యోచన బైటపడి రాచకార్యములు చెడిపోవును గనుక మరి యొకవానికి చెప్పబడకుండా రహస్యంగా యోచన సేయవలెనని భావము.

—౨౬. క. అతిగుప్తమయ్యె మంత్రము। హితనికరశ్రుతముచేత నిర్భేదంబడు ని
కృతనైరిగి పాత్రజనసంగతి రాజు రహస్యమెసగ గావగ వలయున్.

టీక. అతిగుప్తమయ్యె. అతిగోపన చేయుతగినదైయున్ని. మంత్రము. రాజాలోచన. హితనికరశ్రుతముచేత. ఆప్తసమూహ కర్ణనముచేత. నిర్భేదంబడు. బయిటవచ్చును. ఇకృతనైరిగి. ఈ కథ దెలిసి. పాత్రజనసంగతి. యోగ్యమగువారితోగూడా. రాజు. ప్రభువు. రహస్యము. మంత్రాంతమును. పసగ. చక్కగా. కావగవలయున్. రక్షించవలెను. అనగా ఆలోచన నలుగురూ వినకుండా రాజు రహస్యము చేయవలెనని అర్థము.

—౨౭. వ. అని యేకాంతంబు వడసి చిరజీవి మేఘవర్ణునకను సంధి విగ్రహ యానా
సన ద్వైధీభావ సమాశ్రయంబులను గుణంబుల ప్రారంభోపాయ పౌ
రుష ద్రవ్య సంపద్దేశకాల విభాగ వినిపాత ప్రతీకారంబులను నంగంబుల
—౨౮. సామ దాన భేద మాయోపాయంబులను చతురుపాయంబుల ప్రభు
మంత్రోత్సాహశక్తుల విచారించి యందుచితంబగుదాని నంగీకరింప
ము నాకు తోచిన కార్యంబు క్రటి ప్రతిపక్షులు దగ్గ సత్ప్రదక్షులు మన
కుసమరసామర్థ్యంబు జాలదు దేశకాలంబులు బాహారణీయంబులు.

టీక. అని యేకాంతంబు వడసి. అని. ఈ రీతి చెప్పి. ఏకాంతంబు వడసి. రహస్యప్రదేశము జేరి. చిరజీవి. చిరజీవియనే మంత్రి. మేఘవర్ణునకను. మేఘవర్ణుడనే కాకరాజుతో పలుకును. రాజా వినుమహా. సంధి. సంధానము జేసుట. అనగా బలవత్. విగ్రహ. యుద్ధము జేసుట. యాన. దండయాత్ర దర్లుట. ఆసన. యుద్ధానకు సమయము జూచియుండుట. ద్వైధీభావ. భేదము బుట్టించుట. సమాశ్రయంబు. బలవంతుని చేపట్టుట. అను. ఆరైటి. గుణంబులు. ఆరున్ను. ప్రారంభ. కార్యోపక్రమమున్ను. ఉపాయ. సామాదులనై పన్నుగడమున్ను. పౌరుష. యోగ్యమనుష్యసంగ్రహమున్ను. ద్రవ్య. పదార్థసమృద్ధి యున్ను. సంపత్. బలసమృద్ధియున్ను. దేశకాలవిభాగ. స్థలము యొక్కనున్ను. వృద్ధిస్థానక్షయములయొక్కనున్ను విభజనజ్ఞానమున్ను. వినిపాత. వినియోగమున్ను. ప్రతీకార. బదులుచేయుటాన్ను

ఆనేటి అంగంబులున్న. సామ. మంచిమాటలాడుటయున్న. దాన. లంచమిడుటయున్న. భేద. పరస్పరవిరోధములు పుట్టించుటయున్న. మాయోపాయంబు. కృత్రిమము జేయుటయు. అనుచతురుపాయంబులు అనేకాలుగు విధములైన నేర్పులున్న. ప్రభుమంత్రోత్సాహశక్తుల. కోశదండములవలన బుట్టిన తేజస్సువలన బుట్టిన బలమున్న. సంధివిగ్రహాదులను తగినట్లు ప్రయోగించుట నెరుకవలన బుట్టిన బలమున్న ఎన్నవగు పరాక్రమచేష్టవలన బుట్టిన బలమున్న. ఈ మూటిని. విచారించి. పరిశీలించి. అందు. ఆచెప్పినవాటియందు. ఉచితంబగుదాని. యుక్తమైనదాన్ని. అంగీకరింపవలెను. గ్రహింపవలెను. నాకుదోచినకార్యంబొకటి. నాకుగోచరించినపనియొకటి. ప్రతిపక్షులు. శత్రువులు. ఉదగ్రసత్వదక్షులు. ఉదగ్ర. అతిశయమైన. సత్వ. బలమందు. దక్షులు. సమర్థులు. మనకువారు సమరసామర్థ్యంబు జాలదు. మనకు. సమర. యుద్ధమందు. సామర్థ్యంబు. యోగ్యత. చాలదు. లేదు. దేశకాలంబులు విచారణీయ్యంబులు. స్థలము. వృద్ధిక్షయస్థానకాలములు. విమర్శచేయతగ్గవి.

౨౯. క. మీనెందవ్వనంతకును జన | గానక బకముండుకరణి ఘననీతిధనుం
డైనయతడూరకుండును | దానవిరాతులు చిక్కుపడినదనుక లతాంగీ.

టీక. మీనెందవ్వనంతకును. మీనను. చేప. ఒదవ్వనంతకును. చిక్కేపర్యంతము. జనగానక. పోగానక. బకముండుకరణి. కొంగయున్నట్లుగాను. ఘననీతిధనుండైనయతడు. ఘన. ముఖ్యమైన. నీతిధనుండైనయతడు. న్యాయమే ద్రవ్యముగా గలిగినవాడు. ఓ లతాంగీ. బహుతిన్నదనమాటా. అరాతులు. శత్రువులు. చిక్కుపడినదనుక. చేతతగిలేవరకున్న. తానూరకుండును. అనగా చేపచిక్కేదాకా కొంగపొంచియూరకున్నట్లు. నీతికార్యజ్ఞుడైనరాజు శత్రువులు చిక్కేపర్యంతము పొంచుకొని తూష్ణీంభూతుడై స్థితుడగునని భావము.

౩౦. క. తనసత్త్వమెదిరిసత్త్వము | కనుగొనకెవ్వాడఖర్వగర్వమునంబో
రునకుందుద కాలుద్రవ్వున్. విను మమ్మూర్ఖుని జెందు విపదోఘంబుల్.

టీక. తనసత్త్వమెదిరిసత్త్వము. తన. తనయొక్క. సత్త్వము. బలమున్న. ఏదిరిసత్త్వము. ఏదిరి. పరటిశ-

త్రువులయొక్క. సత్త్వము. బలమున్న. కనుగొనక. చూడక. ఎవ్వాడు. ఏరాజు. అఖర్వగర్వమునన్. అతిశయమాహంకారముచేతను. పోరునకుం. కలహానకుం. కాలుద్రవ్వున్. అజిముఖమునకు ద్రొక్కునో. విను మమ్మూర్ఖునిని. ఆకర్ణింపవలె మూర్ఖున్ని. తుదను. కడను. విపదోఘంబులు. ఆపత్పరంపరలు. పొందున్. చెందును. అనగా తనబలము శత్రుబలములయొక్కవ తక్కువలు విచారింపక యే మూర్ఖుడైనా రాజు కయ్యానకు కాలుద్రవ్వునో ఆరాజును సమస్త విపత్తులు పొందునని భావము. యీచెప్పినక్రమాన లోగడ మంత్రులు చెప్పినయోచనలన్ని చిరజీవి నిరాకరించినాడని తెలియవలెను

౩౧. చ. సురియకరంబునం గొనక శూరుడు నీతికళావిలాసభా
సురుడు వధించు వైరి విరసుం దవ్వుదవ్వుల చెంతనుండియున్
సురియుధరించియున్ మగువ చెప్పున నేమియు సేయలేడుతం
గెరలగ శేయు మానవనికృష్టుడు మాటలు వేయునేటికిన్.

టీక. సురియకరంబున గొనక. సురియం. కత్తిని. కరంబున. హస్తమందు. గొనక. తీసుకొనకనే. నీతికళావిలాసభాసురుడు. నయశాస్త్రవిద్యాశీలవిరాజమానుడైన. శూరుడు. మొనగాడు. దవ్వుదవ్వుల. దూరదూరముగా వుండే. వైరి విరసున్. మూర్ఖుడైన విరోధిని. వధించు. చంపును. చెంతనుండియున్. దగ్గరయున్నవాడయిన్ని. సురియు ధరించియున్. కత్తి బట్టియిన్ని. మగువ చెప్పున. ఆడుదానివలె. ఏమియు. యేమిన్ని. సేయలేడు. సల్పజాలడు. తంగెరలగ శేయు మానవనికృష్టుడు. తంగెరలగ. తన్నుజాడేటట్టుగా. శేయు. సల్పే. మానవనికృష్టుడు. మనుష్యాధముడు. మాటలు వేయునేటికిని. సహస్రవచనములేల చెప్పవలెను. అనగా నీతికళావిలాసభాసురుడైన రాజు దూరమందుండి కత్తిబట్టకనే శత్రుసంహారము చేయును. నీతిబాహ్యుడైన రాజు కత్తి పట్టియిన్ని. దగ్గర వుండియిన్ని ఆడుదానివలె యేమీ చేయజాలడు. వాడు తన్నుదా చెరుచుకొనునని భావము. అందువల్ల ప్రభువు నీతిమంతుడుగా వలెనని తాత్పర్యము.

౩౨. క. తాలిమియుంధృతియు ప్రజ్ఞా | శీలతయుపరాక్రమగుణ విశేషజ్ఞతయున్

కాలోచితకార్యముగల। వాలుమగండేలు జలధివలయితధరణిన్.

టీక॥ తాలిమియును. తిన్ననదనమున్ను. ధృతియు. ధైర్యమున్ను. ప్రజ్ఞాశీలతయును. బుద్ధిపరిశీలనమున్ను. పరాత్మగుణవిశేషజ్ఞతయున్. పర. శత్రువులయొక్కయున్ను. ఆత్మ. తనయొక్కయున్ను. గుణ. మంచిచెడ్డగుణములయొక్క విశేషజ్ఞతయున్. యెక్కువతక్కువతెలుసుకొనుటయున్ను. కాలోచితకార్యముగల. కాల. సమయానకు. ఉచిత. తగినటువంటి. కార్యముగల. క్రియగలిగిన. వాలుమగండు. శూరుడైనరాజు. జలధివలయితధరణిన్. జలధి. సముద్రముచేత. వలయిత. చుట్టబడిన. ధరణిన్. భూమిని. ఏలు. పాలించును

౩౩॥ క॥ సిరిఘెందు నుపాయకళా। పరిణతు దనుదాన నపాయపారగు సభయుం
బరుషోక్తు జేరరా దిం। దిర గేలంకురులు బట్టి తివిచిననైనన్

టీక॥ సిరిఘెందునుపాయకళాపరిణతు దనుదాన. ఉపాయకళాపరిణతు. ఉపాయకళా. చతురుపాయవిద్యలయందు. పరిణతు. పరిపక్వమైనరాజును. తనుదాన. తనకుదానె. సిరి. లక్ష్మి. పొందు. చేరును. అపాయపారగు. ఉపాయముతెలియనటువంటివాన్నిన్ని. సభయున్. భీతిసహితుడైనవాన్నిన్ని. పరుషోక్తు. కఠినవచనములుపలికేవాన్నిన్ని. కేలంకురులు బట్టి తివిచిననైనన్. చేత తలవెంట్రుకలుబట్టి యీడ్చినప్పటికిన్ని. ఇందిర. లక్ష్మి. చేరరాదు. దగ్గరికిరాదు. అనగా నీతిశాస్త్రకౌశలోపాయవంతుడైనరాజును లక్ష్మి తనుదానెవచ్చి వరించును. ఉపాయరహితుడైనవాన్ని. భయపడేవాన్ని. అందరితొ కఠినోక్తులాడేవాన్ని తలవెంట్రుకలుబట్టి యీడ్చినా లక్ష్మి వరించదనిభావము

౩౪॥ క॥ గృహపేటినుండు మంత్రా। గ్రహనాఢ్యునకున్ రమాభుజంగి సుమంత్రా
గ్రహణవిమూఢునక ది దు। స్సహభీతి ననారతంబు సంపాదించున్.

టీక. మంత్రాగ్రహనాఢ్యునకున్. ఆలోచనయనే మనస్వాభ్యాసనిరతునకు. రమాభుజంగి. లక్ష్మియనే ఆడుసర్పము. గృహపేటినుండు. గృహ. యిల్లనే. పేటిన్. పెట్టెలోను. ఉండు. వసించును. సుమంత్రగ్రహణవిమూఢునకు. ఆలోచనయనే మనస్వామభ్యసించినవానికి. అది. ఆలక్ష్మిభుజంగి. అనారతంబు. నిరంతరమున్ను. దుస్సహభీతిన్. దుస్సహ. సహింపగూడని. భీతిన్. భయమును. సంపాదించున్

ఆశ్రయించును. మంత్రాభ్యాసదక్షుడైనవానిగృహపేటికలో లక్ష్మిభుజంగి యెల్లప్పుడు అణగియుండును. అమంత్రమభ్యసించినవానికి ఆ సిరియనేపాము సర్వకాలము భయము సంపాదించును. అనగా మంత్రమునేర్చినవానికి పెట్టెలో అణగి పాము యేరీతి నుండునో ఆరీతినే మంత్రాలోచనదక్షునికి రమాభుజంగి గృహపేటిలో చిక్కియుండును. మంత్రము రానివానికి పెట్టెలో నున్నపాము వల్ల యెట్లాభయము గలిగియుండునో ఆట్లానే మంత్రాలోచన నేరనివానికి లక్ష్మిభుజంగివల్లను భయముకలిగియుండు. యెప్పుడు పెట్టెలోపాము కరుస్తుందో అని భయపడినట్లు తన హస్తగతమైన రాజ్యము యెప్పుడు వశమైపోవునో యని భయపడుతూ వుండునని భావము.

౩౫॥ క॥ మతిమంతుడు శాంతుడు విశ్రుతగుణసంసిద్ధు డతివిశుద్ధుడు నీతి
ప్రతిరహితుడు బలసహితుడు। గతభయు డనఘుండు కార్యఘటకులు సుమిత్రా

టీక॥ మతిమంతుడు. జ్ఞాపకసిద్ధిగలవాడున్ను. శాంతుడు. ఇంద్రియనిగ్రహముగలవాడున్ను. విశ్రుతగుణసంసిద్ధుడు. ప్రఖ్యాతగుణస్వభావముగలవాడున్ను. అతివిశుద్ధుడు. అత్యంతనిర్మలుడున్ను. నీతిప్రతిరహితుడు. నీతి. నయశాస్త్రమందు. ప్రతిరహితుడు. యెదురులేనివాడున్ను. బలసహితుడు. సైన్యసహితుడున్ను. గతభయుడు. భీతిలేనివాడున్ను. అనఘుండు. పాపరహితుడున్ను. కార్యఘటకులు సుమిత్రా. పనులెన-గూర్చేడువారలు చూడుమా.

విశేషించి యిట్లా చెప్పవలసి చెప్పితిని గాని యుద్ధమెప్పటికిని కరణీయంబు.

౩౬॥ సీ॥ కేవలశమంత్రములు తక్కువలుగాకుండిన। కలుగు పెక్కులకు సన్గలము బలము
శాంతులు నిర్మలస్వాంతులు విక్రమో। దయులు నిశ్చయులు సుధర్మమయులు
కఠినశాత్రవులుసాగా విత్తవంతుని। వేల్పుగాజూచి సేవింతురెప్పుడు
ప్రభుతసహాయనిబంధనంబని చెప్ప। విందుము నీవును వింటివట్లు.

౩౭॥ ఆ॥ కులము గుణము రూపు చెలువంబు మురిపెంబు। మాన ధర్మ విక్రమక్రమముల
వాసిజూడ దబ్బ వాసిని నిరపాయ। శూరసంగ్రహంబు జూచినట్లు.

టీక॥ కోశమంత్రములు తక్కువలుగాకుండిన. కోశ. యొక్క సద్రవ్యములున్న. మంత్రములు. ఆలోచనము లున్న. తక్కువలుగాకుండిన. వెలితిబడకుండినట్లాయెనా. కలుగు శక్తులకు నగ్గలము బలము. శక్తులకున్. సంఖ్యలకు. అగ్గలము. అతిశయమైనటువంటి. బలము. సైన్యము. కలుగు. సంభవించును. శాంతులు నిర్మలస్వాంతులు.— శాంతులు. ఓరుపు గలిగినటువంటివారున్న. నిర్మలస్వాంతులు. నిర్మల. స్వచ్ఛమైన. స్వాంతులు. హృదయము గలిగినటువంటివారున్న. విక్రమోదయులు. ప్రతాపావిర్భావము గలిగినటువంటివారున్న. నిర్భయులును క్షితిరహితులైనటువంటివారున్న. ధర్మమయులు. పుణ్యస్వరూపులైనటువంటివారున్న. కఠినశాత్రవులు సోగా. కఠిన. క్రూరులైనటువంటి. శాత్రవులు సోగా. శత్రువర్గములు కూడా. విత్తవంతుని. ద్రవ్యముగలవానిని. వేల్పుగా జూచి సేవింతురెవ్వడు. వేల్పుగాజూచి. దేవునిగా వీక్షించి. ఎవ్వడు. ఎల్లప్పుడు. సేవింతురు. కొలుతురు. సహాయనిబంధనంబు. సేనాసహాయము. ప్రభుత. బలాతిశయము నని. చెప్ప. వచింపగా వింటిమి. ఆకర్ణింపుదుము. నీవును. నీవున్న. అట్లు. అప్రకారముగాను. వింటివి. ఆలకించితివి. కులము గుణము రూపు చెలువంబు మురిపెంబు. మానధర్మ విక్రమక్రమముల. వాసిజూడ దబ్జవాసిని నిరపాయ శూరసంగ్రహంబు జూచినట్లు. అబ్జవాసిని. మహాలక్ష్మి. కులము. వంశమునున్న. గుణము. గుణమునున్న. రూపు. ఆకారమునున్న. చెలువంబు. శృంగారమునున్న. మురిపెంబు. ముద్దునున్న. మాన. అభిమానమునున్న. ధర్మ. న్యాయమునున్న. విక్రమక్రమముల. పరాక్రమరీతులనున్న. వాసి. యొక్కవే. చూడడు. వీక్షింపడు. నిరపాయ. అపాయరహితమైన యోచన గలిగిన. శూర. విక్రాంతులయొక్క. సంగ్రహంబు. స్వీకరించుటను. చూచినట్లు. వీక్షించినట్లుగాను. అనగా నర్థవంతుడు సమస్తజనసేవ్యుడు. నీతివంతుడు మహాలక్ష్మీకటాక్షానకు పాత్రుడుగనక రాజైనవాడు కోశసంగ్రహము మంత్రిసంగ్రహము చేయవలెనని తాత్పర్యము.

౩౫॥ క॥ ఏరీతి జైత్రయాత్రా। ప్రారంభము జెల్లు పతికి ప్రజలేమి నభ
శ్చారత గూడునె పక్షికి। భూరిబలాధ్యక్ష పక్షములు లేకున్నన్॥

టీక॥ పతికి. రాజునకు. ప్రజలేమి. సైన్యములేని పక్షమందు. జైత్రయాత్రాప్రారంభము. యుద్ధజయగమనారంభము. ఏరీతి. ఏప్రకారము. చెల్లు. సాగును. పక్షికి. పులుగుకు. భూరిబలాధ్యక్ష. భూరి. విస్తారమైన. బల. సైన్యమునకు. అధ్యక్ష. అధిపతియైనవాయసరాజా. పక్షములు లేకున్నన్. రెక్కలులేకపోతే. నభశ్చారతగూడునె. నభశ్చారత. ఆకాశగమనము. కూడునె. సమకూరునా. అనగాయో భూరిబలాధ్యక్షుడైన రాజా సైన్యబలములేనివానికి యుద్ధజయయాత్రాప్రారంభము యేరీతి చెల్లును. చెల్లదు. రెక్కలులేకపోతే పక్షికి ఆకాశగమనము యేప్రకారము కూడును. పక్షులకు గమనగతికి రెక్కలే బలము. అదేప్రకారము రాజునకు యుద్ధజయగమనానకు సైన్యము బలము. అదిలేనివానికి యుద్ధప్రసక్తి కూడదని భావము.

౩౯॥ క॥ ఘోరారివీరపారావారం బేపాట దాటవచ్చు సహాయా
ధారత దాను గోరక। పౌరుషసంపన్నుడగు నృపాలాగ్రణికిన్॥

టీక॥ ఘోరారివీరపారావారంబు. ఘోర. భయంకరమైనటువంటి. అరివీర. శూరులయిన శత్రువులనే. పారావారంబు. సముద్రము. ఏపాట. దేనిచేతను. దాటవచ్చు. తరణము జేయగూడును. సహాయ. తోడ యొక్కతోడు అనే. ఆధారత. ఆధార. అవలంబనమైన. తరిన్. ఓడను. తాను గోరక. తాను. రాజైనవాడు. కోరక. ఇచ్ఛయింపక. పౌరుషసంపన్నుడగు నృపాలాగ్రణికిన్. పౌరుషసంపన్నుడగు. శౌర్యసంపన్నుడైన. నృపాలాగ్రణికిన్. రాజశ్రేష్ఠునకు. వైరిపారావారము యేలాగున తరింపగూడును. అనగా. తరింపగూడదని భావము

౪౦॥ క॥ ధనమంత్రసహాయంబు లెసనరిన భూవిభునికన్నియును గలవట్ల
య్యును సమర మకరణీయము। చననేరదు సంధి సహజశత్రులమగుటన్॥

టీక॥ ధనమంత్రసహాయంబులన్. ధన. ద్రవ్యముయొక్క. మంత్ర. ఆలోచనయొక్క. సహాయంబుల. ఉత్సాహచేతను. ఒనరిన. కూడిన. భూవిభునికి. రాజునకు. అన్నియును. సమస్తమైన వస్తువులు. కలవే ఉన్నవి. అట్లయ్యును. ధనమంత్రములు గలిగిన్ని. సమరమకరణీయము. సమరము. యుద్ధము. అకరణీయము. చేయదగినదిగాదు. సహజశత్రులమగుటన్. మనము ఘూకములు. స్వభావముగా విరోధులమైనందున. సంధి. సలహా జేసుకోవడము. చననేరదు. జరగనేరదు. అనగా సరి

పడదు. కులములు పుట్టిననాటనుంచి విరోధముకరాదాపుట్టినవారికిసంధిసంబంధంబులుయెన్నటికిజానేరవనియు
ద్ధము. ఏలాగంటె. సూర్యునికి కలువలకు. చంద్రునికి కమలములకు. భ్రమరములకుసంపంగికి. నిశాకరునికిచక్ర
వాకములకుసంధిష్మైత్రేప్రకారముజరిగప్పా అప్రకారమేగూబలకుకాకులకుసంబంధముజరగదబాధావ
ము॥

వ॥ ఘూకకాకంబులకుసహజవైరానుబంధంబు మంత్రభేదంబుననకాదు
వాత్స్వారుష్యుంజెప్పరికిజేటుజేయుదు. ఇదిస్పష్టార్థము.

౪౧॥ క॥ భీషణశార్దూలతనూవేషముదనకమరతొల్లివిస్మృతసస్యా
న్వేషణతత్పరమతివా। గ్గార్దభంబుననుక్కయిరముద్రుంగడెపుడమిన్.

టీక॥ తొల్లి. లోగడ. భీషణశార్దూలతనూవేషముదనకమర. భీషణ. భయంకరమైన. శార్దూల. పెద్దపులియొ
క్క. తనూ. దేహముయొక్క. వేషము. రూపము. తనకమర. తనకుప్పుగా. అనగాపెద్దపులిచర్మముతనదేహమం
దుగట్టిపెద్దపులియాకారముతనకేర్పరచగానినర్థము. విస్మృతసస్యాన్వేషణతత్పరమతి. విస్మృత. విస్త
రింపజేయబడిన. సస్య. పైర్లయొక్క. అన్వేషణ. వెతకుటయందు. అనగాతినుటయందు. తత్పర. ఆసక్తమైన.
మతి. బుద్ధిగలిగిన. ఒక్కయిరము. ఒక్కగాడిదె. వాగ్దోషంబున. అరుపుయొక్కపారుష్యదోషముచేతను. పు
డమిన్. భూమియందు. ద్రుంగడె. చావదా

౪౨॥ క॥ నావినివాయసపతిచిర। జీవికినిట్లనియెనీతిశీలాయెలా
గీవిధముతేటబడజెప్పు। మావినియెదననినతనికతడిట్లనియెన్.

టీక॥ నావిని. చిరజీవిచెప్పినకథనాలకించి. వాయసపతి. మేఘవర్ణుడు. చిరజీవికి. చిరజీవితోను. ఇట్లని
యె. ఈమాటపలికె. నీతిశీలా. ధర్మన్యాయవంతుడైనచిరజీవి. ఈవిధము. నీవన్నకథాప్రకారము. ఏలా
గు. ఏప్రకారము. తేటబడజెప్పుమా. వినియెద. తేటపడ. తెలిసేటట్లుగా. చెప్పుమా. వచింపుమా. వినియెద
ఆకర్ణించెదను అనిన. అనగా. అతనికి. మేఘవర్ణునికి. అతడు. ఆచిరజీవి. ఇట్లనియెన్. ఈమాటజెప్పెను.

౪౩॥ క॥ ఒకపురినొకచాకలివా। డొకదిక్కుననొకనిచేతనొకగాడిదవె
ల్వకుబుచ్చుకొనియెపౌర। ప్రకరపటీభృతికిమేనుబటువైయునికిన్.

టీక॥ ఒకపురి. ఒకగ్రామమందు. ఒకచాకలవాడు. ఒకరజకుడు. ఒకదిక్కున. ఒకప్రదేశమందు. ఒకనిచేత. ఒకమను
ష్యునిచేత. ఒకగాడిదె. ఒకగర్దభమును. పౌరప్రకరపటీభృతికి. పౌర. పురజనులయొక్క. ప్రకర. సమూహ
ముయొక్క. పటీ. వస్త్రములయొక్క. భృతికి. మోయుటకు. మేనుబటువైయునికిన్. శరీరముదృఢముగా
నుండుటచేతను. వెల్వకుబుచ్చుకొనియె. రూకలకుకొనుక్కొనెను.

౪౪॥ క॥ వలువలుచలువలుజేసెడి। నెలవైనపగళ్లనిలిపినిశియగుటంబున
పులుగాకిచాకిపెనుగా। ల్పులిచర్మముగట్టిసస్యములకెగవిడుచున్॥

టీక. వలువలు. వస్త్రములు. చలువలుజేసెడి. క్షాళనముజేసెటి. నెలవైన. చాకిరేవులో. పగళ్లు. దివము
తా. నిలిపి. ఉంచి. నిశియగుటయు. రాత్రిగాగానె. అప్పులుగాకిచాకి. తుంటరియగునారజకుడు. పె
నుగాల్పులిచర్మము. వ్యాఘ్రముయొక్కతోలును. కట్టి. బంధించి. సస్యములకు. పైర్లకు. ఎగవిడుచున్. వ
దిలిపెట్టును॥

౪౫॥ క॥ అదికడుపుప్పైకెలదియుందిని। సదనమునకుమగుడివచ్చుసరిప్రొద్దునని
ట్లదనరసియరుగదిరుగగ। పొదజెడిరోయెన్పైరుకొన్నిప్రాటలుచనియెన్

టీక. అదికడుపుప్పైకెలదియుందిని. అది. ఆగార్దభము. కడుపుప్పైకెలదియున్. ఉదరము. పట్టినంతా. తిని.
మేసి. సదనమునకు. ఇంటికి. సరిప్రొద్దున. అర్ధరాత్రమందు. మగుడివచ్చు. మరలనేతెంచును. ఇట్లు. ఈ
ప్రకారము. ఆదనరసి. వేళదెలిసి. అరుగదిరుగన్. రాగాపోగా. పైరు. సస్యము. పొదచెడిరోయెన్. శుద్ధ
ముగాపాడైపోయెను. కొన్నిప్రాటలుచనియెన్. ఈప్రకారముకొన్నిదినములుగడిచెను.

౪౬॥ క॥ పొలమరయుకర్షకుల్లది। పులిగాతలపోసిభీతిపుళిపుళియగుచున్
తలసాలవెడలరందొక। హాలికుడుశరచాపహస్తుడైనిశ్శంకన్.

టీక. పొలమరయుకర్షకుల్. పొలము. పైరుగలభూమిని. అరయు. చూడవచ్చిన. కర్షకుల్. సేద్యగాండ్లు
మది. మనస్సునందు. పులిగా. వ్యాఘ్రముగా. తలపోసి. యోచనజేసి. భీతి. భయముచేత. పుళిపుళి
యగుచున్. నలినలియౌచున్న. తలసాల. మొగసాల. తలవాకిలియందుట. వెడలరు. విడిచియవతలికిపో
రు. అందు. వారిలో. ఒకహాలికుడు. ఒకకాపు. శరచాపహస్తుడై. ధనుర్బాణధరుడై. నిశ్శంకన్. సంశయ

ముపేకను..

౪౭. క. నెలపొడిచిన దూర్వాసరరుచి|గల గొంగడి ముసుకు దిగిచి కడువడి తనయిల్
వెలువడి చని గని తనపొలం|గల పొలిచిన వాని పెంటి గాడిదె యనుచున్

టీక. నెలపొడిచిన. చంద్రోదయమైనయనంతరము. దూర్వాసరరుచి. కాంచనముతెల్లనికాంతి. కల. కలిగిన. గొంగడి. కంబడి ముసుకు దిగిచి. శిరఃప్రభృతి జారవేసుకొని. కడువడి. మిక్కిలి వేగముగాను. తనయిల్. తన. తనయొక్క. యిల్. గృహము. వెలువడి చని. బయలుదేరిపోయి. తనపొలంగల. తనపొరుగుభాగమునందు. పొలిచినవాని. సమయనిర్ణయమైనవాని. కని. చూచి. పెంటిగాడిదె యనుచున్. గార్దభియని. అనగా కంచముతెలుపువన్నెగలకంబడి కప్పుకొనిపోయి పొంచుకొని కలార్భ్యన్నపొలికుక్షి యాపూరి యాకృతి గలిగిన గాడిదె జూచి యీరాకాపవాన్ని ఆడుగాడిదె యని తలంచిన దియర్యైన నితాత్పర్యము

౪౮. క. మెండుగ నుద్ధాపించిన|దండము గమనమున కెగ్గు దలపగ వీనుల్
బెండుపడ నొండ్రపెట్టుచు|దుండగపుఖురంబు తనకె దుర్భరతరమై

టీక. మెండుగ. అతిశయముగా. ఉద్ధాపించిన. లేవనెత్తిన. దండము. శిశ్నము. గమనమునకు. నడకకు. ఎగ్గుదలపగ. అడ్డము సేయుగా. వీనుల్. చెవులు. బెండుపడ. చెవులు బట్టెపట్టుగా. ఓండ్రపెట్టుచు. కూతలు వేయుచున్న. దుండగపుఖురంబు. దుండగపు. దుష్టమైన. ఖురంబు. గాడిదె. తనకె దుర్భరతరమై. స్వాభి-ముఖముగా రాగాను.

౪౯. క. హాలికుడు నీవాయనుచున్|చలి విడిచి ప్రవాసమెసగ శయములగాళ్లం
జిలపిల నెదురుగ వచ్చిన|నలగాడిదె యుం ధ్రువాశి నలతికి వచ్చెన్.

టీక. హాలికుడు నీవాయనుచున్. హాలికుడు. శస్త్రగాడు. నీవాయనుచున్. గార్దభమా యంటున్న. చలి విడిచి. భయము వదలి. ప్రవాసమెసగ. నవ్వురాగా. శయముల. చేతుల. కాళ్లన్. పాదములచేతనున్న. పిలపిల. బడిబడిగా. ఎదురుగ వచ్చినన్. అభిముఖముగా రాగాను. అలగాడిదెయున్. ఆరాసభమున్ను. ధ్రువాశి. దూకుడుచేతను. అలతికి. సమీపానికి. వచ్చెన్. చేరెను. చేతులా కాళ్లా పిలపిల వచ్చెననగా తాను పెంటిగాడిదవలె వంగుకొని చేతులా కాళ్లా నడుస్తూ పోతుగాడిదె దెబ్బమీసెట్టు వచ్చెననియర్థము.

౫౦. క. తగిలి తనపైరు మేసిన|పగయుగ్గలమగుటకు కినిసి పటుముష్టిన విల్
దిగిచి ఘనతరశరంబున|తెగనేసిన గార్దభంబు ద్రెళ్లె పుడమిన్.

టీక. తగిలి తనపైరు మేసిన పగయుగ్గలమగుట. తగిలి. అంటి. తన. తనయొక్క. పైరు మేసిన. సస్యము దిన్న. పగ. శాత్రవము. ఉగ్గలమగుట. అతిశయమైనందున. కినిసి. కోపించి. పటుముష్టిన. దృఢముష్టిచేతను. విల్ దిగిచి. ధనుస్సు యీడ్చి. ఘనతరశరంబున. గొప్పబాణముచేతను. తెగనేసిన. చావవేయగాను. గార్దభంబు. గాడిదె. పుడమిన్. భూమియందు బడి. ద్రెళ్లె. చచ్చెను.

వ. ఇది వాగ్దోషఫలంబు వెండియు. ఇది సులభము

౫౧. క. అతిభుక్తియు నత్యుక్తియు|మృతికిం గారణములండ్రు మితభోజనమున్
మితవచనంబును సమరా|నతవైరి వృద్ధికారణములండ్రార్యుల్.

టీక. అతిభుక్తియు. మిక్కిలి భోజనమున్ను. అత్యుక్తియు. మిక్కిలి మాటలాడుటయున్ను. మృతికిన్. మరణమునకు. కారణములు. హేతువులని. అండ్రు. అందురు. మితభోజనమున్. యుక్తమగు భుక్తియు-న్ను. మితవచనంబును. యుక్తభాషణమున్ను. సమరానతవైరి. సమర. యుద్ధమందు. ఆనత. నమ్రులైన. వైరి. శత్రువులు గలవాడ యను రాజా. ఆర్యుల్. పెద్దలు. వృద్ధికారణములండ్రు. ఎసగుటకు హేతువులని చెప్పుదురు. అనగా పెంపుచేసే వియనుట.

౫౨. క. అని చెప్పిన చిరజీవిం|గని వాయసరాజు బలికె కౌశికములకున్
మనకుం బగ వాగ్దోషం|బున వాటిలె నంటి విది చెప్పుము వినవలతున్.

టీక. అని చెప్పిన. ఈప్రకారము చిరజీవి పల్కగానే. చిరజీవింగని వాయసరాజు బలికె. ఆచిరజీవిని చూచి మేఘవర్ణుడు చెప్పెను. ఓ చిరజీవి. కౌశికములకున్. గూబలకున్ను. మనకున్. అనగా వాయసములకున్ను. వాగ్దోషంబున. మాటలదోషముచేతను. పగ. శత్రుత్వము. వాటిలెనంటివి. సంభవించెనని చెప్పితివి. ఇది చెప్పుము వినవలతున్. ఈపగ బుట్టిన విధము పలుకుము నే నాకర్ణింపవలెను.

వ. అనిన చిరజీవి మేఘవర్ణున కిట్లనియె.

౫౩. చ. అపరిమితాసురాగములయందున వలయాద్రిపరివభూపత

త్రిపటలి మంత్రకలాపము నరించి మదాంధ దివాంధ ముఖ్యమహో
కుపితము పక్షిరాజ్యమునకున్ పతిగా నొనరింప బూనియు
న్నప్పుడొక వృద్ధకాకమటకై యరుదెంచిన పక్షులన్నియున్.

టీక. అపరిమితానురాగములయ్యెన్. అపరిమిత. మితములేనటువంటి. అనురాగము. స్నేహాతిశయము. ఒలయన్. ఒప్పుగా. వలయాద్రిపరీతభూపతత్రిపటలి. వలయాద్రి. చక్రవాళపర్వతముచేతను. పరీత. చుట్టబడ్డటువంటి. భూ. భూమియందుండేటి. పతత్రిపటలి. పక్షిసమూహము. మంత్రకలాపము నరించి. ఆలోచనకుగుంపుగూర్చి. కుపితము. కోపశీలమైన. మదాంధదివాంధముఖ్యన్. మదాంధ. మత్తమైన. దివాంధ-ముఖ్యన్. పగలుగానని. పక్షి. అనగా గుడ్లగూబ. రాజ్యమునకున్. పక్షులకులదొరతనమునకు. పతిగా. ప్రభువునుగా. ఒనరింపబూని. చేయనూహించి. అన్నప్పుడు. అన్నసమయమందు. ఒకవృద్ధకాకమటకైయరుదెంచిన. ఒకవృద్ధకాకము. ఒకముసలివాయసము. అటకై. అక్కడికి. అరుదెంచిన. వచ్చిన. పక్షులన్ని-యున్. పక్షులంతానున్ను.

౧౮. క. పెడపెడనొండొక కొండొక తడవు విచారించి సమత తమలోననియెన్
జెడకిది బహుకాలంబులు। గడపినయది గాన నుచితగతి నెరుగించున్.

టీక. పెడపెడ. బడిబడిగా. ఒండొక. ఒకరితోనొకరు. కొండొకతడవు. కొంతసేపు. సమత. సరిగా. తమ-లోన్. అనగా పక్షులలోను. విచారించి. ఆలోచించి. అనియెన్. పలికెను. ఇది. ఈకాకి. చెడక. చక్కగాను. బహుకాలంబులు. అనేకదినములు. గడపినయది. కడతేరినది. గాన. కనక. ఉచితగతి నెరుగించున్. ఉచితగతిన్. తగినజాడను. ఎరుగించున్. తెలియజెప్పును.

౧౯. వ. కార్యాలోచనంబున నందరము సమర్థులము కార్యనిర్ణయసమ
ర్థంబగు దీని నడిగి. చూతమేయని యాతిథ్యంబాచరించి పరిపృష్టిం
చితమయభిప్రాయంబు జెప్పిన నప్పక్షులకు వాయసాధ్యక్షుండిట్లనియె.

టీక. కార్యాలోచనంబునన్. చేయదగినపనిచేసే ఆలోచనయందు. ఇందరము. మనమంతా. అసమ-ర్థులము. సామర్థ్యముచాలనివారము. కార్యనిర్ణయసమర్థంబగు. కార్య. కృత్యముయొక్క. నిర్ణ

యముచేసుటయందు. సమర్థంబగు. శక్తిగలిగిన. దీని. ఈవాయసమునను. అడిగిచూతమేం. విచారించికను-గొందుము. అని. ఆతిథ్యంబాచరించి. అనగా. గృహమునకువచ్చినవానికిచేసేపూజచేసి. పరిపృష్టించి. చు-ట్టూకూర్చుని. తమయభిప్రాయంబు. ఘూకమునకు పక్షిరాజ్యాధిపత్యప్రదానతాత్పర్యము. చెప్పినన్. ప-
...లకు. ఆపులుగులతో. వాయసాధ్యక్షుండు. బలిభుక్ప్రేష్ఠము. ఇట్లనియె. ఈమాట

జెప్పను
మువిన్నవెగటుగాదె
యనలుకుగాదె
డజాలిగాదె
పీడబట్టుకొనదె
...ప్రదుంబపక్షమంబు

రణమేయురారచెప్పెడు.
గాదె. కర్ణ. చెవులయొక్క
...దులవెకె. అతూన్నన. వాం
ఆకర్ణింపగాను. వెగటుగా
...ల్లానైనటువంటి. కాకోద

ర. సర్పముయొక్క. ఉగ్ర. భయంకరమైనటువంటి. స్ఫుటా. పడగవలెను. స్ఫుట. ప్రకాశిస్తూవుండేటి ముఖింబు. మొగమును. ఆలోకనముజేయు. చూచేటికొరకు. ఉలుకుగాదె. భయముగాదా. భ్రమదుల్లూకభ్రాంతిభాగపేక్షణదృష్టి. భ్రమత్. తిరుగుతూవుండేటి. ఉల్లూక. కొంకరయొక్క. భ్రాంతి. భ్రమను భాక్. పొందినటువంటి. అపేక్షణదృష్టి. కంటిచూపుయొక్క. సరణి. మార్గమందు. త్రిప్పుచుండ. తిరుగుచూపుండగా. జాలిగాదె. వ్యథగాదా. కర్కశవ్యాయామగరుదమంగళమరుత్ప్రసృతిసోకినపీడబట్టుకొనదె. కర్కశ. కఠినములైనటువంటిన్ని. వ్యాయామ. గొప్పలైనటువంటి. గరుత్. రెక్కలయొక్క. అమంగళమరుత్ప్రసృతి. అమంగళ. అశుభకరమైన. మరుత్. వాయువుయొక్క. ప్రసృతి. ప్రసరణము. సోకిన. తాకిన. పీడబట్టుకొనదె. పీడ. జెష్ట. పట్టుకొనదె. చేకొనదా. దారుణోత్కారమప్రియదర్శనంబు. దారుణా. ఘోరమైనటువంటి. ఆకారము. శరీరముగలిగినటువంటిన్ని. అప్రియదర్శనంబు. చూడనిష్టములగా

నటువంటిన్ని. ప్రకృతిరౌద్రంబు. ప్రకృతి. స్వభావముచేత. రౌద్రంబు. భీషణమైనటువంటిన్ని. అపశ్రమంబు.
శాంతముకానటువంటి. ఘూకము. గుడ్లగూబ. ఏయూర. ఏగ్రామమందు. పికశారికాకలాపి. కీరకావముఖ్య
భరణమెయ్యూరచెప్పుమా. పికీ. కోవెలలున్ను. శారికా. గోరువంకలున్ను. కలాపి. నెమళ్లున్ను. కీరకా. చి
లుకలున్ను. ముఖ్య. మొదలైనపక్షులయొక్క. భరణము. రక్షణమున్ను. ఏయూర. ఏగ్రామములోనో
చెప్పుమా. నుడువుమా. అనగాపక్షులన్నిఘూకానకుపక్షిరాజ్యమియ్యవలెననియున్నవియుక్త
మా. అయుక్తమాచెప్పుమనిపక్షులుఅడిగితేవృద్ధకాకముచెప్పినక్రమము. చెవులకు. హృదయానకు
సూదులవలెనాటేటువంటితీక్ష్ణములైవికారములైనమాటలువినేటందుకువేగటుగాదా. కృష్ణసర్పముపడగవలె
భయంకరమైనముఖముజూచితేభయముగాదా. కొరవులుదిప్పినట్లుఆగ్రహనిప్పులురాలుస్తూవుం
డేచూపులుజూడనసహ్యముగాదా. కరుకైనకేకలగాలిసోకినంతనే అమంగళకరమైజెప్పగొట్టు
దా. దారుణమైనఅప్రియదర్శనమైప్రకృతిరౌద్రమైక్షుద్రమైయశస్వమునైనఘూకమెక్కడశుకపికా
దిసుకుమారపక్షులరాజ్యమెక్కడదీనికిరాజ్యమిచ్చుటసర్వాన్యాయముగాదా. కాగాయివ్వరాదని
యీవాయసముమందలించెననితాత్పర్యము.

౫౮. క. దారుణదృష్టివికారాకారమతిక్రూరమహముగాననుకరుణో
దారంజెట్లయ్యెదురాత్మారంభంబెరుగజెప్పుడాయినవలతుర్.

టీక. దారుణదృష్టివికారము. దారుణ. భయంకరమైన. దృష్టి. చూపు. వికారము. వైపరీత్యము. ఆకారము.
రూపము. అతిక్రూరము. అత్యంతభయంకరము. అహము. పగలు. కానదు. చూడదు. దివాంధముగను
కను. కరుణోదారంబు. దయారసాతిశయమైనయీఘూకము. రక్షారంభంబు. రాజ్యపరిపాలనయోగ్యము
పట్టెయ్యెడు. ఏప్రకారమయ్యేని. వినవలతుర్. ఆలింపగోరుచున్నాను. యెరుగజెప్పుడా. తెలియపలుకండి.

౫౯. క. వ్యపదేశశ్రియమెరసిననృపునింపెసలారనాశ్రయించినకలుగుర్
విపులసుఖములమృతకిరణవ్యపదేశతకుశలమందదాశశమడవిన్.

టీక. వ్యపదేశశ్రియమెరసిన. వ్యపదేశ. పేరుప్రతిష్ఠగల. శ్రియ. వ్యాపారముచేతను. మెరసిన. ప్రకా

శించిన. నృపునిన్. రాజును. ఇంపెసలార. కార్యసిద్ధిఅయ్యేటట్టుగా. ఆశ్రయించిన. అనుసరించితే. విపులసుఖములు. విస్త
రమైనసౌఖ్యములు. కలుగుర్. చేకూరును. అమృతకిరణవ్యపదేశత. చంద్రునిపేరుచెప్పుకున్నందుచేత. అడవిన్. అర
ణ్యమందు. శశము. కుందేలు. కుశలమందదా. క్షేమముజెందలేదా.

౬౦. క. అనుకాకమునకుంపులుగులువినయంబునబలికెతెలుపవెశశకంబ
ద్విజరిపువ్యపదేశంబునభద్రముగనుటకరటముఖ్యావమాకున్.

టీక. అను. ఈప్రకారముచెప్పిన. కాకమునకు. వాయసమునకు. పులుగులు. పక్షులు. వినయంబున. వి
నీతితోడను. పలికె. ఉత్తరముచెప్పెను. శశకంబు. కుందేలు. ద్విజరిపువ్యపదేశంబున. ఆచంద్రుని
పేరుజెప్పినందున. భద్రముగనుటు. సౌఖ్యమందుట. కరటముఖ్యా. కాకశ్రేష్ఠ. మాకున్. మాకున్ను. తెలుప
వే. వివరింపుమా.

వ. అనియడిగినవాయసపుంగవంబప్పిహంగంబులకిట్లనిచెప్పదొడంగె. ఇదిస్పష్టము.

౬౧. "అగళద్దుర్ధరతీక్ష్ణభాస్వదభీషువ్యాపూతపాతక్షుర
న్నగమస్తక్షతజంబుపశ్చిమమరుద్వృద్ధత్రిధామజ్వల
న్నగమంతర్జలనిర్ఝరంబుమృగతృష్ణావారివాదీపంచితా
ద్యగముష్ణాగమవయ్యెతుల్లిప్పరజిత్వాలాంబకాజీలమై

టీక. అగళద్దుర్ధరతీక్ష్ణభాస్వదభీషువ్యాపూతపాతక్షురన్నగమస్తక్షతజంబు. అగళత్. జారిపో
కుండావుండేటి. దుర్ధర. భరింపగూడనటువంటి. తీక్ష్ణ. చురుకైనటువంటి. భాస్వత్. సూర్యునియొ
క్క. అభీషు. కిరణములనేటి. వ్యాపూత. ప్రహారములయొక్క. పాత. పడుటచేతను. క్షురత్. జారు
తూవుండేటి. నగ. మెకములయొక్క. మస్తక్షతజంబు. మస్త. శిరస్సులయొక్క. క్షతజంబు. రక్తము
గలిగినటువంటిన్ని. పశ్చిమమరుద్వృద్ధత్రిధామజ్వలన్నగము. పశ్చిమమరుత్. పడమటిగాలివల్లను
వృద్ధ. అతిశయించినటువంటి. త్రిధామ. అగ్నిచేతను. జ్వలత్. మండుతూవుండేటి. నగము. పర్వ
తములుగలిగినటువంటిన్ని. అంతర్జలనిర్ఝరంబు. అంతర్జల. లోపలికిపోయిననీరములుగలిగిన. నిర్ఝరం

ము. శలయేర్పడగలిగినటువంటిన్ని. మృగతృష్ణావాహినీవంచితాధ్వగము. మృగతృష్ణా. యెండమావులనెడి. వాహినీనదులచేతను. వంచిత. మోసపుచ్చబడ్డటువంటి. అధ్వగము. మార్గస్థులుగల. ఉష్ణాగమము. గ్రీష్మావిర్భావము. తెల్లిపూర్వము. పురజిత్ఫాలాంబకాభీలమై. పురజిత్. శివునియొక్క. ఫాలాంబక. లలాటనేత్రమువలెను. అభీలమై. మహాభయంకరమై. అయ్యె. ఆయెను. ఎండకాలము వచ్చెనని తాత్పర్యము.

౬౨ ఉ॥ జలధరముల్ ధరాస్థలికి జారెననం దినదనాథరశ్మికిం
తొలఁగకపోయెఁ బయల్ బెరసెనో తిమిరంబులు నాగజంగమా
ద్రులగతి గండకంపితగిరుల్ కరులారయ నెక్కొనెక్కువై
యలఘుమృగేంద్రభీతిరహితాటవిలో విహరించు నేర్పునన్॥

టీక॥ జలధరముల్. మేఘములు. ధరాస్థలికి. భూమికి. జారెననన్. గళితమైవచ్చెనో అన్నట్టుగానున్న. దిననాథరశ్మికిన్. దిననాథ. సూర్యునియొక్క. రశ్మికిన్. తేజస్సునకు. తొలగక. డాగక. తిమిరంబులు. చీకట్లు. బయల్ బెరసెనో. బయిటనిల్చెనో. ఆహా. ఆశ్చర్యము. నాగ. అనగా జంగమాద్రులగతి చరించేపర్వతములవలెనే. గండకంపితగిరుల్. గండ. కటప్రదేశము చేతను. కంపిత. కదలింపఁబడ్డటువంటి. గిరుల్. పర్వతములు గలిగినటువంటి. కరులు. ఏనుగులు. అరయ. చూడగా. నెక్కొనెక్కువై. గణనాతీతములై. అలఘుమృగేంద్రభీతిరహితాటవిలో. అలఘు. అతిశయమైన. మృగేంద్ర. సింహములయొక్క. భీతి. భయము. రహిత. లేని. అటవిలో. అరణ్యమందు. నేర్పునన్. ఉపాయముచేతను. విహరించు. సంచరించును. అనగా. ఆకాశమునుంచి దిగివచ్చిన మేఘములవలెనున్న. సూర్యరశ్మికి భయపడక బయిటనిలిచిన చీకటివలెను నల్లనైనయేనుగులు అసంఖ్యములై సింహభయములేనియొకయడవిలో విహారము చేస్తూ వుండునని భావము.

౬౩॥క॥ ఏకసరోవరముగుసల। భీకరగహనమున నిలువఁబెగడి పిపాసా
వ్యాకులితమానసములప్రౌఢాకరులిట్లనియె యూథపాధ్యక్షునకున్॥

టీక॥ ఏకసరోవరముగన్. ఒక్కసరస్సుగలిగినటువంటి. అలభీకరగహనమున. ఆ భయంకరారణ్యమందు నిలువబెగడి. ఉండ భయపడి. పిపాసావ్యాకులితమానసములు. పిపాస. దప్పిచేతను. వ్యాకులిత. కల

తపెట్టబడ్డ. మానసములు. మనంబులుగలిగిన. ఆకరులు. ఆయేనుగులు. అప్పుడు. ఆగ్రీష్మమందు. యూథపాధ్యక్షునకున్. గజరాజునకు. ఇట్లనియె. ఈమాటజెప్పెను.

౬౪ శ్లో॥ ఇచ్చోటిసరము శరముల్। విచ్చేకొనన నిగిరె మెప్పునీళ్లకరోవాని
ప్పుచ్చరమై యెవ్విధి మన। వచ్చును వారిగ ప్రవారివలె మాకానన్॥

టీక. ఇచ్చోటిసరము. ఇచ్చోటి. ఈయరణ్యమందుండే. సరము. కొలనిలోని. శరముల్. జలములు విచ్చేకొనన. మనసు వచ్చినట్లుతాగగా. ఇదిరె. ఇగిరెను. మెప్పునీళ్లకు. ఆహారపానములకు. నిప్పుచొరమై. దరిద్రమై. అయో. అయ్యో. ఎవ్విధి. ఏప్రకారము. అవారిగ. నీళ్లులేక. మనవచ్చున్. బ్రతుకవచ్చును. మాకానన్. మాకుతాగను. ప్రవారివలె. కానాప్పుదకముకావలెను. బిందాగాప్పుదకముకావలశినమాకునీళ్లులేకయెట్లాబ్రతుకవచ్చునని యూథపునితో ఆయేనుగులంతాపలికినవని తాత్పర్యము

౬౫॥క॥ ఆపాతాళగభీరపయోపూర్వమహాప్రవాహమైననకూపా
రాపరిమితసరమైనం। జూపుము విరవిరకపోవజొచ్చెన్ తనువుల్॥

టీక॥ ఆపాతాళగభీరపయోపూర్వమహాప్రవాహమైనన్. ఆపాతాళ. రసాతలపర్యంతమున్న. గభీర లోతైనటువంటి. పయః. ఉదకములుగలిగినట్టువంటిన్ని. అపూర్వ. ముందెన్నడు చూడనటువంటి. మహాప్రవాహమైనన్. పారేయేరైన. అకూపార. సముద్రమువలెనె. అపరిమిత. విస్తారమైన. సరమైనన్. కాసారమైనా. చూపుము. అగుపరచుము. తనువుల్. శరీరములు. విరవిరకపోవ. యెండయెండిపోవుటకు చొచ్చెన్. సాగెను.

౬౬॥వ॥ అనివచనోదరంబులు చాపిబిన్నవైయున్న యన్నీచదశపశావల్లభుండర
సి విభుఘంజైనతడయుకరెంపుటికిసర్వక్షోణంబులుగానివానికెన్నిగజంబు
౬౭ లంజిలిచి యనుజీవులారా యప్రతిహతమనోరథంబులగహనఘం
టాపథంబులం బరచి యగాధశరంబగుసరంబుగనుంగొనిరండుపొం
డనినియోగించిన॥

టీక. అని వదనోదరంబులు చూపి. అని. ఈప్రకారము. వదనోదరంబులు. వదన. ముఖములున్ను. ఉదర కడుపులున్ను. చూపి. కనుపింపఁజేసి. విన్నఁదైయున్న. చిన్నబోయియుండిన. అన్నిచదశ. వాటికష్టమైనయవస్థను. దశాపన్నభుండరసి. కరేణుభర్తృజూచి. నిమిషంబు సందడయక. ఘృణాపాత్రమ్మైన ఆలస్యముచేయక. పప్పటిలి. సర్వదా. సత్వక్షీణంబులుగాని. బలిమిచెడనివాని. కొన్నిగజంబులం బిలిచి. ఏనిగలకొన్నిటిని రమ్మని. అనుజీవులారా. సేవకులారా. అప్రతిహతమనోరథంబుల. అప్రతిహత. ఆటకట్టుబడనటువంటి. మనోరథంబుల ఇచ్ఛలనెరవేరదగువారలచేతను. గహనఘంటాపథంబులంబరచి. గహన. అరణ్యమందుండెటి. ఘంటాపథంబుల్ గొప్పదోవను. పరచి. పోయి. అగాధశరంబగు. అగాధ. లోతైనటువంటి. శరంబగు. ఉదకముగలిగినటువంటి. సరంబుగనుంగొని. కొలనుజూచి. రండుపొండనినియోగించిన. రండుపొండని. రాపొండియని. నియోగించిన. ఆజ్ఞాపించిన.

సీ. మదవనేచరవధూమధురగానధ్వనివివశకుంజరక్రోడవిషధరములు
పరిపక్వఫలవిలుబ్ధస్తబ్ధరోమదంష్ట్రాటంకభిన్నగోత్రారుహములు
ధరచరత్పవనబాంధవదవవ్యాయామధూమకల్పితమేఘదుర్దినములు
చరమదిఙ్ముఖపతజ్జరఠకాసరవిరక్తవ్యాఘ్రభీతఖడ్గమృగములు
తే. పవనతరళసరస్స్తేయసారమేయ. దశనదంశననిష్ప్రాణతరుణహారిణ
నాభిసారభ్యదశదిశాంతఃస్థలములు ఘోరకాంతారములు కొన్నికొన్నిగడచి.

టీక. మదవనేచరవధూమధురగానధ్వనివివశ. మద. యౌవనగర్వితలైన. వనేచరవధూ. భిల్లస్త్రీలయొక్క. మధుర. శ్రావ్యమైనటువంటి. గానధ్వని. సంగీతరవశ్రవణముచేత. వివశ. పరాధీనములైన. కుంజర. ఏనుగులయొక్క క్రోడ. మధ్యమందుండెటి. విషధరములు. సర్పములుగలిగినటువంటివిన్ని. అనగా యౌవనమదగర్వితలైన భిల్లకాంతలుపాడెడు శ్రావ్యసంగీతారావాకర్ణనముచేత దేహస్మారకములేక ఆడెడుసర్పములుంగలపొదరిండ్లుగలిగినవి. ముందరచెప్పబోయ్యే అరణ్యములనిభావము. పరిపక్వఫలవిలుబ్ధస్తబ్ధరోమదంష్ట్రాటంకభిన్నగోత్రారుహములు. పరిపక్వ. బాగాపండినటువంటి. ఫల. పండ్లయందు. విలుబ్ధ.

ఆసక్తిగలిగినటువంటి. స్తబ్ధరోమ. అడవిపందులయొక్క. దంష్ట్రా. కోరలనెటి. టంక. రాళ్లమలిచెయులులచేతను. భిన్న భిద్దలుచేయబడ్డటువంటి. గోత్రారుహములు. భూజములుగలిగినటువంటివిన్ని. అనగా చెట్లమీదపండియుండినఫలములమీద ఆసక్తిగలిగిన అడవిపందులయొక్క కోరలనెరాళ్లమలిచెయులులచేత తగగొట్టబడ్డచెట్లుగలిగినవిన్ని. కోరలతోచెట్లుబడనరికికిందబడ్డానక ఆపండ్లుదినెపందులుగలిగినవనిభావము. ధరచరత్పవనబాంధవదవవ్యాయామధూమకల్పితమేఘదుర్దినములు. ధర. పర్వతములయందు. చరత్. ప్రవర్తిస్తూవుండెటి. పవనబాంధవ. వాయుమిత్రుడైనటువంటి. దవ. కార్చిచ్చువల్లపుట్టిన. వ్యాయామ. విస్తారమైన. ధూమ. పొగచేతను. కల్పిత. చేయబడ్డటువంటి. దుర్దినములు. మేఘచ్ఛన్నదివసములుగలిగినటువంటివిన్ని. అనగా పర్వతవనములంటుకొనికార్చిచ్చువల్లపుట్టినపొగ గగనమల్లామెయిలుగప్పినట్లు కప్పిసూర్యుణ్ణికనుపింపకుండాచేసినదుర్దినములుగలిగినవిన్ని. చరమదిఙ్ముఖపతజ్జరఠకాసరవిరక్తవ్యాఘ్రభీతఖడ్గమృగములు. చరమదిఙ్ముఖ. పశ్చిమదిగభిముఖముగాను. పతత్. పడినట్టి. జరఠకాసర. ముసలికారుదున్నపోతులయందు. విరక్త. ఆసక్తిలేని. వ్యాఘ్ర. పెద్దపులులవల్లను. భీత. భయపడిన. ఖడ్గమృగములు. గండకమృగసమూహముగలిగినటువంటివిన్ని. అనగా పడమటితలగా పడినముసలికారుపోతులయందు ఇచ్ఛలేనిపులులవల్ల భయపడుతూవుండే ఖడ్గమృగములుగలిగినవనిభావము. కారుపోతులయందు ఆసక్తిలేకపోయిన పెద్దపులులవలన భయపడినఖడ్గమృగములంటే పులికారుపోతును తినికడుప్పునిండించుకుంటె ఆకలిలేనందున మరివకదాన్నిచంపదు. దాన్నితిననందున తప్పెక్కడతింటున్నదో అని ఖడ్గమృగములు భయపడినావని తెలియవలెను. పడమటితలగా బడినపోతులయందు విరక్తిపుట్టడానకు హేతువేమంటె. పులులు పడమటితలగాబడినవాటిని చంపవని లోకప్రసిద్ధమే సరి. పవనతరళసరస్స్తేయసారమేయ. దశనదంశననిష్ప్రాణతరుణహారిణ. నాభిసారభ్యదశదిశాంతస్థలములు. పవన. పచ్చెదైన. తరస. వాంసమువయొక్క. రస. సారమునను. స్తేయ. హారించెటి. సారమేయ. కుక్కలయొక్క. దశన. దంతములయొక్క. దంశన. కరచుటచేతను. నిష్ప్రాణ. చచ్చినటువంటి. తరుణహారిణ. పయసుజింకలయొక్క. నాభిసారభ్య. పొక్కిలివల్లజనించినకస్తూరిపరిమళముగల. దశదిశాంతస్థలములు. పదిదిక్కులమధ్యములుగలిగిన. ఘోరకాంతారములు కొన్నికొన్నిగడచి. ఘోర. భయంకరమ్మైన. కొన్ని

కొన్నికాంతారములు. కొన్నిరమ్యమైనయడవులను. గడచి. దాటి. అనగా ఆద్రుమాంపరసగ్రహణాభిలాషగలకుక్కలు పండ్లగరచి చంపినకస్తూరిమృగములనాభిసారభ్యము గలిగినదిగంతరములుగలఘోరారణ్యములు కొన్నిటిని దాటిరేమనిగలుపోయెనవిభావము. . వనేనద్రవేణాసహావర్తత ఇతిసవనం. ని.. జీవనంభువనంవనమిత్యమరః అదకపర్యాయమైనవనశబ్దమునకు ద్రవమర్థము.

౨౦. క. సరసెనరసి మెరసి చిలముల్ । దరసిధృతుల్ బెరసి మెరసి దంతావళముల్.
వరశిఖరంబగునెకముల । సరసన్ సరసాశనరసి సరసింగనియెన్.

టీక. సరసెనరసి. సరి. సదృశమగానసు. నెరసి. కలుసుకొని. మెరసి. తెజరిల్లి. చిలముల్. గుంతలు. దరసి. చెచ్చి. ధృతులబెరసి. ధైర్యములుడిగి. మురిసి. జురబడి. దంతావళముల్. ఏనిగలు. వరశిఖరంబగు. వరశ్రేష్ఠమైన. శిఖరంబగు. శృంగ-ములుగలిగిన. ఒకములసరసన్. ఒకకొండదగ్గర. సరసాశన్. సరస. రసాభిలాషగల. ఆశన్. ఇచ్ఛచేతను. అరసి. వెతకి. సరసిన్. కొలనను. కనియెన్. చూచెను.

౨౧. వ. కనితత్సరోవరంబావిష్కృతపుష్కరంబుగావునయాదవస్థానంబునుమత్స్యకూ
ర్మవిలాసభాసురంబుగావునయోగిరాజునుప్రకాశితాబ్జాకరంబుగావున
౨౨ ప్రాతఃకాలంబునధిగతబృహన్నారధంబుగావునబర్హాప్తవితానంబునారాధి
తారికులంబుగావుననపారబలసంపన్నబకవిహారయోగ్యంబుగావుననేక
చక్రపురంబునూర్మికాభిరామంబుగావునలంకృతుంబురుడించియొప్పుచుండె.

టీక. కనితత్సరోవరంబావిష్కృతపుష్కరంబుగావున. ఆవిష్కృత. ప్రకటనచేయబడిన. పుష్కరంబుగావున. కమలములుగలిగినది. పుష్కరమనేపుణ్యతీర్థములుగలదిగనుక. యాదవస్థానంబును. ఉగ్రసేనాదులయునికిపట్టునున్ను. మత్స్యకూర్మవిలాసభాసురంబుగావున. మత్స్య. మీనములయొక్కానున్ను. కూర్మ. కమఠములయొక్కానున్ను. వి. పక్షులయొక్కానున్ను. లాస. నటనలచేత. మత్స్యావతారకూర్మావతారక్రియలచేత. భాసురంబుగావున. ప్రకాశిస్తూవుండేదిగనుక. యోగిరాజును. యోగీశ్వరుని. ప్రకాశితాబ్జాకరంబుగావునప్రాతఃకాలంబును. ప్రకాశిత. దీపింపజేయబడినటువంటి. అబ్జాకరంబుగా

వున. అబ్జ. పాములున్ను. మకరంబుగావున. మొసళ్ళుగలిగినదిగనుక. అబ్జాకరంబు. సూర్యుడుగలిగినదిగన్ను ప్రాతఃకాలంబునన్. అహర్ముఖమును. అధిగతబృహన్నారధంబుగావున. అధిగత. పొందబడ్డటువంటి. బృహన్నారధంబుగావున. రాజహంసలుగలిగినదిగనుక. బృహన్నారధముగలిగినదిగనుక. బర్హాప్త. సమాప్తమైన. వితానంబున్. యజ్ఞంబును. ఆరాధితారికులంబుగావున. ఆరాధిత. ఆశ్రయించుచున్నటువంటి. అరికులంబుగావున. చక్రవాకసమూహముకలిగినదిగనకను. శత్రుసమూహముకలిగినదిగనకను. అపారబలసంపన్న. అపార. సంఖ్యలేని. బలసంపన్న. దేహసారము గలిగినవాళ్ళు. బకవిహారయోగ్యంబుగావున. బక. కొంగలకు. విహార. విహరించడానకు. యోగ్యంబుగావున. అర్హమగునక. బక. బకాసురుని. విహార. సంచరించడమునకు. యోగ్యంబుగావున. అర్హమైనదిగనుక. ఏకచక్రపురంబును. ఏకచక్రపురమనే గ్రామమున్ను. ఊర్మికాభిరామంబుగావున. ఊర్మిక. తరంగములచేతను. ఊర్మిక. ఉంగరాలచేతనున్ను. అభిరామంబుగావున. ఒప్పుచూవున్నదిగనక. అలంకృతున్. భూషితుడైనపురుషుని. పురుడించి. పోలిసి. ఒప్పుచుండె. తగియుండగాను.

౨౩. క. కనియెనురాగరసాబ్ధిన్ । మునుమును సొన్నాలాడి ఛిన్నముఖకమలవనీ
ఘనపరిమళగుణచిక్కణ । వనజాకరవారిలోనవారిగనాడెన్.

టీ.. కనియెనురాగరసాబ్ధిన్. కని. చూచి. అనురాగరసాబ్ధిన్. ఆనందరససముద్రమందు. మునుమునున్ను. ముందుముందుగా. ఓలాడి. ఓలలాడి, జలక్రీడసలిపిరనుట. ఛిన్నముఖకమలవనీ. ఛిన్న. వికసించినటువంటి. ముఖ. మొగములుగలిగిన. కమలవనీ. పద్మములయొక్క. ఘనపరిమళగుణచిక్కణవనజాకరవారిలోన. ఘన. అతిశయమైన. పరిమళగుణ. సువాసనగుణముచేతను. చిక్కణ. వ్యాపించినటువంటి. వనజాకరవారిలోన్. సరోవరజలములయందు. ఆహారిగ. అనివారితముగ. ఆడెన్. క్రీడించెను.

౨౪. ఉ. ప్రావృతచూతపోతమృదుపల్లవపారణకారణంబునన్
లావు వహించెసుంపుష్పదలన్నదలన్ పదలాఘవంబునన్
పోవకఁద్రాయుచున్ మరలిపోయిసరోవరలాభవార్తయా
జ్ఞేవచరించుయూథపతికిన్ వినిపించగజంబులన్నియున్.

టీక. ప్రోద్భూత. అవతరించినటువంటి. చూతపోత. గున్నమామిడిలయొక్క. పల్లవ. చిగుళ్లను. పారణా. భక్షించిన. కారణంబునన్. పొడముకొన్నచేతను. లావు వదలించి. సత్తువతెచ్చుకొని. పుంస్కోకిలల్. మగకోయిలలు విరాలెట్టుగా. పొదలన్. పెద్దరిండ్లను. నికుంజములయందను. ఉ. పదలాఘవంబునన్. గమనవేగముచేతను. పోవఁగ దొడంగుచున్. నివర్తింపఁజేయుచున్న. మరలిపోయి. తిరిగిచని. సరోవరలాభవార్త. కాసారము దొరకినమాట. ఆక్రోశచరించు. ఆసమీపమందు తిరగఁడి. యూథపతికిన్. గజరాజునకు. గజంబులన్నియున్. ఏనుఁగులంతా. వినిపించెన్. శ్రుతపరచగా.

౭౫. ఉ. ఆ. చెప్పినయప్పుడుల్లసిలుచిత్తమునన్ కరిరాజు గారవం
బొప్పమహాబాతద్విరదయూథము దోఁకొని పోయెపోవఁగా
జొప్పునఁదాఁటిపోవ నెకసెక్కెముగానక తప్పుదాహతిం
జిప్పలు గుల్లలై పొలిసె శీఘ్రము పెక్కుశశంబులచ్చటన్.

టీక. చెప్పిన. ఆయేనుఁగులపల్కాను. అప్పుడు. ఆసమయమందు. ఉల్లసిలుచిత్తమునన్. ఉల్లసిలు. సంతసిల్లిన. చిత్తమునన్. మనస్సుతో. కరిరాజు. గజాధిపుఁడు. గారవంబొప్ప. గారవంబు. గొప్పతనము. ఒప్ప. అతిశయిల్లుగా. మహాబాతద్విరదయూథము. మహాత్. అతిశయమైనటువంటి. బాత. ఆప్తమైనటువంటి. ద్విరదయూథము. గజసమూహమును. తోఁకొని. వెంటబెట్టుకొని. పోయె. చనియెను. పోవఁగా. చనగా. ఆచొప్పున. ఆయెడను. దాఁటిపోవ. తప్పించుకపోను. ఒకచోటును గానక. ఒక్కచోటునున్నతావుకనక. తప్పుదాహతిన్. తత్. ఆయేనుఁగులయొక్క. పదాహతిన్. కాళ్లతొక్కిళ్లను. చిప్పలు గుల్లలై. నుగ్గునుగ్గై. పెక్కుశశంబులు. చానాకుందేళ్లు. అచ్చటన్. ఆమార్గమందు. శీఘ్రము. త్వరగా. పొలిసె. చచ్చెను.

౭౬. సీ. అచ్చెట్టుజూచి యనంతశిలీముఖుండను శశరాజు దైన్యావలంబి
యగుచు మంత్రులకిట్లను నీతినిధులార యబ్ధికివారివాహములు బోలె
సరమునకలఘుత్రిష్ణాభరంబునను దావారణాళి దారివారణములు
పరతెంచుచున్నవి పరికింపుడల్లవె। కుందేళ్లు వీనిత్రొక్కిళ్ల మడసె

౭౭. తే. త్రాసకరమైనయీశశప్రళయమునకు। సకటవెట్టుంగి శాంతికార్యంబు దొరకు

నేమి సేయుదు మనుచు సంతసెదురనిలిచి. విదితనీతికళాశాలి విజయుఁడనియె.

టీక. అచ్చెట్టుజూచి యనంతశిలీముఖుండను రాజు. అచ్చెట్టు. ఆకీడును. చూచి. కాంచి. అనంతశిలీముఖుండను. అనంతశిలీముఖుండనేటి. శశరాజు. కుందేళ్లదొర. దైన్యావలంబియగుచు. దీనదశబొందినవాఁడై. మంత్రులకిట్లను. ఆమాత్యులతో నిట్లనును. నీతినిధులార. నయశాస్త్రఘనులార. అబ్ధికి వారివాహములుబోలె. అబ్ధికి. సముద్రమునకు. వారివాహములు బోలె. మేఘములవలెను. సరమునకలఘుత్రిష్ణాభరంబున. సరమునకు. కొలనుకు. అలఘుత్రిష్ణాభరంబున. అలఘు. అతిశయమైన. త్రిష్ణాభరంబున. దాహాతిశయముచేతను. నేఁడు. ఈప్రొద్దు. ఆవారణా. అడ్డములేనట్లుగాను. ఈదారి. ఈదోవను. వారణములు. ఏనుఁగులు. పరతెంచుచున్నవి. వచ్చుచున్నవి. అల్లవె. అల్లదిగో. పరికింపుడు. చూడుడు. కుందేళ్లు. శశములు. వీనిత్రొక్కిళ్ల. ఈయేనుఁగులపాదఘట్టనలచేతను. మడసె. చచ్చెను. త్రాసకరమైనయీశశప్రళయమునకు. త్రాసకరమైన. భయంకరమైన. యీశశప్రళయమునకు. ఈకుందేటివిలయమునకు. సకటవెట్టుంగి శాంతికార్యంబు దొరకు. సకట. అయ్యయ్యో. ఎట్టుంగి. ఏప్రకారము. శాంతికార్యంబు. యీయుపద్రవనివృత్తికరమగుపని. దొరకు. కలుగును. ఏమిసేయుదున్. ఏప్రకారముచేతును. అనుచు. సంతసెదురనిలిచి. ఈప్రకారము పలికేలోపల నేసముఖస్థితుఁడై. విదితనీతికళాశాలి. విదిత. తెలిసిన. నీతికళాశాలి. నయవిద్యావంతుఁడైన. విజయుఁడు. విజయుఁడనే మంత్రి. అనియె. పలికెను.

౭౮. క. దేవా నీ గలుగఁగ చింతావారిధి నేల మునిఁగెదవు శశములకున్
గావించెద శుభ మిభముల। రానీయఁడు వంజూడు నాపరాక్రమము ననుడున్.

టీక. దేవా నీగలుగఁగ. దేవా. దేవరా. నీగలుగఁగ. నేనుండఁగా. చింతావారిధి నేలమునిఁగెదవు. చింతావారిధిన్. వ్యసనసముద్రమందు. ఏలమునిఁగెదవు. ఎందుకు మునుఁగుచున్నావు. శశములకున్. కుందేళ్లకున్ను. శుభము. సౌఖ్యమును కావించెద. చేస్తాను. ఇభముల. ఏనుఁగల. రానీయఁడున్. రానియ్యను. నాపరాక్రమము. నాసామర్థ్యము. చూడు. అను. అనుడున్. అనఁగా వినినవాఁడై.

౭౯. క. పలికె శశరాజు గాఢమో। త్రిలికన్నయ నిధివిదేశకాలవిభాగం
బులు నీకు తెలియు నిపుడు నీ। కలిమి క్రియాసిద్ధియెట్లు గాకుండున్.

టీక. శశరాజు. కుందేటిదొర. గాఢైరావతంబునకు. విన్నవించెను. పలికె. ఉత్తరముజెప్పెను. నయవిధిని. నీతివిద్యాఖనివి. దేశకాలవిభాగంబులు. స్థలములయొక్కయున్ను సమయములయొక్కయున్ను భేదములు. నీకతెలియును. నీకెతెలుసును. ఇటవికలిమి. ఇట. ఇక్కడ. నీకలిమి. నీవున్నందున. క్రియాసిద్ధి. కార్యసిద్ధి. పట్టుగా. ఏప్రకారముగా. నేకుండును. కాకుండును.

౧౦. క. ఆలస్యమకర్తవ్యము। కాలంబారంభమునకు కరులపదరులన్
దూలిశశప్రాణంబుల। పాలింపుము నీయుపాయపాటవమునన్.

టీక. ఆలస్యమకర్తవ్యము. ఆలస్యము. కాలవిళంబనము. అకర్తవ్యము. చేయదగినదిగాదు. ఆరంభమునకు. కార్యప్రవృత్తమునకు. కాలంబు. సమయము. పదరులన్. నాశనముపొందిన. కరులన్. ఏనుగులను. తోరాని. పెళ్లగొట్టి. శశప్రాణంబుల. కుందేటిజీవములను. పాలింపుము. రక్షింపుము. నీయుపాయపాటవమునన్. నీ. మంత్రివైననీయొక్క. ఉపాయ. కార్యకరణసామర్థ్యముయొక్క. పాటవము. గట్టితనము. అనుచున్. చెప్పెట్టుగాను.

౧౧. క. అనియారాజ్ఞాపించిన నయ। వినయపరాక్రమవిధానవిజయుడు విజయుం
డనిలరయంబున నెదురుగ। జనియూథపుగాంచి మానసముగలగుటయున్.

టీక. అనియారాజ్ఞాపించిన. ఈప్రకారము రాజాజ్ఞనిచ్చిన. నయవినయపరాక్రమవిధానవిజయుడు. నయ. నీతియొక్క. వినయ. నమ్రత్వముయొక్క. పరాక్రమ. శక్తియొక్క. విధాన. చేయుటయందు. విజయుడు. అర్జునుడైనటువంటి. విజయుడు. విజయుడనేమంత్రి. అనిలరయంబునన్. వాయువేగముచేతను. యెదురుగజని. ఎదురుముఖంబుగాబోయి. యూథపుగాంచి. గజరాజును జూచి. మానసము. చిత్తము. కలగుటయున్. భీతిచేతచలింపగాను.

౧౨. క. గజమంటినట్లుడచున్। భుజగము మూర్కొన్నయట్లు పోరిగొను ధరణీ
భుజుడు నగినట్లుచంపున్। కుజనుడు మన్నించునట్లు గొనుప్రాణంబుల్.

టీక. గజమంటినట్లుడచున్. గజము. ఏనుగ. అంటినట్లు. తాకినట్లుగానే. అడచున్. చంపును. భుజగము. సర్పము. మూర్కొన్నయట్లు. ఆఘ్రాణించినట్లుగానే. పోరిగొను. చంపును. ధరణీభుజుడు. రాజు. నగినట్లు. హాసించినట్లుండే. చంపున్. వధించును. కుజనుడు. దుర్జనుడు. మన్నించునట్లు. మంచిమాటాడునట్లుగానే. ప్రాణంబులుగొను. జీవము హరించును.

౧౩. క. తావ్రేసకరినికటమునకు। పోవక కార్యంబుగాదు పోయిప్పుడు మహో
ద్భావనమున నుపకంఠ। గ్రావాగ్రంబెక్కి ముఖ్యకరి పరికింతున్.

టీక. తావ్రేసకరినికటమునకు. తావ్రేస. అటునుక. కరినికటమునకు. ఏనుగదగ్గరికి. పోవక. కార్యంబుగాదు. పనుపవినగాదు. ఇప్పుడు. ఈసమయమందు. మహోద్భావనమునన్. గొప్పపరువునన్. పోయి. చని. ఉపకంఠగ్రావాగ్రంబెక్కి. ఉపకంఠ. సమీపమందుండే. గ్రావాగ్రంబెక్కి. కొండనిరాదికియెక్కి. ముఖ్యకరి. పెద్దయేనుగను. పరికింతున్. చూతును.

౧౪. చ. అనిగిరిసానువెక్కి శశమున్గజవల్లభుజూచి యిట్లనున్
కనలుచ నీకురాఁ బ్రలము గాదిది నీకిది లంచచందమామన
న్ననుపగవచ్చితిన్ పయనమ్మురుల జాబిలిలో శశంబికా
మనమున నెన్నెరింగికొను మాయ్యనదంతివతంసవిట్లనున్.

టీక. అనిగిరిసానువెక్కి. అని. ఈలాగునమాటచెప్పి. గిరిసానువు. పర్వతాగ్రమును. ఎక్కి. ఆరోహించి. శశము. కుందేలు. అగ్గజవల్లభుజూచి. ఆగజరాజును జూచి. కనలుచ. కోపముచేత. ఇట్లనున్. ఈప్రకారముపలుకును. నీకురా. నీవువచ్చేటందుకు. ఇదిపాలముగాదు. ఇదిభూమిగాదు. నిల్లిలు. ఉండుస్థలము. అనగా. [illegible]. నన్ను. శశమైననన్ను. చందమామ. చంద్రుడు. అనుపగ. పంపగా. వచ్చితిన్. వచ్చినాను. పైనమ్మై. ప్రయాణమ్మై. ఆలజాబిలిలో శశంబికా. ఆచంద్రునిలోనున్నకుందేలనిగా. మనమున. మనస్సునందు. నెన్నెరింగికొనుమా. నమ్ముతెలుసుకొమ్మా. అన. అనగా. దంతివతంసము. గజరాజు. ఇట్లనున్. ఈమాటపలికెను.

౧౫. క. ఏమిని మిత్రము శశక। గ్రామణి నిన్నిటకు బుచ్చె కైరవమిత్రుం
డామాట తేటపడచెప్పు। మామాకన విజయుడగ్గజాగ్రణికనియెన్.

టీక. శశగ్రామణీ. ఓయికుందేటిశ్రేష్ఠుడా. ఏమినిమిత్తము. ఏందుకొరకు. కైరవమిత్రుండు. చంద్రుడు. నిన్నిటకుబుచ్చె. నిన్నిక్కడికి పంపించెను. ఆమాటతేటపడచెప్పుమా. ఆమాట. ఆపంపించినపలుకు. తేటపడచెప్పుమా. తెలియబడవచెప్పుమా. మాకన. మాకనిగజరాజుపలుకగా. విజయుడు. శశమంత్రి. అగ్గజాగ్రణికి. ఆయిభరాజునకు. అనియెన్. చెప్పెను.

౧౬. క. హేతువులెఱిఁగుడునప్పుడు। దూతలు సత్యంబ పలుకుదురు తద్భూపా
వ్రాతమునకు కనలరు ధా। త్రీతలవల్లభులు నగరు తగరప్పటికిన్.

టీక. హితులున్నైబడునప్పుడు. హితులు. ఆయుధములన్నైబడునప్పుడు. ప్రపరిపంథనసమయమందు. దూతలుసర్వం
బతిపలుకుదురు. దూతలు. సందేశహారులు. సర్వంబు. యథార్థమే. పలుకుదురు. చెప్పుదురు. తద్వ్యాఖ్యాతమున
కు. ఆదూతలమాటలకు. ధాత్రీతలవల్లభులు. భూవిభాళ్వరులు. కనలరు. కోపముచేయరు. నగరు. నవ్వరు. ఏ
ప్పటికిన్. ఏనాటికిన్. తగు. చంపచూడరు. అనగా శత్రులతోనావరకవచ్చేవేళనైనా పరరాజుదగ్గిరినుంచివచ్చినదూత
ఆరాజుచెప్పుమన్నమాటలేచెప్పుగాని యీరాజుకుప్రీతిగా ప్రియాన్వితభాషలాడడు. నానారాజులు దూతవా
క్యములువిని దూతమీదకోపముచేయరు. వానిమాటలకునవ్వులునవ్వరు. వాన్నిచంపజూడరు. యేలనంటే
మొదటివానిమాటలుచెప్పుతాడుగనక వాడుదండార్హుడుగాడని భావము.

౭౪. క. అలసెల తనమాటలుగానలవ్వన నీతోడనాడు మని నన్నంపం
దలపోచి చెప్పవచ్చితి దెలియఁగ వినుండయాథపక్షితిపయప్పలుకుల్.

టీక. అలసెల. ఆచంద్రుడు. తనమాటలుగాక్. తనసొంతపలుకులుగాను. అలవ్వన. బలమున. నీతోడనాడు
మని. నీతోచెప్పుమని. నన్నునుపక్. నన్నుపంపగా. తలపోచి. శిరసావహించి. చెప్పవచ్చితి. నీకుతెలియజేయనేతెం
చితిని. యాథపక్షితిప. యేనుగగుంపునకుపతి. అప్పలుకుల్. చంద్రుడుచెప్పుమన్నమాటలు. తెలియన్. విశదముగు
నట్లుగా. విను. ఆకర్ణింపుమా.

౭౫. ఉ. చారువిచారయెక్కలను చంద్రసరోవరమందు తారకా
దారుడు చంద్రుడిష్టవనితాజనతాయుతుడై యదృష్టసం
చారవినోదముల్సలుపు సంతతమున్ వినుమట్లుగానని
వ్వారికబోవరాదెరుగవా మును యత్త్ర గింత వింతయే.

టీక. చారువిచార. మంచివెూచనగలగజరాజా. ఎక్కలను. మీరుపోయ్యేసరస్సు. చంద్రసరోవరము.
ఇందుకాసారము. అందు. ఆసరస్సునందు. తారకాదారుడు. తారకా. నక్షత్రములు. దారులు. భార్య
లుగాగలిగిన. చంద్రుడు. చందమామ. ఇష్టవనితాజనతాయుతుడై. ఇష్ట. ఆప్తులైనటువంటి. వనితాజ
నతా. స్త్రీసమూహముతోడను. యుతుడై. కూడుకున్నవాడై. యదృష్టసంచారవినోదముల్సలుపు
యదృష్ట. తానలచినట్లుగాను. సంచారవినోదముల్. రావడముపోవడముచేత. క్రీడావిశేషములను. సలు

పు. చేయును. సంతతమున్. నిరంతరమున్న. అట్లుగాన. అటుగనకను. ఏవ్వారికి. ఎవ్వరికి. పోవరాదు. చనగూడదు. అ
త్త్రరగు. అపర్తమానము. ఎరుగవా. నీవుతెలియవా. ఇంత. ఈవర్తమానము. వింతయే. క్రొత్త. ఆశ్చర్యమా.

౭౬. చ. నిరతము నీయరణ్యధరణీసరణిం జరియించు నీశశా
త్రరములనాకుచుట్టములగా పరికింపుము చంద్రునీరజా
కరమతి భీకరంబు కడగాఁజను నావిభితోపదేశమా
దరమున వినులంజును ప్రదప్పులవాడవుగాకు నీతికిన్.

టీక. నిరతము. అనవరతమున్న. ఈయరణ్యధరణీసరణిన్. ఈయడవిప్రదేశమార్గమందు. చరియించున్. తిరి
గేటి. ఈశశమాత్రరముల. ఈకుందేళ్లను. నాకుచుట్టములగా. నాబంధువులనుగాను. పరికింపుము. చూడు
ము. చంద్రునీరజాకరము. ఆయిందుపుష్కరణి. అతిభీకరంబు. మిక్కిలిభయంకరము. కడగాజను. విడిచిపో. నా
విభితోపదేశము. నా. నాయొక్క. విభిత. మిక్కిలి అనుకూలమైన. ఉపదేశము. బోధమాటను. ఆదర
మున. విశ్వాసముచేతను. వినులంజును ప్రె. చెవ్వులలోజారచేయుము. నీతికిన్. నయశాస్త్రమునకు. మం
చిదానికు. దప్పులవాడవుగాకు. దూరస్థుడవుగాబోకు.

౭౭. చ. సరసికి మీర యఖండరభసంబున రా పరికించి యీసుధా
కిరణుడు నేడు మేరుగిరికేసరులన్ మిము జంప బంపగా
పరశువు గోరబోవ్వ పనిపట్టెనె సేమిటి కించుమాన్పియా
తెరగున మిమ్ము నిల్పు జనుదెంచితి నీతిపరుండగావునన్.

టీక. సరసికి. కొలనునకు. మీరు. గజములైనమీరు. అఖండరభసంబున. అఖండ. పడతెగని. రభసంబున
వేగచేతను. రా. ఏతెంచగా. పరికించి. చూచి. ఈసుధాకిరణుడు. ఈచంద్రుడు. నేడు. ఈప్రొద్దు. మేరుగిరికేసరు
లన్. మేరుగిరి. హేమాద్రియందుండే. కేసరులన్. సింహములను. మిముజంప. మిమ్మునవధించేటందు
కు. పంపగా. అంపించగా. గోరబోవ్వపనిపట్టిన. గోరపెట్టుయ్యేకార్యమైడల. పరశువు. గండ్రగొ
డ్డలి. ఏమిటికంచు. ఎందుకని. మాన్పి. పంపించకుండాజేసి. ఈతెరగున. ఈప్రకారముగా. మిమ్మున

ళ్ళీ. మిమ్ముల నాకులను దగ్గిరికి పోకుండా యిక్కడనే యుంచేటందుకు. ఈప్రకారము ప్రాణములతోను బ్రతికి యుండేటందుకని యర్థము. నీతిపరుండగా వినక. సంధిశాస్త్రజ్ఞుడు గనక. చనుదెంచి. పెత్తంచితిని. చెడిపోయే వాండ్లను చేటు సరాచనజేసి చెడకుండా రక్షించుట నీతిమంతులకు లక్షణమని పెద్దలు శాస్త్రములయందు చెప్పియున్నందున నేను నీతిశాస్త్రజ్ఞుడ గనక చెడబోయే మీరు చెడకుండా చెప్పవచ్చితినని భావార్థము.

౬౧. క. చాపక నోపక తోవదల। ప్రాపాడక నానియోగమున నందినం
బోవ్విట శోభనమునదం। తావళి మిల్లానితోయి శశపతం సంబునకున్.

టీక. చావక. మరణమొందక. నోవక. ఘాతజెందక. పోదలప్రాపాడక. తలమీదివృష్టము వర్షానమైన దిగాకుండా. నానియోగమున. నామాటచేతను. సందిన. ఒక్కడినైనా. పోవ్విట. చనుట. శోభనము న మంచిదనగా. దంతావళము. గజరాజు. శశపతం సంబునకున్. కుందేళ్ళతోను. ఇట్లనియె. ఈమాటజెప్పెను.

౬౨. సీ. అది చంద్రకాసార మోసారమానస। తారలుదారలై తనుభజింప
జలవిహారంబందు సలుప్పనే నిలుపునే। యురువెవ్వెర టకురాకుండ విధుడు.
పంచాననముల మార్పైబంప ననుకంపవార్థియై తెంచె తెమ్ముగావ
నీవంటికారుణ్యనిధి యున్ని భవములు। గలుగు నీకళమున గలిగి బ్రతుకు

౬౩. తే. మగుడి పోయెద మనుచు మన మున్స్మరింపు ప్రత్యయము బుట్టు నక్కరిప్రవరు నెంచుచు
విజయుడారేయి వెంట్లనిలా లోపలు గువాని। చంద్రుననుజెంచి తునిజూపిజరగుమనియె.

టీక. ఓసారమానస. సార. స్థిరమైన. మానస. బుద్ధిగలిగిన యోశశరాజా. అది. పేముపోయ్యెది. చంద్రకాసారమా. ఇందుసరోవరమా. తారలు. నక్షత్రములు. దారలై. భార్యలై. తనుభజింప. తన్నుసేవింపగా విధుడు. చంద్రుడు. జలవిహారంబు. ఉదకక్రీడను. అందు. ఆసరస్సునందు. సలుప్పనే. చేసునా. ఒరువె వ్వేరటకురాకుండ. ఒరులెవ్వరు. పరులెవ్వరున్ను. అటకురాకుండ. అక్కడికి రాకుండా. నిలుప్పనే. నిలిచేట్టు జేసునా. పంచాననముల మార్పైబంప. పంచాననముల. సింహములు. మార్పైబంపక. మాదిరాదికంపిం

చగా. అనుకంప. దయచేతను. వార్ధి. సంపకుండా జేసి. పెత్తంచితే. వచ్చితివే. మమ్ముగావ. మమ్మునుబ్రోవ. నీవంటికా రుణ్యనిధియన్ని భవములగలుగు. నీవంటి. నీసరి. కారుణ్యనిధి. దయాసముద్రుడు. ఎన్ని భవముల. ఎన్నిజన్మములకు. కల్గా. దొరుకు. నీకళమున గలిగి బ్రతుకు. నీకళమున. నిన్నాంచి. బ్రతుకు. జీవనము. కలిగె. ప్రాప్తించెను. మగుడిపోయె దము. తిరిగి వెనక్కుపోతాము. అనుచు. అంటూను. సమున్స్మరింప ప్రణామము జేయగా. ప్రత్యయము బుట్టెన మ్మకము జనించెటట్లుగా. అనగా నిజమయ్యేటట్లుగా. అక్కరిప్రవరున్. ఆగజరాజును. వెంచుచు. వెంట తీసుకొని. విజ యుడు. విజయుడనే కుందేలు. ఆరేయి. ఆరాత్రి. వెంట్లనిలా. సరస్సునీళ్ళలో. వెలుగువాని. కనుపించే. అనుబిం బితుని. ప్రతిఫలించినట్టి. చంద్రున్. చందమామను. చూపి. కనుపరచి. జరగుమనియె. తొలగమనెను.

౬౪. వ. అట్టి విజయునియోగంబున దంతిపతి వనాంతర చింతం బరచె నంత శశీముఖ్యు
ప్రముఖ్యు శశంబులానందించె గజంబుల తిరగద్రొప్పుట శశప్రళయంబు
౬౫ మాన్పుట చంద్రవ్యపదేశంబున గాదె యట్లగుటన్ ప్రసిద్ధుండగు రాజునా
శ్రయింపవలయు దాన సుఖలాభంబును. దుఃఖక్షయంబునగు నీ
యులూకంబు ప్రసిద్ధంబు రాజ్యంబునకర్హంబు గాదని చెప్పిరయా
కాకంబు వెండియుం బులుంగులకిట్లనియె.

టీక. అట్టివిజయునియోగంబున. ఆవిజయుడనే కుందేటి యాజ్ఞచేత. దంతిపతి. గజరాజు. వనాంతరచింతం బరచె. వనాంతర చింతన్. మరియొక యరణ్యమునకు పోదామనే యోచనచేత. పరచె. పారిపోయెను. అనంతశశీముఖ్యుప్రముఖ్యు. అనంతశశీముఖ్యుడు ముఖ్యులైనటువంటి. శశంబులు. కుందేళ్ళు. ఆనందించె. సంతసించెను. గజంబుల తిరుగద్రొప్పుట. ఏనుగులను మళ్ళించుటయున్ను. శశప్రళయంబు మాన్పుట. కుందేళ్ళు చావకుండా జేసుట. చంద్రవ్యపదేశంబునం గాదె. చందమామ పేరుచెప్పినందున కాదా. అట్లగుట. ఆప్రకారమైనందున. ప్రసిద్ధుండగు రాజును. ప్రశస్తుడైన ప్రభువును. ఆశ్రయింపవలయు. అనుసరింపవలెను. దాన సుఖలాభంబును. దాన. ఆశ్రయము చేత. సుఖలాభంబును. ఆనందప్రాప్తియున్ను. దుఃఖక్షయంబు. ఖేదనాశనమున్ను. అగు. అవును. ఈయులూకంబు. ఈఘూకము. అప్రసిద్ధంబు. అనా

మధేయము. రాజ్యంబునకర్హుండుగాడు. దురతనమునకుయోగ్యమైనదిగాదు. అని చెప్పి. ఈప్రకారముపలికి. ఆకాశంబు. అహాయనుమను. వెండియును. కిరికిన్ని. ప్రేలుగులకిట్లనియెను. ఆపక్షులకిలాగునపలికెను.

౯౬. క. సమును చితమెరుగకక్షుద్రుఁ। క్రమరవాదుగురించి పోవకకడుకీడొందర్

తమలోనొంటకమార్జాలముదగ్గరికిశశకపింజలంబులుదెగవే॥

టీక. సమును చితమెరుంగక. తగితగములతెలియరుక. క్షుద్రుఁ. దుర్జనుడైన. క్రమరవాదు. పారంపర్యమువాదివాన్ని గురించి. గురజెపికారి. పోవచనగా. కడుకీడొందర్. మిక్కిలిపాపదవచ్చును. తమలోనొంటక. తమకుతమకు సరిపడక. మార్జాలముదగ్గరి. పిల్లిదగ్గరికిపోయి. శశకపింజలంబులు. కుందేలుచిత్రపక్షియున్నూ. తెగవే. చావవా చిత్రపక్షియనగాకాజుఅనిపిలుచుచున్నది.

౯౭. క. నావినివిహగములమనయొకెవానిదయారాంటికేలగుదగుదయుడవే

చావేలవచ్చునోతుప్రీ। చేవానికినింతవట్టుచెప్పమాతెలియరే.

టీక. నావిని. అనగానాకర్ణించి. విహగములను. విహగములు. పక్షులు. అను. పలుకును. నయకెవానిద. దితిజ్యుడైనకాకరాజా. ఆరాంటికి. ఆశశమునకున్నుకపింజలమునకున్ను. ఏల. గుదగుదయుండవే. పందునిబిత్తముబుట్టెను. ఓతుప్రీచె. పిల్లిచేత. చావేలవచ్చునో. మరణమెందుకుసంభవించెనో. వానికి. వాటికి. ఇంతవట్టు ఏతావత్పర్యంతము. తెలియరే. బోధపర్యంటువట్టు. చెప్పుమా. వచింపుమా. ని. ఓతుర్బిడాలౌమార్జార ఇత్యమరః॥

౯౮. చ. అనితనువేడుకొన్నకరటాగ్రణిపక్షులజూచియిట్లనున్

వినుడలవింధ్యభూమినొకవీరమవీరుహమూలకోటరం

బునకిరయొనర్చియున్ననికిడుకపింజలమప్పుతత్తటా

నెనసికుమైకదేశమునసేనునునుండుదుసయ్యవేర్పడన్.

టీక. అనితనువేడుకొన్న. ఈరీతిగాతన్నడిగిన. కరటాగ్రణి. వాయసశ్రేష్ఠుడు. పక్షులజూచి. ప్రేలుగులతట్టుగనుగొని. ఇట్లనున్. ఈరీతిపల్కును. వినుడు. ఆకర్ణింపుడు. అలవింధ్యభూమి. అలవింధ్యపర్వ

తసమీపప్రదేశమందు. ఒకవీరమహీరుహమూలకోటరంబు. ఒకవీరమహీరుహ. ఒకపెద్దయుఱుకుమానుచెట్టుయొక్క మూల. మొదటప్రేండెటి. కోటరంబు. తొఱ్ఱ. ఉనికిరయొనర్చి. నివాసస్థానముజేసుకొని. అప్పునికిన్. అయింటను. కపింజలము. చిత్రపక్షిమనేపక్షి. ఉండు. నివసించును. అప్పుతత్తటా. అపక్షితో. ఎనసి. కూడి. కుమైకదేశము న. కుంట. వృక్షమందు. ఏకదేశమున. ఒకస్థలమందు. సయ్యవేర్పడన్. మైత్రిప్రకటమయ్యేటట్లుగాను. నేనును. నేనున్ను. ఉండుదు. ఉండుదును.

౯౯. చ. తగగగనప్రచారమురితారిదివాకరుడస్తమింపగా

ఖగమునగంబుబాసిబలుగట్టుప్రోలుఁపెనమందపెంటలన్

జిగినిగుడన్ చెదస్సదలుజొడెలపండినప్రారిదారులన్

మెగసినజొన్నలమెప్పిగానొబోయిమహాతిరాకతక్కినన్.

టీక. తగ. యుక్తముగునట్లుగాను. గగనప్రచారమురి. గగన. ఆకాశమందలి. ప్రచారము. సంచారమును. అరి. చాలించి. తారి. చిక్కి. దివాకరుడు. సూర్యుడు. అస్తమింపగా. గ్రుంకగా. ఖగము. కపింజలము. నగంబు బాసి. ఆచెట్టువిడిచి. బలుగట్టుప్రోలన్. బలు. గొప్పలైన. కట్టుప్రోలన్. కలలంయుండున్న. పెలుగులయందనుట పెనుమందపెంటలన్. పెను. విస్తారమైన. మందపెంటలన్. ఎరువుదిబ్బలయందును. జిగినిగుడన్. ఎడసందులేనట్లుగా. చెదలన్. వమ్రికలు. అనగాచెదలుపురుగులు. మెదలు. మెలగెడి. జేడల. బంకమట్టిప్రోట్లలోనున్న పండినప్రారిదారులన్. రింజలుబట్టినగడ్డిజాడలనని. ప్రెగశినజొన్నలు. ప్రెగశిన. కాలిన. జొన్నలు. మెండ జొన్నలను. ఇదిజొన్నలనన్నపదమునకుసరియైనయర్థముకాదు. మెప్పిగునెబోయి. మేసెటందుకుజని. మహాతిరాకతక్కినన్. యొకానొకరాకచిక్కగా. పెద్దచెట్లక్రిందనుండెడి చిన్నచిన్నపొదలకున్నుకట్టుప్రోలని పేరు.

౧౦౦. ఉ. డేగకుజిక్కనోయురువడిన్ద్రుతిగాద్రుడిదప్పిబోయెనో

లాగముదక్కిమచ్చువలలంబడెనోవెరవేదిపోదిసం

దేగసుప్రష్టపక్షికరమేమురిపాములచేతజిచ్చెనో

వేగతిరయమ్మ్యెనోతెలియదింతకురాడువయస్యుడక్కటా

టీక. డేగకు జిక్కెనో. డేగకు. శ్యేనమునకు. చిక్కెనో. దొరికెనో. అరువడిన్. అతివేగముచేతను. ధృతిగాడ్పడి. ధైర్యముజె
డి. అనగా. తెలివిదప్పి. దప్పిలబొరయెనో. దూరముగాబోయెనో. లాగము దక్కి. లగువుదప్పి. మచ్చువలలంబ
డెనో. మాయజాలములలో పతనమయ్యెనో. పెరవేది. ఉపాయమెదియుక. పొదిసందగెనో. ఆరిబాధిత
స్థానప్రక్రాంతకు బోయెనో. ధృష్టాశీకరమే మరిపాములచేత జచ్చెనో. ధృష్టాశీ. వక్రకములనారో బాంచి
కరమే మరి. మక్రిలిజాతులదప్పి. పాములచేత. సర్పములచేత. చచ్చెనో. మడిసెనో. ఏగతియయ్యెనో. ఏమాయెనో
తెలియను. ఎరగను. తనయుస్సుడు. స్నిహితుడు. ఇంతకురాడు. ఈవేళకు వచ్చినాడు కాడు. అక్కటా. అయ్యయ్యో.

౧౦౧. క. అని బాష్పవారిధారల్ గనుదోయిం జెమ్మగింపగా నలుదిక్కుల్
గనుగొనుచు విశాకుడనై చననేరక నుంటి నన్నిశాసమునందుమున్.

టీక. అని. ఈలాగు యోచించి. బాష్పవారిధారల్. కన్నీరుధారలు. కనుదోయిం జెమ్మగింప. కనుదోయిన్. రెండు
నేత్రములనుంచి. చెమ్మగింపగా. జారగా. నలుదిక్కుల్. నాల్గుదిశలున్ను. కనుగొనుచు. చూస్తూ. విశాకుండనై. వృద్ధ
జెందినవాడనై. చననేరకన్. పోజాలక. అన్నిశాసమునందు మున్. ఆరాత్రివేళను. ఉంటిన్. ఉన్నవాడనై తిని.

౧౦౨. శా. ఆహాశ్చర్యచపలావిలాసము యఖిలప్రాణి శ్రుతి వ్యగ్ర గ
ర్జాహంకారసమగ్రముగ్ర రయనద్యంబూంచితాంభోనిధి
వ్యూహంబాహతకాననజ్వలనవోహా యింతితోవేళగా
లాహింగట్టినచాడ్పునం గురిసె ఘోరాసారమచ్చెరకటిన్.

టీక. ఆహాశ్చర్యత. ఆశ్చర్యమును చేసెడి. చపలావిలాసము. చపల. మెరుపుతీగయొక్క. విలాసము. ప్రకాశము గలిగిన
టువంటిన్ని. అఖిలప్రాణి శ్రుతి వ్యగ్ర గర్జాహంకారసమగ్రము. అఖిల. సమస్తమైన. ప్రాణి. శరీరులయొక్క. శ్రు
తి. శ్రోత్రాలకు. వ్యగ్ర. కటువైన. గర్జ. ఉరముడమందు. అహంకార. నేనుఅనే అహంకారముయొక్క. సమ
గ్రము. సంపూర్ణము గలిగినటువంటిన్ని. ఉగ్ర రయ నద్యంబూంచితాంభోనిధి వ్యూహంబు. ఉగ్ర. తీవ
మైన. రయ. వేగము గలిగిన. నద్యంబు. సరిదుదకములచేతను. ఉంచిత. నించబడ్డటువంటి. అంభోనిధి వ్యూ
హంబు. సముద్రములు గలిగినటువంటిన్ని. ఆహతకాననజ్వలనము. ఆహత. చల్లార్పబడ్డటువంటి. కానన
జ్వలనము. దావాగ్నిగలిగినటువంటిదై. ఆహా. ఆశ్చర్యము. యింతితో. ఆకాశమునతో. వేళ. లంచి

తమరెయ్యెటట్లుగా. కాలాహిం గట్టిన చాడ్పునన్. కృష్ణసర్పమును బంధించినట్లుగా. అచ్చెరకటిన్. ఆగాఢాం
ధకారమందు. ఘోరాసారము. ఘోర. భయంకరమైన. ఆసారము. ధారాసంపాతము. కురిసె. వర్షించెన
నుట. వానకురిసెననుట.

౧౦౩. క. అలజడియలజడిచేతం గలగినమహాశశము దీర్ఘకర్ణుండనువా
డలఘుకపింజలకోటరనిలయంబున నంఘ్రులూడ నెమ్మదినుండెన్.

టీక. అలజడి. ఆ గొప్ప వానయందు. అలజడిచేతన్. భీతిచేతను. కలగి. వ్యాకులపడి. దీర్ఘకర్ణుండనువాడు.
దీర్ఘకర్ణుండనెడి పేరుగల. మహాశశము. గొప్పకుందేలు. అలఘుకపింజలకోటరనిలయంబునన్. అలఘు. గొ
ప్పైనటువంటి. కపింజల. చిత్రపక్షమనే పక్షియొక్క. కోటరనిలయంబునన్. తొఱ్ఱయనే గృహమందు. అం
ఘ్రులూడి. కాళ్లూని. అనగా నిలవబడి. నెమ్మదినుండెను. చింతలేక నివసించెను.

౧౦౪. క. జడిగొన్నదాన నేనుం దడిసితి నాలోనె కొంత తడవిసకాని
వ్వీడె సడలె వడగెనురుములు నిడుమించులు మాసె వెలుగు నిలిచెన్ వెలిచెన్.

టీక. జడిగొన్నదాన. వర్షము బట్టినందున. నేనుం దడిసితిన్. నేనున్ను క్లిన్నుడనైతి. ఆలోన్. అంతలో. ఒకిం
తతడవిసకు. మరికొంతసేపటికి. ఆ నివ్వీడె సడలె. ఆ జడి వేగము తగ్గెను. ఉరుములు. గర్జలు. అడగె. అ
ణిగెను. నిడుమించులు మాసె. మెరుపులణగె. వెలుగు ప్రకాశము. నిలిచెన్. ఉండెను. వెలిచెన్. వాననిలిచి -
పోయెను.

౧౦౫. ఉ. తెక్కన ప్రాంతపక్కణకుటీశిఖరంబుల రెక్కలార్చుచున్
కుక్కుటకోటి పెల్లాసనసగూటి మిటారుల బుట్టినిల్లుక
పెక్కినమబ్బుశైలగుహాళిగదిశల్ వెలుగొందె నిక్కలం
జక్కవజోళ్లుగేరె జలజాతవిరోధుండుదయించె తూర్పునన్.

టీక. తెక్కన ప్రాంత పక్కణకుటీశిఖరంబుల. తెక్కన. చక్కగాను. ప్రాంత. సమీపమునందుండే. పక్కణ. బో
యపల్లెలయందు. కుటీశిఖరంబుల. గుడిసెలమీదను. రెక్కలార్చుచున్. పక్షములు విదిలించి కొం—

చూచెను. కుక్కుటకోటిధ్వానకే. కోడిగుంపుకూసెను. ఆపగూటిమిటారుల. జారకాంతలకు. వెట్టినిల్లు. జన్యగేహా

మైనటువంటి. కోల్పుకొనబు. నల్లనైనపెంపు. శైలగుహాల. పర్వతబిలములయందు. ఈగె. దాగెను. దిశల్. దిక్కులు. పె

లగుండె. ప్రకాశించెను. ఇక్కలకే. గూండ్లల్లోను. జక్కవజోళ్లు. చక్రవాకమిధునములు. గెరె. సంతసించెను. జల

జాతబాంధుండు. సూర్యుడు. తూర్పునకే. పూర్వదిక్కునను. ఉదయించె. జనియించెను.

౧౦౬. క. ప్రోలములనమేతాడికపింజలము త్తరి మరలివచ్చి శశము నివాస

స్థలిగను గొని యదలింప్చుచు నలఘుతరకోపాధ్యమైదయమ్మయిట్లనియెక్.

టీక. ప్రోలములన. పర్వతాదులప్రదేశమందు. మేతాడి. మేసి. కపింజలము. చిత్రపక్షమనేపక్షి. అత్తరి. ఆసమ

యమందు. మరలివచ్చి. తిరిగివెతెంచి. శశము. కుందేలిని. నివాసస్థలి. ఇంటిలోను. కనుగొని. చూచి. అదలింప్

చు. నివారింపుచున్న. అలఘుతరకోపాధ్యమైదయమ్మ. అలఘుతర. మిక్కిలి అతిశయమైన. క్రోధ. కోపముయు

క్తమైన. హృదయమ్మ. మనస్సుకలదై. ఇట్లనియెక్. ఈచెప్పబోయేరీతిని పలికెను

౧౦౭. శా. ఔరా కన్గొనవెందు నీతగవు లోహస్సనియెక్ వ్వరి యెవ్వరి

ట్లారంబుట్టనివింతయన్యగృహమందుండన్ విచారింతురే

రారా పోవేకురగావ్వనేటికాకనేరం బొప్పౌర్చితింజాపమో

కారిమెచ్చిటికేనిపోయెదవు పోవోయింతప్పవ్వేటికిక్.

టీక. ఔరా. ఆశ్చర్యము. ఎందు. ఎక్కడానున్న. ఈతగవు. ఈధర్మము. కన్గొనము. చూడము. లేస్సనియెక్.

బాగాయెను. వ్వరి. అబ్బా. ఎవ్వరు. ఏలాగంటివారున్న. ఇట్లు. ఈప్రకారము. ఊరంబుట్టనివింత. ఊ

రక్. గ్రామములోను. పుట్టనివింత. జనించనియాశ్చర్యము. అన్యగృహమందుండన్ విచారింతురే. పరా

యియింట. నివసించుటెరుగా చింతురా. రారా పోవే. పోరాటములు. కురగావ్వ. పనికిరావు. నేటికొకనేరం

బొప్పౌర్చితిక్. నేటికి. ఈవేళద్దటికి. ఒకనేరంబొప్పౌర్చితిక్. ఒకతప్పుసహించితిని. ఓరోరి. ఓరిఓరి. చావక. నాచేతమ్మ

తిజెందక. ఇచ్చటికేని. ఎక్కడికైనా. పోయెదవు. పోవోపోవో. పోకుండావుంటావు. ఇంతప్పవ్వేటికిక్.

ఇంతగర్వమెందుకు.

౧౦౮. క. ఇదినాయదినాకేళీసదనము నీకిందు నిలువజనునె దురాత్మా.

మదటతనము డిగియెందేకదలుము చెమ్మనిన దీర్ఘకర్ణుండనియెక్.

టీక. ఇది నాయది. ఇది. ఈస్థలము. నాయది. నాది. నాకేళీసదనము. నాక్రీడాభవనము. నీకిందు నిలువజనునె. నీకు

ఇందు. ఈయింటియందు. నిలువజనునె. ఉండదగునా. దురాత్మా. ఓరిదుర్మార్గుడా. మదటతనము డిగి. మదియ

తనము విడిచి. ఎందేకదులుము. ఎక్కడికైనాపోవోయి. చెమ్మనిన. ఉత్తానముచేయుమనగాను. దీర్ఘకర్ణుం

డు. దీర్ఘకర్ణుడనేకుందేలు. అనియెక్. పలికెను.

౧౦౯. చ. చిరుసులుబల్కి నన్ను వెరపింపదలంచెదు కట్టిపెట్టుమీ

గరువము పెట్టియాశశశిఖామణి ముందరగాడదెవ్వరి

వ్వరు వసియించియుండిరదివారిదకానన భూమిజాతమౌ

తరువులనాగపెట్టనెయొడంబడి పక్షులకుర్విజెప్పుమా.

టీక. చిరుసులుబల్కి. పరుషములాడి. నన్ను. శశమయిననన్ను. వెరపింపదలంచెదు. భయపెట్టనెంచినావేమి.

నీగరువము. నీయహంకారము. కట్టిపెట్టుము. చాలించుము. పెట్టిపిచ్చివాడా. ఈశశశిఖామణిముందరగా

డదు. ఈకుందేటిశ్రేష్ఠముదగ్గరసరిపడదు. ఎవ్వరెవ్వరు వసియించియుండిరదివారిద. ఎవరెవరెక్కడెక్కడ

నుంటారలా ఆచోటువారిదే. కాననభూమిజాతమౌ తరువులను. అరణ్యమందుండెవృక్షములయొ

క్కతొఱ్ఱలయందు. ఉర్వి. భూదేవి. పక్షులకు. మృగములకు. ఒడంబడి. సమ్మతించి. నిశ్చయముజేసియున్నది

అగపట్టనె. ఆటంకపరచియుంచెనా ఓరి. అడవులలోనుండెచెట్లతొఱ్ఱలలోయెవ్వరెవ్వరెక్కడెక్కడ

నున్నారో ఆయాతావులు వారివారివేనని భూదేవి నిశ్చయముజేసి ఆజ్ఞాపించినదాయేమి. అంటె అ

డవిచెట్లతొఱ్ఱలలో ఉనికి ఒకరిదని నిశ్చయములేదని భావము.

౧౧౦. క. చెరువులు బావులు గృహములు తరువులు వృత్తులు ననారతముగాచినయా

నరులయవియనుచు మనువృత్తరమును గడె తెల్లిదేవతాసంహతికిక్.

టీక. చెరువులు. తటాకములు. బావులు. కూపములు. గృహములు. యిండ్లు. తరువులు. వృక్షము

లు. వృత్తులు. మిరాసులు. అనారతము. తీయకుండా. కాచిన. పెసిరక్షించిన. ఆనరులయవియనుచు

ఆ మనుష్యులే నంటున్న. మనువు. మను చక్రవర్తి. తల్లి. పూర్వకాలమందు. దేవతాసంహతికిన్. దివసమురాహామునకు
ఉత్తరమెుసగడె. అజ్ఞనియ్యడా. అనగా. చెరువులు. బావులు. యిండ్లుమెట్లు. విరాసులు. తొవ్వెరు వేసివాటి-
చూపెట్టుకే. ఉంపరా. అది. వారవేకాకపరులవిగాని రవనిమనువ్రిదేవతలతొ చెప్పుడా. తల్లి. కాగా-
అవివేకతీగాని కొంటర స్తువానకునాది ఆసేనియ్యక్యమేదని భావము.

౧౧౧. క. బలవంతుడైన ధరణీ | తలభర్తకు బిరాలునిట్టి తగువకటకటా
పులుగులకుంకుందెక్కెకు | పలుకులు పెయ్యెల చెల్లుబడిగాదు సుమీ.

టీక. బలవంతుడైన ధరణీతలభర్తకు. బలవంతుడైన. సైన్యాదిసమగ్రతగలిగిన. ధరణీతలభర్తకు. భూమిని యేలేరాజు
నకు. ఇట్టితగువు. ఇటువంటి వ్యాజ్యము. ప్రాలు. తగును. అకటకటా. అయ్యయ్యో. పులుగులకుం గుందెక్క
కు. పక్షులకు నుశశములకున్న. పలుకులు పెయ్యెల. సహాసూక్తులందుకు. చెల్లుబడిగాదు సుమీ. తగదు సు-
మీ.

౧౧౨. క. జగతీరుహ వివరమునకు | ఖగనాథా నీకు వేడకారణమేమీ
తెగిపోరనీకునాకును | తగువెక్కడికేని యరుగుదము రమ్మనుడున్.

టీక. జగతీరుహవివరమునకు. చెట్టుతొఱ్ఱకు. ఖగనాథా. పక్షిరాజా. నీకు వేడకారణమేమీ. నిన్నడగనిమి
త్తమేమి. తెగిపోరనీకునాకును తగువు. తెగి. సాహసముజేసి. పోర. కలహించేటందుకు. నీకునాకును తగు
వు. నీకున్ను నాకున్ను వ్యాజ్యమున్నది. ఎక్కడికైనిం యరుగుదము. ఎవరిదగ్గరికైనా పోదాము. రమ్మనుడున్. రా
అనగాను.

వ. మఱియు మైత్రీమంజులం బక్కపింజలంబెట్లన్నిది. స్వహాసిద్ధిః

౧౧౩. క. ఒప్పితినిట తగవువ్వరు | జెప్పుదొరుగింపుమతని చేరగ నేడే
కిప్పుడయరుగుదమనవుడు | కప్పినతమకమున దీర్ఘకర్ణుండనియెన్.

టీక. ఒప్పితి. తగువునకుపోదామన్నమాటకు సమ్మతించితిని. ఇట. ఇక్కడ. తగవువ్వరుజెప్పుదరు. న్యాయము
వ్వరు వచించెదరు. ఎరుగింపుము. తెలియజెప్పుము. ఏకేక. తడవుచేయక. అతని చేరగన్. అతగవరిదాపుం
దునట్లుగా. ఇప్పుడయరుగుదము. ఈక్షణమందే పోదాము. అనవుడు. అట్లాచెప్పగావిని. కప్పినత

మకమున. ముంచుకొనినిండిన తొందరతోను. దీర్ఘకర్ణుండనియెన్. దీర్ఘకర్ణుడనే కుందేలు పలికెను.

౧౧౪. సీ. తపనజాతటమున దధికర్ణుడను మహా | వృద్ధమార్జాలంబు విహ్రతి సల్పు
నదిరుద్రచాంద్రాయణాదికార్యంబుల | దనువు సన్నము జేసుకొని విరోధి
షడ్వర్గము డగించి శాంతి వర్తిలు బహు | వ్యవహారదక్షనయాంబురాశి
యౌ దనిర్భు మనచిక్కు వదలింప పెను జాలి | ద్రుష్టికనిమిషంబు తడయకటకు

౧౧౫. తే. ప్రాడబిరాచాద మారడిబోక పోవ | నిప్రబోధించి శశము మహాకపింజ
లమ్ముదొడికొని చనుచుండె లాఘవమున | తలలుబడుచోటికిఁ గుపాదములుగావె.

టీక. తపనజాతటమున. తపన. సూర్యునివల్లను. జా. పుట్టినటువంటి కాళిందియొక్క. తటమున. తీరమందు. దధికర్ణుడను. దధి
కర్ణుడనేటి. మహావృద్ధమార్జాలంబు. మహావృద్ధ. నిండాముసలితనము గలిగినటువంటి. మార్జాలంబు. పిల్లి. విహ్రతిసల్పు
సంచారముచేస్తూవుండును. అది. ఆమార్జాలము. రుద్రచాంద్రాయణాదికార్యంబుల.
కార్యంబుల. వ్రతప్రయోజనములవల్ల. తనువు. దేహమును. సన్నముజేసు
కొని. కృశింపజేసుకొని. విరోధిషడ్వర్గము. విరోధి. శత్రువులైనటువంటి. షడ్వర్గము. కామక్రోధలోభమోహమద
మాత్సర్యములనారింటిని. అణగించి. జయించి. శాంతి. ఓర్పుగుణముగలిగి. వర్తిలు. ఉండును. బహువ్యవహారదక్షు
బహు. అనేకమైనట్టివంటి. వ్యవహార. పంచాయితీకార్యములను. దక్ష. చూచినది. నయాంబురాశి. నయ. నీతి
శివిధేయములయందు. అంబురాశి. సముద్రునివంటిదిగనుక. అది. ఆమార్జాలము. మనచిక్కువదలింప. మనయి
ద్దరిసంకటము పోజేసేటందుకు. నేర్పు. ఎరుగును. పెను. గొప్పనటువంటి. జాలి. విచారము. ద్రుష్టికే. చేయక. నిమి
షంబు. కనురెప్పపాటు. తడయక. ఆలస్యముచేయక. అటకు. ఆమార్జాలసమీపమునకు. పోదము. చనుదెం
తము. ఈవాదము. మనయిద్దరివ్యవహారము. ఆరడిబోక. చెడిపోయినది. పోవన్. పోయ్యేటట్టుగాను.
అని. ఈప్రకారముగా. ప్రబోధించి. వెస్ తెలియజెప్పి. శశము. ఆకుందేలు. మహాకపింజలము. చిత్రపక్షు
మనేపక్షిని. తోడ్కొని. తోడుకొని. చనుచుండె లాఘవమున. త్వరగాపోతూవుండెను. పాదములు. కాళ్లు.
తలలుపడుచోటికి. శిరస్సులు పతనమయ్యేస్థలానికి.

౧౧౬. క. ఏనుకపింజలుఁ జిరమైత్రీనిధి విడనాడదివక వృక్షలతాగ్ర

స్థానివిడనాడి యిప్పుడితనే నవ్విధి గూడి పోయితిఁ జెలికాఁడ॥

టీక॥ ఏను. నేను. చిరమైత్రీనిధి. చిర. బహుకాలమునాటినుంచి. మైత్రీ. స్నేహమందు. నిధి. శేవధియైన. కపింజలు. చిత్రపక్షము నేపక్షిని. విడనాడదివక. వదలిపెట్టగూడక. వృక్షలతాగ్రస్థాని. వృక్షలత. తీగెలతో గూడినచెట్టుయొక్క. అగ్రస్థాని. అపరిప్రదేశమును. విడనాడి. వదలిపెట్టి. ఇప్పుడు. ఈసమయమందు. ఎంతేనివ్విధి. అతిత్వరగమనముతోడను. చెలికాఁడ. స్నేహితుని. కూడి. కలిసి. పోయితిన్. ఏగితిని.

౧౧౭॥ మహాస్రగ్ధర.. చని కంటిన్ ప్రాంతకాంతద్రుమనిరవధికశ్లాఘ్యసౌరభ్యసంప

ద్వనజాతవ్రాతరోధోవనమధురమధువ్యగ్రమత్తాళిగీతిన్

జనితశ్రద్ధానిమజ్జజ్జనభవహరణోచ్చండకాండప్రపూతిన్

వినిష్పన్నబ్రహ్మనిష్ఠద్విజహితసికతాన్వీతద్యుద్యోతజాతిన్॥

టీక॥ ప్రాంత. నదీసమీపమందుండేటి. కాంత. సుందరమైనట్టువంటి. ద్రుమ. భూజక. నిరవధిక. ఇంత అంత అనగూడక అమితమైనట్టువంటిన్ని. అనగా ప్రమాణాతీతమైనదియనుట. శ్లాఘ్య. మనోహరమైనట్టువంటిన్ని. సౌరభ్య. పరిమళముయొక్క. సంపత్. విభవముచేయుచున్నట్టువంటి. వనజాత. కమలములయొక్క. వ్రాత. సమూహ ముకొరకు. రోధోవన. రోధః. తీరమందుండేటి. వన. తోటలయందలి. మధుర. తియ్యనైనట్టువంటి. మధు. తేనె వల్లను. అనగా పుష్పరసపానమువల్లననుట. వ్యగ్ర. అధికముగాను. మత్త. మదించినట్టువంటి. అళి. తుమ్మెద లయొక్క. గీతన్. గానముగలిగినట్టువంటిన్ని. జనిత. ఉత్పన్నమైనట్టువంటి. శ్రద్ధా. భక్తిచేతను. నిమజ్జత్. స్నానము చేసినట్టువంటి. జన. సర్వమనుష్యులయొక్క. భవ. పాపములను. హరణ. పోఁగొట్టేటటువంటి. ఉచ్చండ. అతిశయముగా పైకిమెఱుగురు చూపేటటువంటి. కాండప్రపూతిన్. పవిత్రాదికముగలిగినట్టువంటిన్ని. విని ష్పన్న. పొందబడినట్టువంటి. బ్రహ్మనిష్ఠ. పరమాత్మధ్యానమునుగల. ద్విజ. బ్రాహ్మణులకు. హిత. యోగ్యమైనట్టువంటి. సికత. ఇసుకతోడను. అన్వీత. కూడబడినట్టువంటి. ద్యుద్యోతజాతన్. ద్యుద్యోత. సూర్యుని వల్లను. జాతన్. ఉత్పన్నమైనయమునానదిని. చని. అక్కడికిపోయి. కంటిన్. చూచితిని.

౧౧౮. తే. కనితదంచితమణివాలుకావితర్దిఁ జరణములఁ బాపి నిర్గతశ్రముఁడనైతి

కంఠపర్యంతపరిమళగ్రాసమంద(జవనపవనాభిగమసమాచారకలన.

టీక. కని. చూచి. తదంచితమణివాలుకావితర్ది. తత్. ఆయమునానదీసమీపమందు. అంచిత. ఒప్పితమైనట్టువంటి. మణివాలుక. మణి. రత్నములవలెనె ప్రకాశిస్తూవుండేటి. వాలుకా. ఇసుకలయొక్క. వితర్ది. అరుగుమీదను. చరణ ములఁ. పాదాలను. పాపి. పెంచి. నిర్గతశ్రముఁడనైతి. నిర్గత. పోఁగొట్టబడ్డట్టువంటి. శ్రముఁడనైతి. మార్గాయా సముగలవాఁడనైనాను. కంఠపర్యంత. ఆగళపరిపూర్ణముగాను. ని. కంఠోగళయిత్యమరః. గొంతుమట్టుకు ననుట. పరిమళకుసుమవాసనను. గ్రాస. భక్షించుటచేతను. మందజవన. తిన్ననిత్వరగలిగినట్టువంటి. పవన. మలయమారుతముయొక్క. అభిగమ. పొందుటయొక్క. సమాచార. యోగ్యమైనట్టువంటి. కలన. రీతి చేతను. అనగా శైత్యమాంద్యసౌరభ్యములుగలటువంటివాయువుపైనెకెదురునడచుటచేతను. తనమార్గశ్రమ తీరినదనుట.

౧౧౯. సీ. మనికిచేటిదిగాదె యనువాసరాచాంతఖచరజీవితమరుత్కాళియునకు

నాటపట్టిదిగాదెయరివధాగతగోపవేషబృందావనవిష్ణువునకు

నిష్పమజ్జనగృహంబిదిగాదెరాసనృత్యశ్రాంతకాంతావతంసములకు

వాలవాలంబిదిగాదె హలోద్ధృతప్రలంబారిలాంగలవిహారమునకు

౧౨౦॥ తే. ప్రతిదినముగోపాలనిదిగాడిబాదిగాదె(వృతశక్రత్రరినందగోబృందమునకు

క్షేత్రముఖిదిగాదెదివసక్రీజలజమునకు(ననుతించితిసంబిదాయమునయమున॥

టీక॥ అనువాసర. ప్రతిదినమందున్ను. ఆచాంత. పానముచేయబడినట్టువంటి. ఖచర. ఆకాశమందు తిరిగేవారియొక్క జీవిత. ప్రాణములనేటి. మరుత్. వాయువులుగలిగినటువంటి. కాళియునకు. కాళియుఁడనేసర్పానకు. ఇది. ఈ యమునానది. మనికిచేటుగాదె. ఉండినస్థలముగాదా. అరి. శత్రువులయొక్క. వధ. నాశనముకొరకు ఆగత. వైకుంఠమునుంచివచ్చినట్టువంటి. గోపవేష. గొల్లవానియాకృతిగలిగినటువంటి. బృందావన. బృందా రణ్యమందుసంచరించుచున్నటువంటి. విష్ణువునకు. శ్రీకృష్ణునికి. ఇది. ఈయమునానది. ఆటపట్టు. నా

త్పిరంగస్థలము. కాదె. కాదా. నాసన్మైత్రి. స్త్రీలుపురుషులుకూడామిట్టనతాండవముజేసుటవల్లను. శ్రాంత. బడలినట్టు
వంటి. కాంతావతంసములకు. స్త్రీశ్రేష్ఠలైన గోపికలకు. ఇది. ఈయమునానది. ఇష్టమజ్జనగృహంబు. ఇష్ట. అనుకూ
లమైనట్టువంటి. మజ్జనగృహంబు. స్నానమందిరము. గాదె. కాదా. హాల. మద్యపానమువల్లను. ఉద్ధత. మదించినట్టు
వంటి. ప్రలంబ. ప్రలంబాసురునికి. అరిశత్రువైన బలరామునియొక్క. లాంగల. మడకయనెడి. వెలిహేతనములకు. స
ద్రుమునకు. ఇది. ఈయమునానది. హాలహాలంబు. విషము. కాదె. కాదా. వ్రతపరివేష్టింపబడినట్టువంటి. శక్ర్యత్రి.
తీగలుగలిగినట్టువంటి. అనగా దూడలు. నందగోబృందమునకు. నంద. నందుడనెడి గోపునియొక్క. గోబృందమున
కు. ధేనుసమూహమునకు. ప్రతిదినము గోవుల. ప్రతిదినము. అనువాసరమున్న. కీలాల. పానముచేసె
టందుకు. ఇది. ఈయమునానది. గాడిబావి. దిగుడుబావి. అనగా వాపి. కాదె. కాదా. దివసకృత్. సూర్యు
డనెడి. జలజమునకు. కమలమునకు. ఇది. ఈయమునానది. స్వాద్రుము. తేనె. కాదె. కాదా. అని. ఈప్రకారము
సంవిదాయమున. హృదంతరమందు. యమున. కాళిందినదిని. నుతించితి. స్తోత్రముచేస్తిని.

౧౧. సీ. అచటకపింజలమావృద్ధమార్జార। పతిజూచిచిత్తంబుపల్లటిలగ
కదియగూడకదీర్ఘకర్ణుజూచినిజాల। తగవరియనిదీనిపొగడితీవు
కుటిలమానసుడతిక్షుద్రుండుకేవల। జఠరపూరకుడుమార్జారజాతి
చెడిదుండువీనినమ్మెడితెరంగయ్యెది। యొద్దికిజనచిత్తమొప్పుకొనదు

౧౨. తే. తగవుదియ్యమిరుంగునీతగవుబట్టు। ప్రాణమెటికతకతేరబాపికొనగ
ధర్మమునకొండుకడకేగుదముదురాత్మ। మగుడుమనుటయుకనలియమ్మదటుశశము.

టీక. అచట. ఆయమునాతీరమందు. కపింజలము. చిత్రపక్షమనెడిపక్షి. ఆవృద్ధమార్జారపతిజూచి. ఆము
సలిపిల్లినిగనుగొని. చిత్తంబుపల్లటిలగ. మనస్సుతల్లడిలగ. కదియగూడక. దానితోగలియుటయుక్తముగాక.
దీర్ఘకర్ణునిజూచి. దీర్ఘకర్ణుడనెకుందేటినిగనుగొని. నిజాలతగవరియని. యదార్థన్యాయవాదియని. వీని.
ఈపిల్లిని. ఈవు. నీవు. పొగడితి. నుతించితివి. కుటిలమానసుడు. కపటహృదయుడు. అతిక్షుద్రుడు. బహు
ద్రోహి. కేవలజఠరపూరకుడు. అతిశయకుక్షింభరుడు. మార్జారజాతి. బిడాలకులజుడు. చెడిదుండు. నిష్ఠు

రుడు. వీని. ఈపిల్లిని. నమ్మెడితెరంగెయ్యది. విశ్వసించెటిదెట్లా. ఒద్దికిజన. దగ్గరకుబోను. చిత్తమొప్పుకొనదు. మనస్సు
సమ్మతింపదు. తగవుదియ్యమిరుంగు. వ్యాజ్యముదీర్చుటతెలియదు. ఈతగవుబట్టి. ఈవ్యాజ్యమునుబెట్టుకొని. ప్రాణ-
ము. జీవము. తెకతేరబాపికొనగ. ఊరకపోగొట్టుకొనెడియల. ధర్మమునకొండుకడకేగుదము. ధర్మమునకు. న్యా
యమునకు. ఒండుకడకేగుదము. మరియొకచోటికిపోదాము. దురాత్మ. ఓరిదుష్టబుద్ధీ. మగుడుమనుటయు.
తిరుగుమనగాను. కనలి. కోపించి. అమ్మదటుశశము. ఆమదియకుందేలు

౧౩. చ. పలికెగపింజలంబునకపారకృపానిధిదీర్ఘదర్శికే
వలపరిశుద్ధుడార్తజనవత్సలుడుత్తముడిజ్జిడాలభూ
తలపతియిట్టిధర్మపరతంత్రుడునమ్మినవారిజంపగా
దలచునెయేమిబల్కితిపతత్రిపసంశయమొప్పదియ్యెడన్.

టీక. కపింజలంబునకు. చిత్రపక్షమునుగూర్చి. పలికె. వచించెను. అపారకృపానిధి. అపార. అంతములేని. కృపా. దయ
కు. నిధి. స్థానము. దీర్ఘదర్శి. విద్వాంసుడు. అనగా దీర్ఘదృష్టిగలవాడనుట. కేవల. మిక్కిలిన్ని. పరిశుద్ధుడు. స్వచ్ఛహృ
దయుడు. ఆర్తజనవత్సలుడు. పీడితులయినమనుష్యులయందుప్రీతిగలవాడు. ఉత్తముడు. మంచివాడు.
ఇజ్జిడాలభూతలపతి. ఈమార్జాలరాజు. ఇట్టిధర్మపరతంత్రుడు. ఇటువంటిన్యాయపరాధీనుడు. నమ్మిన
వారిజంపగా. విశ్వసించినవారినివధించుటకు. తలచునె. ఎంచునా. ఏమిబల్కితి. ఏమంటివి. పతత్రిప. పక్షిరాజా
ఇయ్యెడన్. ఈమార్జాలవిషయమందు. సంశయమొప్పదు. సందేహింపతగదు.

౧౪. ఉ. ఇన్నియుజెప్పనేమిపనియింకిటనీమదినింతసాధ్వసం
బున్నబిడాలముఖ్యుకడకుక్కటనిద్దఱమేగిసర్వమున్
జెన్నమనీషవిన్నపముసేయుదమారకవత్తువంచుమ
న్నిన్ననుగానవేకపిరుజీకులపుంగవయుగ్మంబుఖ్యాతపెమ్మె.

టీక. ఇన్నియుజెప్ప. ఇన్నిమాటలాడుటకు. ఏమిపని. ఏమికార్యము. ఇంక. ఇతఃపరమున్న. ఇట. ఈమా
ర్జాలరాజువల్ల. సాధ్వసంబున్న. భయమున్నట్లాయెనా. బిడాలముఖ్యుకడకు. మార్జాలరాజుసమీపా

వమునకు. ఒక్కట. ఏకకాలమందు. ఇద్దరమేగి. ఉభయులు పోయి. సర్వము చ్ఛిన్నమనీష విన్నపమొనరింయుదము. సర్వము. నశించినపని అంతాను. అచ్ఛిన్నమనీష. నిండుబుద్ధిని. విన్నపమొనరింయుదము. విజ్ఞాపనసేతాము. ఊరక వత్తురంచు తమాష్నింభూరుడవు గాయెతెంతువని. మన్నిన్నగానక. కిందు మీరాదు దెలియక. పిరుబీకులు జేయు. పెరుకులాడగా. ఖగంబు. కపింజలము. భీతమై. భయపడినదై.

౨౩. వ. ఖగపద్మాభియానంబున శశకపింజలంబులు డాయం బోవుచుండ నప్పుడా
రెంటికి ప్రత్యయం బాపాదించుటకు గాదధికర్ణుండు ధర్మవాక్యంబు లుచ్చరింపందొడంగె.

టీక. ఖగపద్మాభియానంబున. కలహాభిరతాముగవాయుని. శశకపింజలంబులు. కుందేలున్ను. చిత్రపక్షమున్ను డాయంబోవుచుండె. దగ్గిరకిపోవుచుండెను. అప్పుడా రెంటికి. ఆసమయమందు శశకపింజములకు భయములకున్ను. ప్రత్యయం బాపాదించుటకు. నమ్మిక పుట్టించుటందుకుగా. దధికర్ణుడు. దధికర్ణుడనే మార్జాలము. ధర్మవాక్యంబు లుచ్చరింపందొడంగె. ధర్మాన్వయంబైన మాటలు జెప్పమొదలు బెట్టెను.

౨౪. క. ధర్మము జెడి తనుజెరుచుఁ ధర్మంబభివృద్ధిబొందితను బ్రతికించున్
ధర్మము శర్మకరంబని ధర్మంబె మరరు సంతతము తత్వజ్ఞుల్.

టీక. ధర్మము జెడి తను జెరుచున్. పుణ్యము చేయకపోతే ఆచేయకపోవడమె తన్నుచెడజేసును. ధర్మంబభివృద్ధిబొంది. విధుక్తమైన కర్మము చేస్తే ఆచేసిన కర్మమే నానాటికి యెగసి. తను బ్రతికించున్. తన్నువృద్ధిబొందించును. ధర్మము శర్మకరంబని. న్యాయము సుఖకరమని. తత్వజ్ఞులు. ధర్మస్వరూపము తెలిసినవారు. ధర్మంబె మరరు. వేదవిధిని యుపేక్షింపరు.

౨౫. చ. ఉపగతులై భజించు తనయుల్ సహజన్ములు కూర్మిచుట్టముల్
విపులతరైక దుఃఖములవేగుదురింతియెరారు వెంబడిం
నిపుణులకెల్ల తన్నమతనెట్టనదేహ శరీరముల్ద్విచ
న్నపుడును ధర్మమొక్కడు సహాయము దాని త్యజింపవచ్చునె

టీక. ఉపగతులై భజించు తనయుల్. ఉపగతులై. సమీపవాసులై. భజించు. సేవించేటి. తనయుల్. కొమరు

లున్ను. సహజన్ములు. తోడబుట్టినవాండ్లున్ను. కూర్మిచుట్టముల్. స్నేహముగలబంధువులున్ను. విపులతరైకదుఃఖముల. విపులతర. విస్తారములైనట్టి. దుఃఖముల. ఖేదములచేతను. వేగుదురు. వేలాపెనయుందురు. ఇంతియె. ఇంతేకాని. వెంబడిన్. తోడాను. రారు. అరుగుదెంచరు. నిపుణులకు. బుద్ధిమంతులకు. తన్నమత. వారివారాదేహాము ఏల. ఎందుకు. నెట్టన. శీఘ్రముగా. దేహా. జీవుడు. శరీరము ద్విదేహాము విడిచి. చన్నపుడు. పోయినసమయమందు. ధర్మమొక్కడు సహాయము. సుకృతమొక్కటె తోడుగా వచ్చుగాక. దాని. ఆధర్మమును. త్యజింపవచ్చునె విడవవచ్చునా. అనగా పుత్రసోదరబాంధవాదులు మృతుడైనవానివెంట బడియెడుతిరిగాక. వానితోకూడా పెక్కరుపోరు. అనితెలిసి బుద్ధిమంతులైనవారు వారిమీదిభ్రాంతి విడిచి తనతోకూడా వచ్చే ధర్మమునే ఆశ్రయింతురని భావము.

౨౬. క. పురుషార్థపరునకిహముఁ బరముఁ గలదండ్రు సత్యపరతంత్రు సురా
సురులర్చింతురు గావున పరమాతసత్యములు విడవబడవెవ్వరికిన్.

టీక. పురుషార్థపరునకు. ధర్మార్థకామమోక్షాసక్తుడైనవానికి. ఇహముఁ బరముఁ గలదండ్రు. ఐహికము ఆముష్మికముకద్దనిపలుకుదురు. సత్యపరతంత్రు. ఋతప్రవృత్తుడైనవాన్ని. సురాసురులర్చింతురు. దేవతలురాక్షసులుపూజింతురు. గావున. కాగా. పరమాతసత్యములు. పరమాతఃపుణ్యలోకాధారములైన. సత్యములు. ఋతమార్గములు. ఎవ్వరికిన్. ఎటువంటివారికిన్ని. విడువబడవు. వదలగూడవు. ని. సత్యం తథ్యమృతం సమ్యగిత్యమరః

౨౭. తే. ఆత్మవత్సర్వభూతానియనుపురాణ వచనమూది బహుప్రాణివత్సలుడయి
సుఖముదుఃఖము సమముగాజూచుకొనుచు దేహపరలోకచింత వర్తింపవలయు.

టీక. ఆత్మవత్సర్వభూతాని. ఆత్మవత్. తనవలెనే. సర్వభూతాని. సమస్తజంతువులను. అను. అనేటి. పురాణవచనమూది. పురాణవాక్యమును బట్టి. బహుప్రాణివత్సలుడై. సమస్తచేతనులయందు. ని. ప్రాణిను చేతనోజన్మీత్యమరః. వత్సలుడై. దయగలవాడై. సుఖము. శర్మమున్ను. దుఃఖము. ఖేదమున్ను. సమముగా. సరిగా. చూచుకొనుచు. కనుగొంటున్న. దేహ. శరీర. పరలోకచింత. ఆముష్మికవిచారమే. సంయుచు. వర్తింపవలయు. ఉండవలెను. అనగా సమస్తభూతములను ఆత్మస్వరూపముగా జూచుచు సుఖదుఃఖాది ద్వంద్వముల సమముగా గడుపుతూ పరలోకమందు చింత గలిగి శరీరధారియుండవలెనని భావము.

౧౩౦. చ. సులవక మేనకంటకము సోకిన కుండెడు శోణితంబు చి
చ్చిలి తనకెంత నొప్పియగు చెప్పఁడ దొండొకటేమి దేహముల్
గలిగినవారికి న్విధము గా తనువేదనలంచు నేరమై
నలుగుటలేక హింసకడయెమ్మె జనగాజను సద్వివేకికిన్.

టీక. సులవక మేనకంటకము సోకిన. సులవక. సులిసిపోకుండా. అనగా నిబ్బరముగా నిలిచి. మేన. శరీరమందు. కంటకము. ముల్లు. సోకిన. తాకిన. కుండెడు శోణితంబు. కుండెడుకుండెడు నెత్తురు. చిచ్చిలి. చిలుపెళ్లగా. తనకెంత నొప్పియగు. తనకు యేపాటిబాధయవ్వనో. చెప్పఁడ దొండొకటేమి. పల్కవలసినది మరియొకటేమి. దేహముల్. శరీరములు. కలిగినవారికి న్విధముగా. శరీరముగలవాండ్లకెల్లా యీప్రకారమే కదా. తనువేదనలంచు. శరీరవ్యధలని. ఏరమై. ఎవరమై. అలుగుటలేక. కోపము జేసుటలేక. హింసకడయెమ్మె. బంధనతాడనమారణాదులకు దూరమమ్మె. సద్వివేకికిన్. తెలివి గలవానికి. చనగాదగు. పోనుయోగ్యముగాదు. అనగా శరీరమందెక్కడనైనా ముల్లు దగిలి నెత్తురు పెళ్లగా తనకెంత నొప్పియగునో ఆప్రకారమే కదా. అందరికి నొప్పియని తెలిసి. వివేకముగలవాడు పరహింసకు దూరముగా పోవలెనని భావము.

౧౩౧. క. అనుదధికర్ణుని పలుకులు। విని నిర్భయవృత్తి కుంకు వీట్నని గదియం
జనితనతనవావాదము। లనుదానికి శశకపింజలంబులు జెప్పెన్.

టీక. అనుదధికర్ణుని పలుకులు. అను. అనేటి. దధికర్ణుని. దధికర్ణుడనే పిల్లియొక్క. పలుకులు. మాటలు. విని. ఆలకించి. నిర్భయవృత్తి. భీతిరహితవ్యాపారముచేతను. కుంకు వీట్నని. సంశయము విడిచి. కదియంజని. దగ్గరికిపోయి. తనతనవావాదములను. శశకపింజకలహమును. అనగా తమవివాదములను. దానికి. ఆమార్జాలమునకు. శశకపింజలంబులు జెప్పెన్. కుందేలున్ను చిత్రపక్షమున్ను పలికెనని భావము.

౧౩౨. సీ. చెప్పినంతయు ప్రభా జీర్ణా తువారెంటి। కనియె మీరేమని యెదరు వినము
తెగని చాంద్రాయణాదివ్రతంబులదేహా। మతిక్లేశంబునరించుక తనచెవ్వులు
తావక సూక్తుల శబ్దస్వీకృతికి బాటిగావ్వగావ్వని రుగడలనిప్పుడు

శ్రవణముల్ గదిసియుచ్చైస్స్వనంబున బల్కుడీర్పడ మీ సద్వార్తలెల్ల దెలియ.

౧౩౩. తే. తగ నెమ్ము వంటి మునులకు దగవు దీర్పవేవ్వరుండంగ మము మీరు విశ్వసించి
దూరము రుదెంచితిరి గాన దుర్ర్వరాదు జాగు బనిలేదు మాక సుహ్యాన్నవేళ.

టీక. చెప్పిన. అప్లా శశకపింజలములు తమవృత్తాంతము పల్కగానే. అప్పుడు. ఆసమయమందు. ఆజీర్ణాష్వి. ఆముసలిపిల్లి. ఆరెంటి కనియె. ఆశశకపింజలములతో పల్కుచున్నది. మీరేమని యెదరు. మీరేమని పల్కుచున్నారో. వినము. మాకు వినరాదు. తెగని. ఎడతెంపలేనట్టువంటి. చాంద్రాయణాదివ్రతంబుల. నెలదినములవ్రతము మొదలైన నియమములచేత. దేహము. శరీరము. అతిక్లేశంబు నరించుకతన. మిక్కిలియెండకట్టినందున. చెవ్వులు. నాశ్రోత్రములు. తావకసూక్తుల శబ్దస్వీకృతికి పాటిగావు. తావక. మీసంబంధమైన. సూక్తుల శబ్దస్వీకృతికి. తిన్నని మాటలు గ్రహింపడానకు. పాటిగావు. సమర్థములుగావు. కావున. అటుఅన్నందున. ఇరుగడలన్. రెండుదిక్కుల. ఇప్పుడు. ఈతరుణమందు. శ్రవణముల్ గదిసి. చెవ్వులంటి. ఉచ్చైస్స్వనంబున. గొప్పమాటల. పల్కుడు. వేరువేరుగా. మీసద్వార్తలెల్ల. మీవృత్తాంతమంతా. తెలియ. గోచరించునట్టుగాను. పల్కుడు. చెప్పుడి. అనగా ఆముసలిపిల్లి ఆశశకపింజలములతో అంటుంది. మీరేమంటున్నారో నాకు వినరాదు. ఏలనంటే. సర్వకాలము చాంద్రాయణాదివ్రతకరణముచేత శరీరమంతా యెండిపోయినందున చెవ్వులు వినరావు. మీరిద్దరు రెండు చెవ్వులదగ్గర వంగి మీ వృత్తాంతములు గొప్పగా జెప్పితే విని యుత్తరము చెప్పుతానని తాత్పర్యము. నెమ్ము వంటి మునులకు. మావంటి మునిశ్రేష్ఠులకు. తగవు దీర్ప. న్యాయపరిహారము జేయుటకు దగదు. ధర్మమా. ఎవ్వరుండంగ. నానావుండియుండగా. పంచాయతీవారుండగా ననుట. మము మీరు విశ్వసించి. మమ్ము. మీరు నమ్మి. దూరము రుదెంచితిరి. బహుదవ్వు వచ్చితిరి. గాన. గనుక. దుర్ర్వరాదు. ప్రేమ్మనరాదు. జాగు బనిలేదు. ఆలస్యము కూడదు. మాక సుహ్యాన్నవేళ. మాకు సుహ్యానకాలమైనది తోగా శీఘ్రముగా జెప్పుమని యర్థము.

౧౩౪. క. అరుదెంచ నికటంబున। కరిగిన దధికర్ణుడంఘ్రి హాతినారెంటిన్

దొరకువడఁబట్టుకొని కంధర విరియంగాఁ గొరికి చంపి తగ భక్షించెన్.

టీక॥ అరుదెంచిన. రమ్మనఁగా. నికటంబునకు. సమీపమునకు. అరిగిన. పోయిన. దధికర్ణుఁడు. పిల్లి. అంఘ్రిపాతి. కాలిదెబ్బలచేత. ఆరంటన్. ఆశశకపింజలములను. దొరకువడబట్టుకొని. చిక్కినట్లుగ్రహించుకొని. కంధరవిరియంగొరికి. మెడతెగకరచి. చంపి. వధించి. తగభక్షించెన్. బాగాతినెను.

౧౩౫॥ సీ॥ క్షుద్రాశ్రయంబు చేపట్టుటకు చచ్చుటకిది। కారణంబని చెప్పి కాకమఖిల
యుగములఁ జూచి ఘూకంబేఁడ పక్షిసా। మ్రాజ్యాభిషేకసంరంభమేఁడ
పనిగానిపని మానుఁడనరాసి గూడిన। పులుఁగులు చదలఁ బేరలుగఁ బోవఁగ
వేసఁగన్నదెసలకుఁ బ్రేసలారఁ బరచిన। దర్పాంధమద్దివాంధంబు గనలి

౧౩౬॥ తే॥ పసుపుపజ్జగురుశరకంచు మిసిమిదేరు। మిట్టకనుగ్రుడ్ల మిణుగుర్లు మిడిసిపడఁగ
కంఠహూత్కారముల దిశల్ గలగరింప। గర్వదుర్లోకమునకు కాకమునకనియె.

టీక॥ క్షుద్రాశ్రయంబు చేపట్టుటకు చచ్చుటకిది కారణంబు. క్షుద్ర. ఘాతకులయొక్క. ఆశ్రయంబు. సమీపము. చేపట్టుటకు. చేరడమునకు. చచ్చుటకు. మృతిబొందడమునకు. ఇది. ఈచెప్పినది కారణంబు. హేతువు. అని చెప్పి. కాకము. వాయసము. అఖిలయుగములఁ జూచి. అఖిల. సమస్తమైన. యుగముల. పక్షులను. చూచి. కని. ఘూకంబేఁడ. గూబయెక్కడ. పక్షిసామ్రాజ్యాభిషేకసంరంభమేఁడ. యుగరాజ్యమునకుపట్టముగట్టుపట్టెత్తెయందరయెక్కడ. అనఁగా పక్షిరాజ్యాభిషేకమునకుయీగూబతగదనిభావము. పనిగాని పనిమానుఁడనరాసి కూడినపులుఁగులు చదలఁ బేరలుగఁబోవఁగ. పనిగానిపని. కార్యముగాని కార్యము. మానుఁడన. చాలింపుండనఁగా. రాసి. ఆపనివిడిచి. కూడినపులుఁగులు. గుంపుచేరినపక్షులన్ని. చదల. ఆకాశమందు. బేరలుగఁబోవఁగ. గొప్పగా అరుచుచుంటు. వేసకన్నదెసలకుఁ బ్రేసలారబరచిన దర్పాంధమద్దివాంధంబుగనలి. వేస. శీఘ్రముగాను. కన్నదెసలకు. అన్నిదిక్కులకు. బ్రేసలార. అప్పాంగుతు. పరచిన. పరుగెత్తిపోఁగా. దర్పాంధము. గర్వముచేతకన్నుగానని. అద్దివాంధంబు. ఆఘూకము. కనలి. కోపించి

పసుపుపజ్జగురుశరకంచు మిసిమిదేరు. పచ్చగా యెఱ్ఱగా నొకవిధమగు వన్నె గలిగిన. మిట్టకనుగ్రుడ్ల మిణుగుర్లు మిడిసి పడఁగ. దంతురమైన నేత్రగోళములనుండి దిరిపితనముగు చున్నుండఁగా. కంఠహూత్కారముల దిశల్ కలకరింప. కంఠ. గళమందుపుట్టిన. హూత్కారముల. హూత్కారశబ్దములచేతను. దిశల్. దిక్కులు. కలకరింప. ప్రతిధ్వనించఁగా. గర్వదుర్లోకమునకు. గర్వ. అహంకారముచేతను. దుర్లోకమునకు. దుష్టదృష్టిగలిగిన. కాకమునకు. వాయసము-తోను. అనియె. పలికెను.

౧౩౭॥ క॥ ఏమినిమిత్తము కుటిలాత్మా మత్స్వామితకున్ అగ్గుదలచితివేని
కేమి దురితంబొనర్చితి। నేమంటి భవద్విరోధినే యిది తగవే॥

టీక॥ ఓరి కుటిలాత్మా. సరళముగాని హృదయము గలయోరికాకమా. ఏమినిమిత్తము. ఏమికారణముగా. మత్స్వామితకు. నాదొరతనానకు. అగ్గుదలచితివి. తప్పుజెప్పితివి. ఏనీకేమి దురితంబొనర్చితి. నేను నీకేమిపాపముజేసితిని. ఏమంటి. ఏమనరాని మాటలుపలికితిని. భవద్విరోధినే. నీకుశత్రువుఁడనా. ఇది తగవే. నీకీప్రకారముజెప్పను ధర్మమా॥

౧౩౮॥ కం॥ శైలవనవహ్నిశిఖలం। గాలిపొదల్ బొదలుపరశుగతిఁ ద్రుంపిన సా
లములు సత్ప్రియాప్రతి। కూలవచోదగ్ధము సురుకొనదెన్నటికిన్.

టీక॥ శైల. పర్వతసంబంధమైనటువంటి. వన. అరణ్యసంబంధమైనటువంటిన్ని. వహ్ని. దావాగ్నియొక్క. శిఖల్. జ్వాలలచేతను. కాలి. దగ్ధమైన. పొదల్. నికుంజములు. పొదలు. బ్రతుకును. పరశుగతి. గొడ్డటిచేతను. త్రుంపినరికినా. సాలములు. చెట్లు. మను బ్రతుకును. సత్ప్రియాప్రతికూలవచోదగ్ధము. సత్ప్రియా. సత్కార్యమునకు. ప్రతికూల. విపరీతకమైన. వచః. వాక్యముచేతను. దగ్ధము. కాల్పబడినది. ఎన్నటికి. ఏకాలానికి. అనురుగొనదు. బ్రతుకదు. అనఁగా దావాగ్నిచేత దగ్ధమైనలతాగ్రహములకున్ను. పరశుచ్ఛిన్నమైనతరువులకున్ను పునర్జీవనము గలదుగాని. అయోగ్యపనికాకుండా చెప్పినమాటలచేత కాలినపసులకెన్నటికి జీవనములేదనిభావము

౧౩౯॥ ॥ కుత్సితమేమి కూడు సముకూడిన రాజ్యము విటబుచ్చగా
వచ్చిన లాభమేమి మరువంబడ దాతరువాత నిట్టిది

యెుఁచ్చి వ్రేసెత సౌఖ్యమునను ండుదుగాక నిపతి పోయెన
వ్రేచ్చేసు విరా విరోధమెుదవేఁ కరటా శికులాకజాతికిఁ.

టీక. కుత్సితము. నికృష్టము. అనగా పరద్రోహము. ఏమికూడు. ఏమిటియున్నదు. సముకూడిన రాజ్యము వీటబుచ్చిగా సముకూడిన. అనుకరించిన. రాజ్యము. ప్రభుత్వము. వీటబుచ్చిగా. విఘాతము జేయుగా. వచ్చిన లాభమేమి. ప్రాప్తమైన ఆదాయమేమి. ఆతరువాతఁ. ఇంక బాదట. ఇట్టినియెుచ్చి వ్రేసెత. నీవు జేసినయీ చెడుపని. మరువంబడదు. మఱిచిపోవబడదు. సౌఖ్యమున నుండుదుగాక. ఆనందముగా వుందువుగాక. అనిపలికి. ఈతీరుగా చెప్పి. పోయె. ఘూకములు చనియెను. ఆవ్రేచ్చేసు విరా. ఆపగసు వరా. విరోధమెుదవేఁ కశటాళికులూకజాతికిఁ. కాకులకు గూబలకు విరోధము బుట్టించునది.

౧౪౦. క. నావిని వాంయసపతి చిర। జీవికి నిట్లనియె నీతిశీలా బాలసం
భావనకిక నేతడవే। లావేగమె తెలుప్రుమనిన నతడిట్లనియెఁ.

టీక. నావిని. అనగా నాలించి. వాంయసపతి. కాకరాజైన మేఘవర్ణుడు. చిరజీవికి. ఇట్లనియెఁ. ఈలాగున పలికెను. నీతిశీలా. నీతిమంతుడా. బాలసంభావనకు. ఇష్టముచెప్పుటానకు. ఇకను. ఇతఃపరము. తడవేలా. ఆలస్యమేటికి. వేగమె. శీఘ్రముగానె. తెలుప్రుమనిన. ఎరుగజెప్పుమనగాను. అతడిట్లనియెఁ. ఆచిరజీవియీరీతిగా పలికెను.

౧౪౧. వ. సంధి విగ్రహంబు విచారణీయంబు. ఆసనము బలిష్ఠమయ్యెనుపస్థితరి
పుస్థానంబగుటన దియుసుంగరాదదు. యానంబునకు లావ్రుచాలదుస్థా
౧౪౨ నత్యాగంబు లాఘవమూలంబు. ప్రత్యాసన్న విరోధికులంబభావంబగుట
ద్వైధీభావంబు పొసగదు. సంశ్రయంబన్నిటికి కర్తవ్యంబు విను నాశరీరప
తనపర్యంతంబు నీకార్యంబునకై పాటుబడగలవాడ.

టీక. సంధి విగ్రహంబు. సమాధానము యెుద్ధము. పూర్వోక్తన్ని. సమాధానము. కలహము. విచారణీయంబు తెలిసిచేయదగినది. ఆసనము. నివాసస్థానము. బలిష్ఠమయ్యె. దృఢమైనదైనప్పటికిన్ని. ఉపస్థితరిపుస్థానంబగుట. సమీపమందు శత్రుస్థలము గలదాట. అదియునుంగూడదు. అదిసరిపడదు. యానంబు

నకు. యుద్ధానకుపోవడానకు. లావ్రుచాలదు. సైన్యాదిబలము సంపూర్ణముగాలేదు. స్థానత్యాగంబు. జాగావిడిచిపోవడము. లాఘవమూలంబు. చులకదనానికిమెుదలు. ప్రత్యాసన్న విరోధికులంబభావంబగుట. ప్రత్యాసన్న. సమీపమందు. విరోధికులంబు. శత్రుసమూహము. అభావంబగుట. లేకపోయినందున. ద్వైధీభావంబు పొసగదు. భేదము ప్రయోగించుటసరిపడదు. సంశ్రయంబు. బలవంతుని చేపట్టుట. శత్రుసమాశ్రయముచేత కార్యము సాధించుట. అన్నిటికి కర్తవ్యంబు. సర్వమునకున్ను జేయదగినది. విను. ఆకర్ణింపుమా. నాశరీరపతనపర్యంతంబు. నాదేహము పడేపర్యంతము నీకార్యంబునకై. నీపనికై. పాటుబడగలవాడ. కష్టముజెందగలవాడను.

౧౪౩. క. పలువ్రురుకృతవైరులు మతి। బలధుర్యులు విమతులున్న పరకార్యంబుల్
ఫెలిసిపడుం జెడు మును ధూర్తులు మేకఁ కుక్కజేసి తూలరె విప్రుఁ.

టీక. పలువ్రురు. బహుమంది. కృతవైరులు. కృత. చేయబడ్డ. వైరులు. విరోధముగలవారున్ను. మతిబలధుర్యులు. బుద్ధిసామర్థ్యము గలిగిన. విమతులు. మూర్ఖులు. ఉన్న. ఉండినట్టైతే. పరకార్యంబుల్. అన్యప్రయోజనములు. పొలిసిపడుఁ. నశించును. చెడు. భంగమగును. మును. తొల్లి. ధూర్తులు. దుష్టులు. మేకఁ. మేషమును కుక్కజేసి. శునకముగా సెనర్చి. విప్రుఁ. బ్రాహ్మణుని. తూలరె. మేకనువిడిచి పోయ్యేటట్టు చేయలేదా.

౧౪౪. క. నావిని వాంయసపతి చిర। జీవికి నిట్లనియె నీతిశీలాయెలా
గీవిధము తేటపడజెప్ప। మా వినియెదననిన నతనికంతడిట్లనియెఁ.

టీక. నావిని. ఆచిరజీవి చెప్పగానే యాలించి. వాంయసపతి. మేఘవర్ణుడు. చిరజీవికి నిట్లనియె. చిరజీవితో పల్కుచున్నాడు. నీతిశీలా. న్యాయస్థుడా. ఏలాగీవిధము తేటపడజెప్పమా వినియెదననిన. ఈవృత్తాంతమెట్లనో విశదముగా పలుకుమా యాకర్ణింపుచున్నాననియడుగగానే. అతనికతడిట్లనియెఁ. మేఘవర్ణునికి చిరజీవియీప్రకారము పలికెను.

౧౪౫. సీ. చెనటియాకులపాటుచేనలంగినసాధు। తరులకుబ్బెసగునాదరణమూర్తి
జేమతీవ్రాంబకాజేతిస్ఫురితేనమహో। మధురధర్మునిసెుప్పిమాన్పువిజ్ఞు
పలభంగమునమాటపట్టుజారినపైక। మునకుసత్యోక్తి నిచ్చినసుదాత

హాళిసున్నత చండాలుర మాధవార్చన ధురంధరులఁ జేసిన ఘనుండు

౧౮౧ తే॥ కాలగతిఁ బేర్చు నలజళ్లఁ గలఁగఁబడిన సరసులకు నిర్మలత్వంబు సంఘటించు

సౌఖ్యసంధాయకుండు సాక్షాత్కరించె. సన్నుతానందుఁ డవనివసంతుఁ డంత.

టీక॥ చెనటి యాకుల పాటుచే నలంగిన. చెనటి. చెడువాఁడు జేసిన. ఆకుల పాటుచే. వ్యాకులక్రియచేతను. నలంగిన సొగిసిన. సాధుతరులకు. సజ్జనులకు. ఉచ్ఛ్వాసగు. సంతోషమిచ్చెడి. ఆదరణమూర్తి. ఉపకారశరీరత్వైనటువంటిన్ని. అర్థాంతరము. చెనటి యాకుల పాటుచే జీర్ణమైన పర్ణములు పడినందున. నలంగిన. చిక్కిన. సాధుతరులకు. సద్వృక్షములకు. ఉచ్ఛ్వాసగు. వికసనమిచ్చిన. ఆదరణమూర్తి. అంతఃకరణ గలవాఁడైనటువంటిన్ని. అనగా దుర్మార్గులఁ జేసిన వ్యాకులీకరణముచేత ఖిన్నులైన సాధుజనుల సంతోషపెట్టిన పరోపకారియున్నిన్ని. వాయువుచేత రాలిపోయిన ఆకులు గల చెట్లకు చిగురు లిచ్చిన ధర్మాత్ముఁడన్నిన్ని యర్థము. భీమతీవ్రాంబకాభీతి. భీమ. భయంకరులైనయొక్క. తీవ్ర. తీక్ష్ణములైనట్టువంటి. అంబక. బాణములవల్ల వచ్చిన. భీతి. భయముచేతను. స్రుక్కిన. శుష్కించిన. మహామధురధర్మిని. మహా మంచివన్నెత్తునయొక్క. మెప్పు. ఉపద్రవమును. మాన్పు. పోఁగొట్టిన. వెజ్జు. వైద్యుఁడైనటువంటిన్ని. అర్థాంతరము. భీమ. శివస్వామియొక్క. తీవ్ర. వేఁడైనటువంటి. అంబక. ఫాలాక్షుమయొక్క. భీతి. భయంకరజ్వాలచేతను. స్రుక్కిన. దగ్ధుఁడైన. మహామధురధర్మిని. చెరుకువిల్తునియొక్క. మన్మధునియొక్కనుట. మెప్పు. శ్రీయమును. మాన్పు పోఁగొట్టిన. వెజ్జు. వైద్యుఁడైనటువంటిన్ని. భయంకరులయొక్క తీవ్రబాణములవల్ల పుట్టిన భయముచేత స్రుక్కిన ధర్మాత్ముల భీతిని పోఁగొట్టినవాఁడన్నిన్ని. శివుని నేత్రానలదగ్ధుఁడైన మన్మధుని తిరిగి కళలెట్టుచేసిన విద్యావిశేషవంతుఁడన్నిన్ని భావము. వసంతాగమంబున కామోద్దీపనమైనందున ననితెలియవలెను. ఫలభంగమున మాటపట్టు జారినపైకమునకు ఫలభంగమున. పైరుపండనందున. మాటపట్టు జారిన. గడువు దప్పిన. పైకమునకు. రూకలకు. సత్యోక్తినిచ్చిన. నిజమైనమాట చెప్పిన. అనగా వచ్చే పయిరులో యిస్తానని మాటయిచ్చిన. సుదాత. వదాన్యుఁడు అర్థాంతరము. ఫలభంగమున. ఫలకాలాతిక్రమముచేతను. మాటపట్టు జారిన. పలుకులుజెడిన. పైకమున

కు. కోకిలగుంపులకు. సత్యోక్తి నిచ్చిన. యథార్థభాషమొసగిన. సుదాత. మంచిత్యాగి. అనగా పైరుపండనందున గడువుదప్పిన రూకలు వచ్చేపైరులో యిస్తానని యథార్థము చెప్పిన వదాన్యుఁడన్నిన్ని. గ్రీష్మాంతమున విస్వరము పలికె కోకిలలకు యథాప్రకారము సుస్వరమిచ్చి సదాతని భావము. హాళిసున్నత చండాలుర. హాళిక. యిచ్చేచేతను. ఉన్నత్త చండాలుర. ఉన్నత్త. అజ్ఞానులైన. చండాలుర. మాలవాండ్లను. మాధవార్చన ధురంధరులఁ జేసిన ఘనుండు. విష్ణుపూజావంతులఁ జేసిన గొప్పవాఁడు. అర్థాంతరము. ఉన్నత్త చండాలుర. ఉన్నత్త. ఉమ్మెత్తకుసుమముందు. చండ. తీవ్రగమనములు గల్గినటువంటి. అలుర. తుమ్మెదలన్నిన్ని చెప్పవచ్చును. ఉన్మత్త. మదించిన. చండాలుర. తుమ్మెదలను. మాధవార్చనధురంధరుల. మధుపానధుర్యులఁ జేసిన. ఘనుండు. సమర్థుఁడు. అనగా. ఉన్మత్తులైన చండాలుల భగవదర్చనశీలులఁ జేసినవాఁడన్నిన్ని. ఉన్మత్తములైన తుమ్మెదల మకరందపానవంతులఁ జేసినవాఁడన్నిన్ని భావము. కాలగతిఁ బేర్చు నలజళ్లఁ గలఁగఁబడిన. కాలగతి. దైవవశముచేతను. పేర్చు. వృద్ధిబొందిన. అలజళ్ల. ఆపదలచేత. కలఁకబడిన. కష్టపడిన. సరసులకు నిర్మలత్వంబు సంఘటించు సౌఖ్యసంధాయకుండు. సరసులకు. సజ్జనులకు. నిర్మలత్వంబు. నిశ్చింతత్వమును. సంఘటించు. కలగఁజేసెటి సౌఖ్యసంధాయకుండు. సుఖము నిచ్చేవాఁడైన. అర్థాంతరము. కాలగతి. వర్షాకాలప్రాప్తిచేత. పేర్చు. వృద్ధిబొందిన. అలజళ్ల. ఆముసురు వానలచేతను. కలఁకబడి. కలుషములైన. సరసులకు. కాసారములకు. నిర్మలత్వంబు స్వచ్ఛత్వమును. సంఘటించు. సంపాదించె. సౌఖ్యసంధాయకుండు. సుఖప్రదాయకుఁడు అయిన. సన్నుతానంతుండు. సన్నుత. స్తవముఁ జేయఁబడిన. అనంతుఁడు. హరి కల్గిన. వసంతుఁడు. మధుమాసము. అవని. భూలోకమందు. సాక్షాత్కరించె. ప్రత్యక్షమాయెను. దైవగతిచేత కష్టపడుచూ వుండే సజ్జనుల కష్టము పోఁగొట్టి సుఖమిచ్చేవాఁడన్నిన్ని. వర్షాకాలమందధికముగా కురిసె జళ్లచేత బురదైన నీళ్లు గల సరస్సుల లోని నీళ్లు తేర్చేవాఁడన్నిన్ని భావము.

౧౮౨ సీ॥ ముక్తపత్రవ్యాజమున జీరసదళించి। కళికలన్పులకలు గలగఁజేసి

పొలిపోని తావుల ప్రాలదండలు జుట్టి। కడలెని మధుసాత్త్వికమున దొర్లి

రణదళిఝుంకారమణితము ఘటియించి। శిఖిచక్రరవములూరుపోవిదాని

పరవిసున్నతఫలస్తనములు కబళించి। కళిదేరు తనువల్లి కౌగిలించి

౧౪౭. తే. కలికిరాచిల్కపల్కుల నలుకదీర్చి । సురభికర్పూరరజమున సొంపొనర్చి ।
కలితవనలక్ష్మి గూడి రాగము వహించె । మాధవుఁడు హృష్టనిఖిలక్ష్మామాధవుండు ॥

టీక. ముక్తపత్రవ్యాజమున చెరసడలించి. ముక్త. పత్ర. ఆకులురాల్చుడమనెటి. వ్యాజమున. నెపముచేతను. చెరసడలించి. పోకముడివిడిచి. అనగా సంభోగేచ్ఛగలకాముకుడు తెలుపుదుపులుతనాయికాంబరాపకర్షణము జేయవలసినదిగనక. వసంతమాధవకాముకుడు వనలక్ష్మి వస్త్రప్రాయములైన పత్రములు వ్యాజ్యనభావము. వసంతఋతువు రాగానే పండుటాకులురాలెనని వాస్తవార్థము. దీనిచేత అంతస్సంభోగాదర్శమైన నీవీవిస్రంసనము చెప్పినాడని తెలియవలెను. కళికల స్పులకలు కలగజేసి. కళికలన్. మొగ్గ. కోరకములనెటి. పులకలు. రోమాంచములు. కలగజేసి. పుట్టెట్టొనర్చి. అనగా సంభోగానందముచేత. సాత్త్వికరోమాంచము స్త్రీలకు పుట్టెదిగద్దుగనక. సంయోగానందముచేత వనలక్ష్మికి కళికారూపరోమాంచము పుట్టెట్లు చేసినాడనిభావము. ఆకులురాలగానే కోరకములుపుట్టెనని వాస్తవార్థము. పాలిబోనితావులపూలదండలుచుట్టి. పాలిబోనితావుల. శావలసినచోట్లనల్లా. పూలదండలు. పుష్పమాలికలు. చుట్టి. కలగజేసియున్ని. పాలిబోని. ఆరిపోని. తక్కువగానియనుట. తావుల. వాసనలుగల. పూలదండలు. పుష్పమాలికలను. చుట్టి. సవరించి. అనగా పరిపూర్ణపారభకలితకుసుమమాలికాభరణములు పెంపుపై చుట్టినాడనిభావము. మొగ్గలల్లా వికసించి పుష్పమాలికలాయెనని వాస్తవార్థము. దీనిచేత బాహ్యసంభోగసంభ్రమాపాదమైన కేశగ్రహణము చెప్పినాడని తెలియవలెను. కడలేని మధుసాత్త్వికమున చేర్చి. కడలేని. అంతములేని. మధు. మకరందమనెటి. సాత్త్వికమున. మనస్సులోపుట్టే మన్మథసంబంధమైనభావమున్ను మనోవృత్తిజనితభావమున్ను సాత్త్వికము. అందులో మన్మథసంబంధమైనదియెనిమిదివిధములు ॥ శ్లో ॥ స్తంభః ప్రళయరోమాంచౌ స్వేదో వైవర్ణ్యవేపథూ । అశ్రువైస్వర్యమిత్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః । అన్నిందులో సెకటియగు స్వేదముతోడను. చేర్చి. పొందజేసి. దీనిచేత పాణిగ్రహణజనితసంతోషాతిశయభవసాత్త్వికస్వేదము చెప్పినాడని తెలియవలెను. కుసుమములయందు మకరందముపుట్టెనని వాస్తవార్థము. రణదళిఝుంకారమణితము ఘటియించి. రణత్. ధ్వనిచేస్తూ

వుండేటి. అళి. తుమ్మెదలయొక్క. ఝుంకార. ఝుంకారమనెటి. మణితము. రతికూజితములు. ఘటించి. కలగజేసి. దీనిచేత సంభోగశృంగారము చెప్పినాడని తెలియవలెను. మకరందపానము చేస్తూవుండ్లముననే తుమ్మెదలు ఝుంకారము చేసెనని వాస్తవార్థము. శుకచక్కెరలూరు మోవియాని. శుక. పాయిగాను. చక్కెరలూరు. తీపుపుట్టించేటి. మోవియాని. చివురనెటి అధరరసపానము చేసి. దీనిచేత రతిసర్వస్వము చెప్పబడినదియని తెలియవలెను. తరులతాగుల్మాదులు పల్లవితములాయెనని వాస్తవార్థము. సరవినున్నతఫలస్తనములు కబళించి. సరవి. వరుసగాను. ఉన్నత. గొప్పవైన. ఫల. పండ్లనెటి. స్తనములు. కుచములు. కబళించి. గ్రహాయించి. దీనిచేత రతిచ్ఛాపాదకకుచగ్రహణరూపసంభోగము లజెప్పినాడని తెలియవలెను. వృక్షాదులు ఫలితములాయెనని వాస్తవార్థము. కలిదెరుతనువల్లి కౌగిలించి. కలిదెరు. షోడశకళాపరిపూర్ణమైన. తనువల్లి. లతాశరీరమును. కౌగిలించి. ఆలింగనము జేసి. దీనిచేత విద్ధకమనే పరిరంభణము చెప్పబడినదని తెలియవలెను. తీగెలయందు వసంతగుణము ప్రసరించెనని వాస్తవార్థము. కలికి రాచిలుకపల్కులనలుకదీర్చి. కలికిరాచిలుకపల్కుల. ముద్దుగుమ్మెడి శుకభాషితములచేతను. అలుకుదీర్చి. భయము పోగొట్టి. దీనిచేత సౌహార్దపుద్భమసంభోగసంభ్రమము చెప్పినాడని తెలియవలెను. చిలకలు కూసెనని వాస్తవార్థము. సురభికర్పూరరజమున సొంపొనర్చి. సురభి. పరిమళించేటి. కర్పూరరజమున. ఘనసారపరాగముచేతను. సొంపొనర్చి. అలంకరించి. దీనిచేత అనులేపనాలంకారము చెప్పినాడని తెలియవలెను. కర్పూరము పండి కిందపొడిగారాలెనని వాస్తవార్థము. కలితవనలక్ష్మి గూడి రాగము వహించె. కలిత. సంయోగాసక్తురాలైన. వనలక్ష్మి. కాననశ్రీయనే శ్రీని. కూడి. కలసి. హృష్టనిఖిలక్ష్మామాధవుండు. హృష్ట. సంతోషపెట్టబడ్డటువంటి. నిఖిలక్ష్మామాధవుండు. సమస్తరాజులుగలిగినటువంటి. మాధవుడు. వసంతుడనే శ్రీవిష్ణువు. రాగము వహించె. అనురాగము పొందెను. ఈపద్యమందు వనలక్ష్మియందు వసంతసమావేశము లక్ష్మీదేవియందు మాధవసమావేశరూపసంభోగముగా చెప్పినాడని తెలియవలెను.

౧౪౮. వ. మరియు నవ్వసంతంబు కలికాభిరామంబైయుద్దామహారణంబునను. శుక

సూక్తిసందర్భగర్భితంబై భాగవతంబును. కలకంఠీకలాపదీపితంబై రాజావరోధంబును
ప్రకాశితప్రవాళంబై సముద్రతీరంబును. సందృష్టశారికాజాలంబై వీణాయంత్రంబునుం
బరుడించు నక్కాలంబున.

టీక. మరియు. పెండియు. ఆవసంతంబు. ఆశ్లేషసమయము. కలికాభిరామంబై. కలిక. మొగ్గలచేతను. అభిరామంబై ప్రకాశమానమైనదై. కళిక. కళికలచేతను. అభిరామ. ప్రకాశించేటి. ఉదాహరణంబును. ఉదాహరణమనేటిప్రబంధమునున్ను. అనగా వసంతము కళికలు గలిగినదయ్యె కళికోత్కళికల ఉదాహరణమనే చాటుప్రబంధమును పోలినదని భావము. శుకసూక్తిసందర్భగర్భితంబై. శుక. చిలకలయొక్క. సూక్తి. సుందరవచనములతోడను. గర్భితంబై. కూడుకున్నదై. శుకసూక్తి. శుక. వ్యాసపుత్రులైన శుకాచార్యులయొక్క. సూక్తి. మంచివాక్యములచేతను సందర్భితంబై. కూడుకున్నదై. భాగవతంబును. భాగవతపురాణమునున్ను. అనగా శుకసూక్తులచేత కూడినదగుటను. శుకాచార్యసూక్తియుక్తమైన శ్రీభాగవతము వలెనే యున్నదని భావము. కలకంఠీకలాపదీపితంబై. కలకంఠీ. కోకిలలయొక్క. కలాప. సమూహముచేతను. దీపితంబై. ప్రకాశితమై. కలకంఠీకలాపదీపితంబై. స్త్రీసమూహప్రకాశితంబై. రాజావరోధంబును. నృపాంతఃపురంబును. కలకంఠీసమూహసంగతమైనదయ్యె స్త్రీజనసంగతమైన రాజాంతఃపురము వలెనే యున్నదని భావము.

ప్రకాశితప్రవాళంబై. ప్రకాశిత. దీపింపచేయబడిన. ప్రవాళంబై. చిగురుటాకులు గలిగినదై. పగడములు గలదై సముద్రతీరంబును. పయోనిధితీరాలమునున్ను. అనగా ప్రకాశితప్రవాళములు గలిగినదైనందున సముద్రతీరము వలెనే యున్నదని భావము. సందృష్టశారికాజాలంబై. సందృష్ట. చూడబడుతూ వుండేటి. శారికాజాలంబై. గోరువంకలు గలిగినదై. సారెలు గలిగినదై. వీణాయంత్రంబును. వల్లకీ విశేషమున్ను. అనగా దృష్టిగోచరమైన శారికలు గలిగినందున వీణాయంత్రంబును. ప్రరడించుచున్. వసంతము దీటుకొంచూ ప్రరడను. అక్కాలంబున. అవ్వసంతంబున.

౧౫౦. చ. కలడిల ముగ్ధభూసురుడొకండనెకండాయన యధ్వరార్థమై

బలిసిన మేకపోతు మెడపగ్గము సంబిగియించి యీడ్చుకొం
చలఘ్నిన యింటికై యరుగుచుండ నప్పుడు కొందరు ధూర్తులిచ్ఛలో
దలదలపోసి యంత్యజుడు బాపడ లంచిరి దుర్నయంబునన్.

టీక. కలడిల ముగ్ధభూసురుడొకడు. ఒకానొకడు. అనామధేయుడైనటువంటి. ముగ్ధభూసురుడు. ఏమీ తెలియని బ్రాహ్మణుడు. ఇల. భూమియందు. కలడు. ఉండును. ఆయన. ఆబ్రాహ్మణుడు. అధ్వరార్థమై. యజ్ఞనిమిత్తమై. బలిసిన మేకపోతు మెడ. పుష్టియైన ఛాగకంఠమునందు. పగ్గమున్. తాటితాడు. బిగియించి. అంటకట్టి. ఈడ్చుకొంచు. గుంజుకొంచు. అలఘ్నిన. సులువైచేతను. ఇంటికై. గృహమునకై. అరుగ. పోగా. అప్పుడు. ఆసమయమందు. కొందరు ధూర్తులు. కొన్నిమందియైన వంచకులు. ఇచ్ఛ. మనస్సుకువచ్చినట్లు. లోపల. తమలోను. తలపోసి. యోచించి దుర్నయంబునన్. దుర్వృత్తిచేత. అంత్యజము బాపడ్. ఆమేకపోతును వదిలింపను. తలంచిరి. ఇచ్ఛయించిరి.

౧౫౧. క. తలచియొకడొకడు జనిలో కులునవ్వన్ విప్రుకుక్కగాని పోయెదునీ
కులశీలంబులు వరదం గలపితివి కనేమియని వికావికనగుచున్.

టీక. తలచి. యోచనజేసి. ఒకడొకడు జని. ఒకడొకడే దగ్గరికిపోయి. లోకులు నవ్వన్. జనులు హాసింపగా. విప్ర బాపడ. కుక్కగానిపోయెదు. శునకమును పట్టుకపోయెవు. నీకులశీలంబులు. నీ వంశాచారములు. వరదంగలిపితివి. యెట్లాపేళనము జేసితివి. ఇకనేమియని. ఇతఃపరమేమని. వికావికనగుచున్. వికవిక హాసింపుచున్ను. వికవికలు పకపకలనినట్లు లోకధ్వనిభేదము.

౧౫౨. క. ఈగతినందరు యజనచ్ఛాగము గుర్కురముజేసి చనుచుండంగా
నాగరికమేది విప్రుడు వేగిరమున నిలిచి భ్రాంతి వికలుండగుచున్.

టీక. ఈగతి. ఈప్రకారముగా. అందరు. చూచినవారంతా. యజనచ్ఛాగము. యజ్ఞమేషమును. కుర్కురముజేసి. కుక్కనుగావించి. చనుచుండగా. పోతూవుండగా. నాగరికమేది వేగిరమున. శీఘ్రముగా ఆనగరజనము విడిచి. విప్రుడు. ఆబ్రాహ్మణుడు. నిలిచి. నిలవబడి. భ్రాంతివికలుండగుచున్. భ్రాంతి.

కుక్కనే సంశయముచే తను. వికలుండగుచున్. తెలివిదప్పినవాఁడై

౧౫౩. క. ఒకరిరువ్వురు గారందరు। నకటా ఛాగంబు కుక్కయని పేరొనదే
టికిభ్రమసితిబిడెచ్చితి। తుకతుక ననునవ్వుకుండు దూరత వ్వజ్ఞుల్.

టీక. ఒకరిరువ్వురుగారు. ఒకరిద్దరుగారు. అందరు. చూచినవారంతా. అకటా. అయ్యో. ఛాగంబు. మేకను కుక్కయని. కుక్కరమని. పేరొనదరు. పేరొనారు. ఏటికి. ఎందుకు. భ్రమసి. తెలివిదప్పి. ఏపెడెచ్చితి. కుక్కనుతీసుక వస్తిని. తవ్వజ్ఞులట. తెలిసినవాండ్లు. ననుగని. నన్నుజూచి. తుకతుక. తుకతుకమని. నవ్వకుండుదూర. హాస్యంపకుం డావ్రేందురా. నవ్వేననవ్వుదురు

౧౫౪. వ. అనివిహారణస్థలదచ్ఛాగంబగుఛాగంబు విడిచి విప్రుండుపర్ణ
శరంబగుసరంబునకు స్నానార్థియై చనియెనప్పుడు ధూర్తులు

౧౫౫. ప్రహాసభాసమానాననులగుచు నెండెరులకరంబులప్పళించు
కొని యుయ్యజంబు జంపుకొని భక్షించిరట్లుప్రజ్ఞాకార్యధైర్యాది
గుణంబులుగలవారలు పరులకార్యంబులు విఘాతంబులుజేసి
స్వకార్యముద్ధరింతురని మరియు చిరజీవి మేఘవర్ణునాలోకించి.

టీక. అనివిహారణస్థల దచ్ఛాగంబగు. అని. ఈప్రకారముయెంచి. విహారణస్థలత. సంచారప్రదేశము గానాచరింపబడ్డటువంటి. అచ్ఛ. స్వచ్ఛమైన. ఆగంబగు. పర్వతవృక్షములుగలిగినటువంటి. అర్థాం తరము. అచ్ఛాగంబగు. కల్పవృక్షస్థానముగలిగినటువంటి. ఛాగంబు. యజ్ఞార్థమును. విడిచి. వద లిపెట్టి. విప్రుండు. బ్రాహ్మణుడు. పర్ణశరంబగు. పర్ణ. నిండిన. శరంబగు. జలముగలిగిన. సరంబు నకు. కాసారమునకు. స్నానార్థియై చనియె. మజ్జనమునకుబోయెను. అప్పుడు. ఆసమయమం దు. ధూర్తులు. దుష్టులు. ప్రహాసభాసమానాననులగుచు. ప్రహాస. అతిశయమైననవ్వుచేత ను. భాసమాన. ప్రకాశింపచేయబడిన. ఆననులగుచును. ముఖములుగలవారలగుచున్న. ఒం

డెరులకరంబులప్పళించుకొని. ఒకరిచేతులో ఒకరిచెయివేసితట్టుకొని. అయ్యజంబు జంపుకొని. ఆమేకపోతునువ ధించి. భక్షించిరి. భుజించిరి. అట్లుప్రజ్ఞాకార్యధైర్యాదిగుణంబులుగలవారలు పరులకార్యంబులు విఘా తంబులుజేసి. స్వకార్యముద్ధరింతురని మరియు చిరజీవి మేఘవర్ణునాలోకించి. అట్లు. ఆప్రకారముగాను. ప్రజ్ఞా కార్యధైర్యాదిగుణంబులుగలవారలు. ప్రజ్ఞా. సామర్థ్యమున్న. కార్య. చేయతగ్గపనియున్న. ధైర్య. సాహ సమున్న. ఆది. మొదలగు. గుణంబులు. గుణములు. కలవారలు. కలిగినవారు. పరులకార్యంబులు. పరుల. అ న్యులయొక్క. కార్యంబులు. పనులను. విఘాతంబులుజేసి. చెరిపి. స్వకార్యము. తనప్రయోజనమును. ఉద్ధరిం తురు. తుదముట్టింతురు. అని. ఈప్రకారముపలికి. మరియు. పెండియు. చిరజీవి. చిరజీవియనేవాయసమం త్రి. మేఘవర్ణునాలోకించి. మేఘవర్ణుడనేవాయసరాజును చూచి.

౧౫౬. క. తనలావ్రేలూచిమృతకా। కనికాయశరీరరక్తకణములుపేనం
జినికివటాగ్రమునందిడి। చనుడుపహాతిరవితభూమిజాతంబులకున్.

టీక. తన. మంత్రియైనచిరజీవియొక్క. లావ్రేలు. శక్తులు. ఊచి. పెరికి. మృతకాకనికాయశరీరరక్త కణము లు. మృత. చచ్చినటువంటి. కాకనికాయ. వాయసపుగుంపులయొక్క. శరీర. దేహములయందుండేటి. రక్త కణములు. రుధిరబిందువులు. పేనన్. నాశరీరమందు. చినికి. చల్లి. వటాగ్రమునందు. మర్రిచెట్టుకొనయం దు. ఇడి. ఉంచి. ఉపహాతిరవితభూమిజాతంబులకున్. ఉపహాతిరవిత. ఉపద్రవములేని. భూమిజా తంబులకున్. వృక్షములకు. చనుడు. పోండు.

౧౫౭. క. అరిమర్దనుపరిసరిప్రా। ద్ధరుదెంచున్ కెరలితరలిహతశేషరట
త్తరటద్భృతికటభజింతుర్। హరుడాపగవారబోవనాపగవారిన్.

టీక. అరిమర్దనుపరి. అరిమర్దనుడనేగూబరాజుయొక్కసైన్యము. సరిపొద్దు. అర్ధరాత్రమందు. స రివేళననుట. కెరలి. కెరుచున్న. తరలి. కూడి. అరుదెంచున్. వచ్చును. అట. తర్వాత. హతశేషరావగాలికి లినటువంటివి. రటత్. అరుస్తూవ్రేండేటి. కరటద్భృతికి. కరట. కాకులయొక్క. భృతికి. భరణముకొరకు.

హారుడు. శివ్రుడు. ఆపగవారి బొరాక్. గంగాూదకమునరావ వెసూ. ఆపగవారిక్. ఆ శత్రువ్రేలను. భజింతుర్. సవింతు ను. అనగా అరిమర్దనుని సైన్యము మనలచంపెటందుకు సరిపోా ద్దునవచ్చును. వచ్చినప్పుడు. హాతశేషవాయసనం రక్షణార్థై శివ్రుడుయొటిదేళ్లనైతి. వివాదవ్రంచుకున్నట్లునేను పగవారిని శరసావవిూంచియుంటాననిభావము.

౧౭౮॥ వ॥ భజించి నీకార్యమార్యసమ్మతంబుగా నిర్వహింపంగలవాడవనిపలికి నమేఘ

వర్ణుండు లుంఛితగరుజ్జాలుగావించి. విస్రంబగు కాకజఠరాస్రంబు జినికి

యచ్చిరజీవి న్యగ్రోధాగ్ర కోటరంబునం బెట్టించి సపరివారుండై నిరుపహ

తిస్థానంబునకరిగెనాసమయంబున॥

టీక॥ నీకార్యము. నీపని. ఆర్యసమ్మతంబుగా. పెద్దలు మెచ్చేటట్లుగా. నిర్వహింపంగలవాడను. చక్కచేయగలవా డను. అనిపలికిన. అనిచెప్పగను. మేఘవర్ణుండు. వాయసరాజు. లుంఛితగరుజ్జాలుగావించి. లుంఛిత. పెరికి వేయబడ్డటువంటి. గరుజ్జాలుగావించి. రెక్కలగుంపుగలవానిగాజేసి. విస్రంబగు. ప్రెలిసిపోయినకాకజఠ రాస్రంబు. కాక. వాయసములయొక్క. జఠరాస్రంబు. కడుపునెత్తురు. చినికి. చల్లి. అచ్చిరజీవిన్. ఆ చిరజీవి యనేమంత్రిని. న్యగ్రోధాగ్రంబున్. మఱ్రిచెట్టుమీాద. పెట్టించి. ఉంపించి. సపరివారుండై. పరిజనముతూ కూడుకున్నవాడై. నిరుపహతిస్థానంబునకు. ఉపద్రవములేనిచోటికి. అరిగె. పోయెను. ఆసమయం బున. ఆకాలమందు.

౧౭౯॥ చ॥ అరుణగభస్తిబింబమపరాద్రి తిరోహితమయ్యె పన్నగా

భరణశిరోాధిహాలహాలభంగిని రుత్తెనెరస్ నిరోాధిభీ

కరగతినంత ఘూబపరిగాఢమహీాధరభూజదుర్గకో

టరముల నిర్గమించి వికటప్రకటాననముల్ ముఱింపుచున్॥

టీక॥ అరుణగభస్తిబింబము. సూర్యమణ్డలము. అపరాద్రి. పశ్చిమాచలమందు. తిరోహితమయ్యె. అం తర్ధానమాయెను. పన్నగాభరణశిరోాధిహాలహాలభంగి. పన్నగాభరణ. సదాశివస్వామియొక్క. శిరో ధి. కంఠమందుండేటి. హాలహాలభంగి. కాలకూటమువలెను. ఇరుల్. చీకట్లు. నెరస్. నిండెను. నిరోాధిభీ

కరగతిన్. నిరోాధి. శత్రువ్రేలకు. భీకర. భయంకరమైన. గతిన్. రీతిచేతను. అంత. అనంతరమందు. ఘూబపరి. ఘూూక సైన్యము. గాఢమహీాధరభూజదుర్గకోటరములు. గాఢ. దృఢమైనటువంటి. మహీాధర. పర్వతములయందుండేటి. భూ జ. వృక్షములయొక్క. దుర్గ. పొందనశక్యములైన. కోటరముల. తొఱ్ఱలనుంచి. నిర్గమించి. బయలువెళ్లి. వికటప్ర కటాననముల్. వికట. వికారములుగాను. ప్రకట. కనుపించేటి. ఆననముల్. ముఖములు. ముఱింపుచున్. తిప్పుచూ నున్న.

౧౮౦॥ క॥ అరిమర్దనుడనుపబలస్ఫురణోూలూకములు ఘూూకములు వటకరటా

హారణెచ్ఛి గదిలి బహుపాద్ధరణీరుహమాశ్రయించె తద్విటపమునన్॥

టీక॥ అరిమర్దనుడనుప. అరిమర్దనుడనే గూబరాజుపంపగా. బలస్ఫురణోలూకములు. బలస్ఫురణ. వీర్యాతిశ యముచేతను. ఊర్జిత. ఉద్దమింపబడ్డటువంటి. లోకములు. భువనములు గలిగినటువంటి. ఉలూకములు. ఘూ కములు. వటకరటాహారణెచ్ఛి. వట. న్యగ్రోధమందుండేటి. కరట. కాకులయొక్క. ఆహారణెచ్ఛి. మారణె హాచేతను. కదిలి. పోయి. బహుపాద్ధరణీరుహము. మఱ్ఱిచెట్టును. ఆశ్రయించె. చేరె. తద్విటపమునన్. ఆ వృ క్షశాఖయందు.

౧౮౧॥ క॥ కాకములు మెదలకున్నను ఘూూకంబులు కర్ణఘోరఘూూత్కారహతా

కాకులములగుచు గ్రమ్మరి పోకకునట్టాడుచున్నపుడు భూజమునన్॥

టీక॥ కాకములు. ధ్వాంక్షములు. మెదలకున్నను. కదలకుండాయుండగాను. అనగా. కనుపడకపోగానను. ఘూూకంబులు. గూబలు. కర్ణఘోరఘూూత్కారహతాకాకులములగుచు. కర్ణ. చెవ్రులకు. ఘోర. పరుషమ్ములై న. ఘూూత్కార. ఘూూత్కారరవముచేతను. హత. ప్రతిధ్వనిపుట్టింపబడ్డటువంటి. ఆకాకులములగుచు. దిక్స ముదాయములు గలిగినవగుచున్న. గ్రమ్మరి పోకకు. మరలిపోవడానకు. నట్టాడుచున్నప్పుడు. తలుసూ్త వున్నప్పుడు. భూజమునన్. చెట్టుమీాదను.

౧౮౨॥ క॥ మతివిదులకునుచితమనుధృతనముసారంభుడయ్యునాశ్రితకార్య

స్థితికడగని యునికి మహోన్నతియుని మనువానతిచ్చినాడట్లగుటన్॥

టీక. మతివిదులకున్. నీతిశాస్త్రజ్ఞులకు. అనుద్యోగమము. యత్నము చేయకుండుట. అవిహితము. యుక్తము. సారంభుడయ్యున్. యత్నము చేసినవాడయ్యెను. అకృతకార్యస్థితి కడగనియునికి. అకృత. చేయబడినటువంటి. కార్యస్థితి అప్రయోజనభాగము యొక్క. కడగనియునికి. కలనజూచియుండుట. మహోన్నతియని. సర్వోత్తమమని. మనువాడచెప్పినాడు. మనువు. మనుచక్రవర్తి. అనచెప్పినాడు. ఆజ్ఞాపించినాడు. అట్లగుటన్. అట్లైనందున అనగా జ్ఞానముగలపురుషుడు యేదైనాయొక కార్యము చేయుడానకు యత్నము చేయకనే యుండవలె. యత్నము చేసినవెనుక ఆ కార్యము కడదాక జేసి దాని ఫలము గని విడువవలెగాని నడుమగా విడువరాదని మనువు చెప్పినాడని భావము.

౧౬౩. క. అనితలచి నిలిచి తిరిగిన్ | పనిబడి చిరజీవి యేరుపడ నొకశబ్దం
బొనరించిన క్రమ్మరి పరి | మునుపై యయెత్తిలను చుట్టు ముట్టం బట్టెన్.

టీక. అనితలచి. ఈలాగు యోచించి. తిరిగిన్. దృఢముగాను. నిలిచి. ఉండి. పనిబడి. అక్కరబట్టి. చిరజీవి. చిరజీవి యనే వాయసమంత్రి. ఏరుపడ. పరిగెట్టుగాను. ఒకశబ్దం బొనరించిన. ఒకకూతగుయ్యగా. పరి. ఘూకసైన్యము. క్రమ్మరి. వెనక్కుతిరిగి. మునుపై. సేనాముఖముగని. ఆత్తెలను. ఆచెట్టుతొఱ్ఱను. చుట్టు. అంతటాను ముట్టన్. తాకినట్లు. పట్టెన్. గ్రహించుకొనెను.

౧౬౪. క. పట్టుకొని చంపనుంపన్ | కట్టాయతపడక నెరుగుగా వ్రేసి నతనిన్
చుట్టము వలె గొనిచని పతి | కట్టెదురం బెట్టి కౌశికంబులు నిలిచెన్.

టీక. పట్టుకొని చంపనుంపన్. గ్రహించుకొని వధించుటకున్ను. నుంపన్. కొట్టేటందుకున్ను. కట్టాయతపడక. ప్రయత్నము సేయక. ఎరుగుగా వ్రేసి. తెలుసుకొనక. అతనిన్. ఆ చిరజీవిని. చుట్టము వలె. బంధువువలెను. కొనిచని. తీసుకపోయి. పతి. రాజుయొక్క. కట్టెదురం బెట్టి. సమక్షముగా నుంచి. కౌశికంబులు. ఘూకములు నిలిచెన్. నిలువబడెను.

౧౬౫. క. దూరితగరుదుత్కరుని | స్రారుణరసలోలి వాతికృతాకృతి నతనిన్
దేరకొని జూచి గర్విత | మారంభోక్తుల విరోధిమర్దనుడనియెన్.

టీక. దూరితగరుదుత్కరుని. దూరిత. పోయినటువంటి. గరుదుత్కరు. రెక్కలు గలిగినటువంటి వాని. స్రారుణ

రసలోలి వాతికృతాకృతిన్. విస్ర. మురిగికంపుబుట్టినటువంటి. అరుణరస. రక్తముచేత. లోలి వాతికృత. పరిణ్రాజేయబడ్డటువంటి. ఆకృతిన్. శరీరము గలిగినటువంటి. అతనిన్. ఆ చిరజీవిని. తేరకొని జూచి. పొరకనుగొనినవాడై. గర్వితమారంభోక్తుల. అహంకారసూచకవాక్యములచేతను. విరోధిమర్దనుడు. అరిమర్దనుడు. అనియెన్. పలికెను.

౧౬౬. క. ఓరి నీవెవ్వడవు తెఱ | మిటుక్కైతివని దృతిబెంపునా
పేరు చిరజీవియని నయ | పారగుడాయనయులాకపతి కెరుగించెన్.

టీక. ఓరి నీవెవ్వడవు. ఓరి నీవు యేమి పేరుగలవాడవు. ఈతెఱమిటుక్కైతివి. ఈతీరు. ఈప్రకారము. వికారరూపము గలవాడవు. ఏమిటికైతివి. ఎందుకైనావనియడుగగా. దృతిపెంపున. ధైర్యాతిశయముచేత. నాపేరు చిరజీవియని నానావర్థంయము చిరజీవియని. నయపారగుడు. నీతిశాస్త్రము యొక్క తుదముట్టినవాడైన. ఆయన. ఆ చిరజీవి. ఉలూకపతికి. గూబరాజైన అరిమర్దనునకు. ఎరిగించెన్. చెప్పెను.

౧౬౭. క. ఎరుగించిన వించిన నావైరి నిట్లను ఘూకలోకవిభుడిట్లనుటే
తెరగు చిరజీవి నిన్నరవరలోక కాకరాజు మన్నించుగదా.

టీక. ఎరిగించిన. తెలియజెప్పినను. వించిన నావైర. అతిశయ జేతితెలా. ఘూకలోకవిభుడు. అరిమర్దనుడు. ఇట్లను. ఈమాట అడిగెను. చిరజీవి. ఓయి చిరజీవి యనే వాయసమంత్రి. ఇట్లగుటకు. ఈలీల దశ పొందడానకు. ఏతెరగు. ఏమి హేతువు. నిన్ను. అకాకరాజు. ఆమేఘవర్ణుడు. అరమరలేక. సంశయములేక. మన్నించుగదా. మన్ననజేసుగదా.

౧౬౮. వ. దివస్పతికి బృహస్పతియుంబోలె మేఘవర్ణునకు ముఖ్యప్రధానుండవు.
నీతిపద్ధీసుండవు. ధన్యుండవు. మాన్యుండవు నీయట్టి కృతకృత్యునకు యిట్టి
చదశరానేర్చుమెట్లా సర్వంబునుం జెప్పుమనిన చిరజీవి యరిమర్దనునాలోకించి.

టీక. దివస్పతికి. దేవేంద్రునికి. బృహస్పతియుంబోలె. సురాచార్యునివలెను. మేఘవర్ణునికి. వాయసరాజునకు ముఖ్యప్రధానుండవు. ప్రధానమంత్రివి. నీతిపద్ధీసుండవు. నయమార్గప్రవర్తకుడవు. ధన్యుండవు. శ్రేష్ఠుండవు. మాన్యుండవు. మాననీయుండవు. నీయట్టి కృతకృత్యునకు. నీవంటి చేయబడ్డ కార్యము గలవానికి. ఇట్టి చదశరానేర్చుమెట్లా. ఈ హీనావస్థ రావచ్చునా అయ్యో. సర్వంబునుం జెప్పుమనిన. అంతా పల్కుమన

గాను. చిరజీవి. చిరజీవియనే వాయసమంత్రి. అరిమర్దనుని. అరిమర్దనుడనే ఘూకరాజును. అవలోకించి. చూచి. ఉత్తరము జెప్పుతాడు.

౧౮౯. చ. తనపైను శాఖిముఖాకల నదాటుల నీభటకోటి జుట్టి కా
నని తరి జంపి చన్న మరునాడు మృతేతర భృత్యవర్గముల్
కనుకని కొల్వ నన్నిలిచి కార్యము వాయసభర్త వేడినన్
మనమున శంకలేక నరిమర్దను నింగనుమంటి నాతనిన్.

టీక. తనపైను శాఖిముఖాకల. తన. తనయొక్క. పైను. విస్తారమైన. శాఖిముఖాకల. వాయసపక్షిగుంపుల. అదాటుల. ఏమరుపాటున. నీభటకోటి. నీసైనికులచేత. చుట్టి. ఆవరించుకొని. కానని తరి. చీకటిపొద్దున. చంపి చన్న. వధించిపోయిన. మరునాడు. మరుసటిదినము. మృతేతర భృత్యవర్గముల్. మృతేతర. చావగా మిగిలిన. భృత్యవర్గముల్. భటసమూహములు. కనుకని. జాగ్రతకల్గి. కొల్వ్. సేవింపగా. నన్నిలిచి. నన్ను ఆమంత్రించి. కార్యము. చేయదగినపని. వాయసభర్త వేడినన్. కాకరాజడగగాను. మనమున శంకలేక. మనస్సున భయములేక. ఆతనిన్. ఆ వాయసరాజును. అరిమర్దనునిన్. అరిమర్దనుడగు నిన్ను. కనుమంటి. కలిసి చూడమన్నాను

౧౯౦. ఉ. ఘోరబలుండు గాఢతరకోటరదుర్గవిహారి రాత్రిసం
చారనిరంకుశుండు పటుశౌర్యధనుం డరిమర్దనుం డుగ్రో
రగభంగిఁ జెంపతలనుండగ నెవ్విధి నిద్రవచ్చు నీ
వారికి నీకు నెట్లు మనవచ్చు శుభంబు భజింపు వాయసా.

టీక. ఘోరబలుండు. ఘోర. భయంకరమైన. బలుండు. సత్త్వముగలవాడు. సేనగలవాడని చెప్పవచ్చును. గాఢతరకోటరదుర్గవిహారి. గాఢ. దృఢమైనటువంటి. తరుకోటర. వృక్షపుబిలమనెడి. దుర్గవిహారి. పొందనశక్యమైన స్థలమందు సంచరించేవాడు. రాత్రిసంచారనిరంకుశుండు. రాత్రిసంచార. రేయితిరుగుటయందు. నిరంకుశుండు. వెరవనివాడు. అనగా సద్దుమణినివాడు. పటుశౌర్యధనుండు. పటు. బలుపైన. శౌర్య. పరాక్రమమే. ధనుండు. ద్రవ్యముగాగలవాడు. అరిమర్దనుండు. ఇటువంటి అరిమర్దనుడనే ఘూకరాజు. ఉగ్రోరగభంగి. దారుణసర్పమువలె. చెంపతలనుండగ. దవడక్రిందవుండగా. ఎవ్విధి

నిద్రవచ్చు. ఏప్రకారము సుప్తి కలుగును. నీవారికి నీకును. నీ సమూహమునకున్ను నీకున్ను. ఎట్లు మనవచ్చు. ఎట్లు బ్రతుకవచ్చును. ఓ వాయసా. ఓ అరిమర్దనున్ని. భజింపు. సేవించు. శుభంబు. కల్యాణము. వచ్చు. కలుగును. ఈ పద్యమునందు వచ్చునని క్రియ అధ్యాహారము చేసుకోవలెను.

౧౯౧. క. అరిమర్దనునిటఁ గని మని తిరిగిన జమునోరు దప్పితిరి నా బుద్ధిన్
చెరియింపుడనిన వాయస పరివృఢుఁ డందులకు మండిపడి నావంకన్.

టీక. ఇట. ఇకమీదట. అరిమర్దనున్. అరిమర్దనుని. కని. చూచి. మనితిరిగిన. బ్రతికివచ్చితిరాయెనా. జమునోరు. మృత్యువుయొక్క ముఖము. తప్పితిరి. పొందతాడనము జేసితిరి. నాబుద్ధిన్. నా మతిప్రకారము. చెరియింపుడు. నడవుడి. అనిన. అనగా. వాయసపరివృఢుడు. కాకరాజగు మేఘవర్ణుడు. అందులకు. ఆ మాటలకు. మండిపడి. అత్యాగ్రహపడ్డవాడై. నావంకన్. నాతట్టు. అనగా. అరిమర్దనుని జూచి దయసంపాదించుకొని వారు మరలివచ్చితిరా మృత్యుముఖము తప్పితిరి. అంటే చావనివారు అయితిరి కాగా నా బుద్ధి వినిన చెప్పిన ప్రకారముగా నడుచుకొనండి. అనగా నేయీమాటలకు కోపము చేసినవాడై మేఘవర్ణుడు నాతట్టు.

౧౯౨. ఉ. చూచి హితప్రధానుఁడనుచున్ మది పెద్దయు నమ్మియుండు నీ
నీచు విరోధిపక్షుఁడని నేరక నంతట తుది నిశ్చయింపనిం
దీచెడుగిట్లు కాన్నిలిచెనని చెడుం బ్రతుకంచు నూచిపో
వైచియులూకభుక్తికి నవత్సలుడై విడిపించె మత్తిపై.

టీక. చూచి. కని. హితప్రధానుడనుచున్. నమ్మిన మంత్రియనుకొంచున్న. మది. మనస్సునందు. పెద్దయు. గొప్పగా. నమ్మియుందున్. విశ్వసించియుందును. ఈ నీచు. ఈ కొంచెమువాన్ని. విరోధిపక్షు డని. శత్రుపక్షలత్తైనవాడని. తుది. కడకు. నిశ్చయింపన్. నిర్ణయము చేయనను. నేరక. ఎరగకపోతిని. అయ్యో. అయ్యో. ఇందు. ఇంకమనదగ్గరను. ఈ చెడుగు. ఈ దుష్టుడైనవాడు. కాన్నిలిచెనని. చరణము ఆదియున్నట్టాయెనా. బ్రతుకు. మనమనుట. చెడునంచు. వృద్ధమైపోవునని. ఊచిపో వైచి. రెక్కలూపెరికి జోవేసి. ఉలూకభుక్తికి. గూబలు దినేటందుకు. అవత్సలుడై. దయలేనివాడై. మత్తి

పై. వటవృక్షము మీఁద. విడిపించి. దిగఁబెట్టించెను.

౧౭౩. తే. పరులకొఱకెకెడుఁ ధనమందురిదినిజంబు। నిరయునీమూకవమున్ననెన్నరుగుగాన
కదళిచంపకసంపకగౌరవమున। దేవనీపాదములపొంతవచ్చినిలిపె.

టీక. పరులకొఱకెకెడుఁ ధనమందురు. పరుల. పరిచయము. పరకొఱకెకెడుఁ ధనమందురు. గానే డుద్రవ్యమనిచల్లు దురు. ఇది. ఈసామెత. నిజంబు. యథార్థము. నిరయునీమూక. నిరయు. చక్రగా. నీమూక. నీసేన. ము న్ను. మునుపటిదినములందుండు. నెన్నరుగుగాన. నన్నుతెలియును గనుక. కదళిచంపక. కదళి. కొలాపించి చంపక. వృత్తిచెందింపక. సంపక. మెట్టక. గౌరవమున. గొప్పతనముగాను. దేవ. ఓరాజ. నీపాదముల మొల్లల. నీచరణసన్నిధికి. తెచ్చి. ఎత్తుకవచ్చి. నిలిపె. ఉంచెను.

౧౭౪. తే. తోడిమంత్రులజాడనద్దుర్మదాంధు। డాడినట్లాడకుచితకార్యంబుచెప్పి
సిగ్గుగొల్పితినని చిరజీవిజాత। బాష్పుఁడై చెప్పె తనచేటుపాటుపతికి.

టీక. తోడిమంత్రులజాడ. తోటియమాత్యులవలెనే. ఆదుర్మదాంధుఁడాడినట్లాడక. అదుర్మదాంధుఁడు. ఆయధికగర్వముత్తుఁడైనమేఘవర్ణుఁడు. ఆడినట్లాడక. అన్నట్లనక. ఉచితకార్యంబుచెప్పి. తగినప నిపలికి. సిగ్గుగొల్పితినని. లజ్జబొందునట్లుచేయించితినని. చిరజీవి. చిరజీవియనెడికాకము. జాతబాష్పుఁడై. కన్నీళ్లుబెట్టుకున్నవాఁడై. పతికి. అరిమర్దనునికి. తనచేటుపాటు. తనచెడిపోవడమును. అనఁగా. తాను బడ్డకష్టమును. చెప్పె. పల్కెను.

౧౭౫. క. ఆవేళఘూకపతినయ। కోవిదులగుమంత్రివరులఁగూర్చి ప్రభుత్వ
ప్రావీణ్యంబునవచ్చిర। జీవిచరిత్రంబు ప్రీతిఁజెప్పెం దెలియన్.

టీక. ఆవేళ. ఆసమయమందు. ఘూకపతి. అరిమర్దనుఁడు. నయకోవిదులగు. నీతివేత్తలైనటువంటి మంత్రివరుల. అమాత్యశ్రేష్ఠుల. కూర్చి. గుంపుచేసి. ప్రభుత్వప్రావీణ్యంబున. దొరతనమునకుఁదగినచేతను అచ్చిరజీవిచరిత్రంబు. ఆచిరజీవివృత్తాంతమును. ప్రీతి. ప్రేమచేతను. తెలియన్. అందరికిన్నితెలిసేటట్లుగాను. చెప్పెన్. వచించెను.

౧౭౬. తే. చెప్పివాయసకులరాజశేఖరునకు। మానసీయుఁడు ముఖ్యప్రధానుఁడితఁడు

96

నీనికెయ్యదితరగు వైర్వైరకబలుకు। దనినయదక్షుఁడంతరక్తాక్షుఁడనియె.

టీక. చెప్పి. పరిగించి. వాయసకులరాజశేఖరునకు. కాకరాజైనమేఘవర్ణునకు. మానసీయుఁడు. మన్ననఁజేయ దగినవాఁడు. ముఖ్యప్రధానుఁడు. శ్రేష్ఠమాత్యుఁడు. ఇతఁడు. ఈచిరజీవి. వీనికి. ఈచిరజీవికి. పొత్తియ్యది. ఏది తెరగు. చేయవలసినరీతి. వైర్వైరబలుకుఁడు. వారికివారికితోచినట్లు ప్రత్యేకప్రత్యేకముగాచెప్పుండి. అ నిన. అనఁగా. అంత. అటుతర్వాతను. నయదక్షుఁడు. నీతిశాస్త్రసమర్థుఁడైన. రక్తాక్షుఁడు. రక్తాక్షుఁడనేమం త్రి. అనియె. ఉత్తరముజెప్పెను.

౧౭౭. క. చేరినమృత్యువు రిపుఁడు। దురాత్ముఁడు చిక్కినపుడె కొంకకచంపం
గోరుట నీతివిధానము। వైరికి దయదలచువెఱ్ఱివాఁడుంగలఁడే.

టీక. రిపుఁడు. శత్రువుఁడు. చేరినమృత్యువే. దగ్గరనైనయముఁడు. అదురాత్ముఁడు. అటువంటిదారుణ హృదయుఁడు. చిక్కినపుడె. చేతఁదొరికినసమయమందే. కొంకక. సందేహింపక. చంపంగోరుట. వధియింపనిచ్ఛయించుట. నీతివిధానము. నయశాస్త్రవిహితము. వైరికి. శత్రువునకు. దయదలచు. కరుణానుస్మరించెడి. వెఱ్ఱివాఁడు. పిచ్చివాఁడు. కలఁడె. ఉన్నాఁడా. లోకమునందెక్కడాను శత్రువునందు యెవరు దయదలచ రనిభావము.

౧౭౮. సీ. ఇతఁడువాయసధరాపతికిమాన్యుఁడు ముఖ్యదండనాథుఁడు నీతిధాముఁడనుచు
నానతిచ్చితిరిట్టివానికినిట్టిదుర్దశంబువచ్చుటవేరగుగాదె.
ప్రత్యర్థిమర్మకర్మము వేరుంగుటకు రాజ్యప్రతిష్ఠకు నిట్టిసాధుమతులు
వినుఁడిచేవేష్టమ్మైననుబూనిబద్ధవైరులలోఁబ్రవేశించి చెలిమిఁజేసి

౧౭౯. తే. చిచ్చుదొలిజొచ్చి వృక్షంబుచెరిచినట్లు। పైదలినానాటికభివృద్ధిపొందిపిదప
చెరిచిపోదురువీనిరక్షింపనేల। చంపిరాజ్యంబుసేయుము నిశ్శంకనధిప.

టీక. ఇతఁడు. ఈచిరజీవి. వాయసధరాపతికి. కాకరాజునకు. మాన్యుఁడు. మానసీయుఁడు. ముఖ్యదం డనాథుఁడు. మొదటిప్రధాని. నీతిధాముఁడు. నీతి. నయశాస్త్రమునకు. ధాముఁడు. స్థానభూతుఁడు. అనుచు. అని. ఆనతిచ్చితిరి. చెప్పితిరి. ఇట్టివానికి. ఇటువంటివానికి. ఇట్టిదుర్దశంబువచ్చుట. ఇటువం

టినీచవేషమురావడము. వెఱగుగాదె. భయహేతువుగాదా. అనఁగానాశ్చర్యముగాదాయనిభావము. ప్రత్యర్థివర్గకర్మము వెరుంగుటకుగా. ప్రత్యర్థి. శత్రువులయొక్క. మర్మకర్మములు. రహస్యకృత్యములు. ఎరుంగుటకు. తెలియఁదానకుగాను. రాజ్యప్రతిష్ఠకు. దొరతనపుస్థిరీకరణమునకు. ఇట్టిసాధుమతులు. ఇటువంటిప్రభురక్షణబుద్ధిగలవారలు. విను. చిత్తగించుము. నీచవేషమునైన. హీనవేషమునైనా. పూని. ధరించి. బద్ధవైరులలో. శత్రువులలో. ప్రవేశించి. చొచ్చి. చెలిమిఁజేసి. స్నేహముసల్పి. చిచ్చు తొఱ్ఱఁజొచ్చి వృక్షంబుచెఱిచినట్లు. చిచ్చు. అగ్నిహోత్రుడు. తొఱ్ఱ. వృక్షబిలమును. చొచ్చి. ప్రవేశించి. వృక్షంబు. పాదపమును. చెఱిచినట్లు. కాల్చివేసినట్లె పడిని. పొదలినానాటికభివృద్ధిబొందిపిదప. పొదలి. ప్రకాశించి. నానాటికి. దినదినమునకు. అభివృద్ధిబొంది హెచ్చుటనుజెంది. పిదప. తరువాతను. చెఱచిపోదురు. శత్రువులనాశనముజేసిచనుదురు. వీనిరక్షింపనేల వీని. ఇటువంటివారలను. రక్షింపనేల. పోషింపనేటికి. అనఁగాయిటువంటివారలనుపోషింపవలసినపనిలేదనుట. చంపిరాజ్యంబుసేయుము నిశ్శంకనధిప. అధిప. అరిమర్దనుఁడనేపేరుగలిగినయోరాజా. చంపి. వీనివధించి. రాజ్యంబు. ఘూకదొరతనమును. నిశ్శంకన్. నిర్భయముగాను. చేయుము. ఒనర్పుము.

౧౮౦. క॥ అనిరక్తాక్షుఁడుచెప్పిన। వినఁగూడకఘూకభర్తవిశ్రుతనయుధీ
ధనదక్షునిక్రూరాక్షుని। గనుఁగొనుటయునతఁడుమధురగతినిట్లనియెన్॥

టీక॥ అనిరక్తాక్షుఁడుచెప్పిన. అని. ఈప్రకారము. రక్తాక్షుఁడు. రక్తాక్షుఁడనేప్రధాని. చెప్పిన. మందలించినను. వినఁగూడకఘూకభర్త. ఆకర్ణింపసహ్యముగాక. అనఁగారక్తాక్షుఁడుచెప్పినమాటనువిననిచ్ఛగింపకనుట. ఘూకభర్త. అరిమర్దనుఁడనేగూబరాజు. విశ్రుతనయుధీధనదక్షునిక్రూరాక్షుని. విశ్రుత. ప్రసిద్ధమైనటువంటి. నయ. నీతిశాస్త్ర. ధీ. ప్రజ్ఞయనెడి. ధన. ద్రవ్యముచేత. దక్షుని. సమర్థుడైనట్టువంటి. క్రూరాక్షుని. క్రూరాక్షుఁడనేప్రధానిని. కనుఁగొనుటయు. చూడఁగాను. అతఁడు. ఆక్రూరాక్షుఁడు. మధురగతినిట్లనియెన్. మధుర. మనోహరమైనటువంటి. గతి. వాఙ్మార్గముచేత. ఇట్లనియెన్. ఈలాగునమందలించెను.

౧౮౧. క॥ శరణాగతురక్షించిన। పరహితచరితునకిహంబుపరముందురగా
ధ్వరఫలముంగలదనిరా। యరిమర్దనకావ్యమిమ్మహాచిరజీవిన్॥

టీక॥ శరణాగతురక్షించిన. శరణాగతు. దిక్కులేకతనదరిఁజెందినవాని. రక్షించిన. పోషించినటువంటి. పర

హితచరితునకు. పర. అన్యులకు. హిత. మనోభీష్టమైనటువంటి. చరితునకు. నడవడికగలిగినపురుషునకు. అనఁగాపరులకుమేలానరించెపురుషునకనుట. ఇహంబుపరమున్. ఇహంబు. ఈలోకమున్ను. పరమున్. స్వర్గలోకమున్ను. తురగాధ్వరఫలమున్గలదనిరి. తురగాధ్వరఫలమున్. అశ్వమేధయాగఫలమున్ను. కలదనిరి. కలుగునని పెద్దలుచెప్పిరి. ఓయరిమర్దన. అరిమర్దనుఁడనేపేరుగలఓఘూకరాజా. ఇమ్మహాచిరజీవిన్. ఈచిరజీవియనేపేరుగలవానిని. కావ్యము. రక్షింప్యము.

౧౮౨॥ తే॥ అనుచుక్రూరాక్షుఁడాడినసద్విహంగ. వల్లభుఁడువినిదీప్తాక్షువంకఁజూచి
నీకుఁదోఁచినకార్యంబునీవుచెప్పు. మనిననంగీకరించియిట్లనియెనతఁడు॥

టీక॥ అనుచుక్రూరాక్షుఁడాడినసద్విహంగవల్లభుఁడువిని. అనుచు. ఈప్రకారముగాను. క్రూరాక్షుఁడు క్రూరాక్షుఁడనేప్రధాని. ఆడినన్. చెప్పఁగను. అద్విహంగవల్లభుఁడు. ఘూకరాజైనఅరిమర్దనుఁడు. విని. ఆలకించి. దీప్తాక్షువంకఁజూచి. దీప్తాక్షుఁడనేప్రధానిదిక్కుకనుగొని. నీకుఁదోఁచినకార్యంబునీవుచెప్పుమనినన్. నీకు మనస్సులోస్ఫురించినప్రయోజనమునునీవుమందలించుమని. మందలించినను. అంగీకరించియిట్లనియెనతఁడు. అంగీకరించి. రాజుమందలించినవాక్యమునుతనమనస్సులోఅభ్యుపగమముచేసినవాఁడై. ఇట్లనియెనతడు. అతఁడు. దీప్తాక్షుఁడు. ఇట్లనియె. ఈప్రకారముగామందలించెను

౧౮౩॥ క॥ క్రూరాక్షునీతిసుధాపారంపరయొప్పెదుస్స్వభావుఁడుచంపం
గారాదుశరణాగతుననఘారాజుకునీకుతగవుగానేర్చునెకో॥

టీక॥ క్రూరాక్షునీతి. క్రూరాక్షుని. క్రూరాక్షుఁడనేప్రధానియొక్క. నీతి. న్యాయమార్గము. సుధాపారంపరి. అమృతపరంపరామయమైనది. శరణాగతు. రక్షకార్థియైనపురుషుని. ఎట్టిదుస్స్వభావుఁడు. ఎటువంటిదుష్టస్వభావముగలవాడున్ను. చంపఁగారాదు. వధింపనిశ్చయింపఁడు. అనఘా. పాపరహితుఁడవైనయో అరిమర్దనుఁడా. రాజుకునీకుఁదగవుగానేర్చునెకో. రాజుకు. ప్రభువైనటువంటి. నీకు. నీకు. తగవుగానేర్చునెకొ. న్యాయముగానుండనయ్యానే. అనఁగాశరణాగతునిసంహారించడమున్యాయముగాదనిమందలించుట. ॥ని॥ స్వైరాపంచస్వభావస్యనిసర్గస్యైత్యమరః.

౧౩౪. క. ఈరీతి నీతి గలిగిన । సూరిజనుండేల చెరుప చూచుం జనతా
వైరియగు డుంగబంటుపకారము వృద్ధునకు తొల్లి గావింపడొకొ.

టీక. ఈరీతినీతి గల్గినసూరిజనుండు. ఈరీతిన. ఈప్రకారముగాను. నీతిగలిగిన. నీతిగలిగినటువంటి. అనగా న్యాయమార్గమందు వర్తించి యున్నటువంటి. సూరిజనుండు. విద్వాంసుడైన చిరజీవి యనెడివాయసము. ఏలచెరుపచూచుర్. ఎందుని మిత్తముగా నుపకారికపకారము చేయుదలచును. అనగా నపకారము చేయడనుట. ఇందుకు యితిహాసమునుయేమంటే. తొల్లి. పూర్వకాలమందు. జనతావైరియగు డుంగబంటు. జనతా. మనుష్యసమూహమునకు. వైరియగు. శత్రువైనటువంటి. డుంగబంటు. శూరుడైనయొకడుంగ. వృద్ధునకు. ముసలివాడైనటువంటి చెరశెట్టికి. ఉపకారము. సహాయమును. కావింపడొకొ. చేసినవాడు కాడా. అనగా చేసినవాడే నని కావ్యార్థము. పూర్వమందు జనకంటకుడైన డుంగవాడొక చెరిశెట్టికి యుపకారము చేసినట్లుగాను యీచిరజీవిన్ని ఘూకరాజునకుపకారము జేసునని తాత్పర్యము.

౧౩౫. క. నావిని యరిమర్దనుడు రుభావిని దీప్తాక్షుజూచి ప్రభునీతికళా
సేవధి వినవింపయ్యెడు । నావిధమెరుగింపుమనిన నతడిట్లనియెన్.

టీక. నావిని. దీప్తాక్షుడు యిట్లాకథజెప్పగానాలకించి. అరిమర్దనుడు. అరిమర్దనుడనే పేరుగల ఘూకరాజు. ఉరుభావిని దీప్తాక్షుజూచి. ఉరుభావిని. ఉరు. శ్రేష్ఠమైనటువంటి. భావిని. అభిప్రాయము గలిగినటువంటి. దీప్తాక్షుజూచి. దీప్తాక్షుడనే ప్రధానిని గనుగొని. ప్రభునీతికళాసేవధి. ప్రభునీతి. రాజనీతియనేటి. కళా. విద్యకు. సేవధి. నిక్షేపముగాగలిగినటువంటియో దీప్తాక్షుడా. వినవింపయ్యెడు. విన. ఆకర్ణించుటకు. ఇంపయ్యెడు. ఇష్టమగుచున్నది. ఆవిధమెరుగింపుము. ఆడుంగవాడు ముసలిచెరివానికి నుపకారము చేసినరీతిని తెలియజేయుము. అనిన. అనియిట్లాగా మందలింపగా. అతడు. ఆదీప్తాక్షుడు. ఇట్లనియెన్. ఈప్రకారముగా చెప్పెను.

౧౩౬. ఉ. కుండినరాజధాని వసుగుప్తుడనంగ ప్రధానసార్థవా
హుండఖిలార్థవంతు డొకడుండు నతండు ప్రియావిముక్తుడై
పండినమూతితోడ నగుబాటునకుంకువదన్నియుండుచో

నండజయాన రూపవతియన్కులకన్యక బెండ్లియాడినన్.

టీక. కుండినరాజధాని. కుండినపట్టణమందు. అఖిలార్థవంతుడు. అఖిల. సమస్తమైన. అర్థవంతుడు ధనము గలిగినటువంటి. వసుగుప్తుడనంగ. వసుగుప్తుడనే పేరుగలిగినటువంటి. ప్రధానసార్థవాహుండొకడుండు. ప్రధాన. శ్రేష్ఠమైన. సార్థవాహుండొకడుండున్. ఒకచెరివాడు ఆపట్టణమందు నివసించును. అతండు. ఆచెరివాడు. ప్రియావిముక్తుడై. భార్యారహితుడై. పండినమూతితోడ. నెరసినగడ్డము మీసములతో. నగుబాటునకు. నలుగురిచేత నవ్వించుకొనేకొరకు. ఉంకువదన్ని. ఓలియేప్రధానముగా గలిగినపడుచైనటువంటిన్ని. కులకన్యక. స్వవంశస్త్రీయైనటువంటిన్ని. రూపవతియన్. రూపవతియనే పేరుగలిగినటువంటి. అండజయాన. హంసగమనమైన స్త్రీని. ఒండుచో. ఒకస్థలమందు. పెండ్లియాడెన్. వివాహము చేసుకొనెగాను.

౧౩౭. క. అలరుంబ్రాయపుగన్నుల । కలికికి ముదిమగడు బూచిగావున కలియుం
దిలతైలము బలెనయక । తులగుంజెలిసెట్టిగన్న తుప్పున నుమియున్.

టీక. అలరుంబ్రాయపుగన్నులకలికికి. లేతవయస్సున్నట్టు నునయనములుగలయా రూపవతికి. ముదిమగడు. ముసలిపెనిమిటి. బూచిగావున. భూతముగావున. అనగా భయంకరమైనవాడనుట. కలియుం దిలతైలము బలెనయకతులంగున్. కలియున్. ప్పల్లనిళ్లన్ను. తిలతైలము బలెన్. నూనెపైనున్న. పనయక. కలుసుకొనక. అనగా నేకీభవింపక అనుట. తులగున్. ఆవలపోవును. చెలి. ఆశెట్టివాని భార్య. సెట్టిగన్న. ఆముసలివానిచూచినట్లాయెనా. తుప్పున నుమియున్. తుపుకన నిష్ఠీవనము జేసును. ఉమ్మివేసుననుట. అనగా లోకమందు కలియునటువంటియెలాగున నేకీభవింపదో. ఆప్రకారము ఆముసలిమగనితోనేకీభవింపక నాసెట్టివానిచూచినప్పుడు వానిమీద నుమ్మివేసుననుట ఆభార్యయని భావము.

౧౩౮. క. వెతలంబొంగులుచూసెట్టైన । రతిగతికిఁ బిన్నపడుచరారమ్మనుచుం
బతివారిపిలువ వినదది । పతిబట్టిన చెప్పుడుదనకు బట్టిన భంగిన్.

టీక. వెతలంబొంగులుచూసెట్టైన. సెట్టైన. ఆముసలిచెరివాడు. వెతలన్. కామవేదనలచేతను. పొంగులుచు

తపించుచు. రతిగతికిన్. సంభోగముకొఱకు. పిన్నపడుచరా రమ్మనుచున్ తిమాలి పిలువ వినదది. పిన్నపడుచ. ఓచి న్నదానా. రా రమ్మనుచున్. తనదగ్గఱకు రమ్మని. బతిమాలి. ఛంగపడి. పిలువ. జీరగా. అది. ప్రాంచత్పడు చైన శెట్టివానిభార్య. వినదు. వాడుపిలిచినపిల్పులు చెవిని ఆకర్ణింపదు. పతిబుట్టినచెవ్డు. పతి. తనమగనికి పుట్టిన. ప్రాప్తమైనష్టువంటి. చెవ్డు. బధిరత్వము. తనకుపుట్టిన భంగిన్. తనకు ప్రాప్తమైన రీతినను.

౧౮౯. మ. పలితశ్మశ్రుశిరోజుఁడురోగలతికోపప్లుతుండు ధనుర్భంగురుఁడున్
వళియుక్తత్వని తస్త్రస్తశ్లథితనిస్పృష్టాత్మమాంసుండు క
స్థలయష్టిం బటలావృతాక్షుని గళద్దంతుం బయోగర్వని
స్తులయోషిత్కులమెవ్వడుం బరిహరించున్ మాలవానిం బలెన్.

టీక. పలితశ్మశ్రుశిరోజుఁడు. పలిత. నెరిసినట్టువంటి. శ్మశ్రు. గడ్డములు మీసములున్న. శిరోజు. తలవెంట్రుక లున్నుకలిగినట్టువంటివాన్ని. రోగలతికోపప్లుతున్. రోగ. వ్యాధులనెడి. లతికా. తీగెలకు. ఉపప్లుతున్. ఆశ్రయ భూతుఁడైనట్టువంటివాన్ని. అనగా రోగములనే తీగెలకు పాదిరయనుట. ధనుర్భంగురున్. ధనుః. వింటివలెవలెనె భంగురున్. వంగినట్టువంటివాన్ని. వళియుక్తత్వన్. వళి. ముడతలతోడను. యుక్. కూడుకున్నట్టువంటి. త్వచ్. చర్మముగలిగినట్టువంటివాన్ని. ఇతస్తతశ్లథితనిస్పృష్టాత్మమాంసున్. ఇతస్తతః. ఇట్టట్టుగా. చలితకంపించు చుండేటట్టువంటివాన్ని. నిస్పృష్ట. నిలిచిస్థిరముగా నుండునట్టువంటి. ఆత్మమాంసున్. శిరస్సు కలిగినట్టువంటివాన్ని. కరస్థలయ ష్టిన్. కరస్థల. హస్తతలమందు. యష్టిన్. దండము గలిగినట్టువంటివాన్ని. అనగా చేతకఱ్ఱ బట్టుకున్నవాడనుట. పటలా వృతాక్షున్. పటల. రోగజనితరక్తశ్వేతజీరలచేత. ఆవృత. ఆచ్ఛాదింపబడినట్టువంటి. అక్షున్. నేత్రములు కలిగినట్టు వంటివాన్ని. పటలమనే నేత్రరోగము గలవానియనుట. విగళద్దంతున్. విగళిత. జారుచున్నట్టువంటి. దంతున్. పండ్లు గల. ఏతాదృశవిధమైనపురుషుని. పయోగర్వనిస్తులయోషిత్కులము. పయోగర్వ. యౌవనాభిమానముచేత. నిస్తు ల. సరిలేని. యోషిత్కులము. స్త్రీసమూహము. ఎవ్వడున్. స్పష్టముగా. మాలవానిం బలెన్. చండాలునింవలెనె. పరిహరించున్. విడిచిపెట్టును. యీపైనచెప్పినవార్ధకదశయుక్తుఁడైనపురుషుని మాలవాని త్యజించినట్లు పయో గర్వముచేత విఱ్ఱవీగుచుండే స్త్రీజనము పరిత్యజించుననగా నున్నముసలివాఁడైనయీ చేరశెట్టివానిభార్యయు

న్నివానిమాలవానివలెనె చూచిపరిత్యజించెననుట.

౧౯౦. సీ. పారజల్లుటె కాని భక్ష్యభోజ్యంబు లిచ్చినవాతెరనంటదవ్వాలుగంటి
చించివైచుటె కాని చీర లిచ్చిన కటీరమున గైసేయదారంపలాడి
తెలగబెట్టుటె కాని తొడవు లిచ్చినసొంపు పూసమేనబూనదప్పులువచెలువ
మగుడనిచ్చుటె కాని మాడలిచ్చినమూల్లె గట్టదాజగరాగకలువకంటి

౧౯౧. తే. యింటిముంజూరుపెండెలో నిడుటె కాని పూవులిచ్చిన ముడువదప్పొంగరుమగువ
కుడిచికూర్చుండియిదయేమిగుడవచేసె వార్ధకంబున నా సార్థవాహకుండు.

టీక. పారజల్లుటె కాని భక్ష్యభోజ్యంబు లిచ్చిన. భక్ష్యభోజ్యంబు లిచ్చిన. అతిరసములు మొదలైనపిండివంటలు సంగతి. పారజ ల్లుటె కాని. పడవేసుటె కాని. అవ్వాలుగంటి. ఆచేరివానిపెండ్లాము. వాతెరనంటదు. వాతెరన్. పెదవిచేతను. అంటదు స్పృశింపదు. ఆరంపలాడి. అధూర్తరామైనస్త్రీ. చీరలిచ్చిన. మంచివస్త్రములు సంగిననను. చించివైచుటె కాని. చీ లికెలుచేసివేసెదె కాని. కటీరమున గైసేయదు. కటీరమున. కటియందు. గైసేయదు. శృంగారింపదు. తెలగబెట్టుటె కాని తొడవులిచ్చిన. తొడవులిచ్చిన. మంచిభూషణములు సంగిననను. తెలగబెట్టుటె కాని. కడగానుంచుటె కాని. సొంపుపూస. శృంగారాతిశయము గునట్టుగాను. అప్పులువచెలువ. అత్తులవచెడిమైనచెలిది. మేనబూనదు. మేన. శరీరమందు. పూనదు. వహింపదు. మగుడనిచ్చుటె కాని మాడలిచ్చిన. మాడలిచ్చిన. వరాలు సగిననను. అన గా అరవరహాలు. మగుడ. తిరిగి. ఇచ్చుటె కాని. ఇచ్చెదె కాని. అజగరాగకలువకంటి. అజగరాగ. ధూర్తమై నట్టువంటి. కలువకంటి. ఆస్త్రీ. మూల్లెగట్టదు. మూటగట్టదు. ఇంటిముంజూరుపెండెలో నిడుటె కాని. ఇంటి. గృ హముయొక్క. ముంజూరు. పురోనీధ్రముయొక్క. ముంగలిచూరుయొక్కయనుట. పెండెలోన్. వాసము మీఁదికెం య్యేయందు. ఇడుటె కాని. ఉంచుటె కాని. అప్పొంగరుమగువ. అట్లాగర్వితురాలైనయావనిత. పూవులిచ్చి న. పుష్పములను సంగితేనను. ముడువదు. కొప్పులలో పెట్టుకొనదు. అనగా యింటిముంజూరుపెండలోనె పెట్టు నుగాని తనతలవెంట్రుకలలో పూవుదండలను ఆస్త్రీయెంతమాత్రము పెట్టుకొనదనుట. వార్ధకంబున. ముదిమివచ్చినసమయమందు. ఆసార్థవాహకుండు. ఆచేరివాడు. కుడిచికూర్చుండి. తెప్పగాభోజనము

జేసి సుఖాసీనుడై యుండియు. యిదియేమి గాదనజేసి. దీని పెండ్లాడమని ఆపదను యిలసంపాదనము చేసు
కొనెను.

౧౬౨. ఆ. చెనటిభార్యపేరు జెప్పక పెరబోటి పేరఁ బిస్సదులఁగ బెట్టి సెట్టి
ముదిమి నేడరాత యిదినాకని విటవీటీజాతివశ్యభేషజంబు లడుగు.

టీక. చెనటిభార్యపేరు జెప్పక పెరబోటిపేర. చెనటిభార్య. చెనటి. దుర్జనురాలైన. భార్య. తన పెండ్లాము యొక్క పేరు చెప్పక. నామమును ఉచ్చరింపక. పెరబోటిపేర. మరొక స్త్రీయొక్క నామముచేతను. సెట్టి. ఆముసలిచేరిసెట్టి. పిస్సదులఁగబెట్టి. సిగ్గు. లజ్జను. తొలగబెట్టి. కడగానుంచి. ముదిమి నేడరాత యిదినాక. ముదిమి. ముసలితనము. ఇది. ఈభార్యాభిలాషము. ఏడరాత. ఎక్కడి యుపహ్యాము. నాక. అనుకొని. విటవీటీజాతివశ్యభేషజంబులడుగు. విట. షిద్గపురుషులకు. విటీజాతి. కాంచీకాంతాసమూహములకు. వశ్య. ఆసాధ్యముల కధీనత్వమయ్యేటి. భేషజంబుల - ఔషధములను. అడుగు. యాచించును. అనగా దుర్జనురాలైన తన పెండ్లాము పేరు చెప్పక పరస్త్రీపేరుచేతను పటమునబెట్టి సిగ్గును విడిచి ముసలితనమునను యౌవ్వనము గలస్త్రీజన సంభోగాభిలాషయౌటయు నితనమునస్సులో విచారింపక విటస్త్రీలకు విటపురుషులకు ఆసాధ్యవశ్యకరమయ్యేటి ఔషధములను వైద్యుల నూర్చి విచారించుచునుండెననుట

౧౬౩. సీ. మొరడు వంగినసెట్టి ముదుకకు జవరాలి మోము కాననివాని ముకురమయ్యె
వగ్గు భర్తకు నాతి వాతెర చండాలవాటి వండిన పిండివంటలయ్యె
పెంట్యలాడినపెండ్లికొడుకు కుచెలినవ్వు విపినమండలిగాయు వెన్నెలయ్యె
వయసుపోయిన చేరివానికి సఖి చన్నుఁగొండలందని మానిపండ్లయ్యె

౧౬౪. తే. పలితునకు కోకిలాలాపజిలుగుపలుకు బధిరునకునైన సంగీతపాకమయ్యె
మొలతనీక్షించి గ్రుక్కిళ్లు మ్రింగుగాని సౌఖ్యమేమియు నెరుగడ జ్జరఠతరుడు.

టీక. మొరడు వంగినసెట్టి ముదుకకు జవరాలి మోము కాననివాని ముకురమయ్యె. మొరడువంగిన. గడుసుపారిముదిమిచేత అవనతుడైనట్టువంటి. సెట్టి ముదుకకు. ముదిమి జెందిన చేరిసెట్టికి. జవరాలిమోము. జవరాలి. యౌవనస్త్రీయొక్క. మోము. ముఖము. కాననివాని. గుడ్డివానిచేతనున్న. ముకురమయ్యె. అద్దమాయెను. వగ్గుభర్తకు. నేలకువంగినట్టువంటియా చేరిసెట్టికి. నాతివాతెర. నాతి. ఆపడుచుయొక్క. వాతెర. అధరము. చం

డాలవాటి. మాలవాడంతయందు. వండిన. వచనముచేసినట్టువంటి. పిండివంటలయ్యె. భక్ష్యములాయెను. అనగా చండాలవాటియందు జేసిన పిండివంటలెలాగు స్పృశింపబడదో ఆదే ప్రకారము యీస్త్రీయొక్క వాతెర యున్ననెప్పుడు వానిచేత స్పృశింపబడక యుండెననుట. పెంట్యలాడిన పెండ్లికొడుకు కుచెలినవ్వు. పెం-ట్యలాడిన. పండ్లుపడినట్టువంటి. పెండ్లికొడుకుకు. వరునకు. అనగా ఆచేరిసెట్టికి. చెలినవ్వు. చెలి. భార్యయొక్క. నవ్వు. హాసితము. విపినమండలిగాయు వెన్నెలయ్యె. అడవిలోగాసిన చంద్రికచందమాయెను. వయసుపోయిన చేరివానికి. ప్రాయము చెల్లినట్టువంటి ఆసెట్టికి. సఖిచన్నుగొండలు. సఖి. భార్యయొక్క. చన్నుగొండలు. కుచపర్వతములు. అందని మానిపండులయ్యె. పొడవైచేతికి అబ్బని వృక్షఫల-ములాయెను. అనగా చేతికబ్బని వాయెననుట. పలితునకు. తలవెంట్రుకలు గడ్డము నెరిసిన ముసలివానికి. కోకిలాలాప. కోయిలపలుకులవంటి పలుకులుగల భార్యయొక్క. జిలుగుపలుకు. మృదువాక్యధ్వని. బధిరునకునైన. చెవిటివాడైనట్టువంటి వానికి. సంగీతపాకమయ్యె. గానపరిపక్వవిధము వలెనాయెను. అనగా చెవిటికి సంగీతవిలాసము యెలాగో అలాగె ఆపెమాటవిన్నడున్ను వినడమువలెనాడాయెననుట. మొలతనీక్షించి గ్రుక్కిళ్లు మ్రింగుగాని. మొలతనీక్షించి. భార్యను జూచి. గ్రుక్కిళ్లు మ్రింగుగాని. గుటకెలుకబళించుగాని. సౌఖ్యమేమియు నెరుగడ జ్జరఠతరుడు. అజ్జరఠతరుడు. ఆముసలిచేరిసెట్టిగాడు. సౌఖ్యము. సుఖత్వమును. ఆనందమునను. ఏమియు నెరుగడు. ఎంతమాత్రమును భవించినాడుగాడు. అనగా ఆపెండ్లాముతో యేమి సౌఖ్యమున్ను తెలియడనుట.

౧౬౫. చ. నెలకొకనాడు గట్టెదుర నిల్పిగ జూచినవాడుగాడు వీ
నులనొకనాడు మాటవిననోచినవాడును గాడు నవ్వులన్
వలపులు జల్లి మెల్లనినవాడును గాడు తడిందువాడు గా
డల జవరాలితో డిరతియందని మానిఫలంబు సెట్టికిన్

టీక. నెలకొకనాడు. నెలకు. మాసమునకు. ఒకనాడు. ఒకదివసమందైనా గాని. కట్టెదుర నిల్పిగ జూచి

నవాడుగాడు. తనకెదటనిలిచియుండగా గనుగొన్నవాడున్నాడు. వినులనెంకనాడుమాటవినెనెరాచి
నవాడునుగాడు. ఒకనాడు. ఒకదివసమందైనప్పటికిన్ని. వీనుల. చెవ్వులచేత. మాటవినెనెరాచినవాడును
గాడు. భార్యపలుకులను ఆకర్ణించుటకు వ్రతముచేసినవాడున్నాడు. అనగా ఆభార్యవీనిముందర
నిలవబడడమున్నాదు. వీడుపిలిచినప్పటికిన్ని వీనితో మాటలాడదిన్నాలేదనితాత్పర్యము. నర్సంబులన్.
హాసములకైనాగానిన్ని. వలపులు. మోహములు. చల్లన్. వ్యాపించునట్లుగా. ముల్లనినవాడునుగాడు. శు
భమునుజూచినవాడున్నాడు. అతడెందువాడుగాడు. ఆజారవాడుభార్యతోయెసౌఖ్యమును
పొందినవాడుగాడు. అలజవరాలితోడిరతి. ఆవయస్సుగలపెండ్లాముతోడిసంభోగసౌఖ్యము. నా
ట్టికిన్. ఆజారవానికి. అందనిమానిఫలంబు. చేతికబ్బనిపక్షపుఫలము. అనగా స్వభార్యతోరత్యాదిసౌఖ్య
ముజారవానికెన్నడులభించనేరదనుట.

౧౯౬. వ. ఇట్లు సన్నిహితవిశ్లేషవేదనాజాతవేదఃఖేదంబుననారాటంబుబు
ట్టియుడియాసపసనుసురుపరిత్యజింపంజాలకనిలకరచుకొనియెడతెగక

౧౯౭. నిగుడునమందోష్ణనిశ్వాసమారుతశ్రేణంబుననధరపల్లవమ్ముల్లలనాడన
తండొక్కనాడు శయ్యాతలంబున నొడలుబడవైచి దాసీజనంబులుత
నకాచరించునాడిగంబులకెరాడిగంబులొసెసికూడునీళ్ళకుంబాసి

౧౯౮. గాసింబడుసమయంబున రజస్వలాంభోజినీ దివాసంగమక్రీడాసం
ప్రాప్త దురితప్రాయశ్చిత్తార్థంబు భృగుపాతంబొనర్చినవిధంబున తప
నుండపరగిరి దరీవిహారుండయ్యెనంత.

టీక. ఇట్లు. ఈప్రకారము. సన్నిహిత విశ్లేషవేదనాజాతవేదఃఖేదంబున. సన్నిహిత. సమీపస్థమైనట్టువంటి
విశ్లేషవేదనా. విరహబాధయనెడి. జాతవేదః. అగ్నిహోత్రమువల్లనైన. ఖేదంబునన్. విషాదముచేతను
ఆరాటంబు. తాపము. పుట్టి. సంభవించి. ఉడియాసపసన్. పొందవేనికోరికెచేతను. అసురు. ప్రాణ
మును. పరిత్యజింపంజాలకన్. విడిచిపెట్టలేక. ఊలకరచుకొని. బిగబట్టుకొని. ఎడతెగకనిగుడు. ఎడతెగక.

అవిచ్ఛిన్నముగాను. నిగుడు. వ్యాపించుచున్నటువంటి. అమందోష్ణనిశ్వాసమారుతశ్రేణంబున. అమంద. అధికమైనట్టు
వంటి. ఉష్ణనిశ్వాస. వేడినిట్టూర్పులనే. మారుతశ్రేణంబున. వాయువుచేతను. అధరపల్లవము. అధర. పాతెరయనెడి
పల్లవము. చిగురు. అల్లలనాడన్. చలింపగాను. అతండొక్కనాడు. అతండు. ఆచోరనెట్టి. ఒక్కనాడు. ఒకదివసమం
దు. శయ్యాతలంబున. శయనస్థలమందు. ఒడలుబడవైచి. శరీరమునుపడవేసి. అనగాపానుపందుపవళించియు
న్నవాడైయనుట. దాసీజనంబులు. ఊడిగపుజేసెస్త్రీజనము. తనకాచరించునాడిగంబుల. తనకుచేసేసేవా
వృత్తులను. కైరాడిగంబులుచేసి. అపహాస్యముచెయునట్టి. కూడునీళ్ళకుంబాసి. అన్నోదకములవిడిచి. గాసిం
బడుసమయంబున. సంకటముజెందేకాలంబున. రజస్వలాంభోజినీదివాసంగమక్రీడాసంప్రాప్తదురితప్రా
యశ్చిత్తార్థంబు. రజస్వలాంభోజినీ. రజస్వలా. పరాగముతోకూడుకున్నటువంటి. అంభోజినీ. ప
ద్మలతతోడను. దివాసంగమక్రీడా. దివా. పగటియందు. సంగమక్రీడా. సంయోగవిలాసముచేత. అ
నగాపద్మినీసంస్పర్శలచేతననుట. అర్థాంతరము. రజస్వలాంభోజినీదివాసంగమక్రీడా. రజస్వలా. ఋ
తుమతియైనట్టువంటి. అంభోజినీ. పద్మినీజాతిస్త్రీతోడను. దివాసంగమక్రీడా. అహస్సంభోగవిహార
ముచేతను. అనగా రజస్వలయైనపద్మినీజాతిస్త్రీతోపగటియందుసంభోగించుటచేతననుట. సంప్రాప్త.
పొందబడిన. దురిత. పాపముయొక్క. ప్రాయశ్చిత్తార్థంబు. పాపనివారణముకొరకు. తపనుండు. సూర్యుడు
భృగుపాతంబొనర్చినవిధంబున. భృగు. పర్వతతటమువల్లనుంచిన్ని. పాతంబు. దుముకడమును. ఒనర్చినవిధం
బున్. చేసినటువలెనె. అనగా రజస్వలాస్త్రీసంగమదోషప్రాయశ్చిత్తార్థమై భృగుపాతముచేసెదిశాస్త్ర
సిద్ధాంతముగనక అటువలెనె భృగుపాతంబొనరించినవిధంబనిచెప్పినాడు. అపరగిరి దరీవిహారుండయ్యెన్.
అపరగిరి. అస్తాద్రియందు. దరీవిహారుండయ్యెన్. ఆచ్ఛాదితుండాయెను. సూర్యుడస్తాద్రిచాటుకుపో
యెననితాత్పర్యము. అంత. అటుతర్వాతను.

౧౯౯. సీ. పిసవెత్తిరంకుగుబ్బెతలతప్పులుతప్పుదాళ్ళుటకిదికన్నతల్లియిల్లు
కడుప్రేకకన్నిరితిచిల్లుడుగనిముదిలంజవరుడులకిదిపిన్నవయసుమందు
గడికన్నగాండ్రుయక్కరలకునొడబారప్పురువ్వెసుమ్మిడనిదిప్రాతకాపు
కలవర్తకులకన్నుగవలబాయనినిద్రగదలింపనిదినిమ్మకాయపులుసు

—౨౦. తే॥ ప్రభకుబాసినకుముదినీ పత్రనేత్ర। రంజనంబునకిది విశుద్ధాంజనంబు
నాఘనాఘనకాళిమోన్నతి వహించి। కటికచీకటి జగమెల్ల గప్పుకొనియె॥

టీక॥ పిసవెఱ్ఱి రంకుగుబ్బెతల తప్పులు తప్పుదాల్చుటకిది కన్నతల్లియిల్లు. పిసవెఱ్ఱి. కామోన్మత్తచిత్తలైనట్టువంటి. రంకుగుబ్బెతల. జారిణీస్త్రీలయొక్క. తప్పులు. నేరములను. తప్పుదాల్చుటకు. పోగొట్టుటకు. ఇది. ఈచీకటి. కన్నతల్లియిల్లు. పుట్టినిల్లు. అనగా జారకాంతలు చీకటియందు నిర్భయముగా విటులతో సంచరింతురనుట. కడుప్రొక్కక్కురితి పిల్లుడుగని. కడుప్రొక్కక్కురితి. పొట్టనిండించుక బ్రతికెడు తెరకు. పిల్లుడుగని. విటజనుల జేరుటవద్దనట్టువంటి ముదిలంజవరుడులకు. ముసలిజారస్త్రీపెత్తలకు. ఇది. ఈచీకటి. పిన్నవయసు మందు. కొద్దిప్రాయమును కలగచేసెటువంటి ఔషధము. అనగా చీకటియందు ముసలివారని తెలియకూడదనుట. గడికన్నగాండ్రయక్కరలకు మెడచూర. గడికన్నగాండ్రు. శ్రేష్ఠములైన గోడరంధ్రము వేసెడు దొంగలయొక్క. యనక తస్కరులకనుట. అక్కరలకు. కార్యార్థమై. ఒడచూర. మిక్కిలి. పొరువుసొమ్ముదనిది పాటకాపు. పొరువుసొమ్ము అన్యుల ద్రవ్యములను. ఇడ. ఇచ్చుటకొరకు. ఇది. ఈచీకటి. పాటకాపు. జామీనుదారుడు. కలవరకుల గన్నుగవలబాయని నిద్రకదలింపనిది నిమ్మకాయపులుసు. కలవరకుల. భాగ్యవంతులైనటువంటి వణిక్కులయొక్క. కన్నుగవల. రెండునేత్రములందుండున్న. బాయని. ఎడతెగకనుండెటి. నిద్ర. సుప్తిని. కదలింప. పోగొట్టెటందుకు. ఇది. ఈచీకటి. నిమ్మకాయపులుసు. జంబీరఫలరసము వలెనెయుండెది. అనగా చీకటికాలమందు భాగ్యవంతులు రాత్రులందుండు నిద్రవేకలేచియుండుదురనుట. ప్రభకుబాసినకుముదినీపత్రనేత్ర రంజనంబునకిది విశుద్ధాంజనంబు. ప్రభకు. ప్రకాశమునకు. బాసిన. దూరమైనట్టువంటి. కుముదినీ. కలువతీగెలనే స్త్రీలయొక్క. పత్రనేత్ర. పత్ర. దళములనెటి. నేత్ర. నయనములయొక్క. రంజనంబునకు. ప్రకాశమునకు. ఇది. ఈచీకటి. విశుద్ధాంజనంబు. విశుద్ధ. మిక్కిలి పరిశుద్ధమైన. అంజనంబు. కాటుకయు. నా. అనగా. ఘనాఘనకాళిమోన్నతి. ఘనాఘన. వర్షాకాలమేఘముయొక్క. కాళిమోన్నతి. నైల్యవర్ణాతిశయమ్మును. వహించి. ధరియించి. కటికచీకటి. గాఢాంధకారము. జగమెల్ల. సకలజగత్తును. కప్పుకొనియె. ఆవరించెను॥

102

—౨౧. తే॥ మానసాటవినేర్చు మన్మథదవాగ్ని। బాహ్యసంచారమునకు బాల్పడియెననగ
దీపములు సార్థవాహమందిరములందు। ప్రఖరశిఖలుల్లసిల్ల జూపట్టెనపుడు॥

టీక॥ మానసాటవినేర్చు మన్మథదవాగ్ని. మానస. చిత్తమనెటి. అటవి. అరణ్యమును. ఏర్చు. దహించుచుండెటువంటి. మన్మథదవాగ్ని. మన్మథ. కామసంబంధమైనటువంటి. దవాగ్ని. కార్చిచ్చు. బాహ్యసంచారమునకు బాల్పడియెననగ. బాహ్య. వెలపలను. సంచారమునకు. తిరుగుటకు. పాల్పడియెననగ. ఆలాయమాయెనేనెటట్లుగా. అనగా ప్రకటపడెననుట. అప్పుడు. ఆరాత్రియందు. దీపములు. దివ్వెలు. ప్రఖరశిఖలుల్లసిల్ల. ప్రఖర. తీక్ష్ణములైనటువంటి. శిఖలు జ్వాలలు. ఉల్లసిల్ల. ప్రకాశింపగా. సార్థవాహమందిరములందు. సార్థవాహ. సెట్టివానియొక్క. మందిరములందు. నివాసస్థలములందు. చూపట్టె. కనుపడెను.

—౨౨. క॥ ఆరూపవతి సుసారాహారంబుల దృప్తిబొందియపుడొక భంగిం
బోరామి ఘోరనరక। ద్వారము వలె వృద్ధపతినివాసము జొచ్చెన్॥

టీక॥ ఆరూపవతి. ఆసెట్టివానిభార్య. సుసారాహారంబుల. సుసారా. శ్రేష్ఠములైనట్టువంటి. ఆహారంబుల. భోజనాదులచేతను. అనగా భక్ష్యభోజ్యాదిసుఖాహారములచేతననుట. తృప్తిబొంది. తనివిజెంది. అపుడు. ఆరాత్రియందు. ఒకభంగిన్. ఒకమర్యాదచేతను. భర్తృభార్యాన్యాయముచేతననుట. పోరామి. పడకటింటికి వెళ్లకయుండగూడదనుటచేతను. ఘోరనరకద్వారము వలె. ఘోర. భయంకరమ్మైనటువంటి. నరకద్వారము వలె. నిరయప్రతీహారమును వలెను. వృద్ధపతినివాసము జొచ్చెన్. వృద్ధపతి. ముసలిమగనియొక్క. నివాసము. గృహమును. జొచ్చెన్. ప్రవేశించెను. ని॥ స్త్రీ ద్వార్ద్వారం ప్రతీహార ఇత్యమరః॥

—౨౩. తే॥ చెచ్చిచచ్చిన చండాలు జూచుమాడ్కి। చూడకల్లంతనోసరించుచు గృహాంత
కాంతచిత్రికచెంతకంకటకి నరుగు। జిటికినీల్గించి యొప్పుటి పెద్దసెట్టి॥

టీక॥ చెచ్చిచచ్చిన చండాలు చూచుమాడ్కి. చెచ్చి. ఆచేరివానియింట్లో ప్రవేశించి. చచ్చిన చండాలు చచ్చిన. మృతిజెందినట్టువంటి. చండాలు. మాలవానిని. చూచుమాడ్కి. కనుగొనెడు రీతిని. చూ

దకల్లంత. చూడశక్యముగునట్లు కన్నెల్లాంత. అంతపంతపైని. ఓసరించుచు. ఓసరిల్లుచున్న. కడకొత్తుచున్న అనుట. గృహాంతకాంతచిత్రితకచెంత. గృహాంత. మందిరమధ్యమందు. కాంత. ఒప్పుచుండెడునట్టి. చిత్రిక. గోడయొక్క. చెంతను మిాపమందు. కంకటికనరుగు. కంకటికకు. తల్పమునకు. అరుగు. పోవుచున్నట్టి. చిటికినొక్కించి. చిటికకు. ఆపలువభార్యను. ఉల్లంఘించి. చూచి. ఒప్పుటెప్పుడ్డుసెట్టి. ఒప్పుండున్న ఆపెని చిత్తము బాధపడుచుండెటిముసరిబేరవాడు॥

—౨౦౪॥ తే॥ విరహదహనగ్రహంబునవిగ్రహంబు కెంపెలిమిసూదినగతివేడిగలిగియుండ
సజ్జనారాటపడుచునక్షీణవిభవ భల్లకంపితభవ్యమనోభవ్యదలంచి.

టీక॥ విరహదహన. విరహాగ్నియొక్క. గ్రహంబున. అంగీకారముచేతను. అనగా ధరించుటచేతననుట. విగ్రహంబు. శరీరము. కెంపెలిమిన. కమ్మరవాడు అగ్గినుంచె పొయ్యియందు. ఉండెదినగతి. చర్మభస్త్రికచేత జ్వలింపజేసినభంగి. వేడిగలిగియుండ. తాపముప్రాప్తించియుండగా. సజ్జకశయనమందు. ఆరాటపడుచు. పరితాపముబొందుచు. అక్షీణవిభవ. అక్షీణ. అక్షయమైనట్టి. విభవ. వైభవముగలిగినట్టివాడా. భల్లకంపితభవ్య. భల్ల. బల్లెముచేత. కంపిత. వణికింపబడినట్టి. భవ్య. సాంబశివ్వడు కలిగినట్టి. మనోభవ్యదలంచి. మనోభవ. మన్మథుని. తలంచి. స్మరించి. ఆప్రాంతపుభార్యను చూచి తద్విరహాగ్నిచే తపించుచు మన్మథుని తనమానసమునందు తలచి ఆమన్మథుని స్తోత్రము చేయుచున్నాడు॥

—౨౦౫॥ ఉ॥ వీరధనుర్ధరుల్ప్రజమిాపెక్కుకుమిక్కిలియొండురెండుగా
వారడలింతురేటెనెరవాదితనంబదిరెండురొండుగా
నారసిరోయంయనేరవలదామరినీవలెరొంతవింతయా
నీరజగర్భుడుందగడునీకరకౌశలమెన్నమన్మథా॥

టీక॥ వీరధనుర్ధరుల్ ప్రజమిా. ప్రజమిా. భూమియందు. ధనుర్ధరుల్. విలుకాండ్రు. పెక్కుమిక్కిలి. అసంఖ్యముగారే. వీరే. వీరా. అనగాభూమియందు ధనుర్ధరులమితముగానున్నారనుట. వారు. అది

లుకాండ్రు. ఒండురెండుగా. ఒండు. ఒకటిని. రెండుగా. ద్వయమయ్యేటట్లుగా. అడలింతురు. ఒనర్తురు అనగా ఒకటిని రెండుగా జేతురనుట. అది. అట్లాగాజేసుట. ఏటెనెరవాదితనంబు. ఏమి దొడ్డతనము. మరినీవలె. మరి. వెండియు. నీవలె. నీవుచేసినటువలెను. రెండురొండు. రెండు. జోడును. ఒండుగా. ఒకటిగా అరసి. పరిశీలించి. ఏయవలదా. వేయవద్దా. అనగా రెండునొకటిగాసేయవద్దాయనుట. ఎంతవింత. ఎంత ఆశ్చర్యము. మన్మథా. ఓయి మదనుడా. నీకరకౌశలమెన్న. నీ. నీయొక్క. కరకౌశలము. హస్తలాఘవమ్మ నేర్పును. ఎన్న. స్తోత్రముసేసుటకు. ఆనీరజగర్భుడుం దగడు. ఆనీరజగర్భుడుకు. ఆబ్రహ్మదేవుడున్న. తగడు. సమర్థుడుగాడు॥

—౨౦౬॥ ఉ॥ ఇంపొనరన్యచాపధరులేసినతూపులుబాహ్యమాంసముం
జింపకమర్మభేదనముజేయగజాలవెబాహ్యమాంసముం
జింపకమర్మభేదనముజేయుభవద్విశిఖంబులెట్లుగి
రింపదు నీదుశౌర్యమవధీరితశంబరకాంచనాంబరా॥

టీక॥ ఇంపొన. తెప్పగా. అన్యచాపధరులేసినతూపులు. అన్య. నీకంటె. పరులైన. చాపధరులు. ధనుష్మంతులు. ఏసిన. ప్రయోగించినట్టి. తూపులు. బాణములు. బాహ్యమాంసముంజింపక. బాహ్య. మర్మస్థలములకు వెలుపలగలిగినట్టి. మాంసముక్. తరసమును. చింపక. భేదింపకనే. మర్మభేదనముజేయగజాలవే. మర్మ. ఆయుస్థానమునకు. భేదనముజేయగజాలవే. భేదింపలేవే. అనగా భిద్దలుచేయలేవనుట. బాహ్యమాంసముజింపక. వెలుపటితరసమును భేదింపకను. భవద్విశిఖంబులు. భవత్. నీయొక్క విశిఖంబులు. బాణములు. మర్మభేదనముజేయు. ఆయుపట్టులను భేదించును. అవధీరితశంబర. అవధీరిత. తిరస్కరింపబడినటువంటి. శంబర. శంబరాసురుడు గలిగినట్టివంటి. కాంచనాంబరా. సువర్ణవస్త్రము గలిగినటువంటి ఓమన్మథుడా. నీదుశౌర్యము. నీదు. నీయొక్క. శౌర్యము. పరాక్రమమును. ఎట్లు గిరింపదు. ఏప్రకారముగాకెనియరాదుదును. అనగా నీశౌర్యమును కీర్తింపలేననుట. మన్మథబాణములు బాహ్యమాంసమును భేదింపక మర్మభేదమును జేయుననగా విరహాగ్నివిరహులయొ

క్షాత్రములకు గాయములను జేయకనే మానసమును భేదించి పరితాపమును పుట్టించునని తాత్పర్య
ము. మన్మథునకంటె నన్నులెయొక్క బాణములైతేను శరీరములకు గాయములను కలుగజేసి మర్మస్థానము
లను భేదించునని భావము. గనుక మన్మథా నీ శౌర్యమును నే నపూర్వము సేయవలెనని సెట్టి పలుకుట.

—౧౦౭. క. తీరని కొలపగయుంబలె నీరమణీమణికి నాకు నెనయందని విరహాం
భోరాశి నెట్లు గడతున్ వీరోత్తమ నన్ను గూర్పవే కలకంఠిన్.

టీ. తీరని. మానసనష్టువంటి. కొలపగయుంబలెన్. కులశత్రుత్వము వలెనె. ఈరమణీమణికి నాకున్. ఈరమణీ
మణికి. నారీరత్నమైనటువంటి యీ చెలికి. నాకున్. నాకున్ను. ఎనయందు. కలయికలేదు. విరహాంభోరాశి నెట్లుగ
డతున్. విరహాంభోరాశి. వియోగసముద్రమును. ఎట్లు గడతున్. ఏప్రకారముగా దాటుదును. వీరోత్త
మ. పరాక్రమశాలులలో శ్రేష్ఠుడవైనటువంటి మన్మథుడా. కలకంఠిన్. ఈ పడుచును. నన్ను. నన్నున్ను. గూ
ర్పవే. సంఘటింపుమా. వీరోత్తముడైన మన్మథుడా. నన్నునియీపడుచును నొక్కటిగా చేయుమని ప్రార్థించుట.

—౧౦౮. క. అని పెన్నిధి కెమరుమరున్ వినుతామరు విరహాభయదవిధసమరుగన
త్కనకమణివిజయచామరు ననుష్కృతభ్రమరు దూరి యంతట దున్నంతన్.

టీక. అని. ఈలాగు మందలించి. పెన్నిధి కెమరుమరున్. విష్ణుదేవునికి కుమారుడైనటువంటిన్ని. వినుతామరు. వినుత
స్తోత్రము చేయుచున్నటువంటి. అమరు. దేవతలు గలిగినటువంటిన్ని. విరహాభయదవిధసమరు. విరహా
వియోగిజనములకు. భయద. భీతికరమైనటువంటి. విధ. ప్రకృతి గలిగినటువంటి. సమరు. యుద్ధము గలిగి
నటువంటిన్ని. కనత్కనకమణివిజయచామరు. కనత్. ప్రకాశించుచున్నటువంటి. కనక. సువర్ణమయమైన
టువంటిన్ని. మణి. రత్నమయమైనటువంటి. విజయ. గెలుపునిచ్చెడిదైనటువంటి. చామరు. ప్రకీర్ణక
ములు గలిగినటువంటిన్ని. అనుష్కృతభ్రమరు. అనుష్కృత పొందబడినటువంటి. భ్రమరు. తుమ్మెదలు గలిగినటు
వంటి. మరున్. మన్మథుని. అతడు. ఆచెరివాడు. దూరి. ఈప్రకారముగా తిరస్కరించి. ఉన్నంతన్. ఉండగా
నంతటను. ॥ ని॥ చామరం తు ప్రకీర్ణకమిత్యమరః ॥ వాలవ్యజనములనుట॥

—౧౦౯. తే. కుశలగతి మజ్జనములాడి కుడిచి కట్టి ప్రజలు నిద్రించి రంత నర్ధరాత్రవేళ
ఖడ్గఖేటకపాణియై గస్తుదిరుగ పెద్దతలవరి కింకరోపేతుడగుచు.

టీక. కుశల. క్షేమంకరమైనటువంటి. గతి. మార్గముచేతను. మజ్జనములాడి. స్నానముచేసి. కుడిచి. భోజనముచేసి.
కట్టి. వస్త్రములను ధరించుకొని. ప్రజలు. పౌరజనులు. నిద్రించిరి. నిదురబోయిరి. అర్ధరాత్రవేళ. అర్ధరా
త్రి. ఆరెండుజాములరియయొక్క. వేళ. సమయమందు. పెద్దతలవరి. ఆపట్టణమందుండెడి కొత్వాలు. ఖడ్గఖేటక
పాణియై. కత్తిడాలు మున్నుచేతకలవాడై. కింకరోపేతుడగుచు. కింకర. సేవకులతోడను. ఉపేతుడగుచు. కూ
డుకున్నటువంటివాడగుచున్ను. గస్తుదిరుగ. పట్టణములో శోధననిమిత్తము సంచరించెను.

—౧౧౦. సీ. భువనదీపాబాతభ్రమరపేటిక వాలుకాభస్త్రి తలముండ్లు గద్దగోళ్లు
ముల్లుదోరణము బట్టుములతాడు కురువాడి కైదుప్పిడి దెసకట్లు కావిబట్టు
జిలుగుకన్నపుకత్తి బలపంబు పెలుగవాయి మందుతాళపుతాకుమ్మలగొచ్చి
వండుపుటాకులు పోకపోడికాయ పోరచ్చు చిప్పలు భుజగవృశ్చికచికిత్స

—౧౧౧. తే. సుప్తివృద్ధికరౌషధద్రవ్యచయము సిత వసనఖంగంబు పెడతటి వంకసిరయు
కారుకెంపు పేను సెత్రుని కన్నులవురి దూరి తత్రాసు డప్పుడుక్కాదుంగబంటు.

టీక. భువనదీపాబాతభ్రమరపేటిక. భువనదీపాబాత. భువన. గృహములయందలి. దీప. దీపములకు. అబాత. అ
ప్రతిహతమైన. భ్రమర. బంభరవిశేషములు గల. పేటిక. పెట్టెయున్ను. వాలుకాభస్త్రి. వాలుక. ఇసుకతో
కూడుకున్న. భస్త్రి. తోలుతిత్తియున్ను. తలముళ్లు. తలముళ్లనెడి స్థలమందు తలముళ్ల గద్దగోళ్లనియుం
బె యుక్తమని తోచినది. ఎందుకనగా దొంగలు వలవెంట్రుకలు శిగవేసుకొనిదానికి కట్టటానికి గద్దగోళ్లవలెనుం
డేయినుపముండ్లు చుట్టుకొనే మర్యాదకలవని కొన్నిచోట్లవ్రాసినది. తలముళ్లు. తల. శిరస్సందు. ముళ్లు. ఏడు
కంటకములున్ను. గద్దగోళ్లు. చేతగొద్దునఖములున్ను. ఆయుధవిశేషములనిన్నిచెప్పవచ్చును. ముల్లు
దోరణము. ముండ్లతోరణమున్ను. బట్టుములతాడు. గుడ్డపేలికలచేతనైన కటిసూత్రమున్ను. కురు
వాడికైదుప్పిడి. పిడికత్తియున్ను. దెసకట్లుకావిబట్టు. దెసకట్లు. దిగ్బంధనముచేసేటి. కావిబట్టు. భరా

శ్రీమందు బొట్టే. తిలకవిశేషము. జిలుగు. కన్నపుకత్తి. మేలైనకన్నపుకత్తి. గోడలో బిలముచేసెయిద్దమున్న. బలపంబు. వన్నానకుచుట్టున్న గీసెతెరమైన వ్రాసె శిలయున్న. పెంగమాయమందు. ముఖముపరులకు కానరాకుండ బొమ్మధమున్న. తాళపుతాకు. బిగములను తీసెవస్తువున్న. వ్రైలగోచి. నల్లనిశాపినమున్న. మడుపుపాకులు. మడిచినతమలపాకులున్న. పోకపొడి. వక్కలచూర్ణమున్న. కాయం. సున్నము నుంచెదిన్ని. మోరచ్చుచెప్పులు. మోర. ముందటిభాగమందు. అచ్చుచెప్పులు. ఒకవిధమైనపాదరక్షలున్న. మోరచ్చుచెప్పులనగా ముందరితట్టుండె తరహోవెనకతట్టున్న. వెనకతట్టుండే తరహో ముందరితట్టుండె చెప్పులు. ఇందుచేతనే మంటెతూర్పునడిస్తి పరమటికిపోయినట్టు జాడయగుపడును. అనగా దొంగలకు చెప్పులవెనకముందుగా తూర్పుదముకలిగియుండుననుట. - భుజగవృశ్చికచికిత్స. భుజగ. సర్పదష్టమునకున్న. వృశ్చిక. తేలుకాటుదష్టమునకైన. చికిత్స. ఆరోగ్యకరమైన — యౌషధమున్న. సుప్తి. వృద్ధికరౌషధకోల్యాదము. సుప్తి. నిద్రను. వృద్ధికర. ఎక్కువజేసేటి. ఔషధస్వాదము. భైషజ్యచూర్ణము. అసితవసనఖంగంబు. నల్లనిగుడ్డపెలికయున్న. పెడతటివంకసిగయు. సిరస్సునకువెనకటిభాగమందు. వక్రముగావేసుకున్న జుట్టున్న. కారుకైనమేను. నల్లనిచాయగలదేహమున్న. పరులనికన్నులు జెగురించిననేత్రములున్న. రక్తనేత్రములనుట. అమర. ఈరూపయినచెప్పినవన్నియు ఉన్నా. అప్పుడు. అయర్ధరాత్రివేళయందు. దూరితత్రాసుడు. దూరిత. దర్పముగాచేయబడినట్టువంటి. త్రాసుడు. భయముగలటువంటి. ఒకదొంగబంటు. ఒకచోరుడు. అనగాభయరహితుడైనయొకచోరుడనుట.

— ౧౯౮. సీ. వచ్చి త్రిమ్మరు తలవరులు గానకుండ। బవరి జుట్టుగ బలపమున వ్రాసి
ముంచికన్నపుకత్తి మొనసనత్తిపట్టించి। యొయ్యనెయ్యన శిలలూడదివిసి
వివరమేర్పరచియా వెంబడి పదములు। నడపి నల్వంకలు దడవిచూచి
యలుకుడులేకుండ దెలిసి యిల్చొరబారి। వాకిటి గడియ సెవ్వడి నడచ్చి

— ౧౯౯. తే. గాలిరాకుండ వెలుతురు రాకయుండ। కరకు కరబట్టు కన్నంపు గండి గప్పి
యొడలి సొమ్ములు వేర్వేర సెలిచికొనగ। సరసకేతెర బరికించి జలదరించి.

టీక. వచ్చి. అయింటిదగ్గరకేతెంచి. త్రిమ్మరు తలవరులు కనుగొనకుండ. త్రిమ్మరు. సంచరించుచుండెటి. తలవరులు

ఆరెకులు. తలార్లనుట. కనుగొనకుండ. చూడకుండాను. బవరిచుట్టుగబలపము అనవ్రాసి. పెద్దగుండుగా వ్రాసి శిలచేతను గీతగీసి. ముంచికన్నపుకత్తిమొనసనత్తిపట్టించి. ముంచి. లోగాకు పోనిచ్చి. కన్నపుకత్తిమొన. బిలమును వేసెయిద్దపుకునచేతను. పత్తిపట్టించి. ఛేదించి. ఒయ్యనెయ్యనసిలలూడదివిసి. ఒయ్యనెయ్యన. మెల్లమెల్లగా శిలలూడదివిసి. రాళ్లువీడెటట్టుగాగుంజి. వివరమేర్పరచి. బిలమునుకలగజేసి. ఆవెంబడి. ఆబిలముతోడను. పదములునడిపినల్వంకలుదడవిచూచి. పదములునడిపి. చరణములనుసాచి. నల్వంకలు. నాలుగుతట్లను. తడవి. స్పృశించి. చూచి. తెలిసి. అలుకుడులేకుండ దెలిసియిల్జొరబారి వాకిటిగడియసెవ్వడిసడచ్చి. అలుకుడు. ధ్వనియు. లేకుండ. ఏమిలేనట్టుగా. తెలిసి. ఎరిగి. ఇల్జొరబారి. గృహములోప్రవేశించి. వాకిటిగడియ. తలుపునకడ్డముగావేసినట్టువంటి అర్గళమునను. సెవ్వడి. శీఘ్రముగా. సడచ్చి. తీసి. గాలిరాకుండ వెలుతురుగాకయుండ. గాలిరాకుండ. వాయుప్రసరణముగాకయుండెటట్టుగానున్న. వెలుతురుగాకయుండ. ఆకన్నమువేసినబిలమునుంచి యింట్లోకిదీప్తిరాకుండేటట్టుగానున్న. కరకుకరబట్టుకన్నంపుగండికప్పి. కరకు. ముదకపోసైనట్టువంటి. కరబట్టు. నల్లనిగుడ్డచేతను. కన్నంపుగండి. త్రవ్వబడినబిలమును. కప్పి. ఆచ్ఛాదించి. ఒడలిసొమ్ములువేర్వేరయొలిచికొనగ. ఒడలి. శరీరముయొక్క. సొమ్ములు. భూషణములను. వేర్వేర. ప్రత్యేకప్రత్యేకముగా ఒలిచికొనగ. సడలించిగ్రహించుకొనగ. సరసకేతెరపరికించి జలదరించి. సరసకు. సమీపమునకు. ఏతెర. ఆదొంగవాడురాగాను. పరికించి. చూచి. జలదరించి. భయపడినదై. అనగాదొంగవాడు తనదగ్గరికివచ్చేటప్పటికి ఆసెట్టివానిభార్య మనసులోభయపడెననుట.

— ౨౦౦. క. కచభరము విరియ హారప్రచయంబల్లాడ బరచి పరిరంభించె
న్రుచిరగతి రూపవతి నిజ। కుచచూచుకాగ్రములు నాటుకొన బ్రాణేశున్.

టీక. కచభరము విరియ. కచభరము. కొప్పు. విరియ. వీడగా. హారప్రచయంబల్లాడ. హార. ముత్తెలసరములయొక్క. ప్రచయంబు. సమూహము. అల్లాడ. చలింపగా. పరచి. పరుగెత్తిపోయి. రూపవతి. రూపవతియనెపేరుగలచెట్టివానిభార్య. రుచిర. మనోహరమైనటువంటి. గతి. నైఖరిచేతను. నిజకుచచూచుకాగ్రములునాటుకొన. నిజ. తనయొక్క. కుచచూచుకాగ్రములు. గజనిమ్మపండ్లవంటిస్త

నములకైనను. నాటికైన. గుచ్చికౌగిలించుకొనెపట్టుగాను. ప్రాణేశ్వర. తనమగని. పరిరంభించెను. ఆలింగనము చేసుకొనెను. ఆదొంగవానిని చూచినమాత్రముచేత భయపడినదై రూపవతి యనుపేరుగలిగిన చెట్టివాని పెండ్లాము శీఘ్రముగా పరుగెత్తిపోయి తనమగని తనకుచాగ్రములు వానిరొమ్మున గుచ్చుకొనెటటుగా ఆలింగనము చేసెననగా ఆదొంగవానివల్ల నాచెట్టికి మనసోభీష్టము ఫలించెననుట.

౧౮౫. సీ. యువతిజేసినయపూర్వోపచారమునకు । వెసబిన్నుముట్టియుబ్బుసలిసెట్టి
యిచ్చెనచ్చెరువంది మెచ్చైనను మొగంబి నిరక్కసతనుదానవచ్చి
ననుగ్రుచ్చికౌగిలించినదినేడిందుకు కారణంబేమి నిగలుగవలయు
ననివేచినల్వంకలరసియొక్కెడ భయంకరహాతికరుని దస్కరునిగాంచి.

౧౮౬. తే. యితడెబోవమూలవిరాళ భక్షితికినను చూ । పన్నిధానంబు గనుగొన్నపెదబోతె
నీరదూదంరు మురజిననైమ్ముబోవు । సమ్మదంబంది యాపరాస్కందికవియె.

టీక. యువతిజేసినయపూర్వోపచారమునకు వెసబిన్నుముట్టియుబ్బుసలిసెట్టి. యువతి జేసిన. తనభార్యచేసిన యట్టి. అపూర్వోపచారమునకు. అపూర్వ. మునుపెన్నడు చేయబడనట్టి. ఉపచారమునకు. సేవకు వెస. శీఘ్రముగాను. బిన్నుముట్టి. ఆకాశమునంటి. ఉబ్బుసలిసెట్టి. ఆచెట్టి. ఇచ్చెనచ్చెరువంది. ఇచ్చ. యచ్చెరువుగాను. అచ్చెరువంది. ఆశ్చర్యమునుపొంది. మెచ్చైనను మొగంబిని రక్కసి. మెచ్చైనను. నాకుపెడమైనప్పుడైనా గాని నన్ను మొగంబిని. ముఖమునుజూపని. అనగా ముద్దుపెట్టుకొనియ్యని దనుట. రక్కసి. ఈ గయ్యాళి. తనుదానవచ్చి. తనకుతానే యేతెంచి. ననుగ్రుచ్చికౌగిలించినదినేడు. నేడు. ఈదినమందు. నను. నన్ను. గ్రుచ్చి కౌగిలించినది. గాఢాలింగనముచేసుకొనినది. ఇందుకు. ఇట్లాగా. ఈదినమందు తనకుతానేవచ్చి నన్ను గాఢాలింగనముచేసుకొన్నందుకు. కారణంబేమి నిగలుగవలయును. కారణంబు. హేతువు. ఏమి ని. ఏమైనా. కలుగవలయును. ఉండవలయును. అనివేచినల్వంకలరసియొక్కెడ భయంకరహాతికరుని తస్కరునిగాంచి. అనియీప్రకారముగా తనమనస్సులో ననుకొని. వేచి. మంచముమీదపండుకొనినవాడు ఉద్ధితుడై. నల్వంకలరసి. నాలుగుదిక్కులను చూచి. యొక్కెడ. ఒకప్రదేశమందు. భయంకర హాతికరుని. భయంకర. భీతినిగలుగ

జేయుచున్నటువంటి. హాతికరుని. ఖడ్గము హస్తమందు గలిగినటువంటి. తస్కరుని. దొంగబంటును. గాంచి. చూచి. ఇతడె బోవమూలవిరాళ భక్షితికిననుచు. ఇతడు బో. ఈదొంగవాడె బో. ఈశుభస్థితికి. ఈమేలుగలుగుటకు. మూలము. కారణము. అనగా యెన్నడు లేనటువంటి నిజభార్యచేత గాఢాలింగనసౌఖ్యసంపదకు కారణమనుట. అనుచు. ఈప్రకారము తనమనస్సులో తలచుకొనుచున్న. పన్నిధానంబుగను గొన్నపెదబోతె. పన్నిధానంబు. గుప్తనిక్షేపమును. కనుగొన్న. చూచినట్టువంటి. పెదబోతె. దరిద్రుడువలెను. నీరదూదంరు మురజిననైమ్ముబోవు. నీరదూదయము. మేఘోత్పత్తిని. అరసిన. చూచినట్టువంటి. నెమ్మిబోలె. మయూరమువలెనున్ను. సమ్మదంబంది. సంతోషమునుపొంది. ఆపరాస్కందికవిరెం. ఆదొంగవానితో యిట్లనియెను.

౧౮౭. క. ప్రేదప్రిరువ్వింబలెననుబస । కడకన్నులజూడరాయుకన్నులకలికిం
గడువేడ్క గూర్చితికనె । క్కడగలడిటువంటిచెలిమికాడారసిన.

టీక. ప్రేదప్రిరువ్వింబలెననుదనకడకన్నుల జూడరాయు కన్నులకలికిన. ప్రేదప్రిరువ్వింబలె. ఒకవిధమైన నత్రుబిని వలెనే. నను. నన్ను. తనకడకన్నుల. తనయొక్క నేత్రకోణములచేతను. చూడ. వీక్షించుటందుకు. రాయు. అసహ్యపడేటి. కన్నులకలికిన. కాంతను. కడువేడ్క గూర్చితి. కడు. మిక్కిలి. వేడ్క. ఉత్సవముతోడను. కూర్చితి. ఘటనపరచితివి. పొందించితివనుట. ఇటువంటి చెలిమికాడు. ఇటువంటిస్నేహితుడు. అరసిన. విచారించినను. ఇకనెక్కడగలడు. ఇకన. ఇంతమీదటను. ఎక్కడగలడు. ఏస్థలమందుండును. అనగా నీవంటిమిత్రుడు నాకెక్కడ విచారించినగాని లేడనుట.

౧౮౮. క. మానసమువిరాజకేళ్రాడస్థానంబున వెలుగు మదనదావానలకీ
లానివహము చల్లార్చెను । దీనిపేయాధరము లద్విత్తీయచరిత్రా.

టీక. మానసమువిరాజకేళ్రాడస్థానంబున వెలుగు. మానస. చిత్తమనేటి. మవిరాజ. వృక్షముయొక్క కోడస్థానంబున. మధ్యభాగంబు. అనగా. అంతఃప్రదేశమనుట. వెలుగు. ప్రకాశించుచుండేటట్టువంటి. మదనదావానలకీలానివహము చల్లార్చెను. మదన. మన్మథసంబంధమైన. అనగా కామమనేటి. దావానల.

వనాగ్నియొక్క. కీల. జ్వాలయొక్క. నివహము. సమూహమును. దీనిపయోధరములు. దీని. ఈనాభార్యయొక్క. పయోధరములు. కుచములనేమేఘములు. శిష్టరావకమని తెలియవలెను. అద్వితీయచరితా. అప్రతిమానము-యునడవడిగలయో పురుషశ్రేష్ఠుడా. చల్లార్చెను. శమింపజేసెను. అనగా దీనికుచమేఘములు వనదావాగ్నిని శమింపజేసెననిభావము.

౧౯. క. చోరకుఁడవె యతిసమ్మదకారకుఁడవుగాక తీర్పఁగలనే నీస
త్కారఋణము నీభవంబున। దూరీకృతకలుషవర్ధితోడం గూడన్॥

టీక. దూరీకృతకలుష. దూరీకృత. దవ్వుగా జేయబడిన. కలుషపాపముగలయో మహాపురుషుడా. అతిసమ్మదకారకుడవుగాక. అత్యంతసంతోషకారివిగాకను. చోరకుడవె. దొంగవాడవా. చోరుడవుగావనుట. నీసత్కారఋణము. నీ. చోరుడవనేనీయొక్క. సత్కారఋణము. ఉపచరించుటనేటి అప్పును. వర్ధితోడం గూడన్. వృద్ధితో కూడాను. ఈభవంబున. ఈజన్మమందు. తీర్పఁగలనే. చెల్లింపగలనా. అనగా తీర్పలేననుట॥

౨౦. క. తనగృహమునగలవాసో। ధనకనకములెల్లనిచ్చెదం దృప్తిఁబారం
గొనిచనుమనియంజలిచే। సినచోరుఁడతిప్రసన్నచేతస్కుండై॥

టీక. తనగృహమునగలవాసోధనకనకములెల్లనిచ్చెదన్. తనగృహమునగల. తనయింట్లోనున్నటువంటి. వాసోధనకనకములెల్లన్. వస్త్రములను ద్రవ్యములను సువర్ణములనంతాను. ఇచ్చెదన్. ఒసంగుచున్నాను. తృప్తిబారన్. సంతోషము హెచ్చుగానున్న. కొనిచనుమని. తీసుకొనిపొమ్మని. అంజలిచేసిన. ఆబేరివాడు చేతులుజోడించుకొనగాను. చోరుడు. తస్కరుడు. అతిప్రసన్నచేతస్కుండై. అతిప్రసన్న. ప్రసాదసహితమైనటువంటి. చేతస్కుండై. మనస్సుకలవాడై.

౨౧. చ. నెరయంజలంగిరయున్నతనింగని యిట్లను సార్థవాహ యి
త్తెఱవభవన్నియోగమున ద్రిమ్మరదే యిది స్వతంత్ర గాదనా
మరదివినీవు చెల్లెలిది మమ్మవలోకము జేసెగాదె బల్
వెఱపున నిన్ను జేరి పొదివెం దనచక్కని సోగచేతులన్॥

టీక. నెరయజలంగి. నెరయు. మిక్కిలి. చలంగిరయున్నన్. ప్రకాశించుచున్న. అతనిన్. ఆబేరివాన్ని. కని. చూ

చి. ఇట్లను. ఆచోరుడుయీప్రకారముగా మందలించెను. సార్థవాహ. ఓబేరిసెట్టి. ఇత్తెఱవ. ఈపడతుక. భవన్నియోగమున. భవత్. నీయొక్క. నియోగమున. ఆజ్ఞచేతను. ద్రిమ్మరదే. సంచరింపదా. ఇది స్వతంత్రగాదు. ఈదినమునాతనముగదా. నామరదివినీవు. నీవునాచెల్లెలిపెనిమిటివి. ఇది. ఈచిన్నది. చెల్లెలు. నాకుకనిష్ఠభగిని. మమ్మవలోకముచేసెగాదె. నన్నుచూచెకదా. బల్వెఱపున. బహుభయముచేతను. నిన్నుజేరి. నీదగ్గరకివచ్చి. తనచక్కనిసోగచేతులన్. తనమృదువైననిడుపైనహస్తములచేతను. పొదివెన్. నిన్నాలింగనముచేసుకొనెను.

౨౨. క. నీనిలయంబునగలసొమ్మెల్లం బడుచుకరణమిచ్చితి నిదినీ
తోనలిగినవేసారిన। చోనను మదిదలపవలయుచుం బరతెంతున్॥

టీక. నీనిలయంబునగలసొమ్మెల్లన్. నీనిలయంబునగల. నీగృహమందున్నటువంటి. సొమ్మెల్లన్. ద్రవ్యము ఆభరణములు నాకువద్దు. పడుచుకు. ఈచిన్నదానికి. అరణమిచ్చితి. అనగా ఆడుబిడ్డకు తండ్రిగాని తోడబుట్టినవాడేగాని యుచితముగా యిచ్చినసొమ్ము మొదలైనపదార్థములనొసగితిని. ఇది. ఈపడుచు. నీతో. నీతోడను. అలిగిన. కోపముచేసినప్పుడున్ను. వేసారినచో. విసటబడినసమయమందున్ను. ననుమదిదలపవలయు. నన్నుమనస్సులోస్మరించుకొమ్ము. అరయుచున్. విచారించుకొంచు. పరతెంతున్. శీఘ్రముగా వత్తును

౨౩. చ. చెలియలనిచూడకినిసిన। తలగోయుదుపతికిసమ్మతముగానిదియ
న్నలకేలహితులకేటికి। లలనామణియిదిమొదలగు నీయరాజ్ఞన్॥

టీక. చెలియలనిచూడక. నాకుతోడబుట్టినదిగదాయనివిచారించను. కినిసిన. కోపమువచ్చినట్లాయెనా. తలగోయుదు. శిరచ్ఛేదనముచేతును. పతికిసమ్మతముగానిది. భర్తకువిహితముగానిది. అన్నలకేల. అగ్రజులకెందుకు. హితులకేటికి. ఆప్తులకెందుకు. లలనామణి. ఓవనితారత్నము. ఇదిమొదల్. ఈదినముమొదలుజేసి. నీయరాజ్ఞన్. నీయొక్కయాజ్ఞయందు. మెలగు. ప్రవర్తించును. ॥ని॥ శిష్టాజ్ఞాచేత్యేవరః॥

అనిభయంబుబుట్టించి కృతసత్కారుండై చోరుండు సార్థవాహుని వీడ్కొని
చనియెనాసమయంబున.

టీక. అని. ఈప్రకారము మందలించి. ఆసమయంబున. ఆకాలమందు. భయంబు బుట్టించి. భీతినిగలుగజేసి. కృ
తసత్కారుండై. ఆజారివానిచేత నుపచరింపబడ్డవాడై. చోరుండు. ఆదొంగవాడు. సార్ధవాహుని వేమ్మెని. ఆ
జారివానివిడచి. చనియె. పోయెను.

— ౪. సీ. రాజాస్యు ముఖతామరసవాసనల గ్రోల్కన్నాను ముక్కున బంటి యెమ్మెనదనక
ధరపయోధరసుధాధరరసంబున జొక్కి। పంచబాణు పిపాస బాయుదనక
చంచలేక్షణ ఘనస్తనగుళుచ్ఛకములు దలము హస్తగ్లానిదీర్చుదనక
నాతిగాఢాలింగనమున దెప్పలుదేలు। ఖేదితాపము శాంతిబొందుదనక

— ౫. తే. ప్రాయము డిగిపోయి కసరింక బారియుండు। పంటిచాట్పున బరువేరుపడిన యొడలి
చిరుసుసెట్టైన జీదచేపడిన పగిది। కులుకు గుబ్బెత వయసెల్ల గొల్లలాడె.

టీక. రాజాస్య. ఆస్త్రీయొక్క. ముఖతామరసవాసనల. వదనపద్మపరిమళములను. గ్రోక్క. గ్రోక్కచేతను. ము
క్కున బంటి యెమ్మెనదనక. ఘ్రాణతృప్తి యయ్యేపర్యంతమున్ను. ఆను. ఆఘ్రాణించుటను. ధరపయోధర. ధర. పర్వ
తములవంటి. పయోధర. స్తనములుగలయాస్త్రీయొక్క. సుధాధరరసంబున. సుధ. అమృతమువంటి. అధ
ర. వాతెరయొక్క. రసంబున. రసాస్వాదనముచేతను. పంచబాణుపిపాసబాయుదనక. పంచబాణు. మన్మధు
నియొక్క. పిపాసబాయుదనక. దప్పిదీరపర్యంతరమున్ను. చొక్కి. పరవశుడవ్వను. చంచలేక్షణ. ఆస్త్రీయొ
క్క. ఘనస్తనగుళుచ్ఛకముల. ఘన. గొప్పలైన. స్తనగుళుచ్ఛకముల. పూగుత్తులవంటి కుచములను. హస్త
గ్లానిదీర్చుదనక. హస్త. కరతలముయొక్క. గ్లాని. బడలిక. తీరుచుదనక. సౌఖ్యపర్యంతమున్ను. అలము.
స్పృశించును. నాతిగాఢాలింగనమున. నాతి. ఆస్త్రీయొక్క. గాఢాలింగనమున. దృఢపరిరంభణముచేతను.
ఖేదితాపము శాంతిబొందుదనక. ఖేదితాపము. దేహతాపము. శాంతిబొందుదనక. చల్లారేపర్యంతమున్ను
తెప్పలుదేలు. విస్తారముగా విజృంభించును. ప్రాయము డిగిపోయి. యౌవనము పోయియుండి. కసరింకబా
రియుండు పంటిచాట్పున. కసరింకబారియుండు. పైచాయతగ్గియుండేటటువంటి. పంటిచాట్పున. ఫల
ము వలెనే. అనగా బాడుబారిన పండువలెనను. బరువేరుపడినయొడలి చిరుసుసెట్టైన. పార్శ్వభ్రమము

కలగుపడినదేహముతో కాశిన్యముజెందిన జేరసెట్టి. జీదచేపడినపగిది. చేపడిన. చేరదుఱికిన వస్త్రమును. జీదపగిది
దరిద్రుడు వలెను. కులుకు గుబ్బెత వయసెల్లగొల్లలాడె. కులుకుగుబ్బెత. ఆస్త్రీయొక్క. వయసెల్ల. యౌవనమంతయు
కృపమగ్రమును గొల్లలాడె. అనుభవించెను.

— ౬. సీ. ఉదయవేళకు మున్న నిదురమేల్కని వచ్చి। ప్రాణవల్లభు పదాబ్జముల వ్రాలు
వారి నిర్మలతర జ్వలనతప్త సువర్ణ। కలశోదకంబుల జలకమార్చు
జలకమార్చి సపర్వ శర్వరీశాతపత్రాలచేలంబులు ధాళ్వనిచ్చు
ఇచ్చి పొచ్చెములేక హేమపాత్రంబున నిష్టాన్నములు భుజియింపబెట్టు

— ౭. తే. పరిమళము బూయు కర్పూరంపు సురటి విసరు। పూవుదండలు జుట్టు తాంబూలమిచ్చు
పడకసవరించు చిటిపొటి నడుగులొత్తు। నలవుంతా గిటనా తచోరాతిభీతి.

టీక. చోరాతిభీతి. చోర. దొంగవల్లనైన. అతిభీతి. అతిశయభయముచేత. నాతి. ఆజారివానిభార్య. ఉదయవేళ
కుమున్నె. ప్రొద్దుబెండ్చేటందుకు లోగానె. నిదురమేల్కని వచ్చి. నిదురలేచి వచ్చి. ప్రాణవల్లభుపదాబ్జముల వ్రా
లు. ప్రాణవల్లభు. పతియొక్క. పదాబ్జముల. పాదపద్మములయందు. వ్రాలు. పడును. వారినిర్మలతర జ్వలనతప్తసు
వర్ణకలశోదకంబుల జలకమార్చు. వారి. ఆప్రకారము పదములయందుపడి. తరువాతను. నిర్మలతర. మిక్కిలి స్వచ్ఛ
ములైనట్టువంటివి. జ్వలనతప్త. జ్వలన. అగ్నిచేత. తప్త. కాచబడినట్టువంటి. సువర్ణకలశోదకంబుల. బంగారుచెం
బులనించబడినజలములచేతను. జలకమార్చు. స్నానము చేయించును. జలకమార్చి. స్నానముచేయించి. తరువాత
ను. సపర్వశర్వరీశాతపత్రాలచేలంబులు ధాళ్వనిచ్చు. సపర్వ. పూర్ణిమతో కూడుకున్నటువంటి. శర్వరీశ. చం
ద్రునియొక్క. ఆతప. వెన్నెలవలెనె. అత్రాల. శ్రేష్ఠములైనట్టువంటి. చేలంబులు. దుకూలములను. ధాళ్వనిచ్చు
ధరింపజేసుగును. అనగా పున్నమ వెన్నెలవలెనే శుభ్రములైన దుకూలములనుకు. ఇచ్చి. ఈప్రకారముగా
దుకూలములొసగి. తదనంతరము. పొచ్చెములేక. మనస్సు లోకాలుష్యములేక. హేమపాత్రంబున. బంగా
రపుభాజనమందు. ఇష్టాన్నములు. కావలసినయోగిరములు మొదలైనవాటిని. రస్యరసాన్నములను
టె. భుజియింపబెట్టు. భోజనము చేయించును. పరిమళముబూయు. వాసనగలగంధమును బూసు
ను. కర్పూరంపు సురటి విసరు. కర్పూరముయొక్కటువంటి వింజామర వేసును. పూవుదండలుజుట్టు. పుష్ప

మాలికలు శిరస్సున వేష్టనము జేసుకొను. తాంబూల మిచ్చి. విడెము వేసుకొను. పడకను పరించు. పానుపు చక్కగా సవరించు ను. చిటిపొటి నడుమొత్తు. చిటిపొటి. మనోజ్ఞములైన. అడుగులొత్తుగ్. పాదములు పిసుకుకొను. కౌగిట నలము గాఢాలింగనము జేసుకొనును.

—౨౮. ఆ. ఏరికైన చోరుడు సుహృత్తముడె యితడేల చేసె స
త్కారము సార్థవాహునకు గన్గొన నచ్చిరజీవి తావకీ
నారికి ముఖ్యమంత్రియగునైనను నీతిపరుండు గాదనే
తీరున నైన దిట్టనుమతిప్రవరుండ శుభంబొనర్చునే.

టీక. ఏరికైన చోరుడు. చోరుడు. దొంగవాడు. ఏరికైన. ఏవరికైనా. సుహృత్తముడె. మిత్రుడా. మిత్రుడుగాడనుట అతడు. అట్లా మిత్రుడుగాని దొంగ. సార్థవాహునకు. ఆవర్తకునికి. సత్కారము. ఉపకారము. ఏలచేసె. ఎందుకు చేసెన్ ను. అనగా ఎట్టి నిమిత్తమై నాయుపకారము చేసెదివి మంచిదనుట. కన్గొన. విచారించి చూడగా. చిరజీవి. ఓ చిరజీవి యనే వాయసము. తావకీనారికి ముఖ్యమంత్రియగును. తావకీనారికి. నీశత్రునికి. ముఖ్యమంత్రియగు. ప్రధాని శ్రేష్ఠుడైనను. ఐనను. అట్లా ముఖ్యమంత్రియైనా గానిన్ని. దిట్టనుమతిప్రవరుండు. ఇటువంటి సుధీజనాగ్రేసరుడు ఏతీరుననైనన్. ఏప్రకారముచేతనైన. నీతిపరుండు గాన. న్యాయవంతుడు గనకను. అశుభంబొనర్చునే. కీడును చేసు నా. అనగా నీతిపరుడైనయా చిరజీవి నీకు కీడు చేయడనుట.

—౨౯. క. అని దీప్తాక్షుడు చెప్పిన విని యరిమర్దనుడు నీతివిభవవిలాసున్
వినుతాసు వక్రనాసుం గనుగొనుటయు నతడు కౌశికప్రభు కిట్లనె.

టీక. అని దీప్తాక్షుడు చెప్పిన విని. అని. ఈ ప్రకారముగా. దీప్తాక్షుడు. దీప్తాక్షుడనే ప్రధాని. చెప్పిన. మంచలిం చినను. విని. దీప్తాక్షుడు చెప్పిన మాటలనాకర్ణించి. అరిమర్దనుడు. ఘూకరాజు. నీతివిభవవిలాసున్. నీతి. న్యాయ మార్గముయొక్క. విభవవిలాసున్. సంపద్విలాసము గలిగినటువంటిన్ని. వినుత. స్తోత్రము చేయబడిన. అసు. ప్రా ణములు గలిగినటువంటి. వక్రనాసున్. వక్రనాసుడనే పేరుగల ప్రధానిని. కనుగొనుటయున్. చూడగా. అత డు. ఆ వక్రనాసుడు. కౌశికప్రభుతో యిట్లనె. కౌశికప్రభు. అరిమర్దనునకు. యిట్లనె. అజ్ఞిమయ్యెడై.

—౩౦. క. కంటకులు రిపులందఱు లోనొంటక పొరిబాసి యొండొరులెక్కడై విని

ఇట్లాంటి క్రీడియింపుచుండుట గంటని శోభనము గాదె క్షితిపా నీకున్.

టీక. కంటకులు. ముండ్లవంటి. రిపులు. శత్రువులు. తమలోనొంటక పొరిబాసి. తమలో. తమమనస్సులలో. ఒంటక ఒకరితో నొకరికి సరిపడక. పొరిబాసి. విశ్లేషము బాసి. ఒరనొకడై. ఒక్కొక్కడొక్కొక్కడై. ఇట్లాంటి క్రీడియింపు చుండుట. ఇట్లు. ఈప్రకారము. ఒంటి. ఒకడుగా. క్రీడియింపుచుండుట. సన్నమై పోవుట. క్షితిపా. ఓయరిమ ర్దనుడా. వినుము. నా మాటనాలకింపుమా. నీకున్. నీకు. గంటని శోభనము గాదె. చెడిపోని శుభముగాదా అనగా యిది నీకు మేలవునునుట.

—౩౧. ఆ. ఈతడు మేఘవర్ణునకు నిష్టుడు కల్గినవాడు సత్క్రియా
న్వితుడు రాజకార్యపరినిష్ఠితు డితడు లేవి లేవిసు
మ్మాతని కర్జితైక విజయస్థితి నీకితడున్న జేసి వి
ఖ్యాతి వహించు శత్రుబలహ్రాస్యము నీకు శుభంబుగాదకో.

టీక. ఈతడు మేఘవర్ణునకు. ఈతడు. ఈచిరజీవి. మేఘవర్ణునకు. వాయసరాజునకు. ఇష్టుడు. ఆప్తుడు. కల్గినవా డు. భాగ్యమున్నటువంటివాడున్ను. సత్క్రియాన్వితుడు. మంచిపనులతో కూడుకున్నటువంటివాడున్ను. రాజకార్య పరినిష్ఠితుడు. రాజకార్య. ప్రభువులయొక్కపనులయందు. పరినిష్ఠితుడు. ఆలోచనాపరుడైనటువంటి. ఈతడు. ఈ. చిరజీవి. లేవి. లేకపోవుట. అతనికి. ఆమేఘవర్ణునకు. ఊర్జితైకవిజయస్థితి. ఊర్జిత. వృద్ధిబొందుచున్నటు వంటి. ఏక. ముఖ్యమైనటువంటి. విజయస్థితి. గెలుపు కలిగియుండడము. లేవిసుమ్మీ. లేదుసుమా. అనగాయీ చిరజీవి మేఘవర్ణునితోపాటున నుండకపోవుటవల్లనుంచి అతనికి జయము లేదని చెప్పుట. ఇతడు. ఈచిరజీవి. ఉన్నజే సి. ఇక్కడనుండుటవల్లనుంచిన్ని. నీకు విఖ్యాతి వహించు. నీకుం కీర్తిని సంపాదించును. శత్రుబలహ్రాస్యము. విరో ధిసైన్యక్షీణత్వము. నీకు శుభంబు గాదకో. నీకు మేలుగాదా. అనగా శత్రువులు క్షీణించిపోవడము నీకుమే లనుట.

—౩౨. క. వైరులు రాయుట ఖాతసత్కారము రకయు సువ్వెలిచ్చేత స్వరుడలపు
క్షీరము పాగోద్వితయము రారాపున గృహికి బ్రహ్మరాక్షసు డిచ్చెన్.

టీక. వైరులు రాయుట. వైరులు. శత్రువులు. రాయుట. ఆసన్నులు కలవించుట. ఖాతసత్కారము. ఇష్ట మును వెస్సగాచేసును. అనగా మేలుచేసుననుట. అదియేలాగంటేను. అందుకు. గృహికి. ద్వితీయాశ్ర

మముగలబ్రాహ్మణునకు. ఉరకయసువులిచ్చెదస్కరుడు. తస్కరుడు. దొంగవాడు. ఉరక. నిమిత్తములేకనే. అసువులి
చ్చె. ప్రాణములొసగెను. ద్విజాకి. ఆబ్రాహ్మణునికి. బ్రహ్మరాక్షసుడు. అనగా. బ్రాహ్మణుడు చనిపోయి పి
శాచజన్మము పొందినవాడు. రారాపున. అన్యోన్యకలహముచేతను. అలఘుక్రూరమహాగోద్వితయమును. అ
లఘు. అతిశయమైన. క్రూర. దుగ్ధములు గలిగినట్టువంటి. మహాత్. శ్రేష్ఠమైన. గోద్వితయము. ధేనుద్వంద్వమును
ఇచ్చెన్. ఒసగెను.

—౨౩౩. క. అనివిని యరిమర్దనుడా। వనమలరగ వక్రనాసునకు నిట్లను ది
గ్వినుతనయప్రదయిక్కథ। వినవేడుకయయ్యెదెలుపవే నాకనుడున్.

టీక. అనివిని. అన. వక్రనాసుడనేప్రధానియీప్రకారము మందలింపగా. విని. ఆమాటనాలించి. అరి
మర్దనుడు. ఘూకరాజు. ఆననములరగ. ఆననము. మొగము. అలరగ. ఒప్పగా. వక్రనాసునకు నిట్లను.
దిగ్వినుతనయప్రద. దిక్. దశదిక్కులచేత. వినుత. స్తోత్రముచేయబడుచున్నట్టువంటి. నయ. న్యాయమార్గ
మును. ప్రద. ఇచ్చెటటువంటిరో వక్రనాసుడా. ఇక్కథ. ఈవృత్తాంతమును. వినవేడుకయయ్యె. ఆలకిం
చేటందుకు సంతోషమాయెను. నాకు. ఉలూకరాజైననాకు. తెలుపవే. ఎరుగింపుమీ. అనుడున్. అనగా
ను. అరిమర్దనుడు వక్రనాసునితో నాకు యీకథను తెలియచెప్పుమని మందలించెననుట.

వ. అనిన వక్రనాసుండు చెప్పందొడంగె.

టీక. అనిన. అరిమర్దనుండు యీకథను చెప్పుమని మందలించినతరువాతను. వక్రనాసుండు. వక్రనాసుడనే
ప్రధాని. చెప్పందొడంగె. పలికెటందుకు ప్రయత్నము జేసెను.

—౨౩౪. చ. కృతవిదధీశ చెప్పెద పరిగ్రహలబ్ధము భూరిదుగ్ధగో
ద్వితయము చెల్బునెక్క జగతీసురలోగిట దాని వంచనా
మతినొకటన్ హరించుటకు మందచరుండను తస్కరుండతి
ప్రతినవకాలకూటరుచిబంధురమైనయమాసచీకటిన్.

టీక. కృతవిదధీశ. కృతవిత్. కృతజ్ఞులలోపలను. అధీశ. శ్రేష్ఠుడవైనరో యరిమర్దనుడా. అనగా. కృతజ్ఞ
జనోత్తముడనుట. చెప్పెద. ఈకథను వచించెదను. ఒక్కజగతీసురలోగిట. ఒక బ్రాహ్మణగృహములోను

పరిగ్రహలబ్ధము. పరిగ్రహ. దానముపట్టుటచేత. లబ్ధము. పొందబడినటువంటి. భూరిదుగ్ధగోద్వితయము. భూరి. విస్తా
రమైన. దుగ్ధ. క్షీరములు గలిగినటువంటి. గోద్వితయము. రెండావులు. ఉన్నవి. ఉండును. మందచరుండను తస్కరుడు. మందచ
రుడనేపేరు గలిగిన దొంగవాడు. దాని. ఆగోద్వితయమును. వంచనామతి. కపటబుద్ధిచేత. ఒకటన్. ఒకతేపన్. హరించుటకు
గ్రహించేకొరకు. అతిప్రతినవకాలకూటరుచిబంధురమైనయమాసచీకటిన్. అతిప్రతి. ఉపమానరహితమైనటువంటి.
నవ. నూతనమైన. కాలకూట. విషముయొక్క. రుచి. కాంతివంటికాంతిచేతను. బంధురమైన. దట్టమైనటువంటి. అమాస
చీకటిన్. అమావాస్యచీకటియందు.

—౨౩౫. క. నెప్పరుగక చనగానల। చెప్పున నొక బ్రహ్మరాక్షసుండరుగుచునా
దెప్పరపుబ్రుచ్చునచెప్పా। దప్పకవీక్షించి యద్భుతధ్వని బలికెన్.

టీక. నెప్పరుగక చనగా. నెప్పరుగక. ఉపాయముతెలియక. చనగా. పోగాను. అలచెప్పున. ఆరీతినే. అనగా ఆ
మార్గమునే. ఒక బ్రహ్మరాక్షసుండరుగుచు. ఒక బ్రాహ్మణపిశాచముపోవుచున్న. ఆదెప్పరపుబ్రుచ్చునచెప్పా.
ఉపద్రవకారియైన ఆదొంగవాన్ని ఆమార్గమందు. తప్పకవీక్షించి. నిండార్లుగాచూచి. అద్భుతధ్వనిపలికెన్. అ-
ద్భుత. ఆశ్చర్యకరమైన. ధ్వని. నాదము కలుగునట్లుగాను. పలికెన్. ఆదొంగవానితో మందలించెను.

—౨౩౬. క. ఓరియిరులారెడునీ। దారుణనిశనెందుబోయెదవు చెప్పుమాదు
ర్వారత్వరనుటయునల। చోరకుడా బ్రహ్మరాక్షసునకిట్లనియెన్.

టీ. ఓరియిరులారెడునీదారుణనిశ. ఓరి. ఒరేచోరుడా. ఇరులారెడు. చీకట్లుగమ్ముచుండెడి. ఈదారుణనిశ.
భయంకరమైనటువంటియీరాత్రియందు. దుర్వారత్వర. దుర్వార. నివారింపగూడని. త్వర. వేగముచేతను. ఎందుబో
యెదవు. ఎక్కడికిపోయెదవు. చెప్పుమా. వచింపుమా. అనుటయు. ఇట్లా బ్రహ్మరాక్షసుడు పలుకగా. అలచో
రకుడు. ఆదొంగవాడు. ఆబ్రహ్మరాక్షసునకు. ఆధాత్రీసురాసురునకు. ఇట్లనియెన్. ఈప్రకారముగా మం
దలించెను.

—౨౩౭. క. జయసిద్ధియను ధరామరు। నయనంబున గలదు గోద్వయము దానినతి
ప్రియతం గొనిచనునాతడ। నయిపోయెదనింతి నిష్టహోరాత్రమునన్.

టీక. జయసిద్ధియనుధరామరునయనంబునకలదు గోద్వయము. జయసిద్ధియను. జయసిద్ధియనే పేరుగలిగిన. ధ

రాముఁడు. బ్రాహ్మణునియొక్క. ఆయసంబున. గృహమందు. అనగానతనివద్దననుట. గోద్వయము. పశుద్వితయము. కలదు. కలిగియున్నది. దాని. ఆగోద్వయమును. అతిప్రియతన్. మిక్కిలిప్రీతిచేతను. కొనిచనునాతడనయి. తీసుకపోవలసినవాడనై. ఇమ్మహారాత్రమునన్. ఈయర్ధరాత్రియందు. ఒంటి. ఒకడుగా. పోయెదన్. చనిపోయెదను.

—౩౮. ఉ. కందెనదాయచాయకురకంచులమేళములక్షిగోళముల్

కుందెనమారుసోరుపసిగుయ్యలదండులుపండులిట్టిరూ

పెందునుజెప్పజూపనరుదెవ్వడవీవనివేడినంబరా

స్కందికిబ్రహ్మరాక్షసుడుసత్యపురస్సరభాషనిట్లనన్.

టీక. కందెనదాయచాయ. కందెన. కిలుముపసి. అనగాబండియిరుసునపూసెడిపసికందెన. దాయ. పగదాయియైనటువంటి. చాయ. దేహకాంతియున్న. కురకంచులమేళములక్షిగోళముల్. కురకంచుల. అల్పకములను. అనగాకొరవ్వలను. మేలములు. నవ్వుచుండెటువంటి. అక్షిగోళముల్. కనుగ్రుడ్లున్న. కుందెనమారుసోరు. కుందెన. రోటిమీదికుదురును. మారు. తిరస్కరించెటి. సోరు. ముఖబిలమున్న. పసిగుయ్యలదండులుపండులు. పసిగుయ్యలగసికలను. దండులు. తిరస్కరించెటి. అనగాసమానమునవచ్చేను. పండులు. దంతములున్నకలిగిన. ఇట్టిరూపెందునుజెప్పజూపనరుదు. ఇట్టిరూపు. ఇటువంటిఆకృతి. అనగానిటువంటిచక్కదనమనుట. ఎందును. ఎక్కడనున్న. చెప్ప. పలికెదానికి. చూప. అగపరచెదానికి. అరుదు. ఆశ్చర్యము. ఎవ్వడవీవనివేడినన్. నీవెవ్వడవనిప్రార్ధింపగను. పరాస్కందికి. ఆదొంగవానితోడను. బ్రహ్మరాక్షసుడు. ఆపారుపసురుడు. సత్యపురస్సరభాషనిట్లనన్. సత్యపురస్సర. తథ్యవాక్యమేముందుగాప్రసరించెటి. భాషన్. పలుకుల. ఇట్లనన్. ఈప్రకారముగామందలించును.

—౩౯. క. ఈనిశినిటనీవెవ్వని। ధేనువ్రేలందాతడెవ్వడివింపుటకైచో

రానేడరిగెదవతనిన। తానకమునజంపబోయెదంబలరాశిన్.

టీక. చోరా. ఓయిదొంగవాడా. ఈనిశిన్. ఈరాత్రియందు. ఇట. ఈప్రకారముగా. నీవు. ఎవ్వని. ఏబ్రాహ్మణునియొక్క. ధేనువ్రేలన్. ఆవ్రేలను. తాతడెవ్వడివింపుటకై. దొంగతనముచేతగ్రహించెటకై

నేడరిగెదవు. ఈదినమునపోయెదవ్వా. బలరాశిన్. బల. మంత్రసామర్ధ్యమునకు. రాశిన్. అస్పదమైనటువంటి. అతనిన. ఆబ్రాహ్మణునినే. తానకమున. వానిగృహమందే. చంపబోయెదన్. వధించపోచాను.

—౪౦. క. నాతనిచోరకుడంతట। బోవకననున్నిశీథమున గాఢమునన్

భూవిబుధుజంపబోయెద। కోవాడెటువంటినేరమునరించెనొకొ.

టీక. నాతని. ఇట్లాగాబ్రహ్మరాక్షసుడుచెప్పగానాలకించినవాడై. చోరకుడంతటబోవకననున్. చోరకుడు. దొంగవాడు. అంతటబోవకన్. అంతమాత్రమునచేతనేచనకను. అనున్. ఆబ్రహ్మరాక్షసునితోమందలించును. ఇన్నిశీథమున. ఈయర్ధరాత్రసమయమందు. క్రోధమునన్. కోపముచేతను. భూవిబుధుజంపబోయెదకో. భూవిబుధు. బ్రాహ్మణుని. చంపబోయెదకో. వధింపచనియెదవ్వా. వాడెటువంటినేరమొనరించెనొకొ. వాడు. ఆబ్రాహ్మణుడు. ఏటువంటినేరము. ఏలాగంటితప్పును. ఒనరించెనొకొ. చేసినవాడో.

—౪౧. క. కారణముదెలుప్పుమనన। చోరకునకుబ్రహ్మరాక్షసుండనురజని

చారపలాయనమంత్రకళారూఢుడుకాడెయరయనద్విప్రుండున్.

టీక. కారణమదెలుప్పుమనను. ఆబ్రాహ్మణునినీవుచంపెదానికిహేతువ్వేరుగింపుమన్నను. అలచోరకునకు. ఆదొంగవానికి. బ్రహ్మరాక్షసుండను. ధాత్రీసురాసురుడుచెప్పును. అద్విప్రుండున్. ఆబ్రాహ్మణుడు. అరయన్. విచారింపగాను. రజనిచారపలాయనమంత్రకళారూఢుడుగాడె. రజనిచార. రాక్షసులుమొదలయినపిశాచగణములకు. పలాయన. ఉచ్చాటనార్ధమైన. మంత్రకళా. మనువిద్యయందు. ఆరూఢుడుగాడె. సమర్ధుడుగాడా. సమర్ధుడౌననుట. అట్లా. ఆతడుపిశాచోచ్చాటనమంత్రవిద్యయందుసమర్ధుడౌటవల్లనంచిన్ని. తనకువచ్చినదుర్గతినిదొంగతోబ్రహ్మరాక్షసుడుచెప్పుచున్నాడు.

—౪౨. చ. జరఠకపిధ్వరంధ్రములసాలబిలంబులగాఢనింబమో

టరములమఱ్ఱిమానితొరటక్పవమూఁడ్లలతొఱ్ఱలమ్మహా

నిరవధితింత్రిణీమహీజనిర్వ్యధనంబులతొంగిచూడరా

దరసినబ్రహ్మరాక్షసులకద్దిరణ్ణిసురుచేతిరాయిడిన్.

టీక. జరఠకపిత్థరంధ్రముల. జరఠకపిత్థ. ముదిపెలగచెట్లయొక్క. రంధ్రముల. తొఱ్ఱలయందున్న. సాలబిలంబుల. సాల. పేపచెట్లయొక్క. బిలంబుల. తొఱ్ఱలందున్న. గాఢనింబకోటరముల. గాఢ. చేవగలిగినటువంటి. నింబ. వేపచెట్లయొక్క. కోటరముల. తొఱ్ఱలందున్న. మఱ్ఱిమానితొఱ్ఱల. మఱ్ఱిచెట్లరంధ్రములందున్న. పెనురావిలతొఱ్ఱలన్. పెనురావిల. పెద్దయశ్వత్థములయొక్క. తొఱ్ఱలన్. కోటరములందున్న. మహానిరవధితింత్రిణీమహారాజనిర్వ్యాధనంబుల. మహాత్. అధికములైనటువంటియన్ని. నిరవధి. అపరిమితములైనటువంటి. తింత్రిణీమహారాజ. చింతచెట్లయొక్క. నిర్వ్యాధనంబున. తొఱ్ఱలందున్న. అద్ధరణీసురుచేతిరాయిడిన్. ఆబ్రాహ్మణునిచేతనైనరారాపిచేతను. బ్రహ్మరాక్షసులకు. పారుటసురులకు. అరసిన. విచారించితే. తొంగిచూడరాదు. ఆదిక్కుపోరాదు. బ్రహ్మరాక్షసులుముదపైనరాత్రిసంచారముచేసేవారికియున్నైనచెప్పినవృక్షములయొక్కతొఱ్ఱలయందు. ఆబ్రాహ్మణునిమంత్రప్రభావముచేతచేరనేకూడదు చూడనూకూడదు. ఇది ఆయనమాకుచేసినసంకటములని దొంగవానితో బ్రహ్మరాక్షసుడుచెప్పెననుట.

—౪౩. క. మెఱమెఱసి యద్ధరామరు। బరిమార్పంబోవరాదు బ్రహ్మకునైనన్

మొఱగి నిదురించుచోనిది। తఱియగుటంజంపబోయెదం బదమనుచున్.

టీక. మెఱమెఱసి. కార్పణ్యముచేతప్రకాశించి. అద్ధరామరున్. ఆబ్రాహ్మణుని. బ్రహ్మకునైనన్. హిరణ్యగర్భునకైనా. పరిమార్పంబోవరాదు. చంపడానికిచనకూడదు. మొఱగి నిదురించుచోనిదితఱియగుటంజంపబోయెదంబదమనుచున్. నిదురించుచోన్. ఆబ్రాహ్మణుడు నిద్రబోవుచుండగా. ఇది తఱియగుటన్. ఈనిశ్చయము సమయమౌటచేతను. మొఱగి. కనుమఱుగుగా. అనగా కండ్లపడకుండా. చంపబోయెదన్. సంహరింపచనియెదను. పదమనుచున్ మనమిద్దరము ఆబ్రాహ్మణగృహమునకుపోదమనియిట్లనుకొంచున్న.

వ. ఇరువురుచనియవ్విప్రగృహంబుప్రవేశించిరందు బ్రహ్మరాక్షసుండు ప్రతిరోధికిట్లనియె.

టీక. ఇరువురుచని. ఇరువురు. ఆచోరబ్రహ్మరాక్షసులిద్దరు. చని. పోయి. అవ్విప్రగృహంబు. అవ్విప్ర. ఆబ్రాహ్మణునియొక్క. గృహంబు. నికేతనమును. ప్రవేశించిరి. చేరిరి. అందు. ఆయిద్దరియందు. బ్రహ్మరాక్షసుండు. ధాత్రీసురాసురుడు. ప్రతిరోధికిట్లనియె. దొంగవానితోనీప్రకారముపందలించెను.

—౪౪. క. తొలుదొలుతనరిగి విప్రుని। పాలుపొరంజంపికడకుబోయెదనాలో

దలకక నీవరిగి నిరాకులవృత్తింబసులనాచికొనిపొమ్ము టకున్.

టీక. తొలుదొలుతనరిగి. ముందరముందరనుపోయి. విప్రుని. బ్రాహ్మణుని. పాలుపొరంజంపి. పాలుపొరన్. తప్పుగాను. చంపి. వధించి. కడకుబోయెద. వెలుపటికిపోయెదను. ఆవలబోయెదననుట. ఆలో. అసమయముదు. తలకక. భయపడక. నీవరిగి. నీవుపోయి. నిరాకులవృత్తిన్. తొందరపాటులేకుండునట్లుగాను. పసులన్. గోవులను. ఆచికొనిపొమ్ము. గ్రహించుకొనిచనుము. ఆవులపట్టుకొనిపొమ్మా. అటకున్. అట్లా ఆవులగ్రహించుకొనిపోయేటందుకు.

—౪౫. క. తెఱిదియని చెప్పిననిని। చోరకుడా బ్రహ్మరాక్షసునకను నీద

ప్రారంభమెఱిగెరని మఱి। హారభసము బుట్టునీ గృహంబున నకటా.

టీక. తెఱిదియని చెప్పిననిని. ఇదివిధమనివచింపగానాలకించి. అనగానేను ఆబ్రాహ్మణునిచంపి ఆవలపోయినతరువాత నిర్భయుడవై నీవుగోవులగ్రహించుకొనిపోయేటందుకు యిదివిధమని బ్రహ్మరాక్షసుడు దొంగవానితో చెప్పగా ఆమాటను దొంగవాడువిని అందుకు బదులుత్తరముజెప్పుచున్నాడు. ఏమంటే. చోరకుడు. ఆదొంగ. బ్రహ్మరాక్షసునకను. ఆపారుటసురునితో మందలించుచున్నాడు. నీదుర్వారంభమెఱిగెరని. నీకార్యోపక్రమము తెలిసేరని. అకటా. అయ్యో. ఈగృహంబునన్. ఈయింటియందు. మహారభసము బుట్టున్. మహాత్. అధికమైనటువంటి. రభసము. తొందరపాటు. పుట్టున్. సంభవించును.

—౪౬. క. ఈసెరినరికిడి బుట్టిన। ధేనువులన్ ముచ్చిలింపదీరునె నాపూ

నైనతరువాతదూరము। గానరిగినపిదపజంప గాదనవిప్రున్.

టీక. ఈసెరినరికిడి. ఈసెరిన్. ఈలాగున. అరికిడి. ధ్వని. పుట్టినన్. జనించినను. ధేనువులముచ్చిలింపదీరునె. గోవులదొంగలించుకపోయేదానికి అయ్యేనా. అనగా దొంగలించుకపోగూడదనుట. నాపూనైనతరువాత. నా సంకల్పమైనపిమ్మటను. దూరముగానరిగినపిదప. నేను దవ్వుగా ఆవులదొంగలించుకపోయినతరువాతను విప్రున్. ఆబ్రాహ్మణుని. చంపన్. వధించుము. కాదనన్. నేనుచంపవద్దనను.

౪౮. ఆ. నావిని బ్రహ్మరాక్షసుడు నన్నిటులాడఁగ నెంతవాఁడవు
లేవడి నిన్ను వేడనవు లేకలిగెం దులు దెల్ల నిద్ధరా
దేవుని జంపె దంగనలు దీరగ నంచరు గంగ దొంగయుం
బోవకు బోకు మంచత నిభూరితర ధ్వని నద్దగించినన్॥

టీక. నావిని బ్రహ్మరాక్షసుడు. నావిని. ఈలాగున దొంగవాఁడు చెప్పగా నాలకించి. బ్రహ్మరాక్షసుడు. ధాత్రీసురా సురుఁడు దొంగవానితో మందలించుచున్నాడు. నన్నిటులాడఁగ నెంతవాఁడవు. నన్ను గూర్చియీప్రకారముగా మాట లాడేదానికి నీ వెంతమాత్రపువాఁడవు. లేవడి నిన్ను వేడనవు లేకలిగెన్. లేవడి. నాకుయీ తెంచపు తనము. నిన్ను వేడనవు లేకలిగెన్. నిన్ను ప్రార్థించినందుచేతనే సంభవించెనవు లేనే నుముందుగా బ్రాహ్మణుని వధించెను. పిమ్మట నీవు ఆవులదొం గలించుకపోయి నన్నింత మాత్రమునీతో నేను వేడుకున్నందున నాకు తెంచపుతనము కలిగినదేకుంటెందుల కలుగునని బ్రహ్మరాక్షసుడు దొంగవానితో మందలించి స్వతంత్రుడై తనకార్యమునకు ప్రయత్నము చేసెననుట తెలుదెల్ల. ముందరముందరనే. కనలుదీర. నాకోపము ప్రయ్యేటట్లుగా. ఇద్ధరాదేవుని జంపెదన్. ఈ బ్రాహ్మ ణుని వధించెదను. అంచరుగంగ. ఈప్రకారము మందలించుచుపోగాను. దొంగయున్. ఆ చోరుడున్ను. భూ రితరధ్వని. భూరితర. అధికమైనటువంటి. ధ్వని. ధ్వానముచేతను. అతని. ఆబ్రహ్మరాక్షసుని. పోవకుబో కుమంచు. చనకు చనకుమని. అద్దగించినన్. నిరోధింపగాను. అనగా నడ్డము పోయింది ల్లగననుట.

౪౯. వ. అక్కలకలంబు విని బ్రాహ్మణుండు మేల్కనియె నప్పుడతనికి విశ్వాసంబు
పుట్టింపవలసి॥

టీక. అక్కలకలంబు. ఆకోలాహలధ్వనిని. బ్రాహ్మణుండు. ఆధాత్రీసురుడు. విని. ఆలకించి. మేల్కనియె. ని ద్రలేచెను. అప్పుడు. ఆసమయమందు. అతనికి విశ్వాసంబు పుట్టింపవలసి. అతనికి. ఆబ్రాహ్మణునికి. విశ్వాసంబు. తమయందు నమ్మికను. పుట్టింపవలసి. కలిగింపవలసి.

౫౦. క. మును బ్రహ్మరాక్షసుం డిట్లనుననఘా తావకీనమగు గోద్వయముం

గొననున్నత్రాట దీపకు డని చోరుని జూపె నిజకరాంగుళి కొనకన్॥

టీక. మును బ్రహ్మరాక్షసుం డిట్లనున్. మును. ముందుగాను. బ్రహ్మరాక్షసుడు. పారుటసురుడు. ఇట్లనున్. ఈప్రకా రముగా మందలించును. అనఘా. దోషరహితుడైనయో బ్రాహ్మణుడా. తావకీనమగు గోద్వయమున్. తా వకీనమగు. నీసంబంధమైనటువంటి. గోద్వయమున్. రెండావులను. గొననున్నత్రాటదీపకుడని. గ్రహించుకునేదా నికియుండినదొంగవాడు వీడని. నిజకరాంగుళికొనకన్. నిజ. తనయొక్క. కర. హస్తముయొక్క. అంగుళికొనకన్. కొ నవ్రేలిచేతను. చోరుని జూపె. దొంగను గుపరచెను.

౫౧. క. చోరుండనుపటు రౌద్రాకారుండై నినువధింపగా నదయుండై
చేరినకౄరుండితడని యారాక్షసు జూపె భూసురాధ్యక్షునకున్॥

టీక. చోరుండును. దొంగవాడున్ను. పటురౌద్రాకారుండై. పటు. సమర్థమైన. రౌద్ర. భయంకరమైనటువంటి. ఆకారుండై. రూపముకలవాడై. అదయుండై. కృపలేనివాడై. నినువధింపగా. నిన్ను చంపేటందుకుగా. చేరిన. ఇక్క డవచ్చినటువంటి. కౄరుండు. పాపాత్ముడు. ఇతడని. ఈబ్రహ్మరాక్షసుడని. భూసురాధ్యక్షునకున్. ఆ బ్రాహ్మణోత్తమునకు. ఆరాక్షసు జూపె. ఆబ్రహ్మరాక్షసుని గుపరచెను.

౫౨. క. నేరము దప్పించుకొనం జోరకుడును బ్రహ్మరాక్షసుండును దనతో
నేరూపునఁ జెప్పిన ముయ్యి సారసరిపు విభాద హాసచంద్రిక పెరయన్॥

టీక. నేరముదప్పించుకొనన్. నేరము. తమయపరాధమును. తప్పించుకొనన్. పోగొట్టుకునే కొరకు. చోరకు డును బ్రహ్మరాక్షసుండును. చోరకుడును. దొంగవాడున్ను. బ్రహ్మరాక్షసుండును. పారుటసురుడు న్ను. తనతో నేరూపునఁ జెప్పిన. ఏరూపున. ఏప్రకారమైనచెప్పిన ప్రకారముగా. తనతోచెప్పినను. తనతో మందలింపగను. ముయ్యిసారసరిపు విభాద. ముయ్యి చంద్రునివంటిపైన. హాసచంద్రిక. హాస. నవ్వనెడి. చంద్రిక. వె న్నెల. పెరయన్. ప్రకాశింపగాను.

౫౩. క. ధరణీసురుడిట్లను విరాశిరుపు రుపరమాప్తులనఘులందెవ్వరలై
గెరపెదము చనుడుగాడ ఖ్వీర ఘ్నురు విరారు విరాని వాసంబులకున్॥

టీక. ధరణీసురుడిట్లను మీరెవ్వరు. ధరణీసురుడు. బ్రాహ్మణుడు. ఇట్లను. ఈప్రకారముగా మందలించును. మీరెవ్వరు. మీరిద్దరు. పరమాప్తులు. ఇష్టజనశ్రేష్ఠులరు. అనఘులు. పాపరహితులరు. ఇందెవ్వరికై. గిరవేదము. ఇందు. ఈ మీయిద్దరియందు. ఎవ్వరికై. ఎవరికొరకు. గిరవేదము. కోపము చేసెదము. గాఢక్షుధ. గాఢ. తీవ్రమైనట్టువంటి. క్షుధ. వేగముతోడను. భ్రమ్మర. తిరుగానున్న మీనివాసంబులకున్. మీగృహములకు. మీరు. మీరిద్దరు. చనుడు. పొండు. అనగా మీరుభయులు మాకుపరమాప్తులగనుక మేము మీయిద్దరియందునెవనిమీద కోపము చేయవలసినదిలేదు. మీయిండ్లకు తిరుగా శీఘ్రముగా పొండని బ్రాహ్మణుడు పరమసంతోషాత్ముడై చెప్పెను.

—౨౭౩. క. దీవింపవలవదవనీదేవతలాహ్లాదవనధిదేలినశాపం
బీవలవదలఘుసంతాపావిలచేతస్కులమ్ము హోమహాత్మైనన్.

టీక. దీవింపవలవదవనీదేవతలాహ్లాదవనధిదేలిన. అవనీదేవతలు. బ్రాహ్మణులు. ఆహ్లాదవనధిదేలిన. సంతోషసముద్రమందుప్లవించినట్టాయెనా. అనగా సంతోషచిత్తులైనట్టాయెనా. దీవింపవలవదు. ఆశీర్వదింపపనిలేదు. ఓమహామహులు. సర్వోత్తములైనటువంటి బ్రాహ్మణులు. అలఘుసంతాపావిలచేతస్కులైనన్. అలఘు. అతిశయమైనట్టువంటి. సంతాప. పరితాపముచేత అవిల. కలుషితమైనట్టువంటి. చేతస్కులైనన్. మనస్సుకలవారైనట్టాయెనా. శాపంబీవలదు. తిట్టవలసినపనిలేదు. అనగా బ్రాహ్మణులు సంతోషించినట్టైతే దీవింపడమైనట్టున్ను. వారికి గనక పరితాపముబడినవారలైతే శాపమిచ్చినట్టున్నని తాత్పర్యము. ఆచోరబ్రహ్మరాక్షసులకు తెలియజెప్పి బ్రాహ్మణుడు వారితో మరిన్ని చెప్పుచున్నాడు.

—౨౭౪. వ. బ్రాహ్మణద్వేషంబులేక బ్రతుకుండని వీడ్కొలిపినం బోయిరాచోర
బ్రహ్మరాక్షసులసంవాదంబు జయసిద్ధికింబోలె మేఘవర్ణచిరజీవి
సంవాదంబునీకునిస్తులకల్యాణంబుచేయునని విన్నవించి వక్రనాసుండు పెండియును॥

టీక. బ్రాహ్మణద్వేషంబులేక బ్రతుకుండని. భూదేవజనులతో పగలేక జీవింపండని. వీడ్కొలిపినంబోయిరి. పొమ్మని చెప్పినను ఆచోరబ్రహ్మరాక్షసులు చనిరి. ఆచోరబ్రహ్మరాక్షసులసంవాదంబు. ఆదొంగపారుటసురులయొక్క యన్యోన్యకలహము. జయసిద్ధికింబోలె. జయసిద్ధియనే బ్రాహ్మణునికియేప్రకా

రము మేలాయెనో ఆప్రకారము మేఘవర్ణచిరజీవిసంవాదంబు. మేఘవర్ణచిరజీవులనే వాయసరాజువారుసమంత్రులయొక్క యన్యోన్యకలహము మున్ను. నీకు నిస్తులకల్యాణంబుచేయునని విన్నవించి వక్రనాసుండు పెండియును. నీకు. గూబరాజైననీకు. నిస్తుల. అసమానమైనట్టువంటి. కళ్యాణంబు. శుభమును. చేయునని. ఒనరించునని. విన్నవించి. విజ్ఞాపనము జేసి. వక్రనాసుండు. వక్రనాసుడనే ప్రధాని. పెండియును. మరిన్ని చెప్పుచున్నాడు.

—౨౭౫. సీ. తనమేనికండలు దరగి డేగకు మేపి। ఖగముగావడె శిబిక్ష్మావరుండు
గరుడునికాహారకబళమైనాగేంద్రు। వరుబ్రోవడే మేఘవాహనుండు
నిజకళత్రద్రోహి నిర్దయాత్ము గిరాతు। మనుపడె నిర్నిద్రమైత్రిపత్రి
శత్రుసోదరు విభీషణు సమిద్ధభీషణు। రక్షింపడే తొల్లి రాఘవేంద్రుడు

—౨౭౬. తే. సకలదిక్కామినీకుచస్తబకములకు। తారహారకలాపమై తద్యశంబు
నేడు నాడును నున్నది నిత్యమగుచు। కంటె శరణార్థి మనుచుట కంటె శుభము.

టీక. తనమేనికండలు తరగి డేగకు మేపి ఖగముగావడె శిబిక్ష్మావరుండు. శిబిక్ష్మావరుండు. శిబియనేరాజు. తనమేనికండలు. తనమేని. తనదేహముయొక్క. కండలు. మాంసఖండములను. తరగి. కోసి. డేగకు మేపి. శ్యేనకను భక్షింపజేసి. ఖగముకావడె. ఖగము. కపోతపక్షిని. కావడె. రక్షింపడా. రక్షించినాడనుట. అగ్నిహోత్రుండు కపోతమైనదిన్ని. ఇంద్రుడు డేగైనదిన్ని. ఆకపోతసంరక్షణార్థము శిబి తనదేహమును కోసి డేగకు యిచ్చినదిన్ని యీకథ రామాయణాదిప్రబంధములప్రశస్తము. గరుడునికాహారకబళమైనాగేంద్రువరుబ్రోవడె మేఘవాహనుండు. మేఘవాహనుండు. మేఘవాహనుడనేరాజు. గరుడునికి. గరుత్మంతునికి. ఆహారకబళమైన. భోజనగ్రాసమైన. నాగేంద్రువరు. సర్పకులశ్రేష్ఠుని. బ్రోవడె. రక్షింపడా. బ్రోచినాడనుట. ఈకథ భాగవతప్రసిద్ధము. నిజకళత్రద్రోహి నిర్దయాత్ము కిరాతు. మనుపడె నిర్నిద్రమైత్రిపత్రి. పత్రి. కపోతపక్షి. నిజకళత్రద్రోహి. నిజకళత్ర. తనభార్యకు. ద్రోహి. అపకారము జేసినట్టువంటిన్ని. నిర్దయాత్ము. కృపారహితుడైనట్టువంటి. కిరాతు. బోయవాన్ని. మనుపడె. రక్షింపడె. సంరక్షణముచేసినదనుట. తనభార్యను జంపినకిరాతకుని కపోతమైనతాను రక్షించెనని కపోతవాక్యమందుప్రసి

ద్ధము. శత్రుసోదరు విభీషణు సమ్యగ్భీషణు రక్షింపడె తొల్లి రాఘవేంద్రుడు. రాఘవేంద్రుడు. శ్రీరామచంద్రుడు. తొల్లి పూర్వమందు. సమ్యగ్భీషణు. యుద్ధభయంకరుడైనటువంటిన్ని. శత్రుసోదరు. శత్రు. విరోధియగు రావణాసురునికి. సోదరు. తమ్ముడైనటువంటి. విభీషణు. విభీషణుని. రక్షింపడె. కాపాడలేదా. రక్షించినాడనుట. ఇది జగత్ప్రసిద్ధము. సకలదిక్కామినీకుచస్తబకములకు తారహారకలాపమ్మై తద్యశంబు. సకల. సమస్తములైన. దిక్కామినీ. దిక్. దిశలనెడి. కామినీ. స్త్రీలయొక్క. కుచస్తబకములకు. పూగుత్తులవంటిస్తనములకు. తారహారకలాపమ్మై. ముత్తెలపేరై. తద్యశంబు. తద్ధావిధప్రసిద్ధులైన యా శిబిరాజు మొదలైనవారియొక్క కీర్తి. నేడునాడును నున్నది నిత్యముగుచు. నేడు. ఈదినమందున్న. నాడు. వారు మహారాజులై రాజ్యపాలన చేసెటి సమయమందున్న. నిత్యముగుచు. శాశ్వతముగుచు. అన్నది. కలిగియున్నది. కంటె శరణార్థిమనుచుటకంటె శుభము. శరణార్థిమనుచుటకంటె. రక్షింపుమని తన్నాశ్రయించినవానిని బ్రోచుటకన్నా. శుభము. మేలును. కంటె. చూచినావా. అనగా శరణాగతుని రక్షించుటకంటె మేలును జూడదమనెదనుట. అవశ్యము నీవె దిక్కని తనతావ్రకువచ్చినవానిని సంరక్షణము చేయవలెనని వక్రనాసుడు చెప్పెను.

—— అ కృతి. సీ. అని వక్రనాసుడిట్లాడు మాటలు విని యుందరవేర్వేరనడుగు బుద్ధి
నప్పుడు దివాభీతనృపతి వికారకర్ణుని జూచి తోచినట్లనఘ నీవు
పోలిన తెరగు జెప్పుదు గాక యనుచునంతనెడచొచ్చి రక్తాక్షుడిట్లులనియె
నే కార్యమెరుగుదురిందరు పలుగూతలరచెదర వివేకివగుట దెలిసి

—— అ కృతి. తే. మంత్రులకు నైజములు మృదుమధురఫణితులవియదార్థీకరించి వాయసము బెంచి
యేలచెడిపోయెదవు సేననేలచెరచె. దని తానునిర్జింపు నా పలుకాదరింపు.

టీక. అని వక్రనాసుడిట్లాడు మాటలు విని యుందరవేర్వేరనడుగు బుద్ధి. అని. ఈప్రకారముగా. వక్రనాసుడు వక్రనాసుడనే ప్రధాని. ఇట్లాడు మాటలు. ఈలాగున చెప్పుచుండే పలుకులు. విని. ఆకర్ణించి. ఉందరవేర్వేరనడుగు బుద్ధి. ఉందర. తనమంత్రులనందరిని. వేర్వేర. ప్రత్యేకముగాను. అడుగు బుద్ధి. ప్రశ్న చేసెటువంటి మతిచేతను. అప్పుడు దివాభీతనృపతి వికారకర్ణుని జూచి తోచినట్లనఘ నీవు. అప్పుడు. వక్రనాసుని

మాటలు వినేసమయమందు. దివాభీతనృపతి. ఘూబరాజైనయరిమర్దనుడు. వికారకర్ణుని జూచి. వికారకర్ణుడనే మంత్రినిగని. అనఘు. పాపరహితుడవైనయో వికారకర్ణుడా. నీవు. తోచినట్లు. నీ మనస్సుకు గోచరించినట్టుగాను పోలిన తెరగు జెప్పుదు గాక యనుచునంత. పోలిన తెరగు. ఉచితమైనమార్గమును. చెప్పుదు గాక. పల్కుదువుగాక. అనుచునంతట. ఇట్లాగా అరిమర్దనుడు వికారకర్ణునితో మందలించుచున్నంతలో. ఎడచొచ్చి. ఆసమయమున వచ్చి. ఇట్లులనియె. ఈప్రకారముగా మందలించెను. ఏకార్యమెరుగుదురిందరు పలుగూతలరచెదర వివేకివగుట దెలిసి. ఇందరు. నీతావ్రేసమున్నయీమంత్రులంతా. ఏకార్యమెరుగుదురు. ఏప్రయోజనమును తెలియరు. అవివేకివగుట దెలిసి. నీవుతెలివిలేనివాడవనియెరిగినవారై. పలుగూతలరచెదరు. బహుభాషలుభాషించెదరు. అనగా అనేకవిధములుగా మాటలను వదరెదరనుట. మంత్రులకు నైజములు మృదుమధురఫణితులు. మంత్రులకు. ప్రధానులకు. మృదుమధురఫణితులు. మృదు. కోమలములైనట్టువంటిన్ని. మధుర. మనోహరములైనట్టువంటిన్ని. ఫణితులు. మాట్లాడేవైఖరులు. నైజములు. స్వాభావికములు. అనగా కోమలములై శ్రావ్యములైన మాటలను మాట్లాడెది మంత్రుల స్వభావమనెనుట. అవియదార్థీకరించి. అవి. ఆమంత్రులవాక్యములను. యదార్థీకరించి సత్యములైనవాటినిగా జేసి. వాయసము బెంచి. వాయసము. చిరజీవిని. పెంచి. వృద్ధిబొందించి. ఏలచెడిపోయెదవు. ఎందుకు నశించిపోయెదవు. సేననేలచెరచెదవు. సేనను. స్వసైన్యమును. ఏలచెరచెదవు. ఎందుకు చెడేటట్లుగాచేసెదవు. అని తానునిర్జింపు. అని తాను. శత్రువైనచిరజీవిని. నిర్జింపు. చంపుము. నాపలుకాదరింపు. నామాటను విశ్వసింపుము. అనగా నా మాటను వినుమనుట.

—— అ కృతి. క. నేరము ప్రత్యక్షంబై చెరువనుండంగ సంతసిలితి సజారం
దారక్ సాధ్వాక్తులరథకారుడు శిరసావహించుకతయుదియయ్యెక్.

టీక. నేరము ప్రత్యక్షంబై చెరువనుండంగ సంతసిలితి. నేరము. తప్పు. ప్రత్యక్షంబై. కన్నులకగుపడుచున్నటువంటిదై. చెరువనుండంగ. ఎదుటనుండగా. సంతసిలితి. సంతోషించితివి. చిరజీవిరూపమ్మైనతప్పు ప్రత్యక్షమ్మై యెదురుగానుండగా వీరల మాటలచేత నీవు సంతోషించితివి. ఇందుకు నేనొకకథజెప్పెద వినుమని రక్తాక్షుడు చెప్పుచున్నాడు. ఏమంటేను. ఇది చిరజీవిని బిత్తమ్మైనయీనెయొక్క విచారణము న్నా. రథ

కారుడు. వడ్లవాడు. సజారః. విటునితోకూడుకున్నటువంటి. దారః. తనభార్యను. సాధ్వీరత్నముల. మంచిభాషలచేతను శిరసావహించుచు. నెత్తినబెట్టుకొనిపోసినట్టువంటి. కథ. కథవంటిది. అయ్యెన్. ఆమెను

—౧౦. క. అనవినియరిమర్దనుడాయనసాలోకించియోనయార్ణవయిదియె
ట్లనురాగంబునజెప్పుమ। వినియెదననవతడులూకవిభునకునదియెన్.

టీక. అనవినియరిమర్దనుడాయనసాలోకించి. అన. రక్తాక్షుడిట్లావంచలింపగా. విని. ఆమాటలాలకించి. అరిమర్దనుడు. ఘూకరాజు. ఆయనన్. ఆరక్తాక్షుని. ఆలోకించి. చూచి. ఓనయార్ణవ. నయ. న్యాయవిద్యకు. అర్ణవ. సముద్రప్రాయమైనవోరక్తాక్షుడా. ఇదియెట్లు. ఈకథయెటువంటిది. అనురాగంబున. ప్రీతిచేతను. చెప్పుమా. వచింపుమా. వినియెదనన. అకర్ణించెదననియరిమర్దనుడు మందలింపగా. అతడు. ఆరక్తాక్షుడు. ఆ ఉలూకవిభునకు. అరిమర్దనునకు అదియెన్. ఈలాగునచెప్పెను.

—౧౧. క. కేరళదేశంబునరథకారప్రమదావల్లిగలదప్వికచాం
భోరుహముఖియువజారోదారవృక్షంబులకువల్లితాడైమెరయున్.

టీక. కేరళదేశంబున. కేరళరాజ్యమందు. రథకారప్రమదావల్లి. వడ్లంగివానిభార్య. కలదు. కద్దు. అనగాకేరళదేశమందతిసౌందర్యవతియైనయొకవడ్లంగిదికలదనుట. అవికచాంభోరుహముఖి. వికచ. వికసించినటువంటి. అంభోరుహ. పద్మమువంటి. ముఖి. ముఖముగలయావడ్లవానిభార్య. యువజారోదారవృక్షంబులకు. యువ. ప్రాయముగలిగినటువంటి. జార. విటపురుషులనెడి. ఉదారశ్రేష్ఠములైన. వృక్షంబులకు. పద్మలకు. వల్లితాడైమెరయుచున్. వెమ్ములకువేసినిల్పవేష్టరజ్జువైప్రకాశించును.

—౧౨. ఉ. జారులకెంగుప్పత్తడియసభ్యులచెరువపంటమన్మథ
ప్రేరితకోటికేడుగడపెన్నిధికాముకజాతికింబర
ద్వారులపట్టుగొమ్మయుపవల్లభసంపదపాంథబృందమం
దారముపల్లవాంగనానిధానముదానివిలాసమారయున్.

టీక. జారులకెంగుప్పత్తడి. దానివిలాసమారయన్. దాని. ఆవడ్లదానియొక్క. విలాసము. శృంగారచేష్ట. జారులకెంగుప్పత్తడి. జారుల. విటపురుషులకు. కెంగుప్పత్తడి. కనకాంచలబద్ధసువర్ణమువంటిది. అనగాకెంగు

నకట్టుకున్నబంగారువెంప్రకారముకర్చుకుపనికివచ్చునో. అదేప్రకారమావడ్లదానిరూపవిలాసమున్ను జారులకె-ప్పుడుకావలెనంటె అప్పుడే అక్కరకుపనికివచ్చుననుట. సౌఖ్యానుభవమునకుయెంతమాత్రమున్ను అడ్డలేదనుటయున్ను. అసభ్యులచెరువపంట. అసభ్యుల. దుష్టజనులైనవిటపురుషులకు. చెరువపంట. చాప్పనెపండినసస్యాదులవంటిదిన్ని. అనగాదాప్పనపండినపంటయనుభవమునకువచ్చినట్లుదీనివిలాసమున్ను అనుభవమునకువచ్చుననిభావము. మన్మథప్రేరితకోటికేడుగడ. మన్మథ. మారునిచేతను. ప్రేరిత. నియోగింపబడినట్టువంటికాముకజనులయొక్క. కోటికి. సమూహమునకు. ఏడుగడ. దిక్కైనట్టువంటిదిన్ని. అనగాప్రాపకమైనటువంటిదనుట. కాముకజాతికిన్. విటసమూహమునకు. పెన్నిధి. గొప్పనిక్షేపరూపమైనటువంటిది. పరద్వారులపట్టుగొమ్మ. పరద్వారుల. అన్యస్త్రీకాంక్షులైనవారలకు. పట్టుగొమ్మ. అవలంబశాఖవలెనుండెడిదిన్ని. అనగాపరాంగనాసక్తులకు ఆధారమైనదనుట. ఉపవల్లభసంపద. ఉపవల్లభ. జారులకు. సంపదు. శిరివంటిదిన్ని. పాంథబృందమందారము పాంథ. విరహమైనపురుషులకు. మందారము. కల్పతరుప్రాయమైనటువంటిది. పల్లవాంగనానిధానము. పల్లవ. కోడెకాండ్రకు. అంగనానిధానము. ముంగిటకలిగిననిక్షేపమువంటిది. అరయన్. పరిశీలింపగను.

—౧౩. ఉ. క్రొవ్వినచన్నుదోయికులుకుల్తనుసూపైయెదదిల్పుజూచినన్
రువ్వునబర్వుచూపులదరుల్చెదరన్పటుపాంథమర్మముల్
దవ్వెదరుంగుపేనిచెలువంబెడబాయకచూచుకోడెకాం
డ్రువ్విళులూరనారమెరయున్రథకారవధూటినిటునన్.

టీక. క్రొవ్వినచన్నుదోయికులుకుల్తనుసూపైయెద. క్రొవ్విన. గర్వించినట్టువంటి. చన్నుదోయి. కుచద్వయముయొక్క. కులుకుల్. శృంగారవిలాసములను. తనుసూపైయెద. తను. మనోజ్ఞమైనట్టువంటి. పైయెద. పైటచెరగు. తెల్పు. ప్రకాశింపజేయగను. చూచినన్రువ్వునబర్వుచూపులదరుల్చెదరన్పటుపాంథమర్ముల్ ప్వ. చూచినన్. వీక్షించినమాత్రముచేతను. రువ్వున. శీఘ్రముగాను. పర్వు. వ్యాపించుచుండెటటువంటి. చూపుల. దృష్టులయొక్క. అదరుల్. చంచలత్వములు. పటుపాంథమర్మముల్. పటు. యౌవనగ

క్రితుపైనటువంటి. పాంథ. విరహులయొక్క. మర్మములు. ఆయుస్థానములు. చెదరగ. చలించెటట్లుగా. ప్రవ్వే. భేదింపగా. మెరుంగుమేనిచెలువంబెడబాయకచూచుకొనెడుకాండ్రు ప్రియులు ఓనారీ. మెరుంగు. జిగితో కూడుకున్నటువంటి. మేని. దేహముయొక్క. చెలువంబు. చక్కదనమును. ఎడబాయక. అవకాశములేకుండేటట్లుగాను. చూచు. వీక్షించుచుండెటటువంటి. కొనెడుకాండ్రు. ప్రాయపుపురుషులు. ఓ ప్రియులు ఓ నారీ. మిక్కిలి మనస్సులో వేడుకపడగా. రథకారవధూటి. వడ్లది. నీటునన్. సొగసుతోడను. మెరయుచున్. ప్రకాశించును.

—౧౮౪. చ॥ మెఱుఁగులు ద్రిమ్మరించు కనుమించులు త్రొక్కనిచోట్లు త్రొక్కఁ గ్రి
క్కిరిసిన గుబ్బచన్నులెడయీక విరోధులజోకసెందవే కొ
శ్లారయ నితంబబింబమున నొక్కయించుక జారకట్టుక
ట్రారపుఘటింపనేగు నలయుగ్గలి దూరపుఁబేటినీటికిన్॥

టీక॥ మెరుగులు. కాంతులను. ద్రిమ్మరించు. యిస్తూవుండేటటువంటి. కనుమించులు. నేత్రపుమెరుపులు. త్రొక్కనిచోట్లు త్రొక్క. ప్రవేశింపరానిస్థలములందు ప్రవేశింపగా. క్రిక్కిరిసిన గుబ్బచన్నులు. క్రిక్కిరిసిన. కదుసుకున్నటువంటి. గుబ్బచన్నులు. ఎత్తుపైనకుచములు. ఎడయీక. సందియ్యక. విరోధులజోకన్. శత్రువులవలెను. ఒండొకండొరయు. ఒకటినొకటి నొరుసుకొనగా. నితంబబింబమున. పిరుదునం. ఒక్కయించుక జార. ఒకకొంచెము జారినదయ్యేటట్లుగా. కట్టు. ధరించినటువంటి. కట్టు. వస్త్రబంధము. ఒరపుఘటింప. సౌందర్యమును పొందింపగా. అనగా మనోహరత్వమును చేయించగానునుట. అలయుగ్గలి. ఆవడ్లవానిపెండ్లాము. దూరపుబేటినీటికిన్. దప్పిగానుండెనది జలమునకు. ఏగు. పోవును.

—౧౮౫. శా॥ ఆవ్రేత్తస్తనిరూపలక్ష్మి కనువిందైయుండు నిర్గ్రావహా
హావేశక్షుభితుండుగాని నరుడిష్టాహారసంచారని
ద్రాపైముఖ్యము లేనివాడు గ్రహకాంతాకాంతసంతానచిం
తావైరాగ్యవశుండుగాని జనుడెన్నం లేడులేడొక్కఁడున్॥

టీక॥ ఆవ్రేతస్తని. ఆవడ్లవానియొక్క. రూపలక్ష్మి. సౌందర్యసంపద. కనువిందైయుండ. నేత్రోత్సవమైయుం-

డగా. నిర్గ్రావహాహావేశక్షుభితుండుగాని నరుడు. నిర్గ్రావహా. పొందగూడని. హావ. వలపుయొక్క. ఆవేశ. ప్రవేశముచేత. క్షుభితుండుగాని నరుడు. కలతపడని మనుష్యుడు లేడు. ఇష్టాహారసంచారనిద్రాపైముఖ్యము లేనివాడు. ఇష్ట. అభిమతమైనటువంటి. ఆహార. భోజనమందున్న. సంచార. తిరుగుటయందున్న. నిద్ర. సుప్తియందున్నపైముఖ్యము లేనివాడు. అనాసక్తుడుకానివాడు లేడు. అనగా. ఆహారసంచారనిద్రలు విడవనివాడు లేడనుట. గ్రహకాంతాకాంతసంతానచింతావైరాగ్యవశుండుగాని జనుడు. గ్రహ. స్వమందిరమందున్న. కాంతా. స్వభార్యలయందున్న. కాంత. ఒప్పుచున్నటువంటి. సంతాన. సంతతియందున్న. వైరాగ్యవశుండుగాని జనుడు. అనాసక్తినిపొందని మనుష్యుడున్న లేడు. ఎన్నన్. విచారింపగా. ఒక్కఁడున్. ఒక్కడైనా యీపైన చెప్పినప్రకారముకానివాడు లేడు లేడు. అనునది ద్విరుక్తియని తెలియవలసినది. లేనే లేడు.

—౧౮౬. సీ॥ పలుమెఱుంగులు మోవిపైనటింపగ గరి। నవ్వునొక్కొక్కసారి రవ్వనవ్వు
జారకర్ణాగ్ని జారనారజముగా। బల్కునొక్కొక్కసారి పచ్చిబలుకు
ముయిల్ద్రిష్టింయు వమర్మములు గ్రుచ్చిపారంగ। జూచునొక్కొక్కసారి చురుకుచూపు
గిలుకుమట్టెలరంతు జగులకు సంపాదింప। నడచునొక్కొక్కసారి బెడగునడుపు

—౧౮౭. తే॥ పదనుగా జాజుజేసినపసిడిరేకు। ప్రాణ్మిజూపట్టు దూతికపోలతలము
తమ్మరసమంటుగరచి ప్రాయంపుమ్మకలికి. ముఱియునొకసారి వడ్లంగి మోహనాంగి॥

టీక॥ పలుమెరుంగులు. దంతకాంతులు. మోవిపైనటింపగ. మోవిపై. పెదవిమీదను. నటింపగ. ఆడగా. నృత్యముచేయగా. గరి. అతిశయించి. ఒక్కొక్కసారి. ఒక్కొక్కసమయమందు. రవ్వనవ్వు. విస్తారమైనహాసమును. నవ్వు. నగును. విశేషముగా నొక్కొక్కవేళను తనదంతకాంతులు పెదవిమీదను తాండవింప నవ్వుననుట. జారకర్ణాగ్ని జారనారజముగా బల్కునొక్కొక్కసారి పచ్చిబలుకు. జార. విటపురుషులయొక్క. కర్ణ. చెవులయొక్క. గ్నాని. బడలిక. జార. పొందేటట్లుగాను. ఆరజముగా. వింకులుకగా. ఒక్కొక్కసారి. ఒక్కొక్కవేళను. పచ్చిపలుకు. శృంగారరసయుక్తమైనభాషితమును. పలుకు. భాషించును. ముయిల్ద్రిష్టింయు. ముఖ. ఏదూరైన. అభి

ముఖమ్మైనయనుట. దృష్టి. చూపుచేతను. యువమర్త్యములుగ్రుచ్చిపోరంగజూచునొక్కొకసారి చురుకుచూపు. యువమర్త్యములు. యువ. వయస్సుపురుషులయొక్క. మర్మములు. అంతరంగములను. గ్రుచ్చిపోరంగ. నాటుకొనిపోవునట్లుగా. ఒక్కొకసారి. ఒక్కొకతరి. చురుకుచూపు. చురుకు. తీక్ష్ణమైనటువంటి. చూపు. దృష్టిని. చూచు. వీక్షించును. గిలుకుమట్టెలరంతు జళుకుసంపాదింపనడుచునొక్కొకసారిజడగునడుపు. గిలుకుమట్టెల. మనోహరధ్వనియుక్తములైనపాదాంగుళ్యాభరణములయొక్క. రంతు. ధ్వనివిశేషము. జళుకుసంపాదింప. భయముపొందింపగా. ఒక్కొకసారి. ఒక్కొకకాలమందు జడగునడపు. విలాసకరమ్మైనపాదవిన్యాసముచేయును. అనగాకాళ్లమట్టెలచప్పుడువిటకాండ్రకుమనోహరమ్మైయుండేటట్లుగా గమనముచేయునొక్కొకతెపసనుటు. పదనుగాజాజుచేసినపసిడికోరకుపొళ్లిజూపట్టు. పదనుగా ఆర్ద్రముగా. జాజుచేసిన. ఎఱ్ఱజేసినట్టువంటి. పసిడికోరకు. బంగారుపూరేకుయొక్క. పొళ్లిజూపట్టు. దీటుకనుపడేటట్లుగా. మాతికపోలతలము. మాతి. కుంతలకత్తెయొక్క. కపోలతలము. గండస్థలము. తమ్మరసమంటగరచి. తమ్మరసము. తాంబూలద్రవము. అంటగరచి. తగులుకొనేటట్లుగాకొరికి. ముద్దుబెట్టుకొనన నబ్భావము. ప్రాయమ్ముకలిమి. ప్రాయమ్ము. వయస్సుయొక్క. కలిమి. సంపదచేతను. ఒక్కొకసారి. ఒక్కొక్కయవసరమందు. వృద్ధాంగి పోహానాంగి. రథకారునిపెండ్లాము. మఱియు. శృంగారవిలాసములనుప్రకటింపజేయును.

—— ౨౮. సీ. ఏమెంతుననిపొక్కి నిడిపోయిముత్తాళిచూడ నాకడతెంగిచూడవైతి.

చేజేతనప్పుడుఉచ్చీకబుచ్చీకపుమాటలాడినాతోమాటలాడవైతి

కైపెమ్మావిరుచులజొక్కించితింటియముద్దుగుమ్మగుబ్బలరుమ్ముగుమ్మవైతి

ననసెకతమునరమ్మనియొప్పిరప్పించితొరవయెటికితల్పుదెరవవైతి

—— ౨౯. గీ. నీకుచరణానతుడనైతినేత్రజితచకోర నన్నిచ్చలోసేలకోరవైతి

వందురాత్మప్రపంచకులైనజారులెదురుతాకైననవ్వాడవదినెగూర్చి.

టీక. ఏమెంతుననిపొక్కి నిడిపోయిముత్తాళిచూడ నాకడతెంగిచూడవైతి. ముత్తాళిచూడ. ముత్త. ముదిరించినటువంటి. ఆళిచూడ. చెలికత్తెవీక్షింపగా. ఏమెంతుననిపొక్కి నిడిపోయి. ఏమెంతుననిఏచ్చేదనని. పొక్కినిడిపోయి. శీఘ్రముగావత్తునని గుర్తుపెట్టిచని. నాకడతెంగిచూడవైతి. నాకడ. నాదిక్కు. తెంగిచూడవైతి. తిరిగికనుగా

నకపోతివి. చేజేతనప్పుడుఉచ్చీకబుచ్చీకపుమాటలాడినాతోమాటలాడవైతి. చేజేత. హస్తమందుహస్తముంచి. చేతులతోచేయిపిసియనుట. అప్పుడు. ఆసమయమందు. ఉచ్చీకబుచ్చీకపుమాటలాడి. లాలనపుపలుకులుపలికి. నాతోమాటలాడవైతి. తిరిగినాతోసంభాషింపకపోతివి. కైపెమ్మావిరుచులజొక్కించితింటియముద్దుగుమ్మగుబ్బలరుమ్ముగుమ్మవైతి. ముద్దుగుమ్మ. ఓమనోహరాంగి. కైపెమ్మావిరుచుల. కైపెమ్మావి. నీయరుణాధరణముయొక్క. రుచుల. చుంబనమువల్లనైనచవులచేతను. చొక్కించితింటియు. మత్తునొనజేసితివింతేకాని. గుబ్బల. నీకుచకుంభములచేతను. రుమ్ముగుమ్మవైతి. హృదయమునుపొడవకపోతివి. ఆలింగనముచేసుకొనకపోతివనుట. ననసెకతమునరమ్మనియొప్పిరప్పించి. ఏకతమున. ఏకాంతముగాను. ననుప్రే. నన్ను. రమ్మని. నీయింటికిప్రవేశించుమని. ఒప్పి. సమ్మతించి. రప్పించి. పిలువనంపించి. తరవ. ఓపడుచా. ఏటికితల్పుదెరవవైతి. తల్పు. కవాటమును. ఏటికి. ఎందుకుగా. తెరవవైతి. తీయకపోతివి. నన్నేకాంతముగానీయింటికిరమ్మనిసమ్మతించిపిలువనంపిననీవ్వేనువచ్చితేతల్పుయెందుకుతెరవకపోతివినీవనుట. నేత్రజితచకోర. నేత్ర. నయనములచేత. జిత. గెలువబడినట్టువంటి. చకోర. జీవంజీవములుగలయోచిన్నదానా. నీకుచరణానతుడనైతి. నీపాదములకునమస్కారమునుజేసినవాడనైతిని. నన్నిచ్చలోసేలకోరవైతి. నన్ను. ఇచ్చలోసే. కాంక్షచేతనీమనస్సందు. ఏలకోరవైతి. ఎందుకుగానుయిచ్ఛయింపకపోతివి. ఆత్మప్రపంచకులైనజారులు. ఆత్మప్రపంచకులైన. వడ్లాదానికిసంబంధులైనటువంటి జారులు. విటజనులు. ఎదురుతాకైన. తమకభిముఖులైయెయుగుపడినప్పుడు. అవ్వాడవదినెగూర్చి. అఖిలవిటుసమానులైనవడ్లంగిదాన్నిగురించి. అందురు. ఈపైనచెప్పినప్రకారముగాదానితోమందలింతురు. వాడవదినెయనగానఖిలవిటులకుసంభోగానుకూలమ్మైనవరుసగలదనేవాడికెమాట.

—— ౩౦. తే. పరుషటంకకుఠారసంభరణకరణ జనితతాపరసాక్రాంతశాతకాంత

హస్తములదెబ్బనొక్కొక్కయవసరమున శైత్యభైషజ్యముగుదానిచన్నుదోయి.

టీక. పరుషటంక. పరుష. కర్కశమ్మైనట్టువంటి. టంక. రాళ్లుమలిచేయులియొక్క. కుఠార. బాడిసెయొక్క. సంభరణ భరియించుటయొక్క. కరణ. క్రియచేతను. జనిత. పుట్టబడినట్టువంటి. తాపరస. తాప. సంతాపముయొక్క. రస. ద్రవముచేతను. ఆక్రాంత. ఆవరింపబడినట్టువంటి. శాత. వాడియైనటువంటి. కాంత. భర్తయైనవడ్లవానియొక్క. హస్తముల. చేతులను. ఒక్కొక్కయవసరమున. ఒక్కొకసమయమందు. శైత్యభైషజ్యముగు. శీతకరౌషధ

మైనటువంటి. అనగా చల్లదనమును చేసెడు పాదద్వయమైనటువంటిదనుట. దాని చన్నుదోయి. దాని. ఆవడ్లంగిదానియొక్క. చన్నుదోయి. కుచద్వంద్వము. తేర్చు. సంతోషపెట్టును.

—౨౮౧. క. కైసేసి బిడ్డపాపలతో సందడిసేయ నొడలు తొడలుం జిరుదిం
తెసికుచంబులు మెరయంగా సుందరి ప్రాతబొమ్మగతి జూపట్టున్.

టీక. కైసేసి. అలంకరించి. బిడ్డపాపలతో సందడిసేవిని. పిల్లశిశువులతో సమ్మర్దము లేకపోవుటచేతను. ఒడలు. శరీరమున్ను. తొడలున్. ఊరువులున్ను. పిరుదుల్. నితంబమున్ను. ఇంతెసికుచంబులు. ఇంతెసి. గొప్పవైన. కుచంబులు. స్తనములున్ను. మెరయగా. ప్రకాశింపగా. సుందరి. వడ్లవానిపెండ్లాము. ప్రాతబొమ్మగతి జూపట్టున్. ప్రాతబొమ్మగతి కరగకరుగున బోసిదిద్దిన విగ్రహమువలెను. చూపట్టున్. కనుపడును.

—౨౮౨. క. చెలిచెలువు తెరువు పెసరుంబలె నానాపథికభోగపాత్రంబై వ
ర్తిలుచుండ దానిచెడుపోకలు దెలిసెం బతికిం గొంతకాలంబునకున్.

టీక. చెలిచెలువు. చెలి. వడ్లవానిపెండ్లామయొక్క. చెలువు. చక్కదనము. తెరువు పెసరుంబలె. తెరువు. మార్గములో వ్యండే. పెసరుంబలె. ముద్గలతవలెను. నానాపథికభోగపాత్రంబై. నానా. అనేకవిధములైన. పథిక. విరహులైన విటజనులయొక్క. భోగ. అనుభవమునకు. పాత్రంబై. ఆస్పదమైనట్టువంటిదై. వర్తిలుచుండ. ఉంచుండగా. దానిచెడుపోకలు. దాని. ఆవడ్లంగి యావడ్లదానియొక్క. చెడుపోకలు. దుష్టనడతలు. అనగా దుష్టమార్గములనుట. కొంతగాలంబునకున్. కొన్నిదినములకు. పతికి. దానికి మగడైన వడ్లవానికి. తెలిసెన్. తేటపడెను.

—౨౮౩. క. తెలిసి యొకనాడు వాడాలలనా తిలకంబు తలతలంబట్టుకొనన్
వలయునని తలచి పెంగలికలికిం బరికించి నిర్వికారత బలికెన్.

టీక. తెలిసియొకనాడు. తెలిసి. యాలాగున వడ్లవాడు తనభార్య జారిణియని యెరిగి. ఒకనాడు. ఒకదివసమును. వాడు. ఆవడ్లవాడు. ఆలలనాతిలకంబు. స్త్రీలలో భూషణమువలెనున్నయావడ్లదాన్ని. తలతలంబట్టుకొనవలెయునని తలచి. తలతలంబట్టుకొనవలెయునని. సిగసిగ బట్టుకొని చేయించుకోవలెనని. తలచి. మనస్సులో సంకల్పించి. పెంగలికలికిం బరికించి. పెంగలి. వివేకములేనటువంటి. కలికిన్. తనభార్యను. పరికించి. చూచి. నిర్వికారతపలికెన్. నిర్వికారత. వికారరహితమైనభావముతో. పలికెన్. మందలించెను. అనగా తాను చేయుపోవుచున్నమా

యతనభార్యకు అగుపడకుండా వ్యంగ్యభావముతో నాడెననుట.

—౨౮౪. క. ఏలినయా కేరళనరపాలుడు నాకానతిచ్చె బయనము చాలం
గాలవిళంబన మేలా వోబాలా కేళిలం దెమ్ము కంబళము సంబళమున్.

టీక. ఏలినయాకేరళనరపాలుడు. ఏలిన. పోషించుచున్నటువంటి. ఆకేరళ. నరపాలుడు. ఆకేరళదేశాధిపతియైన రాజు. చాలంగాలవిళంబనము. చాలన్. మిక్కిలిన్ని. కాలవిళంబనము. ఆలస్యమైనటువంటి. పయనము. ప్రయాణమును. నాకానతిచ్చె. నాకాజ్ఞచేసెను. ఓబాలా. ఓచిన్నదానా. కేళిల్. విలాసముతోడను. కంబళము. కంబడినిన్ని. సంబళమున్. జీవబత్తెమున్ను. తెమ్ము. తీసుకవచ్చియిమ్ము. అనిపలికెనని భావము.

—౨౮౫. క. వేరూరికి చనియెదనే దారుదినంబులకు వత్తు నద్దివసములా
ఱున్నారు జుమీ నీసంగతి జారుట నాకని నెంతో సంతోషమునన్.

టీక. వేరూరికి చని. వేరూరికి. ప్రేరుగ్రామమునకు. చని. పోయి. ఇటుకు. ఇక్కడికి. అయిదారుదినంబులకు వత్తున్. పంచషడ్దివసములకు వచ్చెదను. నాకు నీసంగతి జారుట. నీసహవాసము వీడుటవల్లను నాకు. అద్దివసములు. నేనుయిక్కడికి వచ్చేపర్యంతమైనయాదినములు. ఆర్న్నారుజుమీ. షట్ఛత దివసములుసుమీ. అనిన. ఈప్రకారోక్త ప్రకారముగా మందలించినను. యోష. ఆవడ్లవానిపెండ్లాము. సంతోషమునన్. హర్షముచేతను.

—౨౮౬. సీ. చిప్పిరువాతెర రచ్చజేయుబో వేరూరి యొసపరిగాని పల్లొత్తుగెంపు
తమిగుబ్బచంటిపాళి వముడిగ్గుబో వింత గుమ్మపిమ్మటి వ్రేలిగోరితాకు
మోముదామరతావి ముదమందుబో త్రుత్త బెజుంగుకస్తురి చుక్కబొట్టుతేటి
చిన్నారి మేనవాసించుబో ప్పెరుగంటి కలికి చుట్టుమురుమ్ము కమ్మపూత

—౨౮౭. తే. తనచెంకాటుప్ప చెక్కుటద్దమున ప్రతిఫలించుబో మారుమగని కెవ్వించురూపు.
ప్రౌఢప్రౌఢాటముం దూరు బాయుననుచు పొంగె లావణ్యసీమ వడ్లంగిభామ.

టీక. చిప్పిరువాతెర రచ్చచేయుబో వేరూరి యొసపరిగాని పల్లొత్తుకెంపు. వేరూరియొసపరిగాని. కొత్త సొగసుగానియొక్క. పల్లొత్తు. దంతక్షతము వల్లనైన. కెంపు. అరుణకాంతి. చిప్పిరువాతెర. పల్లవమువం

టినాయధరస్థలమందు. రచ్చచేయుచుబో. కులువ్రేచుచుబో. అనగా తనపతియైనవడ్లవాడు గ్రామాంతరమునకు పోగా తనమనసువచ్చినట్లెల్ల గుసగుసగానితో దంతక్షతాదులు ప్రకాశించేటట్లు రతిక్రీడసలుపవచ్చునని సంతోషించెననుట. తమిగుబ్బచంటిపాళెముదిగ్గుబోవింత. గుమ్మపిమ్మటిప్రేమగోరితాకు. వింతగుమ్మ. విటజనునియొక్క పిమ్మటిప్రేమ. కన్నికయొక్క. చిటికనవ్రేలియొక్కనుట. గోరితాకు. గోటిపోటు. అనగానఖక్షతము. తమి. మోహముచేతను. గుబ్బచంటిపాళెము. గుబ్బచంటి. వట్రువలైనస్తనముదోయియనెటి. పాళెము. గ్రామదేశమందు. డిగ్గుబో. ప్రవేశించుబో. అనగా నూతనమైనవిటునితో నాకుచములందు నఖక్షతములుగలుగునట్లుగా సురతివిలాసములతో పెలసియుండుమనుట. మోముదామరతావిముదమందుబో కెత్తుబెజుగు కస్తురిచుక్కబొట్టు తేటి. క్రొత్తబెజుగు. నూతనప్రలంజగానియొక్క. కస్తురిచుక్కబొట్టు. వర్తులాకృతి తీర్చిన మృగనాభితిలకమనెటి. తేటి. తుమ్మెద. మోముతామరదావి. నాముఖపద్మపరిమళముచేతను. ముదమందుబో. సంతోషించుబో. అనగా విటునిముఖమందు తనముఖము తనముఖమందు విటునిముఖముజేర్చి కయిజ్యోన్యానురాగముగా రతిక్రీడసలుప్రేచుచుఖమందియుండవచ్చుననుట. చిన్నారిమేనవాసించుబో పొరిగింటికలికిచుట్టమురెమ్మకమ్మపూత. పొరిగింటికలికిచుట్టము. ఇతరగృహములయందుమెలగుచుండే ప్రాణబంధువైనమగసుగానియొక్క. రెమ్మకమ్మపూత. వక్షస్థలమందు పూయబడిన గంధము. చిన్నారిమేన. చిన్నారి. ముద్దైన. మేన. నాదేహమందు. వాసించుబో. పరిమళించుబో. అనగా ప్రాణప్రియుడైనవిటగానితో పరస్పరగాఢాలింగనసౌఖ్యముగలుగునట్లుగానుండవచ్చుననుట. తనచొకాటపుచెక్కుటద్దమున ప్రతిఫలించుబో మారుమగనికెల్లమిన్నించురూపు. మారుమగని. జారునియొక్క. మిన్నించురూపు. ప్రకాశించుచుండెటువంటి సౌందర్యము. తన. నాయొక్క చొకాటపుచెక్కుటద్దమున. చొకాటపు. సుందరమైనటువంటి. చెక్కుటద్దమున. దర్పణములవంటికపోలములయందు. ప్రతిఫలించుబో. ప్రతిబింబించుబో. జారుడు నాయొక్క భవించి నిరంతరముసురతసౌఖ్యమందుదుమనుట. ప్రాతపోరాటముండరాదబాయుననుచు. ప్రాతపోరాటము. ప్రాచీనభర్తయనెడియుపద్రవము. ఉండరాదుబాయుననుచు. ఎప్పుడుండినగ్రామమును విడుచుననుచు. లావణ్యసీమ. లావణ్య. చక్కదనమునకు. సీమ. స్థానమైనటువంటి. వడ్లంగిభామ. రధకారునిపెండ్లాము. పొంగి. సంతోషించెను.

అనగా ప్రాతపోరాటమైన తనమగడుతానున్న గ్రామము విడిచిపోతే తనమనసువచ్చినట్లెల్ల కొత్తవిటులతో యధేచ్ఛముగా విహరించుచుండవచ్చునని యుత్సాహపడెననుట.

—౨౧౭. క. తలపేను పంటిసందిం। బులుకాలికేముల్లువస్త్రమునయాకకటి
స్థలితీట పాదరక్షను। శిలబోలెం బ్రాతమగడు చేటు ద్విటికిన్.

టీక. తలపేను. శిరస్సునందున్నయాకపేనున్ను. పంటిసందింబులు. దంతములనడుమతగులుకొన్నప్పుడకపేనున్ను. కాలికేముల్లు. పాదమునకునాటుకున్న కంటకమువలెనున్ను. వస్త్రమునయాక. కట్టుకున్నబట్టయందు కలిసియున్న చీరపోతువలెనున్ను. కటిస్థలితీట. రెండిగజ్జివలెనున్ను. పాదరక్షను శిలబోలెన్. చెప్పులో రాయివలెనున్ను. ప్రాతమగడు. ప్రాచీనభర్త. చేటు ద్విటికిన్. అద్విటికిన్. వ్యభిచారియైనయావడ్లదానికి. చేటుకీడు. అనగా తలపేనువలెను దాపైనయిట్లపైన చెప్పినవియెట్లా అసహ్యములో అదేలాగున ప్రాతమగడు అసహ్యమానని తనమనస్సులో తలచెననుట.

—౨౧౮. ఆ. సరసుతోడబాసి నేత్రంబు దుర్భర। వ్యాధితోడబాసియంగకంబు
కాంతినుల్లసిల్లు గతిబాసి యి। చ్ఛానురూపవృత్తినగుదునేను.

టీక. సరసుతోడబాసినేత్రంబు. సరసుతోడబాసి. నలసువదలి. నేత్రంబు. నయనమున్ను. దుర్భరవ్యాధితోడబాసియంగకంబు. దుర్భర. అతిశయమైనటువంటి. వ్యాధి. తోడ. రోగముతోడను. బాసి. యెడతెగినటువంటి. అంగకంబు అవయవమున్ను. కాంతినుల్లసిల్లుగతి. కాంతి. తేజస్సుచేతను. ఉల్లసిల్లుగతి. ప్రకాశించుచున్నవిధముననుం. వీడబాసి. ఈప్రాతమగనియెడతెగి. నేను. ఇచ్ఛానురూపవృత్తినగుదు. నా మనస్సువచ్చినప్రకారము ప్రవర్తింతును.

—౨౧౯. క. అనిమూపులుమూడైలా। లనరథకారునకు సంబళముకంబళమి
చ్చినిలిచికుమానార్తిగడలొ। కునప్పుడు పడతి పేరుకొనిపతికనియెన్.

టీక. అనిమూపులు. అని. ఇట్లాగామందలించి. మూపులుమూడై. ఒకబుజము మూడుబుజములై. అనగాన తిసంతోషించినదై. పడతి. ఆవడ్లది. లాలన. ఉపచరించుభావముచేత. రథకారునకు. తనమగనికి. సంబళముకంబళమిచ్చి నిలిచి. సంబళము. దారిబత్తెమున్ను. కంబళము. గొంగడిన్ని. ఇచ్చి. ఒసగినదై. నిలిచి. నిలువబడి. కుమానార్తి గడలొగున. కపటపుదుఃఖము విజృంభింపగా. అప్పుడు. ఆసమయమందు. పేరుకొనిపతికనియెన్. పేరుకొని. వానినామధేయమును బిలిచి. పతికనియెన్. పెనిమిటితో నిట్లనియెను.

౧౮౧. ఆ. నిక్కువముగా నూరికేగెదవె నీకు దయారహితాత్ముఁడైన రా
జెక్కడఁ గల్గె నిన్ను నొకయించుక సేపెడబాసి యుండలే
నెక్కడికేని నీపిఱుఁద నిప్పుడ వచ్చెద తోడికొంచుబొ
మ్మక్కర దీర నాహృదయ మక్కట నీవశమౌ టెఱంగవే.

టీక. నిక్కువముగా నూరికేగెదవె. నిక్కువము. నిజముగాను. ఊరికేగెదవె. గ్రామమునకుఁ బోయెదవె. దయారహితాత్ముఁడైన. కృపలేనటువంటి. రాజు. ప్రభువు. నీకెక్కడఁ గల్గె. నీకెక్కడ సంభవించెను. నిన్నునొకయించుకసేపెడబాసియుండలేను. ఒకయించుకసేపు. ఒకనిమిషమాత్రమైనాను. నిన్నెడబాసి. నిన్నువిడిచి. ఉండలేను. నివసించుటకు సహింపలేను. ఎక్కడికేని. ఏస్థలమునకైనాను. నీపిఱుఁద. నీవెంబడిని. ఇప్పుడ వచ్చెద. ఈక్షణమందే వచ్చెదను. అక్కర దీర. నీప్రయోజనము గడచేటట్లుగా. తోడికొంచుబొమ్ము. నన్ను నీతోఁ గూడా తీసుకొనిపో. అక్కట. అయ్యయో. నాహృదయము. నామనస్సు. నీవశమౌటెఱుంగవే. నీస్వాధీనమౌట తెలియవా. అనఁగా నీతోఁ గూడా నేనుండవలసినదాన్ని నామనస్సు నీవశమౌట నీవెరుఁగవా నిన్నువిడిచి క్షణమాత్రమైనా నిమిషమాత్రమైనా నియొక్కడనుండలేను నీతోఁ గూడా నేను వచ్చెదనని మాయమాటలు మాట్లాడెననుట.

౧౮౨. క. నిమిషము దివసంబై దివ|సము నెలయై మాసరంబు సంవత్సరమై
సమ యుగమై చింతించెద|రమణా భవదీయయోగరాహిత్యమునన్.

టీక. నిమిషము దివసంబై. నిమిషము. కనురెప్పపాటుమాత్రపుకాలము. దివసంబై. దినప్రమాణమైనదై. దివసము. దినమాత్రమైనకాలము. నెలయై. ఒకమాసమైనటువంటిదై. మాసరంబు. ఒకమాసము. సంవత్సరమై. ఒకయేడై. సమ. ఒకసంవత్సరము. యుగమై. కృతత్రేతాదియుగములలో నొకటియై. అనఁగా నొక నిమిషము యుగప్రమాణకాలముగా గలదాన్నైయై. రమణా. ఓమనోహరుఁడైన పురుషుఁడా. భవదీయయోగరాహిత్యమునన్. భవదీయ. నీసంబంధమైన. యోగ. సంయోగము యొక్క. రాహిత్యమునన్. లేకపోవుటచేతను. అనఁగా నీతోఁ గూడియుండకపోవుటచేతననుట. చింతించెద. ఈప్రకారము తలచెదను. అనఁగా నీతోఁ గూడియుండుట లేకపోవుటచేతను నిమిషమాత్రకాలము నొకయుగముగా తలచెదననుట.

౧౮౩. ఆ. ఈచెలు వీకళావిభవ మీగుణ మీకమనీయ విగ్రహం
బీచతురత్వ మీగరిమ యేమగవారికి లేదు చూచితిం
జూచితి ప్రాణనాథ నినుఁ జూచిన కన్నుల కాలతాంతనా
రాచుఁడు బట్టఁ డీవె మగరాజవు నీవె నిక్కమింతయున్.

టీక. ఆవన్నెలాడి తనమగనితో మందలించుచున్నదియెట్లంటే. ప్రాణనాథ. ఓనాజీవితేశ్వరుఁడా. ఈచెలువు. నీయొక్క చక్కదనమున్ను. ఈకళావిభవము. నీయొక్క లావణ్యసంపత్తియున్ను. ఈగుణము. ఈసుగుణమున్ను. ఈకమనీయ విగ్రహంబు. ఈలాగున మనోహరమైన శరీరమున్ను. ఈచతురత్వము. ఇటువంటి సామర్థ్యమున్ను. ఈగరిమ. ఏతాదృశమైనటువంటి గురుత్వమున్ను. ఏమగవారికి. ఏటువంటి పురుషులకున్ను. లేదు. కల్గియుండుటకానము. చూచితింజూచితి. తేస్సగా గనుగొంటిని. ఆదరార్థోక్తిః. నినుఁజూచిన కన్నులకు. నిన్నవలోకించిన నేత్రములకు. అలతాంతనారాచుఁడు బట్టఁడు. అలతాంతనారాచుఁడు. ఆమన్మథుఁడును. పట్టఁడు. చూడయోగ్యుఁడు కాఁడు. ఈవె మగరాజవు. నీవే పురుషులలో శ్రేష్ఠుఁడవు. ఓజవు. నీవె తగిన విధము కలవాఁడవు. నిక్కమింతయున్. ఇంతయున్. నేను చెప్పినయీవిధమంతయున్ను. నిక్కము. సత్యము. అనఁగా నాప్రాణనాథుఁడవైన యోమనోహరుఁడా నీచక్కదనము నీసుగుణము నీకళావిలాసము నీమనోహరదేహసౌష్ఠవంబు మొదలైనవి యేపురుషులయందుఁ జూచినా లేదని తనమగని మాయమాటలచేతఁ గానియాడెననుట.

౧౮౪. ఆ. కేవలసాధనంబు లిరుగేల వహించి నటించు నమ్మహో
భావజునట్లు యుక్తిట్టు లిబాడిసేయుంగు నీవె మామకీ
నావసథంబునన్ మెలఁగ నచ్చెరచాడ్పున గన్నులార్పకిం
పావహలంగజూతు దరహాసపరిస్ఫురితాననాబ్జనై.

టీక. కేవలసాధనంబు లిరుగేల వహించి నటించు నమ్మహోభావజునట్లు. కేవల. ముఖ్యములైనటువంటి. సాధనంబులు. ఆయుధములను. ఇరుగేల. రెండుహస్తములచేతను. వహించి. ధరించి. నటించు. నృత్యముజేయుచున్నటువంటి. అమ్మహోభావజునట్లు. మహాత్ముఁడైన యామన్మథుని వలెనె. ఆకృట్టులిబాడిసేయుంగాని. ఇక్కృట్టులి. లో

హామయమైన శంకులనున్న. బాడిసెయును. కొయ్యలు చెక్కే ఆయుధములు నున్న. కొని. చెఱని. అనఁగా వహించిరు నుటు. నీవు మామకీనావసథంబున కేమిలక. నీవు నా గృహమందు సంచరించుచుండఁగా. ప్రచురచాటువన. ప్రస్ఫురసవిసే. కన్నులార్పక. రెప్పలు వేయక. దరహాసపరిస్ఫురితాననాబ్జనై. దరహాస. చిరునవ్వుచేత. పరిస్ఫురిత. మిక్కిలి ప్రకాశింపఁబడినటువంటి. ఆననాబ్జనై. పద్మమువంటి ముఖము గలదానవై. ఇంపొదవిపాలంగ. ఇంపు. ఒప్పిదము. ఒదవిపాలంగ. ఆవహింపఁగా. చూతు. నిన్నుఁ గనుగొందును. అనఁగా కండ్లారనిన్ను వీక్షింతుననుట.

—౨౯౪॥ క॥ విడిగలమానికెముం బుత్తడితోడం గూర్చినట్లు తనతో నిసుమం
పడరం గూర్చిన బ్రహ్మకు। దడయక చెయ్యెత్తి మ్రొక్కుదము ప్రాణేశా॥

టీక. ప్రాణేశా. ఓ జీవితేశ్వరుఁడా. విడిగలమానికెముం బుత్తడితోడం గూర్చినట్లు. విడిగల. స్వచ్ఛమైన. మానికముగ. మాణిక్యమును. పుత్తడితోడం గూర్చినట్లు. బంగారుతో పొదిగించినట్లు. తనతో నిసుమం పడరం గూర్చిన. తనతో. నాతో. నిసుమం పడరం గూర్చిన. నిన్నుయోగ్యము ఘటించినట్టువంటి. బ్రహ్మకు. హిరణ్యగర్భునకు తడయక. ఆలస్యము చేయక. చెయ్యెత్తిమ్రొక్కుదము. హస్తములు పైకెత్తి నమస్కరింతాము. అనఁగా మనలయొప్పైన చెప్పిన ప్రకారము నిర్మించిన బ్రహ్మకు మనము నమస్కారము చేయుదము అనుట.

—౨౯౫॥ క॥ తడసినజుత్తున్నడిదిక్కడికెత్తమ్మనుచు మ్రుచ్చు కన్నీరులుకం
బుడిబుడియేడ్పులతో నప్పడమాయలపోర్కు మగనివీట్కొలుప్పెటయును॥

టీక. తడసిన. ఆలస్యము చేసినట్లాయెనా. చత్తునే. చనిపోదును. పడినిక్కడికెత్తమ్మనుచు. పడిని. శీఘ్రముగా. ఇక్కడికెత్తమ్మనుచు. ఈస్థలమునకు రమ్మనిపలుకుచున్న. అనఁగా శీఘ్రముగానే నున్నయీస్థలమునకు రమ్మనుచు పలుకుచున్నదనుట. మ్రుచ్చు కన్నీరులుకన్. అసత్యనేత్రబాష్పములు ఉప్పొంగఁగా. బుడిబుడియేడ్పులతో. తాళితాళిచేసేటియోడనములతో. అప్పుడమాయలపోర్కు. మాయాపిశేషములకు ఆస్పదమైనట్టి యాపడ్డది. మగనివీట్కొలుప్పెటయును. తనపతిని పంపించఁగా.

—౨౯౬॥ ఉ॥ వంచనచేసివాడు తలవాకిలి వెల్వడిపోయి పోయియ
స్తాంచలకుంజకోటరమునందినుడీగిన టక్కుబెట్టియూ.

ముంచిన చీకటిన్ ముసలి ముచ్చువెసంజొరబారియింటిలో
మంచముక్రిందదూరుకొని మానవమైక్రొన్నియుండె నత్తరిన్॥

టీక. వంచనచేసివాడు తలవాకిలి వెల్వడిపోయిపోయి. వాడు. ఆవడ్లవాడు. వంచనచేసి. మాయచేసి. తలవాకిలి వెల్వడి. ప్రహరిద్వారముదాటి. పోయిపోయి. చనిచని. అస్తాంచలకుంజకోటరమునందినుడీగిన. అస్త. అస్తపర్వతముయొక్క. అంచల. అగ్రమందలి. కుంజ. పొదరిండ్లయొక్క. కోటరమునందు. తొఱటయందు. ఇనుఁడు. సూర్యుఁడు. ఈగిన. దాగిన. అనఁగా సూర్యుఁడస్తాద్రిచేరఁగాననుట. టక్కుబెట్టి. మాయచేసి. ఆ ముంచినచీకటిన్. లోకము నావరించిన యంధకారమందు. ముసలి. తిరిగినవాఁడై. ఇంటిలో. గృహములోనికి. మ్రుచ్చువలెన్. దొంగవాడివలెనె చొరబారి. ప్రవేశించి. మంచముక్రిందదూరుకొని. పర్యంకాంధఃప్రదేశమునందు ప్రవేశించినవాఁడై. మానము గైకొనియుండె. మాటలాడకయున్నవాఁడాయెను. అత్తరిన్. ఆసమయమందు.

—౨౯౭॥ ఆ॥ జలములాడిమేనకలపంబు బూసి యొప్పులుంబచలువవలిపెచీరగట్టి
ముడిచికుడిచి విడెంబు సేయుచు మొదలింటి యామమైనయదనెరింగి.

టీక. ఒప్పులుంబ. ఆవడ్లది. జలములాడి. స్నానముచేసి. మేన. శరీరమందు. కలపంబుబూసి. పరిమళయుక్తమైన గంధము నులేపనముచేసి. చలువవలిపె చీరగట్టి. సన్నపుధౌతవస్త్రము ధరించి. ముడిచి. కొప్పులో పూవుదండలు ధరించి. కుడిచి. భోజనము చేసి. విడెంబు సేయుచు. తాంబూలము సేయుచున్న. మొదలియామమైన. మొదటిజాము గతమైనను. అదనెరింగి. సమయము తెలిసి.

—౨౯౮॥ ఉ॥ ఆతెలిగంటి కంటికెనెరసైనవిఘ్నుం డరిగెన్నిరంకుశ
ప్రీతిరమింపవచ్చు విటునిల్లుకునీవనిద్రోవ దూతియై
రీతిరిజోయిచీరనగరింపెరపద్యముసుంగున్నరిసం
జాతకుతాహాలుండగుచు జారుడు దప్పుదనంబు జేరఁగన్.

టీక. ఆతెలిగంటి. ఆపడ్డది. కంటికెనెరసైనవిఘ్నుం డరిగెన్. నేత్రమునకు నలుసువలెనే యుండెటి మగడుపోయెను. నిరంకుశప్రీతిరమింపవచ్చు. నిరంకుశప్రీతి. నిరంకుశ. అడ్డములేనటువంటి. ప్రీతి. ప్రియముతోడను.

రమింపవచ్చు. క్రీడింపవచ్చునను. ఇటు చిట్టిముట్టి పనిదొరవ. దూతికను గూర్చి నీవు జారు దెమ్మని పంపగా. దూతి. కుంటెనకత్తె. ఆరేతిరి బోయి చీర. ఆరాత్రి యేగి జారుని పిలువగా ... విటుడు. నగరికి. పట్టణమందు. పెర పద్దె. సందు మార్గమందు. ముసుంగిడుకొని. అవకుంఠనము వేసుకొని. సంజాతకుతూహలుండగుచు. సంజాత. పుట్టినటువంటి. కుతూహలుండగుచు. సంతోషము కలవాడగుచున్న. తత్సదనంబు జేరగన్. తత్. ఆవద్దదాని యొక్క. సదనంబు. గృహమును. చేరగన్. ప్రవేశింపగను.

— ౨౯౦. ఆ. కొల్లమూయ దుద్దుగొంగడి బరచిన మంచమునకు నౌత్సుకముగని గొనుచు
కులుకునడల నేగి కూర్చుండె దాని క్రిందు రిగి మగడుదాసు టెరుగలేక.

టీక. కొల్లమూయ దుద్దుగొంగడి బరచిన. కొల్లమూయ. ఉటాంగములు మునిగియుండెటట్లుగా. దుద్దుగొంగడి బరచిన. జముటకంబడి విస్తృతము జేసినటువంటి. మంచమునకు. పర్యంకమునకు. ఔత్సుకముగని గొనుచు. సుగమగా నీసుకొని. కులుకునడలనేగి. సొగసైన గమనవిశేషములతో పోయి. మగడు. తనభర్త. దానిక్రింద ఆమంచము కిందను. ఒరగి. ఒదుగుకొని. దాసుటెరుగలేక. అణుగుపడకయుండుటను తెలుసుకోలేక. కూర్చుండె. మంచముమీద కూర్చున్నదాయెను.

— ౨౯౧. చ. పులకపుటీతానురూపదృఢబంధము మందరమోదక్వేళ్లా
రవముకటికపోలముకుర స్తనదృష్టనఖక్షతంబు కై
తవపరిహాసభాషిత మతాంతచపేటము ప్రాప్తలజ్జము
ప్రవదుపగూహముల్లసిలె సంగము బిద్దరకున్నిరాంధ్యమై.

టీక. పులకపుటీతానురూప దృఢబంధము. పులకపుటీత. పెన్నగా పొందింపబడినటువంటిన్ని. అనురూప. అన్యోన్యులకు యోగ్యముగా నైనటువంటిన్ని. దృఢ. గాఢముగా నైనటువంటి. బంధము. అనేకవిధములైన నాగరికాది బంధములు కలిగినటువంటిన్ని. అమందర మోదక్వేళ్లారవము. అమందర. మందముగాని. మోదక్వేళ. సంతోషముచేత జేయుచున్న. గళారవము. కంఠధ్వని కలిగినటువంటిన్ని. అనగా రతికూజితములైన మణితములు కలదనుట. కటికపోలముకుర స్తనదృష్టనఖక్షతంబు. కటి. పిరుదండు. కపోలముకుర. అద్దమువంటి చెక్కిళ్లయందు. స్తన. కుచములందు. దృష్ట. కనుబడుచున్నటువంటి. నఖక్షతంబు. గోటిమొక్కులు గలిగినటువంటిన్ని. బాహ్యరతికా

లమందు జఘనప్రదేశమందున్ను చెక్కిళ్లయందు కుచములయందు గోటిగిచ్చులు కలగజేసెడికళ శాస్త్రప్రసిద్ధమైను. అకైతవ పరిహాసభాషితము. అకైతవ. కపటరహితముగు నట్లుగాను. పరిహాసభాషితము. నవ్వులమాటలు కలిగినటువంటిన్ని. రతిక్రీడయందు పరిహాసభాషణములు కామశాస్త్రప్రసిద్ధము. అతాంతచపేటము. అతాంత. అలసటలేనట్లుగా. చపేటము. చెంపలువాయించడము కలిగినటువంటిన్ని. అప్రాప్తలజ్జము. అప్రాప్త. పొగొట్టబడినటువంటి. లజ్జము. సిగ్గు కలిగినటువంటిన్ని. రతికాలమందు స్త్రీపురుషులకు సిగ్గు విడుచుట శాస్త్రప్రసిద్ధము. అప్రవదుపగూహము. అప్రవత్. జారనటువంటి. ఉపగూహము. ఆగాఢాలింగనము కలిగినటువంటి. సంగమము. సంభోగము. నిరాంధ్యమై. నివారింపబడనిదియై. ఇద్దరికిన్ని ఆవద్దదానికి దానిసొగసుగాడికిన్ని. ఉల్లసిలె. ప్రకాశించెను.

— ౨౯౨. క. సాధీయశ్శతధారాసాధారణ యురశిఖర నిశాతనయుంబుల్
సాధింపగ రతినాధాయోధన సాధనములయ్యె యువయువతులకున్.

టీక. సాధీయశ్శతధారాసాధారణ యురశిఖర నిశాతనయుంబుల్. సాధీయః. అతిశయముగాను. శతధార. వజ్రాయుధము వలెనె. అసాధారణ. అసమానమైనటువంటి. యుర. తీక్ష్ణము గలిగినటువంటి. శిఖర. అగ్రములు కలిగినటువంటిన్ని. నిశాత. వాడియయిన. నయుంబుల్. గోళ్లు. యువయువతులకున్. యువ. ప్రాయము గల జారునికిన్ని. యువతులకున్. ప్రాయముగల వద్దదానికిన్ని. సాధింపగ. రతికార్యము నెరవేర్చుకొరకు. రతినాధాయోధన సాధనములయ్యె. రతినాధాయోధన. మన్మధకలహమునకు. సాధనములయ్యె. ఆయుధములాయెను. రతికాలమందు స్త్రీపురుషులు పరస్పరముగా గోళ్లచేత చెక్కులు పక్కలు మొదలైన స్థలములను గ్రచ్చేది ప్రసిద్ధము.

— ౨౯౩. క. అసతియు నుపపతియును నిజ వసతింజెలరేగి యిట్లు వారణగాఢో
ల్లసనమున బెనగుడు సికిలి వసనచ్ఛేలికాలుము గది వస్నైరయుటయున్.

టీక. అసతియు. జారకాంతయైనట్టి వద్దదానిపెండ్లాముయున్న. ఉపపతియును. జారుడైనదానిసొగసుగాడున్ను. నిజవసతిం జెలరేగి. నిజ. స్వకీయమైన. వసతిన్. గృహమందు. చెలరేగి. విజృంభించి. ఇట్లు. ఈ ప్రకారము చెప్పినప్రకారము. అవారణగాఢోల్లసనమున బెనగ. అవారణ. నివారింపగూడనటువంటి. గాఢ. దృఢమైనటు-

వంటి. ఉల్లాసనమున. వేడుకచేతను. పనగ. సంభోగము చేయుచుండగా. దుసికిలి. జారి. పెస. శీఘ్రముగా. అప్పేలి కాలు. ఆ వద్దాని పాదము. మగని. దానిపతియొక్క. వన్నెరంబు తంయుఁ. పిప్పితగులు వయ్యును. అనగా తనకాలుమ గని పిప్పితగులగా ననుట.

—౯౪. క. విటచెదకంయుద్ధరిత్రీ । కటిమదిలో నిశ్చయించి కనలుననిచి
కటిసెక్కటి నిక్కడికం । కటిక్రిందికి వచ్చె గట్టిగా మగడనుచుఁ.

టీక. విటచెదక. ధైర్యము విడవక. అద్ధరిత్రీ కటి. భూఖపతెను విప్పలమ్మైన కటిప్రదేశము కల్గినయరావద్దది. మగడు. తనపతి కనుఁగొనక. కోపము చేతను. ఈ చీకటి. ఈ తిమిరములోను. ఒక్కటి. వంటరిగాను. ఇక్కడికంకటిక్రిందికి. ఇక్కడనుండేమం చముదిగువకు. గట్టిగా. ద్రుఢముగా. వచ్చె. పెతెంచెను. అనుచుఁ. అనుకుంచుచు. మదిలో. తనమనస్సులో. నిశ్చయించె. నిర్ణయము చేసెను. అనగా యీ చీకటిలో యిక్కడనుండే మంచముక్రిందికి మరెవ్వఁడురాఁడు. నామగఁడే గట్టిగా వచ్చినాడని ఆ సమయమందు ధైర్యము చెడక తనమనస్సులో నిశ్చయించినదాయెనని భావము.

—౯౫. క. రతిద్రప్తిబెందియయ్యె పతి । పతినాథింజూచి పలికె పద్మముఖి నీ
పతిరతిలో నారతిలో । మతిదలపగ నీకు ప్రియతమం బెయ్యదియో.

టీక. అయ్యెపపతి. ఆ జారుడు. రతిద్రప్తిబెందె. సంభోగక్రీడచేతను తనివిజెందె. నాథిజూచి పలికె. ఆ వద్దా నికనుగాని సంభాషించెను. పద్మముఖీ. ఓకమలము వంటి ముఖము గలపడుచా. నీ పతిరతిలో. నీ మగడుచేసే సంభోగక్రీడలో. నారతిలో. నేను చేసే సంభోగక్రీడలోను. మతిదలపగ. నీమనస్సులో విచారింపగాను. నీ కు ప్రియతమంబెయ్యదియో. నీకిష్టమైనది యెవని రతి సంభోగమో.

—౯౬. క. పౌరార్పక నిక్కము జెప్పు । మా రామా ప్రేమ ననినదివా నిదేసం
గూరి విగళిగింయు నలరధ్వ కారమనో రంజకంబుగా నిట్లనియెఁ.

టీక. రామా. ఓవద్దంగి భామా. పౌరార్పక. నేనడిగితినని కలవరింపక. అనగా నేనడిగినానని మూలొగపిల్లపో రు పొమ్మానిచినట్లు చెప్పకను. ప్రేమఁ. ప్రీతిచేతను. నిక్కము జెప్పుమా. నిజముగా పల్కుమా. అనినఁ. జారు డుయీప్రకారము మందలింపగా. అది వానిదెసఁ. అది. ఆ వద్దది. వానిదెసఁ. వానియందు. కూరిమి

గళిగియుఁ. ప్రియముండిన్ని. అలరధ్వకారమనోరంజకంబుగా నిట్లనియెఁ. అలరధ్వకార. ఆ మంచముక్రిందనుండే తన మగడైనవద్దానికి. మనోరంజకంబుగా. చిత్తసంతోషమయ్యేటట్లుగా. ఇట్లనియెఁ. ఈ ప్రకారముగా పలికెను.

—౯౭. మ. ప్రతిప్రాణేశురహస్యకేళికిదలంప న్నాక్షరోచ్చారణ
స్థితియుంగుంగుపసిండిగాదెయదినా తింబ్రీతిదేలింపగా
కతివారాగతుడై విరక్తుడురలంగా జారుజారుండిసీ
సతమే చెప్పకువాని తోడ రతి నిస్సారంబురా జాస్యకుఁ.

టీక. ప్రాణేశు. మగనియొక్క. రహస్యకేళికి. రతిక్రీడకు. ప్రతి. సమానము. తలంపఁ. విచారింపగా. నాక్షరోచ్చారణ స్థితి. ఒకవర్ణమైనా పలుకకూడనిది. అనగా పతిరహస్యకేళికిదీటు లేదనుట. అది. అట్లదిటులేని మగని రతికేళి. నా తింబ్రీతిదేలింపగా. నాతిఁ. స్త్రీని. ప్రీతిఁ. ప్రియముచేత. తేలింపగా. సంతోషింపజేసే కొరకు. పుంగుంగుపసిండిగా దె. పుండరిచెరగు బంగారము కాదా. అనగా పుండరిభాగపు తెంగు బంగారమనుట. యదార్థముగా తనప తిచేత జెందబడినరతి స్త్రీకి సంతోషకారణమైనదనుట. జారుండు. విటుడు. కతివారాగతుడై. కొన్నిదినములు వచ్చినవాడై. విరక్తుడురలఁ. అనాసక్తి పుట్టగా. వైరాగ్యమనుట. జారు. రాకపోవును. ఇసీ. జారుని తోటి పొందు నిందితము. రాజాస్యకుఁ. స్త్రీకి. వానితోటి రతి. ఆ జారపురుషుని తోనైన సంభోగక్రీడ. నిస్సారంబు. నీచమైనది. అనగా రుచికరముగానిదనుట. సతమే చెప్పకు. శాశ్వతము గాదుగదా ఆ మాటవచింపకుము అని మందలించుటు.

—౯౮. క. ఇదియేటి మాటయిలా । వదరదుని నునినెవరుంగవా నారమణుం
డుదధి చిరుపడియవీవ । ల్లదినేననకు నాతెలియదా నీమదికిఁ.

టీక. ఇదియేటిమాట. ఇదెంతయొక్కడిపలుకు. అనగా నీవ్వేయ్యాపైన చెప్పినప్రకారముగా నాతో మందలించుట యెక్కడి మాటయనితిరస్కరించుట. ఏలా వదరెదు. ఎందుకుయీలాగున వేపెపదవు. నినునెవరుంగవా. నిన్ననె వ్వేతెలియదా. నారమణుడుదధి. నారమణుడు. నాభర్త. ఉదధి. సముద్రము. ఈవు. నీవు. చిరుపడియవు. నీళ్లు కొంచముగానిలిచియుండే చిన్న గుంటవు. అల్లదినేననకున్న. అట్లానెక్కువతక్కువగాయుండడము

నేనుచెప్పకయుండినను. నీమదికిన్. నీమనస్సునకు. తెలియదా. గోచరముగాదా. అనఁగా మనసెరుఁగదా యనుట

౨౯౯. క. రోఁతనినువంటి మానిసి, కోఁతికి నాముఁగనిఁ బేరుకొనఁ జక్కెరకున్
చేతికి గలవాసి జుమీ, తాఁతాళము గాదు నీకు ఘనుఁడా తండున్॥

టీక. రోఁత. అసహ్యము. నినువంటిమానిసి కోఁతికి. నీవంటి మనుష్యమర్కటము తోడను. నాముఁగని పేరుకొనన్. నాభర్తను స్తోత్రము చేయుట. చక్కెరకున్. ఖండశర్కరకున్ను. చేతికి. చేదైన వస్తువునకు. గలవాసి సుమీ. ఏలాగుంటెను [illegible] కలదో ఆలాగు చూడుమీ. నీకు. ఘనుఁడా తండున్. శ్రేష్ఠుఁడైనవాఁడు నాముగఁడు. తాఁతాళముగాదు. కోపముచేత పల్కుటగాదు. అనఁగా నీకన్నా నాభర్త ఉత్తముఁడని మందలించుట.

౩౦౦. ఆ. ఒండనేల నాముగని యెుద్ధరించుట యింద్రభోగమ్మె
యుండునయో యనుంగుమగఁడూరికిఁ బోవ్వటరింగి యొంటిని
ట్లుండఁగవచ్చి పట్టుకొనియె రోరి దురాత్మక సిగ్గుఁగుంటెవే
రెండయుబోనావె వేఁడిపుట్టియుంపదె నాకిటువంటికూటముల్॥

టీక. ఒండనేల. ఈలాగని యొకమాట చెప్పవలసినదేమి. అనఁగా దీనితో యేమి చెప్పఁబనియేదనుట. నాముగని యుద్ధరించుట. నాపెనిమిటి తోరతిక్రీడ సలుపుట. ఇంద్రభోగమ్మె యుండున్. పురందరుని సుఖమ్మై యుండును. అయో. అయ్యో. అనుంగుమగఁడూరికి బోవ్వటరింగి. అనుంగుమగఁడు. ప్రియమ్మైన నాపెనిమిటి. ఊరికి బోవ్వటరింగి. ఊరికి. గ్రామాంతరమునకు. పోవ్వటరింగి. అరుగుటను తెలిసి. ఒంటినిట్లుండఁగవచ్చి. ఈప్రకారము వంటరిగానుండఁగా నాయింటికేతెంచి. పట్టుకొని. బలాత్కారముగా గ్రహించి. ఓరి దురాత్మక. ఓరిపాపాత్ముఁడా. సిగ్గుగుంటి. నాలజ్జ తీసుకుంటివి. నాకిటువంటికూటముల్. ఈప్రకారముగానైన సంభోగముచేత నాకు. పెరెండయుబోనావె. ప్రచండమ్మైనయెండ తపముచేతను వేఁడిను. వేఁడిపుట్టియుంపదె. తాపమును పొందింపదా. ఎండ యేలాగున తాపమును పొందించునో ఆదేప్రకారము నీచేత బలాత్కారముగా చేయఁబడిన సంభోగము నాకు మహాతాపమును పొందించుచున్నదనుట.

౩౦౧. ఉ. రాచపనుల్ వహించి వలరాచకుమారుని వంటి దేవ్వఁడ

యొయ్యసని గాళ్లతో నరిగె నూరికి నెప్పుఁడు వచ్చువాఁడొకో
లేఁచవిగాదు కండ్లు పెకలింపుచునున్నవి ప్రాణవల్లభుం
జూచినదాఁక నెట్లు నిలుచుం దనువెట్లు సహించియుండుదున్॥

టీక. రాచపనుల్ వహించి. రాజకార్యములను భరించి. వలరాచకుమారుని వంటి దేవ్వఁడు. మన్మథుని వంటి నామగఁడు. ఆరెహ్వా. అయ్యయో. ఊరికి. గ్రామాంతరమునకు. చనికాళ్లతో నరిగె. పాదరక్షలులేక వట్టిపాదములతో పోయెను. ఎప్పుడు. ఏసమయమందు. వచ్చువాఁడు. ఏతెంచునో. లేఁ. లెమ్ములెమ్ము. చవిగాదు. రుచిగాదు. అనఁగా నీతో చవిగాదనుట. ప్రాణవల్లభున్. నాజీవితేశ్వరున్ని. చూచినదాఁక. కన్నులఁ గనుంగొనే పర్యంతమున్ను. కండ్లు పెకలింపుచునున్నవి. నయనములు పెళ్లగింపుచున్నవి. ఎట్లు నిలుచుందనువు. తనువు దేహము. ఎట్లు నిలుచున్. ఏప్రకారము వుండేది. అనఁగా నాముగని కన్నులఁ జూడక పోయినట్లాయెను నాదేహము నిలువదని తాత్పర్యము. ఎట్లు సహించియుండుదున్. ఆతని వేసందున తద్విరహభావమును నేనేప్రకారము ఓర్చెదను. అనఁగా విరహతాపముచేత తాళననుట.

౩౦౨. శా. కాయంబెక్కడనుండెనేమి వనితాకందర్పు ప్రాణేశ్వరుం
బాయంజాలవు ప్రాణముల్ మనసు రుబ్బారూళ్లుగాఁ జేయుటం
దాయుర్వచ్చుఁగదా పయోధరములంటంగా గిటంజొక్కియా
చాయంబైకొని చెక్కుసొక్కి రతిరాజ్యశ్రీలఁ దేలింపుదున్॥

టీక. కాయంబెక్కడనుండెనేమి. కాయంబు. నాదేహము. ఎక్కడనుండెనేమి. ఎచ్చోటనుండెనేమి. అనఁగా నాదేహము దూరముగానుంటెనేమి. అట్లాగాయున్నప్పటికిన్ని. వనితాకందర్పుప్రాణేశ్వరున్. వనితా. స్త్రీజనమునకు కందర్పు. మన్మథప్రాయుఁడైనటువంటి. ప్రాణేశ్వరున్. నాభర్తను. ప్రాణముల్. నాయసువులు. పాయంజాలవు. వదలసమర్థములుగావు. అనఁగా నాప్రాణములు నాభర్తయందే వ్యాపించుచుండుననుట. మనసు రుబ్బారూళ్లగాఁజేయుటన్. చిత్తమును సంతోషపెట్టుచున్నందుచేత. పయోధరములు. కుచములు. అంటన్. నాముగని రొమ్మున నాటెటట్లుగాను. గాఢగిటఁజొక్కి. నారొమ్మున పొందించుకొని. దాయుర్వచ్చుఁగదా. కదియవచ్చుఁగ

దా. అనగా గాఢాలింగనము చేసుకొనవచ్చునుగదా యనునుట. ఆచార్యా. ఆప్రకారముగానే. పైకొని. ప్రేంభా వరతిక్రియా శక్తిచేతనతనికి మోదిపై. చెక్కునొక్కి. కపోలములు ముద్దుబెట్టుకొని. రతిరాజ్యశ్రీల. రతి. సురతసంబంధములైన. రాజ్యశ్రీల. దొరతనపు సంపదలచేతను. తేలింపుదుర్. ఆశ్లేషింగజేతును.

౩౦౩. చ. అగునగు భైసిమాలి చితిసంచు విజృంభణవృత్తి నిద్దిరిం
సెగయుదిమాటలంజెవులజూడకనైచినదానగాననా
మగనికి నిన్నువంటి కురుమాలినమానిసులేడ భర్తతో
డెగియుదత్తుబ్బినన్ బ్రతికితే మనియ్యెదు పస్సైసుఖించెదర్.

టీక. అగునగు. ఔనౌనని. అనగా అట్లాగేననుట. భైసిమాలి చితిసంచు. సిగ్గుతీసుకెంటి ననుచు. విజృంభణవృత్తి. విజృంభణా ప్రకటితమైన. వృత్తి. వ్యాపారముచేతను. అనగా విర్రవీగుటచేతననుట. ఇట్టిదిర్. ఈరీతిగాను. సెగయుదిమాటలర్. సవిరించి పలుకులచేత. చెవ్వులజూడకు. కర్ణములను కాల్చుకుము. నైచినదానగాను. నీమాటను సహించినదాన్నిగాను. నా మగనికి. నా భర్తకు. నిన్నువంటి. నీవంటి. కురుమాలిన. నీచులైనట్టువంటి. మానిసులు. మనుష్యులు. ఈడ. జోడా. నీవంటి నీచమనుష్యులు నా మగనితో సరిరారనుట. తెప్పిరేర్. నా భర్తమృతిజెందినను. భర్తతో డెగియుద. మగనితో కూడా మృతిజెందెదను. బ్రతికిత. నామగడు జీవించియుంటె. మది. నేనును బ్రతికి. ఐదువనై. సువాసినినై. పుత్తైదువనై యనుట. సుఖించెదర్. భోగమును పొందియుండెదను. అనగా తాను రంకులాడియై జారునితో సంతోషముగా సంభోగము చేయుచుండగా పతి పరోక్షముతో జారుడు తనతో తన రతివిలాసము మేలో నీమగని రతివిలాసము మేలో చెప్పుమనగా తన కాలు మంచము క్రిందజేరియున్న వానితాకినందున తన మంచము క్రింద వున్నవాడు తన మగడని నిశ్చయించి తన మగనికి నన్నునకు సంతోషము జేసెకాక రకుమాయలు బన్ని యాప్రకారముగాలంజకానితో మంచలించేసము యమందు తనమగనికి తనయందు అత్యాదార్శముగా పాతివ్రత్యముగలదనితోచెట్టుగా నేయూ వద్దది సంభాషించెననుట.

౩౦౪. చ. అనుతనుమధ్య భాషితములారథకారుడు సాదరంబుగా
వినియిది నాయెడం బ్రణయవిశ్రుతమానటుగాకయుండినన్
నను నను కూలుడంచుసుపనాధ్యుని తోడ శతాననంబులర్
వినుతియొనర్చునే పరిభవింపక చంపకనాసమెచ్చితిర్.

టీక. అనుతనుమధ్య. అట్లాపల్కుచున్న స్త్రీభార్యయొక్క. భాషితములు. మాటలను. ఆరథకారుడు. ఆవడ్లవాడు సాదరంబుగావిని. ఆదరణతోకూడుకున్నట్లుగా నాకర్ణించి. ఇది నాయెడర్. ఈ చెలి నాయందు. ప్రణయవిశ్రుతమానను. ప్రణయము ప్రేమచేతను. విశ్రుతయాను. ఖ్యాతిబొందబడ్డదియగును. అటుగాకయుండినర్. అట్లా ప్రేమలేనిదైనట్లైతే. నను నను కూలుడంచుర్. నన్నుయిష్టుడైన నాయకుడన్నిగా. అహనాధ్యునితోడ. విటునితోడను. పరిభవింపక. తిరస్కరింపక. శతాననంబులర్. నూరుముఖములచేతను. అనగా బహువిధములను. వినుతియొనర్చునే. స్తోత్రము జేసునా. చంపకనాసమెచ్చితిర్. సంపగిపువ్వువంటి నాసికకలిగినయా చెలిని శ్లాఘిస్తిని. యిపట్టున చంపకమానిపెచ్చితిర్. అని పాఠాంతరము న్యాయయుక్తముగా నేయున్నది.

౩౦౫. ఉ. ఏను బ్రవాసినై తిరిగియింతటనంతటునింటవారుదా
సైనితెరంగుగన్గొనిచలింపక వీడిలుజొచ్చియుద్ధతుం
డైనిలుపోపలేక కదియంబడ కూరతలూరూతలంచుల
జ్జానిధిగాన మెత్తబడి సాధ్వి రతిస్థితి కూర్చుండెడిర్.

టీక. ఏను బ్రవాసినై తిరిగి. నేను దేశాంతరము పోయి తెలిసి. ఇంతటనంతట. ఇవతలావతలా. ఇంటవారుదార్లనితెరంగుగన్గొని. క్రీవామంచుపవాయునైన యితరజనులు ఏనివిధము జూచి. చలింపక. జడియక. వీడిలుజొచ్చి. ఈ విటుడు గృహము ప్రవేశించి. ఉద్ధతుండై. గర్వితుడై. నిలుపోపలేక. మదనోద్రేకముచేత నిలుపలేక. కదియంబడ. బాధబడగానే. కూతలూరూతలంచు. అరచినట్లైతే వీరు వారు వినుటయు సహ్యమని. లజ్జానిధిగాన. సిగ్గుగలదిగనుక. మెత్తబడి. మార్దవము జెంది. అనగా ననుకూలించి. సాధ్వి. పతివ్రతయైన-

యానాభార్య. రతిస్థితి కూరకుండెడిఁ. సురతక్రీడఁజేసుటకు యొప్పి తూష్ణీంభూతురాలైయున్నది.

౩౦౬. ఉ. చిక్కితి విటచేతను దోసంయుట సిగ్గుల చేటు పొందులఁ
జొక్కక వేగ నివ్విటల జూడడు ముచ్చిలి పట్టెదేర్పకున్నవి
డుక్కన నేమి సేయుదు భయాదయమయ్యెడునంచు నూడియా
చక్కని ముద్దుగుమ్మ సరసప్రియభాషల నింపొనర్చెడిఁ.

టీక. చిక్కితి విటచేత. ఈవిటు నిహస్తమున తగులుకొంటిని. రుదోసంయుట. అరుచుట. సిగ్గులచేటు. లజ్జబోవుట. పొందులం జొక్కక వేగ నివ్విటల జూడడు. రతిక్రియచేయక వీడు త్వరగా గృహము వదలి వెళ్లిపోడు. ముచ్చిలి పట్టెదేర్పకున్న నేను వీనికొరకై తుదముట్టింపవలెను. వీడు కృన్నసేమి సేయుదు. వీడు శరీరబలమున నన్నేమి చేసునో. భయాదయమయ్యెడునంచు. భీతియవ్వచున్నదని. ఓడి. లోబడి. ఈ చక్కని ముద్దుగుమ్మ. సౌందర్యవతియైనయానాభార్య. సరసప్రియభాషలఁ. సరస. రసంయుక్తములైనటువంటివిన్ని. ప్రియ. ఇష్టములైన. భాషలఁ. మాటలచేతను. ఇంపొనర్చెడిఁ. ఇష్టము చేయుచున్నది.

౩౦౭. క. అతివా నారతిలోని పతిరతిలో నిష్టమెద్ది పలుకందగునం
చితడడిగిన వాతరూపాఢ్యుడనిన నన్నలబెంగడ దీనిందగడే.

టీక. అతివా. ఓచెలీ. నారతిలో. నేను చేసే సంభోగములోనున్న. నీపతిరతిలో. నీపెనిమిటిచేసే సంభోగములోనున్న. ఇష్టమెద్ది. నీకు ప్రియమేది. పలుకందగునంచు. చెప్పవచ్చునని. ఇతడడిగిన. ఈవిటుడు ప్రశ్నసేయగానే. వాతరూపాఢ్యుడని. వాత. ఇష్టమైనటువంటి. రూప. శరీరసౌందర్యముతోడను. అఢ్యుడని. కూడుకున్నవాడని. అనగా సౌందర్యవంతుడని. నన్నలబెంగడ. ఈచెలి నన్ను నుతించెను. దీనిందగడే. ఈవిటుని తిరస్కరించెను. కాబట్టి నాయందు దీనికి మోహము గలిగియున్నదని మంచముక్రిందనున్న వడ్లవాడనుకొని యింతాపల్కుచున్నాడు.

౩౦౮. క. ఓడక ముక్కునుమెముగముం జూడక చిత్తమునరిలాయుచుఁ దీనింబో
నాడెనను బట్టుపలెగునిని యానాడె నన్నుకొంతవలచియున్నదియహాహా

టీక. ఓడక. భయపడక. ముక్కును మెముగమును జూడక. నాసికయును ముఖమును గనుగొనక. ఇచ్చకపుమాటాడకనుట. చిత్తమునరిలాయుచుఁ. మనస్సులోనసహ్యపడుచున్న. దీనింబోనాడెనే. ఈవిటుని దూషించెను

నను బట్టుపలెగునియనాడెఁ. వందితెట్లా నుతించెనో యాశ్రితునన్ను సుస్తోత్రముచేసెను. నాకొంతవలచియున్నదియహాహా. నాకు సర్కారైయెంత మోహపడియున్నదిది. అహాహాయని ఆశ్చర్యార్థకమ్ము. ని. అహాహా శ్చర్యద్యోతకమే.

౩౦౯. అ. వంచనయుప్పుడీ తులువవంకజనించ జనించు గాకయా
చంచలనేత్రి నాయెడ ప్రసన్నపుమోరధదీనిమాటలం
గాంచితి మోదమంచు రథకారుడుపొంగి సజారదారతో
మంచము నెత్తికెత్తుకొని మంజులగతింజని వాడవాడలఁ.

టీక. వంచనయుప్పుడీ తులువవంకజనించె. ఈసమయమందు కుప్పురుని వల్లనేదగాబుట్టె. జనించు గాక. అట్లాపుట్టుగాక. ఈచంచలనేత్రి. చపలాక్షియైనయా చేడియ. నాయెడ. నాయందు. ప్రసన్నమనోరధ. ప్రసన్న. సుముఖమైనటువంటి. మనోరధ. కోరికగలది. దీనిమాటలఁ. దీనిపలుకులచేతను. గాంచితి మోదమంచు. సంతోషమును బొందితినని. రథకారుడుపొంగి. వడ్లవాడుసంతోషపడి. సజారదారతో. సజార. విటునితో గూడుకున్నటువంటి. దారతో. భార్యతో కూడా. మంచమునెత్తికెత్తుకొని. పర్యంకమును శిరస్సుమీదబెట్టుకొని. మంజులగతింజని. మనోహరగమనముచేతపోయి. వాడవాడలఁ. వీధివీధియందున్న.

౩౧౦. ఉ. వాకొనియెంతశాంతయెటువంటిపతివ్రతయెంతయుత్తమ
శ్లోకవివేకరాశియనుచుఁ ప్రియనెన్నుచు హస్తతాళమా
నైకలఘుప్రచారగతినాడెప్రహాసవిలాసవక్త్రుడై
మూకలుగట్టి నాగరికముఖ్యులు దన్ను సహింపుచుండగఁ.

టీక. వాకొని. ఉదాహరించి. ఎంతశాంత. నాభార్యయెంతయోర్పుగలది. ఎటువంటిపతివ్రత. ఏలాగంటిసాధ్వీ. ఎంతయుత్తమశ్లోక. ఎంతశ్రేష్ఠులైనవారియొక్క సుస్తోత్రములకు పాత్రురాలు. వివేకరాశియనుచుఁ. ఎంతతెలివిగలదియని. ప్రియనెన్నుచు. ఇష్టమైనభార్యను కీర్తించుచున్న. హస్తతాళమానైకలఘుప్రచారగతిని. హస్త. కరముచేతను. తాళమాన. తాళమువాయించుచున్న. లఘుప్రచారగతిని. కుంచకుంచముయడుగులవేయుటచేతను. ఆడె. నాట్యమొనరించెను. ప్రహాసవిలాసవక్త్రుడై. ప్రహాస. గొప్పనవ్వుయొక్క

విలాస. శీలగరిగినటువంటి. వక్త్రములై. ముఖములుగలవారై. మూకలుగట్టి. గుంపులుగూడుకొని. నాగరికముఖ్యులు పౌరజనశ్రేష్ఠులు. తన్నీరీక్షింపుచుండగన్. తన్నుచూచుచుండగా వణ్ణవాడాడెననితాత్పర్యము.

౩౧౧. వ. ఇట్టికుత్రంబు సాపరాధుండగు చిరజీవిం జంపఁబట్టిన నీకుదాహారణంబని రక్తాక్షుం
డు జెప్పిన నప్పలుకు లాదరింపక యులూకేశ్వరుండూరకుండె నంతనయ్యభిప్రా
యమారసి.

టీక. ఇట్టికుత్రంబు. ఈకథ. సాపరాధుండగు. ఆగముతోకూడుకున్నటువంటి. చిరజీవిన్. చిరజీవియనెడుకాకరాజుమంత్రిని. చంపఁబట్టిననీకు. అనుగ్రహించిననీకు. ఉదాహారణంబని. దృష్టాంతమని. రక్తాక్షుండు జెప్పిన. రక్తాక్షుండనెడు ముఖ్యమంత్రి పల్కగాను. అప్పలుకులాదరింపక. ఆమాటలు సంతోషముగా వినక. ఉలూకేశ్వరుండూరకుండె. ఘూకరాజు తూష్ణీంభూతుడైయుండెను. అంతన్. అటుతర్వాత. అయ్యభిప్రాయమారసి. ఘూకరాజుహృదయభావము చిరజీవి తెలిసినవాడై.

౩౧౨. క. తనకునులూకత్రాసము|మనుగడకుపహతియు సబహుమానత్వమునే
దని తెలిసి తెలివిగలయాననమున చిరజీవి ఘూకనాథునకనియెన్.

టీక. తనకునులూకత్రాసము. ఉలూకభావల్లనైన. త్రాసము. భయము. తనకు. చిరజీవియైనతనకు. మనుగడకు. బ్రతుకుటకు. ఉపహతియు. హానియున్ను. సబహుమానత్వము. సన్మానముతోకూడడము. ఏదని. నాస్తియని. తెలిసి. ఎరిగి. తెలివిగలయాననమున. వికాసమునొందినముఖముతోడను. చిరజీవి. చిరజీవియనెడుకాకమంత్రి. ఘూకనాథునకనియెన్. ఉలూకరాజుతో యిట్లనిపలుకుచున్నాడు.

౩౧౩. క. నీరిపుచే నూరకయవ|ధీరణగాంచితి జగద్విదితమతినయ్యున్
క్రూరాగ్నికాహుతిగ తను|ధారణమిక జాలు వ్రేల్చెదను ప్రాణంబుల్.

టీక. నీరిపుచేన్. నీశత్రువైనకాకరాజుచేతను. జగద్విదితమతినయ్యున్. జగత్. లోకములచేతను. విదిత. తెలియబడ్డటువంటి. మతినయ్యున్. బుద్ధిగలవాణ్ణియయ్యిన్ని. ఊరక. నిర్నిమిత్తముగా. అవధీరణగాంచితి. తిరస్కారము బొందితిని. క్రూరాగ్నికి. చండమైనవహ్నికి. ఆహుతిగ. హోమద్రవ్యముగా. ప్రాణం

బుల్. నాయసువులను. వ్రేల్చెదన్. హోమముచేతును. తనుధారణము. శరీరమును ధరించుట. ఇకజాలు. ఇంకమీదట పర్యాప్తి. కాబట్టి నాప్రాణములగ్నిలో వ్రేల్చి మృతినొందుదునని చిరజీవి ఘూకరాజుతో బల్కెను.

౩౧౪. క. నావిని రక్తాక్షుడు చిర|జీవింబరికించి చచ్చిపోయెడుపనియే
మీ వివరపెట్టిచెప్పుమా|నీవనుటయు నాతడాతనికి నిట్లనియెన్.

టీక. నావిని రక్తాక్షుడు. అని చిరజీవిపలుకగానే నాకర్ణించి ఘూకమంత్రియైన రక్తాక్షుడు. చిరజీవింబరికించి. చిరజీవిదిక్కుజూచి. చచ్చిపోయెడుపనియేమి. నీవుమృతినొందియనంతరముచేయవలసినకార్యములేమి. కాబట్టి బ్రతికియున్నప్పుడే శత్రుత్వమే కాని మిత్రత్వమే కాని యేమిచేసినా చేయవలెననితాత్పర్యము. వివరపెట్టిచెప్పుమా నీవనుటయున్ నీవృత్తాంతము విశదముగా తెలియజెప్పుమా నీవని ఘూకమంత్రిపలుకగానే. ఆతడాతనికిట్లనియెన్. చిరజీవి రక్తాక్షునితో చెప్పుచున్నాడు.

౩౧౫. క. ఈకాయమనలముఖమున|బోకార్చియులూకయోనిబుట్టిబలిమిమై
కాకముల గర్వోద్ధురాత్మకములం|ద్రుంతు మనసు తుందుడుకారన్.

టీక. ఈకాయము. ఈనాశరీరము. అనలముఖమునన్ బోకార్చి. అగ్నిహోమమునందువేల్చి. అగ్నిహోత్ర ద్వారా త్యజించియనుట. ఉలూకయోనిబుట్టి. ఘూకభగమందుజన్మించి. బలిమిమై. బలవంతుడనై. గర్వోద్ధురాత్మకములన్. గర్వోద్ధురా. అహంకారోద్రేకమందు. ఆత్మకములన్. అధికములైనటువంటి. కాకములన్. వాయసములను. మనసు తుందుడుకారన్. చిత్తముసంతోషమునుపొందునట్లుగా. త్రుంతు. సంహరింతును. ఇ దమ్మై మృతిబొందెదనని చిరజీవిపలికెను.

వ. అదివిని రక్తాక్షుండు యీప్రకారము చిరజీవిపలుకగానాకర్ణించినవాడై రక్తాక్షుడుపల్కుచున్నాడు

౩౧౬. క. లోకద్విషుఘనుసమీర మ|హోకుధరంబుల వరింతువనికాదా ప్ర
త్యాకృతికి వచ్చెనుక్కతు|కాకికి నేకెల కౌశికత్వము గలుగున్.

టీక. ఒక్కటై. పూర్వకాలమందుకస్త్రీ. లోకద్విషు. సూర్యుణ్ణిన్ని. ఘనున్. మేఘుణ్ణిన్ని. సమీరమహోకుధ రంబుల. సమీర. వాయువున్నున్ను. మహోకుధరంబుల. పర్వతశ్రేష్ఠములనున్ను. వరింతువనికాదా. పొంద

నబితాదా. ప్రార్వేక్రోతికివచ్చి. ముసుపటితనదేహమునకెయాగరూరాలాయెను. శాకికిదికలకాశికల్పేముగలుగక. వాయ
పమైనదికిజికిఘూరాకజన్మము వచ్చును.

౩౧౬. శ. అనురక్తాత్మునిగనుగొని। ఘనుడచ్చిరజీవిబలికెగాఢప్రజ్ఞా
ధనవిసగూరితినిశ్రద్ధ। యనురక్తంజెప్పుమనినవలడిట్లనియెక్.

టీక. అనురక్తాత్మునిగనుగొని. యిట్లాపల్కుచున్నరక్తాత్ముల్తిజూచి. ఘనుడచ్చిరజీవిబలికె. యీవృద్ధునయాచిర
జీవిపలికెను. గాఢప్రజ్ఞాధన. గాఢ. దృఢమ్మైనటువంటి. ప్రజ్ఞా. బుద్ధి. ధన. ద్రవ్యముగాగలిగినయోరక్తాత్ముడా
వినగూరితినిశ్రద్ధ. ఈకతనాకర్ణింపనిచ్ఛయించితిని. అనురక్తంజెప్పుమనిన. అనురాగముచేతపల్కుమనిచిరజీవి
యడుగగాను. అతడిట్లనియెక్. రక్తాత్ముడీప్రకారముజెప్పుచున్నాడు.

౩౧౭. శ్లో. కైటభారాతపదాంగదమాక్తికచ్ఛాయ। విధికమండలుసరూప్విత మరాళి.
మారారిమకుటమందారమాలికవియ। త్కృష్ణధేనుక్షరక్షీరధార
సాధుజీవంజీవచంద్రికసగరజస్ఫాటికస్వర్గసోపానపఙ్క్తి
చిరతపోవిత్తసంచితభగీరథకీర్తి। వారాశిహృదయకర్పూరచర్చి.

౩౧౮. "పరుషవాసిష్ఠశాపసంప్రాప్యమాణ। మిత్రసహపుత్రగీర్వాణశత్రువేష
సమురితక్లాంతిహృతిసమ్యగమృతవృష్టి గంగయొనగడంగనెగడుతరంగ.

టీక. "ఈపద్యమందు గంగావర్ణనము. గంగయెటువంటిదంటె.

కైటభారాతపదాంగదమౌక్తికచ్ఛాయ. కైటభారాత. విష్ణువుయొక్క. పద. చరణమందలి. అంగద. అందెయొక్క. మౌ
క్తిక. ముత్తెముయొక్క. ఛాయ. కాంతియైనటువంటిది. అనగా గంగయెల్లనిదిన్ని విష్ణుపాదమందుపుట్టినదనినితాత్ప
ర్యము. విధికమండలుపరిరాప్వితమరాళి. విధి. బ్రహ్మయొక్క. కమండలు. జలపాత్రయనేటి. సరః. కొలనియం
దు. అప్విత. కూడుకున్నటువంటి. మరాళి. ఆడుహంసయైనటువంటిది. అనగా గంగ బ్రహ్మకమండలువం
దుండేటిదనితాత్పర్యము. మారారిమకుటమందారమాలిక. మారారి. హంబశివునియొక్క. మకుట. కిరీట
మునకు. మందారమాలిక. దేవతరుపుష్పదామమైనటువంటిది. అనగానీశ్వరుని జటాజూటమందుండేటిదని

తాత్పర్యము. వియత్కృష్ణధేనుక్షరత్క్షీరధార. వియత్. ఆకాశమనేటి. కృష్ణధేను. కపిలగోవువల్లనుంచి. క్షరత్. స్రవిస్తున్నటు
వంటి. క్షీరధార. పాలధుమ్మైనటువంటి. అనగానాకాశమువల్ల స్రవించేటిదనితాత్పర్యము. సాధుజీవంజీవచంద్రిక.
సాధు. సత్పురుషులనేటి. జీవంజీవ. చకోరారవములకు. చంద్రిక. వెన్నెలయైనటువంటి. అనగా సజ్జనులకుఫలప్రదయైనదని
తాత్పర్యము. సగరజస్ఫాటికస్వర్గసోపానపఙ్క్తి. సగరజ. సగరచక్రవర్తి పుత్రులకు. స్ఫాటిక. స్ఫటికమణివికారమైన
టువంటి. స్వర్గ. దేవలోకముపొందుటకు. సోపానపఙ్క్తి. మెట్లుఅయినటువంటిది. అనగాకపిలముని శాపమువల్ల
దగ్ధులైనసగరపుత్రులనుస్వర్గలోకమునుపొందించినదనితాత్పర్యము. చిరతపోవిత్తసంచితభగీరథకీర్తి. చిర. బహు
దినములుచేసినటువంటి. తపః. తపస్సనేటి. వ్రతకృచ్ఛ్రాదులనుట. విత్త. ధనముచేతను. సంచిత. సంపాదింపబడ్డటువంటి. భ
గీరథ. భగీరథుడనేరాజుయొక్క. కీర్తి. యశస్సైనటువంటిది. అనగాభగీరథుడనేకాకుత్స్థవంశపురాజు బహుదివ్యసంవ
త్సరములుతపస్సుచేసిభగవత్ప్రసాదమువల్ల భూలోకమునకు గంగనుతెచ్చినాడుకాబట్టి అతనికీర్తిస్వరూపమైన
దిగంగయనితాత్పర్యము. వారాశిహృదయకర్పూరచర్చి. వారాశి. సముద్రునియొక్క. హృదయ. వక్షఃస్థలమందు
పూసిన. కర్పూరచర్చి. ఘనసారపులేపనమ్మైనటువంటిది. అనగాసముద్రమందుకలిసెటప్పుడుశ్వేతరూపము
గానుండేటిదనితాత్పర్యము. పరుషవాసిష్ఠశాపసంప్రాప్యమాణ. మిత్రసహపుత్రగీర్వాణశత్రువేషసము
దితక్లాంతిహృతిసమ్యగమృతవృష్టి. పరుష. కఠినమ్మైనట్టువంటి. వాసిష్ఠ. అరుంధతీపతివల్ల వచ్చినట్టువంటి.
శాప. తిట్టుచేతను. సంప్రాప్యమాణ. పొందబడ్డటువంటి. మిత్రసహపుత్ర. మిత్రసహుడనేరాజుకుమా
రుడు. సౌదాసుడనేరాజునకు. గీర్వాణశత్రువేష. రాక్షసరూపముచేతను. సముదిత. పుట్టబడ్డటువంటి.
క్లాంతి. అలయుటయొక్క. హృతి. హరణమందు. సమ్యక్. మిక్కిలిన్ని. అమృతవృష్టి. సుధావర్షమైనటువంటి
ది. అనగా వసిష్ఠశాపమువల్ల మిత్రసహుడనేరాజకుమారునికిరాక్షసత్వము వచ్చియుండగా అత
నికి గంగాస్నానమువల్లరాక్షసత్వము విడిచినదనిపురాణప్రసిద్ధము. రంగత్తరంగ. రంగత్. ప్రకాశిస్తు
న్నటువంటి. తరంగ. కరుళ్లుగలిగినటువంటి. గంగ. మందాకిని. పొగడంగనెగడు. స్తోత్రముచేయ —
బోగ్యమ్మైయున్నది.

౨౧౦. సీ. తజ్జలంబుల నుక్కతపసి యాస్వాదింప శంయుప్రేటంబిల్లి నచాప్రచూఁట
తటకుటాభిలనటద్విటపకాండనిషణ్ణ ఘనగృధ్రచంచునిర్గళితయగుచు
మూషికపడియె నమ్మునిదాని నిజతపోమహిమ నుక్కమనోజ్ఞమతిని భాజించి
కన్నకూఁతునకంటెఁ గడుగారవంబున బోషింపనొకకొన్ని ప్రాఁతలకును

౨౧౧. గీ. కురులు గూడె మేను మెరుఁగెక్కె పాలిండ్లు బయలు పెరసె పిరుదు బలిసె నడలు
మురిపెమెరగెఁ బిసిఁ గుమోహముననిప్పేసితై తోయజాస్యకలరుప్రాయ మమ్మెన.

టీ. తజ్జలంబుల. ఆగంగోదకములను. ఉక్కతపసి. ఒకానొకమునీశ్వరుఁడు. ఆస్వాదింప. త్రావుటకై. శంయుప్రేటం బు. దోసిలి. అల్లినచాప్రచూఁట. తిన్నగాదాచినప్పుడు. తటకుటాభిలనటద్విటపకాండనిషణ్ణ. ఘనగృధ్రచంచు నిర్గళితయగుచు. తట. ఆగంగాతీరమందున్నటువంటి. కుటు. వృక్షములయొక్క. అనిల. వాయువుచేతను. నటత్. చ లిస్తున్నటువంటి. విటప. కొమ్మలయొక్క. కాండ. సమూహమందు. నిషణ్ణ. ఉంచుండునటువంటిన్ని. ఘన. గొప్పదైన టువంటి. గృధ్ర. గద్దయొక్క. చంచు. ముక్కువల్లనుంచిన్ని. నిర్గళితయగుచు. జారబడ్డదై. మూషికబడియె. ఒకయెలు కపడియెను. అమ్మునిదాని. ఆయెలుకను. నిజతపోమహిమను. తనతపస్సామర్థ్యముచేతను. ఉక్కమనోజ్ఞమతి భాజించి. మనోహ రమ్మైనయొకస్త్రీనిగా వించి. కన్నకూఁతునకంటెఁ గడుగారవంబున. తనకడుపునబుట్టినకుమార్తెకంటె మిక్కిలిగారాబ ముగా. పోషింప. పోషింప. సంరక్షణచేయఁగా. ఒకకొన్నిప్రాఁతలకును. కొన్నిదినములకు. తోయజాస్యకు. ఆ చిన్నదానికి. అలరుప్రాయమ్మైన. కుసుమవయసు రాఁగానే. కురులుగూడె. వెంట్రుకలు విస్తరించెకొప్పునకందెను. మేను మెరుఁగెక్కె. శరీరమందుకాంతియతిశయించెను. పాలిండ్లు బయలుపెరసె. గుబ్బలుగొప్పలై వెలపటికి ప్రకాశించెను. పి రుదుబలసె. పిరుదులు గొప్పవియయ్యెను. నడలు మురిపెమెరగె. నడుపులు ముఖముగతిని నేర్చెను. పిసిగు మోహమున నిప్పేసి త్తై. లజ్జమెుగమందు నంకురించెను.

౨౧౨. క. కలితరుచి మించు నించున ఫలముం బలె నూఁగు నూఁగు ప్రాయము చెలిమ్మై
నిలువంగని ముని మునివి వేళ యని తలపోసె నధికవాత్సల్యమునన్.

టీ. కలితరుచి. కలిత. కూడుకున్నటువంటి. రుచి. చవిచేతను. మించు. అతిశయించినటువంటి. ఇంచునన్. చెరుకుయందలి. ఫలముం బలె. పండుబండినట్లుగానే. పండుపండని దెరుచిస్తున్న చెరుకునపండు నున్నకూడా పులించెతియెట్లానుండుననో అటువలెనే నవిలా. పూర్వము. నూఁగునూఁగుప్రాయము. అప్పుడప్పుడంకురిస్తున్నటువయస్సునున్న. చెలిమ్మై నిలువంగని. ఆచిన్నదానిశ రీరమందుపాదుకొనగానే చూచి. ముని. ఆఋషీశ్వరుఁడు. మునివి వేళయని. ఎవరికైనా దీనిచ్చి పెండ్లి చేయవలెనని. అ ధికవాత్సల్యమునన్. అతిస్నేహముగలుగుటచేతను. తలపోసె. మనస్సునయెంచెను.

౨౧౩. క. ప్రతినూతనర్తువేళాన్వితయొప్పెడి యప్పుడూఁటి వృషళియగుండ
ప్రతిబాణిగ్రహణముగా మతిదలపరు సుమతులనఁజి పుత్తిమ్మైయునికిన్.

టీ. ప్రతినూతనర్తువేళాన్విత. నూతనర్తు. ప్రథమరజస్వలకాఁబొయ్యేటి. వేళ. సమయము తోడను. అన్విత. కూడు కొనిన. ప్రతియిట్లాయినదని. ఒప్పెత. స్త్రీయో. అసగాస్త్రీకి పదిసంవత్సరములబాధలు తుకాలమని శాస్త్రప్రసి ద్ధమౌటచేతను యొకన్యకైనా నేమి పదిసంవత్సరములు నిండి పదునొకొండవ సంవత్సరమందు ప్రవర్తించుతున్నదో. అప్పుడూ టి. ఆకన్నియ. వృషళియగున్. దానిపేరు వృషళియనబడును. యిందుకు ధర్మశాస్త్రశ్లోకము.

అష్టవర్షాభవేత్కన్యా నవవర్షా తు రోహిణీ. దశవర్షాభవేద్గౌరీ అత ఊర్ధ్వం రజస్వలా. ప్రతియని గాయిట్లాఅ యినదని చెప్పుట. తత్ప్రతిన్. ఆస్త్రీని. పాణిగ్రహణముగా. వివాహముచేసుకొనుటకు. సుమతులు. యోగ్యపురుషు లు. మతిదలపరు. మనస్సునయెంచరు. ఎందుకంటె. అనభిమతమ్మైయునికిన్. అయోగ్యమ్మైయుండుటచేతను. పా ణిగ్రహణము చేయరనుట.

౨౧౪. వ. ఇంతకుమును వివాహంబుచేయనైతి యిచ్చిపుచ్చుకొనువారికి కుల
ధనాదిగౌరవంబులు సదృశంబులైననగాఁ గంబెరుగుగ రూపయౌ

౨౧౫. వనాదులు పరస్పరానురూపంబులైయుండిన సతీపతులకు ప్రేమాం
కురంబులు వృద్ధిబొందుఁగావున నిప్పుననిజగంధిమహోనుబ్రావ్యండగుసూ
ర్యదేవునకుం బరిణయంబు చేసెద నని యమ్ముని తీవ్రధామునాకర్షించిన.

టీ. ఇంతకుమును. ఋతుసమయమునకు ముందటికాలమందే. వివాహంబుజేయనైతి. పెండ్లి జేయకపోతిని.

ఇచ్చిపుచ్చుకొనువారికి. కన్యకనొసగెడువారికి తీసుకొనేవారికిన్ని. కులధనాదిగౌరవంబులు. కుల. శ్రేష్ఠమైనవంశమున్ను. ధన. భాగ్యమున్ను. ఆది. మొదలుగా గలిగినటువంటి. గౌరవంబులు. గొప్పతనంములు. సదృశంబులైనను. సమానములైనట్టైతె. అనురాగంబు పెరుగు. పరస్పరమనురక్తిం యతిశయించును. రూపయౌవనాదులు. రూప. శరీరలావణ్యమున్ను. యౌవనాదులు. వయస్సు మొదలైనవి. పరస్పరానురూపంబులైయుండిన. అన్యోన్యమున్న తగియున్నట్టైయితె. సతీపతులకు, దంపతులకు. ప్రేమాంకురంబులు వృద్ధిబొందుగాక్కేవ. ప్రియత్వము అభివృద్ధిబొందును గనుక. ఇట్టి నజగంధి. పద్మిపరిమళము వంటిపరిమళము గలందాచిన్నదాన్ని. మహానుభావుండగు. మహాత్ముడైనటువంటి. సూర్యదేవునకు. భాస్కరునికి. పరిణయంబుజేసెదనని. వివాహముజేతునని. ఆముని. ఆయుపీశ్వరుడు. తీవ్రధాముని నాకర్షించిన. సూర్యుణ్ని వచ్చునట్లు చేయగానే. ఆకర్షణము చేయగానే అనుట.

౩౨౮ సీ. తనసొమరేకరుంగ్రుచ్చినవారికారోగ్య। మిచ్చువాడఘములద్రుచ్చువాడు
పరరాజసంబాధ బిరియుచక్రముల రక్షించువాడిరుల శిక్షించువాడు
వేదాంతశుద్ధాంత వీధుల నోలగంబుండువాడాపదల్ చెండువాడు
దుష్టమందేహసందోహంబు నెలగొలు। తరమువాడు విధాతతరమువాడు

౩౨౯ తే. సంప్రదోషవశస్థితి జలదరించు। నవనిజనులకు దృష్టిపాటవమునిచ్చి
మించువాడెల్ల దిశల దీపించువాడు। సారసాప్తుండు మునికి సాక్షాత్కరించె.

టీక. తనసొమరేకరుంగ్రుచ్చినవారికి. తన్నుసొంటయుచ్చరించినజనులకు. ఆరోగ్యమిచ్చువాడు. నిరోగత్వము చేసేటివాడున్ను. అఘముల. పాపములను. ద్రుచ్చువాడు. సంహరించేటివాడున్ను. పరరాజసంబాధ. పర. శత్రువైనటువంటి. రాజ. చంద్రునివల్లనైన. సంబాధ. పీడచేతను. బిరియు. వియోగమును బొందినటువంటి. చక్రముల. జక్కవలను. రక్షించువాడు. పోషించేటివాడున్ను. పరరాజసంబాధ. పరరాజ. అన్యభూపతివల్లనైన. సంబాధ. పీడచేతను. బిరియు. చెడిపోయినటువంటి. చక్రముల. రాష్ట్రములను. రక్షించువాడని యర్థాంతరము. ఇరుల. చీకటులను. శిక్షించువాడు. నాశనముచేసేటివాడున్ను. వేదాంతశుద్ధాంతవీధులన్. వేదాంత. ఉపనిషత్తులనెడి. శుద్ధాంత. అంతఃపురములయొక్క. వీధులన్. శ్రేణులయందు. ఓలగం

బుండువాడు. కొలువుజేయువాడున్ను. ఆపదల్. కష్టములను. చెండువాడు. కొట్టివేసేవాడున్ను. దుష్టమందేహసందోహంబు. దుష్ట. దుర్మార్గులైనటువంటి. మందేహ. మందేహరాక్షసులయొక్క. సందోహంబు. సమూహమును. ఎలగోలు. ముంగలగానే. తరమువాడు. పారిపోవజేయువాడున్ను. విధాతతరమువాడు. బ్రహ్మనాటివాడున్ను సంప్రదోషవశస్థితి. సంప్రదోష. రాత్రికి. కలుషమునకున్ను. వశస్థితి. ఆధీనమైయుండుటచేతను. జలదరించు భయపడుచున్నటువంటి. అవనిజనులకు. భూప్రజలకు. దృష్టిపాటవమునిచ్చి. నేత్రపటుత్వము గలుగజేసి. అధికాచూపు గలుగజేసి. మించువాడు. అతిశయించేటివాడున్ను. ఎల్లదిశల. సమస్తదిక్కులయందున్ను. దీపించువాడు. ప్రకాశించేటివాడున్ను. సారసాప్తుండు. ఇటువంటిసూర్యుడు. మునికి. ఆతపసికి. సాక్షాత్కరించె. ప్రత్యక్షమాయెను.

౩౩౦ చ. మునియలతీవ్రధాముని సముజ్జ్వలధాముని బూజజేసియి
ట్లనుదినినాథయిక్కిసలయాధరపంపుడు బిడ్డనాకునీ
కెనసుముహూర్తవేళ వరియింపుము నీకిడయిత్తునన్నన
వ్వేనరుహబాంధవుండుశ్రుతవంతుడు ప్రశాంతుని జూచియిట్లనున్.

టీక. ముని. ఆతపసి. సముజ్జ్వలధాముని. సముజ్జ్వల. ప్రకాశిస్తున్నటువంటి. ధాముని. కాంతిగలిగినటువంటి. అలతీవ్రధాముని. ఆసూర్యుణ్ని. పూజచేసి. పరిచర్యయున్నరిచి. ఇట్లను. ఈలాగునపలుకుచున్నాడు. దినినాథ. ఓయిసూర్యుడా. ఇక్కిసలయాధర. యీకన్యక. పంపుడుబిడ్డనాకు. నాకుపెంచినకుమార్తె. నీకెన. నీకుబెండ్లిచేయదగినది. సుముహూర్తవేళ. మంచిముహూర్తకాలమందు. మంచిలగ్నమందనుట. వరియింపుము. వివాహముచేసుకొనుము. నీకిడయిత్తునన్నన్. ఇదుగో దీన్ని నీకు నేసంగుడునని మునిపలుకగానే. అవ్వేనరుహబాంధవుండు. ఆసూర్యుడు. శ్రుతవంతుడు. శాస్త్రసంపన్నుడైనటువంటివాడు. ప్రశాంతుని. మిక్కిలి శాంతిగల మునీశ్వరుణ్ని. చూచి. కటాక్షించి. ఇట్లనున్. ఈవక్ష్యమాణప్రకారముపలుకుచున్నాడు.

౩౩౧ తే. అనఘ నాకన్నపర్ణశయ్యాదికుడత్తు। సంచయంబునననునిరోధించుగాన
నవ్వహోత్తుననేకన్య నఖిలమాన్య। పరిణయముసేయుమదినీకుపరమశుభము.

టీక. అనఘ. ఓయి పుణ్యాత్ముడా. నాకన్న. నాకంటెనున్ను. పర్జన్యుడు. వర్షాధిదేవత. అధికుడు. అతిశయుడు. అభ్రసంచయంబున. అభ్ర. మేఘములయొక్క. సంచయంబున. సమూహముచేతను. వసుధరాధిరించుగాన. వసుధ్రక్కట్టనుగనుక. అమ్మహాత్మునకు. మహానుభావుడైనయాపర్జన్యునకు. అఖిలమాన్య. అఖిల. సర్వజనులకున్ను. మాన్య. బహూకరింపతగినటువంటి. ఈకన్యకను. ఈచిన్నదాన్ని. పరిణయముసేయుము. పెండ్లిజేయుము. అది. ఆపర్జన్యునకిచ్చి పెండ్లిజేసుట. నీకుపరమశుభము. నీకత్యంతమంగళకరము.

౩౩౦. క. అనిచెప్పి తపసుడరిగిన । ననఘుం బర్జన్యునంత నాకర్షింపం
జనుదెంచి నిలిచెనతఁడు । మ్ముని యవ్వేల్పునకు నెయ్యమున నిట్లనియెన్.

టీక. అనిచెప్పి. ఈతీరుగాపలికి. తపసుడరిగిన. సన్యాసి పోగానె. అనఘున్. పుణ్యాత్ముడైనటువంటి. పర్జన్యున్. వర్షాధిదేవతను. అంతన్. అటుమీదట. ఆకర్షింపన్. మంత్రోచ్చారణచేరప్పించగానె. చనుదెంచి నిలిచెనతడు. ఆపర్జన్యుడు వచ్చి నిలువబడెను. అమ్ముని. ఆతపసి. ఆవ్వేల్పునకు. ఆపర్జన్యునకు. నెయ్యమున నిట్లనియెన్. ప్రేమతోడ నీప్రకారము పలికెను.

౩౩౧. క. కన్యం భువనత్రయసన్మాన్యం గ్రన్నన వరింపుమా యిచ్చెదనీ
ధన్యత్వము మరనప । ర్జన్యుం డిట్లనియె వాని శతమన్యునకున్.

టీక. భువనత్రయసన్మాన్యన్. భువనత్రయ. ముజ్జగములచేతను. సన్మాన్యన్. బహూకరింపతగినటువంటి. కన్యన్. ఈ చిన్నదాన్ని. ఇచ్చెద. నీకొసగెదను. నీధన్యత్వము మరి. నీసమర్థత యొప్పిదముగునట్లుగా. గ్రన్నన. శీఘ్రముగాను. వరింపుమా. పెండ్లిచేసుకొమ్మా. అన. అనిముని పలుకగానె. వానిశతమన్యునకున్. మునీంద్రునకు. పర్జన్యుండనియె. వర్షాధిదేవతపలికెను.

౩౩౨. క. మరుదభిహతి దూరీక్రియ । దరలుదు నాకన్న ఘనుడతండా యనక
తరలాక్షి నిచ్చి సంయమి. వరపెండ్లియొనర్పు మనుచు వాడుంబోయెన్.

టీక. మరుదభిహతి. మరుత్. వాయువుయొక్క. అభిహతి. ప్రహారముచేత. తాకుటచేతననుట. దూరీక్రియన్. కాల్పాపసముపవెల. తరలుదు. పారిపోవుదును. నాకన్న ఘనుడతండు. ఆవాయువు నాకంటె అధికుడు. ఆయనకు. ఆవాయువునకు. ఈతరలాక్షినిచ్చి. ఈకన్యకనుసంగి. సంయమివర. ఓమునిశ్రేష్ఠుడా. పెండ్లియొ

నర్పుమనుచు. వివాహముచేయుమని. వాడుంబోయెన్. ఆపర్జన్యుడున్ను చనిపోయెను.

౩౩౩. క. పవమానుని గ్రోధపాత్రై । ప్పవమానుం దలప దపసి పాలికి నతడా
ర్జవజవములమరవచ్చిన । వివిధాతిథ్యములగారవింపుచు బలికెన్.

టీక. క్రోధపాత్రైపవమానున్. క్రోధ. కోపముచేతను. పాత్ర. పెట్టుబడ్డట్టువంటి. నైపవ. శత్రుసంబంధమైనట్టువంటి. మానున్. అహంకారము గలిగినటువంటి. అనగా శత్రువులయొక్క భంగముచేసినవాడనుతాత్పర్యము. పవమానున్. అటువంటివాయుదేవున్ని. తలపన్. మనస్సులో స్మరింపగానె. తపసిపాలికి. మునిదగ్గరికి. అతడు. ఆవాయువు. ఆర్జవజవములమర. ఆర్జవ. తిన్నదనమున్ను. జవములు. వేగమున్ను. అమర. కుదురునట్లుగా. వచ్చిన. రాగానె. వివిధాతిథ్యముల. వివిధ. సమస్తప్రకారమునైనటువంటి. ఆతిథ్యముల. గృహమునకు వచ్చినవారికిచేసే పూజలచేత. గారవింపుచు. పూజజేయుచున్ను. పలికెన్. మునివచించుచున్నాడు.

౩౩౪. చ. ఉచితసభాయితాఖిలపురోపవనాపవనాసురాసుర
ప్రచయములందు నీసవతురాడొకడిద్ధబలప్రసన్నతా
రుచులన తొటరింగి గుణరూపవయోనయధన్యకన్యనీ
కచలమనీష నిచ్చెద సదాధృతి గమ్ము వివాహమీవనన్.

టీక. ఉచిత. యోగ్యమైనటువంటి. సభాయిత. సంస్తుత్వపీనెయాచరిస్తున్నటువంటెన్ని. అఖిల. సమస్తమైనటువంటి. పురోపవనా. నగరసమీపస్థానములుగలిగినటువంటి. పవనా. ఓయివాయుదేవుడా. సురాసురప్రచయములందు. సుర. దేవతలయొక్కానున్ను. అసుర. రాక్షసులయొక్కానున్ను. ప్రచయములందు. సముదాయములయందు. ఇద్ధబలప్రసన్నతారుచులన్. ఇద్ధ. అధికమ్మైనటువంటి. బల. శరీరసత్తువచేతనున్ను. ప్రసన్నతా. ప్రసాదత్వముచేతనున్ను. రుచులన్. కాంతిచేతనున్ను. నీసవతురాడొకడు. ఒక్కడైనా నీకుసాటిరాడు. అటొటరింగి. ఆలాగంటివాడవగుట తెలిసి. గుణరూపవయోనయధన్య. గుణ. శిష్టగుణములచేతనున్ను. రూప. శరీరలావణ్యముచేతనున్ను. వయః. ప్రాయముచేతనున్ను. నయ. నీతిచేతనున్ను. ధన్య. కృతార్థురాలైనటువంటి. కన్య. నాపుత్రికను. అచలమనీషన్. నిశ్చలబుద్ధితోడను

నీకిచ్చెద. నీకిత్తును. సదాగతి. శాశ్వతమ్మైనయాదరణచేతను. కమ్ము వివాహ విధావనే. నీవు పెండ్లిచేసుకొమ్మా యనిము నిపల్కగానే వాయుదేవుడు వరలపల్కుచున్నాడు.

౩౩౫. చ. నరులుసురల్ భవాద్యశులునన్నుమహాబలుడండ్రుసత్పశా౹
పరపరమేష్ఠి శైలములపారబలంబులవేనెరుంగుదుం
బరులనకున్ననేమికనుపట్టినపట్టి ధరాధిభర్తకా
దరమున నిత్తుగాకనిసదాగతిజెప్పెనుదెచ్చెనే గిరీ.

టీక. నరులు. మానవులున్ను. సురల్. దేవతలున్ను. భవాద్యశులు. బ్రహ్మవంటివారలున్ను. నన్నుమహాబలుడండ్రు నన్ను అతిసత్వవంతుడనియందురు. మహాబలుడనివాయువునకునామమున్ను. సత్పశా. పరపరమేష్ఠి. సత్పశా. సద్విద్యలయందు. అపర పరమేష్ఠి. రెండవ చతుర్ముఖబ్రహ్మవైనమునీశ్వరుడా. శైలములు. పర్వతములు. అపారబ లంబులు. అపార. అంతములేనటువంటి. బలంబులు. వీర్యముగలిగినవి. పరులనకున్ననేమి. అన్యులు పర్వతము లధికబలముగలవియనిచెప్పకపోయినందున యేమిలోపము. నేనెరుంగుదుమ్. పర్వతములబలమునేను తెలిసినవా డను. కనుపట్టినపట్టి. నీవుకన్నబిడ్డను. ధరాధిభర్తకు. పర్వతరాజునకు. ఆదరమున. శ్రద్ధచేతను. ఇత్తుగాక ని. ఒసంగుదువుగాకయని. సదాగతిజెప్పె. వాయుదేవుడుమునితోపల్కె. యదెచ్చెనే గిరీ. మనస్సువచ్చినట్లు పోయెను. ౩౩౬. క. ధరములదటపుఘటితపయోధరములసంగీతముఖరదైవతవిద్యా
ధరములశ్రితగరుడసుధా౹ ధరములదలచుటయుపర్వతముతెంచె.

టీక. తటఘటితపయోధరముల. తట. పర్వతసానుభాగములయందు. ఘటిత. కూడుకొనబడ్డటువంటి. ప యోధరముల. మేఘములు కలిగినటువంటివిన్ని. సంగీతముఖరదైవతవిద్యాధరముల. సంగీత. గానవిద్యచేతను. ముఖర. మోయుచున్నటువంటి. దైవత. బృందారకులున్ను. విద్యాధరముల. దైవయోనివిశేషములున్ను గలిగినటువంటివిన్ని. శ్రితగరుడసుధాధరముల. శ్రిత. ఆశ్రయింపబడ్డటువంటి. గరుడసుధాధరముల. తా ర్క్ష్యకన్యకలు గలిగినటువంటి. ధరముల. పర్వతములన్ను తలచుటయు. మునీశ్వరుడుస్మరింపగానే. పర్వత

ముతెంచెన్. కొండలుముని దగ్గరికివచ్చెను.

౩౩౭. క. మునియుద్ధరణీధరములగనుగొనియిట్లనియెనాత్మకన్యనవన్యం
జనలోకమాన్యవిచ్చెద౹ గొనకొనియెందుకొడంబడ్డెచ్చెకొనుడంపెసగన్.

టీక. ముని. తపసి. అద్ధరణీధరములగనుగొని. ఆపర్వతములచూచి. ఇట్లనియెన్. ఈప్రకారముపలికెను. అనన్య నీకంటియితరుడు నభర్తనుకోరనటువంటిన్ని. జనలోకమాన్యన్. జనలోక. మనుజసమూహముచేతను. మా న్యన్. బహుమానింపతగినటువంటి. ఆత్మకన్యన్. నాకుమార్తెను. ఇచ్చెదన్. ఒసగుదును. కొనకొని. ప్రయత్నపడి. ఇం దుకొడంబడ్డెచ్చెకొనడంపెసగన్. బాలశోకడుయొక్కమునుకొరగ్రహించుడియనిపలికె.

౩౩౮. చ. అతిశుభలగ్నమాసమయమున్ననమస్కృతులాచరించిప
ర్వతములుబల్మెనైడబలవంతులమందురుపాదజర్ఝరీ
కృతులమువమ్మునేక్కగానెపెల్లలువానికినిమ్మునిర్మల
వ్రతభవదీయపుత్రినివారణలేకనిజెప్పిపోయిరన్.

టీక. అతిశుభలగ్నమాసమయమున్న. ఈకాలముమంచిశుభముహూర్తమనిమునీశ్వరుడుచెప్పగానే. నమ స్కృతులాచరించి. వందనములుచేసి. పర్వతములుబల్కె. కొండలుచెప్పుచున్నవి. ఏడబలవంతులము. వేమెక్క డశక్తికలవారము. అందురుపాదజర్ఝరీకృతులము. అందురు. పలుకలయొక్క. పాద. చరణములచేతను. జర్ఝరీకృతులము. చిందరవందరచేయబడ్డవారము. మమ్మునెక్కగానెపెల్లలు. మూషకములుపర్వతములగు మమ్మునగణనజేయవు. నిర్మలవ్రత. పరిశుద్ధనియమముగలమునీశ్వరుడా. భవదీయపుత్రిన్. భవదీయ. నీసంబంధి నియైనటువంటి. పుత్రిన్. బిడ్డను. అనివారణలేక. అడ్డంకిజేయక. వానికినిమ్ము. ఆయెలుకలకొసంగిపెండ్లిజే యుము. అని. అనిచెప్పిపోయిరన్. ఈప్రకారముఆపర్వతములుపల్కియేగగానే.

౩౩౯. క. ఎలుకలజెరిచెమహాముని౹ కులవల్లభుడనియెనిత్తుగాతురపోదం
జెలయవరియింపడుకడని౹ పలికిననవికరముపెరగుపడియిట్లనియెన్.

టీక. ఎలుకలజెరిచి. మూషకములజేరి. మహాముని కులవల్లభుడనియెన్. గొప్పయగుఋషివంశమునకుప్రి

యుడైనయా తపసియిట్లనియెను. ఇట్లుగూడుర. నాకెవ్వార్తను మీకు సంగుడును. పాదంబులయు. సంభాష ములాడర. పరియింప్రడుకడని పలికిన. వినాశనుకడు దిన్నిబిమాహాము చేసుకొండనియామునిచెప్పగానే. కరము పెరగుపడి. ఆయులుంకలుమిక్కిలియాశ్చర్యపడి. ఇట్లనియె. మునితోనితీరుగాపల్కుచున్నది

౩౮౦. క. పలుకలకు మనుజపతులకు. కలయికెట్లనినపానికమనీయతపో

బలమునగా దుంగ్రమ్మర. నెలకంగాజేసియొకటికిచ్చెఁ బుచ్చెన్.

టీక. పలుకలకు. మూషకములకున్ను. మనుజపతులకు. మనుష్యస్త్రీలకున్ను. కలయికెట్లనిన. సంగమమువెట్లుగా రమువ్వేందుననియులుకలుపలుకగానే. మా ని. తపసి. కమనీయతపోబలమున. కమనీయ. ఒప్పుచున్నటువంటి. తపోబలమున. తనతపఃప్రభావముచేతను. మూతనే. కెంవార్తను. గ్రమ్మర నెలకంగాజేసి. తిరిగిమూషికసేతా వించి. ఒకటికిచ్చెఁ బుచ్చెన్. ఒకరెలుకకుపగపెండ్లిజేసిపంపించెను.

౩౮౧. వ. అట్లగుటకాకివగునీకుఘూకజన్మంబెట్లుగల్గునని నేరఁడంబాడియధిక్షేపించు

రక్తాక్షునివారించియరిమర్దనుండుప్రసాదస్ఫురద్దృష్టిజిరజీవినాలోకించి.

టీక. అట్లగుట. ఆలాగున్నైనందున. కాకివగునీకు. వాయసమైననీకు. ఘూకజన్మంబెట్లుగల్గుననిి. ఉలూకజనన మేరీతినసంభవించుననీ. నేరడంబాడి. అపహాస్యముజేసి అధిక్షేపించు. ఆక్షేపణజేయుచున్నటువంటి. రక్తా క్షునివారించి. రక్తాక్షుడనే ముఖ్యమంత్రినివారించి పట్టుజేసి. అరిమర్దనుండు. ఘూకరాజు. ప్రసాదస్ఫు రస్ఫురద్దృష్టిన్. ప్రసాద. ప్రసన్నత్వమే. స్ఫురస్ఫుర. మెండలుగాగలిగినటువంటి. దృష్టిన్. చూపుచేతను. చిరజీవినా లోకించి. చిరజీవినిచూచిపల్కుచున్నాడు.

౩౮౨. ఉ. క్రూరతరావలోకములుఘూకములాదృతినీకునిచ్చితా

హారములిచ్చి నిర్భయుడవై ధరణీరుహదుర్గకోటరా

గారములం జరింపుచుసుఖస్థితినుండుమకరంతలేకయా

ధారివివేకయంచు కడుబోవనిభక్తి బహూకరించినన్.

టీక. క్రూరతరావలోకములు. క్రూరతర. అతికఠినమైనట్టువంటి. అవలోకంబులు. చూపుగలిగినటువంటి. ఘూక

ములు. గూబలు. ఆదృతి. శ్రద్ధచేతను. ఈప్సితాహారములిచ్చి. ఈప్సిత. కోరబడ్డటువంటి. ఆహారములిచ్చి. భక్ష్య ణావస్తువులసంగుడును. నిర్భయుడవై. వెరపులేనివాడవై. ధరణీరుహదుర్గకోటరాగారములన్. ధరణీరుహ. వృక్షముల యొక్క. దుర్గ. పొందగూడనట్టువంటి. కోటర. తుఱ్ఱలనెడి. అగారములన్. గృహములయందు. చరించుచు. తిరుగు చున్నప్పు. ఓధారివివేక. మిక్కిలిజ్ఞానవంతుడవైనయో చిరజీవి. కుఱంతలేక. ఏందుననుతక్కువలేక. సుఖస్థితినుండుము. ఆ నందకరమైనయునికచేతనివసింపుము. అంచుకడుబోవనిభక్తి. అనితరమగానివిశ్వాసముచేతను. బహూకరించినన్ సన్మానముచేయగానే.

౩౮౩. వ. కృతకృత్యుండనైతిననిధైర్యవిజితనీహారావియచ్చిరజీవియనర్గళప్రచారంబుల

దుర్గబాహ్యాభ్యంతరంబులం బ్రవర్తించియున్నియుంగనుంగొనిశరీరవర్ధనపర్యంతం

౩౮౪. బువింతదురలకుండఘూకంబులంగలసిమెలసిపక్షంబులుపెంపహారదక్షంబు

లగుటయుయెుక్కనాడడరూచియులూకముాలోప్పాటనంబునకుబుద్ధి

౩౮౫. రుహదుర్గకోటరద్వారంబులనీరంధ్రంబులుగాపూరిగూరిదీనసంధనం

బులుదురిగికరీషపిండయుండంబులుగ్రుక్కయెక్కడనిలువకపెంపువర్ణంగా

నంబొంయియవ్వాయసపతిచేతసంభావితుండైయప్పుడుపస్థితంబైనా

౩౮౬. ర్యంబువిన్నవించియిట్లనునీవ్యనునిష్ఠంగులుచువారునునీరసతరుశాఖలు

సుకురవ్వలునుగరచుకెనిరండువైరిసంహారంబునకుసముచితంబిదియనిత

లుప్పటంయునను.

టీక. కృతకృత్యుండనైతిననిి. కృతార్థుడనైతి ఇదాయని. ధైర్యవిజితనీహారావి. ధైర్య. ధీరత్వముచేతను. విజిత. జయింపబడ్డటువంటి. నీహారావి. హిమవత్పర్వతముగలిగినటువంటి. అచియునగా. పర్వతము. అటువం టి. అచ్చిరజీవి. ఆకాకమంత్రి. అనర్గళప్రచారంబుల. అనర్గళ. అడ్డములేనటువంటి. ప్రచారంబుల. సం చారములచేతను. దుర్గబాహ్యాభ్యంతరంబులన్. దుర్గ. పొందగూడనట్టువంటి. బాహ్య. ఆకోటరములయొ క్క. బహిఃప్రదేశములయందున్ను. అంతరంబుల. అంతఃప్రదేశంబులయందున్ను. ప్రవర్తించి. సంచరించి.

అన్నియుంగనుంగొని. ఎక్కడెక్కడ ఘూకములకు నివాసస్థలములో వాటినన్నిటిని చూచి. శరీరవర్ధనపర్యంతంబు. తదీయ వాయుయధాప్రకారము వృద్ధిఁబొంది మెట్లుకున్న. వింతదొరలకుండ. ఏ యాశ్చర్యము గలుగకుండ. ఘూకంబులు గలసి మెలసి. గూబలతో గూడా నిరతవృత్తిగా చరి తిరుగుచున్న. పక్షంబులు. తనరెక్కలు. వ్యవహారదక్షంబులగుటయు. వ్యవహారి. చలింపచేయడానకు. దక్షంబులగుటయు. సమర్థములైన వికారగాన. ఒక్కనాడొకరుపేచి. ఒకదివసమందు సమయముగని. ఉలూకమూలోత్పాటనంబునకు. ఉలూక. గూబలయొక్క. మూల. వంశముయొక్క మొదలును. ఉత్పాటనంబునకు. పెరికివేసుటకు. అనగా ఘూకముల మొదలుముట్ట నాశనముచేయడానకు ప్రతీహారదుర్గమోటరద్వారంబుల. ప్రతీహార. ప్రతీక్షములయొక్క. దుర్గ. పొందగూడనప్పుడంటి. కోటర. తొర్రలయొక్క. ద్వారంబుల. వాకిళ్లయందు. నీరంధ్రంబులుగా. సందులులేకపోవునట్లుగా. ప్రాకిపూరి. గద్దిదురిరి. నీరసేంధనంబులు. నీరస. ఎండినప్పుడంటి. ఇంధనంబులు. కట్టెలున్న. తురిరి. కూరి. కరీషపిండఖండంబులు. కరీషపిండ. ఎండుపిడకలయొక్క. ఖండంబులు. తునుకలు. గుక్కి. సందులనిరికించి. ఎక్కడనిలువక. తానెస్థలమందైనా తృణమాత్రము వుండక. మేఘవర్ణుంగాంచబోయి. మేఘవర్ణుడనే వాయసరాజుదగ్గరికి చనికనుగొని అవ్వాయసపతిచేత. ఆమేఘవర్ణునిచేత. సంభావితుండై. మన్నింపబడ్డవాడై. అప్పుడుపస్థితంబైన కార్యంబు. ఆసమయమందు ప్రాప్తించినపని. విన్నవించి యుండ్లను. తెలియజేసి చిరజీవి పలుకుచున్నాడు. దేవ నీవును. కాకరాజైన దేవరన్ను. నిన్నాంగొలుచువారును. నిన్ను సేవించువారలును వాయసములున్న. నీరసతరుశాఖలును. నీరస. ఎండినప్పుడంటి. తరుశాఖలును. చెట్లకొమ్మలున్న. కురవలును. కొంతకాలినకట్టెలున్న. కరచుకొనిరండు. నోట యిరికించుకొనిరండి. వైరిసంహారంబునకు. శత్రువులనాశనముచేసుటకు. సమయంబిదియని తెలుపుటయు. ఇదితరుణమని చిరజీవితెలియజెప్పగాని.

౩౪౭. క. పరగలి బట్టిన కొండల। కురువడి జని కాకిమూకలొక్కటుకెరవుల్
వరువరుసనైన పిడకలు। తరిగైకొని వచ్చి ధీరత దరికొలుపన్.

టీక. పరగలి బట్టిన కొండలకు. అగ్నిచే కాలుచున్నపర్వతములకు. ఉరువడిజని. అతిత్వరగాబోయి. కాకిమూకలు. వాయసప్రకుంపులు. ఒక్కటు. ఒక్కసారిగాని. కెరవుల్. సగముకాలినకట్టెలున్న. వరువరుసైన

పిడకలు. ఖర్కిరిబొండినకరీషములున్న. తరిగైకొనివచ్చి. తీసుకొనివచ్చి. ధీరతన్. ధైర్యముచేతను. దరికొలుపన్. కాలబెట్టగాని.

౩౪౮. మ. తగనత్యుద్ధతిఁ వీచువాయువులచేతన్ రాజితోద్దాత్తసత్వం
బొగనై కీలలు బర్వి నిక్కి చిరునిప్పుల్ రాల్చి యొక్కుమ్మడిం
గగనంబంటి ఘనస్ఫులింగములనాల్గత్రోయునచ్చిచ్చునన్
బగిరంజేరిపడెం దివాంధకులముల్ భస్మంబులయ్యెందుదిన్.

టీక. తగనత్యుద్ధతిఁ వీచు. అత్యంతముగా విసరుచున్నప్పుడంటి. వాయువులచేతన్. గాడ్పులచేతను. రాజి. రవ్వలుమోపి. రాజితోద్దాత్తసత్వం బొగనై. పెంపసపొగధూమముపై. కీలలుబర్వి. మంటలుబుట్టి. నిక్కి చిరునిప్పుల్ రాల్చి. నిడుదియగ్నికణములుబడి. ఒక్కుమ్మడిన్. ఒక్కతెపగాని. గగనంబంటి. ఆకాశముతగులుకొని. ఘనస్ఫులింగములు. దుద్ది మిణుగురులతోడ. నాల్గత్రోయునచ్చిచ్చునన్. జిహ్వాప్రసారణములుచేసి కాలుచున్నయా యగ్నియందు. దివాంధకులముల్. గుడ్లగూబగుంపులు. పగిరన్. కాలిదేహములు బ్రద్దలాయెను. జేరిపడెన్. కాలుటచేత నుబ్బిదేహములు విరిసెను. భస్మంబులయ్యెందుదిన్. కడకుబూడిదయైపోయెను.

౩౪౯. క. ఈవడువున నిశ్శేషము। గా వైరుల సంహరించి కౌతూహలసం
భావితుడై యప్పుడు చిరజీవికి నలకాకరాజశేఖరుడనియెన్.

టీక. ఈవడువున. ఈప్రకారముగా. నిశ్శేషముగా. ఒక్కడైన మిగులకుండా. వైరులసంహరించి. శత్రువులనాశనముచేసి. కౌతూహలసంభావితుడై. కౌతూహల. వేడుకచేతను. సంభావితుడై. మన్ననచేయబడ్డవాడై. అనగా వేడుకగలవాడై. అలకాకరాజశేఖరుడు. వాయసరాజేంద్రుడైన మేఘవర్ణుడు. అప్పుడు. ఆకాలమందు చిరజీవికి. చిరజీవియనే మంత్రితోడను. అనియెన్. ఇట్లనిపలుకుచున్నాడు.

౩౫౦. క. పగవాని గృహము మృత్యుప్రముఖముగ మచ్చో నిన్నిదివసములు కష్టాయె
పగిది జరియించితివని। వగచిన చిరజీవి మేఘవర్ణునకనియెన్.

టీక. పగవాని గృహము. శత్రువునియిల్లు. మృత్యుప్రముఖము. కాలవక్త్రమువంటిది. అచ్చోన్. అటువంటి పగవానియింటను. ఇన్నిదివసములు. యిన్నాళ్లు. కష్టాయెపగిదిజరియించితివి. కటకటా యేరీతిన సంచరి

స్తివినీవ్రి. అనివగచిన. అనివేష్టువర్ణుండు దుఃఖింపగాను. చిరజీవి మేఘవర్ణునకనియెం. ఆ చిరజీవి మేఘవర్ణునితో పలుకుచున్నాడు.

౩౪౧౧. చ. అడకువ కార్యకాంక్షియగు నాతడు తేజము డాచి దుఃస్థితుల్
గుడుచుచు నీచుబ్బి తిరుగుండి విషజ్జయమైత్రి ధరిత్రిచే
ర్పడిన సహోదరుల్ దనకు బ్రాప్యగనుండియు పుణ్యగాథలం
గడపడె మత్స్యరాజుసముఖంబున ధర్మసుతుండు కాలముల్.

టీక. అడకువ. వినయముచేతను. కార్యకాంక్షియగునాతడు. ప్రయోజనార్థియైనవాడు. తేజముడాచి. తనప్రతాపమణచుకొని. దుఃస్థితుల్. కష్టములను. కుడుచుచు. అనుభవించుచున్న. నీచుబ్బితిరుగ. హీనపురుషుని సేవించుకొనుచున్న సంచరించును. ఎట్లనంటేను. దివిషజ్జయమైత్రి. దివిషత్. దేవతలను. జయమైత్రి. గెలిచెటివారై. ధరిత్రిచేర్పడిన. భూమిలోప్రసిద్ధి వహించినట్టువంటి. సహోదరుల్. భీమార్జునాదులైన తమ్ములు. తనకు ప్రాప్యగనుండియు తనకుసహాయముగనున్నప్పటికిన్ని. ధర్మసుతుండు. యుధిష్ఠిరుడు ధర్మరాజను తమ మత్స్యరాజుసముఖంబున. విరాటరాజుసన్నిధియందు. పుణ్యగాథలన్. పవిత్రములగు కథలచేతను. కాలముల్ గడపడె. దినములతో. లేదా. కాలయాపన చేయలేదాయనుట.

౩౪౧౨. ఉ. పౌరుషమున్ మహాబలము పండితభావముగల్గి నట్టియా
ధీరుడు కార్యహానిరతిం బరుగుల్వు మహానసాగ్నిధూ
మారుణితాక్షులుం మలినమైనపటంబు మషీవిదూషితా
కారము దర్వియుర్ మెరయగా నలభీముడు మాత్స్యుగుల్లెడే.

టీక. పౌరుషమున్. ప్రతాపమున్ను. మహాబలము. శరీరసత్వమున్ను. పండితభావము. జ్ఞానమున్ను. కల్గినట్టియా ధీరుడు. అన్నిష్టువంటియటువంటి ధైర్యవంతుడు. కార్యహానిరతిన్. పనిచక్కజేసుకొనవలెనెయ్యిచ్చచేతను. పరాకులో. అన్యపురుషుని సేవించును. ఎట్లనంటె. మహానసాగ్నిధూమారుణితాక్షులున్. మహానస. వంటయింటియందలి. అగ్నిధూమ. వర్ణాయుక్తపొగచేతను. అరుణిత. ఎఱ్ఱగాచేయబడ్డట్టువంటి. అక్షులున్. నేత్రములున్ను. మలినమైనపటంబు. నల్లని వస్త్రమున్ను. అనగా మసిగుడ్డ. మషీవిదూషితాకారము. మషీ. మసి

చేతను. విదూషిత. తిరస్కరింపబడ్డట్టువంటి. ఆకారము. ఆకృతియున్ను. దర్వియుర్. తెడ్డున్ను. మెరయగా. ఇదియొప్పుచుండగా. అలభీముడు. ఆవడమునది. భీమసేనుడనుట. మాత్స్యుగుల్లెడే. విరాటరాజును సేవింపడా. దర్వియనగా గరిటెయున్ను.

౩౪౧౩. ఉ. పౌరుషముజ్జగించి నగుబాటున కోరిచి సాధుగర్హితా
కారతకాలకాంక్ష పాసగన్ని జకార్యమునర్థు గాండివ
జ్యారవదేవదత్తరవసంక్షుభితాష్టహరిత్కరిశ్రుతి
ద్వారుడు క్రీడి మత్స్యపురివాడ బృహన్నలయైనటింపడే.

టీక. పౌరుషముజ్జగించి. ప్రతాపమణచుకొని. నగుబాటున కోరిచి. సిగ్గుబాటులకు సహించుకొని. సాధుగర్హితాకారత. సాధుసత్పురుషులచేత. గర్హిత. నిందింపబడ్డట్టువంటి. ఆకారత. ఆకృతిగలవాడైచేతను. కాలకాంక్షపాసగన్. సమయమును కోరుటను మఱవకగాను. నిజకార్యమునర్థు. వీరుపురుషుడు తనపనిచక్కజేసికొనును. ఎట్లనంటేను. గాండివజ్యారవదేవదత్తరవసంక్షుభితాష్టహరిత్కరిశ్రుతిద్వారుడు. గాండివ. గాండివమనేటి వింటియొక్క. జ్యా. అల్లెత్రాటియొక్క. రవ. ధ్వనిచేతనున్ను. దేవదత్త. దేవదత్తమనే శంఖముయొక్క. రవ. నాదముచేతను. సంక్షుభిత. కలతపెట్టబడ్డట్టువంటి. అష్ట. ఎనిమిదైనట్టువంటి. హరిత్కరి. దిగ్గజములయొక్క. శ్రుతిద్వారుడు. కర్ణరంధ్రములు గలిగినట్టువంటి. క్రీడి. కవ్వడి. అర్జునుడనుట. మత్స్యపురివాడ. విరాటపురమందు. బృహన్నలయై. పేడిమూతివాడై. నటింపడా. సంచరింపడా.

౩౪౧౪. ఒకదెస కార్యహానమున నుండకనేరికినైన దీరదం
తకనిభసత్త్వుడా దరణాధాముకేటాల్పుడయ్యుండవిక్రమా
ధికుడు విలాసవిభ్రమణదేశము మాద్రికిదుల్తపుత్రుడా
నకులుడు మత్స్యరాజుభవనంబున సాహిణియై జరింపడే.

టీక. ఒకదెస. ఒకదిక్కునయందు. కార్యహానమున. పనిని వహించియుండుటచేతను. ఏరికైన. ఏలాటివారికైనా. ఉండకదీరదు. నివసింపగడవదు. కాబట్టియుండవలెను. ఎట్లనంటె. అంతకనిభసత్త్వుడు. అంతక. య

మద్ధర్మరాజుతోడను. నిభసదృశ. సమానమైనటువంటి. సత్యుడు. తథ్యముగలిగినట్టువంటిన్ని. ఇక్కడ నిభశబ్దము తోడవి
గ్రహము చేయగూడదు గనుక సదృశశబ్దము వ్రాశినాము. ఆదరణాధామకటాక్షుడు. ఆదరణ. శ్రద్ధకు. ధా
మ. గృహమైనటువంటి. కటాక్షుడు. కడకంటిచూపుగలవాడున్ను. అఖండవిక్రమాధికుడు. అఖండ. సంపూర్ణమైన
టువంటి. విక్రమ. పరాక్రమమందు. అధికుడు. శ్రేష్ఠుడైనవాడున్ను. విలాసవిశ్రమణదేశము. విలాస. క్రీడకు.
విశ్రమణదేశము విశ్రాంతిస్థానమైనవాడున్ను. మాద్రీకడుపుల పుత్రుడు. మాద్రియనే స్త్రీకి పెద్దకుమారుడైనట్టు
వంటి. నకులుడు. నకులుడనే పాండవేయుడు. మత్స్యరాజభవనంబున. విరాటుని గృహమందు. సాహిణియై. అశ్వ
శిక్షకుడై. అనగా గుఱ్ఱాలకు అప్పజెప్పవాడై. చరింపడె. మెలగడా. అనగా మెలగెననుట.

౩౫౫. చ. భుజబలశాలి నీతిపరిపూర్ణుడు రూపవిలాసవారిష
ద్భవజుడు వారిజయాభిముఖ్యధర్ముడతిప్రియభాషుడాశ్రిత
ద్విజనిధి కార్యవాహనిరతి న్నిజవేషము గప్పిపుచ్చి గో
వ్రజములగాచువాడయి విరాటుపురిన్ సహదేవుడుండడే.

టీక. భుజబలశాలి. భుజబల. బాహువీర్యముచేతను. శాలి. ఒప్పుచున్నవాడున్ను. నీతిపరిపూర్ణుడు. నీతి. న్యా
యమందు. పరిపూర్ణుడు. నిండారినవాడున్ను. రూపవిలాసవారిషద్భవజుడు. రూపవిలాస. చక్కదనమం
దు. వారిషద్భవజుడు. మన్మథుడైనట్టువంటివాడున్ను. వారిజయాభిముఖ్యధర్ముడు. వారిజయ. దిగ్విజయము
నకు. అభిముఖ్య. ఎదురించినట్టువంటి. ధర్ముడు. ప్రతాపముగలవాడున్ను. అతిప్రియభాషుడు. అతిప్రి
య. మిక్కిలి యిష్టమైన. భాషుడు. మాటలుగలవాడున్ను. ఆశ్రితద్విజనిధి. ఆశ్రిత. తన్ను నాశ్రయించినట్టువంటి
ద్విజ. బ్రాహ్మణులకు. నిధి. ధనరాశియైనవాడున్ను. కార్యవాహనిరతిన్. ప్రయోజనవహనమందలి
యాసక్తిచేతను. నిజవేషము గప్పిపుచ్చి. తనయాకారము కనుపడకుండా దాచి. గోవ్రజములగాచువాడ
యి. ఆవుల రక్షించేవాడై. విరాటుపురిన్. మాత్స్యుని పట్టణమందు. సహదేవుడుండడే. సహదేవుడనే పాండవే
యుడుండలేదా.

౩౫౬. ఉ. కాలముదాటనేర్చిరి ఘనుల్ కాల్గలవారలు వారిరాశికీ
లాలపరీతభూతవిపులా నృపరాజముఖీ శిరస్థల
స్థాలఘురత్నభానునికషాతిసముత్విషదంఘ్రిపద్మపాం

చాలతనూజ తుత్తుపనిసల్పదె దైవగతిం సుదేష్ణకున్.

టీక. కాలముదాటను. సమయము నతిక్రమించుటకు. ఘనుల్ కాల్గలవారలు. భూమియందు పేరుసమర్థులు. వారిరా
శికీలాలపరీతభూతవిపులా నృపరాజముఖీ శిరస్థలస్థాలఘురత్నభానునికషాతిసముత్విషదంఘ్రిపద్మా. వారి
రాశి. సముద్రముయొక్క. కీలాల. ఉదకముచేతను. పరీతభూత. చుట్టుకొనబడ్డట్టువంటి. విపులా. భూమియం
దుంచున్నట్టువంటి. నృపరాజముఖీ. చంద్రవదనలైన క్షత్రియస్త్రీలయొక్క. శిరస్థల. శీర్షభాగములయందు. స్థ
లున్నట్టువంటి. అలఘు. అధికములైనటువంటి. రత్న. మణులయొక్క. భాను. కాంతులయొక్క. నికష. ఒరియుట
చేతను. సముత్విషత్. ప్రకాశిస్తున్నటువంటి. అంఘ్రిపద్మ. చరణసరోజములు గలిగినట్టువంటి. అనగా నాలు
గు సముద్రముల లోపలగా భూలోకమందున్న సర్వరాజస్త్రీలచేత నమస్కారము తీసుకొనేటువంటి దనిత్రాప్పు
ర్యము. అటువంటి. పాంచాలతనూజ. ద్రౌపదీదేవి. దైవగతిన్. విధివశముచేతను. సుదేష్ణకున్. విరాటుని భా
ర్యకు. తుత్తుపని చేయదా. దానిచేసే కార్యము నెనర్చలేదా. అనగా. నెనర్చెననుట.

వ. అని చెప్పిన బాష్పనిష్పీడితాక్షుండై వాయసాధ్యక్షుండు చిరజీవినాలోకించి.

టీక. అని చెప్పిన. అనియీ ప్రకారము చిరజీవి పల్కగానే. బాష్పనిష్పీడితాక్షుండై. బాష్ప. కన్నీళ్లచేత. నిష్పీ
డిత. పూర్ణబట్టబడ్డట్టువంటి. అక్షుండై. నేత్రములుగలవాడై. వాయసాధ్యక్షుండు. మేఘవర్ణుడు. చిరజీవి
నాలోకించి. చిరజీవిని చూచి యిట్లా చెప్పుచున్నాడు.

౩౫౭. క. పరదేశమఖిలదుఃఖా, కరము మదీయోపదేశగమ్యుడవై కా
ర్యరతిభరమోర్చి రిపుమందిరమున నెట్లుంగి నుండితివి చిరజీవీ.

టీక. పరదేశము. అన్యస్థానము. శత్రుస్థానమున్ను. అఖిలదుఃఖాకరము. అఖిల. సమస్తమైనటువంటి.
దుఃఖ. ఆపదలకు. ఆకరము. స్థానమైనట్టువంటిది. మదీయోపదేశగమ్యుడవై. మదీయ. నాసంబంధమై
నటువంటి. ఉపదేశ. బోధకు. గమ్యుడవై. పొందదగినవాడవై. అనగా నాయాజ్ఞావశుడవై. కార్య
రతిభరము. ప్రయోజననిర్వాహకత్వమును. ఓర్చి. సహించుకున్నవాడవై. రిపుమందిరమున. శత్రుగృ

హాసమందు. పక్షింగినుండితివి చిరజీవి. ఓ చిరజీవి యేరీతిని వసించినవాడవైతివి.

3౯౬. క. ఘూకములు దెగడ ఘూకాధ్యక్షాకాంతుడు గారవంబు సలుపగ ప్రతిప
క్షాకమున నుంటివిద్దశ। నాకతమున నీకుగలిగెనా చిరజీవి.

టీక. ఘూకములు దెగడ. గూబలన్నియును నిందింపగా. ఘూకాధ్యక్షాకాంతుడు. గూబరాజైనయరిమర్దనుడు. గారవంబు సలుపగ. గొప్పజేయగా. ప్రతిపక్షాకమున. ప్రతిపక్ష. శత్రువులయొక్క. ఓకమున. గృహమందు. ఉంటివి. నివసించితివి. ఇద్దశ. ఈయవస్థ. నాకతమున గలిగెనా చిరజీవి. ఓ చిరజీవి నన్నుంచి సంభవించెను గదా.

3౯౭. సీ. అనివిన్నదైనవాయసరాజునీక్షించి। యచ్చిరజీవి యిట్లనియె మత్రి
తరువ్రేననీయాజ్ఞ తలమోచియేనుండు। తరిమదాంధదివాంధతతులవచ్చి
కలయనీక్షించి బిరాపాలుకు పెకేకున్న। తెరలివచ్చినతోవ మరలిచనగ
నున్నవన్నెరుగనేను కశబ్దము నరించి। క్రమ్మరించితి కార్యకరణబుద్ధి

3౯౮. తే. నప్పుడు విక్రీతమూర్తినైయున్న నన్నులూ। కములుగాంచి యెరుగగానతులిత
నింద్యకలిమి సంహారింపకే సంపక। నాదరమున భర్త కల్పగించె.

టీక. అనివిన్నదైనవాయసరాజునీక్షించి. ఈప్రకారముపలికి చిన్నబోయియున్నటువంటి కాకవిభుని జూచి. ఆచ్చిరజీవి యిట్లనియె. ఆ చిరజీవియనే మంత్రి యీవక్ష్యమాణప్రకారము పలుకుచున్నాడు. మంత్రి తరువ్రేన. వటవృక్షమునందు. నీయాజ్ఞ తలమోచియేనుండు తరి. నీశాసనమును శిరసావహించి నేనున్న సమయమందు. మదాంధదివాంధతతులు. మద. గర్వముచేతను. అంధ. కండ్లుగానకుండునటువంటి. దివాంధ. గుడ్లగూబలయొక్క. తతులు. సమూహములు. వచ్చి. ఏతెంచి. కలయనీక్షించి. పరిశోధించిచూచి. బిరాపాలుకుపెకేకున్న. బిరాజాడ కానకపోయినందున. తెరలివచ్చిన తోవ మరలిచనగనున్న. చలించితిరిగి యేతెంచినదారిపోవను ద్యుక్తములై యుండగానే. నన్నెరుగనేను కశబ్దము నరించి. నాయునికి వారికి తెలియుటకు నేను కకూతవేసి. క్రమ్మరించితి కార్యకరణబుద్ధి. పనిచేయుదామనే ప్రజ్ఞచేత వారి నిమళ్లిస్తిని. అప్పుడు. ఆసమయమందు. విక్రీతమూర్తి నైయున్న నన్ను. శరీరమువైకల్యమును బొందియున్న నన్ను. ఉలూకములు గాంచి. ఆ గుడ్లగూబలు చూ

చి. ఎరుగగానతులిత. పూర్వము నన్నువారితెలియును గనుక. ఇంద్యకలిమి. ఇష్టము గలిగి. సంహారింపక. నన్ను చంపక. సంపక. శ్రమపెట్టక. ఆదరమున భర్త కల్పగించె. శ్రద్ధచేత నెనిపోయి తమరాజుయొక్క ఆధీనముజేసినవారాయెను.

3౯౯. వ. అప్పుడు ఘూకవల్లభుండు ననుంజూచి నీవెవ్వండవని యడిగిన మేఘవర్ణునకుము
ఖ్యదండనాథుండనగు చిరజీవి నని చెప్పితి నప్పలుకులు విని మంత్రులరావించి మం
త్రకూటంబున నన్నుంజూపి యితనికుచితంబగు కార్యంబెక్కరుకరచెప్పుండనిన నం
దు రక్తాక్షుండనువాడొక్కరుండు దక్క తక్కిన వారందరు నాపక్షంబుపలికిరి రాజు
ను వారివాక్యంబులంగీకరించి నీతిదక్షుండగు రక్తాక్షుదెస నాదరణజేయకయ్యె
కాలపక్వంబును నట్టిది.

టీక. అప్పుడు. ఆత్లానన్ను పట్టుగించిన సమయమందు. ఘూకవల్లభుండు. గూబరాజైనయరిమర్దనుడు. ననుంజూచి నీవెవ్వండవనియడిగిన. నాదిక్కుగనుగొని నీవెవ్వడవు చెప్పుమని ప్రశ్నసేయగానే. మేఘవర్ణునకు. మేఘవర్ణుడనే వాయసరాజునకు. ముఖ్యదండనాథుండనగు చిరజీవియనుపేరుగలవాడనని చెప్పితి. కేవలప్రధానియైన చిరజీవియనే నామము గలవాడనని పలికితిని. సేనానాయకుడనని చెప్పవచ్చును. అప్పలుకులు విని. ఆమాటలు నాలించి. మంత్రులరావించి. ప్రధానులపిలుపించి. మంత్రకూటంబున. ఆలోచింపయోగ్యమైన గృహమందు కూర్చుండి. నన్నుంజూపి. ఆ మంత్రులకు నాదిక్కుచూపరచి. ఇతనికుచితంబగుకార్యంబెక్కరుకరచెప్పుండనిన. ఈచిరజీవికి చేయవలసినపనియేమోదాన్ని ప్రత్యేకప్రత్యేకముగా పల్కుడని యరిమర్దనుడడుగగానే. అందు రక్తాక్షుండనువాడొక్కరుండు దక్క. ఆ మంత్రులలో రక్తాక్షుండనే మంత్రి మాత్రము కాక. తక్కినవారందరు నాపక్షంబుపలికిరి. మిగిలిన మంత్రులందరున్ను నాకు సహాయముగా చెప్పిరి. రాజును. అరిమర్దనుడున్ను. వారిమాటలంగీకరించి. ఆదుర్మంత్రులపలుకులు విని. నీతిదక్షుండను. నయవిద్యయందు సమర్థుడైనటువంటి. రక్తాక్షుదెస. రక్తాక్షుడనే మంత్రివిషయము. ఆదరణజేయకయ్యె. శ్రద్ధజేయకపోయెను. కాలపక్వంబును నట్టిది. సమయపరిపాకంబును నటువంటిదై ఘటించెను.

3౧౦౧. క. జనియింపంగల కార్యము। మనమున దగనిశ్చయించి మంత్రిసునీతిన్.

వినుపించినవినసొల్లని చెనటికి ముకుబంటిగాదె చేటుంబాటుల్.

టీక. జనియింపంగలకార్యము. ముందుకలగుచుండెడిప్రయోజనమును. మనమునదగ నిశ్చయించి. మనస్సులోనను చింతంగా నిర్ణయపరచుకొని. మంత్రి. ప్రధాని. సునీతిన్. మంచిన్యాయముచేతను. వినుపించిన. శ్రుతపరచితే. వినసొల్లని చెనటికి. ఆలింపనేరని దుష్టభూపతికి. చేటుంబాటుల్. కీడున్నుయాపదయున్ను. ముకుబంటిగాదె. నాసికము[illegible]గా గలదుగదా. అనగా నిండా కీడు గలదని తాత్పర్యము.

౩౭౪. తే. గగనమంటిన రోషాగ్ని గాఢశాంతి। నీరమున శీతలము జేయనేర్చు మంత్రి
చిరహితారంభపరుడైన సేవకుండు। కార్యనిర్వాహకుడు జూవె కరటముఖ్య॥

టీక. గగనమంటిన. ఆకాశపర్యంతమున్ను వ్యాపించినట్టువంటి. రోషాగ్ని. కోపమనే వహ్నిని. గాఢశాంతినీరమున. గాఢ. దృఢమైనట్టువంటి. శాంతి. ఓర్పనేటి. నీరమున. ఉదకముచేతను. మంత్రి. ప్రధాని. శీతలముజేయనేర్చు. చల్లగగావింపశక్తుడగును. చిరహితారంభపరుడైన. చిర. విస్తారమైన. హిత. ఇష్టార్థముయొక్క. ఆరంభ. ప్రారంభమందు. పరుడైన. ఆసక్తుడైనట్టువంటి. సేవకుండు. పరిజనుడు. కరటముఖ్య. ఓ వాయసశ్రేష్ఠుడా. కార్యనిర్వాహకుడు జూవె. ప్రయోజనమునెరవేర్చేటివాడుసుమీ.

౩౭౫. క. తానెంతకార్యపారగుడైన రహస్యమున మంత్రి నడుగక ధరణీ
జానికినే కార్యంబుల్। బూనందగదుద్ధతప్రభుత్వప్రజ్ఞన్.

టీక. తానెంతకార్యపారగుడైనన్. ప్రభువైతానెలాగంటి ప్రయోజనదక్షుడైనప్పటికిన్ని. రహస్యమున. ఏకాంతమందు. మంత్రి నడుగక. ప్రధానితోడ నాలోచింపక. ధరణీజానికి. రాజునకు. ఏకార్యంబుల్. ఏపనిన్ని ఉద్ధతప్రభుత్వప్రజ్ఞన్. ఉద్ధత. దుస్సహస్వభావమైన. ప్రభుత్వ. ప్రాభవమైన. ప్రజ్ఞన్. బుద్ధిచేతను. పూనందగదు ఆరంభించకూడదు.

౩౭౬. ఉ. ముప్పదిమూడుకోటుల సుమూర్తుల వేల్పుల నేలు వజ్రియు
ప్పప్పయవార్యకార్యకరణోద్ధులపట్టున నించుకేనియుం
జెప్పనివాడె యుక్తినయశీలి బృహస్పతి గోపనంబునం
జెప్పిన ప్రాప్తి జేయక విశృంఖలవృత్తి జరింపనేర్చునే.

టీక. ముప్పదిమూడుకోటుల. త్రయస్త్రింశత్కోటులయిన. ముప్పైమూడుకోట్లైనట్టువంటియున్నట్టి. సుమూర్తుల. మంచిశరీరము గలిగినట్టువంటి. వేల్పుల. దేవతలను. ఏలు. పాలిస్తున్నట్టువంటి. వజ్రి. దేవేంద్రుడు. అప్పప్ప. అనిఆశ్చర్యోక్తి. అవార్యకార్యకరణోద్ధులపట్టున. అవార్య. నివారింప గూడనట్టువంటి. కార్య. ప్రయోజనములను. కరణోద్ధులపట్టున. చేసుటయందైనవాట్లయందు. ఇంచుకేనియున్. కొంచెమైనప్పటికిన్ని. చెప్పనివాడె. దేవేంద్రుడు పల్కకయూరకయుండువాడేనా. యుక్తినయశీలి. ఆటువంటి నీతిమంతుడైన. బృహస్పతి. సురగురుడు. గోపనంబునం జెప్పిన. రహస్యముగా నింద్రునికి వచించినట్టైతే. ప్రాప్తి జేయక. ఆకార్యారంభముగావింపక. విశృంఖలవృత్తి. అడ్డములేని వ్యాపారమున. జరింపనేర్చునే. మెలగగలడా. కార్యారంభములయందు బృహస్పతి చెప్పినప్రకారము యింద్రుడు చేసుగాని నిరాకరింపడని తాత్పర్యము.

౩౭౭. క. కావున రక్తాక్షుడు నయశాలి విదుడమ్మంత్రి మాట గురుమంత్రముగా
భావింపలేక కౌటర। పావకకీలాళిగా విధ్వస్తంబయ్యెన్.

టీక. కావున. ఆటుగనుక. రక్తాక్షుడు. రక్తాక్షుడనేటువంటి మంత్రి. నయకోవిదుడు. నీతిశాలి. ఆమ్మంత్రి మాట. ప్రధానియైన రక్తాక్షునిపలుకు. గురుమంత్రముగా భావింపలేక. విద్యోపదేశచెప్పినమనువుగాదలచాలక. కౌటరపావకకీలాళిగా విధ్వస్తంబయ్యెన్. కౌటర. చెట్టతొఱ్ఱలయందు. పావక. అగ్నియొక్క కీలాళి. మంటలచేతను. కాళి. గుడ్లగూబలు దగ్ధమై. ధ్వస్తంబయ్యెన్. బూడిదయ్యెపోయెనను.

౩౭౮. చ. అరయగ దుష్టమంత్రి నివహంబుల పారము గల్గియుండనే
పేరుష్టునకెట్టిదోషములు పొందవె రోగములెట్టుపథ్యబం
ధురగల రింపవె జనుని దుష్టపదుష్ట్ర్య వెలక్ష్మియెట్టినిం
జిరపదగర్వదర్పితుని జేయదు పైకొనవే రిసాపదల్.

టీక. అరయగ. విచారింపగా. దుష్టమంత్రినివహంబులు. దుష్టమంత్రి. దుర్మార్గులైనప్రధానులయొక్క. నివహంబులు. సమూహములు. ఆపారముగల్గియుండన్. అనేకముపొందియుండగా. ఏపురుషున్. ఏజనున్ని. అనేకదోషములు పొందవే. అనీతి. నంకరవిహతముపల్లఫ్తిగిన. దోషములు. వ్యాపారాతములు

పొందవు. చెందకపోవును. దుష్టమంత్రులఁ జేర్చుకున్నవాఁడు యెట్టైనప్పటికిన్ని అనేకదోషములవాఁడై పొందునని తాత్పర్యము. రోగములు. వ్యాధులు. ఏరుపథ్యబంధురుగలిగింపవు. వైద్యునిచేత చెప్పఁబడినపథ్యము చేయనియ్య పురుషుని శ్రమపెట్టవు. ఎవ్వనైనా శ్రమపెట్టునని తాత్పర్యము. ఏజనుని ద్వేషింపదు మృత్యువు. చంపదు దేవతయె మానవునిన్ని చంపదు. ఎవ్వనైనా చంపునని తాత్పర్యము. లక్ష్మి. సంపద. ఎవ్వనికి. ఏపురుషుని. చిరముదగర్వదర్పితునిజేయదు. చిర. బహుకాలమును ప్రవర్తించెప్పువంటి. మదగర్వ. ధనమదమువల్లనైనయహంకారముచేతను. దర్పితునిజేయదు. గర్వింపబడ్డవాన్ని గావింపదు. సంపదయెవన్నైనా గర్విష్ఠుజేసునని తాత్పర్యము. పైకానవేకి నాపదవ. విపత్తునే జనున్నింయాక్రమింపవు. ఎవన్నైనా యాపదలుపైకానునని తాత్పర్యము.

౩౮౯. వ. లోభికికీర్తియు ఖలునకు మైత్రియు నష్టక్రియునకు కులంబును ధనార్జనతత్పరునకు ధర్మం
బును నలసునకు విద్యయు గృపణునకు సౌఖ్యంబును ప్రమత్తసచివుండగు జగతీపతికి
రాజ్యంబును లేదు. పెండియు నీరసంధనంబులవన్నియు మూర్ఖులందు శోకంబును చ
పలచిత్తులయందు కోపంబును దయావంతులయందు ధర్మంబును మహాత్ములయం
దు ధైర్యంబును వృద్ధిఁబొందునదియుష్ఠుండె.

టీ. లోభికి కీర్తియు. ధనలుబ్ధునకు యశస్సున్ను. ఖలునకు మైత్రియు. దుర్జనునికి సఖ్యమున్ను. నష్టక్రియునకు కులంబును. అనాచారునికి వంశమున్ను. ధనార్జనతత్పరునకు ధర్మంబును. అర్థసంపాదనయందు ఆసక్తుడైనవానికి సద్విషయమందు ప్రవృత్తియోగమున్ను. అలసునకు విద్యయు. సోమరివానికి చదువున్ను. కృపణునకు సౌఖ్యంబును. కష్టజనునకు భోగమున్ను. ప్రమత్తసచివుండగు జగతీపతికి. మదాంధులైనమంత్రులుగలిగిన రాజునకు. రాజ్యంబును. దేశమున్నూ లేదు. నాస్తి. ఈప్రకారముచెప్పినపురుషులకు యీచెప్పినగుణములుండవనితాత్పర్యము. పెండియు. మరిన్ని. నీరసంధనంబులవన్నియు. ఏండుకట్టెలంటున్ అగ్నియున్ను. మూర్ఖులందు శోకంబును. అవివేకులయందు దుఃఖమున్ను. చపలచిత్తులయందు కోపంబును. మనస్సునిల్చియుండనివారియందు కోపమున్ను. దయావంతులయందు ధర్మంబును. కరుణగలజనులందును సద్విషయప్రవృత్తియున్ను. మహాత్ములయందు ధైర్యంబును. మహానుభావులయందు ధీరత్వమున్ను. వృద్ధిబొందును. ఈచెప్పినపురు

షులయందు యీధర్మములు హెచ్చుచుండునని తాత్పర్యము. అదియుష్టుండె. ఆమాటలన్నాయుండని. యీకాచెప్పుచున్నానని చిరజీవి చెప్పుచున్నాడు.

౩౯౦. క. బలనగుణనంతకుపగరుండలనిడెకొని తిరుగునీతితత్త్వజ్ఞుఁడుమున్
జలుపాముకండట్టిదయ్యె। మలుగుందనదియనేకమండూకములన్.

టీక. నీతితత్త్వజ్ఞుడు. నయశాస్త్రసంపన్నుడు. బలనగునంతకు. కార్యముతనకువశమయ్యేపర్యంతమున్ను. పగరున్. శత్రువున్ని. తలఁబడుకొని తిరుగు. నెత్తిసెక్కించుకొనిసంచరించును. ఏట్లనంటే. మున్ జలుపాముకండు. పూర్వమొకసర్పమున్ను. అట్టిదయ్యె. అట్లా శత్రువున్ని నెత్తిమెక్కించుకున్నది. మలుగుగ్. ఒకమడుగుయందు. అనేకమండూకములన్. కప్పలను. తినదె. భక్షింపదా.

౩౯౧. క. అనివిని మేఘవర్ణుండనురాగరసాబ్ధితేలలాడుచు విద్యా
ఖనికాయెట్లీకథ చెప్పుమనుడశ్చిరజీవి వాయసాగ్రణికనియెన్.

టీక. అనివిని. ఈప్రకారము చిరజీవిచెప్పగానే శ్రుతమయ్యె. మేఘవర్ణుడు. కాకరాజు. అనురాగరసాబ్ధిన్. అనురాగరస. అనురక్తిరసమనేటి. అబ్ధిన్. సముద్రమందు. ఓలలాడుచు. జలక్రీడచేయుచున్ను. అనగా అనురాగవంతుడై. విద్యాఖనికా. చదువులకుస్థానభూతుడైనచిరజీవి. ఏట్లీకథచెప్పుమనుడున్. ఈగాథయేప్రకారమోపల్కుమనగా. అశ్చిరజీవి వాయసాగ్రణికనియెన్. ఆచిరజీవి కాకరాజుతో చెప్పుచున్నాడు.

౩౯౨. సీ. వినుపూర్వమున మందవిదుడనుకాలాహి। యాహారకాంక్షనహర్నిశమును
బరచియుండెడుకచోటబహుభేకకలకలప్రవిభిన్న సకలదిగ్భాగమైన
హ్రదముఁగన్గొనిలోనికరుగనేదిక్కునఁ దరుపుగానక తీరధరణి నిలిచి
కుంభినిఫణమునాడికొనిడిల్లబడినట్లు। పరవశగతిఁ దన్నుపగిదినుండ.

౩౯౩. తే. బలికెమండూకపతి యహో ఫణివతంస। ప్రాణములలోచనంబుల వదిలపరచి
కొలచియుల్లకయుట్లుండ నేలనేల। చిత్రమిటునే నిభక్షింపరాదె.

టీక. వినుము. ఆలకింపవోయి వాయసరాజా. పూర్వమున. గతకాలమందు. మందవిదుడనుకాలాహి.

మందవిషుడనే పేరుగలిగిన కృష్ణసర్పము. ఆహారకాంక్షచే. శ్రమచేతను. అహార్యములను బరచి. ప్రాతఃకాలమందు పోయి. ఒండొకచోట. ఒకానొకకష్టలమందు. బహుభేకకలకలప్రవిభిన్నసకలదిక్కైనది. బహు. అనేకములైనట్టువంటి. భేక. కప్పలయొక్క. కలకల. కోలాహలధ్వనులచేతను. ప్రవిభిన్న. పగలగొట్టబడ్డట్టువంటి. సకల. సమస్తమైనట్టువంటి. దిక్కైన. హరిత్ప్రదేశములు గలిగినట్టువంటి. హ్రదమును గన్గొని. ఒకమడుగును చూచి. లోనికరుగనేదికృత్రిమమైన... అమడుగులోపలికి పోవడానికు యే భాగమందున్నదో వగవలేక. తీరదరిని నిలిచి. ఒడ్డుననుండుకొని. కుంభినిపతనమూడెకొని. పడగనేలవేసుకొని. జిల్లెచెడినట్టు. దేహమందు దార్ఢ్యము లేకనిస్త్రాణయై యుండినట్టున్న. పరవశంగతి. తలవేకపరాధీనమైనట్టున్న. ఉన్నదిగానుండ. శోకించెనున్న ఆసర్పము పడియుండగా. వలికెముండూకపతి. భేకరాజు సర్పమును జూచి చెప్పెను. అహో మాపాలిటిదైవంబ. ఓ మహానుభావ సర్పశ్రేష్ఠుడా. ప్రాణములలోచనంబులపదిలపరచి. కండ్లనుదృష్టి తప్పకొనెని. పరచియుల్లము. మాం సముకాలిపోక. ఇట్లుండనేల. భూమియందేలతిరంయుండదేమి. చిత్రము. ఆశ్చర్యము. ఏమిటోనిది భ్రమపోరాదు. ఏజంతువులనైనా తినరాదా.

౩౮౪. క. తలద్రిప్పక క్రుంగుదువు ఏలముపుహో బలునింకుండవాని దేహోని కలతంబడనేకార్యము. కలిగెనుకోయనినపన్నగం జిల్లడియెన్.

టీక. మహో బలునిరుంత వాని. సాయుదేవుని కుంతవాక్యేన. కేవలము. మిక్కిలి. తలద్రిప్పక క్రుంగుదువు. తలదించుక తలతోకూడా క్రుంగుదువు. అయ్యా. అనిష్టసమ్మోక్తి. కలతంబడ. ఇట్లావైకల్యము చెందుటకు ఏకార్యము కలిగెనుకోయనిన. ఏమిహేతువు చుట్టెనో చెప్పుమని కప్పబలుకగానే. పన్నగంబిట్లనియెన్. సర్పముకప్పతో పల్కుచున్నది. మహో బలునియున్నకట్టు వలనకు నతిబలశాలిని నెర్చెప్పవచ్చును.

౩౮౫ వృత్త. ఓదయానిధీ దైవదోపపాదితుండనైననాకు కొలదులరకునాహారము లక నెరులు జెల్లి విదనుకపస్తుండవలయు దనకునాప్పడుమరియునద్దుర్భరంబు.

టీక. ఓదయానిధీ. కరుణానిధీ ప్రముఖంటియైనటుమండూకరాజా. దైవదోపపాదితుండనైననాకు. విధిచేత నియమింపబడ్డనాకు. పలదులరకునాహారము లక. ఊరకపిండ ఇట్లాఘటించుచును. ఒరులుపెట్టిన దనుక. పస్తుండవలయు దనకునాప్పడు. తనకుపరులు దెచ్చియిచ్చెగపర్యంతము ఉపవాసముండవలెనని సర్పముచెప్పగాను. మరియునద్దుర్భరంబు. తిరిగిరాకప్ప బలుకుచున్నది.

౩౮౬. క. అనిలాశనవల్లభ. ఘనహా చిత్రంబు పస్తుపారణములచే వనరంగారణమున్ననువిని యెదజెప్పుమన్న మందవిషుడిట్లనియెన్.

టీ. అనిలాశనవల్లభ. ఓయిసర్పరాజ చెప్పనహా విచిత్రంబు. పలికె టందుకద్భుతముగానున్నది. అహా. ఆశ్చర్యము. పస్తుపారణములచే. ఉపవాసములచేత నున్నాను వర్తనానిష్టతో భక్షించుటచేతనున్న. వనరన్. శ్రమపడుటకు. కారణమున్నను. హేతువున్నట్లైతే. వినియెదజెప్పుమన్న. ఆకథనాలించెదనుపల్కుమనికప్పయడుగగాను. మందవిషుడిట్లనియెన్. మందవిషుడనే సర్పముకప్పతో చెప్పుచున్నది.

౩౮౭. క. కేవలమూవహోరచ్ఛింబుబూనవగనొకనాటిరేయిభూగంబద్రుపం గావడెక్రుక్కెననొకభూదేవకుమారకుని గరచితింబడలుపడెన్.

టీక. కేవలము. మిక్కిలి. అహోరచ్ఛింబూనవగ. భుజించియాసక్తిచేతను పోచూచుండగా. ఒకనాటిరేయి. ఒకదివసమురాత్రికాలమందు. భూగంబద్రుపంగా. నాపడగచలించెట్టుగా. పడెక్రుక్కిన. మిక్కిలిమెట్టినట్టువంటి. ఒక భూదేవకుమారుని. ఒకబ్రాహ్మణపుత్రుని. కరచితింబడలుపడెన్. బలహీనమైపోయినట్లుగాదంశనముజేసితిని.

౩౮౮. క. కాకుబడి భీతిసాయంబూటాడంబరచి జనకునూరుద్వితయా స్ఫాటితమస్తకుడై శిశువేటుబడినకురరబోలెనేడ్చుచుండెన్.

టీక. కాకుబడి. ఆచిన్నవాడునాచేతకరవబడి. భీతి. భయముచేతను. కాయంబు. శరీరము. ఉబ్బాటాడంబరచి అల్లలనాడగాపరుగెత్తిపోయి. జనకుని. తండ్రియొక్క. ఊరుద్వితయాస్ఫాటితమస్తకుడై. ఊరుద్వితయ. రెండుతొడలయందు. ఆస్ఫాటిత. స్ఫుంటింపబడ్డట్టువంటి. మస్తకుడై. శిరస్సుగలవాడై. శిశువు. ఆచిన్నవాడు. ఏటుబడినకురరబోలెన్. దెబ్బతిన్నట్టువంటిజెల్లయనేపక్షివలెనే. ఏడ్చుచునుండెన్. దుఃఖపడుచుండెను.

౩౮౯. క. అడలునలముద్భుతత్పత్తి జడియకుమునివిప్రుజరచిజనకుండురమం డిడుకొనివమునుగడప్రడమిం గడునడకువనున్ననన్నుగనికోపమునన్.

టీక. అడలు నలముద్దు పట్టిం జడియకుమని. దుఃఖిస్తున్నయాగారాబుకుమారున్ని భయపడవద్దని. పిప్పు జరచి. పెన్న
నెదబ్బవేసి. చేతచరచియనుటు. జనకుండు. ఆ చిన్నవానితండ్రి. ఆరమందిడుపేని. కొడుకుకుసురుమ్ముబిగా దపండబెట్టు
కొని. మునుగడప్పడవిన్. ఆయునకుముందరితట్టు భూాబువిరాచ. కడునడకువమున్న. మిక్కిలియు గాగింయున్నాటువంటి
నన్ను గని. నన్ను బ్రాహ్మణుడు చూచి. కోపమునన్. క్రూరముచేతను.

౩౭౦. క. వసుధామరుడిట్లనె వెలి। విసరిన దమిసూరి విసపువిత్తా నెరారి
పసనాడెంగటుకటయా। కసుగందుం గుందుపెకకరవంబరవన్.

టీక. వసుధామరుడిట్లను. ఆబ్రాహ్మణుడూరితెపలికెను. వెలివిసరినతవిన్. బయలుపొందినకాంక్షచేతను. ఓరివిసపువి
త్తా. ఓరివిషబీజమా. అనగా దుష్టుడాయబితాత్పర్యము. కటకట. అయ్యయ్యో. ఈకసుగందున్. ఈపసిబిడ్డను. కుందు
లేక. వ్యసనపడక. కరవన్. దంశనముజేయుటకున్న. పరవన్. పారిపోవుటకున్న. నెరా పసనాడెన్. నీకుపదనుపెరితిరుగ
ర్తించెను.

౩౭౧. తే. కుటిలగతికి బుట్టు గుడ్డునకు దిన। శ్రుతివిహీనునకును గ్రూరమతికి
పాపజాతికిలవహింపుపరబాధా। చరణవిద్యనిన్నెసైపనగునె.

టీక. కుటిలగతికి. దుష్టవర్తనుడికిన్ని. పుట్టుగ్రుడ్డునకు. జాత్యంధునికిన్ని. అనుదినశ్రుతివిహీనునకును. అనుదిన. ప్రతి
దినమున్ను. శ్రుతివిహీనుడు. అనగాచెవిటివానికిన్ని. క్రూరమతికి. కఠినచిత్తునికిన్ని. పాపజాతికి. కలుషాత్మునకున్ను
ఈయ్యెదుగురికిన్ని. పరబాధాచరణవిద్య. పర. అన్యులకు. బాధాచరణ. ఇష్టముచేసుట. ఏలవహించు. ఏమిటికి
పొందును. కాబట్టి నీవున్నుయీయ్యెదుగుణములుగలవాడవైననిబ్రాహ్మణుడుసర్పముతోపలుకుచున్నాడు
అయిదుగుణములు సర్పమందెట్లాననెను. కుటిలగతి. వక్రగమనము గలిగినటువంటిదిన్ని. పుట్టుగ్రుడ్డు. అండము
దుత్పత్తిమైనదిన్ని. అనుదినశ్రుతివిహీనము. ఎప్పటికి చెవులు లేనిది. అనగా నేత్రమువచెవులుగానిసర్పమున
కువేరెచెవులులేవనితాత్పర్యము. క్రూరమతి. కఠినచిత్తము కలిగినదిన్ని. పాపజాతి. సర్పకులమందుగలదిన్ని
నిన్నుసైపనగునె. ఇటువంటివిన్నసహింపవచ్చునా అని బ్రాహ్మణుడు సర్పముతో పలికెను.

౩౭౨. చ. కడుదుడుకైనయిద్దురితకర్మమునింకెనిముంచుగాకెనె

క్రొడజననిచ్చు పుట్టపుర్రుగా కెంరగాకప్పుడప్పుతంత్రవర్గ
స్కడుగుభజించిభేకములవుస్తమునన్ భరియించికెల్లప్పియు
ప్పుడవిదయామతింగడుప్పబోాయగనుండు పాకాలిపాముననే.

టీక. కడుదుడుకైన. మిక్కిలికఠినమైనట్టువంటి. ఇద్దురితకర్మము. ఈపాపకార్యము. నింకెనిముంచుగాక. నిన్నుమన్న
ముచేసునుగాక. ఎక్రొడజననిచ్చు. ఏస్థలమునకుపోనిచ్చును. పుట్టపుర్రుగా. ఓసర్పమా. అనగా జోలెశయమును
టి. కురగాక. పనికిమాలి. ఎప్పుడు. ఎల్లప్పుడున్ను. అప్పుతంత్రవర్గ. పరాధీనప్పముచేతను. మడుగు భజించి. కులను
యుండుప్రవేశించి. భేకములకప్పలను. మస్తము సంభరియించి. నెత్తినయుక్కించుకుని. నెల్లి. ఆకప్పలుమోసవించి
ఎప్పుడు. ఎల్లప్పటికిన్ని. అవి. ఆకప్పలు. దయామతిన్. కరుణారసబుద్ధిచేతను. కడుప్పబోాయగనుండు. నీకునా
హారమియ్యగాభక్షించియుండుము. పోకాలిపామునన్. పోపాపముని యాబ్రాహ్మణుడుపల్కగానె.

౩౭౩. క. ధారాళచింతనంతః। క్రూరతపడి బిమ్మపిసాచికెంబిబ్రతుకంగా
నెారాజా వచ్చితినా।హారముమీరిడకెలిదయానాకనుడున్.

టీక. ధారాళచింతను. ఎడబాయనిమోసమా విచారముచేతను. అంతఃక్రూరతచెడి. మనస్సులోనున్నకఠినబుద్ధివిడిచి. బి
మ్మపిసాచికెంబిబ్రతుకంగా. బిమ్మనమోసుకునిజీవించుటకుగా. ఓరాజా. భేకరాజా. వచ్చితి. ఆగతుడనైతి. ఆహా
రముమీరిడకెలిదయానాకనుడున్. నాకుభోజనముమీరుబెట్టెపర్యంతముమన్న అబ్రాహ్మణుమయ్యెంయనిసర్పముపలు
కగానె.

౩౭౪. క. ఆరోహణకౌతూహలసారభ్యముబిరాసుమెత్త జలపాదుడుదు
ష్టోరగభాషణములు మాయారూపములనకనిజములనితనలోనన్.

టీ. ఆరోహణకౌతూహలసారభ్యము. ఆరోహణ. సర్పశిరస్సునెక్కవలెనని. కౌతూహల. వేడుకయొక్క. సారభ్య
ము. గారవము. పెాసుమెత్త. అంకురించగా. జలపాదుడు. భేకరాజు. దుష్టోరగభాషణములు. దుష్టోరగ.
దుర్మార్గపుసర్పముయొక్క. భాషణములు. మాటలు. మాయారూపములనక. కపటమునైనవనితలియక. నిజము
లని. సత్యములనని. తనలోనన్. తనమనస్సులోతాను.

౩౭౫. క. తలచియలచిలువకిట్లను। నెలమెనినను గులవనిలువనిద్వాదయమునం

గలిగిననాహారం బిడి । తలకుం ద్రొవ్వెక్క నడపఁ దం జెప్పె మనుడుఁడ్.

టీక. తలచి. తనలోఁ దానాలోచించి. అలచిలువ కిట్లను. ఆసర్పముతో కప్ప బలుకుచున్నది. నెలకొని నను సెలువ. స్థిరముగా నన్నాసేవించుటకున్న. నిలువ. నాదగ్గఱయుండుటకున్న. నీహృదయమునఁ గలిగిన. నీమనస్సున వాంఛయున్నట్టియి తే. ఆహారంబిడి. నీకుంభోజనము పెట్టి. తలకుం ద్రొవ్వెక్క నడపెదఁ. నీశిరస్సునకు మదముఁ బుట్టునట్లుగా సంచరింపఁ జేతును. చెప్పె మనుడుఁడ్. పలుకుమని మండూకము సర్పముతో పల్కెనాని.

౩౭౬ ఉ. మందవిషుండు కప్పదనమాయకు లోనయి చెక్కసించుచు నా
నందమునొంది భేకరమణీ భ్రమణాదులు నాకుఁ జెప్పి నీ
కందువఁ జేర భోగఫలకంబున నీపదముల్ వహించియుం
దుందిదిముట్లు నందనకుఁ దేరా వకడగ్గఱఁ జేర్చుకొమ్ముటన్.

టీక. మందవిషుండు. మందవిషుఁడనే సర్పము. కప్పదనమాయకు లోనయి చెక్కసించుచు. ఈభేకము తాను చేసిన కపటమునకు లోబడి పట్టుబడెగదాయని. ఆనందమునొంది. సంతోషపడి. భేకరమణీ. ఓయి మండూకరాజా. భ్రమణాదులు నాకుఁజెప్పి. సంచారాదులు నాకుఁజెప్పి. నీకందువఁజేరి. నీచెంతఁ బ్రవేశించి. భోగఫలకంబున. పలకవంటి నా పడగయందు. నీపదముల్ వహించియుండుం దిదిముట్లు నందనకు. నీజన్మపర్యంతము నీపాదములు నా శిరస్సున పెట్టుకొని వహింతును. తేరా వక. నన్నువిడనాడక. దగ్గఱఁ జేర్చుకొమ్ముటన్. నన్ను నీచెంతనుంచుకొమ్ము. ఇకమీఁదను.

౩౭౭ క. ననువిశ్వసింపుమిప్పటి । కనుమానము మాను చచ్చునంతకు నెందుం
జననని దేవరనగరికి । తనపేరం గమ్మ పట్టెదం గొనుమనుచున్.

టీక. నను విశ్వసింపుము. నన్ను నమ్ముము. ఇప్పటికనుమానము మాను. ఇప్పటికి నీమనస్సులో సందేహము విడుపుము. చచ్చునంతకు నెందుం జననని. తాను మృతిబొందే పర్యంతము ఎక్కడా పోనని. దేవరనగరికి. తమ సర్కారుకు. తనపేరం గమ్మపట్టెదన్. తననామమున పత్రిక వ్రాసియిత్తును. కొనుమనుచున్. తీసుకొమ్మని యా సర్పము పలుకుచున్నది.

౩౭౮ ఆ. కడుప్రేజూచి చావఁగా నింకనెన్నఁడు । నడుప్రేకొనిదనుచు చెడును బురుప్రే.

చెప్పరాని ప్రియము చెప్పిన హృదయంబు । గరఁగి భేకరాజు తెరువు ప్రేజూచి.

టీక. కడుప్రేజూచి. సర్పము తనకుఁ జిక్కెనని పరచి. అనదాయిట్లా నాహారము లేక నవిసియున్నానని చెప్పిన ... ము. చావఁగా. తానుమృతిబొందుచుండఁగా. ఇన్నఁడు నడుప్రేకొనిదనుచు. ఇప్పుడు తన మీఁదయెక్కి కొనియెదవని. చెడును బురుప్రే. ముప్పుకేపుటకెట్టిన సర్పము. చెప్పరాని ప్రియము చెప్పిన. వాచాతీతమైన హితవాక్యము పల్కగానె. హృదయంబు గరఁగి. మనస్సు ద్రవించి. భేకరాజు. మండూకవిభుఁడు. తెరువుప్రేజూచి. మండుగులోఁ కదొణవనగపరచి.

౩౭౯ క. ఆరోహాంపనవశ్యో । త్సాన్నారగంబునా సరింపు వెంటసుద్దకుచనుద
మ్మారంయమునననుటంయునిర్వారణా సదిచుచ్చి కదియవచ్చెన్ గప్పన్.

టీక. ఆరోహాంపగవశి. నేనునీమీఁదయెక్కెనోవలెను. క్రొత్తన్నారగ. ఓకాలసర్పమా. ఈసరియెవెంటన్. ఈకాలపవం బటి. ఒద్దకుచనుద మ్మారంయమునననుటయు. నాదగ్గరికి త్వరగానేతెంచుమని మండూకము పలుకగానె. నిర్వారణా. ఆ ద్దమువేకపోఫునట్లుగా. అదిజొచ్చి. ఆసర్పము మడుగులోఁ బ్రవేశించి. కదియవచ్చెన్ గప్పన్. మండూకము దగ్గరికి చేరవచ్చెను.

౩౮౦ క. అప్పుడనురాగముప్పొం । గుప్పలుగున కోరితికెమ్మ సున్నట్లువడిం
గుప్పించి కప్పరేడు । ప్పప్పఫణిప్రవరుభోగమారోహించెన్.

టీక. అప్పుడు. ఆసర్పముతనదగ్గరికి చేరినసమయమందు. అనురాగముప్పొంగ్. ప్రేమాతిశయము. కుప్పలుగు న. ప్రోగ్జేభూతములుగాగా. కోరితికెమ్మసున్నట్లు. వానరము తరుశాఖమీఁదికియెగిరినట్లుగానే. కప్పరేడు. మండూకరాజు. వడిం గుప్పించి. త్వరగాయెగిరి. అప్పప్ప. అని ఆశ్చర్యోక్తి. ఫణిప్రవరు. సర్పరాజుయొక్క భోగమారోహించెన్. పడగమీఁదయెక్కెను.

౩౮౧ క. జలపాదుని పాదుకొంచన్ । దలనిడుకొని తాఁ జెలేర్చు నటనందటభూ
ములఁ గుంతెసెప్రేద్రిమ్మరి । యలసిన గతినూరకుండె నట్లుండుటయున్.

టీక. జలపాదుని. కప్పను. పాదుకొనంచలనిడుకొని. కుదురుగా నెత్తిన యెక్కించుకొని. తాఁచు. ఆకాలసర్పము. నేర్చునటనన్. తాన భ్యసించిన నర్తనక్రియలచేత. తటభూములఁ. తీరప్రదేశములయందు. కొంతసేపు త్రిమ్మరి కించిత్కాలము సంచరించి. అలసినగతినూరకుండె. బడలినట్లుగా సర్పము మిన్నకయుండెను. అట్లుండుటయున్.

ఆతీరుగాసర్పము బిన్నకంఠయుండగాని.

౩౯౨. ఉ. పన్నగభర్త జూచి జలపాదుడు వల్కెనిదేమి వేగసం
పన్నముగాక యున్నయది మందవిదాభవదీయవిగ్రహం
బన్నభుజంగ విట్లనుదరంబమునందరాకటదీలుపడ్డనా
కున్నదెయంతశక్తి కడుపారబినవిబాదటజూడుచిత్రముల్

టీక. పన్నగభర్త జూచి. సర్పరాజునుగనుగుని. జలపాదుడు బల్కెన్. మండూకరాజుచెప్పెను. ఇదేమి. ఇట్లాయురా కతేయుండుటయేమనుట. మందవిదా. మందబుద్ధినియో సర్పమా. భవదీయవిగ్రహంబు. భవదీయ. నీసంబంధమైన టువంటి. విగ్రహంబు దేహము. వేగసంపన్నముగాక యున్నది. వేగ. త్వరయొక్క. సంపన్నము. సమృద్ధియైనదిగాకుండా యున్నది. అనగా. అతిత్వరగలుగక మందముగానున్నదనుట. అన్న. అనిమండూకముపల్కగాని. భుజంగవిట్లను. స ర్పమీలాగునపల్కుచున్నది. దయామయ. కరుణాస్వరూపుడైనటువంటి మండూకరాజా. ఆకటదీలుపడ్డనాకు. క్షుత్తు చేతతగ్గుపడ్డనాకు. ఉన్నదెయంతశక్తి. నడచుటందుకుసామర్థ్యముగలదా. కడుపారబినవిబాదట. కడుపునిండా భక్షణగల్గినతర్వాతను. చూడుచిత్రముల్. నాయాశ్చర్యగమనములప్పుడుగనుగొనుమాయని సర్పముబలికెను.

౩౯౩. క. దొరలు తమవేడుకలుజూడ తురుగానివహించి తిరుగు తురగంబులబోలె
వరమెప్పనీళ్ళుతరినిడి యరుదివ్విధమనినదర్దురాగ్రణిమదిలోన్.

టీక. దొరలు. ప్రభువులు. తమవేడుకలుజూతురుగాని. తమయొక్కయుత్సాహములనుగనుగొందురుగాని. వహించి తిరుగు. తమ్మునెవాసుకొనిసంచరిస్తున్నటువంటి. తురగంబుల. వాహనములను. మెప్పనీళ్ళుతరినిడి. ఆహారము న్నదకమున్నవేళకుచెప్పిరి. బలావరుపోషింపరు. అరుదివ్విధమనిన. ఇదియాశ్చర్యమనిసర్పముపల్కగాని. దర్దురా గ్రణిమదిలోన్. భేకరాజుతనమనస్సులోనాలోచిస్తున్నాడు.

౩౯౪. క. కలతెరగిట్టిదియనుచుందలచియయో విప్రశాపదశతనయ్యుచ్చెన్
వలసినయాహారముబున. గలుగమియుచ్చీలుపనిచ్చెగదయకటకటా

టీక. కలతెరగిట్టిద. ఉన్నరీతియిదేను. అనుచుందలచి. అనికప్పమనస్సులోనెంచుకొని. అయో. అనివ్యస నా స్వాత్రి. విప్రశాపదశ. బ్రాహ్మణుడుతిట్టుటవల్లనైనయవస్థచేతను. తనయుచ్చెన్. స్వేచ్ఛాప్రకారముగాను. వలసినయా హారము. తనకుకావలసినమంత. కొనగలుగమి. గ్రహించుటకునుపలేనందున. ఇచ్చీలుపని. ఈసర్పము. నిచ్చెగదా. శ్ర మచెందెనుగదా. అకటకటా. అయ్యోయనికష్టవ్యసనపడెను.

౩౯౫. క. భారవహించెదివేదాహారమునేనిడక కటికియాకటికిప్పుడే
కారెడునిట్లుండినస నాయారాహారకాశయేక్రియంగనసాగున్.

టీక. భారవహించెద. ఈసర్పము బరువుమోచుకొనియుండేటటువంటిది. వేదాహారమునేనిడక. నేనుపెట్టకపోగా నిదినికేమితవేదు. కటికియాకటికి. కఠినమైనక్షుత్తునకు. ఇప్పుడేకారెడు. ఈసమయమందడుగుచున్నాడు. ఇట్లుం డిన. ఈసర్పమీరీతిమితవేకయున్నట్లయితే. నాయారాహారకాశ. నేనుదీన్నియెక్కుకొని తిరుగుట. ఏక్రియంగన సాగున్. ఎట్లాజరుగును.

౩౯౬. చ. అనితలపోసిమందవిదునారసియుజ్జలపాదుడిట్లనుం
ననుదలద్రాల్చియాడజవనంబువహెంజఠరానలంబురా
జినయుప్పుడెల్లకప్పలవిశృంఖలవృత్తిభుజించిలావుగ
కొనివిహరింపుభోగికులకుంజరనామొదలన్ప్రాదంబునన్.

టీక. అనితలపోసి. ఈప్రకారముకప్పతలచుకొని. మందవిదునారసి. ఆసర్పముదిక్కుజూచి. అజ్జలపా దుడిట్లనున్. ఆభేకరాజీప్రకారముపలుకుచున్నాడు. ననుదలద్రాల్చియాడ. నన్నునెత్తినయెక్కించుకొని తిరిగే టందుకు. జవనంబువహెన్. వేగముగలుగవలెను. జఠరానలంబు. దేహాగ్ని. రాజినయప్పుడు. ప్రజ్వరించిన సమయమందు. అనగానాకలిగొన్నప్పుడు. ప్రాదంబునన్. మడుగుందుండు. నామొదలన్. నేనుమొదలుగా ఎల్లకప్పల. సకలభేకములనున్ను. విశృంఖలవృత్తి. విశృంఖల. అడ్డములేనటువంటి. వృత్తి. వ్యాపారముచేతను. భుజించి. భక్షించి. లావుగైకొని. బలముదెచ్చుకొని. విహరింపుభోగికులకుంజర. ఓయిసర్పశ్రేష్ఠుడా సంచ రించుమురా. ౩౯౭. చ. అనినిరప్పణాగాకప్పలరెడుసెలఖ్ఖిచ్చినయుచ్చీలువబలవంతమనుటనీరంబున

ననర్గళప్రచారంబున భేకంబులు వారుచు నెండిసి యెడిసి బడలుపడం గరచి కిచుకు కి

చుకు రన కతిపయవాసరంబులకుం జలపాదావశేషంబుగా నఖిలభేకంబులం భక్షించె.

టీక. అనిబర్పుణాగా. ఈప్రకారము యుకమాదేసిలవ్రే నిమిత్తవచే భుయిదేసిలవ్రే అన్నట్లుగా కప్పలరేడు భేకరాజు సెలవిచ్చిన. ఆజ్ఞాపింపగానే. అచ్చిలుపి. ఆసర్పము. బలవంతముగుట. సత్త్వము గలిగినదాటచేతను. నిరంబుగ. ప్రాదజలముందు. అనర్గళప్రచారంబున. అనర్గళ. అడ్డములేనట్టువంటి. ప్రచారంబు నతిరగడముచేతను. భేకంబులు వారుచున్. పరుసు తెత్తుచున్న. ఒడసి యెడసి బడలుపడం గరచి. రెమ్మరెమ్మ పట్టుకుని బలహీనమానట్లుగా దంశము జేసి. కిచుకు కిచుకు రన. కిచుకు కిచుకు మని ధ్వని గల్గునట్లుగా. కతిపయవాసరంబులకు. కొన్నిదినములకు. జలపాదావశేషంబుగా. జలపాదుడనే భేకరాజు మాత్రము మిగిలియున్నట్లుగా. అఖిలభేకంబులం భక్షించె. అఖిల. సమస్తమైనట్టువంటి. భేకంబుల. కప్పలను. భక్షించె. తినె.

౯౯౮. క. తలనంటి పట్టుకొని రి। ప్పలు విరిగి పడంకుచున్నవానిన్ హోయు
జ్జలపాదు విడిచి రోషా। విలమానసుడగుచు మందవిషుడిట్లనియెన్.

టీక. తలనంటి పట్టుకొని. తననెత్తి విడువక చేపట్టి. రిప్పలు విరిగి. రెక్కలు విరిగి. అనగా గుండె చెదిరి. పడంకుచున్నవానిన్. కంపిస్తున్నట్టువంటి. అజ్జలపాదు విడిచి. ఆ జలపాదుడనే మండూకరాజును క్రిందపడవిడిచి. రోషావిలమానసుడగుచు. రోష. కోపముచేతను. ఆవిల. కలుషము పొందినట్టువంటి. మానసుడగుచు. చిత్తము గలవాడవుచున్న. మందవిషుడిట్లనియె. ఆకాలసర్పము ఈరీతిగా పలికెను.

౯౯౯. క. తగునే భోగిశిరోమణి। నగునాకు నొకవేళ నలగి యురుకుడించినన్ పై
నెగరుకొనన్ కొండెయొక్కడ। తగరెక్కడ వలదె తారతమ్యం బరయన్.

టీక. భోగిశిరోమణినగునేను. సర్పశ్రేష్ఠుడనైననేను. ఒకవేళ నలగి యురుకుడించిన. ఒకకాలమందు తగ్గిబడిపోయి. పైనెగరుకొనన్. పైనయెక్కి కొనుటకు. తగునే. నీకర్హమైనా. కొండయెక్కడ తగరెక్కడ. పర్వతమెక్కడ మందు గొఱ్ఱెపోతుయెక్కడ మందు. వలదె తారతమ్యం బరయన్. ఎక్కువ తక్కువలు విచారింపవద్దా.

౧౦౦౦. క. నలకువ భరనెవ్వరికిం। గలయది యుమహాబలారిగాయితడంచున్

తలపక గౌరవమింతయు। సలుపక నన్నసదు జేయ జనునే నీకున్.

టీక. నలకువ. తక్కువతనము. భరనెవ్వరికిం గలయది యె. లోకములో నెందరికి కల్గినదే నను. మహాబలారిగాయితడంచు. ఈసర్పము వాయువునకు శత్రువుడుగాయుడని. తలపక. మనస్సున యూహింపక. గౌరవమింతయు సలుపక. కొంచమైనా మన్నించక. నన్నసదుజేయ. నన్ను తక్కువగా నెంచడానకు జనునే నీకున్. నీకు తగునా. అని సర్పము పత్రిమరిన్ని చెప్పుచున్నది. ౧౦౦౧. క. అతిస్ఫూర్తిమణిసంభరణోచితమగు నాఫణము కష్టశీలా నీకు

న్నితప్రేటడుగులకు నర్హమె। తతినిక్కనలార రమ్మెంగిదన్నిన్ననుచున్.

టీక. అతిస్ఫూర్తిమణిసంభరణోచితమగు. అతి. మిక్కిలి. స్ఫూర్తి. కాంతి గలిగినట్టువంటి. మణి. రత్నములయొక్క. సంభరణా. ధరించుటకు. ఉచితమగు. యోగ్యమైనట్టువంటి. నాఫణము. నాపడగ. కష్టశీలా. దుష్టభావుడా. నీకున్నితప్రేటడుగులకు. నీనికృష్టమైనపాదములకు. అర్హమై. ఉచితమా. తగీ. ఈసమయమందు. ఇక్కనలార. ఈకోపమువల్లనార. ఎగ్గెందన్నిన్ననుచున్. నిన్ను భక్షింతునని.

౧౦౦౨. క. వడిసెడిసి పట్టుకొని వెస। పడసెండలు దొడలు బడలుపడ సుక్రిముదం
బడర దిగమ్రింగి వలసిన। కడకరిగెన్ మందవిషుడు కాకోదరుడై.

టీక. వడిసెడిసి పట్టుకొని. త్వరగా రెమ్మచేకొని. వెస. శీఘ్రముగాను. పడన్. పతితముగాగా. ఒడలున్. శరీరమున్నూ. తొడలు. ఊరువులున్నూ. బడలుపడన్ సుక్రి. బలహీనము గునట్లుగా కరచి. ముదంబడర. సంతోషము ప్రకాశింపగా. దిగమ్రింగి. భక్షించి. కాకోదరుడై. పాముసర్పముడైనటువంటి. వలసినకడకరిగెను. మందవిషుడు. ఆ మందవిషుడనే కాలసర్పము తానుపోవలసిన చోటికిపోయెను.

వ. ఏనవ్విధంబున చందంబున నవమానంబునకోర్చి ప్రతిపక్షక్షయంబు పాదిం
చితినని చెప్పి చిరజీవి మరియుం బెంపు వర్ణునకిట్లనియె.

టీక. ఏనవ్విధంబున చందంబునన్. నేనున్నూ ఆ మందవిషుని పోలెను. అవమానంబునకోర్చి. తిరస్కారమునకు సహించుకొని. ప్రతిపక్షక్షయంబు. ప్రతిపక్ష. శత్రువులయొక్క. క్షయంబు. నాశనమును. ఆపాదించితి. పొందించితిని. అని చెప్పి. అనిపల్కి. చిరజీవి. చిరజీవి యనే మంత్రి. మరియు మేఘవర్ణునకిట్లనియె.

తిరిగి వాయసరాజుతో పలుకుచున్నాడు.

౪౦౩. క. మూలములు జెరుపవనల । జ్వాలలు తరువులనకాని చందనశైత్య
శ్రీలను గాడ్పు జెరుచున్ । మూలంబులతోన వృక్షముల శీఘ్రముగన్.

టీక. అనలజ్వాలలు. అనల. అగ్నియొక్క. జ్వాలలు మంటలు. మంటలు. తరువులనకాని. వృక్షములనేకాని. మూలములజెరుపవు. వేళ్లను నాశనము చేయవు. చందనశైత్యశ్రీలను. చందన. శ్రీగంధమువలెనే. శైత్య. చల్లదనము యొక్క. శ్రీలను. సంపద గలిగినట్టువంటి. గాడ్పు. వాయువు. శీఘ్రముగన్. త్వరగానే. మూలంబులతోన. వేళ్లతో కూడా. వృక్షముల. చెట్లను. చెరుచున్. నాశనము చేయును.

౪౦౪. క. ధనమున ఋణశేషము సా । ధనమున రిపుశేషమౌషధంబున తనుసం
జనితగదశేషము దకం । బున శిఖిశేషంబశేషముగ జేయదగున్.

టీక. ధనమున. విత్తముచేతను. ఋణశేషము. అప్పు మిగులుటనున్ను. సాధనమున. బాణముచేతను. రిపుశేషము చావగా నిలచిన శత్రువులనున్ను. ఔషధంబున. చికిత్సచేతను. తనుసంజనితగదశేషము. తను. దేహమందు. సంజనిత. పుట్టినట్టువంటి. గదశేషము. చక్కగా నివర్తింపక కొంచెము నిలిచిపోయిన వ్యాధినిన్ని. ఉదకంబున. నీళ్లచేతను. శిఖిశేషంబు. చల్లారగా మిగిలిన అగ్నినిన్ని. అశేషముగ జేయదగున్. మిగులకుండా చేయవలెను.

౪౦౫. చ. ముడివడియున్న దుర్వ్యసనముల్ సడలించి దురంతరోషవృం
గడలి సుశాంతిసేతువున గట్టి సమాసమదేశకాలముల్
కడగని ఛిద్రగుప్తి బెసగన్ మసరేనికి వేయునేలయి
ప్పుడమి కరస్థలామలకమౌ గద సంపదలున్ శుభంబులున్.

టీక. ముడివడియున్న. పీడిపోనట్టువంటి. దుర్వ్యసనముల్. దురాసక్తులను. సడలించి. వదలించి. దురంతరోషవృంగడలి. దురంత. నాశనము పొందనట్టువంటి. రోషవృక్. కోపమనే. కడలి. సముద్రమును. సుశాంతిసేతువున. సుశాంతి. శ్రమయనే. సేతువున. కట్టుచేతను. కట్టి. బంధించి. సమాసమదేశకాలముల్. సమ. సరియైనట్టువంటివి. అసమ. విషమమైనట్టువంటివిన్ని. దేశ. స్థలములనున్ను. కాలముల్. వేళలనున్ను. కడగని. పారముముట్టు జూచి. ఛిద్రగుప్తి బెసగన్. ఛిద్ర. తనవివరము యొక్క. గుప్తి బెసగన్. దాచుట యొప్పగా. అనగా తనమర్మ

ము శత్రువులకు తెలియకుండా దాచుటయని తాత్పర్యము. మసరేనికి. బ్రతుకుచున్న ప్రభువునకు. వేయునేల. వెయ్యి మాటలు జెప్పనేటికి. ఇప్పుడమి. ఈ భూమియందు. సంపదలున్. భాగ్యములున్ను. శుభంబులున్. మేలుపనులున్ను. కరస్థలామలకమౌగద. కరస్థల. అరచేతులలోనున్న. ఆమలకమౌగద. ఉసిరికకాయలు గదా. అనగా సర్వస్వాలమందేయును భవింపయోగ్యములని తాత్పర్యము.

౪౦౬. క. శరముల బడరు మనీషా । శరముల బడినట్లు రిపులు సమరమువలంతుల్
శరములకు వలదు ప్రజ్ఞా । శరములకున్ సాహ్యమెద్ది సరిసేరంటన్.

టీక. రిపులు. శత్రువులు. మనీషాశరముల. మనీషా. బుద్ధియనేటి. శరముల. బాణములచేతను. పడినట్లు. నాశనమైనట్లుగా. శరముల బడరు. సామాన్యబాణములచేత నాశనము తారు. శరములకు. సామాన్యబాణములకు. సమరము వలంతుల్. యుద్ధము కావలెను. ప్రజ్ఞాశరములకు. బుద్ధియనే బాణములకు. వలదు. యుద్ధము పనిలేదు. సరిసేరంటన్. సమానమైనయీ రెండు శరములలోను. సాహ్యమెద్ది. ఏ శరము గ్రహింపతగినది. అనగా యుద్ధము లేకనే శత్రువులను నాశనము చేసేది బుద్ధిశరము. యుద్ధము కలిగితే నాశనము జేసేది సామాన్యశరము. ఈ రెంటిలో ఏదన్ని గ్రహింపవలెను. అనగా బుద్ధిశరమునే గ్రహింపవలెనని తాత్పర్యము.

౪౦౭. క. చిరుదువిలుకాని కఠోరవ । శరమున నొక్కరుడు కాని చావడు ప్రజ్ఞా
పరతంత్రు నీతిశరమున । దురమున పెక్కండ్రు త్రుంగుదురు ప్రతిపక్షుల్.

టీక. చిరుదువిలుకాని. శూరుడైన ధనుర్ధరుని యొక్క. కఠోరవ. కఠినమైనట్టువంటి. శరమున. బాణముచేతను. ఒక్కరుడు కాని చావడు. ఒక్కడే కాని రెండోవాడు మృతిజెందడు. ప్రజ్ఞాపరతంత్రు. బుద్ధిమంతుని యొక్క. నీతిశరమున. నయమనే బాణముచేతను. దురమున. యుద్ధమందు. ప్రతిపక్షుల్. శత్రువులు. పెక్కండ్రు. అనేకులు. త్రుంగుదురు. తెగుదురు. అనగా నాశనమౌదురు.

౪౦౮. క. అలఘులకు దైవయత్నము । బలవంతంబైన నల్పులను లాదవ్వేమహో
బలులకడి వేకయుండిన । పలుకులు వేయేల కడమ బడు సర్వంబున్.

టీక. అలఘులకు. బలహీనులకు. దైవయత్నము. ఇంటియుద్యోగము. బలవంతంబైన. బలిష్ఠమైయున్నప్పటికిని. ఏల్లపనులాదవ్వ. సమస్తకార్యములు చేకూరును. మహాబలులకు. మిక్కిలి బలవంతులైనవారికిన్ని. అదివేకయుండి

నగ. ఆదైవయత్నములేనట్లైతే. పలుకులు వేయేల. మాటలు ఎందుకు వెయ్యి. కడముపడుసర్వంబుకే. సమస్తమున్నూ తగ్గుబ
డును. కాబట్టి బలహీనుడైనప్పటికిన్ని దైవసహాయము గలవాడె జయశీలుడని తాత్పర్యము.

౪౦౯. క. సుచరితఫలంబునం గాక సకలకార్యంబులు చేకూడవు. త్యాగంబున శూరుండును వై
దుష్యంబున బ్రియుండును. గుణంబుల లుబ్ధుండునగు రాజు రాజ్యంబు పరాజ్యంబుగా
జేయును ఇంకనెక్కటి పురుషకారంబు నిరర్థకంబని విందుము దియ్యబ్బిద.

టీక. సుచరితఫలంబునం గాక. పుణ్యకర్మపరిపాకము చేతగాని. సకలకార్యంబులు. సమస్తమైన పనులున్ను. చేకూ
డవు. సిద్ధింపవు. త్యాగంబున. ధనమిచ్చుటయందు. శూరుండును. ఎదురులేనట్టివాడున్ను. వైదుష్యంబున. జ్ఞానమందు. ప్రి
యుండు. ఇష్టమైనట్టివాడున్ను. గుణంబుల. శ్రేష్ఠగుణములయందు. లుబ్ధుండునగు. ఆసక్తుడైనట్టివంటి. రాజు. భూ
పతి. రాజ్యంబు. రాష్ట్రమును. పరాజ్యంబుగా జేయును. శ్రేష్ఠముగా జేసును. ఇంకనెక్కటి పురుషకారంబు. ఇంకనెక్కటి
పురుషధర్మంబు. నిరర్థకంబని విందు. వ్యర్థమైనదని యాలకింతును. అదియట్లైద. అదియెట్లనిన.

౪౧౦. సీ. ఘనరూపనిధికనంగునకాయెనంగత్వము చెప్పెంబలికి బాతాళవసతి
పాండునందనులకు బహుకాలవనవాస మిభపురాధిపునకాయె చెఱవ
యదుకులాధ్యక్షునకు శాపమరణంబు జాహ్నవీసుతునకు శస్త్రశయ్య
నలరాజునకు మహానసపాకభజనంబు నహుషునకు ఘోరనాగమూర్తి

౪౧౧. తే. మఱి త్రిశంకునకు పుచ్ఛిమాలతనము ద్రుపదనందనకు రాచతొత్తుబాటు
మనుజుడెవ్వడు సర్వకర్మప్రతంత్రు డీశ్వరుడుగాక సమకార్యనిర్మితునులు.

టీక. ఘనరూపనిధికి. ఘనయోగ్యమైనట్టివంటి. రూప. సౌందర్యమునకు. నిధికి. నిక్షేపమైనట్టివంటి. ఆయనంగునకు. అ
మన్మధునకు. ఆయనంగత్వము. ఆదేహరహితత్వము. ఉచితమె. తగినటువంటిదా. అనగా సౌందర్యనిధియైన మన్మ
థునికి దేహములేకపోవుట యుచితముగాదనియర్థము. బలికి. వైరోచనునకు. బలిచక్రవర్తికనుట. అహిపాతాళ
వసతి. అహి. సర్పములయొక్క. పాతాళ. సముదాయమునకు. వసతి. స్థానమైన రసాతలము. ఉచితమె. తగి
నటువంటిదా. బలికి పాతాళనివాసము తగదని తాత్పర్యము. పాండునందనులకు. ధర్మరాజునకు. బహుకాల

వనవాసము. బహుకాల. అనేకదినములు. వనవాసము. అరణ్యమందునికి. ఉచితమె తగునా. ఉచితముగాదని
యర్థము. ఇభపురాధిపునకు. ఇభపుర. హస్తినాపట్టణమునకు. అధిపుడు. ప్రభువైన దుర్యోధనునకు. ఆయెటి
చెఱువ. ఆమడుగులోదాగియుండుట. ఉచితమె. తగినటువంటిదా. అనగా దుర్యోధనునంతరాజునకు దిక్కులేక
మడుగులోదాగియుండుట తగదని తాత్పర్యము. యదుకులాధ్యక్షునకు. యదువంశశ్రేష్ఠుడైన కృష్ణునకు. ఆశాప
మరణంబు. అనిష్టకరమైన కఠోరవాక్యము చేత ప్రాప్తమైన నిధనము. ఉచితమె. తగినటువంటిదా. అనగా యాదవ
కులమునకు ముసలము బుట్టునని ముని శాపమువల్ల యదుకులక్షయమైనందున కృష్ణుడున్ను యదుకులమున బుట్టి
నవాడె గనుక ఆముసలశేషము చేత నిమృతినొందినాడని పురాణప్రసిద్ధము గనుక కృష్ణునంతవానికి శాపమరణ
ము తగునాయని తాత్పర్యము. జాహ్నవీసుతునకు. భీష్మునకు. ఆశస్త్రశయ్య. బాణములరచించిన పాన్పు. ఉచిత
మె. తగునా. ఉచితముకాదనియర్థము. నలరాజునకు. నలమహారాజంతవానికి. ఆమహానసపాకభజనంబు.
మహానస. పాకశాల. అనగా వంటయిల్లు. అక్కడ. పాకభజనంబు. వంటజేసుట. ఉచితమె. తగునా. అనగా నల
చక్రవర్తియంతటివానికి బుతుపర్ణుడనే రాజు యింట్లో వంటజేస్తుయుండుట తగునాయని తాత్పర్యము.
నహుషునకు. యయాతితండ్రికి. అనగా నహుషునంతరాజునకు. ఆఘోరనాగమూర్తి. ఆఘోర. భయంకర
మైనట్టివంటి. నాగ. సర్పముయొక్క. మూర్తి. శరీరము. ఉచితమె. తగునా. అనగా నహుషుడనేవాడు దేవేంద్ర
సింహాసనాసీనుడై త్రిలోకసామ్రాజ్యమేలుచుండి సప్తఋషిశాపముచేత సర్పరూపుడైనాడని పురాణప్ర
సిద్ధము. కాబట్టి యటువంటివానికి యాసర్పాకృతిరాతగునాయని తాత్పర్యము. త్రిశంకునకు. హరిశ్చంద్రు
నితండ్రికి. త్రిశంకునంతరాజనుట. ఆపుచ్ఛిమాలతనము. శుద్ధచండాలత్వము. ఉచితమె. తగునా. అనగా త్రిశం
కుడనేరాజునకు వసిష్ఠశాపముచేత చండాలత్వము ప్రాప్తించినదిగనుక అటువంటివానికి చండాలత్వము రాత
గునాయని తాత్పర్యము. ద్రుపదనందనకు. ద్రౌపదీదేవికి. ఆరాచతొత్తుబాటు. రాజస్త్రీపాదమందుబానిసత్వ
యుండుట. ఉచితమె. తగునా. అనగా విరాటరాజుయింట్లో విరాటభార్యయైన సుదేష్ణకు తొత్తుపనిజేయుచు
ద్రౌపదియున్నదిగనుక నంతదానికి యానీచత్వము ప్రాప్తింపవచ్చునాయని తాత్పర్యము. కాబట్టి. ఇట్టిపను
లు. ఇటువంటికార్యములు. సమకూర్చ. సంభవింపజేసుటకు. ఈశ్వరుడుగాక. భగవంతుడేకాక. మనుజుడెవ్వడు

నరుండైనవాఁడవైడు. సర్వైకర్తస్వతంత్రుఁడు. సర్వైకర్త. సమస్తకార్యములందుందు. స్వతంత్రుఁడు. సమర్థుఁడు. అన
గాఁబ్రభువంటివారికి యిటువంటి నీచభావములు పొందఁజేయఁడానకు యీశ్వరుఁడు స్వతంత్రుఁడు గాక యితరు
లుస్వతంత్రులు కారని తాత్పర్యము.

౪౧౨. వ. ఇదియెఱింగి ప్రజ్ఞాన్వయంబులేమరక యుండవలయు దైవబలంబు గలవాఁడవగు
టనీకు శీఘ్రకాలంబున కార్యసిద్ధియయ్యె నిరమిత్రుండవైతి ప్రాప్తమిత్రుండవైతి వింక
ప్రాజ్యవైభవంబున రాజ్యంబు సేయుమని చిరజీవి చెప్పిన మేఘవర్ణుండు సకలసంపత్పూరి
పూర్ణుండై రాజ్యభోగంబులనుభవింపుచుండె

టీక. ఇదియెఱింగి. ఇట్లాతెలిసి. ప్రజ్ఞాన్వయంబుల. ప్రజ్ఞా. బుద్ధినిన్ని. న్యాయంబుల. నీతిని. ఈరెంటినిన్ని. ఏమర కయుండవలెను. దైవబలంబు గలవాఁడవగుట. నీవు దైవసహాయము కలిగినవాఁడవైనందున. నీకు శీఘ్రకాలంబున. నీకు కొంచెపు దినములలోనే. కార్యసిద్ధియయ్యె. యత్నము చేసిన పని ఫలించెను. నిరమిత్రుండవైతి. శత్రువులు లేనివాఁడ వైతివి. ప్రాప్తమిత్రుండవైతివి. ప్రాప్త. పొందబడ్డట్టువంటి. మిత్రుండవైతివి. ఆప్తులు గలవాఁడవైతివి. ఇంక. ఇకమీఁద ట. ప్రాజ్యవైభవంబున. ప్రాజ్య. ప్రచురమైన. వైభవంబున. సంపత్తిచేతను. రాజ్యంబు సేయుమని. రాష్ట్రపాలనము సేయుచుండుమని. చిరజీవి చెప్పిన. చిరజీవియనే ముఖ్యమంత్రి పల్కఁగానే. మేఘవర్ణుండు. మేఘవర్ణుఁడనే వాయస రాజు. సకలసంపత్పూరిపూర్ణుండై. సకల. సమస్తమైన. సంపత్. భాగ్యములచేత. పరిపూర్ణుండై. నిండారినవా డై. రాజ్యభోగంబుల. దేశానుభవవైభవములను. అనుభవింపుచుండె. భుంజిస్తూ సుఖముగానుండెను.

౪౧౩. క. అని చెప్పిన ధరణీవర। తనయులు నిజగురుని జూచి తాత్త్వికముఖ్యా
వినఁబ్రియము మాకు నిఁక జెప్పుమా। యనువార చతుర్థతంత్రము నియ్యెడుగుటయుఁ॥

టీక. అని చెప్పిన. ఈప్రకారము విష్ణుశర్మయనే బ్రాహ్మణుఁడు పల్కఁగానే. ధరణీవర తనయులు. సుదర్శనరాజకు మారులు. నిజగురుని జూచి. నిజ. స్వకీయుఁడైన. గురుని. విద్యాప్రదుఁడైన విష్ణుశర్మను గనుఁగొని. తాత్త్వికముఖ్యా తాత్త్వికయథార్థదర్శకులలో. ముఖ్య. శ్రేష్ఠుఁడవైనయో విష్ణుశర్మఁడా. అనువార. యోగ్యము సుస్థిరుగా. చతు ర్థతంత్రము. నాలుగవదియైన లబ్ధనాశనమనే యుక్తిని. వినఁ బ్రియపడ్డాము. ఆలకించవలెనని యుత్సుకమవుచు

ప్రదిః చెప్పుమా. అనియడుగుటయుఁ. ఈలాగున ప్రశ్నసేయఁగాను.

౪౧౪. చ. అతనుభయంకరైకవిషమాంబకసమ్యగనంతభోగసం
గతవిగతాంతరాయగతిగాఢవినాయకదత్తచిత్తజా
ద్రుతి బహుపద్మజాండమణిదీపితకుక్షికరండమందిర
శ్రితపరతత్త్వవిజ్ఞతిమృగేంద్రవికస్వరయోగపుష్కరా.

టీక. అతనుభయంకరైకవిషమాంబక. అతను. విస్తారముకానట్టువంటిన్ని. భయంకర. భీతిప్రదముకానట్టువంటిన్ని. ఏక ముఖ్యముగాను. విషము. బేసి. అనగా. అయుగ్మమైనట్టువంటి. అంబక. బాణములు కలవాఁడు. విష్ణువు. యిక్కడ అం బకశబ్దము ఆయుధపర్యాయమని తెలియవలెను. పంచాయుధములు గలిగినవాఁడనుట. అతను. మన్మథునికి. భ- యంకర. భయమును చేస్తుండేట్టువంటిన్ని. ఏక. ముఖ్యముగాను. విషము. బేసి. అనగా ముమ్మాఁడైనట్టువంటి. అం బక. నేత్రములు గలవాఁడు సాంబశివుఁడు. ఈయిద్దరి స్వరూపుఁడు హరిహరనాథుఁడని యర్థము. సమ్యగనంత భోగసంగత. సమ్యక్. లెస్సగాను. అనంత. శేషఫణియొక్క. భోగ. శరీరమందు. సంగత. కూడుకొన్నవాఁడు వి ష్ణువు. అనంత. లెక్కలేనట్టువంటి. భోగ. వైభవముల తోడను. సంగత. కూడుకున్నవాఁడీశ్వరుఁడు. తదుభయ స్వరూపుఁడు హరిహరనాథుఁడు. విగతాంతరాయ. విగత. పోయినట్టువంటి. అంతరాయ. విఘ్నములు గల వాఁడాయని హరిహరులకిద్దరికి యిదే యర్థము. గతిగాఢవినాయకదత్తచిత్తజాద్రుతి. గతి. గమనమందు. గాఢ. దృఢమైనట్టువంటి. వినాయక. విహగేశ్వరుని కొరకు గరుత్మంతుని కొరకు. దత్త. ఇవ్వబడ్డట్టువంటి. చిత్తజ. చేతస్సు యందు బుట్టినట్టువంటి. ఆద్రుతి. ఆదరణ గలవాఁడు విష్ణువు. గతి. సద్గతియందు. గాఢ. దృఢమైనట్టువంటి. వినా యక. విఘ్నేశ్వరుని కొరకు. దత్త. ఇవ్వబడ్డట్టువంటి. చిత్తజాద్రుతి. మనస్సునందు బుట్టినయాదరణ గలవాఁడీశ్వరు డు. తదుభయస్వరూపుఁడు హరిహరనాథుఁడు. బహుపద్మజాండమణిదీపితకుక్షికరండ. బహు. అనేకమైన ట్టువంటి. పద్మజాండ. బ్రహ్మాండములనేటి. మణి. రత్నములచేతను. దీపిత. ప్రకాశింపబడ్డట్టువంటి. కుక్షికరండ. బ రిణెపోలినట్టివయుదరము గలవాఁడా. హరిహరులకిద్దరికిదే యర్థము. అనగా కుక్షియందనేక బ్రహ్మా ండములు గలవారని తాత్పర్యము. మందిరశ్రితపరతత్త్వవిజ్ఞతిమృగేంద్రవికస్వరయోగపుష్కరా. మందిర

శ్రీత. ఇల్లుగాచేయబడ్డప్పువంటి. పరతత్వే. ప్రతీతమైనయుదాంత్యవస్తువును. వితా. తెలియుచున్నప్పువంటి. జటివ్యోగం
ద. యతిశ్రేష్ఠులయొక్క. వికస్వర. వికసించినప్పువంటి. హృదయ. యమనియమాదులుంగలిగిన. పుష్కర. పద్మాకా
శముగలవాడా. అనగా పరతత్వవేత్తలైనయతీశ్వరులయొక్క ధ్యానాభిరామయుక్తమైనపద్మాకా
యుల్లుజేసికొనియుండెవాడనితాత్పర్యము. హరివారులకిద్దరికియుదెయర్థము. తదుభయుస్వరూపుడైనహరిహ
రనాథాయనిసంబుద్ధిజెప్పుట.

౪౧౫॥ క॥ రంగచ్ఛరజాతమహాగాంగేయస్తవనఘటితఘనపులకాయ
త్యాంగనిచోళయమిపాళిరంగస్థలమధ్యసంచరణశైలూషా.

టీక॥ రంగచ్ఛరజాత. రంగత్. ప్రకాశిస్తున్నప్పువంటి. శర. ఆయుధములయొక్క. జాతసముదాయము గలవాడా
ఉభయులారాయదెయర్థము. మహాగాంగేయస్తవనఘటితఘనపులకాయత్యాంగనిచోళ. మహాత్. ప్రాజ్ఞుడై
నప్పువంటి. గాంగేయ. భీష్ముడున్ను. కుమారస్వామియున్ను. విష్ణుపర్యాయము భీష్ముడనిన్ని. శివపర్యాయము
కుమారస్వామియనిన్ని అన్వయించుకొనవలెను. వారియొక్క. స్తవన. స్తుతులచేతను. ఘటిత. కూర్పబడ్డ
ప్పువంటి. ఘనదట్టమైనప్పువంటి. పులక. రోమాంచమనేటి. ఆయత్న. అభ్యమముచేయనిదెసిద్ధించినప్పు
వంటి. అంగనిచోళ. చొక్కాగలిగినవాడా. అనగా భీష్మషణ్ముఖులస్తుతులచేత మనస్సుపొంగిశరీ
రమంతయురోమాంచమునిండినవాడనితాత్పర్యము. యిద్దరికియదెఅర్థము. యమిపాళిరంగస్థల
మధ్యసంచరణశైలూషా. యమి. యతీశ్వరులనేటి. పాళిరంగస్థల. నాట్యశాలాప్రదేశముయొక్క. అ
నగా ప్రాక్పరంగస్థలముయొక్క. మధ్య. నడిమిప్రదేశమందు. సంచరణ. తిరుగుచునుండెప్పువంటి. శైలూ
షా. నటుడైనవాడా. అనగా యతులయందుముఖ్యముగాసంచరించెవాడనితాత్పర్యము. ఉభయు
లారాయదెఅర్థము. ని॥ నిచోళః ప్రచ్ఛేదపటః ఇత్యమరః

౪౧౬॥ కలుషవుశకధూమామాక్లాంతిచింతావిరామా
పులకితకరణారామాప్రాణిసంతుష్టితామా
విలసదచలధర్మావిశ్రుతశ్రీతకర్మా